**శివపరమాత్మ మహావాక్యం:- (23-7-69)** మున్ముందు ఎలాంటి సమయం రానున్నదంటే మీ అందరి జీవితం తీరిక లేకుండా ఉంటుంది మరియు సమయం కూడా రాత్రి పగలు రెండు గంటల సమానంగా అనుభవం చేసుకుంటారు. ఇప్పుడు మీ సంపాదనకు చాలా తక్కువ సమయం ఉంది. తర్వాత ఇతరుల సేవలోనే మీ సంపాదన అవుతుంది. ఈ కొద్ది సమయంలోనే పూర్తి లాభం పొందండి. ఎలా ఉన్నా, ఎక్కడ ఉన్నా పరిస్థితులు మారవు. కష్టాలు తేలిక అయితే సంపాదన చేసుకుంటాము అని ఆలోచించకండి. ఇవి రోజురోజుకి విశాల రూపం ధారణ చేస్తాయి. వీటిలో ఉంటూ మీ స్థితి యొక్క పరిపక్వత పొందాలి. అందువలన సమయం, స్వరూపం, స్మృతి మరియు స్థితి యొక్క ధ్యాస ఎంతైనా అవసరం.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-1-70)** ఆదిలో సింధ్ హైదరాబాదు యొక్క శక్తుల శక్తిని చూశారు అదేవిధంగా ఇప్పుడు ఈ దక్షిణ హైదరాబాదుకి కూడా శక్తి చూపించాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (29-6-70)** భక్తులు మరియు ప్రజలు ఎంతమంది తయారయ్యారు? అనేది కూడా తెలుస్తుంది. భక్తులు, ప్రజలు వారి వారి మాలలు సాక్షాత్కారం అవుతాయి. నేను ఏ మాలలో పూస అవుతాను అని మన సాక్షాత్కారం అవుతుంది. ఎవరి భక్తులు ఎక్కువ, ఎవరి ప్రజలు ఎక్కువ తయారవుతారు ఇది కూడా ఒక గుప్త రహస్యం. కొంతమంది రాజధాని పెద్దగా ఉన్నా కాని ధనం తక్కువ ఉంటుంది. కొంతమంది రాజధాని చిన్నగా ఉన్నా ధనం ఎక్కువగా ఉంటుంది. ఇది కూడా గుప్త రహస్యం. భక్తులు అయితే అంతిమంలో నిమిషంలో తయారవుతారు. ఇక్కడే భక్తులు నమస్కారం చేస్తారు. ప్రజలు కాదు. మహిమ చేస్తారు. తర్వాత వారే పూజ చేస్తారు. ఇవన్నీ తర్వాత తెలుస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (24-7-70)** రోజురోజుకి సేవ పెరుగుతుంది. సమస్యలు, సంకల్పాలు కూడా పెరిగిపోతాయి. ప్రేతాత్మలు కూడా వృద్ధి అవుతాయి. బ్రాహ్మణ ఆత్మల శరీరంలో ప్రేతాత్మలు గుప్తరూపంలో ప్రవేశిస్తాయి. దీని ఆధారంగా బుద్ధి స్థిరంగా ఉండదు. చెడు సంస్కారాల ఫోర్సు ఎక్కువగా ఉంటుంది. ఎంతగా మీరు బిందురూపి స్థితిలో ఉంటారో అంతంతగా ప్రేతాత్మలకి ముక్తి ఇవ్వగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-10-70)** ఆత్మను చూడకుండా రూపం(దేహం)వైపు చూస్తే వారికి సత్యయుగంలో శ్మశానవాటికలో పాత్ర లభిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (15-4-71)** ప్రదర్శినిలో పరిచయం చెప్పే సమయంలో ఎక్కువ మంది గుంపుగా వచ్చేస్తే ఏమి చేస్తారు? వరుసలో నిలబెట్టి క్లుప్తంగా సందేశం ఇస్తారు కదా! రచన యొక్క జ్ఞానం ఇవ్వలేరు, కేవలం రచయిత బాబా యొక్క పరిచయాన్ని మరియు సందేశాన్ని ఇస్తారు. అదేవిధంగా అంతిమంలో బికారీల వరుస పెరిగిపోయినప్పుడు ఇదే సందేశాన్ని ఇవ్వగలరు. కానీ ఆ ఒక్క సెకను యొక్క సందేశం శక్తిశాలిగా ఉంటుంది. అంతిమంలో ఇచ్చిన ఆ సందేశం ఆ ఆత్మలలో సంస్కార రూపంలో నిండిపోతుంది. సర్వ ధర్మాత్మలు కూడా ఇదే భిక్ష అడగడానికి వస్తారు. క్రీస్తు కూడా బికారి రూపంలో వచ్చినట్లు చెప్తారు కదా! అంటే ధర్మపితలు కూడా మీ వద్దకు బికారి రూపంలో వస్తారు. వారికి ఏమి శిక్షణ ఇస్తారు? కేవలం సందేశం మాత్రమే ఇవ్వగలరు కానీ ఆ సందేశం ఎంత శక్తిశాలిగా ఉంటుందంటే ఆ సందేశం యొక్క శక్తిశాలి సంస్కారం ద్వారా వారు ధర్మస్థాపన చేయటానికి నిమిత్తమవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (27-7-71)** రోజురోజుకి ఎంతెంత మీ స్మృతిలో సమర్థత వస్తుందో అంటే మీ ఆత్మ రూపీ నేత్రం శక్తిశాలిగా అవుతుందో, అంతంత వచ్చే విఘ్నం ముందుగానే తెలుస్తుంది. ఈరోజు ఈ పరీక్ష రానున్నది అని ముందుగానే స్పష్టంగా అనుభవం అవుతుంది. ముందుగానే తెలిసిన కారణంగా ఆ విఘ్నంపై విజయం పొందుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(19-9-72)** ఇప్పుడు గుప్తంగా ఉన్న కారణంగా బాబాని తెలుసుకోవటం లేదు, శ్రేష్ఠాత్మలని తెలుసుకోవటం లేదు సాధారణంగా భావిస్తున్నారు. మీ యొక్క శ్రేష్ఠ భాగ్యం ప్రత్యక్షరూపంలో సాక్షాత్కారమయ్యే సమయం ఎంతో దూరంలో లేదు. అప్పుడు అందరూ మేల్కొంటారు, భ్రమిస్తారు, ఏడుస్తారు, పశ్చాత్తాపపడతారు కాని బాబాని పొందలేరు. ఆ సమయంలో మీకు సంతోషం ఉంటుంది. "మేము మొదటే గ్రహించి అధికారి అయ్యాము" అని.

**శివపరమాత్మ మహావాక్యం:-** బ్రాహ్మణాత్మలకు బాబా సమయం యొక్క సూచన ఇస్తున్నారు అందువలనే మీ జడచిత్రాల ఎదురుగా గంట కొడతారు. ముందు చాలా పరీక్షలు రానున్నాయి. సంకల్పంలో, కలలో కూడా చూడనటువంటి పరిస్థితులు రానున్నాయి. భయానక దృశ్యాలైనా, నవ్వు వచ్చే దృశ్యాలైనా రెండూ సాక్షిగా చూడండి. ఏ ఆత్మ రమణీయ పాత్ర అభినయిస్తున్నా, గంభీర పాత్ర అభినయిస్తున్నా సాక్షి దృష్టిలో చూడాలి. భయపడకూడదు, యుద్ధం చేయకూడదు. ప్రతి విషయంలో కళ్యాణం ఉంటుంది. బుద్ధి యొక్క సంలగ్నత, ఏకీరస స్థితి, సాక్షీ స్థితి తండ్రి మరియు వారసత్వం యొక్క ఆనందంలో ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(13-4-73)** అంతిమంలో పురుషార్థం చేసే సమయం ఉండదు మరియు ఆత్మలలో శక్తి కూడా ఉండదు. అటువంటి ఆత్మలకు మీరు మహాదాని అయ్యి సహయోగం ఇచ్చి వారి భావనకు ఫలం ఇచ్చేటందుకు నిమిత్తం అవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** ఇప్పుడు సమయం అతి వైపుకు పరుగుపెడ్తుంది. అతి అంతిమానికి గుర్తు. సంపన్నంగా అయ్యే ఆత్మల ఎదురుగా ఇప్పుడు పరీక్షలు లేదా విఘ్నాలు అతి రూపంలోనే వస్తాయి. అయినా ఆశ్చర్యం చెందనవసరం లేదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(30-5-74)** ఇప్పుడు పరివర్తన చేసుకునే సమయం కొంచెం మిగిలియుంది. తరువాత ఆ సమయం కూడా సమాప్తి అయిపోతుంది. అప్పుడు ఎవరు ఎంత పురుషార్థం చేయగలిగారో అంత వరకే ఉండిపోతుంది. తర్వాత ఎన్ని అర్జీలు పెట్టుకున్నా ఫలితం రాదు. వృధా అయిపోతుంది. శివబాబా కొంచెం సమయం ముందుగానే హెచ్చరిస్తున్నారు. అందువలన చివర వచ్చిన వారు కూడా బాబాని నిందించే అవకాశం లేదు. అందువలన సెకను, సెకను లేదా ప్రతి సంకల్పం యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని స్వయాన్ని మహాన్‌గా తయారుచేస్కోండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(23-10-75)** అంతిమ సమయంలో మీకు సంపూర్ణ స్థితి లేకపోతే విశ్వ సమ్మేళన వేదికపై సందేశం ఇవ్వలేరు అంటే బాబాని ప్రఖ్యాతి లేదా ప్రత్యక్షం చేయలేరు. అందువలన వేచి చూడటం వదలి స్వయం సిద్ధం అవ్వండి. అధికారి అవ్వండి. ప్రకృతిని ఆజ్ఞాపించగల సమర్ధ స్థితిని తయారుచేస్కోండి. సంఘటితరూపంలో బ్రాహ్మణాత్మలందరిలో సర్వ ఆత్మలను దుఃఖం నుండి విడిపించాలనే శుభ కామన ఎప్పటి వరకూ మనసుతో ఉత్పన్నం అవ్వదో అప్పటి వరకూ విశ్వపరివర్తన జరగదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(2-2-76)** ఎక్కడ బ్రాహ్మణుల సంఘటన ఉంటుందో అదే మధువనం. ప్రతీ విదేశీ స్థానం మధువనంలా తయారుచేయండి. మధువనం తయారుచస్తే అక్కడికి బాప్‌దాదా వస్తారు. ఎందుకంటే బాప్‌దాదా ప్రతిజ్ఞ మధువనంలో రావటం. ఎక్కడ మధువనమో అక్కడ బాబా ఉంటారు. ఇక ముందు చాలా అద్భుతాలు చూస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(3-12-78)** ఇది సత్యమైన అభ్యాసం. ఇది అనేక అయథార్థ అభ్యాసాల ముందు ప్రత్యక్షమై పోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(18-2-84)** ఇప్పుడు శివబాబా ద్వారా సహజంగా మరియు చాలా ఖజానాలు లభించిన కారణంగా అప్పుడప్పుడు స్వయం యొక్క మరియు ఖజానాల విలువని సాధారణంగా భావిస్తున్నారు. కాని ఒక్కొక్క మహావాక్యం, ఒక్కొక్క సెకండు మరియు ఒక్కొక్క బ్రాహ్మణ జీవితం యొక్క శ్వాస విలువ ఇక ముందు ఎక్కువగా అనుభవం చేసుకుంటారు. ఇప్పుడు మీరు ఇతరులను ఆహ్వానిస్తున్నారు. కానీ మీతో ఒక్క

సెకను కలుసుకోవటానికి చాలా చాలా శ్రమిస్తారు. “మమ్మల్ని కలుసుకోనివ్వండి” అంటారు. మీ విలువ మీ కంటే ఇతరులే ఎక్కువగా గ్రహిస్తారు. ఇప్పుడు సోమరితనం, సాధారణత మీకు ఎక్కువయిన కారణంగా మీ శ్రేష్ఠతను విశేషతలను మర్చిపోతున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-1-87)** పగలు నిద్రపోయి రాత్రి మేల్కొని యోగం చేసుకోవలసిన రోజులు కూడా రానున్నాయి. ఇప్పుడు మధువనంలో కుర్చీలు లభిస్తున్నాయి. ముస్ముందు కుర్చీలు సరిపోక పర్వతాలనే కుర్చీగా చేసుకుని యోగం చేసుకోవలసి వస్తుంది. ఇప్పటి నుండి సిద్ధి స్వరూపంగా అనుభవం చేసుకుంటే సాధనాలకి అతీతంగా అయి విజయం పొందగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:-(21-1-87)** సత్యయుగంలో మంత్రి ఉండరు. కానీ తోడుగా సమీప సంబంధీకులు ఉంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (21-1-87)** మధువనం వచ్చాము. బాబాను చూశాము. మధువనం చూశాము అని వచ్చేవరకు నియమాలలో పక్కాగా ఉండి తిరిగి స్వ స్థలం చేరుకున్నాక మర్చిపోతే శ్రేష్ఠ బ్రాహ్మణ జీవితం తయారవదు. ఇక్కడ ముఖ్య నియమం ప్రతి సెకండు ప్రతి అడుగులో అతీంద్రియ సుఖం అనుభవం అవుతుండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-(11-4-86)** ఎవరి ఇంటికి భగవంతుడు అతిథి అయ్యి వచ్చారో వారు ఎంత భాగ్యశాలి!

**శివపరమాత్మ మహావాక్యం:- (18-5-69)** కొంతమంది మీ ఎదురుగా వచ్చే ఆత్మలలో లోపల ఒకటి బయటికి ఇంకోలా ఉంటారు. పరీక్ష చేయటానికి వస్తారు. కొంతమంది రంగు రూపం ద్వారా కృత్రిమ రూపంలో కూడా పరిశీలించటానికి వస్తారు. రకరకాల రూపాలలో వస్తారు. వీరు ఎందుకు వచ్చారు? అని పరిశీలించే ధ్యాస ఉండాలి. వీరి వృత్తి ఏమిటి? మరియు అసురీ ఆత్మల నుంచి కూడా చాలా సంభాళించుకోవాలి. ఇలా రోజు రోజుకి చాలా వస్తాయి. చాలా పాప ఆత్మలు తయారవుతాయి. ఆపదలు, అకాల మృత్యువులు, పాప కర్మలు పెరిగిపోతే తమ కోర్కెలు తీర్చుకోవటానికి అసురీ ఆత్మల రూపంలో భ్రమిస్తాయి. అందువలన ఇది కూడా చాలా సంభాళించుకోవాలి. కొందరిలో అసురీ ఆత్మ వస్తే దానిని పోగొట్టటానికి ధూపం వెలిగిస్తారు మరియు అగ్నిలో వస్తువు కాల్చి వాత పెడతారు లేదా ఎండు మిరపకాయలు తినిపిస్తారు. కానీ మీరు యోగాగ్నితో ఎదుర్కోవాలి. ప్రతీ కర్మేంద్రియాన్ని యోగాగ్నిలో కాలిస్తే మరలా ఏదీ యుద్ధం చేయదు. కొద్దిగా ఎక్కడైనా ఏ కర్మేంద్రియమైనా బలహీనంగా ఉంటే అది ప్రవేశిస్తుంది. ఆ అసురీ ఆత్మలు కూడా చాలా శక్తిశాలిగా ఉంటారు. ఆ మాయా శక్తి కూడా తక్కువ కాదు. ఇది చాలా ధ్యాస ఉంచుకోవాలి. మరియు ప్రకృతి ఆపదలు కూడా తమ కర్తవ్యం చేస్తాయి. వాటిని ఎదుర్కోవటానికి ఆ సమయంలో శక్తిరూపం అవసరం.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-1-70)** సెకను సెకను మనసా, వాచా, కర్మణాలను చూసుకోవాలి. శివబాబాకి అయితే చూడటం కష్టమేమీ కాదు. చూడటానికి ఏ ఆధారం అవసరం లేదు. ఎక్కడ నుండి అయినా చూడగలరు. పాతవాళ్ళ కంటే కొత్తవాళ్ళకే మేము చేసి చూపిస్తాము అనే ఉత్సాహం ఎక్కువ ఉంటుంది. ఇటువంటి తీవ్ర విద్యార్థులు కూడా ఉంటారు. కొత్త వాళ్లే అద్భుతం చేయగలరు. ఎందుకంటే సమయం వారికి కూడా స్పష్టంగా కనిపిస్తుంది. సమయం, పరిస్థితుల సహయోగం ఉంది. ఇప్పుడు పురుషార్థం ఎలా చేయాలో పరిస్థితులు కూడా చూపిస్తున్నాయి. పరీక్షలు ప్రారంభం అయితే పురుషార్థం చేయలేరు. ఇక అంతిమ పేపరు మొదలవుతుంది. మీరు పేపరు కంటే ముందుగానే చేరుకున్నారు. సరైన సమయానికి చేరుకున్నారు. ఇది కూడా మీ సౌభాగ్యంగా భావించాలి. పేపరు ఇచ్చేటందుకే వచ్చారు కదా! పేపరు మొదలయితే తలుపులు మూసేస్తారు. మొదట్లో వచ్చిన వారికి వైరాగ్యం ఇవ్వవలసి వచ్చింది. ఈ రోజుల్లో పరిస్థితులే వైరాగ్యం ఇప్పిస్తున్నాయి. మీరు భూమిని తయారుచేయటానికి ఆలస్యం లేదు. జ్ఞానంపై నిశ్చయం అనే పక్కా బీజం వేస్తే ఫలితం తయారయిపోతుంది. ఇది ఎలాంటి బీజం అంటే చాల తొందరగా ఫలం ఇస్తుంది. ఈ బీజం చాలా శక్తిశాలి. కానీ దానిని పాలన చేయటం మీ పని. బాబా సర్వ శక్తివంతుడే కానీ పిల్లలకు సంకల్పాలను ఆపుకునే శక్తి కూడా లేదు, స్వయాన్ని

కూడా మార్చుకోవటం లేదు. బాబా ఏమిటి, మేము ఏమిటి అని ఆలోచిస్తే మీపై మీకే సిగ్గు వేస్తుంది. మీ నడవడికలో పరివర్తన తీసుకురావాలి. మీ వాణి ద్వారా ఇతరులు అంతగా అర్థం చేసుకోలేరు. కానీ మీ పరివర్తన చూసి వారే అడుగుతారు మిమ్మల్ని ఈ విధంగా తయారుచేసినవారు ఎవరు? అని.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-10-70)** ఇప్పటి వరకూ కేవలం ధ్వని వ్యాపించే వరకు ఫలితం ఉంది. ధ్వని వ్యాపించటంలో పాస్ అయిపోయారు. కానీ ఆత్మలని బాబా సమీపంగా తీసుకువచ్చే ఆహ్వానం కూడా ఇప్పుడు చేయాలి. ధ్వని వ్యాపించింది. కానీ ఆత్మలను ఆహ్వానం చేయటం మరియు బాబాకి సమీపంగా తీసుకురావటం ఇప్పుడు ఈ పురుషార్థం మిగిలియుంది. ఎందుకంటే స్వయం కూడా మాటలకి అతీతంగా వెళ్ళే కోరికతో ఉన్నారు. అభ్యాసిగా కాలేరు. అందువలన మాట ద్వారా ధ్వని చేరుతుంది. కానీ ఎంత స్వయం మాటలకి అతీతంగా అయ్యి సంపూర్ణతలోకి వస్తారో అంత ఆత్మలని ఆహ్వానం చేయగలరు. ఇప్పుడు ఆహ్వానం చేస్తున్నారు కానీ ఫలితం రాకపోకలలో ఉంది. వస్తున్నారు, వెళ్తున్నారు. కానీ ఆహ్వానం తర్వాత ఆహుతి అవ్వాలి. ఇప్పటి వరకూ మాస్టర్ రచయితగా మీరు రచన యొక్క ఆకర్షణలో అక్కడక్కడ ఆకర్షితం అయిపోతున్నారు. అందువలన ఎవరు ఎంత మరియు స్వయం ఎలా ఉంటే అంతే ఉదాహరణ అవ్వగలరు. ఇప్పటి వరకూ శక్తిరూపం, మహావీర స్వరూపం మీ నయనాలలో మరియు నడవడికలో లేదు. శక్తి లేదా మహావీరత ముఖం ఇలా కనిపిస్తుంది- ఏ అసురీ లక్షణాలకి ధైర్యం ఉండదు. కానీ ఇప్పటి వరకూ అసురీ లక్షణాలతో పాటూ అక్కడక్కడ అసురీ లక్షణాల వారు మిమ్మల్ని ఆకర్షితం చేస్తున్నారు. దీనిని మీరు రాయల్‌రూపంలో వాతావరణం అలా ఉంది అంటారు. వైబ్రేషన్ అలా ఉంది, సమస్య అలా ఉంది. అందువలన ఓడిపోయాము అంటారు. కారణం చెప్పటం అంటే మిమ్మల్ని మీరు కారాగారంలో బంధించుకోవటం. ఇప్పుడు సమయం గడిచిపోయింది. ఇప్పుడు బాబా కారణాలు వినరు. చాలా సమయం విన్నారు. కానీ ఇప్పుడు ప్రత్యక్ష కార్యం చూపించాలి. కారణాలు కాదు. ఇప్పుడు కొద్ది సమయంలో ధర్మరాజు రూపం ప్రత్యక్షం అనుభవం చేసుకుంటారు. ఎందుకంటే ఇప్పుడు అంతిమ సమయం అనుభవం చేసుకుంటారు. ఇంత సమయం తండ్రి రూపంలో కారణాలు విన్నారు, స్నేహం ఇచ్చారు, దయ చూపించారు. కానీ ఆ రోజులు కొద్దిగా ఉన్నాయి. మరలా ఒక సంకల్పం, పొరపాటు ద్వారా ఒకటికి **100** రెట్లు ఎలా లభిస్తుందో అనుభవం చేసుకుంటారు. ఇప్పుడిప్పుడే చేశారు మరియు ఇప్పుడిప్పుడే దానికి ఫలం లేక శిక్ష ప్రత్యక్ష రూపంలో అనుభవం చేసుకుంటారు. ఇప్పుడు ఈ సమయం చాలా త్వరలో రానున్నది. అందువలనే శివబాబా సూచన ఇస్తున్నారు. ఎందుకంటే శివబాబా పిల్లల స్నేహీ. ఇప్పుడు మాస్టర్ రచయిత నషా ధారణ చేసి రచన యొక్క సర్వ ఆకర్షణల నుండి మిమ్మల్ని మీరు దూరం చేసుకుంటూ ఉండండి. బాబా ఎదురుగా రచన ఉంది. కాని ఇప్పుడు ఇలాంటి సమయం రానున్నది. మాస్టర్ రచయిత, మాస్టర్ జ్ఞాన స్వరూపులు అయిన మీకు శక్తి శాలి స్థితి లేకపోతే రచన ఇంకా రకరకాల రంగురూపం రచిస్తుంది. అందువలన సంపూర్ణం అవ్వటానికి మీ స్థితిలో పూర్తిగా స్థితులవ్వండి. ఎప్పుడు ఫెయిల్ కారు. ఇప్పుడు చిన్నతనం యొక్క పొరపాట్లు ఉన్నాయి. ఈ **4** రకాల పొరపాట్లు సత్యయుగంలో మర్చిపోయినట్లు ఇప్పుడు మర్చిపోకండి. శక్తిశాలి స్వరూపం, శస్త్రధారి స్వరూపం, సదా జాగృతి స్వరూపం మీ ప్రత్యక్షరూపం చూపించండి. ఇప్పుడు మీ భక్తులు గుప్త వేషధారి దేవతలను పొందటానికి భ్రమిస్తున్నారు. మీ సంపూర్ణ మూర్తి ప్రత్యక్షం అయినప్పుడే భక్తులు ప్రత్యక్షంలో తమ ఇష్టదేవతని పొందుతారు. ఇప్పుడు అనేక రకాలుగా ఉంది. ధ్వని వింటారు. కానీ ఇది కూడా స్మృతి ఉంచుకోవాలి. ఒక వైపు అసురీ ఆత్మల ధ్వని, ఆకర్షణ ఇంకా పూర్తి ఫోర్సులో ఉంటాయి. రెండవ వైపు మీ భక్తుల యొక్క పిలుపు కూడా అనేక రకాలుగా మరియు పూర్తి ఫోర్సుతో ఉంటుంది. ఇప్పుడు ప్రత్యక్ష రూపంలో ఏది తీసుకురావాలి. ఏది తీసుకురాకూడదు. ఈ పరిశీలన కూడా బుద్ధి యొక్క పని. అందువలన ఇప్పుడు రచయిత సమయం అయిపోయింది. ఇప్పుడు ఆత్మీయత యొక్క సమయం. ఒకవేళ ఆత్మీయత లేకపోతే రకరకాల మాయా రంగులోకి వచ్చేస్తారు. అందువలన ఈరోజు శివబాబా సూచన ఇస్తున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:-(21-1-71)** మనం ప్రతీ అడుగు ధ్యాస ఉంచుకుని వేయాలి. అటువంటి సమయం ఇప్పుడు నడుస్తుంది. అటెన్షన్ లేని కారణంగా పురుషార్థం యొక్క టెన్షన్ వస్తుంది. అందుకు కేవలం ఒకే శబ్దాన్ని కలపండి. అది అటెన్షన్. అప్పుడే మనం సంపూర్ణ స్వరూపంగా కాగలం. కాబట్టి అడుగు అడుగులో అటెన్షన్ ఉండాలి. ఈ రోజుల్లో సర్వ ఆత్మలకు సుఖం, శాంతి యొక్క అనుభవం చేయించాలంటే ముందు స్వయం అనుభవీ స్వరూపంగా కావాలి. అప్పుడే సర్వాత్మల యొక్క కోరికలు పూర్తి చేయగలం. ఏ విధంగా అయితే ధనం యొక్క బికారీలు ధనవంతుల దగ్గరకు వస్తారో అదే విధంగా శాంతి యొక్క బికారీ ఆత్మల యొక్క దాహం తీర్చాలంటే స్వయం ఇప్పటి నుండీ అతీంద్రియ సుఖం, సర్వ శక్తులతో సదా నిండుగా ఉండాలి. మనం సర్వ శక్తుల యొక్క ఖజానాలను, అతీంద్రియ సుఖం యొక్క ఖజానాలను కేవలం స్వయం కోసమే కాకుండా ఇతరులను కూడా సంపన్నం చేసే విధంగా జమా చేసుకోవాలి. ఎందుకంటే మీరు సర్వ ఆత్మల జోలె నింపే దాత పిల్లలు కదా! ఇప్పుడు ఇటువంటి దృశ్యం త్వరలో రానున్నది. చివరికి కొన్ని రోగాలకి డాక్టర్లు కూడా మందులు ఇవ్వలేరు. అప్పుడు అందరూ మీ దగ్గరకు వస్తారు. నెమ్మది నెమ్మదిగా "శాంతి, సుఖం యొక్క అనుభవం బ్రహ్మకుమారీస్ వద్ద లభిస్తుంది" అనే మాట ఇప్పుడు రానున్నది. భ్రమించే అనేకాత్మలు చివరికి మీ దగ్గరకే వస్తాయి. కాబట్టి అనేక ఆత్మలని సంతుష్టం చేయటానికి మీరు ప్రతి కర్మ ద్వారా సంతుష్టిగా అయ్యారా? స్వయం సంతుష్ట ఆత్మయే సర్వులని సంతుష్టం చేయగలదు. కాబట్టి ఇప్పుడు ఇటువంటి సర్వీస్‌కి మిమ్మల్ని మీరు తయారుచేసుకోండి. ఆవిధంగా భ్రమించే ఆత్మలు 7 రోజుల కోర్సు కోసం ఆగరు. ఆ సమయంలో ఆ ఆత్మలకి అనుభవం చేయించాలి. కాబట్టి ఇప్పుడు మన బ్రాహ్మణుల కర్తవ్యాన్ని సంపన్నం చేసుకుని సంపూర్ణంగా అవ్వాలి. అర్థమైందా? ఏం సర్వీస్ చేయాలి? ఎప్పుడైతే మన వ్యక్తంలో బిజీగా ఉంటామో అప్పుడే అవ్యక్తంగా బాబా నుండి సహాయం లభిస్తుంది. ఎవరికైతే ధైర్యం ఉంటుందో వారికి బాబా సహాయం చేస్తారు. ఏ విధంగా అయితే మొట్టమొదట్లో వతనం యొక్క అనుభవాలు అయ్యేవో అదే విధంగా మధ్యలో కూడా అవుతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-(21-1-72)** ఒకవేళ సూక్ష్మ సంకల్పంతో కూడా తేలిక స్థితి లేకపోతే, అతీతం కాకపోతే అతీత స్థితిని అనుభవం చేసుకోలేరు. ఇప్పుడు మహారథీలు అభ్యాసం చేయాలి. పూర్తిగా అతీత స్థితి అనుభవం అవ్వాలి. ఈ స్థితిలో ఉండటం ద్వారా ఇతర అనేక ఆత్మలకి ఎవరైతే మీ సత్యయుగీ కుటుంబంలో సమీపంగా వచ్చేవారు ఉంటారో, వారికి మీ ఫరిస్తా మరియు భవిష్య రాజ్య పదవి రెండూ కలిసి సాక్షాత్కారం అవుతాయి. ఎలా అయితే ఆదిలో బ్రహ్మ యొక్క సంపూర్ణ స్వరూపం మరియు కృష్ణుని స్వరూపం రెండూ వెనువెంట సాక్షాత్కారం చేసుకునేవారో అలాగే ఇప్పుడు వారికి మీ రెండు రూపాలు సాక్షాత్కారం అవుతాయి. నెంబర్ అనుసరించి ఈ స్థితి వస్తూ ఉంటే మీకు కూడా ఈ రెండు సాక్షాత్కారాలు అవుతాయి. ఇప్పుడు అది పూర్తి అభ్యాసం అయితే నలువైపుల నుండి ఇదే సమాచారం రావటం ప్రారంభం అవుతుంది. ఎలా అయితే ఆదిలో ఇంట్లో కూర్చుని ఉండగానే సమీపంగా వచ్చే ఆత్మలకి సాక్షాత్కారం అయ్యేది కదా! అలాగే ఇప్పుడు కూడా సాక్షాత్కారం అవుతుంది. ఇక్కడ కూర్చుని ఉండగానే విశ్వంలో మీ సూక్ష్మరూపం సేవ చేస్తుంది. ఇప్పుడు ఇదే సేవ మిగిలిఉంది. సాకారంలో అందరూ ఉదాహరణ చూశారు. అన్ని విషయాలు నెంబర్ అనుసరించి డ్రామానుసారంగా జరుగుతాయి. ఎంతెంత స్వయం ఆకారీ ఫరిస్తా స్వరూపంలో స్థితులవుతారో అతంత వారి ఫరిస్తా స్వరూపం సేవ చేస్తుంది. ఆత్మకి మొత్తం విశ్వం అంతా తిరగటానికి ఎంత సమయం పడుతుంది? కనుక ఇప్పుడు మీ సూక్ష్మరూపం కూడా సేవ చేస్తుంది. కానీ ఎవరైతే ఈ అతీత స్థితిలో ఉంటారో వారే ఫరిస్తా రూపంలో స్థితులవుతారు. ఆదిలో అందరికీ సాక్షాత్కారాలు అయ్యేవి. ఫరిస్తా రూపంలో సంపూర్ణ స్థితి మరియు పురుషార్థ స్థితి రెండు వేరు వేరుగా ఉండేవి. ఎలా అయితే సాకార బ్రహ్మ మరియు సంపూర్ణ బ్రహ్మ వేరు వేరుగా సాక్షాత్కారం అయ్యేవారో అలాగే అనన్య పిల్లల ద్వారా సాక్షాత్కారం అవుతుంది. అలజడి వచ్చినప్పుడు సాకార శరీరం ద్వారా ఏమీ చేయలేము. ఈ సర్వీస్ ద్వారానే ప్రభావం వడుతుంది. ఆదిలో సాక్షాత్కారాల ద్వారా ప్రభావం పడింది కదా! అలాగే అంతిమంలో ఈ సర్వీస్ జరగనుంది. మీ సంపూర్ణ స్థితి యొక్క సాక్షాత్కారం అవుతుందా? ఇప్పుడు

శక్తులను పిలవటం ప్రారంభమయ్యింది. ఇప్పుడు పరమాత్మని కూడా పిలుస్తున్నారు. శక్తుల పిలుపు వేగంగా ఉంది. కనుక మధ్య మధ్యలో ఇలాంటి అభ్యాసం చేయాలి. అలవాటు అయితే ఆనందం అనుభవం అవుతుంది. ఒక సెకనులో ఆత్మ శరీరం నుండి అతీతం అయిపోతుంది. అభ్యాసం అయిపోతుంది. ఇప్పుడు ఇదే పురుషార్థం చేయాలి. వర్తమాన సమయంలో పురుషార్థంలో స్థితులు ఉన్నాయి. ఈ మూడు స్థితులు ప్రతి ఒక్కరు తమ శక్తిననుసరించి దాటుతూ వస్తున్నారు. ఆ మూడు స్థితులు ఏమిటి? 1) వర్ణన చేయటం 2) మననం చేయటం 3) మగ్న స్థితి. ఎక్కువ మంది వర్ణనలో ఉన్నారు. మనన శక్తి మరియు మగ్న స్థితి తక్కువగా ఉన్న కారణంగా ఆత్మలలో ఆత్మిక శక్తి తక్కువగా ఉంది. కేవలం వర్ణన చేయటం ద్వారా బాహర్ముఖ శక్తి కనిపిస్తుంది. కానీ దాని ప్రభావం పడదు. మననం చేస్తున్నారు. కానీ ప్రతీ పాయింటు మననం చేయటం ద్వారా శక్తి స్వరూపం యొక్క వెన్న వస్తుంది. దాని ద్వారా శక్తి పెరుగుతుంది. పద్ధతులు ఆలోచిస్తున్నారు. దానితో పాటూ వెనువెంట సర్వ శక్తుల అలంకరణ ఏదైతే ఉండాలో అది ఉండటం లేదు. ఏ విధంగా అయితే ఎంత విలువైన వస్తువైనా కానీ ఒకవేళ దానిని సరిగా అలంకరించకపోతే ఆ వస్తువు యొక్క విలువ ఉండదో అదే విధంగా జ్ఞానం యొక్క మననం నడుస్తుంది. కానీ మీలో ఒక్కొక్క పాయింటు ద్వారా శక్తిని నింపుకోవాలి. అది తక్కువ నింపుకుంటున్నారు. అందువలన శ్రమ ఎక్కువ. ఫలితంగా మనసులో ఉత్సాహ ఉల్లాసాలు కనిపించటం లేదు. ఏదైతే ఏకీరస స్థితి ఉండాలో అది ఉండటం లేదు. ఒక్కొక్క పాయింట్‌ని మననం చేయటం ద్వారా మీ ఆత్మలో శక్తి నిండుతుంది. ఈ అనుభవంలో చాలా వెనుకబడి ఉన్నారు. అందువలన ఈ అంతర్ముఖత, అతీంద్రియ సుఖం యొక్క ప్రాప్తిని అనుభవం చేసుకోవటం లేదు. ఎప్పటి వరకూ అయితే అతీంద్రియ సుఖం సర్వ ప్రాప్తుల ఆకర్షణ ఉండదో అప్పటి వరకూ ఏదోక అల్పకాలిక వస్తువు తన వైపు ఆకర్షితం చేస్తుంది. కనుక వర్తమాన సమయంలో మనన శక్తి ద్వారా ఆత్మలో శక్తి నింపుకోవాలి. దీని ద్వారా మగ్నస్థితి వస్తుంది. మరియు విఘ్నాలు ఉండవు. ఆత్మీయత శక్తి పెరిగినప్పుడు విఘ్నాల అల రాదు. వర్తమాన సమయం శివరాత్రి సర్వీస్‌కి ముందే స్వయం శక్తి నింపుకునే బలం కావాలి. యోగం యొక్క ప్రోగ్రామ్స్ పెట్టుకుంటున్నారు. కానీ యోగం ద్వారా శక్తుల యొక్క అనుభవం చేసుకోవటం మరియు చేయటం ఈ క్లాస్‌లు అవసరం. ప్రత్యక్షంగా మీ బలం ఆధారంగా ఇతరులకి బలం ఇవ్వాలి. కేవలం బయట సర్వీస్ ప్లాన్ ఆలోచించటం కాదు. కానీ పూర్తిగా అందరి వైపు దృష్టి ఉండాలి. నిమిత్తమైన వారు మా పుష్పగుచ్ఛం ఏ విషయంలో బలహీనంగా ఉంది అని ఆలోచించాలి. ఏదైనా బలహీనత ఉంటే దానిపై కఠిన దృష్టి ఉండాలి. సమయాన్ని చూస్తూ బలహీనతలను సమాప్తి చేసుకోవాలి. శక్తుల ప్రభావం లోపంగా ఉన్న కారణంగా నడుస్తూ నడుస్తూ అన్ని విషయాలలో బలహీనత వస్తుంది. అందువలన వినాశీ తయారీలు కూడా వేగంగా తయారయి మరలా బలహీనం అయిపోతున్నాయి. స్థాపనలో శక్తి లేకపోతే వినాశనంలో ఎలా వస్తుంది? ఆదిలో శక్తి స్థితి యొక్క ఎంత సంతోషం ఉండేది? ఎవరిపై వారికి దృష్టి ఉండేది. విఘ్నాలు ఏమిటి? మాయ ఏమిటి? వీటిపై కఠిన దృష్టి ఉండేది. మీ కర్మల గతిపై ధ్యాస ఉంచాలి. డ్రామానుసారంగా నెంబర్‌వారిగా అవ్వాల్సిందే ఏదోక కారణంగా క్రిందికి రావలసిందే. కానీ మరలా శక్తి నింపుకునే కర్తవ్యం చేయాలి. సాకార బాబాని చూశారు కదా! అలాంటి సమయం వచ్చినప్పుడు రాత్రి, పగలు శక్తి ఇచ్చే ధ్యాస ఉండేది. దీని ద్వారా అనేక ఆత్మలకి అనుభవం అయ్యేది. రాత్రి కొంత సమయం తీసి శక్తి ఇచ్చే సేవ చేయాలి. లైట్ హౌస్, మైట్ హౌస్ అయ్యి ఈ సేవ ఎక్కువ చేయాలి. నలువైపులా శక్తి ప్రకాశం యొక్క ప్రభావం వ్యాపింపచేయాలి. ఇప్పుడు ఈ సేవ అవసరం. ఎలాగైతే ఎవరైనా ధనవంతులు ఉంటే వారి సంబంధీకులకి సహాయం ఇచ్చి పైకి తీసుకువస్తారు. అలాగే వర్తమాన సమయంలో మన సంబంధ సంపర్కంలోకి వచ్చిన బలహీన ఆత్మలకు విశేష శక్తి ఇవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (3-8-75)** నాలుగు వైపులా సమయ ప్రమాణంగా అలజడులు పెరిగిపోనున్నవి. వాటి ప్రభావం ఆత్మిక సేన అయిన మనపై కూడా పడుతుంది. రోజు రోజుకీ సంపూర్ణత యొక్క సమయం ఎంత సమీపంగా వస్తుందో అంతంత అలజడులు పెరిగిపోతాయి కానీ తరగవు. నాలుగువైపుల నుండి ఏదో లాగుతున్న

జీవితంలా అనుభవం చేసుకుంటారు. ఒకవైపు ప్రకృతి యొక్క చిన్న చిన్న ఆపదలు లేదా నష్టాలు యొక్క అలజడి, రెండోవైపు ఈ ప్రపంచ గవర్నమెంటు యొక్క కఠిన నియమాలు, మూడో వైపు వ్యవహారంలో లోటు యొక్క అలజడి, నాల్గవ వైపు లౌకిక సంబంధీకుల స్నేహం, స్వార్థంగా ఉన్న కారణంగా సంతోషం స్వల్పకాలంగా ఉంటుంది. అది కూడా సమాప్తి అయిపోయి భయం యొక్క అలజడి, ఇలా నాలుగు వైపులా అలజడులు పెరగనున్నాయి. ఎక్కడికి వెళితే అక్కడే అలజడి. ఎలాగైతే శరీరంలో ఏదైనా నరం లాగుతుంటే ఎంత అలజడి అయిపోతాం? బుద్ధి లాగేస్తూ ఉంటుంది. అదేవిధంగా సంపాదించినా కష్టమే, సంపాదించక పోయినా కష్టమే. అటువంటి వాతావరణం తయారవుతుంది. ఇటువంటి సమయంలో ఈ వాతావారణం యొక్క ప్రభావం బలహీన ఆత్మలపై సహజంగా పడుతుంది. ఏమి అవుతుంది? ఇలా అవుతుంది? అనే భయం యొక్క ఆలోచనల యొక్క భారం పడకూడదు. దీని కోసం మధ్య మధ్యలో స్మృతి యాత్ర యొక్క విశేష కార్యక్రమాలు జరగాలి. దీని ద్వారానే ఆత్మల యొక్క కోట గట్టిగా అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** మొదట నియమ పూర్వకంగా ఉండకూడదు. ప్రేమగా ఉండాలి. ప్రేమని ఇవ్వాలి. తర్వాత నియమం చెప్పాలి. వారికి ప్రేమ ఇచ్చిన తర్వాత నియమం చెప్తే అది స్నేహ సాధనంగా భావిస్తారు. ఎందుకంటే బయటికి మెరిసేలాంటి ప్రపంచంలో విజ్ఞాన సాధనాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. కానీ ఎంతెంత రకరకాల అల్పకాలిక ప్రాప్తినిచ్చే సాధనాలు వస్తుంటాయో అంతంత ఆత్మిక ప్రేమ, స్వార్థ రహిత ప్రేమ సమాప్తి అయిపోతుంది. అందువలన ఎన్ని రకాల సాధనాలు ప్రాప్తించినా కానీ స్నేహం అనేది అప్రాప్తిగా ఉన్న కారణంగా సంతుష్టిగా ఉండలేకపోతున్నారు. ఇంకా రోజు రోజుకీ ఈ అసంతుష్టత పెరిగిపోనున్నది. అనుభవం కూడా చేసుకుంటారు. “ఈ సాధనాలు గమ్యం నుండి దూరం చేసేవి, భ్రమించేలా చేసేవి, ఇవి ఆత్మకి దాహం ఇచ్చేవి” అని. గ్రుడ్డివారి సంతానం కూడా గ్రుడ్డివారే అనే మహిమ ఉంది కదా!

అదే విధంగా వీరందరూ మార్గం యొక్క దప్పికతో సర్వ ప్రాప్తుల నుండి వంచితం అయిపోతున్నారు. అటువంటి సమయంలో అటువంటి ఆత్మల యొక్క సర్వ మనోకామనలను పూర్తి చేసేవారు లేదా మనసు కోరుకున్న దానిని ప్రత్యక్ష ఫలం ఇచ్చేటందుకు ఏ ఆత్మలు నిమిత్తం అవుతాయి? ఎవరైతే స్వయం సిద్ధి స్వరూపులుగా ఉంటారో వారు ఇవ్వగలరు. రాత్రి పగలు విఘ్నాలు తొలగించుకునే విధిలో ఉండకూడదు. స్వయం శివబాబా ద్వారా లభించిన ప్రత్యక్ష ఫలం అంటే అతీంద్రియ సుఖం, సర్వ శక్తుల యొక్క వరదానం పొందిన వరదాని మూర్తిగా ఎవరు ఉంటారో వారే నిమిత్తంగా అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (5-9-75) ఫరిస్తాల యుక్తీయుక్త మాట అంటే అమూల్య వాక్కు ప్రతీ ఒక్క బికారీ ఆత్మను రత్నాలతో జోలెను నింపుతుంది. దేవతలు కూడా భక్తుల యొక్క భక్తికి ప్రసన్నం అయ్యి పూల వర్షం కురిపించారు అని మహిమ ఉంది కదా! అదేవిధంగా శ్రేష్ఠాత్మలైన మీ ద్వారా విశ్వ ఆత్మలకి సర్వ శక్తులు, సర్వ గుణాలు లేదా సర్వ వరదానాల యొక్క పూల వర్షం కురుస్తుంది. అప్పుడే మీ అందరినీ దేవతగా అంటే ఇచ్చేవారిగా భావించి భక్తులు ద్వాపరయుగం నుంచీ మహిమ పూజ చేస్తారు. ఎందుకంటే అంతిమ సమయంలో సర్వాత్మలూ, విశేషించి భారతవాసీయులు మీ దేవతారూపం, దాతరూపం మరియు వరదానరూపం అనుభవం చేసుకుంటారు. మీ అంతిమ దేవతా రూపంలో అనేక ప్రాప్తుల యొక్క సంస్కారాలు లేదా స్మృతులు సర్వ ఆత్మలలో నిండి పోతాయి. అందువలన ప్రత్యక్షరూపంలో వారు సత్యయుగంలో యొక్క సృష్టిలోకి రాకపోయినా కానీ ద్వాపరయుగం నుండి సృష్టి పైకి వచ్చినప్పుడు ఆ దేవతా స్మృతులు బయటకి వస్తాయి. మరియు మహిమ పూజ కూడా చేస్తారు. అర్థమైందా? మీ అంతిమ స్వరూపం గురించి. ఇటువంటి బేహద్ పాత్రధారులు స్వతహాగానే అందరినీ ఆకర్షితం చేసుకోలేరా? ఇదే డబల్ లైట్ స్థితి. ఇది మీ అందరినీ మరియు బాబాని ప్రత్యక్షం చేస్తుంది. జీరో మరియు హీరో ఇద్దరూ ప్రత్యక్షం అవుతారు. అర్థమైందా?

**శివపరమాత్మ మహావాక్యం:-**(2-2-76) భక్తులను చూసినట్లయితే అల్పకాలిక భక్తులు భక్తి యొక్క ప్రాప్తి పొందుతున్నారు. వారిలో 75% భక్తులు పేరు, ప్రతిష్ఠల కోసం, గౌరవ మర్యాదల కోసం స్వార్థ రూపంలో

భక్తులుగా ఉన్నారు. అందువలన ఇప్పుడు కర్మ యొక్క ఫలితం ఖాతా పూర్తి కానున్నది. బాబా వారికి ఫలము ఇచ్చే అవసరం లేదు కాని మిగిలిన 25% భక్తులు నెంబర్‌వారీగా సంలగ్నత ప్రమాణంగా భక్తి చేస్తున్నారు. వారికి భక్తికి ఫలం ఈ పాత ప్రపంచంలోనే ఇవ్వాలి. ఎందుకంటే భక్తి యొక్క ఖాతా అర్థ కల్పంలోనే సమాప్తి అవుతుంది. భక్తులు కూడా వారి భక్తి యొక్క ఫలితంగా ఇప్పుడిప్పుడే చేస్తున్నారు. ఇప్పుడిప్పుడే పొందుతున్నారు. ఎందుకంటే అల్పకాలిక సంలగ్నతకు ఫలితంగా అల్పకాలిక ప్రాప్తి పొందుతున్నారు. భవిష్యత్తుకు జమ అవ్వటం లేదు. భక్తుల యొక్క ఫలితం ఎలా ఉందంటే వర్షాకాలం చీమలకు రెక్కలు వస్తాయి కానీ అవి అల్పకాలికం. తరువాత సమాప్తి అయిపోతాయి. అక్కడికక్కడే ప్రాప్తి, అక్కడికక్కడే సమాప్తి. అదేవిధంగా ఇప్పటి భక్తులు అంటే తమో గుణీ భక్తులు అల్పకాలిక ప్రాప్తి యొక్క ఫలంతో సంతోషపడిపోతున్నారు. అందువలన ఆ ఫలం యొక్క ప్రాప్తి యొక్క కార్యం ఇప్పుడు సమాప్తి కానున్నది. ఇప్పుడు కేవలం 5% ప్రాప్తి యొక్క సమయం వారికి మిగిలియుంది. అందువలన ఇప్పుడు అతిగా అంటే పూర్తి శక్తితో అరుస్తారు. విశేషమైన శక్తులను అడుగుతూ ఉంటారు– వరదానం ఇవ్వండి, శక్తి ఇవ్వండి,. ధైర్యసాహసాలు ఇవ్వండి అని. అందువలన ఇప్పుడు భక్తి సమాప్తి కానున్నది. ఇంకా ఇప్పుడు కొంచెం మిగిలి ఉంది. ఇప్పుడిప్పుడే కర్మ, ఇప్పుడిప్పుడే ఫలం. ఆ రూపంలో సమాప్తి అవుతుంది. ఇది భక్తుల యొక్క సమాచారం.

రెండవది యాదవ సేన యొక్క సమాచారం. వారిలో ఏమి చూశారు? ప్రతీ అడుగులో వారిలో ప్రశ్నార్థకం చూశారు. వేగాన్ని పెంచేందుకు ఛాత్రకులుగా ఉన్నారు. ఎంతెంత ముందుకు వెళ్ళాలి అనుకుంటున్నారో అంతంత ప్రశ్నార్థకాలు. అంటే ఏమిటి? 1) ప్రారంభం ఎవరు చేస్తారు? నేను చేయనా? వాళ్ళు చేస్తారా? 2) ఇప్పుడు చేయనా? తరువాత చేయనా? 3) ఫలితం ఎలా ఉంటుందో? ఇలా అప్పుడప్పుడూ క్రోధాగ్ని ప్రజ్వలితం అవుతుంది. మరలా ఏమవుతుందిలే అనే సంకల్పరూపీ నీరు శీతలం చేసేస్తుంది. మరలా దీనిని చేసేవారు ఎవరు? ప్రేరకులు ఎవరు? దానితో తికమక అయిపోతున్నారు. వాళ్ళ గతి ఎలా ఉందంటే వాళ్ళను వాళ్ళే అర్థం చేసుకోలేకపోతున్నారు. తెలివిలోకి వస్తున్నారు. ఆవేశపడిపోతున్నారు. అందువలన స్వయంతోనే అలజడి అయిపోతున్నారు. ఏకాంత వాసీలుగా కావాలి అనుకుంటున్నారు కానీ బుద్ధి ఏకాగ్రంగా అవ్వనివ్వటం లేదు. అందువల్ల మాటిమాటికీ ఆవేశంలోకి వచ్చేస్తున్నారు. చాలా వేగంగా ప్లాన్స్ తయారుచేసుకుంటున్నారు. ఇప్పుడు అయిపోతుంది అనుకుంటున్నారు. చాలా తీవ్రంగా తయారుచేస్తున్నారు. కానీ చివరికి చేసేటప్పుడు తికమక పడిపోతున్నారు. తయారుగా ఉన్నారు. కానీ ప్రేరణ కోసం ఎదురు చూస్తున్నారు. ఒక్క సెకను తేడాలో ఉన్నారు. వారు ఒక్క సెకనుకు చేరిపోయారు. అన్నీ తయారుచేసేసుకుని ఆ ఒక్క సెకను కోసం ఎదురుచూస్తున్నారు. వారు సంపన్నంగా తయారయిపోయారు. ఇలా చాలా చూశారు. వాళ్ళ వివేకం ద్వారా వాళ్ళకి వాళ్ళు పూర్తిగా తయారయిపోతున్నారు. సమాప్తి చేసేదే మిగిలిఉంది. ఇది యాదవుల సమాచారం. ఇప్పుడు మీ స్థితి గురించి వినాలనే కోరిక ఉందా? ప్రేరణ ఇచ్చేవారు తయారుగానే ఉన్నారు. కానీ మీ పరిస్థితి ఎలా ఉంది? ఇచ్చే వాళ్ళు ఇస్తున్నారు. తీసుకునేవాళ్ళు అలసిపోతున్నారు అంటారు లేదా ఈ విషయంలో తీసుకునేవారు లభించని కారణంగా అలసిపోతున్నారు. తీసుకునేవారు తీసుకోవటానికి తయారుగానే ఉన్నారు.కానీ ఇప్పటి వరకూ స్వయంలోనే నిమగ్నం అయి ఉన్నారు. ముఖవంశావళి బ్రాహ్మణులలో ఏమి విశేషత చేశారు? విశ్వ పరివర్తన లేదా విశ్వ కళ్యాణము యొక్క శుభ భావన ఎక్కువ మందిలో ఉంది. కానీ యాదవులలో ప్రశ్నార్థకాలు అనే గోడలు ఎలా అడ్డు వస్తున్నాయో అలాగే బ్రాహ్మణులలో కూడా శ్రేష్ఠ భావనకు ప్రత్యక్షఫలం వస్తుంది. కానీ మధ్య మధ్యలో కోరిక అనేది శుభ కామనని సమాప్తి చేస్తుంది. బ్రాహ్మణుల గతి ఎలా ఉందంటే శుభ భావన, కోరిక ఈ రెండింటి ఆట నడుస్తుంది. ఏ విధంగా అయితే బాగా ముగ్గిన పండుని పక్షి తినేస్తుందో అదేవిధంగా భావనకి లభించిన ఫలాన్ని కోరిక రూపీ పక్షి తినేస్తుంది. బ్రాహ్మణులలో పరివర్తన అయ్యే విధి లేని కారణంగా భావన కామనలోకి మారిపోతుంది. అందువలన పురుషార్థం జ్వాలా రూపంగా ఉండటం లేదు. బ్రాహ్మణుల జ్వాలా రూపమే వినాశీ జ్వాలను ప్రజ్వలింప చేస్తుంది. అందువలన బ్రాహ్మణులలో ఇప్పుడు జ్వాలా రూపము యొక్క

అంతిమ పురుషార్థం మిగిలి ఉంది. యాదవుల యొక్క కార్యము ఎలా అయితే సంపన్నం కానున్నదో అలాగే పాండవుల యొక్క కార్యం కూడా సంపన్నం కానున్నది. పాండవుల కారణంగానే యాదవులు ఆగి ఉన్నారు. పాండవుల యొక్క శ్రేష్ఠ ఆత్మిక స్వమానం యొక్క స్థితే యాదవుల యొక్క అలజడిని సమాప్తి చేస్తుంది. కాబట్టి మీ స్వమానం ద్వారా అలజడి ఆత్మలకి శాంతి, సుఖము యొక్క వరదానం ఇవ్వండి. అర్థమైందా? ముగ్గురి పరిస్థితి విన్నారా!

**శివపరమాత్మ మహావాక్యం:-(12-12-84)** స్వయం అప్పుగా అంటే శక్తిహీనంగా, ఖాళీగా ఉన్నవారికి కర్మయోగం యొక్క శక్తి ఇవ్వండి. ఏదోకటి మీ ఖాతా నుండి వారి ఖాతాలో జమ చేస్తే ఆ అప్పు నుండి ముక్తి అవుతారు. ఇంత సమయం ఏదైతే డైరెక్ట్ బాబాకి వారసులు అయ్యి సర్వశక్తుల వారసత్వం జమచేసుకున్నారో ఆ జమ చేసుకున్న ఖాతా నుండి విశాల హృదయంతో దానం చేయండి. అప్పుడే మనస్సు యొక్క జబ్బుని నయం చేయగలరు. ఎలాగైతే అంతిమ సమయం సమీపంగా వస్తుందో అలాగే సర్వాత్మల భక్తి, శక్తి కూడా సమాప్తి అవుతుంది. ద్వాపర యుగం నుండి రజోగుణీ ఆత్మలలో కూడా దాన పుణ్య భక్తి శక్తి తమ ఖాతాలో జమ చేసుకున్నారు. అందువలన తమ శరీర నిర్వహణకు ఏదోక శాంతి సాధనం పొందారు. కానీ ఇప్పుడు తమోగుణీ ఆత్మల ఈ కొద్ది సమయం సుఖం పొందారు మరియు వారు ఆత్మ నిర్వహణ సాధనాల నుండి కూడా ఖాళీ అయిపోయారు. అంటే భక్తిఫలం కూడా తినేసి ఖాళీ అయిపోయారు. ఇప్పుడు కేవలం నామధారి భక్తి. ఫలస్వరూప భక్తి కాదు. భక్తి యొక్క వృక్షం విస్తారం పొందింది. వృక్షం యొక్క రంగు, వెలుగు తప్పకుండా ఉంది. కానీ శక్తిహీనంగా ఉన్న కారణంగా ఫలం లభించటం లేదు. ఎలా అయితే స్థూల వృక్షం పూర్తిగా విస్తారం పొంది, శిథిలావస్థకు చేరుకుంటుందో అప్పుడు ఇక ఫలం ఇవ్వదు కానీ నీడ ఇచ్చేదిగా ఉంటుంది. అలాగే భక్తి వృక్షం కూడా మనస్సుని సంతోషం చేసే నీడని తప్పకుండా ఇస్తుంది. గురువుని చేరుకున్నాము, ముక్తి లభించింది, తీర్థ యాత్రలు, దానపుణ్యాలు చేశాము, ప్రాప్తి లభించింది. ఇలా మనస్సుని సంతోషం చేసే నీడ ఇప్పుడు మిగిలిఉంది. “ఇప్పుడు కాకున్నా ఎప్పుడైనా లభిస్తుంది”. ఈ నీడలో అమాయక భక్తులు విశ్రాంతి తీసుకుంటున్నారు. కానీ ఫలం లేదు. అందువలన అందరి ఆత్మ నిర్వాహణ ఖాతా ఖాళీగా ఉంది. కనుక అటువంటి సమయంలో నిండుగా ఉండే మీ ఆత్మల కర్తవ్యం- మీరు జమ చేసుకున్న లెక్కలో అలాంటి ఆత్మలకి ధైర్యం ఉల్లాసం ఇప్పించాలి. జమ చేసుకున్నారా లేక మీ పట్లే సంపాదించుకుని తినేశారా? సంపాదించుకుని తినేసేవారిని రాజయోగి అనరు. స్వరాజ్యాధికారి అనరు. రాజు యొక్క ఖజానా సదా నిండుగా ఉంటుంది. ప్రజా పాలన యొక్క బాధ్యత రాజుపై ఉంటుంది. స్వరాజ్యాధికారి అంటే సర్వ ఖజానాలతో నిండుగా ఉంటారు. ఒక వేళ ఖజానా నిండుగా లేకపోతే ఇప్పుడు కూడా ప్రజాయోగులే, రాజయోగులు కాదు. ప్రజలు సంపాదించుకుంటారు మరియు తింటారు. షావుకారు ప్రజలు కొద్దిగా జమ చేసుకుంటారు. కానీ రాజు ఖజానాలకి యజమాని కనుక రాజయోగి అంటే స్వరాజ్యాధికారి ఆత్మ. ఏ ఖజానాలలో జమాఖాతా ఖాళీ ఉండదు. ఖజానా నిండుగా ఉందా? అని మీకు మీరు చూసుకోండి. దాత పిల్లలైన మాకు అందరికీ ఇచ్చే భావన ఉందా లేక మీతోనే నిమగ్నం అయిపోయారా? ఇప్పుడు సంగమయుగం నుండే ఆత్మిక పాలనా సంస్కారం నింపుకున్న వారు భవిష్యత్తులో ప్రజలను పాలన చేసే విశ్వ మహారాజుగా అవుతారు. రాజు లేదా ప్రజలు ఈ స్టాంప్ లేకపోతే అక్కడ పదవి లభించదు. సంగమయుగం స్టాంప్ ఆఫీస్, ఇక్కడ బాబా ద్వారా, బ్రాహ్మణ పరివారం ద్వారా స్టాంప్ పడుతుంది. కనుక మిమ్మల్ని మీరు మంచిగా చేసుకోండి. స్టాక్ పరిశీలించుకోండి. అలాంటి సమయంలో ఒకరు కూడా సంపూర్ణ సంపన్నంలో మోసపోయే విధంగా ఉండకూడదు. ఎలాగయితే స్టాక్ జమ చేసుకున్నారు, పెద్ద రాశి ఉంది కానీ చిన్న ఎలుక ఉంటే మొత్తం ధాన్యం ఏమి చేస్తుంది? అనేక ప్రాప్తులున్నా ఒక అప్రాప్తి మోసం చేస్తుంది. ఈవిధంగా ఒక అప్రాప్తి అనేది సంపన్నత అనే స్టాంప్ అధికారి అవ్వటంలో మోసం చేస్తుంది. స్మృతి శక్తి ఉంది. కానీ ఏదో ఒక గుణం లోపం ఉన్నా పర్వాలేదు అని ఆలోచించకండి. స్మృతి శక్తి గొప్పది, మొదటి నెంబర్, ఇది మంచిది. కానీ ఏదైనా ఒక గుణం యొక్క లోపం కూడా సమయానికి పూర్తి పాస్ అవ్వటంలో మోసం చేస్తుంది. ఇది చిన్న విషయంగా భావించకండి.

ఒక గుణం యొక్క గొప్పతనం మరియు సంబంధం ఏమిటి? ఇది కూడా లోతైన ఖాతా ఉంది. దాని గురించి తర్వాత వినిపిస్తాను.

**శివపరమాత్మ మహావాక్యం:-(6-3-85)** సాక్షాత్కారాలు కూడా విచిత్రంగా జరుగుతాయి. ఒకసారి సాక్షాత్కారం కావాలి అని అందరికీ కోరిక ఉంది కదా! లాస్ట్ వరకూ పక్కాగా ఉన్నవారికే సాక్షాత్కారం అవుతుంది. వారికే సంఘటన యొక్క బట్టీ ఉంటుంది. సేవ పూర్తి అవుతుంది. ఇప్పుడు సేవ కారణంగా అక్కడికి ఇక్కడికి వెళ్ళిపోయారు. తరువాత నదులన్నీ సాగరంలో కలిసిపోతాయి. కానీ సమయం నాజూకుగా ఉంటుంది. సాధనాలు ఉన్నప్పటికీ పనిచేయవు. అందువలన బుద్ధి లైన్ స్పష్టంగా ఉండాలి. ఇప్పుడు ఏమి చేయాలి అనే సంకల్పం వస్తుంది. ఒక్క సెకను ఆలస్యం అయినా అది పోతుంది. ఎలా అయితే వారు కూడా ఒకవేళ బటన్ నొక్కడంలో ఒక సెకనూ ఆలస్యం అయితే ఏమి అవుతుంది? ఇక్కడ కూడా ఒకవేళ టచింగ్‌లో ఆలస్యం అయితే చేరుకోవటం కష్టం అవుతుంది. వారు కూడా ఎంత ధ్యాసతో కూర్చుంటారు. ఇది బుద్ధి యొక్క సంకల్పం. ఎలా అయితే ఆదిలో ఇంటిలో కూర్చోగానే రండి, చేరుకోండి అనే పిలుపు వచ్చేది. అలాగే అంతిమంలో కూడా బాబా యొక్క ధ్వని చేరుకుంటుంది. ఎలాగయితే సాకారంలో పిల్లలందరినీ పిలిచేవారో అలాగే ఆకారి రూపం ద్వారా పిల్లలందరినీ రండి, రండి అని ఆహ్వానం చేస్తారు. రావాలి. అంతే వెంటనే ఇంటికి వెళ్ళిపోవాలి. ఇలా సదా మీకు మీ బుద్ధిలైన్ క్లియర్‌గా ఉండాలి. ఎక్కడికైనా బుద్ధి వెళ్ళింది అంటే బాబా ధ్వని, బాబా ఆహ్వానం మిస్ అయిపోతుంది. ఇవి అన్నీ జరగనున్నాయి. టీచర్స్ మేము చేరుకుంటాము అని ఆలోచిస్తున్నారు. బాబా మీకు అక్కడ ఉండే డైరెక్షన్ ఇస్తారు. అక్కడ ఏదో ఒక విశేష కార్యం ఉంటే అక్కడ ఎవరికో విశేష శక్తి ఇవ్వాలి. వెంట తీసుకువెళ్ళాలి. ఇది కూడా జరుగుతుంది. కానీ బాబా సలహా ప్రకారం జరుగుతుంది. మన్మతంతో కాదు. తగుల్పాటుతో కాదు. అయ్యో నా సెంటర్ అని జ్ఞాపకం రాకూడదు. ఫలానా జిజ్ఞాసువుని వెంట తీసుకు వెళ్ళాలి, వీరు గొప్పవారు, సహాయకారులు ఇలా అనుకోకండి. ఎవరి కోసమైనా ఒకవేళ ఉండిపోతే ఆగిపోతారు. ఇలా తయారై ఉన్నారు కదా! వీరినే ఎవర్ రెడీ అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-(14-6-75)** రోజు రోజుకి ప్రకృతి ద్వారా భయంకర పరిస్థితులు కనిపిస్తాయి. ఇప్పటి వరకూ ఇవి సాధారణ పరిస్థితులు. ఇప్పుడు ప్రకృతి విరాఠరూపాన్ని ధారణ చేస్తుంది. దీనిలో విశేషంగా ఆపదల యొక్క యుద్ధం అకస్మాత్తుగా ఉంటుంది. ఇప్పుడు కొంచెం సమయం ముందుగా తెలుస్తుంది. కానీ ప్రకృతి యొక్క విరాఠ రూపం ఏమి ఉంటుందో తెలుసా? ఒకే సమయంలో ప్రకృతి యొక్క అన్ని తత్వాలు అకస్మాత్తుగా యుద్ధం చేస్తాయి. ఏ రకమైన ప్రకృతి సాధనం రక్షించదు. సాధనాలు సమస్యా రూపంగా అవుతాయి. ఆ సమయంలో ప్రకృతి యొక్క విరాఠరూపాన్ని ఎదుర్కొనేటందుకు ఏ విషయం అవసరం? అకాల సింహాసనాధికారిగా మరియు అకాలమూర్తిగా అయ్యి మహాకాలుడు అయిన బాబాతో పాటూ మాస్టర్ మహాకాలుని స్వరూపంలో స్థితులైనప్పుడే ఎదుర్కోగలరు. మహావినాశనం చూడటానికి మహాకాలునిగా అవ్వాలి. మాస్టర్ మహాకాలునిగా అవ్వటానికి సహజ విధి ఏమిటి? అకాలమూర్తిగా అయ్యేటందుకు ప్రతి సమయం అకాల సింహాసనాధికారిగా అవ్వాలి. కొంచెం అయినా దేహాభిమానం ఉంటే అకాల మృత్యువుల యుద్ధంలో ఓడిపోతారు. ఏ విధంగా అయితే ప్రకృతి యొక్క పంచతత్వాలు విరాఠ రూపాన్ని ధారణ చేస్తాయో అదేవిధంగా పంచ వికారాలు కూడా అంతిమ శక్తిశాలి రూపాన్ని ధారణ చేసి అంతిమయుద్ధంలో అతి సూక్ష్మ రూపంలో ట్రైల్ వేస్తాయి. అంటే మాయ మరియు ప్రకృతి రెండూ తమ ఫుల్ ఫోర్స్‌తో అంతిమ దావా వేస్తాయి. ఏదైనా స్థూల యుద్ధంలో అంతిమ దృశ్యం భయం కలిగించే విధంగా ఉంటుంది మరియు ధైర్యం పెంచే విధంగా కూడా ఉంటుంది. అదేవిధంగా ఆ దృశ్యాలు బలహీన ఆత్మలకు భయం కలిగించే విధంగా ఉంటాయి, మాస్టర్ సర్వ శక్తివాన్ ఆత్మల కొరకు ధైర్యం-ఉత్సాహం ఇచ్చేవిగా ఉంటాయి. ఆ సమయంలో ఏదైతే స్థితి వినిపించానో దాని కొరకు విశేషంగా ఏ శక్తి అవసరం? సెకండు ఓటమి, గెలుపు ఆటలో ఏ శక్తి కావాలి? ఆ సమయంలో మలచుకునే శక్తి కావాలి. ఏదైతే మీ దేహాభిమానం యొక్క సంకల్పం, దేహ ప్రపంచం యొక్క పరిస్థితుల సంకల్పాలని,

ఏమవుతుందో అనే అలజడి సంకల్పాలని కూడా మలచుకోవాలి. శరీరం యొక్క శారీరక సర్వ వస్తువులని లేదా అవసర సాధనాల యొక్క ప్రాప్తి సంకల్పాలని కూడా మలుచుకోవాలి. "ఇంటికి వెళ్ళాలి" అనే సంకల్పం తప్ప మిగతా సంకల్పాల యొక్క విస్తారం ఉండకూడదు. మేము ఇప్పుడు ఇంటికి వెళ్ళిపోవాలి. అంతే ఇదే సంకల్పం ఉండాలి. శరీరం యొక్క ఏదైనా సంబంధం లేక సంపర్కం కూడా క్రిందికి తీసుకువచ్చేస్తుంది. ఆ సమయంలో సాక్షాత్కారం ఆధారంగా అనుభవం చేసుకుంటారు. "నేను ఆత్మ ఈ ఆకాశతత్వం దాటి వెళ్తున్నాను" అని జ్ఞానీ యోగీ ఆత్మలు అనుభవం చేసుకుంటారు. ఆ సమయంలో (ట్రాన్స్) ధ్యానం యొక్క సహాయం లభించదు. జ్ఞానము మరియు యోగం యొక్క ఆధారం కావాలి. దీని కొరకు ఇప్పటి నుండి అకాలసింహాసనాధికారి అయ్యే అభ్యాసం కావాలి. ఎప్పుడు కావాలంటే అప్పుడు అశరీరి అనుభవాన్ని చేసుకోండి. ఎప్పుడు కావాలంటే అప్పుడు శరీరంలోకి రావాలి. అశరీరి భవ! వరదానాన్ని మీ కార్యంలో ఇప్పటినుండే ఉపయోగించండి. ఆ సమయంలో శ్రీమతం ఎలా లభిస్తుంది. టెలిఫోన్ లేదా టెలిగ్రామ్, వైర్‌లెస్‌లు ఉండవు. పూర్తిగా నిర్వికారిగా అవ్వటమే వైర్‌లెస్ సెట్ యొక్క సెటింగ్. కొంచెం అంశమాత్రం అయినా వికారాలు ఉంటే సెట్ పనిచేయదు. అందువలన లోతైన రూపంతో స్వయాన్ని స్వయం చెక్ చేసుకోండి. అప్పుడే ప్రకృతి మరియు పంచవికారాల అంతిమ వీడ్కోలు యొక్క యుద్ధంలో విజయీ కాగలరు.అప్పుడు ప్రకృతి యుద్ధం చేయటానికి బదులు శుభాకాంక్షలు ఇస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-10-75)** ఒక వైపు సమాప్తి యొక్క ధ్వని, రెండవ వైపు క్రొత్త ప్రపంచం యొక్క దృశ్యాలు రెండూ వెనువెంట కనిపిస్తాయి. అక్కడే వినాశనం అతిగా అవుతూ ఉంటుంది మరియు అక్కడే జలమయం అయిపోతుంది. వినాశనంలో ఒక వంతే మిగిలి ఉంటుంది, మిగిలిన మూడు వంతులు జలమయం అయిపోతాయి. తర్వాత తర్వాత చాలా చాలా ధర్మాలు వచ్చేసిన కారణంగా చాలా చాలా దేశాలు వచ్చాయి. అనేక ధర్మాలు సమాప్తి అయిపోయినప్పుడు ఆ అనేక దేశాలు కూడా విహార స్థలాలుగా, నీటి మధ్యలో ద్వీపాలుగా మిగిలిపోతాయి. అంటే ఒక వైపు అతిగా వినాశనం యొక్క ధ్వని, రెండవ వైపు మొదటి రాజ కుమారుని (శ్రీకృష్ణుడు) జన్మ జరుగుతుంది. జలమయం అయిపోయిన తర్వాత రావిఆకుపై శ్రీకృష్ణుడు వస్తారు అని చూపిస్తారు కదా! ఆకుపై రావటం కాదు, దాని అర్థం ఏమిటంటే మూడు వంతులు జలమయం అయిపోయి ఒకవంతు భారతదేశం దేవభూమిగా ఉంటుంది, ఆ భారతదేశంలో కృష్ణుడు జన్మ తీసుకుంటారు. దానినే అలా చూపిస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (7-3-88)** ఇప్పుడు కొద్ది సమయంలో అతి మరియు అంతిమం రెండు అనుభవం అవుతాయి. నలువైపుల ఉన్న అజ్ఞాని ఆత్మలు హద్దు యొక్క వైరాగ్యంలోకి వస్తారు మరియు భాగ్యవాన్ ఆత్మలు బేహద్ వైరాగ్యం అనుభవం చేసుకుంటారు. ఇప్పుడైతే ప్రపంచం వారికి వైరాగ్యం లేదు, కొద్దిగా పరిస్థితులు వస్తున్నా అవి అలా వస్తూనే ఉంటాయి అనే నిర్లక్ష్యం యొక్క నిద్రలో నిద్రపోతున్నారు. కానీ ఎప్పుడైతే "అతి" మరియు "అంతం" ఎదురుగా వస్తాయో అప్పుడు స్వతహాగానే హద్దు యొక్క వైరాగ్యవృత్తి వస్తుంది మరియు అతి భయం కారణంగా ఒకే బాబా వైపు ధ్యాస వెళ్తుంది. ఆ సమయంలో అందరి మనస్సు నుండి ఇదే మాట వస్తుంది - అందరికీ రచయిత, అందరికీ తండ్రి ఒక్కరే మరియు బుద్ధి అనేక వైపుల నుండి తొలగి స్వతహాగానే ఒకవైపు వస్తుంది. ఆ సమయంలో భాగ్యవాన్ ఆత్మల యొక్క బేహద్ వైరాగ్యవృత్తి స్వతహాగా మరియు నిరంతరం ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (15-3-88)** ఈ సమయం యొక్క మీ సంపూర్ణ స్థితి 16 కళల సంపూర్ణ స్థితికి ఆధారం. ఇప్పటి ఒకే మతం అక్కడ ఒకే రాజ్యానికి ఆధారం. ఇక్కడ సర్వ ఖజానాల యొక్క సంపన్నత అనగా జ్ఞానం, గుణాలు, శక్తులు, సర్వ ఖజానాల సంపన్నత అక్కడ సంపన్నతకి ఆధారం. ఇక్కడ దేహం యొక్క ఆకర్షణతో అతీత స్థితి, అక్కడి తనువు యొక్క ఆరోగ్యానికి ఆధారం. అశరీరి స్థితి, నిరోగస్థితి దీర్ఘ ఆయుషుకి ఆధారం. ఇక్కడ నిశ్చింతా చక్రవర్తి స్థితి యొక్క ప్రత్యక్ష జీవితం అక్కడ ప్రతి సెకను మానసిక ఆనందంతో

కూడిన జీవితానికి ఆధారం. ఒక బాబా తప్ప ఇంకెవ్వరూ లేరు అనే అఖండ, అచంచల సాధన అక్కడ అఖండ, నిర్విఘ్న సాధనాల ప్రాప్తికి ఆధారం అవుతుంది. ఇక్కడి చిన్న సంసారం బాప్‌దాదా లేక తల్లి తండ్రి యొక్క సంబంధం యొక్క సంస్కారం అక్కడ ఒకే విశ్వం యొక్క విశ్వ మహారాజు లేక విశ్వమహారాణిని తల్లి-తండ్రి రూపంలో అనుభవం చేసుకుంటారు. ఇక్కడ స్నేహంతో నిండిన పరివారం యొక్క సంబంధం అక్కడ కూడా రాజులైనా, ప్రజలైనా కానీ అందరూ ఒకే పరివారం అని భావిస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (23-3-88) ఇప్పుడు చాలా సేవ ఉంది. ఇప్పుడేమి చేసారు? ఆలోచించండి. 550 కోట్ల ఆత్మలకి తక్కువలో తక్కువ ఒక బిందువు అయినా ఇవ్వాలి. మీ భక్తులైనా, ప్రజలైనా దేవతగా అయ్యి ఇవ్వాలి. ఇచ్చినప్పుడు దేవత అని భావించి పూజిస్తారు. ఏదో ఒక ప్రాప్తి లభించినప్పుడు ప్రజలు కూడా అంగీకరిస్తారు. దాత యొక్క పిల్లలు దాత అవుతారు కానీ ఇస్తూ దాత అయిన బాబా యొక్క స్మృతి ఇప్పించండి. అర్థమైందా? ఏమి చేయాలి? విదేశాలలో లేక దేశంలో ఇన్ని సెంటర్స్ తెరిచాము, చాలా సేవ అయ్యింది కానీ దయా హృదయుడైన బాబా యొక్క పిల్లలు కదా! మీ పరివారంలో దాహంతో భ్రమిస్తున్న సోదరి- సోదరులపై దయ చూపించాలి. ఎవరూ నిందించకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:-**(18-1-90) మున్ముందు సేవలో చాలా పరివర్తన వస్తుంది. ఇప్పటి వరకు బ్రాహ్మణాత్మలైన మీరు మీ తనువు, మనస్సు యొక్క శ్రమతో కార్యక్రమాలు తయారుచేస్తున్నారు. వేదిక తయారుచేస్తున్నారు, ఆహ్వాన పత్రాలు ముద్రిస్తున్నారు, గొప్ప వ్యక్తులను పిలుస్తున్నారు. రేడియో, టి.వి వాళ్లను సహయోగులుగా చేస్తున్నారు. ధనాన్ని కూడా ఉపయోగిస్తున్నారు. కానీ ఇక ముందు మీరు స్వయం గొప్ప వ్యక్తులుగా పిలువబడతారు. మీ కంటే గొప్ప వ్యక్తులు ఎవరూ కనిపించరు. తయారైపోయిన వేదికపైకి ఇతరులు మిమ్మల్ని ఆహ్వానిస్తారు. వాళ్ళ తనువు, మనసు, ధనములతో వేదిక తయారుచేసి మిమ్ములను ఆహ్వానిస్తారు, రమ్మని కోరతారు. మీరు శ్రమ పడక్కర్లేదు. వాళ్ళే వచ్చి మా వద్దకు రండి అని కోరతారు. అప్పుడు ప్రత్యక్షత జరుగుతుంది. అందరి ధ్యాస పిల్లలైన మీ ద్వారా బాబా వైపు వెళ్తుంది. ఇది ఎక్కువ సమయం ఉండదు. అందరి దృష్టి బాబా వైపుకు వెళ్ళటం అంటే బాబా ప్రత్యక్షం అవటం. జై జై ధ్వనుల గంటలు మ్రోగుతాయి. ఇది డ్రామా యొక్క సూక్ష్మ రహస్యం తయారై ఉంది. ఈ ప్రత్యక్షత తరువాత అనేక ఆత్మలు పశ్చాత్తాప పడతాయి. పిల్లల యొక్క పశ్చాత్తాపం బాబా చూడలేరు. అందువలన పరివర్తన అవుతుంది. అప్పుడు బ్రాహ్మణాత్మలైన మీ ఉన్నత స్థితి సదాకాలానికి ఉంటుంది. మీ ఉన్నత స్థితి సేవను ఉన్నతి చేస్తుంది మరియు అనంతమైన విశ్వ వేదికపై జై... జై... అనే పాత్ర వస్తుంది. బాబా అవ్యక్తమవడంలో డ్రామాలో చాలా గుప్తమైన రహస్యం ఉంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** కొందరు ఆలోచిస్తున్నారు-అంతిమంలో విమానాలు ఆగిపోతే మేము ఏవిధంగా చేరుకుంటాం? అని. కానీ పరమాత్మ ప్రేమలో ఎంత శక్తి ఉంది అంటే మీ కళ్ళలో అద్భుతం కనిపిస్తుంది. మిమ్మల్ని తీసుకువెళ్ళడానికి వారు పరవశం అవుతారు. కానీ మీరు కేవలం ప్రేమించేవారిగా కాదు ప్రేమను నిలుపుకునే వారిగా అవ్వాలి. నిలుపుకునే ఆత్మలకి బాబా కూడా ప్రతిజ్ఞ చేస్తున్నారు. అంతిమం వరకూ ప్రతి సమస్యను దాటించటంలో ప్రేమను నిలుపుకుంటారు.ప్రేమించటం అందరికీ వస్తుంది కానీ నిలుపుకోవటం కొందరికే వస్తుంది. అందువలన వారు కొద్దిమందిలో కొద్దిమంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** మధువన నివాసీయులుగా అవ్వటం ఇష్టం అనిపిస్తుంది కదా! ఇప్పుడు తొందరగా సేవ పూర్తి చేస్తే మధువన నివాసిగా అయిపోతారు. విదేశాలలో సందేశం త్వరత్వరగా ఇచ్చి సేవను పూర్తి చేయండి. తర్వాత ఇక్కడికి వచ్చి ఇక వెళ్ళరు. అప్పటికి స్థానం కూడా తయారైపోతుంది. చూడండి. మైదానం అయితే చాలా పెద్దది ఉంది కదా!(పీస్ పార్కు) ఇక మీకు కష్టం ఏమి ఉండదు. కానీ ఎప్పుడైతే ఈవిధమైన సమయం వస్తుందో ఆ సమయంలో మీ బెడ్డింగ్‌పై మీరే పడుకుంటారు, మంచాలు లభించవు. ఆ సమయం వేరు, ఈ సమయం వేరు. ఒకే సమయంలో మనసా, వాచా, కర్మణా మూడింటి సేవ జరగాలి. అప్పుడే సేవ తీవ్రం అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-(8-4-92)** ఈవిధమైన సమయం కూడా వస్తుంది. బాబా కేవలం చేసేవారిని మరియు తయారయ్యేవారినే కలుసుకుంటారు కేవలం చెప్పేవారిని కాదు. ఇప్పుడైతే అందరూ వస్తున్నారు. భావన వారు కూడా వస్తున్నారు. జ్ఞానీ, యోగీ ఆత్మలు వస్తున్నారు, రండి కానీ సమయం పరవర్తన అవుతుంది. అందువలన మీపై ఇంకా **10** రెట్లు ధ్యాస పెట్టుకుని పరివర్తన అయ్యి చూపించండి. తర్వాత బాబాను నిందించకండి. ఈవిధంగా ఎలా అయ్యింది. ఎందుకు చేశారు అని. మీరు పురుషార్థంలో గట్టిగా కాకపోతే బాబా అవ్వవలసిఉంటుంది. ఇప్పుడు మీరు తండ్రి రూపంలో ప్రేమతో నడుస్తున్నారు, పాలింపబడుతున్నారు. కానీ సద్గురువు యొక్క రూపం ధర్మరాజు కాదు. సద్గురువు యొక్క ఆజ్ఞ శిరసావహించాలి అనే మహిమ ఉంది.
**శివపరమాత్మ మహావాక్యం:-(6-9-86)** ఈరోజు జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రుడు భూమిపై ఉన్న ఆత్మిక నక్షత్రమండలంలో నక్షత్రాలను చూస్తున్నారు. నక్షత్రాలు అన్నీ మెరుస్తూ తమ మెరుపు లేక వెలుగు ఇస్తున్నాయి. రకరకాల నక్షత్రాలు. కొంతమంది విశేష జ్ఞాన నక్షత్రాలు, కొద్దిమంది సహజయోగి నక్షత్రాలు, కొంతమంది గుణదానమూర్తులు, కొంతమంది సదా సంపన్న నక్షత్రాలు. అన్నింటికంటే శ్రేష్ఠమైనది - సఫలతా సితార. కొందరు కేవలం ఆశాసితారలు, ఎక్కడ ఆశా సితారలు మరియు ఎక్కడ సఫలతా సితారలు. రెండింటిలో చాలా తేడా ఉంది. కానీ రెండు సితారలు మరియు రకరకాల సితారలు విశ్వ ఆత్మలపై, ప్రకృతిపై తమ ప్రభావాన్ని వేస్తున్నాయి. సఫలతా సితార నలువైపులా తన ఉత్సాహ ఉల్లాసాల యొక్క ప్రభావం వేస్తుంది. ఆశా సితార స్వయం కూడ అప్పుడప్పుడు ప్రేమ, అప్పుడప్పుడు శ్రమ యొక్క ప్రభావం వేస్తుంది. ముందుకి వెళ్ళే ఆశ పెట్టుకుంటుంది. కనుక ప్రతి ఒక్కరు నేను ఏ సితారను అని మిమ్మల్ని మీరు అడగండి. అందరిలో జ్ఞానం, యోగం, గుణాల ధారణ మరియు సేవాభావం ఉంది కానీ అన్నీ ఉంటూ కూడా కొందరిలో విశేషంగా జ్ఞానం యొక్క మెరుపు , కొందరిలో విశేషంగా యోగం యొక్క మెరుపు ఉంటుంది. మరియు కొంతమంది తమ గుణమూర్తి యొక్క మెరుపు ద్వారా విశేషంగా ఆకర్షితం చేస్తున్నారు. అందువలన రకరకాల సితారల మెరుస్తూ ఉన్న విచిత్ర నక్షత్ర మండలం, మీ ఆత్మిక నక్షత్రాల ప్రభావం విశ్వంపై పడుతుంది. స్థూల ఆకాశ సితారల ప్రభావం కూడా విశ్వంపై పడుతుంది. ఎంత మీరు శక్తిశాలి సితార అవుతారో అంత విశ్వ ఆత్మలపై ప్రభావం పడుతుంది. మరియు మున్ముందు పడుతూనే ఉంటుంది. ఎంత ఘోర చీకటి ఉంటుందో అంత సితారల మెరుపు మరింత స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే ఎంత అప్రాప్తి యొక్క అంధకారం పెరగుతుందో అంత మీ ఆత్మిక సితారల మెరుపు విశేషంగా అనుభవం చేసుకుంటారు. మెరుస్తూ ఉండే ఆత్మిక సితారలు జ్యోతిబిందు రూపంలో లేదా ప్రకాశమయ ఫరిస్తా రూపంలో కనిపిస్తారు. శాస్త్రవేత్తలు ఇప్పుడు ఆకాశ సితారల కొరకు తమ సమయాన్ని, ధనాన్ని, శక్తిని ఉపయోగిస్తున్నారు. అలాగే ఆత్మిక సితారలను చూసి ఆశ్చర్యపోతారు. ఎలా అయితే ఆ ఆకాశ సితారలని చూస్తున్నారో అలాగే ఈ భూమండలంలో నలువైపులా ఫరిస్తా మెరుపు మరియు జ్యోతిర్మయ సితారల యొక్క మెరుపు చూస్తారు. అనుభవం చేసుకుంటారు. వీరు ఎవరు మరియు ఎక్కడి నుండి ఈ భూమి పైకి తమ చమత్కారం చూపించటానికి వచ్చారు అని. స్థాపన సమయం యొక్క ఆదిలో నలువైపులా బ్రహ్మ మరియు శ్రీకృష్ణుని సాక్షాత్కారం చేసుకున్నారో, ఇంట్లో కూర్చుని దూరదూరంగా నలువైపులా సాక్షాత్కార అల వ్యాపించేది. ఈయన ఎవరు? ఏమిటి కనిపిస్తుంది? అని అర్థం చేసుకోవటానికి చాలా ధ్యాస పెట్టేవారు. అలాగే ఇప్పుడు అంతిమంలో నలువైపులా రెండు రూపాలు అనగా జ్యోతి మరియు ఫరిస్తా దానిలో బాప్‌దాదా మరియు పిల్లలందరి మెరుపు కనిపిస్తుంది. మరియు అందరికీ దీని వైపు స్వతహాగానే ధ్యాస వస్తుంది. ఈవిధమైన దృశ్యం మీరు సంపన్నంగా అయ్యేంత వరకు ఉంటుంది. ఫరిస్తా స్థితి సహజంగా మరియు స్వతహాగా అనుభవం చేసుకోవాలి. అప్పుడు సాక్షాత్తు ఫరిస్తా సాక్షాత్కారంలో కనిపిస్తుంది. ఈ సంవత్సరాన్ని విశేషంగా ఫరిస్తా స్థితి కొరకు ఇచ్చారు. కొంతమంది పిల్లలు కేవలం స్మృతి యొక్క అభ్యాసం చేస్తున్నారు మరియు సేవ నుండి ముక్తి అయ్యి తపస్యలోనే ఉంటాము అంటారు. శివబాబా సేవ యొక్క యథార్థ అర్థం వినిపిస్తున్నారు. సేవాభావం అంటే సదా ప్రతి ఆత్మ పట్ల శుభ భావన, శ్రేష్ఠ కామన యొక్క భావం. సేవాభావం అంటే ప్రతి ఆత్మ యొక్క భావన ప్రమాణంగా ఫలం ఇవ్వాలి. హద్దు యొక్క భావన కాదు. కానీ శ్రేష్ఠ

భావన, సేవాధారులైన మీరు స్నేహం యొక్క భావన, శక్తుల సహయోగం యొక్క భావన, సంతోషం యొక్క భావన, ఉత్సాహ ఉల్లాసాల యొక్క భావన ఈ విధంగా రకరకాల భావనల ఫలం అంటే సహయోగం ద్వారా అనుభూతి చేయించాలి. దీనిని సేవాభావం అంటారు.

సేవ అంటే ఏ ఆత్మకైనా ప్రాప్తి యొక్క ఫలాన్ని అనుభవం చేయించటం, ఆవిధమైన సేవలో తపస్సు సదా వెంట ఉంటుంది. తపస్సు యొక్క అర్థం వినిపించాను కదా! దృఢ సంకల్పం ద్వారా ఏ కార్యం అయినా చేయాలి. ఎక్కడ యథార్థ సేవా భావం ఉంటుందో అక్కడ తపస్య భావం వేరుగా ఉండదు. త్యాగం, తపస్య, సేవ ఈ మూడింటి కంబైండ్ రూపమే సత్యమైన సేవ, ఏ సేవలో త్యాగం, తపస్య ఉండదో అది పేరుకి సేవ, దాని ద్వారా అల్పకాలిక ఫలం పొందుతారు. మరియు అక్కడే ప్రాప్తి సమాప్తి అయిపోతుంది. అల్పకాలిక ప్రభావం యొక్క ఫలం అల్పకాలిక మహిమ. చాలా బాగా ఉపన్యాసం చెప్పారు. చాలా మంచిగా కోర్సు చెప్పారు. చాలా మంచిగా సేవ చేసారు అని అంటారు. ఇలా మంచిది అని అల్పకాలిక ఫలం లభించింది. కాని అనుభూతి చేయించటం అంటే బాబాతో సంబంధం జోడించి శక్తిశాలిగా చేయాలి. త్యాగం, తపస్సు లేకుండా సేవ చేస్తే అది **25** శాతం సేవ అవుతుంది.

సత్యమైన సేవాధారికి గుర్తు అంటే నమ్రత మరియు తపస్సు అంటే ఒకే బాబా యొక్క నిశ్చయం, నషాలో దృఢత. దీనినే యదార్థ సేవ అని అంటారు. శివబాబా నిరంతర సత్యమైన సేవాధారి అవ్వటానికి చెప్పారు–పేరుకి సేవ చేసేవారు స్వయం అలజడి అయ్యి ఇతరులను కూడా అలజడి చేస్తారు. అటువంటి సేవ నుండి ముక్తి అవ్వండి అని బాబా చెప్పారు. అటువంటి సేవ చేయకపోవటం మంచిది. ఎందుకంటే సేవ యొక్క విశేష గుణం సంతుష్టత. ఎక్కడ సంతుష్టత లేదో స్వయం ద్వారా, సంపర్కంలోని వారి ద్వారా ఆ సేవ స్వయానికి మరియు ఇతరులకి కూడా ఫలాన్ని ఇవ్వదు. దానికంటే ముందు స్వయం సంతుష్టమణి అయ్యి తర్వాత సేవలోకి రావటం మంచిది. లేకపోతే తప్పకుండా సూక్ష్మ బరువు ఉంటుంది. ఆ అనేక బరువులు ఎగిరే కళకి విఘ్నం అవుతాయి. బరువు అవ్వకూడదు. బరువు దిగాలి. దీని కంటే ఏకాంతవాసిగా అవ్వటం మంచిదని భావిస్తున్నారు. ఎందుకంటే ఏకాంతవాసిగా అవ్వటం ద్వారా స్వపరివర్తనపై ధ్యాస వస్తుంది. శివబాబా ఏదైతే తపస్సు గురించి చెప్తున్నారో అది కేవలం రాత్రి పగలు కూర్చునే తపస్సు గురించి చెప్పటం లేదు.

తపస్సులో కూర్చోవటం కూడా సేవయే, లైట్ హౌస్ అయ్యి శాంతి, శక్తి యొక్క కిరణాల ద్వారా వాతావరణాన్ని తయారుచేయాలి. ఇటువంటి తపస్సులో మనసా సేవ ఇమిడి ఉంటుంది, వేరుగా లేదు. శ్రేష్ఠాత్మ, బ్రాహ్మణాత్మ అయితే అయిపోయారు. ఇప్పుడు తపస్సు అంటే స్వయం సర్వ శక్తులతో సంపన్నం అయ్యి దృఢ సంకల్పం ద్వారా విశ్వ సేవ చేయాలి. కేవలం వాక్కు యొక్క సేవ కాదు. కానీ మనసా సేవ కూడా సేవాఖాతాలో జమ అవుతుంది. ఎలా అయితే సుఖం, శాంతి, పవిత్రతకి పరస్పరం సంబంధం ఉంటుందో అలా త్యాగం, తపస్సు, సేవకి సంబంధం ఉంది. బాప్‌దాదా తపస్వి స్వరూపంగా అంటే శక్తిశాలి సేవాధారి అవ్వటానికి చెప్తున్నారు. తపస్వీరూపం యొక్క దృష్టి కూడా సేవ చేస్తుంది. వారి శాంతి స్వరూపముఖం కూడా సేవ చేస్తుంది. తపస్వీమూర్తి యొక్క దర్శనమే ప్రాప్తిని అనుభవం చేయిస్తుంది. అందువలనే ఈరోజుల్లో చూడండి హఠంగా తపస్సు చేసే వారి వెనుక ఎంత గుంపు ఉంటుంది. అది తపస్సు యొక్క ప్రభావానికి స్మృతిచిహ్నం అంతిమం వరకూ నడుస్తుంది. కనుక సేవాభావం అని దేనిని అంటారో అర్థమైందా? సేవాభావం అంటే సర్వుల బలహీనతలని ఇముడ్చుకునే భావన, స్వయం సహించి ఇతరులకి శక్తి ఇచ్చే భావం దీనినే సహనశక్తి అంటారు. సహించాలి, ఇముడ్చుకోవాలి మరియు శక్తి నింపాలి. సహించాలి, చనిపోకూడదు. కొంతమంది మేము సహించి, సహించి చనిపోతున్నాం అంటారు. కానీ అది చనిపోవటం కాదు. అందరి మనస్సులో స్నేహంతో జీవించటం. ఎలాంటి విరోధి అయినా రావణుని కంటే తేజమైనా, ఒకసారి కాదు పదిసార్లు సహించాల్సి వచ్చినా ఆ సహనశక్తి యొక్క ఫలం అవినాశిగా మరియు మధురంగా ఉంటుంది. వారు కూడా తప్పకుండా మారిపోతారు. కేవలం మేము సహిస్తున్నాము కాని పేరు లేదు అనే భావన ఉంచుకోకండి. దయాభావన పెట్టుకోండి. దీనినే సేవాభావం

అంటారు. ఈ సంవత్సరం సత్యమైన సేవ యొక్క ప్రత్యక్షత చూపించాలి. సేవ కోసం నలువైపులకి వెళ్ళవలసి వస్తుంది. ఇటువంటి సమయం కూడా రానున్నది - ఇక మీరు ఎక్కడికి వెళ్ళవలసిన అవసరం ఉండదు. ఒకే స్థానంలో ఉంటూ నాలుగువైపులా ఉన్న దీపపు పురుగులు స్వతహాగానే దీపం వద్దకు వస్తాయి. ఇప్పుడు అయితే సేవాకేంద్రం కొరకు ఇల్లు అద్దెకు తీసుకోవలసివస్తుంది. తర్వాత కొంచెం కాంతి చూస్తారు.

నలువైపుల ఫరిస్తాలే కనిపిస్తాయి. అటువంటి సమయం రానున్నది. ఇప్పుడు నోటి ద్వారా సేవ చేసే పాత్ర నడుస్తుంది. అది ఇంకా కొంచెం మిగిలి ఉంది అందువలన దూరదూరాలకు వెళ్ళవలసి వస్తుంది. ఇప్పుడు శ్రేష్ఠ సంకల్పం యొక్క శక్తిశాలి సేవ జరుగుతుంది. అంతిమంలో ఆ సేవ స్వరూపం స్పష్టంగా కనిపిస్తుంది. మమ్మల్ని ఎవరో దివ్యబుద్ధి ద్వారా శుభ సంకల్పం ద్వారా పిలుస్తున్నారు అని అనుభవం చేసుకుంటారు. కొంతమంది దివ్యదృష్టి ద్వారా బాబాని మరియు స్థానాన్ని చూస్తారు. రెండు రకాలైన అనుభవాల ద్వారా చాలా తీవ్రగతితో శ్రేష్ఠ గమ్యానికి చేరుకుంటారు. ఈ సంవత్సరం ఏమి చేస్తారు? ప్రయత్నం మంచిగా చేస్తారు. ఈ సంవత్సరం మిగిలిన స్థానాలకు ప్రకాశం ఇవ్వాలి కానీ ప్రతీ స్థానం యొక్క విశేషతను ఈ సంవత్సరం ఇదే చూపించండి. ప్రతీ సేవాకేంద్రము దానిలో కూడా విశేషంగా పెద్ద పెద్ద కేంద్రాలలో ఇదే లక్ష్యం పెట్టుకోండి - ఎలాగైతే ఒక్కొక్కసారి ధర్మ సమ్మేళనం పెడతారు, అన్ని ధర్మాలవారిని కలిపి చేస్తారు. రాజనైతికులను పిలుస్తారు, విజ్ఞానం వారిని విశేషంగా పిలుస్తారు. ఇలా రకరకాలైన వారిని స్నేహంతో కలుపుతారు. కానీ ఈ సంవత్సరం ప్రతీ స్థానంలో అన్ని రకాల వృత్తుల వారిని, సంబంధంలోకి వచ్చేవారిగా తయారుచేయండి. ఇప్పుడు చెప్తారు కదా ఇక్కడ నల్లవారు, తెల్లవారు అందరూ ఉంటారు అని. అలాగే ఒకే స్థానంలో అన్ని రంగులవారు, దేశాలవారు, ధర్మాలవారు ఉండాలి. "ఇక్కడ అన్ని వృత్తులవారు ఉన్నారు" అని అనాలి. విశేష ఆత్మలందరూ ఒకే పుష్పగుచ్ఛంలో రకరకాల పువ్వుల సమానంగా కనిపించాలి. ప్రతీ సెంటర్‌లో ప్రతీ వ్యక్తి గల విశేష ఆత్మల సంఘటన ఉండాలి. ప్రపంచంలో ఇదే ధ్వని రావాలి. ఇది ఒకే తండ్రి యొక్క ఒకే సత్యమైన జ్ఞానం. ఇది అన్ని వృత్తుల వారికి ఎంతో సహజం మరియు సరళం అని. అంటే ప్రతీ సేవాస్థానం యొక్క వేదికపై అన్ని వృత్తులవారు కలిసి కనిపించాలి. ఏ వృత్తివారు మిగిలిపోకూడదు. బీదవారి నుండి ధనవంతుల వరకు, గ్రామాల వారి నుండి పెద్ద పట్టణాల వారి వరకు, కూలివారి నుండి పెద్ద పెద్ద ఉద్యోగుల వరకు అన్ని రకాల విశేష ఆత్మల యొక్క అలౌకిక కాంతి కనిపించాలి. ఈ ఈశ్వరీయ జ్ఞానం కేవలం వీరి కోసమేనా! అనే మాట ఎవరి నుండీ రాకూడదు. అందరికీ తండ్రి అందరి కోసం. పిల్లల నుండి ముత్తాత వరకూ అందరూ అనుభవం చేసుకోవాలి. విశేషంగా మా కోసమే ఈ జ్ఞానం అని. ఎలాగైతే బ్రాహ్మణులైన మీ అందరి మనసుల నుండి లేదా హృదయం నుండి మాట వస్తుంది కదా- 'మా బాబా' అని. అలాగే విశ్వం యొక్క కోన కోనల నుండి, విశ్వంలో గల ప్రతీ వృత్తి గల ఆత్మ హృదయం నుండి అనాలి- మా కోసమే బాబా వచ్చారు, మా కోసమే ఈ జ్ఞానం అని. జ్ఞానదాత మరియు జ్ఞానం రెండింటి గురించి అన్ని వైపుల నుండి అన్ని రకాల ఆత్మల నుండి ఇదే మాట రావాలి. అన్ని వృత్తుల వారికి సేవ చేస్తున్నారు కానీ ప్రతీ స్థానంలో అన్ని రకాలవారు ఉండాలి మరియు అటువంటి రకరకాల వృత్తులు గల ఆత్మల పుష్పగుచ్ఛాన్ని శివబాబా దగ్గరికి తీసుకురండి. అప్పుడు సేవా కేంద్రం విశ్వంలోని సర్వాత్మల సంఘటన యొక్క మ్యూజియంగా అవుతుంది. అర్థమైందా! ఎవరైతే సంపర్కంలో ఉన్నారో వారిని సంబంధంలోకి తీసుకుని వస్తూ ప్రతి సేవ యొక్క వేదిక పైకి తీసుకురండి. ప్రతీ సమయంలో ఎవరైతే ముఖ్యమైన వ్యక్తులు (వి.ఐ.పి) లేదా వార్తాపత్రికల వారు వచ్చారో వారిని సేవా వేదిక పైకి తీసుకువస్తూ ఉండండి. వారు ఇప్పుడు నోటితో మాట్లాడినా కానీ ఆ నోటి యొక్క మాటలు ఆ ఆత్మలను ఈశ్వరీయ బంధనలో బంధించటానికి సాధనం అవుతాయి. ఒకసారి అంటారు- చాలా బావుంది అని. మరలా సంబంధం నుండి దూరం అయిపోగానే మర్చిపోతారు. కానీ అనేకుల ముందు చాలా బావుంది, చాలా మంచిది అని అంటూ ఉంటే ఆ మాట వారికి కూడా మంచిగా తయారయ్యే ఉత్సాహాన్ని పెంచుతుంది మరియు దానితో పాటూ సూక్ష్మ నియమము కూడా ఉంది. ఎంతమందికి

వారి ద్వారా పరిచయం లభిస్తుందో అంటే వారి పేరు ద్వారా, మాట ద్వారా ఎంతమందికి ప్రభావం పడుతుందో ఆ ఆత్మల యొక్క పురుషార్థంలో వాటా వీరికి లభిస్తుంది. అంటే వారి ఖాతాలో పుణ్యం జమ అవుతుంది. ఆ పుణ్యఖాతా అంటే పుణ్యం యొక్క శ్రేష్ఠ కర్మ శ్రేష్ఠంగా తయారవ్వటానికి వారిని లాగుతూ ఉంటుంది. అందువలన ఎవరైతే స్వయంగా తండ్రి యొక్క భూమి నుండి ఎంతో కొంత తీసుకుని వెళ్ళారో అది తక్కువ అయినా, ఎక్కువ అయినా కానీ వారితో తిరిగి దానం చేయించండి. అంటే సేవ చేయించండి. ఎలాగైతే స్థూల ధనం దానం చేస్తే అల్పకాలిక రాజ్యం లభిస్తుందో అలాగే జ్ఞాన ధనం లేదా అనుభవం యొక్క ధనం దానం చేస్తే కొత్త రాజ్యంలో వచ్చే పాత్ర తయారవుతుంది. చాలా మంచిగా ప్రభావితం అయ్యారు. కానీ ఆ ఆత్మల ద్వారా సేవ చేయించండి. ఆ ఆత్మలను కూడా సేవా బలం ద్వారా ముందుకు తీసుకువెళ్ళండి మరియు అనేకులకు నిమిత్తంగా చేయండి. అర్థమైందా ఏమి చేయాలో? సేవ అయితే వృద్ధి పొందుతూనే ఉంది మరియు పొందుతుంది. కానీ ఇప్పుడు క్లాస్‌లోని విద్యార్థులలో రకరకాలైన వారిని తయారు చేయండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (2-1-80)** ఈ రోజు బాబా ఏ సభ చూస్తున్నారు? ఇది యజమాని పిల్లలు యొక్క సభ. వర్తమానంలో యజమానికి కుమారీ కుమారులు, భవిష్యత్తులో రాకుమారీ కుమారులు. ఈ నషా సదా ఉంటుందా? రాకుమారీ రాకుమారుల జీవితం కంటే ఈ జీవితం కోటానుకోట్ల రెట్లు శ్రేష్ఠమైనది. ఈరోజు వతనంలో బాబాకి మరియు దాదాకి ఆత్మిక సంభాషణ జరిగింది. యజమాని యొక్క కుమారీ కుమారులు గొప్పతనం ఎంత గొప్పది అని. భవిష్యత్తులో రాజవంశంలో రాజ్యాధికారిగా ఉంటారు. అందువలన సదా సర్వ సంపన్నంగా సదా రాజరీవిలో ప్రతీ జన్మ గడుపుతారు. సర్వ ప్రాప్తులు ప్రతీ ఒక్కరి జీవితంలో నాలుగు వైపులా తిరుగుతూ ఉంటాయి. అక్కడ మీకు ప్రాప్తి యొక్క కోరిక ఉండదు. కానీ సర్వ ప్రాప్తులకీ కోరిక ఉంటుంది నా యజమాని నన్ను కార్యంలో ఉపయోగించుకోవాలి అని. నాలుగు వైపులా వైభవాల యొక్క ఖజానా నిండుగా ఉంటుంది. ప్రతీ వైభవం సుఖం ఇవ్వటానికి సదా తయారుగా ఉంటుంది. సదా సంతోషం యొక్క బాజాలు స్వతహాగానే మ్రోగుతూ ఉంటాయి. మ్రోగించాల్సిన పని ఏమి ఉండదు. మీ రచన అయిన గాలి మీ ముందు ఆకులని కదిలించటం ద్వారా రకరకాల పాటలు పాడుతుంది. వృక్షం యొక్క ఆకులు కదలి లేదా ఊగి రకరకాల గానాలు వస్తాయి. ఎలాగైతే ఈరోజుల్లో అనేక రకాలైన గానాలు కృత్రిమంగా తయారు చేస్తున్నారో అలాగే పక్షుల యొక్క మాటలు రకరకాల పాటలుగా ఉంటాయి. చైతన్య బొమ్మలుగా అనేక రకాలైన ఆటలు చూపిస్తాయి. ఈ రోజుల్లో మనోరంజనం కోసం రకరకాల మాటలు చిలుకలకి నేర్పిస్తారు కదా! అలాగే అక్కడ పక్షులు రకరకాల సుందర మాటలు ద్వారా మీ యొక్క ఆజ్ఞానుసారంగా మనోరంజనం చేస్తాయి. ఫలాలు పువ్వులు కూడా అలాగే ఉంటాయి. ఫలాలు రకరకాల రసాలు కలిగి ఉంటాయి. ఇక్కడ వేరు వేరుగా ఉప్పు, కారం, పంచదార ఉంటాయి. కానీ అక్కడ స్వతహాగానే ఫలాలు రకరకాలైన రుచులు ఉంటాయి. ఏ రుచి కావాలంటే అది సహజంగానే ఫలం ద్వారా తయారుచేసుకోవచ్చు. ఇక్కడ వలె ఆకుకూరలు ఉండవు. ఫలాలు, పువ్వులు, కూరగాయలుంటాయి. పాలు నదిలా ప్రవహిస్తాయి. స్వతహాగా అన్ని రసనల ఫలాలు వేరు వేరుగా ఉంటాయి (తినటానికి, త్రాగటానికి). చేతిలోకి తీసుకుని కొంచెం వత్తగానే రసం త్రాగేయవచ్చు. స్నానం చేయటానికి నీళ్ళు ఉంటాయి. కానీ గంగాజలం పర్వతాల నుండి మూలికలను రాసుకుని వస్తుంది అందువలన గంగాజలానికి చాలా మహిమ ఉంటుంది. పావనమైన నీరు అనే మహిమ ఉంది. అలాగే అక్కడ కూడా పర్వతాలపై సువాసన గల మూలికలుంటాయి. అందువలన స్వతహాగానే నీరు సువాసనగా ఉంటుంది. అక్కడ అమృతవేళ టేప్‌రికార్డర్ అవసరం లేదు. సహజంగానే పక్షులు ధ్వని పాటలుగా ఉంటాయి. దాని ద్వారా మీరు మేల్కొంటారు. అక్కడ ప్రొద్దున్నే మేల్కొంటారు. ఎందుకంటే అక్కడ అలసిపోవటం అనేది ఉండదు. చైతన్య దేవతలు ఉదయమే మేల్కొన్న దానికి గుర్తుగానే భక్తులు కూడా ఉదయమే మేల్కొంటారు. భక్తిలో కూడా అమృతవేళకి గొప్పతనం ఉంది. ఉదయమే మేల్కొంటారు. కానీ వారు సదా జాగృతి జ్యోతులుగా ఉంటారు. ఏమీ కష్టమైన పనులు ఉండవు, బుద్ధికి కూడా పని ఉండదు. ఏ బరువు

ఉండదు. అందువలన అక్కడ నిద్రపోయినా, మేల్కొన్నా సమానమే. ఇప్పుడు అనుకుంటున్నారు కదా ఉదయమే లేవాలి కానీ అక్కడ అలా అనుకోవలసిన పని లేదు. మంచిది. అక్కడ ఏమి చదువుకుంటారు? అక్కడ చదువు కూడా ఒక ఆట. ఆటలు ఆడుకుంటూ చదువుకుంటారు. రాజధాని యొక్క జ్ఞానం అయితే ఉండాలి కదా! అందువలన అక్కడ రాజవిద్యే చదువు. కానీ ముఖ్య సబ్జక్టు చిత్రలేఖనం. చిన్నవారు, పెద్దవారు, అందరూ చిత్రకారులుగా ఉంటారు. పాటలు, చిత్రలేఖనం మరియు ఆటలు. పాటలు అంటే గాన విద్య ఉంటుంది. సంగీతం పాడుతూ ఆడుకుంటారు. అలాగే చదువుకుంటారు. అక్కడ చరిత్ర కూడా కవిత్వం రూపంలో సంగీతంలా ఉంటుంది. నాట్యం కూడా ఒక ఆటే కదా! నాట్యాలు కూడా చేస్తారు. కానీ సినిమాలుండవు, నాటకాలుంటాయి, హాస్యంగా ఉంటాయి. అక్కడ మహల్స్‌లో విమానాలు వరుసలో ఉంటాయి, విమానాలు నడవటం కూడా చాలా సహజంగా ఉంటుంది. అణుశక్తి ఆధారంగా అన్ని పనులూ జరుగుతాయి. ఇలా మీ గురించే ఇప్పటి అంతిమ ఆవిష్కరణ జరిగింది.

ధనం కూడా బంగారు నాణాలు ఉంటాయి. చాలా మంచి మంచి డిజైనులు ఉంటాయి. కేవలం నిమిత్త మాత్రంగా ఇచ్చిపుచ్చుకుంటారు. ఎలాగైతే ఇక్కడ మధువనంలో అందరూ వేరు వేరు విభాగాలకి అధికారులుగా ఉంటారు కదా! అందరూ పరివారమే అయినా కానీ నిమిత్తంగా అయిన వారిని అడిగి తీసుకుంటారు. అలాగే దుకాణదారులు, వినియోగదారులు అలా ఉండరు. అందరూ యజమానులే అనే భావన ఉంటుంది. కేవలం పరస్పరం మార్చుకుంటారు. కొంచెం ఇస్తారు. కొంచెం తీసుకుంటారు. ఎవరికీ ఏ లోటు ఉండదు. ప్రజలు తమ శరీర నిర్వాహణార్థం కంటే కోట్ల రెట్లు నిండుగా ఉంటారు. అందువలన అమ్మేవారు, కొనుక్కునేవారు అనే భావన ఉండదు. స్నేహంతో ఇచ్చిపుచ్చుకుంటారు. లెక్కాచారాలు ఉండవు. ఖాతా పుస్తకాలు ఉండవు. రత్న జడిత వాయిద్యాలు ఉంటాయి. అవి సహజంగానే ఉంటాయి. కష్ట పడక్కరలేదు. వ్రేలు వాటి మీద వేయగానే మ్రోగుతాయి. దుస్తులు అయితే చాలా మంచివి ధరిస్తారు. ఎటువంటి కార్యమో అటువంటి రకరకాల దుస్తులు ధరిస్తారు. అలంకరణ కూడా చాలా రకాలుగా ఉంటుంది. రకరకాల కిరీటాలు, నగలు రంగు రంగుల కాంతులతో ఉంటాయి. ఒక్కొక్క వజ్రం ఏడు రంగుల కాంతినిస్తుంది. ప్రతీ ఒక్క మహల్ అనేక రంగుల దీపాలతో అలంకరింపబడి ఉంటుంది. ఇక్కడ అనేక అద్దాలను పెట్టి ఒక వస్తువును అనేక రూపాలుగా చూపిస్తారు కదా! అలాగే అక్కడ కూడా అమర్చబడిన రత్నాలు ఒక దృశ్యాన్ని అనేక రూపాలలో చూపిస్తాయి. వజ్రాలు లైటుల వలె అంటే మెరుపు ద్వారా మహల్ అంతా మెరిసి పోతూ కనిపిస్తుంది. సూర్య కిరణాలు ద్వారా వజ్రాలు, బంగారం కొన్ని వేల లైట్ల వలే వెలుగుతూ ఉంటాయి. అక్కడ స్వచ్ఛమైన వజ్రపు దీపం అనేక దీపాలుగా పని చేస్తుంది. శ్రమ చేయవలసిన పని లేదు. అన్ని సహజంగానే ఉంటాయి. భాష కూడా చాలా శుద్ధమైన హిందీ ఉంటుంది. వస్తువుని సహజంగా సిద్ధి చేస్తుంది. మీ ఇంగ్లాండ్, అమెరికా ఎక్కడికి వెళ్ళిపోతాయి? అక్కడ మహల్స్ తయారుచేయరు. మహల్స్ అయితే భారతదేశంలోనే తయారవుతాయి. అక్కడ కేవలం విహరించటానికి వెళతారు. అవి విహార స్థలాలుగా మిగిలిపోతాయి. అవి కూడా కొద్దిగానే ఉంటాయి. ఎక్కువగా ఉండవు. విమానాలు ధ్వని వేగం కంటే వేగంగా వెళ్ళిపోతాయి. ఎలా అయితే ఫోన్‌లో మాట్లాడగానే వెంటనే ధ్వని అందుతుందో అంత త్వరగా విమానం వెళ్ళిపోతుంది. అందువలన ఫోన్ అవసరం ఉండదు. ఇప్పుడు సత్యయుగీ విమానాన్ని వదిలేసి బుద్ధి యొక్క విమానంలోకి వచ్చేయండి. బుద్ధి విమానం అంత వేగంగా ఉందా? సంకల్పం వేగంగా ఉందా? సంకల్పం చేయగానే సూర్య చంద్రులకి అతీతంగా మీ ఇంటికి చేరిపోవాలి. ఇలా బుద్ధి యొక్క విమానం సదా తయారుగా ఉండాలి. సదా విఘ్నాలకు అతీతంగా ఉండాలి. ఎటువంటి దుర్ఘటనలు, ప్రమాదాలు జరగవు. వెళ్ళాలనుకునేది పరంధామం. కానీ భూమిని వదలటం లేదు. ఏదో ఒక దానిని ఢీకొని పడిపోతున్నారు. వ్యర్థ సంకల్పాలు అనేవి కూడా ఒక పర్వతం. దాని నుండి ఎదుర్కోవాలి. అందువలన ప్రమాదాలకి అతీతంగా బుద్ధి రూపీ విమానం ఉండాలి. మొదట ఈ విమానం ఎక్కినప్పుడే ఆ విమానం లభిస్తుంది. అలా సదా

తయారుగా ఉన్నారా? సత్యయుగి విషయాలు వింటూ ఆహా! ఓహో అంటున్నారు, ఇప్పుడు సంగమయుగం మరియు సత్యయుగం యొక్క తేడా తెలుసుకుందాం.

**శివపరమాత్మ మహావాక్యం:- (7-1-80)** సత్యయుగీ దినచర్యలో ప్రకృతి యొక్క సహజపాటలు మేల్కొల్పుతాయి. కానీ సంగమయుగీ బ్రాహ్మణులు యొక్క ఆది కాలమైన అమృతవేళ నుండి శ్రేష్ఠతను చూడండి. ఎంత గొప్పది. అక్కడ ప్రకృతి సాధనాల ద్వారా మేల్కొంటే ఇక్కడ సంగమయుగంలో ఆది కాలం అంటే అమృతవేళ ఎవరు మేల్కొల్పుతారు? స్వయం ప్రకృతికి యజమాని అయిన భగవంతుడు మేల్కొల్పుతారు. ఏ మధుర పాట వినిపిస్తారు? బాబా రోజూ మధురమైన పిల్లలూ! అని పిలుస్తారు. ఇది సహజ పాట, ఈశ్వరీయ పాట, ప్రకృతి యొక్క పాట కంటే గొప్పది. అనుభవీలే కదా! సత్యయుగీ పాట గొప్పదా? సంగమయుగీ పాట గొప్పదా? సంగమయుగమే సత్యయుగీ సంస్కారాలు నింపుకునే మరియు ప్రాలబ్ధం తయారుచేసుకునే సమయం. అక్కడ సతోప్రధానమైన మంచి రసం కలిగిన వృక్షం యొక్క ఫలాలు తింటారు. ఇక్కడ వృక్షపతి ద్వారా సర్వ సంబంధాలు యొక్క రసం, సర్వ ప్రాప్తి సంపన్న యుగం యొక్క ఫలం తింటారు, అంటే ఏది శ్రేష్ఠం? అది బంగారుయుగం యొక్క ఫలం, ఇది వజ్రతుల్యయుగం యొక్క ఫలం. అంటే ఏది శ్రేష్ఠం? అక్కడ దాసదాసీల చేతులతో పాలన పొందుతారు, ఇక్కడ బాబా చేతులతో పాలన పొందుతున్నారు. అక్కడ మహాన్ ఆత్మలు తల్లితండ్రిగా ఉంటారు, ఇక్కడ పరమాత్మ తల్లితండ్రిగా ఉన్నారు. అక్కడ రత్న జడితమైన ఊయలలో ఊగుతారు ఇక్కడ అన్నింటికంటే ఉన్నతోన్నతమైన ఊయల ఏమిటో తెలుసా? బాబా ఒడి అనే ఊయల. పిల్లలకి అన్నింటికంటే ప్రియమైన ఊయల - తల్లి తండ్రుల ఒడి. ఇక్కడ కేవలం ఒకే ఊయలలో కాదు రకరకాల ఊయలలో ఊగుతారు. అతీంద్రియ సుఖం యొక్క ఊయల, సంతోషం అనే ఊయల ఇలా రకరకాల ఊయలలో ఊగుతారు, ఈ ఊయల ఎంత గొప్పది? అక్కడ రత్నాల ఆట బొమ్మలతో పరస్పరం ఆడుకుంటారు కాని ఇక్కడ శివబాబా చెప్తున్నారు సదా నాతో ఏ రూపంలో కావాలంటే ఆ రూపంలో ఆడుకోండి అని. సఖుడుగా చేసుకుని ఆడుకోవచ్చు, బంధువుగా చేసుకుని ఆడుకోవచ్చు, చిన్న పిల్లవాడిగా చేసుకుని ఆడుకోవచ్చు. ఇటువంటి అవినాశి ఆట బొమ్మ ఎప్పుడూ లభించదు. ఈ బొమ్మ ఎప్పుడూ విరిగిపోదు, పగలదు, ఏ ఖర్చు ఉండదు. అక్కడ విశ్రాంతిగా మెత్తని పరుపుపై పడుకుంటారు ఇక్కడ స్మృతి అనే పరుపుపై పడుకుంటారు. అక్కడ నిద్రాలోకంలోకి వెళ్ళిపోతారు ఇక్కడ బాబాతో సూక్ష్మవతనంలోకి వెళతారు. అక్కడ విమానాలలో కేవలం ఒక లోకంలోనే విహరించగలరు కాని ఇక్కడ బుద్ధిరూపీ విమానం ద్వారా మూడు లోకాలు విహరించగలరు. అక్కడ విశ్వనాధులుగా పిలువబడతారు ఇక్కడ త్రిలోకనాధులుగా ఉంటారు. అక్కడ రెండు నేత్రాలుంటాయి, ఇక్కడ మూడు నేత్రాలుంటాయి. సంగమయుగంలో జ్ఞాన సాగరులుగా, శక్తి సాగరులుగా, దయా సాగరులుగా ఉంటారు. కానీ అక్కడ ఏమి అవుతారు? రాయల్ మొద్దుల్లా ఉంటారు. ప్రపంచం వాళ్ళ లెక్కతో చూస్తే పరమ పూజ్యులుగా ఉంటారు, విశ్వం ద్వారా గౌరవనీయులుగా ఉంటారు కానీ జ్ఞానంతో చూస్తే చాలా తేడా ఉంటుంది. ఇక్కడ గుడ్ మార్నింగ్, గుడ్ నైట్ బాబాతో చెప్తారు అక్కడ ఆత్మలతో చెప్తారు. అక్కడ విశ్వరాజ్యాధికారిగా ఉంటారు రాజ్య కర్తలు ఉంటారు. ఇక్కడ విశ్వకళ్యాణకారి, వరదానిగా ఉంటారు. అంటే ఎవరు శ్రేష్ఠులు? సత్యయుగీ విషయాలు వింటూ సదా సంతోషంగా ఉండండి. అక్కడ రకరకాలయిన భోజనాలు తింటారు ఇక్కడ బ్రహ్మా భోజనం తింటున్నారు, దీని మహిమ శ్రేష్ఠమైనది. అందువలన సదా సత్యయుగీ ప్రాలబ్ధం మరియు వర్తమాన సమయం యొక్క మహాత్యం మరియు ప్రాప్తిని తోడుగా ఉంచుకోండి. వర్తమాన సమయం యొక్క విలువ తెలుసుకుంటే ప్రతీ సెకను మరియు సంకల్పం శ్రేష్ఠంగా చేసుకోగలరు. అర్థమైందా?

**శివపరమాత్మ మహావాక్యం:-(7-3-81)** ఇప్పుడు అశాంతి యొక్క అనేక కారణాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి, ముమ్ముందు ఇంకా పెరిగిపోతాయి. ఒకవేళ స్వయం అశాంతిగా లేకపోయినా ఇతరుల అశాంతి యొక్క వాయుమండలం, తరంగాలు మిమ్మల్ని ఆకర్షితం చేసుకుంటాయి. నడవడికలో, ఉండటంలో, తినటంలో,

కార్యం చేయడంలో అన్నింటిలో అశాంతి యొక్క వాతావరణం శాంతి స్థితిలో కూర్చోనివ్వదు. అంటే ఇతరుల అశాంతి యొక్క ప్రభావం కూడా ఆత్మపై పడుతుంది. అశాంతి లాగుతున్నట్లుగా అనుభవం అవుతుంది. అటువంటి సమయంలో శాంతిసాగరుని పిల్లలైన మీయొక్క సేవ ఏమిటి? ఎక్కడైనా నిప్పు అంటుకుంటే నీటితో అగ్నిని ఆర్పి వేడి వాతావరణాన్ని శీతలం చేస్తారు కదా! అదేవిధంగా ఈరోజుల్లో మీ అందరి యొక్క విశేష స్వరూపం - మాస్టర్ శాంతిసాగరులుగా ఉండాలి. ఈ స్వరూపం ప్రత్యక్షంగా ఉండాలి. మనసా సంకల్పం ద్వారా, శాంతి స్వరూప స్థితి ద్వారా నలువైపుల శాంతి కిరణాలను వ్యాపింపజేయండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (27-10-81) ఇప్పుడు ఏదైతే పెద్ద హాల్ తయారు చేస్తున్నారో అది కూడా చిన్నదైపోతుంది. సాగరుని పిల్లలు ఎంత పెద్దహాల్ తయారుచేసినా కానీ పిల్లలు సాగరం సమానంగా అయిపోతే ఏం చేస్తారు? బేహద్ ఆకాశము మరియు భూమిలో ఇమడగలరా? బేహద్ తండ్రి యొక్క పిల్లలు నాలుగుగోడల హద్దులో ఎలా ఉండగలరు! బేహద్ హాల్‌లో నాలుగు తత్వాలు నాలుగు గోడలుగా పనిచేసే సమయం కూడా వస్తుంది. ఎంతవరకు పెద్ద హాల్స్ తయారు చేస్తారు. ఈ ప్రకృతి భవిష్యత్తు యొక్క రిహార్సల్స్ మీకు ఇక్కడే అంతిమంలో చూపిస్తుంది. నలువైపుల ఎంత ఏ తత్వం ద్వారా అలజడి వచ్చినా కానీ ప్రకృతిపతులైన మీరు ఉన్నచోట ప్రకృతి దాసీయై సేవ చేస్తుంది. కేవలం మీరు ప్రకృతీజీత్‌లుగా అవ్వండి. యజమానులైన మిమ్మల్ని ప్రకృతి ఇప్పటినుండి ఆహ్వానిస్తుంది మరియు మీకు హారంవేసే దివ్యమైన రోజు కూడా వస్తుంది. ఏ హారం వేస్తుంది? సహయోగం అనే హారం వేస్తుంది. ఎక్కడ ప్రకృతిజీత్ బ్రాహ్మణుల పాదం లేదా స్థానం ఉంటుందో, అక్కడ ఏ నష్టం జరగదు. ఒకటిరెండు ఇళ్ళు ముందు నష్టం జరుగుతుంది కానీ మీరు రక్షణగా ఉంటారు. ఇది జరుగుతుంది. తుఫాను వస్తుంది, భూకంపం వస్తుంది అని ఎదురుగా కనిపిస్తుంది. కానీ వారికి శూలంలా ఉంటుంది, మీకు ముల్లులా అనిపిస్తుంది. అక్కడ వారు అరుస్తూ ఉంటారు, మీరు అచంచలంగా ఉంటారు. అందరూ స్థూల సూక్ష్మ సహయోగం తీసుకోవడానికి మీ దగ్గరకు పరుగుపెడతారు. మీ స్థానం రక్షణాస్థానం అవుతుంది. అప్పుడు అందరి నోటి నుండి ఓహో ప్రభూ! నీలీల అపరం అపారం! అనే మాట వస్తుంది. మీరు ధన్యులు, మీరు పొందారు; మేము తెలుసుకోలేదు, పోగొట్టుకున్నాము, అనే మాట నలువైపుల నుండి వస్తుంది. అప్పుడు మీరు ఏం చేస్తారు? విధాత యొక్క పిల్లలు కనుక విధాత మరియు వరదాత అవ్వాలి. కానీ రక్షణ తీసుకునేవారు కూడా నెంబర్‌వారీగా ఉంటారు. ఎవరైతే ఇప్పటినుండి అంతిమం వరకు అంటే స్థాపన ఆది నుండి ఇప్పటి వరకు కూడా సహయోగభావంలో ఉంటారో, విరోదభావంలో ఉండరో, అంగీకరించడం, అంగీకరించకపోవడం అనేది వేరే విషయం కానీ ఈశ్వరీయ కార్యంలో లేదా ఈశ్వరీయ పరివారం పట్ల విరోధ భావానికి బదులు వీరి కార్యం మంచిది, లేక కార్యకర్త మంచివారు, వీటి వలనే పరివర్తన వస్తుంది... ఇలా రకరకాలుగా సహయోగభావన కల్గినవారు, అటువంటి అత్యవసర సమయంలో వారి భావనకి ఫలంగా సమీప నెంబర్‌లో ప్రాప్తిని అనుభవం చేసుకుంటారు. అంటే రక్షణకు అధికారిగా అవుతారు. ఇక ఈ భావనలో శాతం ఉన్నవారు ఆ శాతం ప్రకారంగానే రక్షణ యొక్క బిందువు పొందుతారు. ఇక మిగిలినవారు అంటే చూస్తూ ఉండేవారు చూస్తూనే ఉండిపోతారు. ఎవరైతే ఇప్పుడు కూడా మీ యొక్క కార్యం ఏమిటో చూస్తాము, లేక మీకు ఏమి లభించిందో చూస్తాము, ఏదైనా జరిగినప్పుడు చూస్తాము, ఇలా సమయం యొక్క నిరీక్షణలో ఉండేవారు, రక్షణ తీసుకోవడానికి కూడా అధికారిగా కాలేరు. ఆ సమయంలో కూడా చూస్తూనే ఉండిపోతారు. మాకు ఎప్పుడు అవకాశం వస్తుందో అని నిరీక్షణలోనే ఉండిపోతారు. మరియు ఇలా దూరంగా నిరీక్షణలో ఉండే ఆత్మలకు కూడా మీరు మాస్టర్ జ్ఞానసూర్యులై, విశ్వకళ్యాణకారియై శుభభావన, శ్రేష్ఠ కామన యొక్క కిరణాలు నలువైపుల వ్యాపింపచేస్తారు. అప్పుడు వారు ఎంత విరోధి ఆత్మలైనా కానీ పశ్చాత్తాపంతో రగిలిపోతూ అశాంతిని అనుభవం చేసుకుంటారు. మీరు శీతల దేవీలుగా దయ, కృప యొక్క శీతల కిరణాల ద్వారా వారిని శీతలం చేస్తారు. అప్పుడు వారు మిమ్మల్ని ఓ మాతా! ఓ మాతా! అంటూ విరోధికి బదులు మీ భక్తులు అయిపోతారు. వీరే మీ యొక్క చివరి భక్తులు. ఇలా మీరు విరోధి ఆత్మలకు కూడా అంతిమంలో భక్తి యొక్క బిందువు తప్పక ఇస్తారు. వరదానియై భక్త భవ! అనే వరదానం యిస్తారు. ఎందుకంటే విరోధులైనా కానీ మీ సోదరాత్మలే కదా! కనుక

సోదరుల యొక్క సంబంధంతో వరదానిగా అయ్యారా? ఏవిధంగా ప్రకృతి మిమ్మల్ని ఆహ్వానం చేస్తుందో, అదేవిధంగా మీరందరూ కూడా మీ సంపన్న స్థితిని ఆహ్వానిస్తున్నారా?

**శివపరమాత్మ మహావాక్యం:-** (29-12-81) అంతిమంలో వైద్యులు కూడా ఏమీ చేయలేని రోజులు వస్తాయి, అంతమంది రోగులు ఉంటారు. ఆ సమయంలో కేవలం మీ దృష్టి ద్వారా, తరంగాల ద్వారా వారికి అల్పకాలికంగా వరదానాన్నిచ్చి శాంతిని యివ్వగలరంతే! చాలామంది చనిపోతారు కూడా! చనిపోయినవారిని కాల్చే సమయం కూడా ఉండదు. ఎందుకంటే ఇప్పుడు అతిలోకి వెళ్ళాలి కదా! అతి నుండి అంతం అయిపోవాలి. ఈనాటి వార్తలను బట్టి చూడండి, కొన్ని రోగాలు ఎంత తొందరగా వ్యాపిస్తున్నాయి, ఆ రోగానికి మందు కనిపెట్టేలోపు కొందరు చనిపోతున్నారు అంటే అతిలోకి వెళుతుంది కదా! ఎప్పుడైతే ఇలా జరుగుతుందో అప్పుడు డాక్టర్లు కూడా అనుకుంటారు - మాకంటే శ్రేష్ఠమైనది ఏదో ఉంది అని. ఇప్పుడైతే అహంకారంతో ఆత్మ లేదు ఏమీ లేదు, అంతా వైద్యం ద్వారానే జరుగుతుంది అని అంటున్నారు. మున్ముందు వారు కూడా అనుభవం చేసుకుంటారు. వారు కూడా అదుపు చేయలేని పరిస్థితుల్లో ఇక దృష్టి ఎక్కడికి వెళుతుంది? ఇప్పుడు ఇంకా క్రొత్తక్రొత్త రోగాలు కొన్ని రానున్నాయి. ఆ క్రొత్త రోగాలు క్రొత్త పరివర్తనను తీసుకువస్తాయి. శాంతిశక్తి ముందు విజ్ఞానశక్తి తప్పక వంగుతుంది. విజ్ఞానంలో గొప్పగొప్పవారు కూడా ఇప్పుడు నిరాశ అయిపోతున్నారు. ఇక ఎక్కడికి వెళ్తారు? శాంతిశక్తి సంపన్న ఆత్మలైన మీ కిరణాలు ఎక్కడైతే కన్పిస్తాయో అక్కడికే దృష్టి వెళుతుంది. అణువుతోనే వారు అణుబాంబులు తయారుచేసారు. ఆత్మ అనే అణువు వారిలో లేకపోతే అణుబాంబులు ఎలా తయారుచేస్తారు? ఎప్పుడైతే నలువైపుల అంధకారం వ్యాపిస్తుందో అప్పుడు మీ కిరణాలు స్పష్టంగా కనిపిస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (11-04-81) సంగమయుగంలోనే ప్రకృతి సహయోగి అయ్యే పాత్రను ప్రారంభిస్తుంది. మాస్టర్ ప్రకృతిపతులకు సర్వ ఏర్పాట్లు చేస్తుంది. అన్నివైపుల నుండి అవకాశం లభిస్తుంది. తర్వాత ఏమి చేస్తారు. భక్తిలో మహిమ చేసారు కదా! అన్ని ప్రకృతి తత్వాలను దేవతల రూపంలో చూపించారు. దేవత అనగా ఇచ్చేవారు. అంతిమంలో ప్రకృతి తత్వాలన్నీ మీకు సహయోగం యిచ్చే దాతలుగా అయిపోతాయి. సముద్రం కూడా మీకు సహయోగం చేస్తుంది. నలువైపుల వున్న సామాగ్రిని భారతభూమికి తీసుకువచ్చే సహాయం చేస్తుంది. అందువలనే సాగరుడు రత్నాలతో నింపిన పళ్ళాలు తెచ్చాడు అని చెబుతారు. అలాగే భూమి కంపించి శ్రేష్ఠాత్మలైన మీ కోసం విలువైన వస్తువులన్నింటినీ భారతదేశానికి చేర్చడానికి సహయోగం చేస్తుంది. ఇంద్రుని గురించి చెబుతారు కదా - అంటే వర్షం కూడా భూమిని శుభ్రం చేయడంలో సహయోగం చేయడానికి హాజరవుతుంది. ఇంత మురికిని మీరు శుభ్రం చేయలేరు. కనుక మొత్తం ప్రకృతి యొక్క సహయోగం లభిస్తుంది. కొన్నింటిని వర్షం తీసుకువెళుతుంది. అగ్ని గురించి తెలుసు కదా - కాల్చేస్తుంది. కనుక అంతిమంలో ఈ అన్ని తత్వాలు శ్రేష్ఠాత్మలైన మీకు సహయోగం ఇస్తాయి మరియు సర్వాత్మలు కూడా అనుభవం చేసుకుంటారు. ఇలా సహయోగం యిచ్చిన కారణంగానే పంచతత్వాలకు కూడా మనుష్యరూపాలను యిచ్చి, దేవతలుగా ద్వాపరయుగం నుండి పూజింపబడుతున్నాయి. ఉదా: సూర్యుడు, భూమి ఇవి ప్రకృతితత్వాలే కానీ వాటికి మనుష్యరూపాలను యిచ్చి సూర్యభగవానుడు, భూదేవి, వాయుదేవునిగా కొలుస్తున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-12-2009) బాబా సమానంగా అవ్వాలంటే పరిశీలన చేసుకోండి - మనసు ద్వారా, వాచా ద్వారా, కర్మణా ద్వారా ఏ కర్తవ్యం చేస్తున్నా నేను చేసేవాడిని, నిమిత్తమాత్రుడిని, చేయించేవారు, యజమాని శివబాబా అనే పాఠం నడుస్తూ నడుస్తూ మరచిపోవడం లేదు కదా! లక్ష్యం మరియు లక్షణాలు రెండింటిని సమానంగా తయారుచేసుకోండి. ఇప్పుడు ప్రపంచం యొక్క పరిస్థితులు పాడైపోవడంలో బలంగా ప్రారంభమవుతున్నాయి. "అకస్మాత్తుగా జరుగుతుంది." అనే మహావాక్యాన్ని కొంతకాలంగా బాప్‌దాదా చెప్తున్నారు.



**శివపరమాత్మ మహావాక్యం:- (9-6-69)** శ్రీకృష్ణునితో పాటు మొదటి జన్మలోకి రావాలన్నా, కుటుంబ సభ్యులుగా కావాలన్నా, స్నేహితులుగా స్కూలులో కలిసి చదువుకోవాలన్నా శివబాబా చేస్తున్న యజ్ఞ బాధ్యతలో సంపూర్ణ భాగస్వామి కావాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-7-69)** ప్రతీ సెకను మీరు వేసే అడుగులో సంస్కారాల ఆధారంగా మీ ప్రజలు, భక్తులు తయారవుతూ ఉంటారు. ఏవిధంగా అయితే తల్లికి గర్భం వస్తే చాలా జాగ్రత్తగా సంభాళించుకుంటారు కదా! కారణం ఆ స్థితి సంతానంపై పడుతుంది. అదేవిధంగా రచయిత అయిన మీ ప్రభావం రచనపై పడుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (27-8-69)** బాబా పేద ప్రసాదం (అంటే ఆడంబరం లేని ప్రసాదం) అంటే ఇష్టపడతారు. సుదాముని అటుకుల గురించి మహిమ ఉంది కదా!

**శివపరమాత్మ మహావాక్యం:- (28-9-69)** దైవీ పరివారంలో అందరికంటే భయంకరమైన వారు, నష్టం చేసేవారు లోపల ఒకటి బయటకి ఇంకొక రూపం ఉంచుకునేవారు. వారు పరనిందకుల కంటే భయంకరమైన వారు. వారు ఎవరికీ సమీపంగా, స్నేహీగా కాలేరు. వారి నుండి అందరూ దూరంగా ఉంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-10-69)** అంతిమ పరీక్ష యొక్క అనేక రకాల భయానక పరిస్థితులు స్వతహాగానే ఆత్మను తన వైపు ఆకర్షితం చేసుకుంటాయి. ఆ పరిస్థితిలో విజయం పొందితే ప్రాప్తి యొక్క నెంబర్ ముందుకు వెళ్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (9-11-69)** ఎంతెంత ఉన్నతి అవుతారో అంతంతగా మీ యొక్క భవిష్య నామం, రూపం, దేశం, కాలం మీకే స్పష్టం అవుతాయి. ఎవరైతే స్వయం విజయం పొంది ఇతరులను కూడా తమ కంటే ముందు విజయీగా చేస్తారో వారినే "విజయీ" అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** మధువనం అనగా మధు అనగా మధురత, వనం అనగా బేహద్ వైరాగ్య వృత్తి. ఆవిధంగా ఎవరు ఎక్కడ తయారు చేసుకుంటే అదే మినీ మధువనం అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (13-11-69)** జ్ఞాన రత్నాలకు ఎంతెంత విలువ ఇస్తారో అంతంత మీరు కూడా విలువైన వారిగా తయారవుతారు. విలువైన రత్నాలని శివబాబా కూడా మాయ నుండి దూరంగా తన హృదయంలోదాచుకుంటారు. బాబా యొక్క హృదయ సింహాసనాధికారియే భవిష్య విశ్వ రాజ్య సింహాసనాధికారి.

**శివపరమాత్మ మహావాక్యం:- (28-11-69)** లౌకిక సంబంధీకులను చూస్తున్నా వీరు కూడా బ్రహ్మాబాబా యొక్క పిల్లలు. భక్తులైనా, జ్ఞానులైనా, అజ్ఞానులైనా మన సోదరులే అనే భావం ఉండాలి. దీని ద్వారా ఆత్మను చూసే అభ్యాసం వస్తుంది. అప్పుడు ప్రపంచానికి ప్రియమౌతారు లేకుంటే ప్రపంచం వారు నిందిస్తారు. సహయోగం స్నేహీ ఆత్మకు స్వతహాగానే లభిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (6-12-69)** మధువనంలో బాబాని సాకారంగా కలుసుకోవటం కూడా గొప్ప అదృష్టం. దీని కొరకు మున్ముందు ఏడవటం కూడా చూస్తారు. కారణం పరమాత్మతో స్నేహం ఆధారంగానే కలయిక జరుగుతుంది. (స్నేహం 3 రకాలుగా ఉంటుంది – కేవలం స్నేహం చేసేవారు, స్నేహాన్ని నిలుపుకునేవారు, స్నేహంలో లీనమయ్యేవారు)

**శివపరమాత్మ మహావాక్యం:- (23-1-70)** కేవలం శక్తులే కాదు, పాండవులు కూడా శక్తి రూపమే.

**శివపరమాత్మ మహావాక్యం:-(24-170)** శరీరధారులకి ధనం కావాలి బాబాకి సత్యమైన మనస్సు కావాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (5-4-70)** మొదట శాంతిశక్తి ప్రత్యక్షతను ప్రారంభిస్తుంది తరువాత సైన్స్ శక్తి తన రూపంలో ప్రారంభిస్తుంది. ఇక్కడ ఆత్మలైన మీరు ఎంత స్వచ్ఛంగా ఉంటారో సైన్స్ కూడా సంపూర్ణం అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(28-4-70)** ఎక్కడ సంహారం చేయ్యాలో అక్కడ రచన రచించకూడదు. రచనకు బదులు సంహారం చేయకూడదు. మాస్టర్ బ్రహ్మగా కావలసిన చోట మాస్టర్ శంకరునిగా కాకూడదు. ఈ జ్ఞానం బుద్ధిలో ఉండాలి. ఒకవేళ రచనకి బదులు వినాశనం చేసినా అసత్యమే, వినాశనం బదులు రచన చేసినా అసత్యమే! కథ ఉంది కదా- శంకరుడు వ్యతిరేక రచన చేస్తే పురుగులు పుట్టాయి అని. ఇక్కడ కూడా సంహరణకి బదులు వ్యతిరేక రచన చేస్తే వ్యర్థ సంకల్పాలు అనే పురుగులు పుడతాయి. ఇతరులని, స్వయాన్ని కాటువేసే రచన రచించకూడదు. సమయానుసారంగా కర్తవ్యం చెయ్యాలి. సమయం గడిచిపోతే సంపూర్ణంగా కాలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(7-6-70)** విదాత అయిన బాబా స్నేహంతో తన సమానంగా అవ్వాలనే శిక్షణ ఇస్తారు. విధిని పట్టుకుని విధానాన్ని వదిలివేయకూడదు. రెండూ వెనువెంట స్మృతిలో ఉండాలి. అప్పుడే సఫలత కంఠహారంగా అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(23-10-70)** బాబా ముందు తమ పొరపాట్లు పెట్టిన తర్వాత ఒక వేళ నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తే క్షమాసాగరునితో పాటు **100** రెట్లు శిక్ష కూడా డ్రామానుసారం స్వతహాగానే లభిస్తుంది. మొదట అందరికీ గౌరవం ఇస్తే తర్వాత వారు అధికారం ఇస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(22-1-70)** నిమిత్తమైన ఆత్మల ద్వారా పరివర్తనా సర్టిఫికెట్ మనస్సుతో తీసుకోండి. కారణం ధర్మరాజపురి అనే కోర్టులో ఈ మహారథులే కూర్చుంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(4-7-71)** యజ్ఞ కార్యానికి లేక కర్మణా సేవకి కూడా **100** మార్కులు ఉంటాయి. ఇవి పాస్ విత్‌ఆనర్ అవ్వటంలో సహాయం చేస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(28-7-71)** శివబాబా అనగానే నిరాకారి స్వరూపం ఎదురుగా వస్తుంది. ఎలా అయితే బ్రహ్మ కుమారీ స్థితి యొక్క స్వరూపం నడుస్తూ తిరుగుతూ పక్కా అయ్యిందో అలాగే మీ శివవంశీ స్వరూపం ఎందుకు మర్చిపోతున్నారు? బ్రహ్మకుమార్ అయ్యారు మరియు శివ వంశీ స్వరూపం అంతిమంలో అవుతారా?

**శివపరమాత్మ మహావాక్యం:-** **(18-10-71)** ఆత్మకు ఈ శరీరం కూడా సంస్కారాల ఆధారంగా లభిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(5-2-72)** తల్లి (బ్రహ్మబాబా), తండ్రి (శివబాబా) యొక్క గుహ్య పాత్ర ఇప్పటి వరకూ నడిచింది. ముందు ముందు జయజయకారాలు శక్తులకు వస్తాయి. ఓహో ప్రభూ! అనే పిలుపు బాబాకు వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(15-3-72)** సహజ జ్ఞానము మరియు సహజ రాజయోగము ద్వారా భవిష్యఫలము కాదు. ప్రత్యక్ష ఫలమే లభిస్తుంది. భవిష్య ప్రాలబ్ధం వర్తమానానికి బందీ అయి ఉంది. సర్వ శ్రేష్ఠ భాగ్యం మొత్తం కల్పంలో ఏ సమయంలోనూ పొందలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(2-4-72)** ఈ సమయంలో అతిథిగా మరియు మహాన్‌గా భావించటం ద్వారా మొత్తం కల్పం మహిమాయోగ్యులుగా అవుతారు. ఈ శరీరరూపీ ఇంటికి కూడా అతిథిగా ఉండాలి. మీ పాత శరీరం యొక్క ఆయుష్షు సమాప్తి అయిపోయింది. కాని డ్రామానుసారం ఈశ్వరీయ కర్తవ్యం కోసం ఈ శరీరం నడుస్తుంది అని గుర్తించండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(22-11-72)** ఒకవేళ ఎవరి అవగుణాలు చూసినా ఆ విషయాలు వర్ణన చెయ్యటం కూడా భక్తి మార్గం యొక్క దుర్గతి మాల త్రిప్పటంతో సమానం. ఒకవేళ మనస్సులో అవగుణాల సంకల్పం వచ్చినా అది కూడా జపం అవుతుంది. స్థూలంగా బ్రాహ్మణాత్మలు ఇప్పుడు గుడికి వెళ్ళి గంటలు కొట్టడం మానివేశారు. కానీ సూక్ష్మ రూపంలో ఇతరుల అవగుణాల మాల త్రిప్పుతున్నారు. ఆ సంస్కారం కూడా వదిలినప్పుడే జ్ఞానీ ఆత్మలు అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(24-12-72)** సమయానికి ఏ విషయమైనా స్వతహాగానే జరుగుతుంది కాని

దానికి ఏ మహిమ ఉండదు. సమయానికి ముందుగా చేస్తే అద్భుతం, మహిమ మరియు శాశ్వత ఫలము కలిసి ఉంటాయి. సమయం రచన, మనం రచయితగా గుర్తించాలి. సంపూర్ణంగా అయ్యి సమయాన్ని ముందుగానే ఆహ్వానించండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (4-8-72) ఒకవేళ సమయం అనుసరించి డ్రామానుసారం ఏదైనా లోపం 5% కంటే ఎక్కువ ఉండకూడదు. ఎక్కువ ఉంటే అంతిమ స్థితికి దూరంగా ఉన్నట్లు భావించండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (24-6-72) ఇప్పుడు జ్ఞానం అంతా తెలుసుకున్నారు, రివైజ్ కోర్సు నడుస్తుంది. కొత్తవారికి కొత్త విషయాలుగా ఉంటాయి. పాతవారికి రివిజన్ జరుగుతుంది. కారణం ధ్యాస, స్మృతి తక్కువ అయిపోయింది. అందువలన మాటిమాటికి రివైజ్ చేస్తున్నారు ఇది డ్రామాలో నిర్ణయం అయిపోయింది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (14-7-72) అసత్యమైనవారు కూడా తమవైపు ఆకర్షితం చేసుకుంటారు. మహారథీగా భావించేవారి గుట్టు తెరవండి, వారిని వంగేలా చేయండి. అప్పుడే అద్భుతం అవుతుంది. అసత్యాన్ని అసత్యంగా సిద్ధి చేయండి. అప్పుడే సత్యానికి జయజయకారాలు వస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (23-1-73) సైన్సు అనేది మన వాస్తవిక స్థితి (యథార్థ స్థితి). సూక్ష్మ శక్తిని తెలుసుకోవాలంటే తమోగుణీ బుద్ధి గల వారికి ఏదోక స్థూల సాధనం కావాలి కదా!

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-5-73) ఎలాగైతే ధరించే వస్త్రాలు తెల్లగా ఉంటాయో ఆత్మ యొక్క స్థితి కూడా శ్రేష్ఠంగా తయారవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (13-6-73) బ్రాహ్మణ జన్మ పరమపిత పరమాత్మ ద్వారా ఉంటుంది. తర్వాత దేవతా జన్మ శ్రేష్ఠ ఆత్మల ద్వారా జరుగుతుంది కాని పరమాత్మ ద్వారా కాదు. బ్రాహ్మణ జన్మ యొక్క విశేషత కల్పంలో ఇంకే జన్మలోనూ ఉండదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (23-1-74) మీకు డ్రామానుసారం విశేష స్థానాల్లో విశేష పాత్ర అభినయించే అవకాశం లభించినట్లయితే ఆ విశేష పాత్రకు విశేష మహాత్యం ఇచ్చి నడవాలి. మీ మహాత్యం మీరు తెలుసుకోలేకపోతే విశ్వంలోని ఆత్మలు మీకు మహాత్యం ఇవ్వరు. సమయ ప్రమాణంగా తయారవుతాము అనుకోవటం తప్పు. వినాశన సమయానికంటే ముందు స్థాపనా సమయం తక్కువగా ఉంటే ఎలా వినాశనము అవుతుంది. అందుచేత ఇన్ని సంవత్సరాల సమయం అభ్యాసం కొరకు ఇవ్వబడింది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (11-7-74) శివ బాబాకి అందరి ప్రతిజ్ఞలు స్మృతి ఉంటాయి. కాని ఆయన పిల్లలను అగౌరవపరచరు. ఎదురుగా కూర్చున్నప్పుడు ' మీరు ప్రతిజ్ఞ నిలుపుకోలేదు' అని చెప్పటం కూడా అగౌరవపర్చటం. అందువలన బాబాకి ప్రతిజ్ఞ స్మృతి ఉండదు అనుకోకూడదు. లభించిన యుక్తులను ఉపయోగించుకోకపోతే ముక్తిని పొందలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (23-1-77) ఇంద్రసభలోకి (మధువనంలో శివబాబా జ్ఞానం తెలియ చేస్తున్నప్పుడు ఉండే సభని 'ఇంద్ర సభ' అని అంటారు) తమని తాము ఆత్మగా భావించకుండా దేహాభిమానంలో ఉండే దుర్వాసన గల మనుష్యులు రాకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (23-1-76) మీ నయనాల ద్వారా బాబా యొక్క జ్యోతి స్వరూపం సాక్షాత్కారం అవ్వాలి. నయనాలు నయనాలుగా కాక రెండు కాంతి గోళాల వలె కన్పించాలి. ఈ దృశ్యం ఎప్పుడు వస్తుందంటే స్వయంలో ప్రకాశ స్వరూపం, కర్మలో లైటు(తేలిక/ అతీతం) స్వరూపం కనబడాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (1-2-76) స్వర్గ వారసత్వం బాబా అందరికీ ఇస్తారు కాని పదవి నెంబర్‌వారిగా వస్తుంది. శివబాబా నెంబర్ తయారుచేయలేదు. పురుషార్థం ఆధారంగా పదవి లభిస్తుంది. కొందరు రాజులు, కొందరు ప్రజలు కొందరు దాసీలుగా అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-**(1-2-80) సూక్ష్మవతనం విశేషంగా శుద్ధ సంకల్పాల ఆధారంగా నడుస్తుంది. అక్కడ ప్రతీ సేవాస్థానం లేదా సేవాధారుల సమాచారం, ప్రతీ సమయం యొక్క సేవావిధి, ప్రతి పిల్లవాడు

మొత్తం రోజంతటిలో వచ్చే స్థితుల యొక్క మార్పులు ఈ దృశ్యాలన్నీ ఒకే స్థానంలో ఉండి చూడగలరు. ఇక్కడ కూర్చునే మనం సూక్ష్మవతనం చూడాలంటే బాబాతో లోతైన సర్వ సంబంధాల ద్వారా సారవంతమైన స్మృతి కావాలి. ఇది అన్నింటికంటే శక్తివంతమైన తీగ. దీని మధ్యలో మాయ ప్రవేశించలేదు. మొత్తం కల్పంలో సూక్ష్మవతనం ఈ సమయంలోనే ప్రత్యక్షం అవుతుంది. బ్రాహ్మణులకే ఈ వతనంతో సంబంధం ఉంటుంది. భక్తులు కేవలం ఏదో ఒక విశేష దృశ్యాన్ని సాక్షాత్కారం చేసుకోగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (9-1-83)** ఎక్కువగా ఆలోచించే అభ్యాసిగా అవ్వకండి. ఎక్కువగా ఆలోచిస్తే ఆ స్థితి శరీరం పైన కూడా భారం పడుతుంది. నిద్రపోయే ముందు యోగంలో కూర్చోండి. బాబా గుణాలు గానం చేస్తూ నిద్రపోండి. సంతోషంగా ఉంటే బాధను కూడా మర్చిపోతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (21-1-83)** శివబాబా మాస్టర్ శిక్షకులను చాలా శ్రేష్ఠ దృష్టితో చూస్తారు. కారణం మాస్టర్ శిక్షకులు (టీచర్స్) మనస్సుతో, దయా ప్రేమలతో రాత్రి, పగలు స్వమానంలో ఉండి సేవ చేస్తారు. వారు విశేషంలో విశేషం.

**శివపరమాత్మ మహావాక్యం:- (7-4-83)** ఎలాగైతే ఇతరాత్మలని సేవాభావంతో చూస్తారో మాట్లాడతారో అలాగే నిమిత్తమైన లౌకిక పరివారాన్ని కూడా హద్దులోకి రాకుండా అలాంటి భావంతో చూడాలి. నా పిల్లలు, నా భర్త వీరి కళ్యాణం జరిగితే సర్వుల కళ్యాణం జరుగుతుంది అని నాది అనే భావన ఉంటే ఆత్మిక దృష్టి, కళ్యాణకారి దృష్టి ఇవ్వలేరు. సంకల్పం మంచిదైనా కాని సాధన మంచిగా లేకపోతే ఫలం ఇవ్వదు. వాళ్ళు మారటం లేదని మీ మనస్సు బలహీనం చేసుకోకండి. కొందరు ఆత్మలకి భక్తి ఖాతా పూర్వవటంలో కొంత సమయం పడుతుంది. సాక్షి స్థితిలో స్థితులై వారికి శాంతి శక్తి యొక్క సహయోగం ఇస్తుంటే ఆ కార్యానికి చాలా గొప్ప మహాత్యం ఉంటుంది. మీరు మహాన్ ఆత్మలుగా పేరు పొందుతారు. అదే నష్టోమోహ స్థితి

**శివపరమాత్మ మహావాక్యం:- (13-4-83)** సీతను రెండు రూపాల్లో చూపిస్తారు. 1) సదా తోడు ఉంచుకునే సీత, 2) రావణ సాంగత్యంలో శోకవాటికలో ఉండే సీత. గీతా జ్ఞానం యొక్క సారం స్వదర్శన చక్రధారి, నష్టోమోహ స్మృతి స్వరూపం. దీనిని మర్చిపోయి పర దర్శనం, పర చింతన, వ్యర్థ చింతన ఆధారంగా తీసుకుని రామాయణ కథను ప్రత్యక్షంలోకి తీసుకు వచ్చారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (28-2-84)** బోళా అంటే సదా సరళ స్వభావం, మనసు మరియు కర్మలో సత్యత, స్వచ్ఛత, శుభ భావన ఉంటుంది. అటువంటి పిల్లలు శివబాబాని కూడా ఆకర్షితం చేసుకుంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (5-3-84)** అణు శక్తి మరియు ఆత్మిక శక్తి రెండూ కలిసిపోతాయి. ఆత్మిక శక్తితో అణుశక్తి కూడా సతో ప్రధాన బుద్ధి ద్వారా సుఖం యొక్క కార్యంలో ఉపయోగపడుతుంది. రెండింటి కలయిక ద్వారా శాంతిమయ ప్రపంచం ఈ భూమిపై ప్రత్యక్ష మవుతుంది. ఎందుకంటే శాంతి సుఖంతో కూడా స్వర్గ రాజ్యంలో రెండు శక్తులు కలిసి ఉంటాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (11-5-84)** మీరు ఎంత విధి విధాతగా అయ్యారంటే కోర్టులో జడ్జి కూడా ప్రమాణం చేసేముందు ఈశ్వరుణ్ణి లేదా ఇష్ట దేవత యొక్క స్మృతి స్వరూపం చేసి ప్రమాణం చేయిస్తారు. మీ విధి యొక్క స్మృతిచిహ్నం అంతిమ జన్మ వరకూ ఇలా నడుస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (21-2-85)** ఇప్పుడు ప్రపంచంలో 4 రకాల అగ్నిలు అంటుకుని ఉన్నాయి. 1)వినాశనం యొక్క అగ్ని, దీనిపై విజయం పొందటానికి నిర్భయతా శక్తిని ధారణ చేయాలి. 2) వికారాల అగ్ని, దీని కొరకు అనాది, ఆది వంశాన్ని స్మృతి చేయాలి. నేను సత్వ ప్రధాన ఆత్మను, ఆది వంశీ దేవాత్మను, ఇప్పుడు ఏ వికారము అంశ మాత్రం ఉండకూడదు, తిరిగి పరంధామానికి వెళ్ళాలి అనే స్మృతి ఉండాలి.
3) దేహం, సంబంధీకులు, పదార్థాల తగుల్పాటు యొక్క అగ్ని, దీని కొరకు సృష్టి కర్త బాబాను ప్రపంచంగా చేసుకోవాలి. శివపరమాత్మ స్మృతిలో ఉంటే అన్నీ సమాప్తి అయిపోతాయి. 4) పశ్చాత్తాపం అగ్ని, దీని కొరకు ఇప్పుడు పొందుతున్న ప్రతీ ప్రాప్తిని ఎదురుగా ఉంచుకుని సమయానికి ముందే సమర్పణ చేసుకోవాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (27-2-85)** ఒకవేళ ఎక్కువ ధనం వచ్చినా మాయ వచ్చి శివబాబా సేవ మర్చిపోతారు. అందువలన ధనవంతులు బాబా వారసత్వానికి అధికారి పిల్లలుగా కారు. మనస్సుతో చేస్తే కోటానుకోట్లకు అధిపతి అవుతారు. చూపించటానికి పైపైకి చేస్తే ప్రాప్తి ఏమీ పొందలేరు. సంగమయుగంలో ఇక్కడ విశ్రాంతి తీసుకుంటే సత్యయుగంలో ఉన్నత కుటుంబీకులకు విశ్రాంతి ఇవ్వటానికి దాసదాసీలు అవుతారు. మీ తనువు, మనసు, ధనం ఇతరుల సేవ కొరకు ఉపయోగిస్తే చాలా ప్రాప్తి పొందుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (2-3-85)** ఒక్కొక్క ఈశ్వరీయ జ్ఞాన రత్నం చాలా రెట్లు విలువైనది. ఇప్పటి మొత్తం విశ్వం యొక్క ఖజానా అంతా కలిపినా విలువ తక్కువే! సత్యయుగంలో దేవాత్మలు ధరించే రత్నాలు కూడా ఈ సంగమయుగపు ఈశ్వరీయ జ్ఞాన రత్నాల ముందు రెండవ నెంబర్ అవుతాయి. భగవంతుని దృష్టి పడిన ఆత్మ అమూల్య రత్నంగా అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (21-1-87) 16,108** మాలలో చివరి మణి అయినా కాని బాబా ముందుకి రావటం ద్వారా విశ్వం ముందు విశేషాత్మ అవుతుంది. జ్ఞానం యొక్క విస్తారం తెలుసుకోకపోయినా 'బాబా' అని మనస్సుతో అంటూ ఇతరులకు వినిపించినా విశేషాత్మ అవుతారు. వారు విశ్వం ముందు మహాన్ ఆత్మ రూపంలో మహిమాయోగ్యంగా అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** ప్రతి ఒక బ్రాహ్మణాత్మకు విశ్వంలోని సర్వాత్మల పట్ల జాలి, దయ ఉండాలి. సర్వ సోదరి సోదరులు బాబా యొక్క సందేశం వినాలి, సమీప సంబంధంలోకి రావాలి. అధికారి పూజ్య దేవీ దేవతలుగా అవ్వాలి అని.

**శివపరమాత్మ మహావాక్యం:- (1-4-92)** ఏ ఆత్మకి ఏ వారసత్వమో ఆ ఆత్మకి లభిస్తుంది. వారసత్వానికి ఎవరూ వంచితులుగా ఉండరు. సాకారంలో సన్ముఖంగా ఉన్నా, తమ స్థానంలో ఉంటూ మనస్సులో ఒకే బాబాని స్మృతి చేస్తున్నా వారసత్వం తప్పక లభిస్తుంది. డబల్ జ్ఞాన స్వరూపంగా అవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (14-4-94)** ఆత్మ యొక్క వేగాన్ని ఎవ్వరూ పట్టుకోలేరు. దీనిలో విజ్ఞానంవారు తమకి తాను ఫెయిల్‌గా భావిస్తున్నారు. ఎక్కడైతే సైన్సు విఫలం అయ్యిందో అక్కడ శాంతిశక్తి ద్వారా ఏది కావాలంటే అది చెయ్యగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (15-3-72)** సంగమయుగి ఖజానాలు **1.** సమయం **2.** సంకల్పం **3.** శ్వాస **4.** అవినాశీ జ్ఞాన రత్నాలు **5.** స్థూల ఖజానా (ధనం). ప్రతీ ఖజానాలో తక్కువ ఖర్చు ఎక్కువ ఫలితం పొందాలి. శ్రేష్ఠ సంకల్పం ద్వారా ప్రాప్తి కూడా ఎక్కువగా ఉంటుంది. అలాగే సమయం యొక్క ఖజానాలో ఒక్కొక్క సెకను అనేక జన్మల సంపాదనకి సాధనం అవుతుంది. ఒక్క శ్వాసలో అయినా బాబా స్మృతి లేదు అంటే వ్యర్థంగా పోయినట్లే కదా! ఒకవేళ జ్ఞాన ఖజానాని సంభాళించటం రావటం లేదు అంటే లభించింది మరియు సమాప్తి అయిపోయింది అంటే వ్యర్థంగా పోయినట్లే. మననం చేస్తే సంతోషం లభిస్తుంది. అలాగే ఈ జ్ఞాన ఖజానా స్వయం పట్ల లేక ఇతరాత్మలకి దానం చెయ్యకపోతే వ్యర్థంగా పోయినట్లే కదా! ఈ స్థూల ధనం కూడా ఈశ్వరీయ కార్యంలో లేక ఆత్మ ఉన్నతి, కళ్యాణం యొక్క కార్యంలో ఉపయోగించకుండా ఇతర స్థూల కార్యాలలో ఉపయోగిస్తే వ్యర్థంగా పోయినట్లే కదా! ఈశ్వరీయ కార్యంలో ఉపయోగిస్తే ఒకటికి లక్ష రెట్లు అయ్యి తిరిగి లభిస్తుంది. అలాగే వ్యర్థం అయిపోతే ఒకటికి లక్ష రెట్లు వ్యర్థంగా పోగొట్టుకున్నట్లే! ఈ సంగమయుగం యొక్క అన్ని ఖజానాలను వ్యర్థం నుంచి రక్షించి తక్కువ ఖర్చు ఎక్కువ లాభం పొందాలి. సోమరితనంగా ఉన్నవారు వ్యర్థంగా పోగొట్టుకుంటారు. జ్ఞాన స్వరూపంగా ఉండే తెలివైనవారు ఒక్క చిన్న వస్తువు కూడా వ్యర్థం చేయరు. ఒకవేళ స్థూల ధనం లేకపోయినా ఎవరైతే యజ్ఞ నివాసిగా అవుతారో వారికి ఈ స్థూల యజ్ఞం యొక్క ప్రతి వస్తువు స్థూల ధనంతో సమానం. కుటుంబంలో ఉండేవారు స్థూల ధనంతో ఉన్నతి పొందుతారు. యజ్ఞ నివాసీలు యజ్ఞం యొక్క స్థూల వస్తువులను తక్కువ ఖర్చు ఎక్కువ ఫలితం పొందేవిధంగా ఉపయోగించి ఉన్నతి పొందుతారు. వారి భవిష్యత్తు చాలా ఉన్నతంగా అవుతుంది. అనగా స్థూల ధనం కుటుంబం వారికి సాధనం.

కాని యజ్ఞ నివాసీలకు సేవ మరియు యజ్ఞ వస్తువుల పొదుపు రూపీ ధనం స్థూల ధనం కంటే ఎక్కువ సంపాదనకి సాధనం. అందువలన వ్యర్థం నుంచి రక్షించుకునే శక్తి వస్తుంది. అంటే భవిష్య ప్రాప్తి లభిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-6-74) బాబా పిల్లల కొరకు అమృతవేళ సమయాన్ని నిశ్చయం చేసారు. తర్వాత విశ్వంలోని సర్వాత్మలకు యథాశక్తిననుసరించి భావనకి ఫలం లేక అల్పకాలిక ఆత్మల ద్వారా జరిగే రజో ప్రధాన కర్మలననుసరించి అల్పకాలికంగా ఫలం ఇవ్వటానికి, వెనువెంట సత్యమైన భక్తుల యొక్క పిలుపు వినటానికి మరియు వారి యొక్క రకరకాల భావననుసరించి సాక్షాత్కారం చేయించటానికి మరియు నలువైపుల దాగి ఉన్న కల్పపూర్వపు బ్రాహ్మణాత్మలకి సందేశం ఇచ్చేటందుకు, ఆత్మిక పిల్లలని నిమిత్తం చేసే కార్యంలో మరియు తర్వాత పాత ప్రపంచాన్ని సమాప్తి చేసే కార్యార్థం వైజ్ఞానికులను చూడటానికి, నిమిత్తం చేయటానికి, జ్ఞానీ ఆత్మలు, స్నేహీ సహయోగీ పిల్లలకు మొత్తం రోజంతటిలో ఈశ్వరీయ సేవ యొక్క కార్యం చేయటంలో లేక మాయాజీత్‌గా అవ్వటంలో ధైర్యవంతులైన పిల్లలకి నియమం అనుసారంగా వారికి కూడా సహాయం ఇచ్చే కర్తవ్యంలో డ్రామానుసారంగా నిమిత్తం అయ్యి ఉన్నారు. ఇప్పుడు అర్థమైందా- శివబాబా మొత్తం రోజంతటిలో ఏమి చేస్తారో! సాకార బాబా కూడా (బ్రహ్మ) ఇప్పుడు అవ్యక్తం అయిన కారణంగా చాలా వేగంగా నిరాకారి శివబాబాకి తోడుగా, సహయోగిగా అయ్యి పాత్రను అభినయిస్తున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (14-7-74) శ్రేష్ఠాత్మల ద్వారా లేక నిమిత్త ఆత్మల ద్వారా ఏ ఆత్మలకైతే ఏదోక ప్రాప్తి యొక్క అనుభవం, వారి ద్వారా సాక్షాత్కారం మరియు వరదానం లభిస్తుందో ఆ ఆధారంగానే వారి ప్రజలు భక్తులు తయారవుతారు. సమీప ఆత్మలని బాబాతో సంబంధం జోడింపచేసేవారు మరియు వెనువెంట బాబా ద్వారా వారసత్వానికి అధికారిగా కూడా చేస్తారో వారు రాయల్ ఫ్యామిలీ(రాజ కుటుంబం)లోకి వస్తారు. అంటే ఒకే సమయంలో ప్రతి ఆత్మ తన రాయల్ ఫ్యామిలీ తయారుచేసుకుంటుంది. అంటే రాజవంశం వారుగా, ప్రజలుగా, భక్తులుగా కూడా తయారవుతున్నారు. ప్రజలుగా అయ్యేవారు కేవలం జ్ఞానం, యోగాల పురుషార్థం చేస్తారు కానీ సమీప సంబంధంలోకి రారు. దూర సంబంధంలో తప్పక ఉంటారు. వారు మర్యాదా పూర్వక జీవితం తయారుచేసుకోవటంలో యోగ్యత మరియు శక్తిని అనుసరించి పురుషార్థిగా ఉంటారు. మిగిలిన సబ్జక్టులు అనగా ధారణ మరియు ఈశ్వరీయ సేవలలో యథాశక్తి సహయోగి అవుతారు కానీ సఫలతామూర్తి అవ్వరు. అందువలన 16 కళల సంపూర్ణంగా అవ్వరు. ఏదో ఒక సంస్కారానికి స్వభావానికి వశీభూతం అయిన కారణంగా హైజంప్ చేయలేరు. అందువలన రాయల్ పరివారంలో లేదా రాజ్యకులంలో రావటానికి బదులు రాయల్ ప్రజలుగా అవుతున్నారు. భక్తులుగా అయ్యేవారు ఎప్పటికీ స్వయాన్ని అధికారిగా అనుభవం చేసుకోలేరు. అంతిమం వరకూ భక్తి సంస్కారం ఉంటుంది. సదా అడుగుతూనే ఉంటారు. ఆశీర్వాదం ఇవ్వు, కృప ఇవ్వు, బలం ఇవ్వు, దృష్టి ఇవ్వు మొదలైనవి. ఈవిధంగా అడిగే సంస్కారం, ఆధీనతా సంస్కారం ఉంటుంది, చివరి వరకూ జిజ్ఞాసువుల రూపంలోనే ఉంటారు. వారికి యజమాని నషా, మాస్టర్ సర్వశక్తివాన్ నషా ధారణ చేయించినా కూడా ధారణ చేయలేరు. కొద్దిలో రాజీ అయ్యేవారిగా ఉంటారు. ఇది భక్తుల గుర్తు. వీరికి ఎప్పటికీ డైరెక్ట్ శివబాబా యొక్క సంబంధంలోకి వచ్చే శక్తి ఉండదు. సదా ఆత్మల సంబంధంలోనే సంతుష్టం అవుతారు. "మీరే మాకు అన్నీ" అంటారు. మీ దగ్గరకి ఈవిధమైన భక్తులు కూడా వస్తారు. అవసరం లేనప్పటికీ కూడా నిమిత్త ఆత్మలకి ప్రజలు మరియు భక్తులు తయారవుతారు. ఇప్పుడు అర్థమైందా? మీ ప్రపంచం లేక రచన ఏమిటి? ఇవన్నీ మున్ముందు ప్రతి ఒక్కరికీ సాక్షాత్కారం అవుతుంది- నేను ఏ రాజధానిలో ఏ పదవిని పొందుతాను అని.

**శివపరమాత్మ మహావాక్యం:-** (16-10-75) బాబా ఈ రోజు ఒక వైపు రాజ్య సత్తా, రెండవ వైపు ధర్మ సత్తా, మూడవ వైపు భక్తి సత్తా, నాల్గవ వైపు ప్రజా సత్తాని చూసారు. ఈ నాలుగు సత్తాలు పైపైకి మంచిగా కనిపించినా కానీ లోపల ఏమి లేదు. రాజ్య సత్తాలో రాజ్యం యొక్క సత్తా లేదు. పేరుకి రాజ్యం కాని లోపల పరస్పరం ఈర్ష్య యొక్క అగ్నితో రగులుతూ ఉన్నారు. రాజ్యం యొక్క సుఖాల ప్రాప్తి లేదు, ఒక్క నిమిషం కూడా శాంతి లేదు, నిద్రలో కూడా శాంతి లేదు. మానవ జీవితంలో రోజంతటి అలసటపోవటానికి, సంకల్పాలను

మలుచుకోవటానికి నిద్ర అవసరం కానీ వారికి ఆ అల్పకాలిక సుఖం యొక్క భాగ్యం కూడా లేదు అంటే భాగ్యహీన రాజ్యం. రాజ్య సత్తా లేదు. రాజ్యం ద్వారా అల్పకాలిక సుఖం యొక్క ప్రాప్తి లేదు. ఈవిధంగా సత్తాహీనంగా ఉన్న రాజ్యాన్ని చూసారు. భయం యొక్క భూతాల మధ్య కుర్చీలో కూర్చున్నారు. ఇంకొక వైపు ఏమి చూసారు? ధర్మ సత్తా - ధర్మసత్తాలో కొంచెం ఎక్కువగా క్రొత్త ఆకులు కనిపించాయి. కాని ఆ ఆకులని అహంకారము అంటే స్వఅభిమానం మరియు సిద్ధిని స్వీకరించాలి అనే పక్షులు తినివేస్తున్నాయి. పేరుకి ధర్మం కాని చేసేది కుకర్మ అంటే వికర్మ అనే చీడ ధర్మ సత్తాని అంటే శక్తిని సమాప్తి చేస్తుంది. అనేక రకాలైన ఉల్లాసాలలో ఉండి ధర్మం యొక్క తెలివి ఉండి తెలివితక్కువవారిగా అయిపోతున్నారు. అంటే ధర్మ సత్తాని కూడా ఆడంబర రూపంలో చూసారు. త్యాగం, తపస్సు, వైరాగ్యాలకి బదులు సిద్ధి, రిద్ధి యొక్క ఆటలలో ఆడుకుంటున్నారు. వైరాగ్యానికి బదులు రాగ ద్వేషాల్లోకి వచ్చేసారు. పెద్ద పెద్ద ప్రతిజ్ఞలు ఇది ఇస్తాం, మీరు అంత ఇవ్వాలి, పిల్లవాడిని బ్రతికిస్తాం ఇంత ఇవ్వాలి. రోగాన్ని పోగొట్టేస్తాం ఇంత ఇవ్వాలి, ఇంత దానం చేయాలి అనే సిద్ధుల యొక్క ఆట ఆడుతున్నారు. ఇంకేమి చూసారు! భక్తి సత్తా - అంధ శ్రద్ధ అనే పట్టీలను కళ్ళకు కట్టుకుని గమ్యం కోసం వెదుకుతున్నారు. ఆటలో కూడా కళ్ళకు గంతలు కట్టుకుని మార్గం కోసం వెదుకుతారు కదా! ఎక్కడ నుండి ధ్వని వస్తుందో అటు వెళ్ళిపోతారు. లోపల గాబరా పడతారు, ఎందుకంటే కళ్ళకు గంతలు కట్టుకున్నారు కదా! అదేవిధంగా భక్తులు కూడా లోపల దుఃఖం, అశాంతితో గాబరాపడుతున్నారు. ఎక్కడి నుండి అయినా వాళ్ళు బాగా ప్రాప్తి ఇస్తున్నారు అని అంటే అంధశ్రద్ధలో వారి వెనుక వెళ్ళిపోతున్నారు. వాళ్ళు ఈ ఆటలో పడి పరంధామం యొక్క సరైన మార్గం చెప్తున్నా కానీ వినడానికి తయారుగా లేరు. భక్తి యొక్క సత్తా స్నేహ సత్తాగా ఉంది కాని స్నేహం స్వార్థంలోకి మారిపోయింది. అందరూ స్వార్థంతో నాకు శాంతి కావాలి, సుఖం కావాలి, సంబంధీకుల ఆయుష్షు పెంచాలి. సంపత్తి వృద్ధి అవ్వాలి అని అడుక్కుంటున్నారు. అంటే భక్తులను బికారీ రూపంలో చూసారు. ప్రజా సత్తా - దీనిలో ఏమి చూసారు? అందరూ చింత యొక్క చితిపై కూర్చున్నారు. బాబా ఇలా అంతా విహరించి చివరగా క్రొత్త వృక్షం యొక్క ఆధారాన్ని చూసారు. ఆధారంలో ఎవరు ఉన్నారు? మీరందరూ మిమ్మల్ని మీరు ఆధారంగా భావిస్తున్నారా? వృక్షం యొక్క ఆధారంగా భావిస్తున్నారా? ఎప్పుడు అయితే వృక్షం పూర్తిగా పాడైపోతుందో అప్పుడు క్రొత్త వృక్షం యొక్క స్థాపనకు మీరే ఆధారమూర్తులు. బ్రాహ్మణులే క్రొత్త వృక్షం యొక్క పునాది.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-1-80)** బాబా యొక్క దినచర్య ఏమిటంటే ఒకసారి బాబా మీ దగ్గరకి వస్తారు, మరొకసారి మిమ్మల్ని తన వద్దకు పిలుస్తారు. ఒకసారి ఆడతారు, మరొకసారి ఆడిస్తారు. ఒక్కొక్కసారి తనతో పాటూ సేవ చేయిస్తారు. ఒక్కొక్కసారి తనతో పాటు సాక్షాత్కారం చేయించటానికి తీసుకువెళ్తారు. అప్పుడప్పుడు సాక్షాత్కారం చేయించడానికి పంపిస్తారు. ఎందుకంటే కొంతమంది భక్తులు మొండిగా తమ ఇష్ట దేవత సాక్షాత్కారం అవ్వకపోతే సంతుష్టం అవ్వరు. వారి ఎదురుగా స్వయం బాబా ప్రత్యక్షం అయినా కానీ సంతుష్టం చెందరు అందువలన వారికి సాక్షాత్కారం చేయించేటందుకు పంపించవలసి వస్తుంది. ఇంకా ఏమి చేస్తారు? ఒక్కొక్కసారి విశేష స్నేహి లేదా సహయోగి పిల్లలకి విశేషంగా చెవిలో శక్తి యొక్క మంత్రం చెప్తారు. ఎందుకు? ఎందుకంటే కొన్ని కొన్ని కార్యాలు ఎలా ఉంటాయంటే వాటికి విశేష ఆత్మలు లేదా సహయోగి పిల్లలు నిమిత్తం అయిన కారణంగా ధైర్యం, ఉల్లాసం మరియు తమకు లభించిన శక్తులతో కార్యం చేస్తారు. అయినా కాని అక్కడక్కడా రాకెట్‌ని చాలా ఉన్నతంగా ఎగిరింపచేయాలంటే ఎక్కువ బలంతో పైకి పంపిస్తారు. ఆ తర్వాత ఆ రాకెట్ నిరాధారం అయిపోతుంది. అదేవిధంగా కొన్ని కార్యాలు ఏవిధంగా ఉంటాయంటే అక్కడ కేవలం ఒక్క సెకను యొక్క సైగ అవసరం అవుతుంది, అది ప్రేరణగా లభిస్తుంది, ఇదే చెవిలో మంత్రం చెప్పటం.

**శివపరమాత్మ మహావాక్యం (22-6-77)** - చైతన్య రూపంలో ఉన్న మీ సితారలు మొత్తం కల్పంలో ప్రతి ఆత్మ జన్మ పత్రానికి ఆధారమూర్తులు. జ్ఞాన సితారల యొక్క శ్రేష్ఠ జన్మ మరియు వర్తమాన జన్మ ఆధారంగా ప్రాలబ్ధ జన్మ అంటే పూజ్య పదవి యొక్క జన్మ మరియు దాని ఆధారంగా పూజారి జన్మ ఇలా 84 జన్మల కథ

ఆధారంగా అన్య ధర్మాత్మల జన్మ పత్రం ఆధారపడిఉంది. మీ జన్మ పత్రంలో వాళ్ళ జన్మ పత్రం నిర్ణయించబడి ఉంది. హీరోపాత్రధారులైన మీ ఆధారంగా మొత్తం డ్రామా నిర్ణయించబడి ఉంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (21-1-80)** ఇప్పటి వరకు భక్తులు కూడా పరమాత్మ కలయిక చాలా కష్టం అనేక జన్మల తర్వాత లభిస్తుంది లేకపోతే లేదు అని అంటారు. ఒక్క సెకను యొక్క సాక్షాత్కారం మహాప్రాప్తిగా భావిస్తారు. కానీ మీకు సాక్షాత్తు బాబా మీవారిగా అయ్యారు, మిమ్మల్ని తనవారిగా చేసుకున్నారు. అసంభవం సంభవం అవ్వటం అంటే ఇదే వారు చాలా కష్టం అని భావించి మనస్సుని బలహీనం చేసుకున్నారు కానీ మీరు ఇంట్లో కూర్చునే కల్పకల్పానికి అధికారం తయారు చేసుకుంటున్నారు. వారు కలుసుకోవటం కష్టంగా బావిస్తున్నారు కాని మీరు అధికారంగా భావిస్తున్నారు. అధికారి జీవితం అంటే బాబా యొక్క సర్వ ఖజానాలతో నిండుగా ఉండే జీవితం ఈ ప్రత్యక్ష అనుభవి జీవితం కూడా విశేషంగా పరమాత్మ జ్ఞానానికి ఋజువు. పరమాత్మ అంటే తండ్రి, తండ్రి సంబంధానికి ఋజువు వారసత్వం.

**శివపరమాత్మ మహావాక్యం:- (19-5-83)** తనువు కూడా నీది, మనస్సు కూడా నీది అని ఎవరికి నీది అని చెప్పారో వారికి తెలుసు. కాని మీరు అతీతంగా, అతి ప్రియంగా ఉండండి. అంతే కాని తనువు యొక్క కర్మలఖాతా అనకండి, నేను రోగిగా ఉన్నాను అనకండి, నా శరీరానికి రోగం వచ్చింది అనకండి. నీ తాకట్టు వస్తువు నీకే తెలుసు. నేను కేవలం సాక్షి అయ్యి సేవ చేస్తున్నాను అని అనుకోవాలి. దానినే సాక్షి దృష్టి అంటారు. నిమిత్తంగా అవ్వాలి. అలాగే మనస్సు కూడా నీదే అన్నారు. నేను, నాది అనే మాట అలజడి చేస్తుంది. ఈ నాది అనేది ఎక్కడ ఉంది. నాది అనేది తొలగించుకోవటమే సర్వ బంధనాల నుంచి ముక్తి అవ్వటానికి సాధనం. నా భార్య, నా భర్త, నా పిల్లలు జ్ఞానంలో నడవటం లేదు. వారి బుద్ధి తాళం తెరువు అని వారి గురించి ఎందుకు ఆలోచిస్తున్నారు? కొంతమంది పిల్లలు ఎప్పుడు కూడా ఇలా అనలేదు. మా గ్రామం లేదా దేశం యొక్క ఆత్మల తాళం తెరువు అని. నా భార్య, నా పిల్లల యొక్క తాళం తెరువు అంటున్నారు. ఈ నాది అనే భావం బేహద్ లోకి తీసుకురాదు. అందువలన బేహద్ శుభ భావన ప్రతి ఆత్మ పట్ల ఉంచుకుంటూ అందరితో పాటూ నీది అన్నప్పుడు నీది అయిపోతుంది కదా! నాది అనే భారం లేదు. శివబాబా ఎక్కడ ఉంచినా, ఏ హాల్‌లో ఉంచినా, పప్పు రొట్టె తినిపించినా లేక **36** రకాల పిండి వంటలు తినిపించినా తినాల్సిందే. నాది అనేది లేనప్పుడు నీది నీకే తెలుసు అని అనుకోవాలి. మరలా మీరు ఎందుకు ఆలోచిస్తున్నారు. భగవంతుడు తన పిల్లలని సదా తనువుతో, మనస్సుతో సహజంగా ఉంచుతారు. ఇది బాబా యొక్క గ్యారంటీ. మరలా మీరు ఎందుకు భారం పెట్టుకుంటున్నారు! అన్నీ నీవే అని బాబా ఏది తినిపిస్తే అది తినాలి. త్రాగాలి, మజాలో ఉండాలి, స్మృతిలో ఉండాలి. కేవలం ఒక బాధ్యత మీది. మిగిలిన బాధ్యతలన్నీ బాబా నిర్వహిస్తారు. ఒకే బాధ్యత ఉంది. నీది నీది అంటూ నీది అనే దానిలో లీనం అయిపోండి. ఒక బాధ్యత అయితే చెయ్యగలరు కదా! నాది అంటున్నారు కనుకే మనస్సు చంచలం అవుతుంది. ఇది కష్టం అని బావిస్తున్నారు కదా! అసలు కష్టం ఏమి లేదు. అలా చేసుకుంటున్నారు. నాది అనే భావం కష్టంగా చేస్తుంది, నీది అనే భావం సహజం చేస్తుంది. విశ్వ కళ్యాణం యొక్క భావన పెట్టుకుంటే విశ్వ కళ్యాణం యొక్క కార్యం త్వరగా సమాప్తి అయిపోతుంది మరియు మీ రాజ్యంలోకి వెళ్ళిపోతారు. అక్కడ ఇలా విసురుకోవలసిన పని లేదు. అక్కడైతే ప్రకృతి మీకు విసురుతుంది. ఒక్కొక్క వజ్రం ఎంత వెలుగు ఇస్తుంది అంటే ఈనాటి లైట్లు కంటే అద్భుతమైన లైట్‌గా ఉంటుంది. సదా మీ మహల్‌లో నవ రంగుల వజ్రాల యొక్క ప్రకాశం ఉంటుంది. ఆలోచించండి. ఎంత గొప్ప ప్రకాశం ఉంటుందో! తొమ్మిది రంగులు కలసిన ప్రకాశం ఎంత గొప్పగా ఉంటుంది! ఇక్కడ ఒక్క లైటు అయినా కాని ఆట ఆడుతుంది. అందువలన సేవా కర్తవ్యం సంపన్నం చేయండి అప్పుడు మీ రాజ్యం సర్వ సుఖాలతో సంపన్న రాజ్యం రానే వస్తుంది. అర్థమయ్యిందా! ఇప్పుడైతే రైలు యొక్క రద్దీలో రావలసి వస్తుంది అక్కడైతే మీ మహల్స్‌లో వెనుకా ముందు అనేక విమానాలు ఉంటాయి. నడిపించేవారి కోసము ఎదురుచూడవలసిన పని లేదు. చిన్న చిన్న పిల్లలే నడిపేయవచ్చు, స్విచ్ నొక్కగానే వెంటనే ఎగిరిపోతుంది, ఏవిధమైన ప్రమాదాలు జరగవు. విమానం కూడా తయారవుతుంది. కానీ

మీరందరూ సదా తయారుగా ఉండండి, స్వర్గం కూడా తయారుగా ఉంటుంది. విశ్వ కర్మ ఆర్డర్ చేయగానే మహల్ మరియు విమానాలు తయారైపోతాయి. అది ఈశ్వరీయ గారడీ యొక్క ప్రాలబ్ధ నగరం.

**శివపరమాత్మ మహావాక్యం:- (1-6-83)** ధర్మ యుద్ధం ఇప్పుడు మిగిలి ఉంది. ఇప్పుడు గురువుల పీఠాన్ని ఎక్కడ కదిపారు? ఇప్పుడు శాఖలన్నీ చాలా విశ్రాంతిగా ఎవరి సంలగ్నతలో వారు నిమగ్నం అయ్యి ఉన్నారు. బీజం ఎప్పుడు ప్రత్యక్షం అవుతుంది. బీజం ఎప్పుడు పైకి వస్తుందో తెలుసా? ఎప్పుడు అయితే శాఖలన్నీ ఆకులు లేకుండా ఎండిపోయినట్లు అవుతుందో అప్పుడు బీజం పైకి వస్తుంది. దాని కోసం మీరు ప్లాన్ తయారుచేసారా? మీరు మీ వేదిక పైకి వచ్చినప్పుడు మీ సహజమైన జ్ఞానం ప్రత్యక్షం అవ్వాలి కదా! వరదానిభూమిలోకి వచ్చి కూడా కేవలం శాంతి చాలా బావుంది, ప్రేమ చాలా బావుంది అని కొంచెం జోలె నింపుకుని వెళ్ళితే వరదాని భూమికి వచ్చి విశేషంగా ఏమి తీసుకువెళ్తున్నట్లు? క్రొత్త జ్ఞానాన్ని అయితే ఋజువు చేయాలి కదా! ఈ క్రొత్త జ్ఞానం యొక్క శక్తి ద్వారానే సర్వశక్తివంతుడు ఋజువు అవుతారు.ఇప్పుడు క్రొత్త ప్రపంచం కోసం క్రొత్త జ్ఞానాన్ని నలువైపుల వెదజల్లండి. అర్థమైందా! కోట్లలో కొద్దిమందే వస్తారు కాని ధ్వని కావాలి. నలువైపులా వార్తా పత్రికలలో బ్రహ్మాకుమారీలు ప్రపంచానికి క్రొత్త జ్ఞానాన్ని ఇస్తున్నారు అని రావాలి. జ్ఞానం ఏమి ఇస్తుంది? దానికి ఆధారం ఏమిటి? దాన్ని ఎలా ఋజువు చేస్తున్నారు? అని వార్తాపత్రికలలో వచ్చినప్పుడే జ్ఞానదాత యొక్క నగాడా మ్రోగినట్లు. అర్థమయ్యిందా? జ్ఞానం యొక్క ప్రభావంలో ప్రభావితం అవ్వాలి. జ్ఞానానికి ప్రభావితం అయిన వారికి మరియు ప్రేమకి ప్రభావితం అయిన వారికి గల తేడా ఏమిటి?బ్రాహ్మణులు అయితే అందరు అయ్యారు కాని కొంతమంది ప్రేమ ఆధారంగా ఉన్నారు మరియు కొంతమంది జ్ఞానంతో అర్థం చేసుకుంటారు, వారు నిర్విఘ్నంగా నడుస్తారు. కేవలం ప్రేమ ఆధారంగా నడిచేవారు శక్తిశాలి ఆత్మగా ఉండరు, జ్ఞానం యొక్క బలం తప్పకుండా కావాలి. చదువుతో మురళీతో ప్రేమ ఉన్నవారికి కేవలం పరివారంతోనే ప్రేమ ఉండేవారికి తేడా ఉంటుంది. బ్రాహ్మణ జీవితం బావుంది, పవిత్రత బావుంది అని వచ్చేవారికి మరియు జ్ఞానం యొక్క శక్తి ద్వారా వచ్చేవారికి ఎంత తేడా ఉంటుంది! జ్ఞానం యొక్క నషా అలౌకికమైనది, నిరాధారమైనది. ప్రేమ కూడా శక్తియే కాని ప్రేమ యొక్క శక్తి ఉన్న వాళ్ళు ఆధారం లేకుండా నడవలేరు. ఏదో ఒక ఆధారం తప్పకుండా కావాలి. జ్ఞాన శక్తి ఉన్నవారికి మనన శక్తి ఉంటుంది, ఎంతెంత మనన శక్తి ఉంటుందో అంతంత బుద్ధిని ఏకాగ్రం చేసే శక్తి స్వతహాగానే వస్తుంది మరియు ఎక్కడ జ్ఞానం యొక్క పునాది ఉంటుందో అక్కడ పరిశీలనాశక్తి, నిర్ణయశక్తి స్వతహాగానే వస్తాయి. ఎక్కడ జ్ఞానం యొక్క పునాది ఉండదో అక్కడ పరిశీలనాశక్తి, నిర్ణయశక్తి బలహీనంగా ఉంటాయి ఎందుకంటే ఏకాగ్రత ఉండదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (1-6-83)** ప్లాన్స్ అయితే చాలా బాగున్నాయి కానీ స్వచ్ఛమైన బుద్ధితో స్వరూపంలోకి తీసుకురండి. సేవ చేయండి కానీ జ్ఞానాన్ని తప్పక ప్రత్యక్షం చేయండి. కేవలం శాంతి, శాంతి అని విశ్వంలోని వారందరూ అంటారు, అశాంతిలో శాంతిని కలిపేస్తున్నారు. బయటకి శాంతి అంటున్నారు అశాంతిలో ఉన్నవారు శాంతి అనే సూక్తి పెడుతున్నారు. శాంతి అయితే కావాలి కాని ఎప్పుడు అయితే మీ స్థితిలో స్థితులై కార్యక్రమం చేస్తారో అంటే మీ శక్తి ఆధారంగా మాట్లాడండి, వాయుమండలాన్ని చూసి కాదు, ఆవిధంగా చాలా సమయం నుండి చేసారు. ఆ సమయానికి అది మంచిది. కాని ఇప్పుడు భూమి తయారయిపోయింది అందువలన జ్ఞానం బీజం నాటండి. అటువంటి విషయమే ఉండాలి. ప్రపంచంలో వారు ఆసక్తి చూపించాలి అని విషయాన్ని మారుస్తున్నారు. కాని ఆసక్తి ఉన్నవారే వస్తారు. ఎన్ని మేళాలు కాన్ఫరెన్స్‌లు, కార్యక్రమాలు చేసారు,13 సంవత్సరాలు ప్రజల ఆధారంగా విషయం తయారుచేసారు. కాని గుప్త వేషంలో ఎంత సమయం ఉంటారు? ఇప్పుడు ప్రత్యక్షం అయిపోండి. సమయానుసారం ఏది జరిగింది అది మంచిదే కాని ఇప్పుడు వేదికపై పరమాత్మ బాంబ్ వేయండి. అప్పుడు మీరు ఏమి చెప్తున్నారు? అని ప్రపంచం వారి బుద్ధిలోకి వస్తుంది. పాయింట్స్ ఇవ్వండి కాని

శక్తి మరియు స్నేహంతో ఇవ్వండి. అప్పుడు ఎవరూ ఏమి చేయలేరు. కొన్ని స్థానాలలో బాగానే అంగీకరిస్తున్నారు. వీరు ఈ విషయం స్పష్టం చేయటంలో చాలా శక్తిశాలి అని. ఈ ఉపాయం ఎలా ఉంటుందో చూడండి. శివబాబా సదా చెప్తారు - బాణం వేయండి మరియు మాలిష్ కూడా చేయండి. గౌరవం కూడా బాగా ఇవ్వండి కాని సత్యతను కూడా ఋజువు చేయండి. భగవానువాచ అంటున్నారు కదా! మీరు చెప్పటం లేదు కదా! భయమెందుకు?

**శివపరమాత్మ మహావాక్యం:- (15-3-84)** భారతదేశంలో అయితే అనేక కథలు తయారు చేసేసారు. ఎందుకంటే కథలు వినాలనే కోరిక ఉంటుంది. అందువలన ప్రతీ ఉత్సవానికి కథలు తయారుచేసేసారు. మీ జీవిత కథ నుండి చిన్న చిన్న కథలన్నీ తయారుచేసేసారు. కొందరు రాఖీ కథ, కొందరు హోలీ కథ, కొందరు జన్మ కథని తయారుచేసేసారు. కొందరు రాజ్య కథని తయారుచేసేసారు. కానీ ఇవన్నీ మీ జీవితం యొక్క కథలు. ద్వాపరయుగంలో వ్యవహారానికి కూడా ఇంత సమయం ఇవ్వవలసి ఉండేది కాదు. తీరికగా ఉండేవారు. సంఖ్య కూడా నేటి కంటే తక్కువ. సంపత్తి స్థితి కూడా రజో ప్రధానంగా ఉండేది. అందువలన బిజీగా ఉండటానికి కథలు కీర్తనలు మొదలు పెట్టారు. ఏదోక సాధనం కావాలి కదా! మీరయితే ఖాళీగా ఉంటే సేవ చేస్తారు. లేదా బాబా స్మృతిలో కూర్చుంటారు. కాని వారు ఆ సమయంలో కథలు తయారుచేసేవారు. అయినా కాని మంచిదే. ఎందుకంటే అపవిత్రతలోకి వెళ్ళటం నుండి రక్షించుకున్నారు. నేటి సాధనాలు ఎలా ఉన్నాయంటే 5 సం॥ల పిల్లవాడిని కూడా వికారీగా చేసేస్తున్నాయి. కాని ఆ సమయంలో కొన్ని మర్యాదలు కూడా ఉండేవి. కాని ఇవన్నీ మీ అందరి స్మృతి చిహ్నాలు. ఆ నషా మరియు సంతోషం మీకు ఉంటుందా?

**శివపరమాత్మ మహావాక్యం:- (22-1-90)** బ్రహ్మాబాబా యొక్క మొదటి అడుగు - సర్వస్వత్యాగి అంటే కేవలం లౌకిక సంబంధాలతోనే సమర్పణ కాదు. అన్నింటి కంటే పెద్ద త్యాగం మనసు, బుద్ధిని సమర్పణ చేశారు. అంటే మనసు, బుద్ధిలో ప్రతి సమయం బాబా మరియు శ్రీమతం యొక్క స్మృతిలో ఉండేవారు. సదా స్వయాన్ని నిమిత్తంగా భావించి ప్రతీ కర్మలో అతీతంగా, అతిప్రియంగా ఉండేవారు. దేహ సంబంధాల త్యాగం చేసారు, ఎప్పుడైతే మనసు, బుద్ధి బాబా ముందు సమర్పితం అయ్యాయో అంతగా దేహ సంబంధాలు స్వతహాగానే త్యాగం అయిపోతాయి. కాబట్టి మొదటి అడుగు - సర్వస్వ త్యాగి. రెండవ అడుగు - సదా ఆజ్ఞాకారి. ప్రతి సమయం, ప్రతి ఒక్క విషయంలో స్వ పురుషార్థంలో అయినా, యజ్ఞ పాలనలో అయినా కానీ స్వయం కేవలం నిమిత్తంగా ఉండేవారు. ఎందుకంటే బ్రహ్మ ఒక్కరే విశేష ఆత్మ. డ్రామాలో ఈయన పాత్ర విచిత్రంగా నిర్ణయించబడింది. ఒకే ఆత్మ తల్లి కూడా, తండ్రి కూడా. యజ్ఞ పాలనకు నిమిత్తం అయ్యి కూడా సదా ఆజ్ఞాకారిగా ఉండేవారు. స్థాపన అనే విశాల కార్యం చేస్తూనే ఎటువంటి ఆజ్ఞను ఉల్లంఘన చేయలేదు. ప్రతీ సమయంలో "అలాగే" అనే దానిని ప్రత్యక్షం స్వరూపంగా చూపించారు. మూడవ అడుగు - ప్రతీ సంకల్పంలో నిశ్చయబుద్ధి. ఏవిధంగా అయితే పతివ్రత కలలో కూడా తన పతిని తప్ప ఇంకెవ్వరినీ స్మృతి చేయదో అదేవిధంగా ప్రతీ సమయము నాకు ఒక్క శివ బాబా తప్ప ఇంకెవ్వరూ లేరు అనే నిశ్చయాన్ని ప్రత్యక్షంగా చూపించారు. క్రొత్త ప్రపంచ స్థాపన అనే విశాల కార్యం యొక్క బాధ్యతలో ఉంటూ కూడా నిమిత్తంగా ఒకే బలం, ఒకే నమ్మకంతో ప్రతీ పరిస్థితిని సహజంగా దాటారు మరియు దాటించారు. నాల్గవ అడుగు - విశ్వసేవాధారి. సేవ యొక్క విశేషత - ఒకవైపు అతి నిర్మాణంగా విశ్వసేవాధారిలా, రెండవవైపు క్రొత్త జ్ఞానం అయినా కాని ధైర్యంగా చెప్పేవారు. ఎంత నిర్మాణంగా ఉండేవారో అంత నిశ్చింతా చక్రవర్తిగా ఉండేవారు. సత్యత యొక్క నిర్భయత ఇది సేవలో విశేషత. ఎంత సంబంధీకులు అయినా కాని, రాజనేతలు అయినా కాని, ధర్మనేతలు కాని క్రొత్త జ్ఞానం కారణంగా వ్యతిరేకం చేసినా కాని తన సత్యత యొక్క నిర్భయత అనే స్థితి నుండి క్రిందికి వచ్చేవారు కాదు. దీనినే

నిర్మాణం మరియు ధైర్యం యొక్క సమానత అని అంటారు. దీని ఫలితం మీరందరూ చూసారు కదా! గ్లాని చేసేవారు కూడా మనసుతో తలవంచేవారు. సేవలో సఫలతకి విశేష ఆధారం నిర్మాణ భావన, నిమిత్త భావన, బేహద్ భావన. ఈ విధి ద్వారానే సిద్ధి స్వరూపులుగా అయ్యారు. అయిదవ అడుగు – కర్మ బంధనముక్తిగా, కర్మ సంబంధ ముక్తిగా అంటే శరీరం యొక్క బంధన నుండి ముక్తి ఫరిస్తాగా అంటే కర్మాతీతంగా ఉండేవారు. సెకండులో నష్టోమోహ స్మృతి స్వరూపంగా సమీపంగా మరియు సమానంగా అయిపోవాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (6-4-92)** పరమాత్మ రచన మరియు ఇతర ధర్మాత్మల యొక్క రచనలో తేడా ఉంది. మీరు పరమాత్మ రచన. మీరు తల్లి, తండ్రిని ఇద్దరినీ మంచిగా తెలుసుకుంటున్నారు. ఇతర ధర్మాత్మలు కాండం అయిన మీ నుండే వచ్చారు. బ్రాహ్మణ రూపంలో వృక్షం యొక్క వేర్లలో ఉన్నారు మరియు దేవతా రూపంలో వృక్షం యొక్క కాండంగా ఉన్నారు. మిగిలిన ధర్మాలు కాండం నుండే వస్తాయి. కనుక డైరెక్ట్ రచన అయిన మీకు ఎంతో గొప్పతనం ఉంది. డైరెక్ట్ బీజంతో సంబంధం ఉంది. వారిది ఇన్‌డైరెక్ట్ సంబంధం, మనది డైరెక్ట్ సంబంధం. మీరందరూ ఆత్మిక సంతోషంతో మేము పరమాత్మ సంతానం అని చెప్తారు. ఏ ధర్మాలు వాళ్ళు వచ్చినా వాళ్ళు తమని తాము క్రిష్టియన్స్, బౌద్ధులం, ముస్లింలు అంటారు. డైరెక్ట్ శివవంశీ ఆది దేవ్ బ్రహ్మ యొక్క రచన అనరు. క్రీస్తు వంశీయులను క్రిష్టియన్స్ అంటారు. ధర్మపిత క్రీస్తు యొక్క క్రిష్టియన్స్‌కి ఇదే తెలుసు, వారందరూ ధర్మపిత యొక్క వంశం. మీరు పరమాత్మ వంశీయులం అంటారు, కనుక ధర్మపిత మరియు పరంపిత ఎంత తేడా!

**శివపరమాత్మ మహావాక్యం:- (18-2-93)** డబల్ విదేశీయులు ప్రతిజ్ఞ చేయడంలో తెలివైనవారు కదా! తెంచుకోవటంలో కాదు. జోడించటంలో తెలివైనవారు. శివబాబా డబల్ విదేశీ పిల్లల భాగ్యం చూసి సంతోషిస్తున్నారు. బాబాని గ్రహించారు ఇదే అన్నింటికంటే గొప్ప అద్భుతం. రెండవ అద్భుతం– అనేక రకాల వృక్షం యొక్క కొమ్మలుగా ఉంటూ కూడా ఒక బాబా యొక్క చందన వృక్షం యొక్క కొమ్మలు అయ్యారు. భిన్నత నుంచి ఏకత తీసుకువచ్చారు. దేశం, భాష, పద్ధతి వేరు కాని మీరు భిన్నతని ఏకతలోకి తీసుకువచ్చారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-1-95)** జ్ఞాన సరోవరం. ఇదే సేవ యొక్క విశేష లైట్ హౌస్ మరియు మైట్ హౌస్. ఈ భూమి నుండి అనేక ఆత్మలు వేరు అయిన తమ తండ్రితో కలుసుకుంటాయి. అనేకాత్మల యొక్క దుఃఖాన్ని దూరం చేసే భూమి. సరోవరంలోకి రాగానే సుఖం యొక్క అలలలో తేలియాడుతున్నట్లు అనుభవం చేసుకుంటారు. ఈ జ్ఞాన సరోవరం ద్వారా మూడు రకాలైన వారు మూడు రకాలైన ప్రాప్తికి అధికారి అవుతారు. కొందరు వారసత్వానికి అధికారి, కొందరు వరదానాలకి అధికారి, మరి కొందరు ఆశీర్వాదాలకి అధికారిగా అవుతారు. మూడు రకాలైన ప్రాప్తులతో సంపన్నులుగా చేసే శ్రేష్ఠ సరోవరం ఇది. సాధారణ ఆత్మలుగా వస్తారు ఫరిస్తా జీవితాన్ని అనుభవం చేసుకొని వెళ్తారు. మరియు అనేక బ్రాహ్మణాత్మల తపస్సు యొక్క సూక్ష్మ అనుభూతులు ద్వారా అవ్యక్త పాలన మరియు సూక్ష్మ యోగం యొక్క సహజ అనుభవం మరియు ఇతర ప్రాప్తుల యొక్క లాభం పొందుతారు. బ్రాహ్మణాత్మల యొక్క స్వఉన్నతి పట్ల శ్రేష్ఠ ఆశలు పూర్తి అయ్యే సాధనాలు చాలా శ్రేష్ఠంగా ఉన్నాయి. స్థానం అయితే సాధారణమైనది కాని స్థితిని శ్రేష్ఠంగా అనుభవం చేయిస్తుంది. విధి పూర్వకమైన జ్ఞానాన్ని విశ్వంలో ప్రత్యక్షం చేసే స్థానం మరియు అన్నింటికంటే మొదటి ప్రతిజ్ఞ తండ్రి మరియు పిల్లల యొక్క కలయిక చూడండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (14-7-74)** సఫలతా సితారలకి గుర్తు – వారి ప్రతి సంకల్పంలో దృఢత ఉంటుంది. అనేక సార్లు సఫలత లభించింది మరియు ఇప్పుడు కూడా లభిస్తుంది. లభిస్తుందా లేక లభించదా? అనేది స్వప్నంలో కూడా రాదు. సఫలత మాకు లభిస్తుంది అని వారికి పూర్తి నిశ్చయం ఉంటుంది, ప్రతి

మాటలో నిశ్చయ బుద్ధిగా ఉంటారు మరియు వారి మాటలో ఈశ్వరీయ నషా కనిపిస్తుంది, దేహాభిమానం యొక్క నషా కనిపించదు. వారి మాట ద్వారా సంశయబుద్ధి గలవారు కూడా నిశ్చయబుద్ధి అవుతారు. ఎందుకంటే వారి మాటలలో 1) ఈశ్వరీయ నషా ఉంటుంది 2)ప్రతీ మాట శక్తిశాలిగా ఉంటుంది. వారి మాట సాధారణంగా లేక వ్యర్థంగా ఉండదు మరియు వారి ప్రతి కర్మ శ్రేష్ఠంగా ఉంటుంది. ఏదైతే మహిమ ఉందో, మనం ఏ కర్మ చేస్తే మనల్ని చూసి ఇతరులు అదే చేస్తారు. ఈవిధంగా వారి ప్రతి కర్మ అనేక ఆత్మలకి పాఠంగా ఉంటుంది. మరియు వారి యొక్క ప్రతి కర్మ శిక్షణా స్వరూపంగా ఉంటుంది. దీనినే సమర్థ కర్మ అని అంటారు. ఈవిధమైన సంకల్పం, మాట, కర్మ ఉన్నవారు ప్రతి విషయంలో సదా స్వయం సంతుష్టంగా ఉంటారు. సంతుష్టంగా ఉన్న కారణంగానే వారు సదా హర్షితంగా ఉంటారు. ఈవిధమైన సఫలతా మూర్తి ద్వారా అనేక ఆత్మలు కూడా సదా సంతుష్టం అవుతారు. అంటే వారికి సర్వులకి సంతుష్టత యొక్క సఫలత ప్రత్యక్ష ఫల రూపంలో కనిపిస్తుంది, భవిష్య ఫలం కాదు, ప్రత్యక్ష ఫలం. ఈవిధంగా సదా హర్షిత ఆత్మని చూసి ఇతర ఆత్మలు కూడా వారి ప్రభావం ద్వారా దుఃఖం అలజడిని మర్చిపోయి హర్షితం అవుతారు. వారి సంపర్కంలోకి మరియు వారి సమీపంగా రావటం ద్వారా సర్వ ఆత్మలకి కూడా హర్షితం యొక్క ప్రభావం పడుతుంది. ఏవిధంగా అయితే సూర్యునికి సమీపంగా లేక సమ్ముఖంగా వెళ్ళేవారిపై అవసరం లేనప్పటికీ కిరణాలు పడుతూ ఉంటాయో అదేవిధంగా సఫలతామూర్తి యొక్క హర్షిత కిరణాలు సర్వ ఆత్మలపై పడుతూ ఉంటాయి. అంటే ఏవిధంగా అయితే బాబా సాంగత్యం యొక్క రంగు ఒక్క సెకనులో అనుభవం చేసుకుంటారు అంటే యోగయుక్తంగా అయితే బాబా సాంగత్యం యొక్క రంగు అనుభవం అవుతుంది కదా! అదేవిధంగా సఫలతా సితారల సాంగత్యం యొక్క రంగు కూడా అనుభవం అవుతుంది. ఇది సఫలతా మూర్తి లేక సఫలతా సితారల యొక్క గుర్తు.

లక్కీ సితారల గుర్తు ఏమిటి? లక్కీ సితారలు విశేష రూపంలో బాబాకి స్నేహిగా, బాబా యొక్క చరిత్ర, బాబాతో సర్వ సంబంధాల యొక్క రసనలో ఎక్కువగా నిమగ్నం అయి ఉంటారు. వారి సంకల్పం కూడా ఎక్కువ శక్తిశాలిగా ఉండదు కాని  స్నేహిగా ఉంటుంది. వారి స్మృతిలో కూడా బాబా మిలనం మరియు బాబా యొక్క చరిత్ర యొక్క వర్ణన ఉంటుంది. బీజరూపి స్థితి తక్కువగా ఉంటుంది. కానీ అవ్యక్త మిలనం, అవ్యక్త స్థితి మరియు స్నేహంతో నిండిన ఆత్మిక సంభాషణలో వారు ఎక్కువగా నిమగ్నమై ఉంటారు. బాబాపై స్నేహం కారణంగా మరియు ఇతర సాంగత్యాలు త్రెంచి ఒకే సాంగత్యంలో సర్వ సంబంధాలు జోడించటం కారణంగా సహయోగం లభిస్తుంది. వారికి బాబా సహయోగం ఉన్న కారణంగా శ్రమ తక్కువ చేస్తారు మరియు ప్రాప్తి ఎక్కువగా ఉంటుంది.  నా అదృష్టం మంచిది, నాకు బాబా ఎగ్స్ట్రా  సహాయం ఇస్తున్నారు, నాకు లభించిన స్నేహం ఎవరికీ లభించదు అనే అనుభూతిలో ఎక్కువగా ఉంటారు. మొదటి నెంబర్ వారిలో మెరుపు ఉంటుంది వారు బాబా సమానంగా ఉంటారు మరియు వీరు బాబాకి స్నేహిగా ఉంటారు. కానీ సహయోగం ఎందుకు మరియు ఏ విధంగా లభించింది లేక వీరు లక్కీగా కూడా ఎందుకు అయ్యారు? దీనికి మూలాధారం " సర్వ సంబంధాలు తెంచి ఒకే సాంగత్యం జోడించటం." వీరు సంబంధంలో అచంచలంగా ఉన్నారు. ఈ కారణంగా వారిని లక్కీ సితారలు అంటారు. సఫలతామూర్తి యొక్క మాటలో "ఇది లభిస్తుంది" అని అంటారు మరియు లక్కీ సితారల మాటల్లో " అవును, నేను అనుకుంటున్నాను, ఇది తప్పకుండా అవుతుంది. బాబా సహాయకారిగా అవ్వాలి." అంటారు. ఇది రెండవ స్టేజ్.

మూడవ వారు ఆశా సితార - ఈవిధమైన ఆత్మలు సదా సఫలత పొందరు కానీ ఆశ ఉంటుంది - చేస్తాను, తప్పకుండా అవుతుంది,  తప్పకుండా తయారవుతాను  అంటారు కానీ  మధ్యలో మధ్యలో ఆగిపోతారు. మధ్య మధ్యలో బలహీనం అవుతారు. అనేక రకాల విఘ్నాల కారణంగా అప్పుడప్పుడు భయపడతారు. అప్పుడప్పుడు

మహావీర్ అవుతారు. అప్పుడప్పుడు బాబా మిలనంలో వారికి నెంబర్ లభిస్తుంది. అప్పుడప్పుడు శ్రమ చేసిన తర్వాత లభిస్తుంది. అందువల్లనే మూడవ నెంబర్. వారు సదా హర్షితంగా మరియు సదా సంతుష్టంగా ఉండరు కానీ ఆశ ఎప్పుడూ వదలరు. వారు ఈ నిశ్చయంతో బలహీనం అవుతారు. ఇది ఆశా సితార. అర్ధమైందా? ఇప్పుడు మిమ్మల్ని మీరు జ్ఞాన దర్పణంలో చూసుకోండి. నేను ఎవరు? లక్ష్యం సఫలతా సితార అవ్వాలని పెట్టుకోవాలి ఎందుకంటే బాబా సమానంగా అవ్వాలి కదా! కేవలం బాబాకి స్నేహి అవ్వటంలోనే సంతోషం అవ్వకూడదు. బాబా సమానంగా అయ్యేటందుకు లేక సఫలతా మూర్తి అయ్యేటందుకు ఈ రోజు మీకు రెండు విషయాలు కేవలం రెండు మాటలలో వినిపిస్తున్నారు. రెండు మాటలను ధారణ చేయటం సహజం కదా! సదా సర్వ ఆత్మల సంబంధ సంపర్కంలోకి వస్తూ మరియు సేవలోకి వస్తూ శుభ భావన పెట్టుకోండి. శుభ భావన మరియు శుద్ధ కామన. మీ ఎదురుగా పరీక్ష రూపంలో వచ్చినా మరియు అలజడి చేయటానికి నిమిత్తంగా అయినా కానీ ప్రతీ ఆత్మ పట్ల మీ శుభ భావన మరియు శుద్ధ భావన ఈ రెండు మాటలు ప్రతి సంకల్పం, మాట మరియు కర్మలోకి తీసుకురండి. తప్పక మీరు సఫలతా సితారలు అవుతారు. ఇది సహజం కదా! బ్రాహ్మణుల ధర్మం మరియు కర్మ ఇదే. ఏదైతే ధర్మం ఉంటుందో అదే కర్మ ఉంటుంది. బాబాకి ప్రతి బిడ్డ పట్ల ఇదే శుభ భావన, శుభ కామన ఉంటుంది. బాబా కంటే ఉన్నతంగా అవ్వాలి అని. దీని కారణంగా చిన్న చిన్న విషయాలు చూస్తూ లేక వింటూ అర్థం చేసుకుంటారు, ఇప్పుడు ఈ ఘడియలోనే అందరు సంపన్నం అవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (31-12-70)** ఈరోజు బాప్‌దాదా వర్తమానం మరియు భవిష్యత్తు రెండు కాలాల యొక్క రాజ్యాధికారి అంటే విశ్వ కళ్యాణకారి మరియు విశ్వ రాజ్యాధికారి రెండు రూపాలలో పిల్లలను చూస్తున్నారు. ఎంతెంత విశ్వ కళ్యాణకారులో అంత విశ్వ రాజ్యాధికారి అవుతారు. ఈ రెండు అధికారాలూ పొందటానికి విశేషంగా స్వపరివర్తన శక్తి కావాలి. పరివర్తనా శక్తిని అమృతవేళ నుండి రాత్రి వరకూ ఎలా కార్యంలో ఉపయోగించాలి? మొదటి పరివర్తన - కళ్ళు తెరుస్తూనే నేను శరీరాన్ని కాదు... ఆత్మను... ఇది ఆది సమయం యొక్క ఆది పరివర్తన సంకల్పం. ఈ ఆది సంకల్పంపై మొత్తం రోజంతటి దినచర్య ఆధారపడి ఉంది. ఒకవేళ ఆది సంకల్పంలో పరివర్తన కాకపోతే మొత్తం రోజంతా స్వరాజ్యం లేక విశ్వ కళ్యాణంలో సఫలత ఉండదు. ఆది సమయం నుండి పరివర్తనాశక్తిని కార్యంలోకి తీసుకురండి. సృష్టి ఆది నుండి దేవ ఆత్మ, సత్వ ప్రధాన ఆత్మ పాత్ర వస్తుంది. ఇలా ప్రతి రోజు అమృతవేళ యొక్క ఆది కాలం ఉండాలి. అందువలన ఈ ఆది కాలం యొక్క సమయం కూడా లేస్తూనే మొదటి సంకల్పం బాబాని కలుసుకోవటానికి బ్రాహ్మణాత్మనైన నేను అవతరించాను అనే ఈ శక్తిశాలి సంకల్పం, శ్రేష్ఠ సంకల్పం, శ్రేష్ఠ మాట, శ్రేష్ఠ కర్మకి ఆధారం అవుతుంది. మొదట పరివర్తన "నేను ఎవరు?" ఇదే పునాది మరియు పరివర్తనాశక్తికి ఆధారం. దీని తర్వాత రెండవ పరివర్తన "నేను ఎవరి వాడిని?" సర్వ సంబంధాలు ఎవరితో ఉండాలి? సర్వ ప్రాప్తులు ఎవరి ద్వారా లభిస్తాయి. మొదట దేహం యొక్క పరివర్తన. తర్వాత దేహ సంబంధీకుల పరివర్తన, తర్వాత సంబంధాల ఆధారంగా ప్రాప్తుల యొక్క పరివర్తన. ఈ పరివర్తనను సహజ స్మృతి అంటారు. కనుక ఆదిలోనే పరివర్తనాశక్తి ఆధారంగా అధికారి అవుతారు. అమృతవేళ తర్వాత దేహ కార్యక్రమాలు చేసుకుంటూ ఏ పరివర్తన అవసరం? దాని ద్వారా నిరంతర సహజయోగి అవుతారు. సదా ఈ సంకల్పం చేయండి. నేను చైతన్య సర్వ శ్రేష్ఠమూర్తిని. మరియు ఈ దేహం ఒక మందిరం. చైతన్యమూర్తి అయిన ఆత్మకి ఈ దేహం మందిరం. ఈ మందిరాన్ని అలంకరిస్తున్నాను. ఈ మందిరంలో స్వయం శివబాబా యొక్క ప్రియమూర్తి ఉంది. ఈ ప్రియమూర్తి యొక్క గుణాలు స్వయం శివబాబా స్మరణ చేస్తున్నారు. అలాంటి విశేష చిత్రానికి ఇది విశేష మందిరం. ఎంత మూర్తికి విలువ ఉంటుందో, మూర్తి విలువ ఆధారంగా మందిరానికి కూడా విలువ ఉంటుంది. కనుక ఏమి పరివర్తన చేయాలి? నా శరీరం

కాదు. బాప్‌దాదా యొక్క విలువైన మూర్తికి ఇది మందిరం. స్వయమే మూర్తి. స్వయమే మందిరానికి నిమిత్తంగా అయ్యి మందిరాన్ని అలంకరించండి. దీని తర్వాత మీ గాడ్లీ స్టూడెంట్( భగవంతుని విద్యార్థి) రూపం సదా స్మృతిలో ఉండాలి. దీనిలో విశేష పరివర్తన సంకల్పం ఏమి ఉండాలి? దీని ద్వారా ప్రతి సెకను యొక్క చదువు ప్రతి అమూల్య మాట యొక్క ధారణ ద్వారా ప్రతి సెకను వర్తమానం మరియు భవిష్య శ్రేష్ఠ ప్రాప్తి తయారవుతుంది. దీనిలో సదా ఈ పరివర్తన సంకల్పం ఉండాలి. నేను సాధారణ విద్యార్థిని కాదు, సాధారణ చదువు కాదు. స్వయంగా బాబా రోజూ దూరదేశం నుండి మిమ్మల్ని చదివించటానికి వస్తున్నారు... భగవంతుని మహావాక్యాలు మీ చదువు... ఈ చదువు యొక్క ప్రతి మాట సంపాదన చేయించేది... ఒకవేళ ఒకమాట ధారణ చేయకపోయినా ఒక మాట మిస్ చేయలేదు కానీ కోట్ల సంపాదన, అనేక జన్మల శ్రేష్ఠ ప్రాప్తిలో లోపం వస్తుంది. ఇలా పరివర్తన సంకల్పం ఉండాలి. “భగవంతుడు మాట్లాడుతున్నారు. మేము వింటున్నాము. నా కోసం బాబా టీచర్ అయ్యి వచ్చారు. నేను విశేషమైన ప్రియమైన విద్యార్థిని. అందువలన నా కోసం ఎవరు వచ్చారు. ఎక్కడి నుండి వచ్చారు? మరియు ఏమి చదివిస్తున్నారు? ఇదే శ్రేష్ఠ సంకల్పం రోజూ క్లాస్ సమయంలో ధారణ చేసి చదువుకోండి. సాధారణ క్లాస్ కాదు. వినిపించే వ్యక్తిని చూడకండి కానీ మాట్లాడేటటువంటి మాటలు ఎవరివి? వారిని ఎదురుగా పెట్టుకోండి. వ్యక్తంలో అవ్యక్తబాబాని మరియు నిరాకారి బాబాని చూడండి. కనుక ఏమి పరివర్తన చేయాలో అర్థమయ్యిందా? చదువు చదువుకున్నారు. ఇప్పుడు ఏమి చేయాలి? ఇప్పుడు వ్యవహారం చేయాలి. ఈశ్వరీయ సేవ అయినా, కుటుంబం యొక్క సేవ అయినా, లౌకిక కుటుంబమైనా కర్మ బంధన ఆధారంతో సంబంధం ఉంది. కానీ కుటుంబంలో సేవ చేస్తూ పరివర్తన సంకల్పం ఇదే చేయండి. మరజీవ జన్మ తీసుకున్నాము అంటే లౌకిక కర్మ బంధన సమాప్తి అయిపోయింది. కర్మ బంధన అని భావించి నడవకండి. కర్మ బంధన అని ఆలోచించటం మరియు చెప్పటం ద్వారానే బందీ అయిపోతారు. కానీ ఈ లౌకిక కర్మ బంధన యొక్క సంబంధం ఇప్పుడు మరజీవ జన్మ కారణంగా శ్రీమతం ఆధారంగా సేవాసంబంధం ఆధారంగా లభించింది. కర్మ బంధన కాదు కానీ సేవా సంబంధం. సేవా సంబంధంలో అనేక రకాల ఆత్మల మధ్య జ్ఞాన ధారణ చేసి స్నేహ సంబంధంగా భావించి నడిస్తే బంధనలో విసుగు ఉండదు. అతి పాపాత్మ, అతి అపకారి ఆత్మపై కూడా అసహ్యం ఉండకూడదు. నిరాధారంగా కాదు కానీ విశ్వ కళ్యాణకారి స్థితిలో స్థితులై దయాహృదయులుగా అయ్యి దయా భావం పెట్టుకుంటూ సేవా సంబంధంగా భావించి సేవ చేయాలి మరియు ఎంత నిరాశ కేసులైనా బాగు చేసినప్పుడే బహుమతి లభిస్తుంది. విశ్వ కళ్యాణిగా మహిమ జరుగుతుంది. శాంతి దూత అనే బహుమతి లభిస్తుంది. కనుక కుటుంబంలో ఉంటూ “కర్మ బంధనకి బదులు సేవా సంబంధం”. ఇదే పరివర్తన సంకల్పం చేయండి. సేవ చేస్తూ తగుల్పాటులోకి రాకూడదు. అప్పుడప్పుడు డాక్టర్ కూడా పేషంట్ తగుల్పాటులోకి వచ్చేస్తారు. సేవా సంబంధం అంటే త్యాగం మరియు తపస్వీ రూపం. సత్యమైన సేవ యొక్క లక్షణం, త్యాగం మరియు తపస్సు. అలాగే వ్యాపారంలో కూడా బాబా సలహా ప్రకారం నిమిత్తమాత్రంగా శరీర నిర్వహణ కానీ మూల ఆధారం ఆత్మ నిర్వహణ. శరీర నిర్వహణతో పాటూ ఆత్మ నిర్వహణ ఎప్పుడూ మర్చిపోకూడదు. వ్యాపారం చేస్తూ శరీర నిర్వహణ, ఆత్మ నిర్వహణ రెండింటి సమానత ఉండాలి. లేకపోతే వ్యాపారం మాయాజాలం అవుతుంది. అలాంటి జాలం ఎంత పెరుగుతూ ఉంటే అంత చిక్కుకుంటూ ఉంటారు. దనం వృద్ధి చేసుకుంటున్నా స్మృతి విధి మర్చిపోకూడదు. స్మృతి విధి మరియు ధనం యొక్క వృద్ధి రెండూ వెనువెంట ఉండాలి. ధనం వృద్ధి వెనుక పడి విధిని వదిలేయకూడదు. దీనినే లౌకిక స్థూల కర్మ కూడా కర్మయోగీ స్థితిలో పరివర్తన చేసుకోండి అంటారు. మీరు కేవలం కర్మ చేసేవారు కాదు, కర్మయోగులు. కర్మ అంటే వ్యాపారం, యోగం అంటే పరమార్ధం పరమార్ధం అంటే పరమాత్మ సేవ కోసం చేసేది. వ్యాపారం మరియు పరమార్థం రెండు వెనువెంట ఉంటాలి.

వీరినే శ్రీమతం ప్రకారం నడిచే కర్మయోగులు అంటారు. ఈ లౌకిక కర్మ కూడా ఈశ్వరీయ సేవార్ధం చేస్తున్నాను అనే పరివర్తన సంకల్పం స్మృతిలో ఉంటే మనస్సు మరియు తనువు రెండింటి సంపాదన చేసుకుంటారు. స్థూల ధనం కూడా వస్తూ ఉంటుంది మరియు మనస్సు ద్వారా అవినాశి ధనం కూడా జమ అవుతుంది. ఒకే తనువు ద్వారా ఒకే సమయంలో మనస్సు మరియు ధనం డబల్ సంపాదన అవుతుంది. కనుక సదా ఇది స్మృతి ఉండాలి. డబల్ సంపాదన చేసుకునేవాడిని అని. ఈ ఈశ్వరీయ సేవలో సదా నిమిత్త మాత్రం యొక్క మంత్రం మరియు చేయించే బాబా యొక్క స్మృతి సదా ఉండాలి. సేవలో సదా నిర్మాణత ఉండాలి. అనేక రకాల వ్యక్తులు మరియు వైభవాలు మరియు అనేక రకాల వస్తువుల సంపర్కంలోకి వస్తారు. సదా వ్యక్తిలో వ్యక్త భావానికి బదులు ఆత్మిక భావం ధారణ చేయండి. వస్తువులు, వైభవాల పట్ల అనాసక్త భావం ధారణ చేస్తే వైభవాలు మరియు వస్తువులు అనాసక్త ఆత్మ ముందు దాసీ రూపంలో ఉంటాయి అందువలన వ్యక్తి మరియు వైభవాలలో ఆత్మ భావం మరియు అనాసక్త భావం యొక్క పరివర్తన చేయండి. ఇంకా ముందుకు వెళ్ళండి. ఈ పాత ప్రపంచం యొక్క ఆకర్షణమయ దృశ్యాలు చూస్తున్నా, సుఖ సాధనాలను ఉపయోగించుకుంటున్నా అతీతంగా ఉండండి. అక్కడక్కడ సాధనని మర్చిపోయి సాధనాలలోకి వచ్చేస్తున్నారు.సాధనాలకి వశీభూతం అయిపోతున్నారు. సాధనాల ఆధారంగా సాధన ఉంటే బలహీన పునాదిపై ఇల్లు కడుతున్నట్లు భావించండి. వారి పరిస్థితి ఏమౌతుంది? మాటిమాటికీ అలజడిలోకి వచ్చేస్తారు. అందువలన సాధనాలు వినాశి మరియు సాధన అవినాశి. వినాశీ సాధనాల ఆధారంగా అవినాశీ సాధన ఉండకూడదు. నిమిత్తమాత్రంగా సాధనాలను ఉపయోగించాలి. కనుక సాధనాలకి గొప్పతనం ఇవ్వకండి. నేను సిద్ధి స్వరూపాన్ని అని మర్చిపోకండి. ప్రతి లౌకిక వస్తువుని చూస్తూ, లౌకిక విషయాలు వింటూ, లౌకిక దృశ్యాలను చూస్తూ లౌకికాన్ని అలౌకికంలోకి పరివర్తన చేసుకోండి. అంటే జ్ఞాన స్వరూపంగా అయ్యి ప్రతి విషయంలో జ్ఞానం తీయండి. విషయాలలోకి వెళ్ళకండి, జ్ఞానంలోకి వెళ్ళండి. ఏమి పరివర్తన చేసుకోవాలో అర్థమయ్యిందా? ఇప్పుడు ఇక ఏమి మిగిలింది? నిద్ర మిగిలింది. నిద్ర అంటే బంగారు ప్రపంచంలో నిద్రపోవాలి. నిద్రని కూడా పరివర్తన చేసుకోండి. పరుపుపై నిద్రపోకండి. ఎక్కడ నిద్రపోవాలి? బాబా స్మృతి యొక్క ఒడిలో నిద్రపోండి. ఫరిస్తాల ప్రపంచంలో, కలల్లో విహరించండి. కలలను మరియు నిద్రను కూడా పరివర్తన చేయండి. ఆది నుండి అంతిమం వరకు పరివర్తన చేయండి. అర్థమయ్యిందా?

**శివపరమాత్మ మహావాక్యం:- (6-1-79)** సూర్య వంశీయులు మరియు చంద్రవంశీ ఆత్మల యొక్క గుర్తులు. మొదటి తరగతి సూర్య వంశీ దేవతలు, రెండవ తరగతి చంద్రవంశీ క్షత్రియులు. ఇద్దరి స్థితిలో మరియు వేగంలో తేడా ఉంది. ఇద్దరి సంకల్పం సంపూర్ణత పొందాలి అని కానీ మొదటి నెంబర్ అంటే సూర్యవంశీయుల సంకల్పం మరియు స్వరూపంలో ఎక్కువ తేడా లేదు, రెండవ నెంబర్ వారి సంకల్పం మరియు స్వరూపంలో చాలా తేడా ఉంది. సంకల్పం 100% శక్తిశాలిగా ఉంది కానీ స్వరూపం ఒకసారి 75%, ఒకసారి 50% అలా తేడా వస్తుంది.

సూర్య వంశీయులు సదా మాస్టర్ జ్ఞాన సూర్యులుగా అంటే శక్తిశాలి బీజరూప స్థితిలో ఉంటారు. రెండవ వారు అవ్యక్త ఫరిస్తా స్థితిలో ఎక్కువగా ఉంటారు. చంద్రవంశీయులు జ్ఞాన సూర్యులుగా అంటే బీజరూప స్థితి తక్కువగా ఉంటుది. కాని ఫరిస్తా స్థితిలో అనేక రకాలైన మాయ యొక్క విఘ్నాలలో యుద్ధం చేసి విజయం పొందే స్థితిలో ఎక్కువగా ఉంటారు. ఒకసారి వ్యర్థ సంకల్పాల రూపంలో, ఒకసారి సమస్యల రూపంలో మాయతో విజయం పొందే శ్రమలో ఎక్కువగా ఉంటారు. ఒక గంట శ్రమ చేస్తే అరగంట లేదా పావుగంట సఫలతను అనుభవం చేసుకుంటారు. అందువలనే పురుషార్థంలో శ్రమ చేసి చేసి ఒకసారి అలసిపోతున్నారు, ఒకసారి నడుస్తున్నారు, ఒక్కొక్కసారి పరిగెడుతున్నారు, ఒక్కొక్కసారి పరిగెత్తేవారిని చూసి పరిగెత్తాలి అనుకుంటున్నారు

కాని పరిగెత్తలేకపోతున్నారు. బాబా యొక్క ప్రతీ గుణాన్ని సగం వరకే అనుభవం చేసుకుంటారు అంటే 50 శాతం యొక్క స్థితి ఉంటుంది. వర్ణన చేస్తారు – బాబా సుఖ సాగరుడు, నేను సుఖ స్వరూపాన్ని అని కానీ సదా సుఖం యొక్క అనుభూతి అవ్వదు. సంపూర్ణ సుఖం యొక్క అనుభూతి ఒకసారి అవుతుంది, ఒకసారి అవ్వదు. చంద్రుని కళలు ఒకసారి పెరుగుతాయి ఒకసారి తగ్గుతాయి కదా! అలాగే చంద్రవంశీయులు ఒకసారి ఉత్సాహ ఉల్లాసాలతో సంపూర్ణ స్థితిని అనుభవం చేసుకుంటారు. ఒక్కొక్కసారి సహాయం కోసం స్మృతిలో ఫిర్యాదులు చేస్తారు. కానీ సూర్యవంశీయులు 1. సదా బాబా తోడు మరియు సర్వ సంబంధాల అనుభవంలో లవలీనం అయ్యి ఉంటారు. 2. సూర్య వంశీయులు ఒకసారి ఎక్కడం, ఒకసారి దిగటం అలా ఉండరు. సదా ఎగిరే కళను అనుభవం చేసుకుంటారు. సూర్యుడు సదా ప్రకాశమయంగా ఉంటాడు, కళల చక్రంలోకి రాడు కదా! అలాగే వీరు కూడా ఒసారి 14 కళలతో ఒకసారి 8 కళలతో ఉండరు. 3. సుర్య వంశీయుల దగ్గరకి మాయ వస్తుంది. కానీ మేఘంలా వస్తుంది. మరలా వెళ్ళిపోతుంది. 4. సూర్య వంశీయులు సదా తమ స్వరూపాన్ని ఎదురుగా ఉంచుకుంటారు, మేఘాల వలన ప్రకాశం తక్కువ అవ్వదు సదా బాబా యొక్క గుణాలను సాకార రూపంలో అనుభవం చేసుకుంటారు మరియు ఇతరులకి కూడా ప్రత్యక్షం అవుతాయి. 5. సూర్య వంశీయులు సదా బేహద్ సేవాధారిగా ఉంటారు. స్వయాన్ని లైట్ హౌస్, మైట్ హౌస్‌గా అనుభవం చేసుకుంటారు. 6. సూర్య వంశీయుల ప్రతీ అడుగు సాకార బ్రహ్మ బాబా కర్మ రూపీ అడుగులో అడుగు ఉంటుంది అంటే కర్మ మరియు పురుషార్థంలో సాకార బ్రహ్మాబాబాతో సమానంగా ఉంటారు. 7. సూర్యవంశీయులు మనసు, బుద్ధి, సంస్కారాలతో బాబా ముందు సమర్పణ అయిపోతారు. బ్రహ్మాబాబా విశేషత చూశారు కదా! మహాత్యాగం చేశారు కనుకనే మహాభాగ్యం లభించింది. నెంబర్‌వన్ ఫరిస్తాగా మరియు నెంబర్‌వన్ విశ్వ మహారాజుగా అయ్యారు. అలాగే సూర్యవంశీయులు కూడా మహాత్యాగిగా, సర్వస్వత్యాగిగా ఉంటారు. సర్వస్వత్యాగులు అంటే సంస్కారరూపంలో ఉన్న వికారాల వంశాల యొక్క త్యాగం. ఇలా సర్వస్వత్యాగులుగా, బ్రహ్మాబాబాను అనుసరించేవారు వర్తమానంలో ఫరిస్తా స్వరూపంగా మరియు భవిష్యత్తులో నెంబర్ వన్ విశ్వ మహారాజుగా అవుతారు. 8. సూర్య వంశీయులు నిశ్చయబుద్ధిగా సదా నిశ్చింతగా మరియు సదా కల్ప కల్ప నిశ్చిత విజయీలుగా అనుభవం చేసుకుంటారు. 9. సూర్య వంశీయులు సదా విశ్వ కళ్యాణం యొక్క బాధ్యతను నిర్వర్తిస్తూ ఎంత పెద్ద బాధ్యతో అంత డబల్ లైట్‌గా ఉంటారు. 10. సూర్య వంశీయులు తమ వృత్తి లేదా వైబ్రేషన్స్ యొక్క కిరణాల ద్వారా అనేక ఆత్మలకి ఆరోగ్యం అంటే స్వ స్థితి యొక్క అనుభవం చేయిస్తారు. 11. సూర్య వంశీయులు సదా తమకి ఉన్న ఖజానాలను స్వార్థంగా అంటే స్వయం కోసం ఉపయోగించరు. సర్వులకి మహాదానిగా, వరదానిగా ఉంటారు. 12. సూర్య వంశీయులకి విశేషంగా రెండు గుర్తులు అనుభవం అవుతాయి. చంద్రవంశీయులు ఈ అన్ని విషయాలలో ఒకసారి ఒకలాగ, ఇంకొకసారి ఇంకొకలాగ ఉంటారు. మరియు అన్నింటిలోనూ 50% ఉంటారు. ఒక్కొక్కసారి 100% మణిలా మెరిసిపోతుంటారు. ఒక్కొక్కసారి తమ బలహీనతల యొక్క మాలని శివబాబా ముందు స్మరిస్తారు. ఒక్కొక్కసారి సమర్థంగా, ఒక్కొక్కసారి వ్యర్థంగా ఉంటారు. ఒక్కొక్కసారి మహాన్‌గా, ఒక్కొక్కసారి సాధారణంగా ఉంటారు. ఒక్కొక్కసారి తమని తాము మహావీర్‌లుగా, అధికారులుగా భావిస్తారు. ఒక్కొక్కసారి అంటారు ఎవరి సహాయం కానీ, సహయోగం కానీ లభిస్తే ముందుకు వెళతాం అని. ఇలా కుంటుతూ నడుస్తున్నట్లు అనుభవం చేసుకుంటారు. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి. నేను ఎంత వరకు చేరుకున్నాను? అని. సూర్య వంశీనా? లేక చంద్ర వంశం నుండి సూర్యవంశం పరిధి వరకూ వస్తున్నానా? చంద్రవంశంలోనే ఉన్నానా? అని. పరిధి వరకూ వచ్చి ఒకసారి చంద్రవంశంలోకి, ఒకసారి సూర్యవంశంలోకి దుముకుతున్నారా? ఎక్కడ ఉన్నారు? అని పరిశీలించుకోండి. పరిధి దాటి సూర్య వంశీయులుగా అవ్వండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (21-3-81) బాప్‌దాదా పిల్లల యొక్క ఒక దృశ్యాన్ని చూసారు. క్రొత్త హాల్ తయారవుతుంది, అక్కడ అన్నయ్యలు అక్కయ్యలు రోజూ రాళ్ళు ఎత్తుతున్నారు. మందిరంలో పూజింపబడేవారు ప్రకృతి కూడా వారికి దాసీయై సేవ చేస్తుంది, అటువంటి వారు ఇప్పుడు రాళ్ళు ఎత్తుతున్నారు అని బాబా కూడా పిల్లల యొక్క మాల స్మరణ చేస్తున్నారు. బాబాపై ప్రేమ కారణంగా శ్రమ అనిపించటంలేదు. ఇది మా పని, మా యింటి పని, యజ్ఞసేవ అని భావించాలి. బాప్‌దాదాపై ప్రేమ ఉంది కనుక శ్రమ కూడా ఒక ఆటగా అనిపిస్తుంది కదా! సంగమయుగంలో ఎంత శ్రమ చేస్తే అంత స్వతంత్రంగా ఉంటారు. ఎందుకంటే శరీరం మరియు బుద్ధి ఎంత బిజీగా ఉంటాయో అంత వ్యర్థ సంకల్పాలనుండి ముక్తులుగా ఉంటారు. అందువలనే సంగమయుగంలో శ్రమించటమే హాలిడే అని చెప్పాను. పిల్లలను చూసి బాప్‌దాదా పరస్పరం ఆత్మిక సంభాషణ చేసుకుంటున్నారు. ఇప్పుడు హాలు తయారుచేయడానికి రాళ్ళు ఎత్తుతున్నారు. కానీ ఈ ఒక రాడు వేల రెట్లు వృద్ధి అయ్యి వజ్రాలు రత్నాలుగా అవుతాయి. మీ మహల్‌లో ఈ వజ్రాలు రత్నాలు ఎంతగా అలంకరించబడి ఉంటాయి. అక్కడ మహల్‌ను మీరు నిర్మించుకోవలసిన అవసరం లేదు. ఇప్పుడు చేసిన శ్రమకి అక్కడ తయారైపోయిన మహల్ లభిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-03-81) సింహాసనాధికారి అవ్వడానికి విశేష ఆధారం - ప్రతీ విషయంలో, ప్రతీ సబ్జక్టులో బాబాను పూర్తిగా అనుసరించాలి. ఒకవేళ ఒక సబ్జక్టులోనైనా అనుసరించడంలో లోపం వస్తే, మొదటి నెంబరు సింహాసనాధికారిగా కాలేరు. నరుని నుండి నారాయణుని పదవి, నారి నుండి లక్ష్మి అయ్యే పదవి అయితే పొందుతారు. కానీ ఫస్ట్‌నంబరు సింహాసనం మరియు కిరీటం పొందటానికి బాప్‌దాదాలు ఇద్దరినీ ప్రతీ విషయంలో అనుసరించాలి. అప్పుడు సింహాసనం కూడా వరుసాగా లభిస్తుంది. ప్రతీ విషయంలో ప్రతీ సంస్కారంలో, ప్రతీ సంకల్పంలో కూడా బాబానే అనుసరించాలి. దీని ఆధారంగా నంబర్ లభిస్తుంది. సింహాసనం కూడా లభిస్తుంది. కానీ దానిలో నంబర్ ఉంటుంది. రెండవ లక్ష్మి-నారాయణులలో, మరియు ఎనిమిదవ లక్ష్మినారాయణులలో తేడా ఉంటుంది కదా! ఇక్కడ అనుసరించడంలో తేడా వస్తుంది. దీనిలో కూడా గుహ్యరహస్యం ఉంది. మహారాజుగా మరియు మహారాణిగా అవ్వడంలో కూడా రహస్యం ఉంది. బాప్‌దాదా కూడా రాజధానిని చూస్తూ ఉంటారు. ఎవరెవరు రాజ్యాధికారిగా అవుతారు అని. ఏ రేఖలయొక్క లెక్కతో తయారౌతారు. ఇది కూడా గుహ్యరహస్యం కదా! బాబాని అనుసరించడంలో కూడా చాలా గుహ్యగతి ఉంది. జన్మనుండి బాబాను అనుసరించాలి. యువజీవితంలో కూడా బాబాను అనుసరించాలి. సేవాజీవితంలో కూడా బాబాని అనుసరించాలి మరియు అంతిమ జీవితంలో కూడా బాబాను అనుసరించాలి. స్థాపనాకార్యంలో వెనువెంట సహయోగంలో ఎంతసమయం ఎంత శాతంలో బాబాని అనుసరించారు! పాలనాకార్యంలో ఎంతవరకు అనుసరించారు! మీ యొక్క మరియు ఇతరుల యొక్క విఘ్నవినాశక కార్యంలో ఎంతవరకు బాబాను అనుసరించారు! వీటన్నింటి మార్కులు కలసి మొత్తం తయారవుతుంది. ఆ లెక్కతో నెంబర్ నిర్ణయించబడుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (29-03-81) పాండవులకు పూజ కేవలం గణేశుడు మరియు హనుమంతుని రూపంలోనే జరుగుతుందా? కాదు. ఇంకా అనేకమంది దేవతలు ఉన్నారు. ఎవరైతే పొట్టలో అన్ని విషయాలు దాచుకుంటారో వారే గణేశ్. అసురీ సంస్కారాలు అనే తోకకు నిప్పంటించేవారు హనుమంతుడు. తోక కూడా సేవ కోసం ఉంది. కావాలి కావాలి అనే తోక కాదు. పాండవుల యొక్క విశేషత విషయాన్ని లోపల ఉంచుకునేవారు, అక్కడ ఇక్కడ వ్యాపింపచేసేవారు కాదు. అందరూ సంతుష్టంగా ఉన్నారు కదా! పాండవపతి మరియు పాండవులు సదా కంబైండ్‌గా ఉండాలి. పాండవపతి పాండవులు లేకుండా ఏమీ చేయలేరు. ఏవిధంగానైతే శివశక్తులో అదేవిధంగా పాండవపతి. పాండవపతిని పాండవులు ఎలా ముందుపెట్టారో అదేవిధంగా పాండవులను పాండవపతి ముందుపెట్టారు. కనుక కంబైండ్ స్వరూపం సదా స్మృతి ఉంటుందా? ఎప్పుడూ మిమ్మల్ని మీరు ఒంటరిగా అనుభవం చేసుకోవటం లేదు కదా! మరొక స్నేహి కావాలి అని అనుకోవడం లేదు కదా! ఎవరికి చెప్పను, ఎలా చెప్పను అని ఆలోచించడం లేదు కదా! ఎవరైతే కంబైండ్ రూపాన్ని అనుభవం చేసుకుంటారో వారి ముందు

బాప్‌దాదా సాకారంలో సర్వసంబంధాలతో ఎదురుగా వస్తారు. ఎంత సంలగ్నత ఉంటుందో అంత త్వరగా బాబా మీ ఎదురుగా వస్తారు. శివబాబా నిరాకారుడు, బ్రహ్మాబాబా ఆకారి కనుక ఎలా మాట్లాడుతారు అనుకోకండి. మనష్యులతో మాట్లాడటంలో సమయం పడుతుంది, వారి కోసం వెతకవలసి ఉంటుంది. బాబానైతే వెతకవలసిన పనిలేదు. కలుసుకోవడానికి సమయం ఉపయోగించవలసిన అవసరం లేదు. ఎక్కడ ఎప్పుడు పిలిచినా అక్కడ అప్పుడు హాజరైపోతారు. ఈవిధమైన అనుభవం అవుతుందా? ఈ సమయంలో బాప్‌దాదాను ఏవిధంగానైతే ప్రత్యక్షంగా అనుభవం చేసుకుంటున్నారో, అదేవిధంగా రోజురోజుకి బుద్ధి ద్వారా కాదు, ఎదురుగానే అనుభవం చేసుకుంటారు. బాప్‌దాదా వచ్చారు, ఎదురుగా వచ్చి నా చేయి పట్టుకున్నారు అని అనుభవం అవుతుంది. అయితే దీని కొరకు.... ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు! అనే పాఠాన్ని పక్కా చేసుకోవాలి. అప్పుడు ఏవిధంగానైతే భవిష్యత్తులో సేవకులు మీ ముందు వెనుక తిరుగుతూ ఉంటారో ఆవిధంగా బాప్‌దాదా మీ కళ్ళ ముందు నుండి తొలగరు. ఇప్పుడు హద్దు యొక్క వైరాగ్యమే రావడం లేదు, కానీ బేహద్ వైరాగ్యం ఉండాలి. అందరూ యజ్ఞసేవ యొక్క పెద్ద బాధ్యత తీసుకున్నారు, ఇప్పుడు కేవలం మేమందరం ఒక్కటే! మా అందరి పని ఒక్కటే! అనేది ప్రత్యక్షంగా చూపించాలి. ఇప్పుడు ఒక పాట తయారుచేయాలి, అది నోటి యొక్క పాట కాదు. ఒకరికొకరు గౌరవం యిచ్చిపుచ్చుకునే పాట. గౌరవం యివ్వాలి మరియు తీసుకోవాలి. చిన్నవారికి గౌరవం ఇవ్వాలి మరియు పెద్దవారికి కూడా గౌరవం ఇవ్వాలి. అప్పుడు నలువైపుల ఈ పాట మ్రోగుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (03-04-81) బాప్‌దాదా సర్వ దేవాత్మలకు సదా ఇదే శిక్షణ యిస్తున్నారు. సదా ఒకనిపై స్థిరమైన నిశ్చయబుద్ధి కలిగి ఉండండి. ఒకవేళ ఇప్పుడు ఒకని స్మృతిలో ఏకీరసంగా ఉండటం లేదు, ఏకాగ్రంగా ఉండటం లేదు, స్థిరంగా అవ్వడంలేదు అంటే మీ భక్తులకు కూడా స్థిరమైన నిశ్చయబుద్ధి కలిగి ఉండరు. ఇక్కడ మీ బుద్ధి భ్రమిస్తే అక్కడ మీ భక్తులు స్థూలంగా భ్రమిస్తారు. అప్పుడప్పుడు ఒకరిని దేవతగా చేసుకుంటారు, అప్పుడప్పుడు మరొకరిని దేవతగా చేసుకుంటారు. ఈరోజు రాముని భక్తులుగా ఉంటారు. రేపు కృష్ణుని భక్తులు అయిపోతారు. సర్వప్రాప్తులు ఒకని ద్వారానే అనే స్థితి మీకు లేకపోతే భక్తి ఆత్మలు కూడా ప్రతీ ప్రాప్తి కోసం వేర్వేరు దేవతల దగ్గరకు భ్రమిస్తారు. అలా చేయటం ద్వారా మీరు మీ శ్రేష్ఠ గౌరవం నుండి వేరు అయిపోతారు. మీ భక్తులు అలజడి అయిపోతారు. మీరు ఇక్కడ స్మృతి ద్వారా అలౌకిక అనుభూతిని చేసుకోవడానికి బదులు మీ బలహీనతల కారణంగా ప్రాప్తికి బదులు నిందలు వేస్తున్నారు. బలహీనం అయ్యి నిందించినా, స్నేహంతో నిందించినా, మీ భక్తులు కూడా మిమ్మల్ని నిందలు వేస్తూ ఉంటారు. నిందలు గురించి అయితే అందరికీ మంచిగా తెలుసు కనుక చెప్పడం లేదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (19-10-81) గొప్పగొప్ప శాస్త్రాల యొక్క అథారిటీ ఉన్నవారు, ధర్మం యొక్క అథారిటీ ఉన్నవారు, విజ్ఞానం యొక్క అథారిటీ ఉన్నవారు, రాజ్యం యొక్క అథారిటీ ఉన్నవారు, పెద్దపెద్ద వినాశీ బిరుదులు పొందినవారు కూడా బాబాను తెలుసుకోలేదు. కానీ సాధారణాత్మలైన మీరందరూ బాబాను తెలుసుకున్నారు కాబట్టి మీరు విశేషాత్మలు.

**శివపరమాత్మ మహావాక్యం:-**(01-11-81) ఏదైనా అసంభవ కార్యం అయినా లేక నిరాశ విషయం అయినా భగవంతుని పేరుతో చేస్తే ఆ పని అయిపోతుంది అని చెబుతారు. దీని ద్వారా ఏమి రుజువు అవుతుంది? అసంభవం నుండి సంభవం! నిరాశ వున్న పనిలో బాబా వచ్చి ఆశను నింపుతారు. అందువలనే ఇప్పటి వరకు ఆ మహిమ జరుగుతూ ఉంది. కానీ మీరు భగవంతుని సేవాదారులు. కేవలం భగవంతుని పేరుని వాడేవారు కాదు. భగవంతునికి సహయోగిగా అయ్యి శ్రేష్ఠకార్యం చేసేవారు. ఇటువంటి ఈశ్వరీయ సేవాదారులైన పిల్లల యొక్క ప్రతీకార్యంలో సఫలత ఇమిడే ఉంది. అసంభవం అనే విషయమే లేదు. అన్నీ సంభవమే మరియు సహజమే! భగవంతుని సేవాదారులైన మీకు విశ్వపరివర్తనా కార్యం కష్టం అనిపిస్తుందా? జరిగే ఉంది అని అనుభవం అవుతుందా? సదా ఇదే అనుభవం చేసుకుంటున్నారు - ఇది అనేకసార్లు చేసే ఉన్నాము, క్రొత్తవిషయం ఏమీ లేదు. అవుతుందా అవ్వదా? ఎలా అవుతుంది? అనే ప్రశ్నలు రావడంలేదు కదా. ఎందుకంటే బాబా మీకు

సహయోగిగా ఉన్నారు. ఇప్పటివరకు భగవంతుని పేరుమీదే పని జరిగిపోతుందంటే భగవంతుని తోడుతో చేసే పిల్లల యొక్క ప్రతీ కార్యంలో సఫలత ఇమిడే ఉంటుంది. అందువలన బాప్‌దాదా సదా పిల్లలను సఫలతామూర్తులు అని అంటారు. సఫలతా సితారలు, మీ యొక్క సఫలత ద్వారా విశ్వానికి వెలుగునివ్వాలి. కనుక మిమ్మల్ని మీరు సఫలతామూర్తిగా అనుభవం చేసుకుంటున్నారా? ఒకవేళ నడుస్తూ నడుస్తూ ఎప్పుడైనా అసఫలత లేదా కష్టం అనుభవం అవుతుందంటే దానికి కారణం కేవలం మీరు సేవాదారిగానే అవుతున్నారు కానీ భగవంతుని సేవాదారిగా అవ్వడంలేదు. భగవంతుడిని సేవ నుండి వేరు చేసేస్తున్నారు. అందువలన ఒంటరిగా చేస్తున్న కారణంగా సహజం కష్టం అవుతుంది. సఫలత దూరంగా అనిపిస్తుంది. కానీ మీ పేరే భగవంతుని సేవాదారులు. కంబైండ్‌ని వేరు చేయకండి కానీ వేరు చేసేస్తున్నారు. సదా ఈ పేరు (భగవంతుని సేవాదారులం) స్మృతి ఉంచుకుంటే సేవలో స్వతహాగానే భగవంతుని యొక్క గారడీ నిండి ఉంటుంది. సేవాక్షేత్రంలోనైనా, స్వయంపట్లనైనా, సేవలోనైనా రకరకాల విఘ్నాలు వస్తున్నాయంటే దీనికి కూడా కారణం స్వయాన్ని కేవలం సేవాదారిగా భావిస్తున్నారు కానీ ఈశ్వరీయ సేవాదారులం అని భావించటం లేదు. కేవలం సేవ కాదు, భగవంతుని యొక్క సేవ. ఈ స్మృతి వలన స్మృతి మరియు సేవ స్వతహాగానే కంబైండ్‌గా ఉంటాయి. స్మృతి మరియు సేవ సమానంగా ఉంటాయి. ఎక్కడ సమానత ఉంటుందో అక్కడ స్వయం ఆనంద స్వరూపంగా ఉంటారు మరియు ఇతరుల పట్ల స్వతహాగా దయాదృష్టి ఉంటుంది. వీరిపైన దయ చూపించాలి అని ఆలోచించవలసిన అవసరం కూడా ఉండదు.

**శివపరమాత్మ మహావాక్యం:-**(23-11-81) డబల్ పాత్రదారుల యొక్క ఒక విశేషత శివబాబా వర్ణన చేస్తున్నారు. కొంతమంది పిల్లలు ఎంత అనాసక్తంగా ఉంటున్నారంటే ధనం సంపాదించుకుంటున్నారు. వారి యొక్క ఆ సంపాదన ద్వారా సుఖ సాధనాలను ఎంతగా కావాలంటే అంతగా సమకూర్చుకోవచ్చు కానీ సాదారణంగా తింటున్నారు, సాధారణంగా నడుస్తున్నారు మరియు సాధారణంగా ఉంటున్నారు. మొదట అలౌకిక సేవ కొరకు విశేషంగా ధనం తీస్తారు. ఇటువంటి వారు లౌకిక కార్యం చేస్తారు, లౌకిక కుటుంబ సంబంధాలు, సంప్రదింపులు నిలుపుకుంటారు, విశాలబుద్ధి కలిగి ఉంటారు కనుక వారిని కూడా కోపగించుకోనివ్వరు. కానీ ఈశ్వరీయ సంపాదన యొక్క రహస్యాన్ని తెలుసుకుని రహస్యయుక్తంగా అయ్యి సేవ కోసం ధనం తీస్తారు. ఈ విశేషతలో గోపికలు (అక్కయ్యలు) కూడా తక్కువ కాదు. ఈవిధమైన గుప్త గోపికలు కూడా ఉన్నారు. లౌకికంలో ఆఫ్ పార్టనర్ అంటారు. కానీ బాబాతో వ్యాపారం చేయడంలో ఫుల్ పార్టనర్ అవుతున్నారు. ఇటువంటి సత్యమైన మనస్సు కలిగిన విశాల హృదయులైన గోపికలు కూడా ఉన్నారు. పాండవులు (అన్నయ్యలు) కూడా ఉన్నారు. చెప్పాను కదా - ఈరోజు ఇటువంటి పిల్లల యొక్క పేర్లు లెక్క పెడుతున్నాను. అలాగే ఎకానమీ మరియు ఏక్‌నామీ పిల్లల యొక్క మాలను కూడా చూసారు. తమ సర్వ ఖజానాలు సమయం, శక్తులు మరియు స్థూల ధనం లౌకికంలో పొదుపు చేసి అలౌకిక కార్యంలో ఏవిధంగా ఉపయోగిస్తున్నారు అని. తమ యొక్క విశ్రాంతి సమయాన్ని కూడా తమకోసం ఉపయోగించుకోవడం లేదు. ధన సంపాదన ఉన్నప్పటికీ కూడా 75 శాతం అలౌకిక కార్యంలో ఉపయోగిస్తున్నారు. నిమిత్తమాత్రంగా లౌకిక కార్యాన్ని నిలుపుకుంటున్నారు. ఈవిధమైన త్యాగవంతులైన పిల్లలు సదా అవినాశీ భాగ్యవంతులుగా అవుతారు. ఈవిధమైన యుక్తీయుక్త పాత్రను అభినయించేవారు ఎక్కువ సంఖ్యలో లేరు, వ్రేళ్ళతో లెక్క పెట్టగలిగేటంత మంది ఉన్నారు. అయినప్పటికీ డబల్ పాత్రను అభినయించే విశేష ఆత్మల యొక్క మహిమ తప్పకుండా వర్ణన చేయబడుతుంది. గుప్తదానమే మహా దానము. గుప్త మహాదాని యొక్క విశేషత - త్యాగాన్ని కూడా త్యాగం చేస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (10-01-82) అల్పకాలిక ప్రాప్తినిచ్చే నామదారీ ఆత్మలు కూడా చాలా రచన చేస్తారు. ప్రేమ కూడా ఇస్తారు, కానీ పాలన ఇవ్వలేరు. అందువలన వారు వారికి శిష్యులుగా అవుతారు. కానీ పాలన ఇచ్చి పెద్దవారిగా చేసి బాబాతో కలపలేరు. అంటే పాలన ద్వారా వారిని అధికారి ఆత్మలుగా లేదా యోగ్య ఆత్మలుగా చేయలేరు. అందువలన శిష్యులుగానే ఉండిపోతారు. కానీ పిల్లలుగా కాలేరు. బాబా యొక్క వారసత్వానికి అధికారి అవ్వరు. అదేవిధంగా బ్రాహ్మణాత్మలైన మీరు కూడా చాలా తొందరగా రచన రచిస్తున్నారు. అంటే

నిమిత్తంగా అవుతున్నారు కానీ ప్రేమ మరియు పాలన ద్వారా ఆ ఆత్మలను అవినాశీ వారసత్వానికి అధికారిగా చేయండలో చాలా తక్కువమంది యోగ్య ఆత్మలుగా అవుతున్నారు. ఏవిధంగానైతే లౌకిక జీవితంలో తల్లి శక్తిశాలీ పాలన ద్వారా పిల్లలను శక్తిశాలీగా చేస్తుంది. దాని ద్వారా వారు ఏ సమస్యనైనా ఎదుర్కోగలరు. వారు సదా ఆరోగ్యవంతంగా ఉండాలి, ధనవంతంగా ఉండాలి అనుకుంటారు. అదేవిధంగా శ్రేష్ఠాత్మలైన మీరు కూడా ఒకరు లేదా ఇద్దరికి మాతగా కాదు జగన్మాత అయ్యి, బేహద్ మాత అయ్యి మనస్సు ద్వారా ఆ ఆత్మలను ఎంత శక్తిశాలిగా చేయాలంటే ఆ ఆత్మలు సదా స్వయాన్ని విఘ్నవినాశకులుగా, శక్తి సంపన్నంగా, ఆరోగ్యంగా మరియు ధనవంతంగా అనుభవం చేసుకోవాలి. ఇప్పుడు ఈవిధమైన పాలన అవసరం. ఈవిధమైన పాలన ఇచ్చేవారు చాలా తక్కువమంది ఉన్నారు. పరివారం అంటే అర్థం - ప్రేమ మరియు పాలన యొక్క అనుభూతి చేయించడం. ఈ పాలన కొరకు దాహంగా ఉన్నారు. లౌకికంలో కూడా పిల్లలకు తండ్రి పరిచయాన్ని తల్లే ఇస్తుంది, తల్లియే పిల్లలను తండ్రితో కలుపుతుంది. అదేవిధంగా ఆత్మలను మీ వరకు ఉంచుకోకూడదు బాబాతో సంబంధం జోడించే విధంగా వారిని యోగ్యంగా చేయాలి. కేవలం అమ్మ అమ్మ అనే చిన్న పిల్లలుగా చేయకూడదు. కానీ బాబా! బాబా! అని నేర్పించాలి. వారసత్వానికి అధికారిగా చేయాలి. సేవ యొక్క కర్మబంధనలోకి కూడా రాకూడదు. మా స్థానం, మా సేవ, మా విద్యార్థులు, మా సహయోగీ ఆత్మలు ఇలా భావించడం కూడా సేవ యొక్క కర్మబంధన. ఈ కర్మబంధన నుండి కర్మాతీతంగా అవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (11-04-82) ఒకే బలం, ఒకే నమ్మకం అంటే సదా నిశ్చయం ఉంటుంది - సాకార మురళీ ఏదైతే ఉందో అదే మురళి. మధువనం నుండి ఏదైతే శ్రీమతం లభిస్తుందో అదే శ్రీమతం. బాబా మధువనంలో తప్ప ఇంకెక్కడా కలుసుకోరు. సదా ఒకే బాబా యొక్క నిశ్చయం ఉండాలి. మధువనం ద్వారా ఏదైతే చదువు చదివించబడుతుందో అదే చదువు. ఇక వేరే చదువేమీ లేదు. ఒకవేళ భోగ్ వంటి సమయాలలో సందేశీల ద్వారా బాబా పాత్ర నడుస్తుంది అంటే అది పూర్తిగా తప్పు. ఇది కూడా మాయ. దీనిని కూడా ఒకే బలం, ఒకే నమ్మకం అనరు. మధువనం నుండి ఏదైతే మురళీ వస్తుందో దానిపై ధ్యాస ఉంచండి. లేకపోతే వేరే మార్గంలోకి వెళ్ళిపోతారు. మధువనంలోనే బాబా యొక్క మురళి నడుస్తుంది. మధువనంలోనే బాబా వస్తారు. అందువలన ప్రతీ ఒక్క పిల్లవాడు జాగ్రత్తగా ఉండాలి, లేకపోతే మాయ మోసం చేసేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-04-82) బ్రహ్మాకుమారీ కుమారులుగా అవ్వడమే విశేషం. ఈ విశేషత కారణంగా విశేషాత్మల యొక్క జాబితాలోకి వచ్చారు. అందువలనే బ్రహ్మాకుమారీ కుమారులుగా అవ్వడం అంటే బ్రహ్మాలోకం యొక్క, బ్రాహ్మణ ప్రపంచం యొక్క బ్రాహ్మణపరివారంగా అవ్వడం. ఒకవేళ బ్రహ్మాకుమారీ కుమారులై, ఏదైనా సాధారణ నడవడిక లేదా పాత నడవడిక నడిస్తే అది కేవలం మీ ఒక్కరికే నష్టాన్ని తీసుకురాదు, ఎందుకంటే మీరు ఒంటరి బ్రహ్మాకుమారీ కుమారులు కాదు, బ్రాహ్మణ కులదీపాలు. కనుక అటువంటి నడవడిక వలన స్వయానికి నష్టం వస్తుంది. దానితో పాటు కులానికి చెడుపేరు తీసుకువచ్చిన బరువు కూడా ఆత్మపై పడుతుంది. బ్రాహ్మణ కులం యొక్క గౌరవం కాపాడటం అనేది బ్రాహ్మణుల కర్తవ్యం. లౌకిక మర్యాదలపై ఎంత ధ్యాస పెడతారు, అక్కడక్కడ లౌకిక మర్యాదలు పదమాపతి అవ్వడం నుండి కూడా వంచితం చేస్తాయి. స్వయం అనుభవం చేసుకుంటారు మరియు చెబుతారు కూడా. అంటారు కానీ లౌకిక మర్యాదలను నిలుపుకోవాలి కదా అంటారు. ఆ లోక మర్యాదలు అనేక జన్మల యొక్క ప్రాప్తి నుండి వంచితం చేస్తాయి. వర్తమాన వజ్ర సమాన జీవితాన్ని కూడా గుడ్డి గవ్వ సమానంగా వ్యర్థం చేస్తాయని తెలిసినప్పటికి కూడా ఆ లోక మర్యాదలను నిలుపుకోవడంలో చాలా మంచిగా ధ్యాస పెడుతున్నారు, సమయం ఉపయోగిస్తున్నారు, శక్తిని కూడా ఉపయోగిస్తున్నారు. దాని ద్వారా అల్పకాలిక ఆత్మలను సంతోషం చేసారు కానీ సర్వజ్ఞుడైన బాబా యొక్క ఆజ్ఞను ఉల్లంఘన చేసారు కదా! కనుక మీరు పొందినదేమిటి? పోగొట్టుకున్నదేమిటి? ఈ లోకం ఇప్పుడు సమాప్తి కానున్నది. నలువైపుల అగ్ని యొక్క పుల్లలు పెట్టబడి ఉన్నాయి. పుల్లలు అంటే తయారీలు. ఈ పుల్లలను తీసేసి అగ్నిని ఆర్పేద్దాం అని ఎంత ప్రయత్నం చేసినా, ఎంత ఆలోచించినా కానీ ఇంకా పుల్లలు ఎక్కువ

అయిపోతున్నాయి. కొంతమంది పిల్లలు చాలా తెలివైన పిల్లలుగా ఉన్నారు. తమ పాత లౌకిక మర్యాదలలో కూడా ఉంటున్నారు మరియు బ్రాహ్మణ లోకంలో కూడా శ్రేష్ఠంగా అవ్వాలనుకుంటున్నారు. బాప్‌దాదా చెబుతున్నారు - మంచిదే, లౌకిక లోక మర్యాదలను కూడా నిలుపుకోండి, దానికి నిషేధం ఏమీ లేదు కానీ బ్రాహ్మణ కులం యొక్క ధర్మం మరియు కర్మని వదిలేసి, ఆ మర్యాదలను నిలుపుకోవటం అనేది తప్పు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (21-12-82) శ్రేష్ఠ ఆత్మలకు ప్రతీ సెకను, ప్రతీ సంకల్పంలో క్రొత్తదనం ఉండాలి. అప్పుడే రాబోయేటటువంటి క్రొత్త ప్రపంచం యొక్క క్రొత్త మెరుపు విశ్వ ఆత్మలకు స్వప్నంలోనైనా లేదా సాక్షాత్కార రూపంలోనైనా కనిపిస్తుంది. ఇప్పటివరకు విశ్వలోని ఆత్మలు వినాశనం తర్వాత ఏమౌతుంది? క్రొత్త ప్రపంచం ఎలా ఉంటుందో తెలుసుకోవాలి అని కోరికతో ఉన్నారు. ఏవిధంగానైతే స్థాపనయొక్క ఆదిలో స్వప్నాలు మరియు సాక్షాత్కారాలు యొక్కలీల విశేషంగా ఉండేదో, అదేవిధంగా అంతిమంలో కూడా అదే విచిత్ర లీల బాబాను ప్రత్యక్షం చేయడానికి నిమిత్తమౌతుంది. నలువైపుల నుండి ఇదే ఇదే అనే ధ్వని వస్తుంది. ఈ ధ్వని అనేకుల భాగ్యాన్ని శ్రేష్ఠంగా తయారుచేయడానికి నిమిత్తమౌతుంది. ఒక దీపంతో అనేక దీపాలు వెలుగుతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** ఇక్కడ సాకార వతనంలో మీరు కొద్దికొద్దిగా లేక చాలా చలిస్తున్నా అక్కడ వతనంలో బాబాకి ఎవరో చలిస్తున్నారు అని అనుభవం అయిపోతుంది. బాప్‌దాదా దగ్గర ప్రతి పిల్లవాని యొక్క టి.వి ఉంది. బాప్‌దాదా అప్పుడప్పుడు అకస్మాత్తుగా ప్రతీ బిడ్డ యొక్క టి.వి. చూస్తారు. బటన్ నొక్కితే చాలా రమణీయ దృశ్యాలు కనిపిస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-97) ఎవరు మీ సంబంధంలోకి వచ్చినా వారు మిమ్మల్ని చూసి మిమ్మల్ని మర్చిపోవాలి, బాబాయే కనిపించాలి. అప్పుడే సమయం యొక్క సమాప్తి అవుతుంది. అందరి మనస్సు నుండి ఇదే మాట రావాలి. మా బాబా వచ్చారు. మా తండ్రి వచ్చారు. బ్రహ్మకుమారీల తండ్రి కాదు - మా బాబా! యోగబలం ద్వారా తమతమ అనేక జన్మల పాపాలు తొలగించుకోలేకపోయినా కానీ కేవలం బాబా వచ్చారు, ఇంతవరకు తెలుసుకున్నారు. గ్రహించారు కనుక వారసత్వానికి అధికారిగా అయిపోతారు. ఎలాగైతే బేహద్ వారసత్వం ఇవ్వాలనే సంకల్పం ఉంది. మరియు నిశ్చితం కూడా అయిపోయింది. అదేవిధంగా మీ అందరి మనస్సులో మన సోదరీ సోదరులందరు బేహద్ వారసత్వానికి అధికారులు అవ్వాలనే శుభభావన శుభకామన ఉత్పన్నం అవుతుందా?

**శివపరమాత్మ మహావాక్యం:-** (13-11-97) బాప్‌దాదా హృదయం యొక్క స్క్రీన్ చాలా పెద్దది. ఇప్పటివరకు సైన్స్‌వారు కూడా ఇలాంటిది కనిపెట్టలేదు. అందువలనే మీరు దూరంగా కూర్చోలేదు, బాప్‌దాదా హృదయంలో కూర్చున్నారు. ఇలా భావిస్తున్నారా? కుర్చీపై కూర్చున్నారా? తివాచీపై కూర్చున్నారా? లేక బాబా హృదయంలో కూర్చున్నారా? మీరు దాతగా అయితే మీ యొక్క ఉన్నత కుటుంబీకులు మరియు ఉన్నత ప్రజలు చాలా త్వరగా వచ్చేస్తారు. వారు ఎదురుచూస్తున్నారు. మీరు కేవలం దాత అవ్వండి. దీనిలోనే ఆలస్యం ఉంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (28-11-97) ఎవరైనా మిమ్మల్ని నిందించినా, అలజడి చేసినా, ఎదుర్కున్నా మీరు సహించారు అంటే మీ కోసం మీ రాజధాని తయారైపోతుంది. మీకు నష్టం ఏమిటి? లాభమే కదా! చూడటంలో చాలా పెద్దగా అనిపిస్తుంది. కానీ ఎంత పెద్ద విషయం అయినా మీరు సహించారు, ఇముడ్చుకున్నారు అంటే మీకు స్టాంప్ పడిపోయింది, మీ రాజధాని తయారైపోయింది. నష్టం జరిగినట్లా లేక లాభం జరిగినట్లా?

**శివపరమాత్మ మహావాక్యం:-** (14-12-97) ఒకే బలం, ఒకే నమ్మకం, ఏది ఏమైనా నేను తయారవ్వవలసిందే! ఈ సంకల్పం రూపీ పాదం కదలకూడదు, గట్టిగా ఉండాలి. అనేకరకాల విషయాలు వస్తాయి కానీ విమానంలో వెళుతున్నప్పుడు మేఘాలు క్రిందే ఉండిపోతాయి, మీరు పైకి ఎగిరిపోతారు. మేఘాలు ఒక మనోరంజన దృశ్యంగా అనిపిస్తాయి. అలాగే ఎన్ని కారుమేఘాల వంటి పరిస్థితులు వచ్చినా దానిలో ఏ సమస్యకు అయినా సమాధానం కనిపించకపోవచ్చు. కానీ ఈ మేఘాలు వచ్చింది వెళ్ళిపోవడానికే అనే దృఢనిశ్చయం ఉండాలి. ఈ మేఘాలు తొలగిపోయేవే కానీ ఉండిపోయేవి కాదు. ఇలా ఎగిరేకళ యొక్క స్థితిలో స్థితులవ్వండి. ఎంత లోతైన కారుమేఘాలు వచ్చినా మీ దృఢతా బలంతో విజయం పొందండి. ఇది ఎలా అవుతుంది అని భయపడకండి. మంచే జరుగుతుంది.

ఎందుకంటే బాప్‌దాదాకు తెలుసు, సమయం ఎంతగా సమీపంగా వస్తుందో అంతగా క్రొత్త క్రొత్త విషయాలు, సంస్కారాలు మన కర్మలఖాతాను పూర్తి చేయడానికి కారుమేఘాల రూపంలో వస్తాయి. ఇక్కడే అన్నీ పూర్తి అవ్వాలి. కొంతమంది పిల్లలు అడుగుతున్నారు - రోజురోజుకి ఇలాంటి విషయాలు ఎందుకు పెరిగిపోతున్నాయి? ఏ పిల్లలకైతే ధర్మరాజుపురి దాటవలసిన అవసరం ఉండదో వారు సంగమయుగంలోనే అంతిమసమయంలో స్వభావ సంస్కారాల రూపంలో ఇక్కడే కర్మలఖాతా పూర్తి చేసుకుంటారు. ఇక ధర్మరాజుపురికి వెళ్ళవలసిన అవసరం ఉండదు. మీ ఎదురుగా యమదూతలు రారు. ఈ విషయాలే యమదూతలు. ఇవి ఇక్కడే సమాప్తి అవ్వాలి. అందువలన జబ్బు బయటకు వస్తుందంటే సమాప్తి అవుతున్నదానికి గుర్తు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-12-97) మీ దగ్గర ఏవైతే ఉన్నాయో వాటిని సఫలం చేసుకోండి. అవి బాప్‌దాదాకి అవసరం లేదు కానీ, మీ కోసం మీరు జమా చేసుకోండి. బాప్‌దాదా అయితే దాత. సఫలం చేసుకోవడం అంటే మీ కోసం జమా చేసుకోవడం. ఎందుకంటే బాప్‌దాదా సమయప్రమాణంగా ప్రతీ పిల్లవాని యొక్క జమాఖాతా చూసారు. ప్రతీ ఒక్కరి జమాఖాతా బాబా దగ్గర ఉంది. ఆ జమాఖాతాలో ఏమి చూసారు? కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు - మేము చాలా జమచేసుకున్నాము. అది జమ చేసుకున్నాము,ఇది జమ చేసుకున్నాము అని చాలా వర్ణన చేస్తున్నారు. కానీ బాబా యొక్క ఖాతాలో ఎంత భావిస్తున్నారో, ఎంత చెబుతున్నారో దానికంటే తక్కువ జమ అవుతుంది. ఎందుకు? మొదటి పాఠం - నేను మరియు నాది. నేను చేసాను, ఇది నా సేవ, ఇది నా కార్యం... ఇలా జమా చేసుకునే సమయంలో చాలా జమ చేసుకుంటున్నాము అని భావిస్తున్నారు. కానీ స్వతహాగా అది జమాఖాతా నుండి తొలగి వ్యర్థఖాతాలో జమా అయిపోతుంది. ఇది స్వతహాగా పనిచేసే సూక్ష్మ యంత్రం. బాబా చేయించారు, బాబా సేవ, నా సేవ కాదు. నేను చేసాను అని కాదు, నేను ఇది చేసాను, నేను ఇది చేస్తాను, ఇలా నేను, నేను అని వర్ణన చేయకండి. బాబా! బాబా! అంటే కోటిరెట్లు జమా అవుతుంది. నేను-నాది అంటే అది వ్యర్థఖాతాలోకి వెళ్ళిపోతుంది. ఈ సూక్ష్మ యంత్రం చాలా వేగంగా పనిచేస్తుంది. మీకు తెలియదు కూడా. దీని యొక్క పరిశీలన కూడా సత్యమైన మనస్సుతో చేసుకోవాలి. నేను అనే భావానికి అతీతమై, చేయించేవారు చేయిస్తున్నారు. ఆదిరత్నాలకు ఆదిలో సేవలోకి వచ్చినప్పుడు ఏ భావం ఉండేది? ఏ మాట వచ్చేది? నాది అనేది ఉండేదా? బాబా! అన్నారు, అప్పుడే వారసులుగా అయ్యారు. ఆది సేవలో ఆది అయిన వారు బాబా అన్నదానికి ఉదాహరణ.

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-01-98) ఆఫీసుకు వెళ్తున్నా, వ్యాపారం చేస్తున్నా, ఆ వ్యాపారానికి మీరు నిమిత్తులు. యజమాని బాబా! ఆఫీసుకు వెళ్ళినా, మీ డైరెక్టర్, బాస్, బాప్‌దాదా! మీరు కేవలం నిమిత్తం. నేను కేవలం బాబా డైరెక్షన్ ప్రకారం పనిచేస్తున్నాను అనే స్మృతి ఉండాలి. ఎప్పుడైనా ఉదాశీనంగా అయితే, బాబా ఫ్రెండ్ (స్నేహి) అయ్యి సంతోషం చేస్తారు. స్నేహితునిగా కూడా అవుతున్నారు. ఎప్పుడైనా ఏడుస్తుంటే ప్రేమతో కనీళ్ళు తుడవడానికి వస్తారు మరియు మీ కన్నీళ్ళను ముత్యాలుగా మనస్సు అనే డబ్బాలో నింపుకుంటున్నారు. అప్పుడప్పుడు తుంటరిగా అలుగుతున్నారు. చాలా మధురంగా అలుగుతున్నారు, అలిగినవారిని బాబా మరలా మాట్లాడిస్తున్నారు. ఏమిలేదు, ముందుకు వెళ్ళండి, జరిగిపోయిందేదో జరిగిపోయింది, మర్చిపోండి అని చెబుతున్నారు. కనుక మన దినచర్య ఎవరితో ఉంది? బాప్‌దాదాతో ఉంది.

**శివపరమాత్మ మహావాక్యం:-**(31-01-98) ఒక నెల స్వ-ఉన్నతి, సర్వఖజానాలను జమ చేసుకునే అభ్యాసం కోసం భట్టీ పెట్టుకోండి. ఒకనెల స్వ-ఉన్నతి కోసం కేటాయించుకోవడం చాలా అవసరం. దీనిలో కొంచెం నవీనత ఉండాలి. ఇప్పటివరకు జరిగిన బట్టీలు చాలా మంచిగా జరిగాయి కానీ ఏదో కొత్తదనం తీసుకురావాలి. కొంచెం సమయం అంతర్ముఖత యొక్క మౌనం, మనస్సు యొక్క మౌనం ఉండాలి. నోటి యొక్క మౌనం అయితే ప్రపంచంవారు కూడా పెట్టుకుంటున్నారు కానీ మనస్సు యొక్క మౌనం ఉండాలి. ఎలాగైతే ట్రాఫిక్ కంట్రోల్ సమయంలో వ్యర్థాన్ని కంట్రోల్ చేసుకుంటున్నారు కదా అదేవిధంగా మధ్యలో ఒకరోజు మనస్సు యొక్క ట్రాఫిక్ కంట్రోల్ చేయండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (13-03-98) ప్రెసిడెంట్ అయినా, ముఖ్యమంత్రి అయినా కానీ పూజ్యులుగా అవ్వడం లేదు. పూజ్యులుగా అయ్యే మీ ముందు వారు పూజారీ అయ్యి నమస్కారం చేస్తున్నారు, పూజ చేస్తున్నారు. మీరు ఇప్పుడు కూడా స్వరాజ్యాధికారి అవుతున్నారు మరియు భవిష్యత్తులో కూడా రాజులకు రాజు అవుతున్నారు. ఇంత ఉన్నతమైన పదవి పొందుతున్నారు. వెనువెంట మొత్తం విశ్వంలో ధనవంతంగా అవుతున్నారు. పరమాత్మకు ప్రియంగా అయినవారు విశ్వానికి ప్రియంగా అవుతారు. కేవలం భవిష్య ప్రాప్తియే కాదు, వర్తమాన ప్రాప్తి కూడా లభిస్తుంది. ఒక సెకనులో అనుభవం కూడా చేసుకున్నారు మరియు ఇంకా చేసుకుని చూడండి. ఏ విషయం వచ్చినా, 'నీది' అనండి, అంగీకరించండి మరియు 'నీది' అని భావించి చేయండి. అప్పుడు బరువు తేలిక అవుతుందో లేదో చూడండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-03-98) అవసర సమయంలో ఎవరైతే సహయోగీ అవుతారో వారి 8 అణాలు 8 కోట్లుగా జమ అవుతాయి. బాప్‌దాదాకి జ్ఞాపకం ఉంది - ఆదిలో కొందరు మాతలు స్వయం బంధనాలలో ఉంటూ కూడా ఒక గిన్నెలో పంచదార, ఒక గిన్నెలో నెయ్యి, ఇలా గిన్నె గిన్నె తెచ్చేవారు. ఆలోచించండి, ఎంత సత్యమైన మనస్సుతో ఉండేవారో! వారి ఇంటి ఖర్చుతో బాప్‌దాదా సెంటర్ నడిపించేవారు. తమ వ్యక్తిగత ఖర్చులు తగ్గించుకుని, వారి ఖాతా నుండి ధనం తీసి సేవాకేంద్రాలు స్థాపన చేశారు, అటువంటి వారికి ఎంత భాగ్యం. ఆ సమయంలో సహయోగీ అయిన ఈ ఆత్మలకు బాప్‌దాదా కూడా నమస్తే చేస్తున్నారు. వీరి అనుభవం చాలా మంచిది. భాగవతం అంతా వీరి స్మృతిచిహ్నమే.

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-03-99) ఒకరోజులోనైనా మనస్సుతో తండ్రి అని అంగీకరిస్తే వారసత్వానికి అధికారిగా అయిపోతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-12-99) నేను ఏవిధంగానైనా సరే పరంధామం తీసుకువెళతాను, కొట్టి అయినా సరే, ప్రేమతో అయినా సరే తీసుకువెళ్ళవలసిందే! అజ్ఞానులను కొట్టడం ద్వారా, పిల్లలైన మిమ్మల్ని ప్రేమతో తీసుకువెళతాను. అదేవిధంగా బాప్‌దాదా ఇప్పుడు చెబుతున్నారు - మహానాత్మలైన మిమ్మల్ని ఏవిధంగానైనా సరే ప్రపంచం ముందు ప్రత్యక్షం చేస్తాను.

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-12-2000) ఈ దేవత ఎవరు? వీరు మాకు ఒక సెకను శాంతి యొక్క అనుభవం చేయించారు, సుఖం యొక్క అనుభవం చేయించారు, ఈవిధమైన అనుభవాల ద్వారానే సాక్షాత్కారాలు ప్రారంభం అవుతాయి. ఇది ఇతరులకు కూడా పాఠం చదివించండి. ప్రతీ విషయంలో బాబా! బాబా! బాబా! అని రావాలి. నేను అనేది తీసుకురాకండి. అప్పుడు సాక్షాత్కారాలు ప్రారంభం అవుతాయి. నాది అనే భావన రావటం వలన ప్రజలు బ్రహ్మకుమారీల యొక్క మహిమ చేస్తున్నారు. బాబా యొక్క మహిమ తక్కువ చేస్తున్నారు. (పేరే బ్రహ్మకుమారీ కదా!)

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-2001) యధార్థ స్మృతికి రుజువు - సమర్థ స్వరూపం అనుభవం అవుతుంది. అంతిమ మహాదేవ్, తపస్వీదేవ్, అశరీరి స్థితి కలిగిన దేవ ఆత్మకు ఫరిస్తా ఆత్మకు స్మృతిచిహ్నంలో సర్పాలను కంఠహారంగా చూపించారు. ఎప్పుడైతే ఈ మాల ధరిస్తారో అప్పుడే బాబా యొక్క మాలలో మంచి నెంబరులో సమీప మణిగా అవుతారు. విజయీమాలలో మణిగా అవుతారు. సమయాన్ని అనుసరించి, విశేషంగా సహనశక్తి మరియు పరిస్థితులను ఎదుర్కునేశక్తి కర్మలో చాలా అవసరం. కేవలం మనస్సు మరియు వాణి వరకే కాదు కర్మలో అవసరం.

**శివపరమాత్మ మహావాక్యం:-** (04-11-2001) హాలు నిండిపోయింది, క్రింద కూర్చున్నారు. క్రింద కూర్చున్నా కానీ బాప్‌దాదా ఎదురుగా ఉన్నారు. మధువనంలో బాప్‌దాదా వచ్చారు అని దేశ విదేశాలలో పిల్లలందరూ ఇదే స్మృతిలో ఉన్నారు. తమ తమ దూరదేశీ దృష్టి అనే దుర్భిణీ ద్వారా చూస్తున్నారు. వారు కూడా బాప్‌దాదా ఎదురుగా వస్తున్నారు. అటువంటి వారు దూరంగా ఉన్నా కానీ మనస్సుతో మధువనంలో ఉన్నారు. సాకారలోకం యొక్క స్థూలసాధనాలైతే అలజడి అవ్వచ్చు. కానీ ఈ ఆధ్యాత్మిక దూరదృష్టి, దూరదేశీ దృష్టి ఎప్పుడూ పాడవ్వదు.

ఈవిధంగా నలువైపుల ఉన్న సేవాకేంద్రాలలో పిల్లలందరు బాప్‌దాదాకి ఎదురుగా కనిపిస్తున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-11-2001) పిల్లలందరి ఖాతా మొత్తం కల్పానికి ఎంతగా జమ అవ్వాలి అంటే అర్ధకల్పం రాజ్యం చేయాలి మరియు అర్ధకల్పం పూజ్యులుగా అవ్వాలి. పూజ్యులుగా అయ్యే ఖాతా మరియు రాజ్యాధికారిగా అయ్యే ఖాతా రెండూ జమ అవ్వాలి. ఏ ఒక్కరి ఖాతా తక్కువ అవ్వకూడదు. అందరు నిండుగా అవ్వాలి. సంపన్నంగా, సంపూర్ణంగా అవ్వాలి. మంచిది. ఈనాటి విజ్ఞాన సాధనాల ద్వారా దూరదూరాలలోని పిల్లలందరు కూడా మురళి వింటున్నారు, చూస్తున్నారు. ( ఈరోజు బాప్‌దాదా యొక్క మురళీ భారతదేశంలోని వారు టి.వి ద్వారా, విదేశాల వారు ఇంటర్‌నెట్ ద్వారా వింటున్నారు లేదా చూస్తున్నారు) ఆ పిల్లలందరినీ కూడా బాప్‌దాదా చూస్తున్నారు. మంచిది. పిల్లలందరికీ బాప్‌దాదా మిలనమేళా యొక్క శుభాకాంక్షలు. కొందరు ఉత్తరాల ద్వారా, కొందరు గ్రీటింగ్ కార్డుల ద్వారా, కొందరు సన్ముఖంగా మిలనమేళా జరుపుకుంటున్నారు. తమ తమ స్థానాలలో ఉంటూ కూడా మిలనమేళా జరుపుకుంటున్నారు. నలువైపుల ఉన్న ఒక్కొక్క బిడ్డ బాప్‌దాదాకి అతి ప్రియం. ఒక్కొక్కరిని చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. పిల్లలు అంటున్నారు - బాబాపై మాకు లెక్కలేనంత ప్రేమ ఉంది, వర్ణన చేయలేనంత ప్రేమ ఉంది అని. బాబా కూడా అంటున్నారు. - గారాభమైన ప్రియమైన విశేషాత్మలైన, పిల్లల యొక్క ప్రేమ కూడా వర్ణించలేనిది. ఇటువంటి పిల్లలు కూడా కల్పమంతటిలో ఇంకెవరికీ లభించరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-12-2001) బాప్‌దాదా దగ్గరకు ప్రకృతి కూడా వస్తుంది - " నేను ఎవరెడీ " అని చెప్పడానికి. సమయం కూడా బ్రాహ్మణులను మాటిమాటికి చూస్తుంది - బ్రాహ్మణులు తయారేనా? అని మాటిమాటికి బ్రాహ్మణుల చుట్టూ తిరుగుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-12-2001) మీ గ్రీటింగ్ కార్డు కంటే ముందు మీ హృదయం నా దగ్గరకు చేరుకుంది అని బాప్‌దాదా అందరి యొక్క హృదయం చూసి సంతోషిస్తున్నారు. ఖర్చు అయితే అవుతుంది మరలా రేపు ఈ కార్డులన్నీ స్మృతిచిహ్న రూపంలో ఉండిపోతాయి. కానీ బాప్‌దాదా ఈ విషయానికి సంతోషం అవుతున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-2002) కొంతమంది పిల్లలు బ్రహ్మాబాబాతో ఆత్మిక సంభాషణ చేస్తూ మధురాతి మదురమైన నిందలు వేశారు - మీరు ఇంత తొందరగా ఎందుకు వెళ్ళిపోయారు? పిల్లలైన మాతో సెలవు తీసుకోకుండా (చెప్పకుండా) ఎందుకు వెళ్ళిపోయారు? అప్పుడు బ్రహ్మాబాబా చెప్పారు - నన్ను అకస్మాత్తుగా ఎందుకు పిలిచావు అని నేను కూడా శివబాబాను అడిగాను అప్పుడు శివబాబా అన్నారు - ఒకవేళ నేను నీకు సెలవు తీసుకుని రమ్మని చెబితే, నువ్వు పిల్లలను వదిలిపెడతావా? లేక పిల్లలు నిన్ను వదిలిపెడతారా? అర్జునుడైన మీ స్మృతిచిహ్నంలో ఇదే ఉంది కదా - అంతిమంలో నష్టోమోహ స్మృతి స్వరూపంగా ఉన్నట్లు. అప్పుడు బ్రహ్మాబాబా నవ్వుకుంటూ అన్నారు - ఇది చాలా అద్భుతం! వెళ్ళిపోతున్నాను అని పిల్లలకు కూడా తెలియలేదు మరియు నాకు కూడా తెలియదు. ఎదురుగా ఉన్నా కానీ, రెండువైపుల నిశ్శబ్దమే! ఎందుకంటే సమయ ప్రమాణంగా తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలుగా అయ్యే పాత్ర డ్రామాలో నిర్ణయించబడివుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-2002) ఈ సైన్సు సాధనాలు కూడా బేహద్ సేవలో కూడా మీకు చాలా సహాయం ఇస్తాయి మరియు సహజంగా సేవ చేయిస్తాయి. ఈ సైన్సు యొక్క తీవ్రతకు కూడా మీ యొక్క స్థాపన కార్యంతో సంబంధం ఉంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (28-03-2002) ఒకవేళ ఎవరైనా పిల్లలు బాప్‌దాదాను తమ మనస్సు యొక్క చార్ట్ అడిగితే బాబా చెప్పగలరు కానీ ఇప్పుడు చెప్పడం లేదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (28-03-2002) దాదీ ఏమి చేస్తున్నారు అంటే ఏదైనా విషయం వస్తే, ఇప్పుడిప్పుడే వెళ్ళి సందేశం తీసుకురమ్మంటున్నారు. ఇప్పుడు పగలు కదా, రాత్రి వెళతాను అని దాదీ (గుల్జార్ దాదీ) అంటే కాదు, ఇప్పుడే వెళ్ళాలి అంటున్నారు. చనిపోవలసి ఉంటుంది కదా! శరీరంతోనైతే చనిపోవలసి ఉంటుంది కదా! సందేశం అయినా బాప్‌దాదా ప్రవేశానికి ఆహ్వానించటం అయినా, బాప్‌దాదాని ఆహ్వానించడం అనేది పెద్ద విషయం.

కానీ సందేశం కొరకు కూడా అశరీరిగా అవ్వాలి కదా, చనిపోవాలి, అలా చనిపోవడం మధురమైనది. అయినా కానీ చనిపోవాలి కదా! అందుకని బాప్‌దాదాకి దాదీలంటే చాలా చాలా చాలా గౌరవం మరియు ప్రేమ. ప్రేమ అనే త్రాడుతో బందీగా అవ్వడం బాగా వచ్చు. మంచిది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-10-2002) భారతదేశం మరియు విదేశాలు అన్నీ ఉండే ప్రపంచపటం తీసుకుని సేవాకేంద్రాలు ఉన్న ఒక్కొక్క స్థానంలో లైట్ పెడుతూ వెళ్తే అప్పుడు మిగిలివున్న స్థానాలు కనిపిస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (17-10-2003) ఇతరులకు సుఖం ఇస్తూ-ఇస్తూ, స్నేహం ఇస్తూ-ఇస్తూ ఉంటే మీ యొక్క సంస్కారం కూడా స్నేహీగా, సుఖిగా అయిపోతుంది. ఇది కూడా సేవ. ఈ సేవ మొదట ఇంటి నుండే అనగా బ్రాహ్మణ పరివారం నుండి ప్రారంభించాలి. బాప్‌దాదా పిల్లల యొక్క ఆట చూస్తూ ఉంటారు కదా! బాప్‌దాదా ఒక సెకనులో ఎప్పుడైనా సెంటర్ యొక్క టి.వి చూస్తారు. అప్పుడప్పుడు ఒక్కో సెంటర్ యొక్క టి.వి., అప్పుడప్పుడు విదేశం యొక్క టి.వి., అప్పుడప్పుడు భారతవాసీయుల యొక్క టి.వి స్విచ్-ఆన్ చేస్తారు. పిల్లలు ఏం చేస్తున్నారన్నది తెలిసిపోతుంది. ఎందుకంటే పిల్లలంటే బాబాకి ఇష్టం.

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-11-2003) పాండవుల నషా మరియు నిశ్చయానికి ఇప్పటి వరకు కూడా మహిమ జరుగుతుంది. ఏ మహిమ జరుగుతుంది తెలుసా? పాండవులు ఐదుగురే కానీ నిశ్చయం మరియు నషాతో విజయం పొందారు అనే ఈ మహిమ ఇప్పటివరకు జరుగుతుంది. పాండవులు మరియు పాండవపతి. పాండవపతి పాండవులను ఎప్పుడూ మర్చిపోరు. పాండవులకు ఈ నషా ఉండాలి - మేము కల్పకల్పం విజయీ పాండవులం మరియు పాండవపతికి ప్రియమైనవాళ్ళం అని. స్మృతిచిహ్నంలో కూడా పాండవులకు తక్కువ పేరు లేదు. పాండవుల యొక్క బిరుదే - విజయీ పాండవులు. ఈవిధమైన పాండవులేనా! 'మేము కేవలం పాండవులం కాదు, విజయీ పాండవులం అనే నషా ఉండాలి. విజయీతిలకం మస్తకంలో అవినాశిగా పెట్టబడిఉంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-12-2003) బాప్‌దాదా దగ్గర మనస్సుని చూసే టి.వి ఉంది. స్థూలమైన టి.వి అయితే స్థూల రూపాన్ని చూపిస్తుంది. కానీ ప్రతీ ఒక్కరి మనస్సు యొక్క స్థితి ఏ సమయంలో ఎలా ఉందో చూసే యంత్రం బాప్‌దాదా దగ్గర ఉంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (05-03-2004) మొత్తం ప్రపంచం ఇప్పుడు మీ సంస్కారాల ద్వారానే తయారవుతుంది. ఇప్పటి సంస్కారాలు భవిష్య ప్రపంచాన్ని తయారుచేస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-11-2004) భాగ్యవంతమైన మీ బ్రాహ్మణ జీవితంలో అప్రాప్తి వస్తువేది లేదు. ఎవరైనా చివరిలో వచ్చినా కానీ తీవ్రంగా వెళ్ళి మొదటికి రావచ్చు. (లాస్ట్ సో ఫాస్; ఫాస్ట్ సో ఫస్ట్) బాప్‌దాదాకి జ్ఞాపకం ఉంది - ఆదిలో పిల్లలైన మీరు సేవకు వెళ్ళినప్పుడు పిల్లల ద్వారా కూడా సాక్షాత్కారాలు అయ్యేవి. కనుక ఇప్పుడు సేవ మరియు స్వరూపం రెండింటి యొక్క ధ్యాస ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (20-02-2005) మాకంటే ముందునుండి ఉన్నవారు చాలామంది ఉన్నారు అనుకోకండి. డ్రామాలో అవకాశం ఉంది. అంతిమంలో వచ్చినా తీవ్రంగా వెళ్ళి మొదటగా రావచ్చు. మీ సోదరీ సోదరులకు ఈశ్వరీయ సందేశం ఇవ్వటం అంటే వారిని ముక్తులుగా చేయడం. ఈ సేవ ద్వారా చాలా ఆశీర్వాదాలు లభిస్తాయి. ఆశీర్వాదాలు లభించడం ద్వారా అతీంద్రియ సుఖం, అంతరంగిక సంతోషం యొక్క అనుభవం అవుతుంది. ఎందువలన? ఎందుకంటే సంతోషాన్ని పంచారు కదా! సంతోషాన్ని పంచడం ద్వారా సంతోషం పెరుగుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-11-2005) వ్యక్తితో కానీ, వ్యక్తి యొక్క విశేషతతో కానీ, సాధనాలతో కానీ, సౌకర్యాలతో కానీ తగుల్పాటు ఉంటే "లీకేజ్" ఉన్నట్లు. నియమ ప్రమాణంగా సౌకర్యాలను ఉపయోగించుకోవడం సరైనదే కానీ సౌకర్యాలతో ఎక్కువ ప్రేమ పెట్టుకోవటం తగుల్పాటు. ఆ సౌకర్యాలే ఎప్పుడూ జ్ఞాపకం వస్తూ ఉంటాయి. దానికి గుర్తు ఏమిటంటే ఎక్కడైనా కానీ లీకేజ్ ఉంటే జీవితంలో సదా ఏదొక కారణంగా అసంతుష్టత అనుభవం అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-2006) బాబాకి బలిహారం అయ్యేవారు ఎప్పుడూ ఓడిపోరు. ఓడిపోతున్నారు అంటే బలిహారం కానట్లే.

**శివపరమాత్మ మహావాక్యం:-**(25-02-2006) మీ హృదయంలో ప్రభు ప్రేమ యొక్క జెండా ఎగురుతూ ఉంటే మీ హృదయంలోని ప్రేమ విశ్వంలోని వాయుమండలాన్ని అయస్కాంతం వలె ఆకర్షిస్తుంది. అందరూ తమ నోటితో అంటారు వచ్చేసారు, వచ్చేసారు, నా తండ్రి వచ్చేసారు అని. అటువంటి రోజు రానున్నది. ఇప్పుడు ఆ జెండా ఎగురవేయండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (14-03-2006) ప్రతీ ఆధ్యాత్మిక రహస్యానికి ప్రపంచం వారు స్థూలరూపాన్ని ఇచ్చేసారు. ఎందుకంటే దేహాభిమానం కదా! మీరు ఆత్మాభిమానులు. ఆధ్యాత్మిక జీవితం కలవారు కానీ వారు దేహాభిమానులు కనుక అన్నింటినీ స్థూల రూపంలో తీసేసుకున్నారు. మీరు యోగాగ్ని ద్వారా మీ పాత స్వభావ సంస్కారాలను భస్మం చేసారు. దానికి వారు స్థూలంగా కాలుస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-10-2006) ఎవరు ఎక్కడి నుండి వచ్చినా ఏ ప్రోగ్రాంకి ఎవరు వచ్చినా చిరునామా మరియు ఫోను నెంబర్ తప్పక వ్రాసుకోండి. ఏదైనా ప్రోగ్రాం జరిగితే వారిని పిలిచి సమయం ఇచ్చి మరలా వారిని ముందుకు తీసుకు వెళ్ళండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-2007) బాప్‌దాదాకి వున్న ఆశ ఒక్కటే, అదేమిటంటే నివారణ కనిపించాలి, కారణం సమాప్తి అయిపోవాలి. సమస్య సమాప్తి అయిపోయి సమాధాన పడాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-02-2007) మీరు ఒక్కొక్కరు ఒకరు కాదు, మీ ఒకరి వెనుక మీ రాజధానిలోని మీ ఉన్నత కుటుంబం, ఉన్నత ప్రజలు, ద్వాపరయుగం నుండి వచ్చే మీ భక్తులు, సతో, రజో, తమో మూడురకాలైన భక్తులు ఇలా మీ వెనుక చాలా పెద్ద వరుస ఉంది. మీరు ఏది చేస్తారో, మీ వెనుకవారు కూడా అదే చేస్తారు. మీరు సాకులు చెబుతూంటే మీ భక్తులు కూడా చాలా సాకులు చెబుతారు. ఇప్పుడు మీ బ్రాహ్మణ పరివారంలో కూడా మిమ్మల్ని చూసి వ్యతిరేక విషయాలను అనుసరించడంలో తెలివైనవారుగా ఉంటారు కదా. కనుక ఇప్పుడు ధృఢ సంకల్పం చేయండి. సంస్కారాల ఘర్షణవున్నా, స్వభావాలలో అభిప్రాయభేదం ఉన్నా, బలహీనత ఉన్నా కానీ, ఎవరైనా ఎవరిపైనైనా అసత్య విషయం చెబితే చాలా కోపం వస్తుంది మాకు అని కొందరు పిల్లలు అంటున్నారు. కానీ మీరు సత్యమైన తండ్రితో పరిశీలన చేయించారు. సత్యమైన బాబా మీ తోడుగా ఉన్నారు. కనుక మొత్తం ప్రపంచం అంతా ఒకవైపు ఉన్నారు, మీవైపు ఒకే బాబా ఉన్నారు అయినా కానీ మీకు విజయం నిశ్చితం అయివుంది. ఎవరూ మిమ్మల్ని కదపలేరు ఎందుకంటే బాబా మీ తోడుగా ఉన్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-2008) ఒకవేళ ఇతరులను పరివర్తన చేయలేకపోయినా కానీ శుభభావన, శుభకామన అయితే పెట్టుకోగలరు కదా! ఎలాగైతే ఇక్కడ స్థూలంగా బాబా బ్యాడ్జి పెట్టుకుంటున్నారో, అలాగే మనస్సులో "నేను పరివర్తన అవ్వాలి" అనే బ్యాడ్జి పెట్టుకోండి. ఎవరు ఈ బ్యాడ్జి పెట్టుకుంటారో చూస్తాను. కేవలం షో-గా పెట్టుకోవడం కాదు, పరివర్తన అవ్వవలసిందే.

**శివపరమాత్మ మహావాక్యం:-** (09-03-2009) భక్తిలో ద్వాపర కలియుగాల్లో కూడా కొన్ని విషయాలు స్మృతి ఉంచుకున్నారు. వాటిద్వారా మనిషిని అతి వికారీగా చేయకుండా రక్షించారు. కనుక బాప్‌దాదా కూడా ఇటువంటి సామాగ్రి, శాస్త్రాలు లేదా పండుగలు తయారుచేసే పిల్లలకు కూడా ఫలం ఇస్తారు. ఏదైనా కానీ భక్తిలో కూడా ఎంతోకొంత స్మృతి చేస్తారు. కొద్ది సమయం అయినా వికారాల నుండి రక్షణగా ఉంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-10-2009) ప్రతిరోజూ రాత్రి మీ రోజంతటి చార్ట్ చెప్పి మీ బుద్ధిని ఖాళీ చేసుకుని నిద్రించడం ద్వారా నిద్ర కూడా బాగా వస్తుంది మరియు రోజంతటి సమాచారాన్ని ఇవ్వడం ద్వారా మరుసటిరోజు బాబాకి నేను నా గురించి చెప్పాను అనే స్మృతి సహయోగాన్ని యిస్తుంది. ధర్మరాజుపురికి వెళ్ళనవసరం లేదు. ఇచ్చేసారు కదా మరియు పరివర్తన చేసుకున్నారు కనుక ధర్మరాజుపురి నుండి తప్పించుకుంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (2-2-69)** ఆత్మ యొక్క జ్వాలారూప స్థితి ఆధారంగా స్మృతిచిహ్నం తయారవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (1-10-75)** దుర్గని సింహంపై సవారీ చేసినట్లు చూపిస్తారు. పశుపక్ష్యాదులు ప్రకృతికి గుర్తు సింహం. సింహంపై సవారీ అనగా శక్తులు ప్రకృతిపై కూడా అధికారి అయినట్లు. ప్రకృతి శక్తులకు దాసి అయినట్లు.

**శివపరమాత్మ మహావాక్యం:- (12-1-77)** భక్తి సంస్కారం అంటే ఆధీనత. భక్తి యొక్క ఫలితమే జ్ఞాన సాగరుని జ్ఞానం. అంశమాత్రంగా స్వభావ సంస్కారాలకి వశం అవ్వటం, పేరు గౌరవాలకి వశమవ్వటం, లోపల భక్తి సంస్కారం ఉంటే జ్ఞానీ ఆత్మలు కాలేరు. జ్ఞానం అనేది పగలు, భక్తి అనేది రాత్రి ఈ రెండూ కలిసి ఉండవు.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-1-80)** అందరి హృదయాలలో బాబా ఒక్కరే ఉండాలి. హృదయం (ఆత్మలో) బాబాను చూపించాలి. ఆ సేవ ఇప్పుడు మిగిలి ఉంది. ఈ సమయంలో అందరికి స్మృతిచిహ్నమే హనుమంతుడు.

**శివపరమాత్మ మహావాక్యం:- (27-4-83)** దేవతల గుర్తులలో మరియు క్షత్రియుల గుర్తులలో తేడాను చూడండి. కృష్ణునికి మురళీ, రామునికి అంబులపొది చూపిస్తారు. విష్ణువు శేషపాన్పుపై నిదురిస్తున్నట్లుగా చూపిస్తారు అనగా సంసారం అనే సముద్రంలో ఉంటూ మురళీ ఆధారంగా వికారాలనే భయంకర సర్పాన్ని ఆధీనం చేసుకుని వాటిపై నిద్రించాడు. మాయతో యుద్ధం చేస్తున్నదానికి గుర్తుగా రామునికి అంబులపొది చూపించారు.

**శివపరమాత్మ మహావాక్యం:-(26-12-84)** సత్యం ముందు అసత్యం నిలువలేదు. భక్తిమార్గంలో శ్రీకృష్ణుడు సరోవరం మధ్యలో ఉన్న సర్పంపై నాట్యం చేస్తున్నట్లు చూపిస్తారు. అవి వికారాల రూపీ భయంకర సర్పాలే కాని సత్యతా శక్తి ద్వారా నాట్యం చేసే వేదికగా మారిపోయాయి. రాముని చరిత్రలో ఇలాంటి విషయాలుండవు.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-3-87)** లీనం అవ్వటం అంటే సమానంగా అవ్వటం. ఎప్పుడైతే ఆత్మిక ప్రియుని మిలనంలో నిమగ్నం అయ్యి ఉంటారో అప్పుడు బాబా సమానంగా అయ్యే స్థితిని అనుభవం చేసుకుంటారు. ఈ స్థితినే భక్తిలో "లీనం" అవ్వటం అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-1-76)** ఎవరైనా మీ ఎదురుగా వస్తే నేను ఏదో పొందాను అని అనుభవం చేసుకోవాలి. అప్పుడే ఇచ్చే దేవత అంటారు. ఈ సర్వీస్ ఇప్పుడు చేయాలి అప్పుడే విశ్వ కళ్యాణం అవుతుంది. సర్వ ఆత్మలకి తప్పకుండా ఇవ్వాలి. ఈ ఇచ్చే స్వరూపం చాలా సూక్ష్మం మరియు శక్తిశాలి. సమయం తక్కువ, ప్రాప్తి ఉన్నతం. ఇలా ఇచ్చేటటువంటి శక్తులు, దేవీలు ఎంతమంది తయారయ్యారు? ఇలా ఎంత మంది దేవీలు ఉంటారు? దీనిని అనుసరించే స్మృతి చిహ్నంలో కూడా నెంబర్‌వార్ ఉంది. కొంతమంది ప్రతి సమయం ఇచ్చేవారు. కొంతమంది అప్పుడప్పుడు ఇచ్చేవారు. కొంత మంది కొంతమందికే ఇచ్చేవారు. కొంతమంది అవకాశం లభిస్తే చేస్తాం, సహయోగం లభిస్తే చేస్తాం అంటారు. వారి స్మృతి చిహ్నంలో తిథి, తారీఖు నిర్ణయించబడుతుంది. ఎవరైతే సదా ఇస్తూ ఉంటారో వారికి పూజ కూడా సదా జరుగుతుంది. ఎవరైతే సమయం లేదా సహయోగం ఆధారంగా అవకాశం తీసుకుంటారో వారి స్మృతిచిహ్నంలో కూడా తారీఖు నిర్ణయించబడుతుంది. కొంతమంది దేవీలకు వస్త్రాలు మారుస్తారు. ప్రతి కర్మకి పూజ జరుగుతుంది. అంటే వారు ప్రతి కర్మ చేస్తూ సమయమంతా స్మృతిలో ఉన్నారు, మహాదానిగా ఉన్నారు. అందువలన వారికి పూజ కూడా మహాన్‌గా, స్మృతిచిహ్నం కూడా మహాన్‌గా తయారయ్యింది.

**శివపరమాత్మ మహావాక్యం:- (28-2-84)** భక్తులు విశేషంగా వ్రతం యొక్క విధి చూపిస్తారు. మీరందరూ బాబాకి సహయోగిగా అవ్వటంలో వ్యర్థ సంకల్పాల యొక్క భోజనానికి వ్రతం తీసుకుంటున్నారు. ఎప్పుడూ

కూడా బుద్ధిలో అపవిత్ర, వ్యర్థ సంకల్పాలను స్వీకరించము అనే వ్రతం అంటే దృఢ సంకల్పం తీసుకుంటున్నారు. దానికి భక్తులు అపవిత్ర భోజనం యొక్క వ్రతం పెట్టుకుంటారు. మీరు సదా జాగృతిజ్యోతిగా అవుతున్నారు దానికి స్మృతి స్వరూపంలో వారు జాగరణ చేస్తున్నారు. పిల్లలైన మీ యొక్క అవినాశి అంతర్ముఖి విధులను భక్తులు స్థూలంగా బాహర్ముఖ విధులను తయారుచేసారు. కాని మిమ్మల్నే కాపీ చేసారు. రజోప్రధాన బుద్ధి కారణంగా వారి బుద్ధికి వచ్చిన ప్రేరణలను అనుసరించి అటువంటి విధులను తయారు చేసారు. రజో ప్రధాన నెంబర్‌వన్ భక్తి మరియు భక్తి దృష్టిలో సతో ప్రధాన భక్తులుగా బ్రహ్మా మరియు శ్రేష్ఠాత్మలైన మీరందరూ నిమిత్తం అయ్యారు. కాని మొదట మనస్సు యొక్క స్నేహం మరియు శక్తి ఉన్న కారణంగా మానసిక భావంతో భక్తి ప్రారంభమయ్యింది. ఈ స్థూల విధులన్నీ వెనుక నెమ్మదిగా ఎక్కువ అవుతాయి. అయినా కానీ రచయిత బాబా తన భక్తి ఆత్మల రచనను మరియు విధులను చూసి చెప్తున్నారు. ఈ భక్తుల బుద్ధికి వచ్చే ప్రేరణలు కూడా అద్భుతం. ఈ విధుల ద్వారా బుద్ధిని బిజీగా ఉంచటం ద్వారా ఎంతో కొంత వికారాలలోకి వెళ్ళటం నుండి వేరు అయ్యారు కదా! ఇదే స్మృతి చిహ్నం యొక్క మహాత్యం.

**శివపరమాత్మ మహావాక్యం:- (21-10-87)** డబల్ రూపానికి స్మృతిచిహ్నం దీపావళి. లక్ష్మి యొక్క స్మృతి చిహ్నం డబల్ రూపంలో ఉంది. ఒకవైపు ధనదేవి అంటే దాత రూపం యొక్క సంగమయుగీ స్మృతిచిహ్నం. ఈ సంగమయుగంలో అవినాశీ ధన దేవి రూపంలో చిత్రం చూపిస్తారు. సత్యయుగంలో తీసుకునేవారు ఉండరు మరి ఎవరికి ఇస్తారు? ఇది సంగమయుగం యొక్క శ్రేష్ఠ కర్తవ్యానికి స్మృతి చిహ్నం మరియు రెండవ వైపు సంగమయుగం చిన్న యుగం. కానీ ఎంత చిన్నదో అంత గొప్పది. గొప్ప కర్తవ్యం, గొప్ప స్థితి, గొప్ప ప్రాప్తి, గొప్ప అనుభవం ఈ చిన్న యుగంలోనే ఉంటుంది. చాలా ప్రాప్తులు,చాలా అనుభవం అవుతుంది మరియు సంగమయుగం తర్వాత సత్యయుగం చరిత్ర మరియు చిత్రం కలిపేశారు. చరిత్ర సంగమయుగానిది చిత్రం సత్యయుగానిది. అదేవిధంగా ఈ దీపావళి కూడా మీ యొక్క డబల్ రూపం, డబల్ సమయానికి స్మృతి చిహ్నం తయారయ్యింది. దీపావళి రోజున ఒక వైపు పాత ఖాతాని సమాప్తి చేసుకుని, కొత్తది తయారుచేస్తారు. రెండవ వైపు కొత్త బట్టలు విధిపూర్వకంగా ధరిస్తారు. పాత ఖాతాని సమాప్తి చేసుకోవటం మరియు కొత్త ఖాతాను ప్రారంభించటం- ఇది సంగమయుగం యొక్క స్మృతి చిహ్నం. పాతది మర్చిపోతున్నారు. కొత్త జన్మ, కొత్త సంబంధం, కొత్త కర్మ అన్నీ పరివర్తన చేసుకుంటున్నారు. పాత వస్త్రంలోనే ఉంటున్నారు. రెండు సమయాల యొక్క విధులు మిక్స్ చేశారు (కలిపారు). గోల్డెన్ వస్త్రం అంటే సత్వ ప్రధాన శరీరం భవిష్యత్తులో ధారణ చేస్తారు. ఇప్పుడైతే చెత్త శరీరం. ఇది చెత్త శరీరం మరియు భవిష్యత్తులో గోల్డెన్ వస్త్రం లభిస్తుంది. కనుక కొత్త వస్త్రాన్ని ధారణ చేసే స్మృతిచిహ్నం ఉంది. దేవాత్మగా కొత్త వస్త్రం, కొత్త శరీరం, స్వర్ణిమ శరీరం ధారణ చేయాలి. ప్రపంచంలో వారు ఆవిధంగా లేరు. అందువలనే స్మృతిచిహ్న రూపంలో స్థూల కొత్త వస్త్రం ధరించి సంతోషిస్తున్నారు. వీళ్ళు ఒక రోజు లేక మూడు రోజులు సంతోషంతో జరుపుకుంటున్నారు కదా! సంగమయుగంలో జరుపుకోవటం అంటే తయారవటం. అనేక జన్మలు జరుపుకుంటూ ఉంటారు. సదా వెలుగుతూ ఉంటే దీపంగా అవ్వాలి. ఈ ధ్యాస ఉంచుకోండి. ఇప్పుడు దీపాలకి బదులు బల్బ్‌లు వెలిగిస్తున్నారు. దీపావళి జరుపుకోవటం లేదు. మనోరంజనం అయిపోయింది. స్నేహం సమాప్తి అయిపోయింది. ఇప్పుడు కేవలం స్వార్థం మిగిలింది. ధనం పెరగాలి అనే స్వార్థంతో చేస్తున్నారు. భావనతో కాదు, కోరికతో చేస్తున్నారు, మొదట భావన ఉండేది. ఆ భావన ఇప్పుడు కోరిక రూపంలోకి మారిపోయింది. రహస్యం సమాప్తి అయిపోయింది మరియు నియమం మిగిలిపోయింది. అందువలన యదార్థ రూపధారి లక్ష్మి ఎవరి దగ్గరకి రావటం లేదు. ధనం కూడా నల్ల ధనం. దైవీ ధనం కాదు. అసురీ ధనం వస్తుంది మీరందరూ యదార్థ విధి ద్వారా దేవతా పదవి పొందుతున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-1-88)** సంగమయుగంలో మనస్సుతో గౌరవం ఇవ్వటమే పూజ్యులుగా అవ్వటం. “నాది” అనే భావంలోకి వచ్చేవారు పూజ్యులుగా కాలేరు. 1) మనసుతో ఎవరినైనా ఉన్నతంగా అంగీకరించటం, ఉన్నతమైన వారిని పూజ్యులు అంటారు. తండ్రి ఉన్నతమైనవారు కనుక “పూజ్యులైన తండ్రి” అంటూ పిలుస్తారు లేక వ్రాస్తారు. ఈ విధంగా ఉన్నతంగా అంగీకరించటం అంటే మనస్సుతో గౌరవం ఇవ్వటం. 2) బయటకి మర్యాద ప్రమాణంగా గౌరవం ఇవ్వటం. పూజ్యులుగా అవ్వటం అంటే మనస్సుతో సర్వులు

అంగీకరించాలి. ఎక్కువ మంది ఉండాలి. 5% వ్యతిరేకం ఉన్నా కానీ 95% మనస్సుతో అంగీకరించాలి. ఇది సంగమయుగంలో పూజ్యులుగా అవ్వటం. పూజ్యులుగా అయ్యే సంస్కారం కూడా ఇప్పటి నుండే నింపుకోవాలి. కానీ భక్తిమార్గంలో పూజ్యులుగా అవ్వటంలో మరియు ఇప్పుడు పూజ్యులుగా అవ్వటంలో తేడా ఉంది. ఇప్పుడు మీ శరీరానికి పూజ జరగటం లేదు ఎందుకంటే అంతిమ పాత శరీరం, తమోగుణితత్వాలతో తయారైన శరీరం. పూజకి గుర్తు – దీపం వెలిగించటం, పూలహారం వేయటం, హారతి ఇవ్వటం, తిలకం పెట్టడం. సంగమయుగంలో ఈ స్థూల విధి ఉండదు, సదా మనస్సు నుండి పూజ్య ఆత్మల పట్ల శుభ భావన యొక్క దీపం వెలిగిస్తారు. సదా అటువంటి ఆత్మలను చూసి స్వయం కూడా ఎలాగైతే ఆ ఆత్మలు బాబాపై బలిహారం అవుతారో ఇతర ఆత్మలకి కూడా బాబాపై బలిహారం అవ్వాలనే ఉత్సాహం వస్తుంది. బాబాపై బలిహారం అయ్యే హారం సదా ఆ ఆత్మలకి లభిస్తుంది. ఆవిధమైన ఆత్మలు సదా స్మృతి స్వరూపం యొక్క తిలకధారిగా ఉంటారు. ఈ అలౌకిక విధి ద్వారా ఈ సమయం యొక్క పూజ్యులుగా అవుతారు. భక్తి మార్గంలో కంటే శ్రేష్ఠ పూజ ఇప్పుడు జరుగుతుంది. ఏవిధంగా అయితే భక్తి మార్గం యొక్క పూజ్య ఆత్మల సంపర్కంలోకి వెళ్ళగానే రెండు నిముషాలు శాంతి, శక్తి అనుభవం చేసుకుంటారు. ఆవిధంగా సంగమయుగీ పూజ్య ఆత్మల ద్వారా ఇప్పుడు కూడా రెండు నిముషాలు దృష్టి లభించటం ద్వారా కూడా సంతోషం, శాంతి లేక ఉత్సాహ ఉల్లాసాలు, శక్తి అనుభవం అవుతాయి. ఈవిధమైన పూజ్య ఆత్మలు అంటే నెంబర్‌వన్ విశేషాత్మలు.

**శివపరమాత్మ మహావాక్యం:- (19-3-88)** ఈ సమయం యొక్క ప్రతీ కర్మ యొక్క విధి భవిష్యత్తులో నడుస్తుంది. ద్వాపరయుగంలో కూడా భక్తి మార్గంలో ఈ సమయం యొక్క శ్రేష్ఠ కర్మల యొక్క విధి భక్తి మార్గం విధిగా తయారవుతుంది. కనుక భక్తి మార్గంలో కూడా ఈ సమయం యొక్క విధి జీవితం యొక్క శ్రేష్ఠ విధాన రూపంలో నడుస్తుంది మరియు పూజారి మార్గం అంటే భక్తి మార్గములో మీ యొక్క ప్రతి విధి విధాన రూపంలో నడుస్తుంది. కనుక విధాత వరదాత మరియు మీరు విధి విధాత కూడా. మీ మూల సిద్ధాంతం సిద్ధిని పొందడానికి సాధనం అవుతుంది. ఏవిధంగా అయితే మూల సిద్ధాంతం "ఒకే బాబా". ధర్మాత్మలు, మహాన్ ఆత్మలు అనేక మంది. కానీ "పరమాత్మ" ఒక్కడే. ఈ మూల సిద్ధాంతం ద్వారా అర్ధకల్పం శ్రేష్ఠాత్మలైన మీకు ఒక బాబా ద్వారా సిద్ధి స్వరూపంలో వారసత్వం లభిస్తుంది. ప్రాప్తి లభించటం అంటే ప్రాప్తి స్వరూపంగా అవ్వటం. ఎందుకంటే తండ్రి ఒక్కరే. మిగిలిన మహాన్ ఆత్మలు, ధర్మాత్మలు ఎవరూ తండ్రి కారు, సోదరులు. వారసత్వం తండ్రి ద్వారా లభిస్తుంది కానీ సోదరుల ద్వారా కాదు. భక్తిలో కూడా "భగవంతుడు ఒక్కడే" ఇదే సిద్ధాంతం సిద్ధి పొందటానికి ఆధారం అవుతుంది. ఆదిలో కూడా భక్తి కేవలం శివలింగరూపంలోనే మొదలవుతుంది. దీనినే "అవ్యభిచారి భక్తి" అంటారు. అదేవిధంగా ఏవైతే మూల సిద్ధాంతాలు ఉన్నాయో ఆ ఒక్కొక్క సిద్ధాంతం ద్వారా ఆత్మలైన మీకు భవిష్యత్తులో సిద్ధి లభిస్తుంది. ఈ జీవితం యొక్క మూల సిద్ధాంతం-పవిత్రత. ఈ పవిత్రత యొక్క సిద్ధాంతం ద్వారా ఆత్మలైన మీకు భవిష్యత్తులో సిద్ధి స్వరూపం రూపంలో(లైట్ కిరీటం) ప్రకాశ కిరీటం లభిస్తుంది. దీనికి స్మృతిచిహ్నరూపంలో డబల్ కిరీటం చూపించారు. భక్తిలో కూడా యదార్ధంగా మరియు మనస్సు ద్వారా భక్తి చేసేవారు పవిత్రత యొక్క సిద్ధాంతాన్ని మూల ఆధారంగా భావిస్తారు, పవిత్రత లేకుండా భక్తి యొక్క సిద్ధి పొందలేరని భావిస్తారు. అల్పకాలికంగా ఎంత సమయం భక్తి చేసినా పవిత్రత అవసరం. "పవిత్రతయే సిద్ధికి సాధనం". ఈవిధంగా ప్రతి ఒక్క జ్ఞానం యొక్క సిద్ధాంతం లేక ధారణ యొక్క మూల సిద్ధాంతాలు బుద్ధితో ఆలోచించండి. ప్రతి ఒక్క సిద్ధాంతం సిద్ధికి సాధనంగా ఏవిధంగా అవుతుంది అని. ఈ విషయాలు మననం చేయాలి కనుక మీరు విధి-విధాత అవుతున్నారు మరియు సిద్ధి దాతగా కూడా అవుతున్నారు. అందువలన ఈరోజు వరకు కూడా భక్తులు భిన్న భిన్న దేవతల ద్వారా భిన్న భిన్న సిద్ధులు పొందటానికి ఆయా దేవతలను పూజిస్తారు. కనుక సిద్ధి దాత బాబా ద్వారా మీరు కూడా సిద్ధి దాత అవుతున్నారు. ఈవిధంగా మిమ్మల్ని మీరు భావిస్తున్నారు కదా? ఎవరికైతే సర్వ సిద్ధులు లభిస్తాయో వారు ఇతరులకి సర్వ సిద్ధులు ఇవ్వటానికి నిమిత్తం అవుతారు. రిద్ధి- సిద్ధి (మంత్రతంత్రాలు) చేసేవారు అల్పకాలికంగా ప్రభావశాలిగా ఉంటారు. కానీ మీది యథార్ధ విధి ద్వారా సిద్ధి. ఈశ్వరీయ విధి ద్వారా సిద్ధి. ఎలా అయితే ఈశ్వరుడు అవినాశియో అదేవిధంగా ఈశ్వరుని విధి మరియు సిద్ధి కూడా అవినాశియే. రిద్ధి-సిద్ధి చేసేవారు స్వయం అల్పకాలిక ప్రాప్తి పొందుతారు

కానీ మీ సిద్ధి, విధి ద్వారా సిద్ధి. అందువలన అర్ధ కల్పం మీ సిద్ధాంతం ద్వారా భక్తి ఆత్మలు తమ తమ శక్తిని అనుసరించి ఫలం పొందుతారు. ఎందుకంటే భక్తి యొక్క శక్తి కూడా సమయ ప్రమాణంగా తక్కువ అవుతూ ఉంటుంది. సత్వ ప్రధాన భక్తి యొక్క శక్తి భక్తి ఆత్మలకు సిద్ధి యొక్క అనుభూతి ఈరోజు భక్తి ఆత్మల కంటే ఎక్కువ చేస్తుంది. ఈ సమయం యొక్క భక్తి తమోప్రధానం కారణంగా యథార్థ సిద్ధాంతం ఉండదు, సిద్ధి ఉండదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (1991సం॥)** స్మృతిచిహ్న శాస్త్రాలలో చెప్తారు. శంకరుడు మూడవ నేత్రం తెరవగానే వినాశనం అవుతుంది అని. శంకరుడు అంటే అశరీరి తపస్వీ రూపం. వికార రూపీ సర్పాన్ని కంఠహారంగా చేసుకున్నాడు సదా ఉన్నత స్థితి యొక్క ఉన్నత ఆసనధారి. ఈ మూడవ నేత్రం అంటే సంపూర్ణత, సంపన్నత యొక్క నేత్రం. ఎప్పుడైతే మీరు తపస్వీ సంపన్న, సంపూర్ణ స్థితి ద్వారా విశ్వపరివర్తన సంకల్పం చేస్తారో, అప్పుడు ప్రకృతి కూడా అలజడి నృత్యం చేస్తుంది. మీరు అచంచలంగా ఉంటారు, వారు అలజడి అవుతారు. ఎందుకంటే ఇంత మొత్తం విశ్వాన్ని ఎవరు శుభ్రం చేస్తారు? మనుష్య ఆత్మలు చేయగలరా? ఈ వాయువు, భూమి, సముద్రపు నీరు, వీటి అలజడియే శుభ్రం చేస్తుంది. కనుక అవిధమైన సంపూర్ణ స్థితి ఈ తపస్సు ద్వారా తయారవ్వాలి. ప్రకృతి కూడా మీ సంకల్పం యొక్క ఆజ్ఞ ఎప్పుడు అంగీకరిస్తుంది అంటే మొదట మీ మనస్సు-బుద్ధి - సంస్కారాలు మీ ఆజ్ఞ అంగీకరించినప్పుడు. ఒక వేళ స్వయం యొక్క సదా సహయోగులు అంగీకరించకపోతే ప్రకృతి ఏమి అంగీకరిస్తుంది? తపస్సు యొక్క ఇంత ఉన్నత స్థితి ఉండాలి. ఒకే సంకల్పం, ఒకే సమయం ఉత్పన్నం అవ్వాలి. పరివర్తన అని ఒక్క సెకండులో ఒక్క సంకల్పం చేయగానే ప్రకృతి హాజరు అయిపోవాలి. విశ్వంలోని సర్వాత్మలకి ఒకే సమయంలో ప్రపంచ శాంతి యొక్క యోగం చేస్తారు కదా! అలాగే ఈవిధంగా తపస్సు పెంచాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-6-77)** ఒకే చదువు ద్వారా నెంబర్‌వారీ పూజ్య పదవిని పొందే గుహ్యరహస్యం - పురుషార్థంలో ఎలాగైతే నెంబర్‌వారీయో అలాగే పదవి మరియు పూజలో కూడా నెంబర్ ఉంటుంది. ఎవరైతే నెంబర్‌వన్ శ్రేష్ఠ పురుషార్థులు ఉంటారో వారి రాజ్య పదవి మరియు పూజ్య పదవి అతి శ్రేష్ఠంగా మరియు గుహ్య రహస్యంతో నిండి ఉంటుంది. అందరూ పూజ్యులుగా అయితే అవుతారు. సృష్టి కోసం పురుషార్ధి ఆత్మలందరూ పరమ పూజ్యులే! అష్ట రత్నాలైనా, **108** మాలలోనివారైనా లేదా **16** వేల మాలలోని వారైనా, **9** లక్షలలో ప్రజా పదవి పొందేవారైనా కానీ ఏదో ఒక రూపంలో తప్పకుండా పూజ్యులుగా అవుతారు. ఇప్పటికీ కూడా లెక్కలేనన్ని సాలిగ్రామాలను తయారుచేసి పూజిస్తారు. కానీ అనేక సాలిగ్రామాలకి జరిగే పూజకి, విశేషంగా ఇష్ట దేవతకి జరిగే పూజలో ఎంత తేడా ఉంటుంది! అది మీకు తెలుసు కదా! సాలిగ్రామాల రూపంలో అనేకులకు పూజ జరుగుతుంది. మరియు ఇష్ట దేవత రూపంలో కొన్ని గొప్ప ఆత్మలకి పూజ జరుగుతుంది. **16,108** మాలను కూడా అప్పుడప్పుడు జపిస్తారు, **108** మాలను అనేక సార్లు జపిస్తారు. అష్ట రత్నాలను లేదా అష్ట దేవీ దేవతలను బాబా సమానంగా తమ హృదయంతో జ్ఞాపకం చేస్తారు. ఇలా ఇంత తేడా ఎందుకు వచ్చింది? బాబా పిల్లలందరికీ ఒకే చదువు చదివిస్తున్నారు. మనుష్యుల నుండి దేవతలుగా అవ్వాలి, విజయీ రత్నాలుగా అవ్వాలి అని లక్ష్యం ఇచ్చారు. అయినా కానీ పూజలో ఇంత తేడా ఎందుకు వచ్చింది? కొంత మందికి డబల్ పూజ అంటే సాలిగ్రామ రూపంలో మరియు దేవీదేవతల రూపంలో కానీ కొంతమందికి కేవలం సాలిగ్రామ రూపంలో, మాలలో మణుల రూపంలో జరుగుతుంది. దీనికి కూడా రహస్యం ఏమిటి? ముఖ్య కారణం-ఆత్మాభిమానిగా అవ్వటం. లక్ష్యం లేదా ఆత్మిక స్వరూపంలో స్థితులవ్వటానికి పురుషార్థం ప్రతీ బ్రాహ్మణాత్మ జన్మతోనే చేస్తుంది. ఆత్మాభిమానిగా అయ్యే పురుషార్థం చేయకుండా ఏ బ్రాహ్మణాత్మ కూడా ఉండదు కానీ నిరంతర ఆత్మాభిమానిగా అవ్వాలి. దాని ద్వారానే కర్మేంద్రియాలపై విజయం పొందగలం మరియు ప్రతీ కర్మేంద్రియం సతో ప్రధానంగా, స్వచ్ఛంగా అవుతుంది. ఈ సబ్జక్టులో అంటే దేహం యొక్క పాత సంస్కారాలు మరియు సంబంధాలతో సంపూర్ణ మరజీవగా అవ్వాలి. ఈ పురుషార్థంలో నెంబర్ తయారవుతుంది. కొంతమంది పురుషార్థం ద్వారా కర్మేంద్రియాలపై విజయం పొందుతున్నారు కానీ కొంతమంది కన్ను ద్వారా కానీ, నోటి ద్వారా ఏదొక రకంగా ఏదోక కర్మేంద్రియం ద్వారా మోసపోతున్నారు అంటే సంపూర్ణ నిర్వికారిగా, సర్వ

ఇంద్రియజీత్‌గా కాలేకపోతున్నారు. కర్మేంద్రియాలతో ఓడిపోయే బలహీన పురుషార్థులు అయినా కానీ ఉన్నతోన్నతమైన బాబాకి పిల్లలు కాబట్టి బాబా యొక్క సాంగత్యం చేసినందువలన చదువు మరియు పాలన పొందిన కారణంగా విశ్వంలో శ్రేష్ఠాత్మలు కనుక ఆ ఆత్మలకి సాలిగ్రామ రూపంలో పూజ జరుగుతుంది.సర్వ కర్మేంద్రియాజీత్‌గా కాలేనందువల్ల సాకార రూపంలో దేవీ దేవతా రూపంలో పూజ జరగదు. సంపూర్ణ పవిత్రులుగా కాలేనందువల్ల సంపూర్ణ నిర్వికారులు అనే మహిమకి యోగ్యులైన దేవీ దేవతల రూపంలో పూజ జరగదు. సదా బాబా యొక్క హృదయ సింహాసనాధికారులుగా మరియు మనోభిరాముడైన బాబా స్మృతి సదా లేనందువల్ల భక్తాత్మలు కూడా ఇష్ట దేవతల రూపంలో మనస్సులో నిలుపుకోరు. నిరంతరం బాబా స్మృతి లేకపోతే సదాకాలిక మందిర రూపంలో స్మృతిచిహ్నం ఉండదు అంటే తేడా వచ్చినట్లే కదా! సింగిల్ పూజ, డబల్ పూజలో తేడా వచ్చింది కదా! ప్రజా పదవి పొందేవారి పూజలో, రాజ్య పదవి పొందేవారి పూజలో కూడా తేడా ఉంటుంది. విశేషమైన దేవతలకి ప్రతీ కర్మకి పూజ జరుగుతుంది మరియు కొన్ని దేవతలకి రోజూ పూజ జరుగుతుంది కానీ ప్రతి కర్మకి జరగదు. కొంత మందికి కొన్ని విశేష దినాలలో పూజ జరుగుతుంది. దీనికి కూడా రహస్యం ఉంది. మిమ్మల్ని మీరు అడగండి మేము ఎలాంటి పూజ్యులము అవుతాము? అని. ఏ సబ్జక్టులో అయినా విజయీగా కాకపోతే ఖండిత మూర్తులకు పూజ జరగదు. ఏ సబ్జక్టులో అయినా సంపూర్ణ విజయీగా కాకపోతే పరమపూజ్యులుగా కాలేరు. కేవలం పూజ్యులుగా మరియు మహిమా యోగ్యులుగా అవుతారు. మహిమా యోగ్యులుగా ఎందుకు అవుతారు? ఎందుకంటే బాబాకి పిల్లలుగా అయ్యారు, బాబాతో పాటూ పాత్రను అభినయించారు, బాబా మహిమను గుణగానం చేసారు, శక్తిననుసరించి త్యాగం చేసారు, శక్తిననుసరించి జ్ఞాపకం చేసినందువలన మహిమా యోగ్యులు అవుతారు. 1. పవిత్రత కారణంగా పూజ జరుగుతుంది. 2. శ్రేష్ఠాత్మలు సర్వశక్తివంతుడైన బాబా ద్వారా లభించిన శక్తులను ధారణ చేసారు. ఆ శక్తులకు భిన్న భిన్న రూపాలలో స్మృతిచిహ్న రూపంలో పూజ జరుగుతుంది. ఎవరైతే విద్య అంటే జ్ఞానాన్ని ధారణ చేసారో వారికి స్మృతిచిహ్నంగా సరస్వతిదేవి, సంహారం చేసే శక్తికి స్మృతిచిహ్నంగా దుర్గ, జ్ఞాన ధనం ఇచ్చే మహాదాని లేదా సర్వ ఖజానాల ధనాన్ని ఇచ్చిన దానికి గుర్తుగా లక్ష్మిదేవి, ప్రతీ విఘ్నంపై విజయం పొందిన దానికి గుర్తుగా విఘ్నేశ్వరుడు, మాయ యొక్క విరాటరూపాన్ని సహజంగా మరియు సరళంగా చేసిన దానికి గుర్తుగా మహావీరుని రూపంలో పూజ జరుగుతుంది. అంటే శ్రేష్ఠాత్మల యొక్క ప్రతి శ్రేష్ఠ కర్మకి పూజ జరుగుతుంది. శక్తులకి పూజ దేవీ దేవతల రూపంలో చూపించారు. ఎవరికైతే ప్రతి కర్మకి పూజ జరుగుతుందో వారిని పరమ పూజ్యులు అంటారు. అందువలన సదా మిమ్మల్ని మీరు సంపూర్ణంగా తయారుచేసుకోండి. పరిశీలించుకోండి - ఖండితమూర్తినా? లేక పూజ్య మూర్తినా? సంపూర్ణ నిర్వికారులు, 16 కళల సంపన్నులు అని మహిమ ఉంది కదా! కేవలం నిర్వికారి లేక సంపూర్ణ నిర్వికారినా? అఖండ యోగం ఉంటుందా లేక ఖండితం అయిపోతుందా? అచంచలంగా ఉంటున్నారా, అలజడి అయిపోతున్నారా? బాబా ఏమి కోరుకుంటున్నారు? ప్రతీ ఆత్మ బాబా సమానంగా సంపూర్ణంగా అవ్వాలి అని. పిల్లలు కూడా అలాగే కావాలనుకుంటున్నారు కానీ కొన్నే చేస్తున్నారు. అందువల్లనే నెంబర్ తయారవుతుంది. చాలా విన్నారు. వినటం మరియు చేయటం వీటిని సమానంగా చేసుకోండి. అర్థమైందా! ఏం చేయాలో?

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-4-83) భారతదేశంలో ముక్కోటి దేవతలకు నమస్కారం చేస్తారు. అంటే శ్రేష్ఠ బ్రాహ్మణుల నుండి దేవతలుగా అయ్యే వంశానికి కూడా వంశం. వారికి కూడా వంశం ఉంటుంది కదా! అందరికీ పూజ లేకపోయినా మహిమ చేస్తారు కదా! అయితే ఆలోచించండి. స్వయం పూర్వీకులు అయిన వారి పేరు ఎంత శ్రేష్ఠంగా ఉంటుంది! పూజ కూడా పూర్వీకులకి ఎంత శ్రేష్ఠంగా ఉంటుంది. 9 లక్షలకి మహిమ ఉంది కదా! 16,108 కి కూడా మహిమ ఉంది. 108 కి కూడా మహిమ ఉంది. మరలా 8 కి కూడా ఉంది. మరియు దంపత పూసకి కూడా మహిమ ఉంది. నెంబర్‌వారీ కదా! మహిమ అయితే అందరికీ ఉంది ఎందుకంటే భాగ్య విధాత తండ్రికి పిల్లలుగా అయ్యారు ఈ భాగ్యం కారణంగా మహిమ మరియు పూజ రెండూ జరుగుతాయి. కానీ పూజలో రెండు రకాలు 1) ప్రేమతో విధి పూర్వకపూజ 2) కేవలం నియమ పూర్వక పూజ రెండింటికీ తేడా ఉంది కదా! మిమ్మల్ని మీరు అడగండి - నేను ఎటువంటి పూజ్య ఆత్మను అని. ఇంతకు ముందు చెప్పాను కదా! కొంతమంది భక్తులు దేవతను స్నేహంతో విధిపూర్వకంగా మరియు నిరంతరం పూజ చేస్తారు. మరియు కొంతమంది

భక్తులు దేవత కోపగించుకోకూడదు అనే భయంతో చేస్తారు  మరి కొంతమంది భక్తులు చూపించటానికి కూడా పూజ చేస్తారు. కొంతమంది అనుకుంటారు భక్తి యొక్క నియమం, కర్తవ్యం నిలబెట్టాలి కదా అని. మనస్సు ఉన్నా లేకపోయినా నిలుపుకోవాలి కదా! అలా కర్తవ్యంగా భావించి చేస్తారు. నాలుగు రకాల భక్తులు ఏదొ ఒక రకంగా తయారవుతారు. ఇక్కడ కూడా చూడండి. దేవాత్మగా తయారయ్యే బ్రహ్మకుమారీ కుమారులుగా పిలువబడేవారు రకరకాలుగా ఉంటారు. నెంబర్‌వన్ పూజ్యులు సదా సహజ స్నేహంతో మరియు విధి పూర్వకంగా స్మృతి మరియు సేవ లేదా యోగీ ఆత్మగా, దివ్య గుణాలు ధారణ చేసే ఆత్మగా అయ్యి నడుస్తూ ఉంటారు. నాలుగు సబ్జక్టుల యొక్క విధి మరియు సిద్ధిని పొందుతారు. రెండవ నెంబర్ పూజ్యులు విధి పూర్వకంగా కాదు కానీ నియమంగా భావించి చేస్తారు. నాలుగు సబ్జక్టులు పూర్తిగా ఉంటాయి కానీ విధి మరియు సిద్ధి యొక్క ప్రాప్తి స్వరూపులుగా అవ్వరు.  కానీ నిమయంగా భావించి నడవవలసిందే, చేయవలసిందే అనే లక్ష్యంలో ఎంత చేసారో అంత లాభం పొందుతూ ముందుకు వెళ్తారు. వారు మనసు యొక్క స్నేహంతో స్వతహాగా మరియు సహజంగా తయారుచేస్తారు. కాని నియమపూర్వకంగా ఉన్నవారికి ఒకసారి సహజం, ఒకసారి కష్టం అనిపిస్తుంది. ఒక్కొక్కసారి ప్రేమ యొక్క అనుభూతి అవుతుంది. నెంబర్‌వన్ వారు లవలీనం అయిపోతారు. రెండవ నెంబర్ వారు ప్రేమలో ఉంటారు.  మూడవ నెంబర్‌వారు ఎక్కువగా నాలుగు సబ్జక్టులు మనస్సుతో కాదు కానీ చూపించటానికి చేస్తారు. స్మృతిలో కూడా కూర్చుంటారు. కానీ పేరుకి, చూపించటానికి,  సేవ బాగా చేస్తారు. ఎటువంటి సమయమో అటువంటి అల్పకాలిక రూపాన్ని కూడా ధారణ చేస్తారు, బుద్ధి తేజంగా ఉంటుంది కానీ మనస్సు ఖాళీగా ఉంటుంది. నాల్గవ నెంబర్ వారు ఎవరూ ఏమీ అనకూడదు అనే భయంతో చేస్తారు. వీరు చివరి నెంబర్ వారు. వీరు ముందుకి వెళ్ళలేరు. కానీ ఎవరూ ఆ దృష్టితో చూడకూడదు. బ్రాహ్మణులుగా అయిపోయారు, శూద్ర జీవితం కూడా వదిలేసారు. రెండువైపుల నుండి వదలలేకుండా ఉండకూడదు. శూద్ర జీవితం ఇష్టం కాదు మరియు బ్రాహ్మణ జీవితంలో విధి పూర్వకంగా నడిచే ధైర్యం లేదు. అందువలన గత్యంతరంలేక భయంతో నడుస్తూ ఉంటారు. అప్పుడప్పుడూ తమ శ్రేష్ఠ జీవితం యొక్క అనుభవం కూడా అవుతుంది. అందువలన ఈ జీవితాన్ని కూడా వదలలేరు. ఇటువంటి వారిని నాల్గవ నెంబర్ పూజ్యులు అంటారు. అటువంటి వారికి పూజ కూడా భయంతో, గత్యంతరంలేక చేస్తారు. చూపించటానికి చేసేవారి పూజ కూడా మనసుతో కాదు చూపించటానికే జరుగుతుంది.  ఇలా నాలుగు రకాల పూజ్యులను చూసారు కదా! ఇప్పుడు స్వయం ఎలా తయారవుతారో అలాగే సత్య, త్రేతాయుగాల్లో ఉన్నత కుటుంబంలోనివారిగా లేదా ప్రజలుగా అవుతారు మరియు ద్వాపర కలియుగాల్లో అటువంటి భక్తి మాలే తయారవుతుంది. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి. నేనెవరు? అని. లేక నాల్గింటిలో ఒకొక్కసారి ఒకదానిలో ఇంకొకసారి ఇంకొకదానిలో అలా తిరుగుతూ ఉన్నారా? అయినా కానీ భాగ్య విధాత యొక్క పిల్లలుగా అయ్యారు అంటే తప్పక పూజ్యులుగా అవుతారు. ప్రసిద్ధమైనవారిగా అంటే  శ్రేష్ఠ  పూజ్యులు **16** వేల మంది వరకే నెంబర్‌వారీగా తయారవుతారు. మిగిలిన **9** లక్షల మంది కలియుగం యొక్క అంతిమ సమయం వరకూ ఎంతో కొంత పూజ్యులుగా అవుతారు. అర్థమయ్యిందా? మహిమ అయితే జరుగుతుంది. మహిమకి ఆధారం భాగ్యవిధాత బాబా వారిగా అవ్వటం మరియు పూజకి ఆధారం నాలుగు సబ్జక్టులలో పవిత్రత, స్వచ్ఛత, శుభ్రత ఉండాలి. అటువంటి వారిని శివబాబా కూడా సదా స్నేహం యొక్క పూలతో పూజిస్తారు అంటే శ్రేష్ఠంగా భావిస్తారు, పరివారం కూడా శ్రేష్ఠంగా భావిస్తారు మరియు విశ్వం కూడా ఓహో ఓహో అని మనసుతో పూజ చేస్తారు. భక్తులు తమ ఇష్ట దేవతగా భావించి మనసులో ఉంచుకుంటారు. ఇటువంటి పూజ్యులుగా అయ్యారా? పరమపిత బాబా కేవలం పిత కాదు పరమ్(ఉన్నతం) అయితే తయారుచేసేది కూడా ఉన్నతంగా. పూజ్యులుగా అవ్వటం ఏమీ గొప్ప కాదు, పరమ పూజ్యులుగా అవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (13-4-73) ఎప్పటి వరకైతే దైవీ సంఘటన యొక్క ఏకీరస స్థితి ప్రఖ్యాతి కాదో అప్పటి వరకూ శివబాబా ప్రత్యక్షం అవ్వరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (16-4-73) డ్రామా ప్లాను అనుసారంగా శ్రేష్ఠాత్మలైన మీరు ఎప్పటి వరకూ పశ్చాత్తాపం పొందరో అప్పటి వరకు ముక్తిధామం వెళ్ళే వారసత్వం పొందరు. నాలుగు వైపులా ఉన్న బ్రాహ్మణ పరివార ఆత్మల యొక్క అన్ని రకాల విఘ్నాలు తొలగించుకోవాలంటే అవ్యక్త వాతావరణం తప్పక తయారు చేసుకోవాలి. ఒకవైపు వరదానం, రెండవ వైపు విఘ్నాలు ఒకదాని కొకటి అవినావభావ సంబంధం ఉంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (24-4-73) పాటలు వినటం కాదు దాని యొక్క రహస్యయుక్తంగా కావాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (9-5-73) ఒక ఆత్మ ఇంకొక ఆత్మ ద్వారా ఏమైనా తీసుకోవాలనే కోరిక ఉంటే ఏమి ప్రాప్తిస్తుంది? అల్పకాలికం కదా! ఒక ఆత్మ ఇంకొక ఆత్మకి ఇస్తున్నదంటే అది బాబా నుండి తీసుకున్నదే కదా! సర్వజ్ఞుడైన బాబా ద్వారా సదాకాలిక ప్రాప్తి లభిస్తుంది. ఏ ఆత్మ దగ్గర అయినా తనదంటూ ఏమైనా ఉందా? ఇతరాత్మకి ఇచ్చేటప్పుడు బాబా ఖజానా నుండి ఇస్తున్నాను అనే స్మృతి లేకపోతే ఆ ఆత్మ యొక్క శ్రేష్ఠ సంబంధాన్ని బాబాతో జోడించలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (17-5-73) స్వయం పట్ల ప్లాను తయారుచేసుకుని కార్యంలోకి తీసుకురావాలి. అప్పుడు అందరి ద్వారా సహయోగం లభిస్తుంది. లక్ష్యంతో పాటూ లక్షణాలు కూడా ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-5-73) ఒకవేళ దీదీ పైన, దాదీ పైన లేక టీచర్ పైన బాధ్యత ఉందనుకుంటే మీరు వారికి ప్రజలు అవుతారు కానీ రాజులు కాలేరు. ఇది కూడా ఆధీనం అయిపోయే సంస్కారం. ఆధీనం అయ్యేవారు అధికారి అవ్వలేరు. స్వయం మరియు విశ్వం యొక్క బాధ్యత తీసుకున్నవారే విశ్వ మహారాజు అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (8-7-73) ఎవరైతే జమ చేసుకున్న ఖజానాలు సర్వాత్మలకు ఇచ్చే సమయంలో ఇవ్వకపోతే వారి ప్రజలు, భక్తులు ఈ ప్రాప్తి నుంచి వంచితులుగా, బికారిలుగా ఉండిపోతారు.

**శివ పరమాత్మ మహావాక్యం:-** ఒకటి ఇవ్వటం, మరలా లక్ష పొందటం. ఇది ఖర్చు కాదు, జమా ఖాతా. సమయం మరియు జ్ఞాన ధనం మీ విఘ్నాల పట్ల ఉపయోగించటమే ఖర్చు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-7-73) అంతిమ భయంకర పరిస్థితులలో మొదటి నెంబర్‌లో పాస్ అవ్వాలంటే ఇప్పటి నుండి నడుస్తూ తిరుగుతూ అశరీరి అభ్యాసం తప్పక కావాలి. ప్రతీ కర్మ చేస్తూ ఇతరులకు కూడా అనుభవం అవ్వాలి. ఇది కర్మల గుహ్యగతి. సంకల్పంలో కాని, సంబంధంలో కాని, సంస్కారంలో కాని ఏదో ఒక విశేష విషయంలో కాని తగుల్పాటు ఉంటే అది అశరీరి అవ్వనివ్వదు. తగుల్పాటులో చిక్కుకున్న వారు సర్వశక్తి సంపన్నంగా అవ్వలేని కారణంగా విశ్వంలోని ఆత్మలకు ముక్తి, జీవన్ముక్తి ప్రాప్తినివ్వలేరు. ధర్మరాజు శిక్షల నుండి తప్పించుకోలేరు. మొదటి జన్మ యొక్క రాజ్యభాగ్యాన్ని కూడా పొందలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (24-12-74) ఎప్పుడైతే ప్రతీ సెకండు వ్యర్థం నుండి సమర్థంలోకి మారుస్తారో అప్పుడే కాలుడుపై (సమయం) విజయం పొందినట్లు.

**శివపరమాత్మ మహావాక్యం:-** ఏ విషయంలోనైనా, ఏ సమయంలోనైనా ఏదైనా బాబా సంకల్పాన్ని ఆజ్ఞగా భావించి ఎవరైతే సహయోగి అవుతారో (తనువు, మనస్సు, ధనాలతో) ఆ సమయం యొక్క సహయోగులకు శివబాబా అంతిమం వరకూ సహయోగం ఇవ్వటానికి బంధింపబడి ఉన్నారు. ఇదొక కర్మల గుహ్యగతి లెక్క.

**శివపరమాత్మ మహావాక్యం:-** (27-12-74) అపవిత్రత మరియు విస్మృతి ఉండకూడదు. అప్పుడే వరదానమూర్తిగా అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (9-1-76) వినాశన సమయం గురించి ఎదురు చూడకండి. నిమిత్త ఆత్మలైన మీరే ఎదురు చూస్తుంటే ఇక సాధారణ ప్రాలబ్ధం పొందే ఇతరాత్మలకు సూక్ష్మంగా అవే సంకల్పాలు వస్తాయి.

నిమిత్త ఆత్మల యొక్క ఈ తరంగాలు ఇతరులను బలహీనం చేయటానికి లేక భాగ్యహీనులను చేయటానికి నిమిత్తం అవుతాయి. "సంకల్పంతో సృష్టి తయారయ్యింది" అనే మహిమ ఇప్పటిదే!

**శివపరమాత్మ మహావాక్యం:-** (26-1-75) ఎంత జ్వాలా స్వరూపంగా ఉంటారో అంతగా వినాశీ జ్వాల ప్రపంచంలో ప్రత్యక్షమవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-1-75) ఆత్మలో జ్ఞానం నిండి ఉంటే అన్ని కర్మేంద్రియాలు జ్ఞానంతో నిండి ఉంటాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (1-2-75) దాసిగా అయిన దానికి గుర్తు ఉదాశీనత. ఏదో ఒక చెడు సంస్కారానికి వశం అయినప్పుడు ఉదాశీనత వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (4-2-75) మాయతో ఋణం ఉంటే మానసిక ఖర్చురూపంలో అలజడి చేస్తుంది. బుద్ధిని ఏకాగ్రం చేయనివ్వదు. పాత ఖాతా యొక్క ఋణం వ్యర్థ సంకల్పాలు, వికల్పాల రూపంలోనైనా ఉంటుంది. లేదా ఏదైనా స్వభావ సంస్కార రూపంలోనైనా ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (17-10-75) సంకల్పం రాగానే అతీతం అవ్వాలి అంటే స్వరూపంగా అవ్వాలి. దేహ సంబంధం, సంస్కారాల యొక్క ఆకర్షణ సంకల్పంలో కూడా ఉండకూడదు. పరివారం ఏమంటుందో, శివబాబా ఏమంటారో, ప్రజలేమంటారో! అని లోక నియమమునుసరించి గాని, లేక భయానికి వశమై సాకార రూపం ద్వారా తొలగించుకున్నా, వాణీ, కర్మలలో కంట్రోలింగ్ పవర్ ఉండాలి. వారే ఎప్పటికీ రూలింగ్ (అధికారం) చెయ్యగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** ఎప్పుడైతే మీరు పంచ వికారాలనే భూతాలను ఆహ్వానిస్తారో అప్పుడు శివబాబా ఉండరు. భూతాలున్న చోట భగవంతుడు ఉండడు. శివబాబాతో అలిగితే మనస్సుతో ఏడుస్తారు. కన్నీళ్ళయితే ముఖం కడుక్కోవచ్చు. కాని మనస్సు యొక్క కన్నీళ్ళు శివబాబా తోడు లేకుండా సమాప్తి అవ్వవు. ఏదైనా కర్మేంద్రియాలకి వశం అవ్వడమంటే రూలింగ్ పవర్ లేనట్లే. స్థూల ధనం లేదా జ్ఞాన ధనం సేవార్థం ఉపయోగిస్తూ కర్మేంద్రియాలపై విజమం పొందనివారు భవిష్యత్తులో ధనవంతులుగా జన్మ తీసుకుంటారు. మాటిమాటికీ ఏదో ఒక కర్మేంద్రియాలకి, దేహదారులకి, దేహ సంస్కారాలకి వశమై ఉదాశీనత వస్తే దాసీలకు దాసీలవుతారు. ఇది కర్మలగుహ్యగతి. అర్థమైందా? ఇక శివబాబాని అడగవలసిన పని లేదు. కంట్రోలింగ్ పవర్, రూలింగ్ పవర్ మీలో ఎంత వరకు ధారణ అయినాయో పరిశీలించుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (23-1-76) కర్మలో ధర్మం లేకపోతే అది సాధారణ కర్మ అవుతుంది. అందువల్ల ప్రతీ కర్మలో ధర్మం యొక్క రసన నింపాలి. ధర్మం అంటే దివ్య గుణాల ధారణ, ధర్మం వదలి కర్మలో నిమగ్నం అవ్వటం అనేది నివృత్తి అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (9-1-83) మీకేదయినా హద్దు యొక్క సమస్య వచ్చినప్పుడు శరీరంతో హద్దును దాట వలసి వచ్చినా మనస్సు భ్రమిస్తుంటే మాత్రం కర్మలఖాతా తయావుతుంది. కర్మ బంధనాలు కూడా జ్ఞానయుక్త స్థితితో సమాప్తి చేసుకోవాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (21-3-83) ఆధీనత అనేక రకాలు. 1. స్వయం పట్ల ఆధీనత 2. సర్వుల సంబంధంలో అంటే జ్ఞానీ, అజ్ఞానీ ఆత్మలైన వారి సంబంధ సంపర్కాల పట్ల ఆధీనత 3. ప్రకృతి లేదా పరిస్థితుల ద్వారా లభించిన వాటి పట్ల ఆధీనత వీటిలో దేనికి వశమైనా సర్వాధికారి అవ్వనట్లే.

**శివపరమాత్మ మహావాక్యం:-** (3-4-83) కల్ప వృక్షంలో నాలుగు రకాల కొమ్మలుంటాయి. బంగారం, వెండి, రాగి, ఇనుము మరియు ఐదవది సంగమయుగి వజ్రపు కొమ్మ. శ్రేష్ఠ కర్మలో కూడా హద్దు యొక్క కామన ఉంచుకోవటమే బంగారు సంకెళ్ళు. కొమ్మ వజ్రాలది, సంకెళ్ళు బంగారం. కాని బంధన బంధనే కదా! పంజరంలో ఉన్న పక్షిని ఎగిరే స్వతంత్ర పక్షి అనరు కదా!

**శివపరమాత్మ మహావాక్యం:-** (3-4-83) చేసి చేయించేవారు బాబా కాని నిమిత్తంగా చేయవలసింది పిల్లలే ఎందుకంటే కర్మకి ఫలితంగా ప్రాలబ్ధం లభిస్తుంది. శివబాబా అతీతుడు కదా!

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-3-85) ఒకవేళ ఎవరైనా ప్రేమతో అయినా, ప్రాప్తి కారణంగా అయినా

బ్రహ్మ బాబాను మహిమ చేస్తే వారికి బ్రహ్మబాబా "నా ద్వారా వారసత్వం లభించదు" అని స్మృతి ఇప్పించేవారు. బ్రహ్మ ఫొటో పెట్టుకోకూడదు అనే తెలిపేవారు. దీనినే త్యాగం ద్వారా వచ్చే భాగ్యాన్ని స్వీకరించకుండా తిరిగి త్యాగం చేయటం అని అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (3-3-88) మాట ద్వారా జమ చేసుకునే విధి - 1) తక్కువగా మాట్లాడాలి 2) మధురంగా మాట్లాడాలి. 3) స్వమానంలో మాట్లాడాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-**(6-1-86) ఈ సమయంలో ఏ స్వభావ సంస్కారాలకి లేక ఏ సంబంధానికైనా ఆధీనం అయ్యే ఆత్మ జన్మ జన్మల అధికారి అవ్వటానికి బదులు ప్రజా పదవికి అధికారి అవుతుంది. రాజ్యాధికారి అవ్వదు.

**శివపరమాత్మ మహావాక్యం:-**(29-10-87) ఈ అలౌకిక జీవితంలో ఆత్మ మరియు శరీరం రెండింటి యొక్క ఆరోగ్యం అవసరము. ఆత్మ ఆరోగ్యంగా ఉంటే తనువు యొక్క కర్మల ఖాతా లేక తనువు యొక్క రోగం శూలం నుండి ముల్లుగా అయి ఆరోగ్యం అనుభవం అవుతుంది. వారి ముఖంలో జబ్బు యొక్క గుర్తులు ఉండవు. నోటి ద్వారా ఎప్పుడూ జబ్బుని వర్ణన చేయరు. కర్మ భోగాన్ని వర్ణన చేయటానికి బదులు కర్మయోగి స్థితిని వర్ణన చేస్తారు. ఎందుకంటే జబ్బు యొక్క వర్ణన కూడా జబ్బుకి కారణం అవుతుంది. వాళ్ళు ఎప్పుడూ కూడా కష్టం అనుభవం చేసుకోరు. ఇతరులకి కష్టం వినిపించి కష్టం యొక్క అల వ్యాపింపచేయరు. పరివర్తనాశక్తి ద్వారా కష్టాన్ని సంతుష్టతలోకి పరివర్తన చేసుకుని సంతుష్టంగా ఉండి ఇతరులకి కూడా సంతుష్టత యొక్క అల వ్యాపింపచేస్తారు. అంటే మాస్టర్ సర్వశక్తివాన్ అయ్యి శక్తుల వరదానాన్ని లేదా వారసత్వాన్ని కార్యంలోకి తీసుకువస్తారు. వరదానం అంటే ఆశీర్వాదాలు మందు వలె పనిచేస్తాయి. ఎందుకంటే సర్వశక్తివాన్ బాబా ద్వారా ఏవైతే శక్తులు లభించాయో అవి ఎటువంటి పరిస్థితియో, ఎటువంటి సమయమో మరియు ఏ విధి ద్వారా కార్యంలో ఉపయోగించాలో ఆ రూపం ద్వారా ఆ శక్తులు సహయోగి అవుతాయి. ఈ శక్తులని లేక ప్రభు వరదానాన్ని ఏ రూపంలో కావాలంటే ఆ రూపంలో ధారణ చేయవచ్చు. ఇప్పుడిప్పుడే శీతల రూపంలో ఇప్పుడిప్పుడే వినాశన రూపంలో ఉపయోగించాలి. కేవలం సమయం అనుసరించి కార్యంలో ఉపయోగించే అధికారి అవ్వండి. సర్వశక్తులు మీ సర్వ శక్తివాన్ ఆత్మలకు సేవాధారులు. ఎప్పుడైనా దేనినైనా ఆజ్ఞ చేయగానే సహయోగి అవుతుంది. కనుక ఆత్మిక శక్తి ఆధారంగా తనువు సదా ఆరోగ్యంగా అనుభవం చేసుకుంటారు. అదేవిధంగా మనస్సు యొక్క శక్తి అంటే శ్రేష్ఠ సంకల్పశక్తి. మాస్టర్ సర్వశక్తివాన్ అత్మలు ఏది కావాలంటే, ఏ సమయంలో కావాలంటే అది చేయగలరు. అంత శక్తి వారి సంకల్పంలో ఉంటుంది. ఎందుకంటే వారి సంకల్పం సదా శుభంగా, శ్రేష్ఠంగా మరియు కళ్యాణకారిగా ఉంటుంది. ఆ శ్రేష్ఠ కళ్యాణం యొక్క సంకల్పానికి తప్పకుండా సిద్ధి ఉంటుంది మరియు మాస్టర్ సర్వశక్తివాన్ అయిన కారణంగా మనస్సు ఎప్పుడూ యజమానిని మోసం చేయదు, దుఃఖం అనుభవం చేసుకోరు. మనస్సు ఏకాగ్రంగా అంటే గమ్యం వైపు స్థితులై ఉంటుంది, భ్రమించదు. ఎక్కడ కావాలంటే అక్కడ అప్పుడు మనస్సుని స్థితులు చేసుకోగలరు. మనస్సు ఎప్పుడూ ఉదాశీనం అవ్వదు. ఇది మనస్సు యొక్క శక్తి అలౌకిక జీవితంలో వారసత్వ రూపంలో లేక వరదాన రూపంలో లభించింది. అదేవిధంగా మూడవది ధనశక్తి అంటే జ్ఞాన ధనశక్తి. జ్ఞాన ధనం ద్వారా స్థూల ధనం స్వతహాగానే లభిస్తుంది. ఎక్కడ ధనం ఉంటుందో అక్కడ ప్రకృతి స్వతహాగానే దాసి అవుతుంది. ఈ స్థూల ధనం ప్రకృతి సాధనాల కొరకు. జ్ఞాన ధనం ద్వారా ప్రకృతి యొక్క సర్వ సాధనాలు స్వతహాగానే లభిస్తాయి. అందువలన జ్ఞానధనం అన్ని ధనాలకు రాజు. ఎక్కడ రాజు ఉంటాడో అక్కడ సర్వ పదార్థాలు స్వతహాగానే లభిస్తాయి, శ్రమ చేయవలసిన అవసరం లేదు. జ్ఞాన ధనం కోటానుకోట్లకు అధిపతిగా చేస్తుంది. సత్యము వ్యవహారాన్ని స్వతహాగానే సిద్ధి చేస్తుంది. సంకల్పం చేయవలసిన అవసరం లేదు. సర్వ అవసరాలు స్వతహాగానే పూర్తి అవుతాయి. జ్ఞాన ధనం రాజులకి కూడా రాజుగా చేస్తుంది. ఇంత శక్తి జ్ఞానధనానికి ఉంది. కనుక ధనం యొక్క శక్తి కూడా సహజంగా లభిస్తుంది. సంబంధ శక్తి ప్రాప్తి యొక్క శుభ కోరిక ఉంటుంది. ఎందుకంటే సంబంధం ద్వారా స్నేహం మరియు సహయోగం లభిస్తుంది. 1) బాబా ద్వారా సర్వ సంబంధాలు, 2) దైవీ పరివారం ద్వారా సంబంధం కనుక రెండు సంబంధాలు అయ్యాయి కదా! బాబా ద్వారా కూడా మరియు పరస్పరంలో కూడా సంబంధం ద్వారా సదా స్వార్థం లేని స్నేహం, అవినాశీ స్నేహం మరియు అవినాశి సహయోగం సదా లభిస్తుంది. కనుక సంబంధానికి కూడా శక్తి ఉంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-1-88)** సర్వ ఆత్మలలో బ్రాహ్మణాత్మలు విశేషము. కొంతమంది తమ విశేషతను కార్యంలో ఉపయోగిస్తున్నారు. అందువలన ఆ విశేషత వృద్ధి పొందుతుంది మరియు ఇతరులకి కూడా అది కనిపిస్తుంది. కొందరిలో విశేషత రూపీ బీజము ఉంది కాని కార్యంలోకి తీసుకురావటం- అనేది బీజాన్ని భూమిలో వేయటం. ఎప్పటి వరకూ బీజాన్ని భూమిలో వేయరో వృక్షం రాదు, విస్తారం పొందదు. మరియు కొంతమంది పిల్లలు విశేషత యొక్క బీజాన్ని విస్తారంలోకి కూడా తీసుకువస్తారు. అంటే వృక్ష రూపంలో వృద్ధి కూడా పొందుతున్నారు. ఫలాన్ని కూడా పొందుతున్నారు. కాని ఎప్పుడైతే ఫలం వస్తుందో ఫలం వెనుక పక్షులు కూడా తినటానికి వస్తాయి. ఎప్పుడు అయితే ఫలం వస్తుందో అప్పుడు మాయ ఈ రూపంలో వస్తుంది. నేను విశేషాత్మని... నాకు ఈ విశేషత ఉంది... అని. అది బాబా ద్వారా లభించిన విశేషత అని భావించరు, విశేషత నింపేవారు బాబా. ఎప్పుడు అయితే బ్రాహ్మణులు అయ్యారో విశేషత వచ్చింది. అందువలన ఫలం తర్వాత అంటే సేవలో సఫలత తర్వాత ఈ ధ్యాస పెట్టుకోవటం కూడా అవసరం. లేకపోతే మాయరూపీ పక్షి ఫలాన్ని క్రింద పడేస్తుంది. ఖండిత మూర్తులకు ఏవిధంగా అయితే పూజ జరగదో అదేవిధంగా బ్రాహ్మణాత్మలు సేవ యొక్క ఫలం అంటే సేవలో సఫలత పొందారు. కాని "నాది" యొక్క పక్షి ఫలాన్ని ఖండితం చేసింది. అందువలన కేవలం సేవ మంచిగా చేస్తున్నాము. మహారథీలము. సర్వీస్‌బుల్ అయినా సంగమయుగంలో కూడా సర్వ బ్రాహ్మణ పరివారం యొక్క మనస్సులో స్నేహానికి పాత్రులుగా, పూజ్యులుగా కాలేరు. సంగమయుగంలో సర్వుల ద్వారా మనస్సు యొక్క స్నేహం, మనస్సు యొక్క గౌరవం పొందటమే పూజ్యులుగా అవ్వటం. 'నాది' అనే భావంలోకి వచ్చేవారు పూజ్యులుగా కాలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (8-4-92)** కొంతమంది పిల్లలు మేము మంచివారమే కానీ కొందరిని ఎంత సంతుష్టం చేద్దామన్నా కానీ సంతుష్టం అవ్వటం లేదు అని అంటున్నారు. బాబా మొదటే చెప్పారు. ఏదైనా కఠినమైన కర్మల ఖాతా ఉన్నా కూడా తక్కువలో తక్కువ **95%** సర్టిఫికెట్ లభించాలి, **5%** కఠిన ఖాతా ఉన్నా క్షమిస్తారు. కానీ **95%** మనస్సుతో ఆశీర్వాదాలు ఇవ్వాలి. అందరికంటే సంతుష్టులు ఒకరు కూడా కనిపించటం లేదు. పెద్దవాళ్ళ గురించి ఆలోచిస్తున్నారు. వీళ్ళతోనే కోపగిస్తున్నారు. మాతో సంతుష్టం కాకపోవటం పెద్ద విషయం కాదు అని. కానీ **95%** మనస్సుతో ఆశీర్వాదాలు ఇవ్వాలి. ఇద్దరిలో ఒకరి మాట మంచిగా ఉంది అంటే వీరు మంచివారు అని అంటారు, కాదు అంటే మంచివారు కాదు అంటారు. ఈ విషయంలో కాపీ చేయకండి. పెద్దవాళ్ళతో సంతుష్టత లేదు. మేము పాస్ అయ్యాం అని. ఈవిధంగా ఆలోచించకండి. **95%** ఆత్మలు సంతుష్టం అయితేనే నెంబర్ లభిస్తుంది. అర్థమైందా?

**శివపరమాత్మ మహావాక్యం:-(19-12-85)** బాబాకి ఈ రథమే (గుల్జార్ దాదీ)ఎందుకు నిమిత్తం అయ్యింది? ఈ ప్రశ్న కొంతమంది పిల్లలకి వస్తుంది, ఎవరికో ఏమిటి ఈమెకే(దాదీకి) వస్తుంది. కానీ ఎలా అయితే బ్రహ్మాబాబా తన జన్మల గురించి తెలుసుకోలేదో అదేవిధంగా ఈమె కూడా తన వరదానం మర్చిపోయింది. సాకార బ్రహ్మ యొక్క ఆది సాక్షాత్కారం పాత్ర సమయంలో ఈ బిడ్డకు వరదానం లభించింది. బ్రహ్మాబాబాతో పాటూ ఆది సమయంలో ఏకాంతం యొక్క తపస్వీ స్థానంలో ఈ ఆత్మ యొక్క విశేష సాక్షాత్కారాల పాత్రని చూసి బ్రహ్మాబాబా ఈమె యొక్క సరళ స్వభావం, భోళా (అమాయక) జీవితం యొక్క విశేషతను చూసి ఈ వరదానం ఇచ్చారు - ఏవిధంగా అయితే ఇప్పుడు ఈ పాత్రలో ఆదిలో బ్రహ్మాబాబాకి తోడు అయ్యి వెంట ఉందో అదేవిధంగా మున్ముందు బాబాకి తోడుగా అయ్యే మరియు బాబా సమానంగా అయ్యే పాత్రను కూడా సంభాళిస్తుంది. బ్రహ్మాబాబా సమానంగా సేవలో పాత్ర అభినయిస్తుంది. ఆ వరదానమే అదృష్ట రేఖ అయ్యింది మరియు బ్రహ్మాబాబా సమానంగా రథంగా అయ్యే పాత్ర నిర్ణయింపబడింది. ఈ పాత్రను అభినయిస్తున్నందుకు బాప్‌దాదా ఈ బిడ్డకు ధన్యవాదాలు చెప్తున్నారు. ఇంత సమయం ఇంత శక్తిని సర్దిపెట్టుకునే విశేషత కారణంగా విశేష బహుమతి లభిస్తుంది. అయినా కానీ బాప్‌దాదా కూడా శరీరం గురించి చూడవలసి ఉంటుంది. వాయిద్య పరికరం(బాజా) పాతది కానీ నడిపించేవారు శక్తిశాలి. అయినా కానీ అలాగే అలాగే అనే పాఠం కారణంగా మంచిగా నడుస్తుంది కానీ బాప్‌దాదా కూడా విధి మరియు యుక్తిపూర్వకంగా పని నడిపిస్తున్నారు. పిల్లలను కలుసుకునే ప్రతిజ్ఞ ఉంది కానీ విధి సమయ ప్రమాణంగా పరివర్తన అవుతూ ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (1-3-86)** ఒకవేళ చెడ్డ వారికి మీరు చెడ్డవారు అని చెప్పడం అంటే అగ్నిలో నూనె వేసినట్లు. అందువలన చాలా మంచిది, చాలా మంచిది అంటూ తర్వాత వారికి ఏది చెప్పినా విని ధారణ చేసే ధైర్యం వస్తుంది. అందువలన చాలా మంచిది, చాలా మంచిది అనటమే ఇవే శుభాకాంక్షలు. శివబాబా కూడా ఎప్పుడూ ఎవరికీ ఎదురుగా మీరు అసత్యం అని చెప్పరు. మురళీలో వినిపిస్తారు. సత్యం ఏమిటి? అసత్యం ఏమిటి? అని. ఒకవేళ ఎవరైనా ఎదురుగా వచ్చి నేను అసత్యమా? అని అడిగితే మీరు చాలా సత్యం అని చెప్తారు. ఎందుకంటే ఆ ఆత్మకు ఆ సమయంలో ధైర్యం ఉండదు. పేషంట్ చనిపోతున్నప్పుడు చివరి శ్వాసలో అయినా డాక్టర్‌ని నేను చనిపోతున్నానా అని అడిగితే చనిపోతున్నావు అని చెప్పరు ఎందుకంటే ఆ సమయంలో ధైర్యం ఉండదు. ఎవరి మనస్సు అయినా బలహీనంగా ఉంటే ఒకవేళ మీరు బలహీనం అని చెప్తే గుండె ఆగిపోతుంది. అంటే పురుషార్థం ద్వారా స్వయాన్ని పరివర్తన చేసుకునే శక్తి ఉండదు. సంగమయుగం అంటేనే శుభాకాంక్షలతో వృద్ధి పొందే యుగం.

**శివపరమాత్మ మహావాక్యం:- (31-3-86)** స్వయం వంగవలసి వచ్చినా కానీ ఈ వంగడం సదాకాలికంగా ఊయలలో ఊగటం. శ్రీకృష్ణుని ఎంతో ప్రేమతో ఊయలలో ఊపుతారు. అలాగే ఇప్పుడు బాబా తన పిల్లలను తన ఒడి అనే ఊయలలో ఊపుతున్నారు మరియు భవిష్యత్తులో రత్న జడిత ఊయలలో ఊగుతారు. నేను ఎందుకు వంగి ఉండాలి, వారు వంగాలి. దీనిలో మిమ్మల్ని మీరు తక్కువగా భావించకండి. ఇలా వంగడం గొప్పతనం, సమయ ప్రమాణంగా వాయుమండలంలో అశాంతి మరియు అలజడి పెరుగుతుంది. ఈవిధంగా బుద్ధిలైన్ స్పష్టంగా ఉండాలి ఎందుకంటే సమయ ప్రమాణంగా టచింగ్ కొరకు బుద్ధి లైన్ క్లియర్‌గా ఉండాలి, ఒకవేళ లైన్ క్లియర్‌గా లేకపోతే బాబా సలహాతో పాటూ మన్మతం కలిసిపోతుంది. అలా కలసిపోయిన కారణంగా సమయానికి మోసపోతారు. ఎంత బుద్ధి స్పష్టంగా ఉంటుందో అంత బాబా సలహాని గ్రహించగలరు. ఎంత బుద్ధి లైన్ స్పష్టంగా ఉంటుందో అంత స్వ ఉన్నతి, సేవ మరియు సర్వ ఆత్మలకి దాత అయ్యి ఇచ్చే శక్తులు సహజంగా పెరుగుతాయి. ఏక్‌నామీ(ఒకే బాబా) మరియు ఎకానమీ(పొదుపు) వారిగా కావాలి. ఒక బాబా తప్ప ఇంకెవ్వరూ లేరు. ఇతరుల సంస్కారం బుద్ధిని గొడవలలోకి తీసుకువస్తుంది. ఆ సమయం బుద్ధిలో బాబాయా లేక సంస్కారమా? తగుల్పాటు రూపంలో బుద్ధిని ప్రభావితం చేసినా బుద్ధి లైన్ క్లియర్‌గా ఉండాలి. కేవలం ఒక బాబా తప్ప ఇంకెవ్వరూ లేరు. దీనిని ఏక్‌నామి అంటారు. ఎకానమీ అంటే కేవలం ధనం యొక్క పొదుపు కాదు. అది కూడా అవసరమే కానీ సమయం, ధనం, సంకల్పం, శక్తులు ఇవన్నీ కూడా పొదుపు చేయాలి, వ్యర్థంగా పోగొట్టుకోకూడదు. పొదుపు చేయటం అంటే జమా ఖాతాను పెంచుకోవటం. ఎంత మీరు మంచివారైనా సంఘటన లేకపోతే ఆ మంచి కూడా సాధారణం అయిపోతుంది. సంఘటన పెంచుకునే విశాలత ఉండాలి. మీ సంకల్పాలు త్యాగం చేసినా ఆ త్యాగంలోనే భాగ్యం ఉంది. ఒకవేళ ఇక్కడి సంఘటనకి దూరంగా ఉంటే అక్కడ ఉన్నత కుటుంబంలోకి రాలేరు. ఇది స్మృతి ఉంచుకోండి. ఇప్పటి సంఘటన 21 జన్మల సమీప సంబంధంలోకి వస్తారు. సంఘటనాశక్తి పెంచాలి. ఇది బ్రాహ్మణ జీవితం యొక్క శ్రేష్ఠకార్యం. దీనిలోనే సఫలత పొందాలి. అందువలన దీనిలో విశాల బుద్ధి అవ్వండి. బేహద్ అవ్వండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (30-6-77)** బాబా ద్వారా శ్రేష్ఠ పదవి పొందేందుకు, సర్వులకి స్నేహీగా అయ్యేటందుకు స్వయాన్ని మార్చుకోండి అని శిక్షణ సదా ఇస్తారు. స్వయాన్ని మార్చుకోవటానికి బదులు పరిస్థితులను, ఇతర ఆత్మలను మార్చాలని ఆలోచిస్తున్నారు. పరిస్థితి మారిపోతే నేను మారిపోతాను, ఏదైనా ప్రాప్తి లభిస్తే మారిపోతాను, సహయోగం ఇస్తే మారిపోతాను అని. కానీ ఎవరైతే దేని ఆధారంగా పరివర్తన అవుతారో వారి జన్మజన్మల ప్రాలబ్ధం కూడా ఆ ఆధారంతోనే ఉంటుంది. వారి సంపాదన అంతా ఏ విషయంలో ఎవరిని ఆధారంగా తీసుకున్నారో వారికి కొంచెం భాగం వెళ్ళిపోతుంది. స్వయం యొక్క ఖాతా జమా అవ్వదు. అందువలన జమ అయ్యింది అనే సంతోషం నుండి శక్తి నుండి వంచితం అయిపోతారు. శివబాబా పిల్లలందరికి ప్రతి అడుగులోనూ సహయోగి మరియు అంతిమం వరకూ కూడా ఉంటారు. శివబాబాకి ఎవరి పట్ల అసూయ ఉండదు. సదా అపకారులకి కూడా శుభచింతకులుగా ఉంటారు. అందువలన బాబా నుండి సదా సహయోగం తీసుకుంటూ వెళ్ళిపోండి. అమృతవేళ యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని బాబా నుండి వరదానం తీసుకోండి. ప్రతి

పిల్లవాడికి సర్వ స్వరూపాలతో సర్వ సంబంధాలతో శివబాబా సదా తోడు నీడగా ఉంటారు. ఇప్పుడు డ్రామానుసారం సమయం లభించింది. ఇది మీ అదృష్టంగా భావించి సమయం యొక్క లాభం పొందండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (19-4-84)** శక్తిశాలి రాజు అందరినీ తన ఆజ్ఞానుసారం నడిపిస్తాడు. సహజాన్ని కష్టంగా చేసుకోవటం, అలసిపోవటం సోమరితనానికి గుర్తు. పేరుకి రాజా కానీ ఎవరూ అదుపులో ఉండరు. అలాంటి వారిని ఏమంటారు? కొందరు అంటారు కదా– నేను అనుకున్నాను సహనశక్తి కావాలి అని కానీ తర్వాత జ్ఞాపకం వచ్చింది అని. ఆ సమయంలో ఆలోచించినా కానీ సహనశక్తితో కార్యం చేయలేరు. దీని అర్థం ఏమిటంటే ఇప్పుడు పిలిస్తే రేపు వస్తుంది అంటే అదుపులో ఉన్నట్లా? ఆ సేవాధారిని ఏమంటారు? అందువలన సదా స్వరాజ్యాధికారిగా అయ్యి సర్వశక్తులను, గుణాలను స్వయం పట్ల మరియు సర్వుల పట్ల సేవలో ఉపయోగించండి. అర్థమైందా? కేవలం భావం గల వారిగా అవ్వకండి, శక్తిశాలిగా అవ్వండి. మంచిది. రకరకాల ఆత్మల యొక్క కలయిక చూసి బాబా సంతోషిస్తున్నారు. సోమరితనం కారణంగా పోగొట్టుకుంటున్నారు. పోగొట్టుకోవటం, పొందటం, తిరిగి పోగొట్టుకోవటం ఈ శ్రమతోనే అలసిపోతున్నారు. జాగ్రత్తగా తెలివిగా ఉంటే సదా ప్రాప్తి స్వరూపులుగా ఉంటారు. ఎలాగైతే సత్యయుగంలో దాసీలు సదా ముందు వెనుక సేవ కోసం వెంట ఉంటారో, అలాగే జ్ఞానీ ఆత్మలకి, బాబా సమాన శ్రేష్ఠ ఆత్మలకి ఇప్పుడు కూడా సర్వ శక్తులు, సర్వ గుణాలు సేవాధారి రూపంలో సదా తోడుగా ఉంటాయి. ఏ శక్తి లేదా గుణాన్ని ఆహ్వానం చేసినా హాజరు అవుతాయి. ఇటువంటి స్వరాజ్యాధికారులే విశ్వరాజ్యాధికారులు అవుతారు. శ్రమ అనిపించటం లేదు కదా! ప్రతీ శక్తి, ప్రతీ గుణంతో సదా విజయీ కదా! అలా అనుభవం చేస్తున్నారా? డ్రామా చేసి చూపిస్తారు కదా - రావణుడు తనవారితో సవాలు చేస్తాడు. బ్రాహ్మణాత్మ స్వరాజ్యాధికారి ఆత్మ తన శక్తులతో, గుణాలతో సవాలు చేస్తుంది. అటువంటి స్వరాజ్యాధికారిగా అయ్యారా? లేక సమయానుసారంగా శక్తులను కార్యంలో ఉపయోగించలేకపోతున్నారా? బలహీనరాజుని ఎవరూ గౌరవించరు. రాజుని ప్రజలు గౌరవించాలి. జ్ఞానీ ఆత్మ సమానంగా అవ్వాలనే లక్ష్యంతో సర్వశక్తులని అనుభవం చేసుకుని ఎదుర్కోగలదు. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి - నేనెవరు అని భావం గల ఆత్మలా లేక జ్ఞానీ ఆత్మలా? బాబా అయితే భావం గల ఆత్మలను కూడా చూసి సంతోషిస్తున్నారు. నా బాబా అనటానికి అయితే అధికారిగా అయిపోయారు కదా! మరియు అధికారాన్ని తీసుకోవటానికి కూడా అధికారిగా అయిపోయారు. పూర్తిగా తీసుకోవాలా లేక కొంచెం తీసుకోవాలా? పురుషార్థం అనుసరించి ఎంతగా జోలె నింపుకోవాలో అంతగా నింపుకోగలరు. భండారా తెరిచే ఉంటుంది, తాళం ఉండదు. ఎవరు ఎంతగా తీసుకోవాలంటే అంతగా తీసుకోవచ్చు. నా బాబా అన్నారు అంటే తాళం ఇచ్చేసారు కదా! ఇక ఏ తాళం ఉండదు. ఎందుకంటే శివబాబా సాగరుడు కదా! ఖజానా తరగదు, బేహద్‌గా ఉంటుంది. తీసుకునేవారే అలసిపోవాలి కానీ ఇచ్చేవారు అలసిపోరు. ఎందుకంటే వారికి చేయవలసినది ఏముంటుంది? దృష్టి ఇచ్చారు మరియు అధికారం ఇచ్చారు. తీసుకునేవారికి కూడా శ్రమ ఉండదు. భావం గల ఆత్మలకి మరియు జ్ఞానీ ఆత్మలకి ఇద్దరికీ నషా ఉంటుంది. చాలా మంచిగా ప్రభు ప్రేమ యొక్క విషయాలు వినిపిస్తారు. ప్రేమ స్వరూపంలో ప్రాపంచిక సంబంధాలు కూడా మర్చిపోతారు. నాకు ఒకే బాబా అనే సంలగ్నత యొక్క పాట కూడా బాగా పాడతారు కానీ శక్తి రూపంగా ఉండరు. చాలా సంతోషంగా కనిపిస్తారు. కానీ కొంచెం మాయ యొక్క విఘ్నం రాగానే భావం గల ఆత్మలు త్వరగా భయపడిపోతారు. ఎందుకంటే జ్ఞానం యొక్క శక్తి తక్కువగా ఉంటుంది. ఇప్పుడిప్పుడే మాయ యొక్క చిన్న యుద్ధానికి కూడా సంతోషం యొక్క పాటలకి బదులుగా ఏం చెయ్యను, ఎలా చెయ్యను, ఏమవుతుంది, ఎలా అవుతుంది? ఇలా ఎందుకు? ఏమిటి? అనే పాటలు పాడటంలో కూడా తక్కువగా ఉండరు. జ్ఞానీ ఆత్మలు సదా స్వయాన్ని బాబాతో ఉండే మాస్టర్ సర్వ శక్తివంతులుగా భావిస్తారు. అందువలన మాయని దాటేస్తారు. ఎందుకు, ఏమిటి అనే పాటలు పాడరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-12-2004) నాది నాది అంటే దాసీలుగా, ఉదాసీనంగా అయిపోతారు. మాయకు దాసీ అయితే ఉదాసీనంగా అయిపోతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-**(07-03-2005) ఆత్మ ఆత్మతో మాట్లాడుతుంది, ఆత్మ ఆత్మను చూస్తుంది అని

ఈ అభ్యాసం చేస్తే వృత్తి సదా శుభంగా ఉంటుంది మరియు వెనువెంట రెండవ లాభం ఏమిటంటే ఎటువంటి వృత్తియో అటువంటి వాయుమండలం ఏర్పడుతుంది. వాయుమండలం శ్రేష్ఠంగా చేయటం ద్వారా స్వ-పురుషార్థంతో పాటు సేవ కూడా జరుగుతుంది. పిల్లలు తమ వృత్తి ద్వారా వాయుమండలాన్ని తయారుచేయడానికి బదులు అక్కడక్కడ అప్పుడప్పుడు ఇతరుల వాయుమండలంలోకి వెళ్ళిపోతున్నారు. కారణం ఏమిటి? పిల్లలు ఆత్మిక సంభాషణలో చాలా మధురాతి మధురమైన విషయాలు చెబుతున్నారు, అంటున్నారు - వీరి విశేషత బాగుంది, వీరు మంచి సహయోగులు.... ఇలా అంటున్నారు. కానీ ఆ విశేషత ప్రభువు యొక్క వరదానం. బ్రాహ్మణ జీవితంలో ప్రాప్తించే ప్రాప్తి, ప్రభువు యొక్క ప్రసాదం. ప్రభువు యొక్క వరదానం. కనుక దాతను మరిచిపోయి దాత నుండి తీసుకున్నవారిని జ్ఞాపకం చేస్తే.... ప్రసాదం ఎవరి వ్యక్తిగతం కాదు కదా, ప్రసాదం దేవునిది కదా! ఫలానా వారి ప్రసాదం అనరు కదా! అదేవిధంగా సహయోగం లభిస్తుంది అనేది మంచి విషయమే, కానీ సహయోగాన్ని ఇప్పించే దాతను మర్చిపోకూడదు కదా. కొందరు అంటారు ఆసక్తి లేదు కానీ మంచిగా అనిపిస్తుంది అని. ఈ వస్తువు చాలా ఇష్టం అనిపిస్తుంది కానీ ఆసక్తి లేదు అంటారు. విశేషంగా ఎందుకు ఇష్టం అనిపిస్తున్నది అందువలన పరిశీలించుకోండి. చిన్నచిన్న రూపాలలో కూడా అపవిత్రత యొక్క అంశం మిగిలివుండలేదు కదా అని. ఎందుకంటే అంశం నుండి వంశం కాగలదు. అభిమానం కలవారికి గుర్తు ఏమిటంటే, అవమానకర మాట ఒక్కటి అయినా సహించలేరు, క్రోధం వచ్చేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-03-2005) ఈ సమయంలో ప్రతీ కర్మలో కర్మయోగులై కర్మ చేసిన విధికి ఫలితంగా పూజ కూడా విధిపూర్వకంగా జరుగుతుంది. ఈ సంగమయుగీ పురుషార్థం యొక్క ప్రాలబ్ధం లభిస్తుంది. ఎవరైనా మీకు శాపం యిచ్చినా కానీ వారు అపవిత్రతకు వశమై ఉన్నారు అని భావించండి. ఆ శాపాన్ని మీరు మనస్సులో పెట్టుకుంటే సంతోషంతో ఉండగలరా? సుఖంగా ఉండగలరా? లేక వ్యర్థ సంకల్పాల యొక్క ఎందుకు? ఏమిటి? ఎలా? ఏవిధంగా?..... ఇలా దు:ఖం యొక్క అనుభవం అవుతుందా? శాపాన్ని స్వీకరించడం అంటే స్వయాన్ని దు:ఖీగా అశాంతిగా చేసుకోవడం అప్పుడు సుఖం ఇవ్వండి మరియు సుఖం తీసుకోండి అనే బాప్‌దాదా యొక్క శ్రీమతాన్ని ఉల్లంఘన చేసినవారు అవుతారు. డ్రామాలో విజయం నిర్ణయం అయ్యి ఉంది. కేవలం దానిని పునరావృత్తం చేయాలి. కంబైండ్ రూపంలో ఉండండి. బాప్‌దాదా ప్రతీ ఒక్క బిడ్డకు ప్రతీ సమయం సహయోగిగా ఉంటారు.

## ధారణ

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-5-71) శివపరమాత్మ మహావాక్యం మనల్ని ఒక అడుగు ధైర్యంతో ముందుకి వెయ్యండి అని తెలియచేస్తుంది. ఇది ఆజ్ఞ. అప్పుడే కోటానుకోట్ల అడుగుల సహాయం లభిస్తుంది. ఇది ప్రతిజ్ఞ. 1) మీ ధైర్యం 2) భగవంతుని సహాయం కలవటం వల్ల ప్రతీది సహజమవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (11-7-71) అహంకారం చూపించకూడదు, ఆత్మీయతలో ఉండాలి. అహంకారం, క్రోధం యొక్క వంశావళి. దయాహృదయము మరియు ఆత్మీయత కలిసి ఉంటే అహంకారం పోతుంది. దీని ఆధారంగా ఎటువంటి అహంకారి ఆత్మ అయినా పరివర్తన అవుతుంది. పరిస్థితులు ఇలా వచ్చాయి అనకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (24-10-70) మీ స్వస్వరూపం (ఆత్మ స్వరూపం), స్వధర్మం (శాంతి), స్వదేశం(పరంధామం) స్మృతిలో ఉంచుకోవటం ద్వారా ఒక్క సెకనులో ఏ ఆత్మనైనా దృష్టితో అద్భుతం చేయగలరు. మీ కళ్యాణకారి సంకల్పం ద్వారా వారికి స్మృతి ఇప్పిస్తూ ప్రతి ఆత్మకి ముక్తి యొక్క గేట్ పాస్ ఇవ్వగలరు. ఒక్క సెకనులో వారి జన్మజన్మల ఆశ పూర్తి అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (26-10-71) ఏ దేహధారిపైనైనా వృత్తి వెళ్తుంటే ఆ సంబంధాన్ని సర్వ సంబంధాల రసన ఇచ్చే అవినాశి శివబాబాతో జోడించండి. సీతకి గీత లోపల ఉండమనే ఆజ్ఞ యొక్క కథ ఉంది కదా!

**శివపరమాత్మ మహావాక్యం:- (4-3-72)** అధికారిగా భావించి కర్మ చేస్తే అడుక్కునే కోరిక సమాప్తి అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (6-8-72)** నిశ్చయబుద్ధి గలవారు విజయం పొందుతారు. శివబాబా మా సహయోగి అనే నిశ్చయం ఉంటే విజయం కంఠహారంగా అయ్యి సిద్ధి స్వరూపంగా అవుతారు. కాని పురుషార్థం యొక్క విధి యథార్థంగా ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (17-5-73)** రోజుకొక విశేషత చొప్పున ఎదురుగా ఉంచుకుని జీవితంలో ధారణ చేస్తుంటే కొద్ది రోజులలోనే స్వయంలో విశేష తేడాను అనుభవం చేసుకుంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (6-6-73)** మీ హృదయం మొత్తం బాబాకి అర్పణ చేయాలి, చిన్న ముక్కను కూడా దాచి ఉంచకూడదు. దాచి ఉంచితే జీవన నౌకకు చెదపట్టినట్లవుతుంది అంటే ఏ ప్రాప్తి లభించదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (21-7-73)** జ్ఞానం, యోగం, దివ్యగుణ ధారణ, ఈశ్వరీయ సేవ ఈ 4 సబ్జక్టుల మాదిరిగానే 4 సంబంధాలలో పూర్తిగా పాస్ అవ్వాలి. 1) తండ్రి సంబంధంలో బాబా ఆజ్ఞానుసారం నడవాలి 2) శిక్షకుని(టీచర్) సంబంధంలో నమ్మకదారి 3) సద్గురువు సంబంధంలో ఆజ్ఞాకారి 4) ప్రియుని సంబంధంలో విశ్వాసపాత్రంగా ఉండాలి. తండ్రి సంబంధంలో సుపుత్రులుగా తండ్రిని ప్రత్యక్షం చేయాలి. శిక్షకుని రూపంలో తుది శ్వాస వరకూ శ్రద్ధతో చదువుకోవాలి. చదువు ద్వారానే సర్వ ప్రాప్తులూ లభిస్తాయి. సద్గురువు రూపంలో ఎక్కడ ఏవిధంగా కూర్చోబెడితే అలా, ఏది మరియు ఎలా వినిపిస్తే అలా, ఎలా నడిపిస్తే అలా నడవాలి. అంటే యజమాని ఆజ్ఞ నన్ను నడిపిస్తుంది అని భావించాలి. ప్రియుని రూపంలో నీతోనే కూర్చుంటాను, నీతోనే తింటాను. నీతోనే శ్వాస శ్వాస తోడుగా ఉంటాను అనే స్థితి ఉండాలి. ఈ అన్ని విషయాలు పురుషార్థంలో పరిశీలన చేసుకుని ఫలితం చూసుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-1-74)** భట్టీ, సంఘటన, ప్రోగ్రాం వీటి ఆధారంగా మీ పురుషార్థం యొక్క ఉన్నతి ఉండకూడదు. ఇది కూడా మీ బలహీనత అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (1-2-75)** స్వ ఉన్నతి కోసం సమయం నిశ్చితం చేసుకున్నప్పుడే సఫలతా స్వరూపంగా అవుతారు. కారణం సమయం సమీపంగా వచ్చే కొలది విశ్వంలోని ఆత్మలు మహాదాని ఆత్మ వద్దకు వరదానం కోసం వస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (2-9-75)** ప్రతీ సమయం స్వయాన్ని పరిశీలించుకుని ఎదుర్కొనే శక్తి మరియు ఇముడ్చుకునే శక్తులతో సంపన్నం అవ్వండి.

**శివపరమాత్మ మహావాక్యం:-(10-9-75)** ఆత్మలో జ్ఞాన స్వరూపము మరియు యోగ స్వరూపం కలిసినప్పుడు మాత్రమే సఫలత కంఠహారం అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-6-75)** ఒక్క సెకండు సత్యమైన మనసుతో సర్వ సంబంధాలతో బాబాను స్మృతి చెయ్యండి. ఆ ఒక్క సెకండు యొక్క కలయిక యొక్క అనుభూతి మొత్తం రోజంతటి తగుల్పాటును తొలగిస్తుంది. ఎంత నిర్బలంగా ఉన్నా ఆ ఒక్క సెకండు యొక్క స్మృతి చాలు. దీనికి బాబా వేల రెట్లు సహాయకారి అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (5-2-77)** బాబాతో సంబంధం జోడించటానికి రావటం లేదు. కాని ఇతరుల లోపాలను తీయటం వస్తుంది. దీని వలన బాబాతో సంబంధాన్ని అనుభవం చేసుకోలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (14-4-77)** జ్ఞానానికి ప్రత్యక్ష ప్రమాణం చదివించేవారు, తయారుచేసేవారు స్వయం భగవంతుడు అని మిమ్మల్ని చూసి ఇతరులు అనుభవం చేసుకోవాలి

**శివపరమాత్మ మహావాక్యం:-(23-4-77)** అన్నింటికంటే పెద్ద ఖజానా సమయం. సమయాన్ని స్వ కళ్యాణం, విశ్వ కళ్యాణం కొరకు ఉపయోగిస్తే మిగిలిన ఖజానాలు స్వతహాగా జమ అవుతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-6-77)** ప్రతీ కర్మ చేసే ముందు ఆలోచించండి శ్రీమతమా? కాదా? అని. కర్మ చేసిన తర్వాత ఆలోచిస్తే ప్రాప్తికి బదులు పశ్చాత్తాపం మిగులుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-6-77)** బాబా నుండి సహాయం దొరకటానికి సాధనం ధైర్యం. ఒకటి చేస్తే లక్ష అడుగుల సహాయం లభిస్తుంది. ఇది ఒక లెక్క. అడిగితే ఇచ్చే తండ్రి కాదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-6-77)** ప్రతీ శక్తి యొక్క లోతులకు వెళ్ళి మననం చెయ్యండి. బాబా పిల్లలకు కేవలం సైగ చేస్తారు, యుక్తి చెప్తారు, చేసుకుంటే పొందుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (30-6-77)** బ్రాహ్మణాత్మలతో స్నేహం సహయోగం యొక్క భావన ఉంచుకోవాలి. కాని అధికారం చెలాయించకూడదు. కర్మేంద్రియాలపై, సూక్ష్మశక్తులపై అధికారిగా అవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (29-11-78)** అంసతుష్టత కారణంగా కొందరు పిల్లలు బాబాపై నిందలు వేస్తున్నారు. సహజ మార్గమని చెప్పావు కాని సహనమార్గమని చెప్పలేదు కదా! మధురమైన పిల్లలు సహజమార్గానికి బదులు సహన మార్గమని అనుభవం చేసుకుంటున్నారు. కాని సహించటం వల్ల మీ పాప కర్మ భస్మమై భవిష్య ప్రాలబ్ధానికి అర్హులౌతారు. ఇది తెలియక బలహీనతను అనుభవం చేసుకుంటున్నారు. అగ్ని యొక్క గుణం కాల్చటం. తెలియని వారు దాని ద్వారా నష్టం పొందుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-11-79)** ఎవరైనా మిమ్మల్ని పది మాటలంటే మీరు ఒక్క మాటైనా తిరిగి అన్నారంటే కమల పుష్ప సమానం కాదు. నమ్రత, స్నేహం ఉంచుకుంటే వారే తిరిగి మీకు స్వతహాగా సహయోగి అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-12-82)** మీ దగ్గర ఉన్నవి బాబా ఎందుకు తీసుకుంటున్నారు? వాటిని పరివర్తన చేసి కోటిరెట్లు ఇవ్వటానికి. బాబాకేమైనా అవసరమా? బాబా దగ్గర ఉన్నదే పిల్లలకు ఇవ్వటానికి.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-12-82)** ఎక్కడ, ఎప్పుడు, ఎవరిని చూసినా శరీరాన్ని చూస్తూ కూడా చూడకూడదు. ఇటువంటి సహజ అభ్యాసం చాలా కాలం నుండి ఉండాలి. మన దృష్టి భృకుటిలో ఉన్న ఆత్మనే చూడాలి. అప్పుడే విశ్వంలోని ఆత్మలు మీ దర్శనం చేసుకోవటానికి వస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (31-10-75)** సఫలతామూర్తులు అయ్యేటందుకు రెండు విశేషతలు అవసరం. 1. ఐక్యత 2. పవిత్రత. పవిత్రతలో లోపం ఉంటే ఐక్యతలో కూడా లోపం వస్తుంది. సంకల్పం మరియు స్వభావంలో కూడా పవిత్రత ఉండాలి. పరస్పరంలో ఈర్ష్య, అసూయ ఉంటే అది కూడా అపవిత్రత. పవిత్రత అనగా సర్వ వికారాలు అంశమాత్రంగా కూడా ఉండకూడదు. సంకల్పంలో కూడా ఏ వికారం ఉండకూడదు. ఐక్యత అనగా స్వభావ సంస్కారాల కలయిక. ఎవరి స్వభావం లేదా సంస్కారం కలవకపోయినా కానీ ప్రయత్నించి మరీ కలుపుకోండి. ఈ రెండు విశేషతలు లేకుండా బేహద్ సేవకు నిమిత్తం కాలేరు. హద్దు సేవాధారిగా కాగలరు కానీ బేహద్ సేవాధారిగా కాలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-1-83)** ఎవరి ద్వారా అయినా ఏదైనా శక్తి లోటుగా అనుభవం అయితే మీ సహయోగం ద్వారా దానిని తొలగించాలి. అప్పుడు ఇతరులలో ఉన్న లోపాలు అనుభవం అవ్వవు. వీరు ఇలా, అలా చేశారు అని ఆలోచించకండి. ఏది చెయ్యాలో అది చేయండి. ఎవరి లోపాన్ని కూడా చూడకండి. ముందుకి వెళ్ళిపోతూ ఉండాలి. మంచిపని ఏమిటి అని ఆలోచించటం కాదు చేసి చూపించాలి. దాత పిల్లలుగా అయ్యి సమయప్రమాణంగా వారికి సహయోగం యొక్క దానం ఇవ్వాలి. దీనినే విచిత్ర స్థితి యొక్క ప్రత్యక్ష స్వరూపం అని అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** ఏదైనా కర్మేంద్రియం అలజడి చేస్తే అంతర్ముఖి స్థితిలో స్థితులవ్వండి. బాహర్ముఖతలోకి రాకుండా శిక్షించండి. ధృడ సంకల్పం అనే త్రాడుతో అంతర్ముఖత యొక్క అభ్యాసం అనే భట్టీలో కూర్చోబెట్టండి. మీకు మీరే శిక్షించుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-11-84)** ఎంత భయంకర పరిస్థితిలోనైనా శక్తిశాలి స్థితిలో ఉండాలి. చూడాలని, వినాలని, కొద్దిగా అయినా కోరిక ఉంటే కోరికలు తీర్చే శక్తిశాలి స్థితి మీకు తయారవ్వదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (28-2-88)** మురళీలు చాలా విన్నారు. ఈ సాకార సృష్టిలో సంకల్పం, మాట, కర్మలకు మహత్యం ఉంది. వీటికి కూడా వేరువేరుగా మార్కులు లభిస్తాయి. వాటికి శ్రీమతం లభించింది కదా! ప్రయోగి అవ్వండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (3-3-88)** సాధారణ మాటలు కూడా వ్యర్థంలో జమ అవుతాయి. ఒకవేళ

4 మాటలకు బదులు 24 మాటలు మాట్లాడితే 20 మాటలు వ్యర్థమే కదా! 4 మాటలే జమ అవుతాయి. ఒక గంట ఉపన్యాసం కంటే శక్తిశాలి నాలుగు మాటలు ఎక్కువ ప్రభావం వేస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (7-11-89)** పరవశం అయిన పిల్లలను చూసి బాబాకి దయ వస్తుంది. ఎందుకంటే బాబాకి పిల్లలపై స్నేహం. కనుక బాబా పిల్లలలో ఏ లోపాన్ని చూడలేరు. బాబాకు దయ వస్తుంది కానీ అసహ్యం రాదు. పరివారంలో లోపం అయినా కానీ స్వయంలో లోపమే కదా!

**శివపరమాత్మ మహావాక్యం:- (9-12-89)** స్వయాన్ని సారధిగా భావిస్తే సర్వ కర్మేంద్రియాలు మీ అధీనంలో ఉంటాయి. మాయకి వశీభూతం అయితే మిగిలిన అన్ని భూతాలు వచ్చేస్తాయి. వాటికి కూడా సంఘటన ఉంది. అప్పుడు సారథిని స్వార్థిగా చేసేస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (29-8-71)** నింద - స్తుతి, మానము - అవమానము, గెలుపు - ఓటమి అన్నింటిలో సమానంగా ఉండాలి. బుద్ధిలో ఇది గెలుపు, ఇది ఓటమి అనే తెలివి ఉండాలి కానీ స్థితి ఏకీరసంగా ఉండాలి. దీనినే సమానత అని అంటారు. గెలుపు, ఓటమిల జ్ఞానం ఉంటూ కూడా అలజడి కాకూడదు. ఈ బంధనని దాటారు అంటే ఫరిస్తా అవుతారు. దీని కొరకు ముఖ్య ప్రయత్నం - సదా మేము కళ్యాణకారి బాబా సంతానం అనే స్మృతిలో ఉండాలి. అకళ్యాణరూపం వింటున్నా, చూస్తున్నా కానీ దానిలో కూడా మీ కళ్యాణం యొక్క రూపాన్నే తీసుకోవాలి. అకళ్యాణ రూపం చూస్తున్నా, ఓటమి లేక నింద యొక్క రూపం అయినా ఈ మూడు విషయాలే మీ స్థితిని అలజడి చేయడానికి కారణమవుతాయి. అకళ్యాణ రూపాన్ని కళ్యాణ రూపంలో పరివర్తన చేసుకునేశక్తి లేక నిందని కూడా ఉన్నతిరూపంగా భావించి ధారణ చేసే శక్తి లేక ఓటమిని కూడా వేయిరెట్లు విజయీ అయ్యే ధైర్యం, ఉల్లాసం మరియు యుక్తి తీసే శక్తి మీ దగ్గర ఉంటే ఎప్పుడూ కూడా మీ నడవడికపై వాటి ప్రభావం పడదు. నింద చేసే వారిని కూడా స్నేహం మరియు సహయోగం యొక్క దృష్టితో చూడాలి. సంస్కారాలు కలిసిన స్నేహితుడు మరియు నింద చేసేవారు ఇద్దరిపై స్నేహంలోమరియు సహయోగంలో తేడా ఉండకూడదు. దీనినే అపకారిపై ఉపకారి దృష్టి లేక విశ్వ కళ్యాణకారి అవ్వటం అని అంటారు. అటువంటి స్థితి వచ్చినపుడు సంపూర్ణతకి సమీపంగా వచ్చినట్లు భావించండి. సంస్కారాలు కలిసిన వారిని కలుపుకోవటం, కలవని వారిని తొలగించటం చేయకూడదు. కఠినమైన సంస్కారాలు గలవారైనా మీరు మీ శుభచింతక్ స్థితి ఆధారంగా పరివర్తన చేసి సమీపంగా తీసుకురండి. హోప్‌లెస్ కేసుని మంచిగా చేసినపుడే పేరు పైకి వస్తుంది. హోమియోపతి మందు యొక్క చిన్నచిన్న మాత్రలు ఎంత పెద్ద రోగాన్నైనా సమాప్తిచేస్తాయి. మరి మాస్టర్ సర్వశక్తివంతులైన మీరు మీ వృత్తి మరియు దృష్టి ద్వారా ఎంతటి కఠిన సంస్కారాల రోగాన్నైనా సమాప్తి చేయాలి. ఎవరి సంస్కారాలనైనా సమాప్తి చేయలేకపోతున్నారు అంటే మాస్టర్ రచయిత యొక్క శక్తి కంటే రచన యొక్క శక్తి ఎక్కువగా ఉంది అని భావించండి. సదా నేను పరివర్తన అవ్వాలి మరియు పరివర్తన చేయాలి అనే లక్ష్యం పెట్టుకోండి. నేను పరివర్తన అవ్వాలి మరియు నేను పరివర్తన చేయాలి అని ధైర్యం పెట్టుకున్నవారే విశ్వమహారాజులుగా అవుతారు. స్నేహం ఇవ్వడమే భవిష్యత్తుకి జమ చేసుకోవడం. జ్ఞానం ఇవ్వడం సరళమే కానీ విశ్వమహారాజు అవ్వడానికి కేవలం జ్ఞానదాత అయితే సరిపోదు స్నేహం, సహయోగం ఇవ్వాలి. ఎక్కడ స్నేహం ఉంటుందో, అక్కడ సహయోగం తప్పకుండా ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (15-9-71)** నేను సర్వ ఆత్మల వికారి సంకల్పాలను, దృష్టిని భస్మం చేసే " పతిత పావన మాస్టర్ జ్ఞాన సూర్యుడిని " అని సదా స్మృతి ఉండాలి. మురికిని, చెత్తని సూర్యకిరణాలు భస్మం చేస్తున్న విధంగా మాస్టర్ జ్ఞానసూర్యులై పతిత సంకల్పాలని భస్మం చెయ్యాలి. పతిత సంకల్పాలపై యుద్ధం చెయ్యటం అంటే " మైక్ అయ్యాను కానీ శక్తి స్వరూపంగా(మైట్) అవ్వలేదు " అని భావించండి. ఏ పతిత ఆత్మ యొక్క కర్మేంద్రియాల వినాశీ రసన వైపు ఆకర్షితం కాకూడదు. పతితపావని ఆత్మలకు మన్మనాభవ స్థితి ఉండాలి. దేహాభిమానం, దేహం యొక్క, పాత ప్రపంచం యొక్క అనగా కలియుగి స్థూల వస్తువుల యొక్క రసన ఆకర్షితం చేయకూడదు. మనస్సు యొక్క తగుల్పాటు అనే ఇనుపసంకెళ్ళు తొలగినాయి. కానీ నేను ఫలానా, నాకన్నీ తెలుసు, నేను అన్నీ చేస్తాను, నేను ఎలా ఉంటానో నాకు అన్నీ తెలుసు, చాలా సహిస్తున్నాను, సమస్యలను

దాటుతున్నాను, ఎలా చనిపోయి నడుస్తున్నానో, ఎలా త్యాగం చేసినడుస్తున్నానో, ఇలా నేను అనే దానిని మంచికి బదులు వ్యతిరేకంగా తీసుకుని ఈ లోతైన సుందర దారపుపోగులకు అతీతంగా బాబాకు ప్రియంగా అవటానికి బదులు ఏదొక ఆత్మకు, వస్తువుకు ప్రియంగా అవుతున్నారు. ఈ లోతైన దారం యొక్క బంధన నుండి ముక్తి అవ్వటానికి యుక్తుల ద్వారా అల్పకాలికంగా నిరహంకారి అవుతున్నారు. నేను నిరాకారిలోకం నుండి సాకారంలోకి వచ్చి ఈ కార్యం చేస్తున్నాను అని మధ్య మధ్యలో ప్రతీ కర్మ చేస్తూ ఈ స్థితిని అనుభవం చేసుకుంటూ ఉంటే నిరహంకారి మరియు నిర్వికారిగా అవుతారు. వైరాగ్య వృత్తి ఉంటోంది కానీ సదాకాలిక బేహద్ వైరాగిగా ఉండాలి. లేకుంటే ఏదొక హద్దు యొక్క వస్తువు వైరాగ్య వృత్తిని తొలగించటానికి నిమిత్తమవుతుంది. యోగయుక్త స్థితిని ప్రత్యక్ష కర్మలో చూడండి. ప్రతీ సంకల్పం, కర్మ యుక్తియుక్తంగా, రహస్య యుక్తంగా,రాజయుక్తంగా ఉండాలి. దీనినే ప్రత్యక్ష రూపంలో యోగయుక్త స్థితి అంటారు. మీ యొక్క సంకల్పం, మాట, కర్మలలో ఒకవేళ ఈ మూడు లేకపోతే వ్యర్ధం అవుతుంది. ప్రత్యక్షంలో యోగయుక్త, స్నేహయుక్త దివ్య అలౌకిక మూర్తిగా విశ్వం ముందు ప్రత్యక్షం అవ్వాలి అంటే జ్ఞాన యోగాల ప్రత్యక్షత చూపించినవారే మాయపై విజయం పొందుతారు. సదా ప్రతీ సంకల్పం, అడుగులో బాబా యొక్క ఆజ్ఞపై నడిస్తే అన్నీ సమాప్తి అవుతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (5-2-75)** ఆత్మికరీవి ఉన్నవారికి ఇతరుల అవగుణాలవైపు, బలహీనతల వైపు దృష్టి వెళ్ళదు అంటే అవి ఇతరులు వదిలివేసిన వస్తువులు లాంటివి, వీరు వాటిని సంకల్పంలో కూడా ధారణ చెయ్యరు. పాత తమోగుణీ స్వభావ సంస్కారాలు, బలహీనతలు శూద్రుల వస్తువులు, బ్రాహ్మణులవి కాదు. వీటిని సంకల్పమాత్రంగా స్వీకరించినా ఆత్మిక రీవి అనరు. ఆత్మిక రీవిగల ఆత్మల యొక్క ఒక్కొక్క మాట మహావాక్యంలా ఉంటుంది. బంగారంలాంటి వారి మాటలు వింటే బంగారుయుగానికి అధికారి అవుతారు. వారి మాటలు దుఃఖం ఇచ్చేవిగా, క్రిందకు పడవేసేవిగా, రాళ్ళవలె కఠినంగా కాక రత్నాల సమానంగా, విలువగా ఉంటాయి. సాధారణంగా, వ్యర్ధంగా కాక సమర్ధంగా, స్నేహయుక్తంగా ఉండేవారి మాటలు మొత్తం రోజంతటిలో లెక్కపెట్టేటంత తక్కువగా ఉంటాయి. సంఖ్య తక్కువ లక్షణాలు ఎక్కువ అనే విధంగా ఉంటాయి. వారి సంపర్కంలోకి ఎవరు వచ్చినా కొద్దిసమయంలోనే ఆ ఆత్మకి దాత వరదాత యొక్క స్థితి, శీతలత, శాంతి, ఈ ఫరిస్తా ఎవరు అనే విధంగా అనుభవం అవుతుంది. దాహంతో భ్రమించే అనేకాత్మలకు దాహం తీర్చి గమ్యం చూపిస్తారు. అంటే ఆత్మక రీవిగల ఆత్మల ఆత్మిక దృష్టి ద్వారానే అద్భుతం జరుగుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** ఏదైనా రోగానికి మందు తీసుకున్నప్పుడు ఎంత పెద్దది అయినా కానీ డోస్‌లు సరిగ్గా తీసుకున్నా కానీ పత్యంలో లోపం వచ్చి ఏదైనా తినేస్తే కేవలం మందు ద్వారా వ్యాధి తగ్గిపోతుందా! అదేవిధంగా ఇక్కడ కూడా జ్ఞానం అనే మందు తీసుకుంటున్నారు మరియు బుద్ధిలో త్రిప్పుకుంటున్నారు. ఇది యదార్ధమా! కాదా? ఇది చేయాలా! వద్దా? అని, అంటే సమయప్రమాణంగా మందు యొక్క డోస్ తీసుకుంటున్నారు. ఆత్మిక సంభాషణ చేస్తున్నారు, సేవ చేస్తున్నారు అంటే అన్ని మోతాదులు తీసుకుంటున్నారు. కానీ మొట్టమొదటి పత్యం లేదా మర్యాద "నాకు ఒక్క శివబాబా తప్ప ఇంకెవ్వరూ లేరు" ఈ స్మృతిలో సమర్థతలో ఉండాలి. ఇదే ముఖ్య పత్యం. ఇది నిరంతరం చెయ్యటం లేదు. కానీ నేను శివబాబా వాడినే నావారు ఇంకెవరు? అని అంటున్నారు. కానీ ధారణలో మాత్రం స్మృతి స్వరూపంగా అవ్వటంలేదు. ఒక్క శివబాబా తప్ప ఏ వ్యక్తి, వస్తు వైభవాలు, సంబంధ సంపర్కాలు, ఏ సాధనాలు స్మృతిలోకి రాకూడదు. కానీ ఈ పత్యంలో నిర్లక్ష్యం, మన్మతం, వాతావరణం, సాంగత్యదోషం కారణంగా నిరంతరం ఉండలేకపోతున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (31-5-77)** మన సంలగ్నత యొక్క పరీక్షలో ఇవన్నీ రావలసిందే! విఘ్నాలు వస్తాయి అని ముందుగానే తెలిసినపుడు భయపడాల్సిన అవసరం ఏముంది? కారణానికి బదులు నివారణ ఆలోచిస్తే నిర్విఘ్నంగా అయిపోతారు. జ్ఞానులుగా అయ్యారు కానీ జ్ఞాన స్వరూపులుగా అవ్వాలి. బ్రాహ్మణుల కర్తవ్యం స్మృతి ఉండటం వలన అంటే రచయిత స్థితిలో స్థితులైతే వాతావరణం అంటే రచనకి వశం కారు. సంబంధీకులు వినటం లేదు, సాంగత్యం మంచిగా లేదు అందువలన శక్తిశాలిగా కాలేకపోతున్నాం అంటారు. శివబాబా ముందుగానే చెప్పారు. ప్రతి ఆత్మకి తమతమ వేర్వేరు పాత్రలు ఉంటాయి. కొందరు సతోగుణిగా,

మరికొందరు రజోగుణి, తమోగుణీలుగా ఉంటారు. రకరకాల ఆత్మలతో కొత్త రకమైన వెరైటీ డ్రామా అయినప్పుడు ఆత్మలందరి పాత్ర ఒకేలా ఎలా ఉంటుంది? తమోగుణీ అజ్ఞాని పాత్ర అభినయించే ఆత్మకు శుభభావన, శుభకామన ద్వారా శాంతి, శక్తిని దానం ఇవ్వాలి. స్వయం అలజడి అవ్వకుండా, భయపడకుండా, సాక్షిగా పాత్రను చూస్తూ శక్తిని దానం ఇవ్వాలి. మీ సతోప్రధాన పాత్రలో స్థితులై ఉండండి.

ఇప్పటివరకు చాలా మంది ఫిర్యాదు ఏమిటంటే దృష్టి చంచలం (చెడు దృష్టి) అవుతోంది అని. కానీ బాబా ఆజ్ఞ లౌకిక దేహంలో అలౌకిక ఆత్మని చూడండి అని. దేహాన్ని చూసే అలవాటు గట్టిగా అయిపోయింది. అంటే ఏదొక అల్పకాలిక రసనకి వశీభూతం అవుతున్నారు అంటే పరమాత్మ ప్రాప్తి యొక్క రసన, దేహధారి కర్మేంద్రియాల ద్వారా అల్పకాలిక ప్రాప్తి యొక్క రసనలో గల తేడా ఇప్పటి వరకు అనుభవం కాలేదు. దేహాకర్షణ దైహిక దృష్టి, దేహం ద్వారా వచ్చే రసన సర్పంలాంటిది అది మనల్ని సదాకాలికంగా సమాప్తి చేసేస్తుంది. అందులన లౌకికాన్ని అలౌకికంలోకి పరివర్తన చేయాలి. స్వపరివర్తన యొక్క శక్తిలో సమర్థత రానంత వరకు విశ్వాన్ని కూడా పరివర్తన చేయలేరు. ఆత్మిక రూపాన్ని చూడటం, ఆత్మగా ఆలోచించడం, నడుచుకోవటం అంటే లౌకిక పనిని నిమిత్తంగా అయ్యి చేస్తూ అలౌకిక కార్యం వైపు ఆకర్షణ ఉండాలి అనగా శుభభావన, కళ్యాణకారి భావనతో ప్రతి ఒక్కరి సంపర్కంలోకి రావాలి. దీనినే లౌకికాన్ని అలౌకికంలోకి పరివర్తన చెయ్యటం అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (7-6-77)** విసినటువంటి జ్ఞానం విషయాలు లేదా బాబా ద్వారా లభించిన యుక్తులను, భావానికి బదులు మాటలను పట్టుకుని తమ పాత స్వభావానికి వశీభూతం అయిపోయి యదార్ధ భావాన్ని స్వభావ వశంలోకి మార్చేస్తున్నారు కానీ విజయీగా అయ్యే భావం తీసుకోండి. మీ అల్పబుద్ధిని అనుసరించి పురుషార్థహీనమైన బావాన్ని తీసుకుని స్వయాన్ని మోసం చేసుకోకండి. బాబా యొక్క ప్రతీ మాటలో ప్రతీ ఆత్మ యొక్క మూడుకాలాల కళ్యాణం నిండి వుంటుంది. స్వయాన్ని జ్ఞాన సాగరులుగా భావించి తమని తాము తెలివైనవారు అనుకుంటున్నారు. చేసేది వ్యర్థం, తప్పు. ఈ సూక్ష్మ వికర్మ పైకి మంచిగానే కనిపిస్తుంది కానీ అది స్వయానికి, ఇతరులకు నష్టం తెస్తుంది. దానికి పరిశీలన ఏమిటంటే ఆ కర్మ చేయటంలో స్వయం లోపల సంతుష్టిగా ఉండరు. గుణాలతో, శక్తులతో, ఖజానాలతో ఖాళీగా అనుభవం చేసుకుంటారు. కానీ బయటికి దేహ అహంకారం, తెలివి యొక్క అహంకారం కారణంగా లోపల ఖాళీ అయినప్పటికీ వారి ప్రతీ మాటలో స్వయాన్ని తెలివైనవారిగానే స్పష్టం చేసుకుంటారు. ఖాళీ వస్తువు చాలా శబ్దం చేస్తుంది కదా! కానీ లోపల అంతా మోసమే! ఆ కర్మకి పరిణామంగా అనేక బ్రాహ్మణాత్మలకి మరియు అజ్ఞానీ ఆత్మల డిస్ సర్వీసుకి నిమిత్తం అవుతుంది. వ్యర్థ వికర్మలతో స్వయం అసంతుష్టి, ఇతరులకి డిస్ సర్వీసు కారణంగా ఎక్కడానికి బదులు ఆగిపోతున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (31-10-75)** సఫలతామూర్తిగా అయ్యేటందుకు ముఖ్యంగా రెండు విశేషతలు కావాలి. 1.పవిత్రత 2.ఐక్యత. పవిత్రతలో (ప్యూరిటీ) లోపం ఉంటే ఐక్యతలో (యూనిటీ) కూడా లోపం వచ్చేస్తుంది. పవిత్రత అంటే బ్రహ్మచర్య వ్రతాన్ని ధారణ చేయటమే కాదు. సంకల్పం, స్వభావం, సంస్కారంలో కూడా పవిత్రత ఉండాలి. ఒకరిపట్ల ఒకరికి ఈర్ష్య, అసూయతో కూడిన సంకల్పాలు ఉంటే దానిని పవిత్రత అనరు. ఐక్యత (యూనిటీ) అంటే సంస్కార స్వభావాలను కలుపుకునే ఐక్యత, ఎవరి స్వభావ సంస్కారాలు అయినా కలవకపోతే ప్రయత్నించి మరీ కలుపుకోండి కేవలం సంఘటనని ఐక్యత అనరు. నిమిత్త సేవాధారులు ఈ రెండు విషయాలు లేకుండా బేహద్ సేవకి నిమిత్తం కాలేరు. నృత్యంలో తాళం కలిస్తేనే ఓహో అనేవిధంగా ఇక్కడ అందరి స్వభావ సంస్కారాలు కలవాలి. తక్కువ ఖర్చు, ఎక్కువ ఫలితం. శ్రమ తక్కువ సఫలత ఎక్కువగా ఉండాలి. సమయానుసారంగా మీరు వారికి సేవ చేస్తే వారి ద్వారా సహయోగం తీసుకునే ప్రభావం పడుతుంది. ప్రతీ వృత్తికి సంబంధించిన వ్యక్తులు తప్పక కావాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (6-12-75)** సంఘటిత రూపంలో ఎక్కడైనా సర్వీస్ చేస్తున్నప్పుడు అక్కడ వారి సంస్కారాలను కూడా దయాహృదయంతో చూస్తూ, వీరిలా నడవటంలో కూడా కళ్యాణం ఉంటుంది అనే నిశ్చయం సంఘటనలో ఒకరిపట్ల ఒకరికి ఉన్నప్పుడు సఫలత లభిస్తుంది. ముందు నుండే వ్యర్థ సంకల్పాలు నడవనివ్వకూడదు. కొంతమంది వాళ్లలో పొరపాటు తెల్సుకుని ఎవరికీ చెప్పరు తమలోనే ఉంచుకుంటారు,

ఇతరులెవరైనా వారికి చెప్పినా కానీ చెడ్డగా అనిపిస్తుంది. వ్యర్థ సంకల్పాలు నడవనివ్వకూడదు. వారిని కూడా కలుపుకోవాలి. ఇంతగా ఒకరిపై ఒకరికి నమ్మకం ఉండాలి. స్నేహ శక్తితో సరిదిద్దుకోవాలి. లౌకికంలో కూడా ఇంటి విషయాలు బయట పెట్టుకుంటే ఇంటికే నష్టం వస్తుంది. అట్లే సంఘటనలో కూడా ఎవరైనా పొరపాటు చేస్తే దానిని రహస్యంగా ఉంచాలి, చేసిన తప్పును పరివర్తచేయాలి. సంఘటనలో సఫలత కొరకు వ్యర్థ సంకల్పాలను ఇముడ్చుకునే శక్తి కావాలి. గతాన్ని వర్తమానం చేయకండి. ఎప్పటి వరకు వ్యర్థ సంకల్పాల వరస ఉంటుందో అప్పటి వరకు సంఘటన ఏకీరసంగా తయారవదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-11-79)** సమయ ప్రమాణంగా ఇప్పుడు వ్యర్థం యొక్క నామ రూపాలను సమాప్తి చేయండి. వ్యర్థం మాట్లాడకూడదు. వ్యర్థ కర్మలు చేయకూడదు. వ్యర్థ సాంగత్యం చేయకూడదు. వ్యర్థ సాంగత్యం కూడా సమయాన్ని మరియు శక్తిని సమాప్తి చేస్తుంది. అందువలన ఈ సంవత్సరము ఏమి జెండా ఎగురవేస్తారు? ఎవరు ఎంత వెతికినా మీలో కొద్దిగా కూడా పాత స్వభావ సంస్కారాల అలజడి కనిపించకూడదు. ఇప్పుడు అందరూ ఈ ధృడ సంకల్పం చేసి వ్యర్థం అనే రావణుడిని కాల్చేస్తే ఏమవుతుంది? సత్యమైన దీపావళి. ప్రతిజ్ఞ చేయండి- ఎవరు నిందించినా, అవమానించినా సాధువుగా అయిపోండి. నిందించినవారిపై కూడా పూలవర్షం కురిపించండి. వారు ఇలా అన్నారు అందువలనే ఇలా అయ్యింది అని అనకూడదు. ఎవరు ఏం చేసినా మీరు మాత్రం సరైన మార్గంలోనే ఉండండి. ఎవరైనా మిమ్మల్ని 10 మాటలు అంటే మీరు వారిని ఒక్క మాట అయినా అన్నారంటే కమలపుష్ప సమానంగా కాలేరు కదా! మనపై నీటి బిందువు పడిపోయింది. ఎవరైనా మిమ్మల్ని ఏమైన అంటే మీరు మాత్రం వారికి స్నేహం అనే నీరుని ఇవ్వండి. దీనితో వారి అగ్ని చల్లారిపోతుంది. అలా ఎందుకు? ఇలా ఎందుకు? అన్నారంటే అగ్నిలో నూనె వేసినట్లే. సదా నమ్రత అనే దుస్తులను ధరించి ఉండాలి, నమ్రత అనేది కవచం, కవచాన్ని వదిలేస్తున్నారు. ఎక్కడ నమ్రత ఉంటుందో అక్కడ స్నేహం మరియు సహయోగం స్వతహాగానే ఉంటాయి. స్నేహం, సహయోగం ఉన్నపుడు అగ్నిలో నూనె వేయరు. అందువలన ఈ సంవత్సరం ప్రతి ఒక్కరు ఏం చేస్తారు?

సంస్కారాలు అయితే రకరకాలుగా ఉంటాయి కానీ ఆ సంస్కారాల యొక్క ప్రభావం మీపై పడకూడదు. అంతిమం వరకు కొందరికి దాసి సంస్కారాలు ఉంటాయి, కొందరికి రాజా సంస్కారాలు ఉంటాయి, సంస్కారాలు మారిపోవాలి అని ఎదురుచూడకండి కానీ నా పై ఎటువంటి ప్రభావం పడకూడదు అనుకోండి. ఎందుకంటే ప్రతి ఒక్కరికీ ఎవరి సంస్కారాలు వారికి ఉంటాయి. ఎవరో ఒకరు మాయా రూపంగా అయి వస్తూనే ఉంటారు. ఇది అయితే సమాప్తి అయిపోదు. కానీ స్వయం సాక్షిగా మరియు కమలపుష్ప సమానంగా రక్షణగా ఉండాలి. ఇది చేయగలరు కదా! మాట్లాడేవారు మాట్లాడినా వినేవారు వినకుండా ఉండవచ్చు కదా! మర్యాద అనే రేఖ లోపల ఉండి ఏ విషయాన్ని అయినా నిర్ణయించండి. సంస్కారాలు రకరకాలుగా ఉన్నా అలజడి కాకూడదు. దీనికోసం జ్ఞాన సాగరులుగా అవ్వండి. మేము విశ్వకళ్యాణకారులం అని చెప్తున్నారు అంటే తప్పకుండా ఎవరో ఒకరు అకళ్యాణకారిగా ఉన్నట్లే కదా! అకళ్యాణకారులు లేకపోతే ఎవరికి కళ్యాణం చేస్తారు? ఒకవేళ ఎవరైనా పొరపాటు చేస్తుంటే వారిని పరవశ ఆత్మగా భావించి దయాదృష్టితో పరివర్తన చేయండి. వాదన చేయకండి. మార్గంలో రాయి అడ్డుగా వచ్చి ఎవరైనా ఆగిపోతే వారిని దాటి వెళ్ళిపోవాలి లేదా వారిని కూడా మీ తోడుగా చేసుకుని దాటింపచేయాలి. అంత ధైర్యం లేకపోతే స్వయం మాత్రం ఆగకండి, దాటి వెళ్ళిపోండి. చూడాలనుకుంటే విశేషతను చూడండి, వదలాలనుకుంటే బలహీనతను వదలండి. సంస్కారాలలోకి రావలసి వస్తుంది, చూడాల్సి వస్తుందంటే విశేషతనే చూడండి లేదా బాబాను చూడండి. ప్రతి ఒక్కరు ఇదే సంకల్పం చేస్తున్నారు కదా! మేము శాంతి, శక్తి కిరణాలను వ్యాపింపచేయాలి, తపస్వీమూర్తిగా అవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (15-9-71)** దేశానికి సేవాధారిగా అవ్వాలి కానీ ఏ ఆత్మ నుండి సేవ తీసుకోకూడదు. నేను ఇంత చేశాను, పేరు, గౌరవం కావాలి అని సంకల్పంలో ఉన్నా కానీ అది కూడా అడిగినట్లే లెక్కలోకి వస్తుంది, దాతగా కానట్లే. బేహద్ వైరాగిగా అయినప్పుడే బేహద్ విశ్వమహారాజు పదవి పొందుతారు. అల్పకాలిక ప్రాప్తి కావాలని కోరుకుంటే అనేక జన్మల ప్రాప్తి నుండి వంచితం అవుతారు. ఇది కర్మల గుహ్య రహస్యం. ఫలం

యొక్క ప్రాప్తి పొందటం, ప్రకృతి దాసి అవ్వటం అది వేరే విషయం కానీ అల్పకాలిక ప్రాప్తి గురించి పరిశీలించుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-2-84)** ఇతరులకు గౌరవం ఇవ్వటమే స్వయం గౌరవం తీసుకోవటం. ఇవ్వటంలోనే తీసుకోవటం నిండి ఉంది. గౌరవం అనేది ఎప్పుడూ కూడా ప్రయత్నించటం ద్వారా లేదా అడగటం ద్వారా లభించదు. గౌరవం మనస్ఫూర్వకంగా ఇవ్వండి. కేవలం పైకి చూపించడానికి ఇస్తే చూపించడానికే లభిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (7-11-89)** సహజ ధారణ అనేది రెండు రకాలుగా ఉంటుంది. **1.** బాబా ద్వారా లభించిన వరదానాల ద్వారా సహజ జీవితాన్ని గడపటం. **2.** లెక్కలేనితనంతో సహజంగా గడపటం. ఎవరైతే వరదానాల యొక్క పాలన ద్వారా సహజ జీవితాన్ని గడుపుతారో వారు సహజంగాను ఉంటారు మరియు చాలా జాగ్రత్తగా కూడా ఉంటారు. లెక్కలేనితనంతో ఉండరు. వీరికి సహజ ధ్యాస (అటెంక్షన్) ఉంటుంది కానీ ఆందోళన (టెంక్షన్) ఉండదు. అటువంటి వారికి సమయానుసారంగా, సాధనాలనుసారంగా, పరిస్థితులనుసారంగా బాబా నుండి మరియు బ్రాహ్మణ పరివారం నుండి విశేష సమయోగం లభిస్తుంది. అందువలన వారికి అన్నీ సహజంగా అనుభవం అవుతాయి. అందరి నుండి నాకు సహయోగం లభిస్తుందా అని పరిశీలించుకోండి ఎందుకంటే ఈ సహయోగమే మనల్ని సహజ యోగులుగా చేస్తుంది. లేకపోతే ఏ పరిస్థితి ద్వారా కానీ, సాధనాల ద్వారా కానీ ఏ సమయంలోనైనా కానీ అది చిన్న చీమలాంటిది అయినా కానీ మహారథీలను కూడా మూర్ఛితులుగా చేసేస్తుంది. బలహీనత మరియు శ్రమ పడటం ఈ రెండూ మూర్ఛితులు అయిన దానికి గుర్తు.

**శివపరమాత్మ మహావాక్యం:- (6-12-75)** ఒకరు ఒకటి చెప్తే ఇంకొకరు దానిని స్వీకరించాలి. ఎదుర్కొనేశక్తి బ్రాహ్మణ పరివారంలో ఉపయోగించకూడదు, మాయ ముందు ఉపయోగించాలి. ఇముడ్చుకోవాలి. ఏదైనా ఒక విషయం నచ్చకపోయినా కానీ ఒకరికొకరు గౌరవం ఇచ్చుకోవాలి. ఆ సమయంలో ఏ సంకల్పాన్ని లేదా మాటని త్రుంచకూడదు. ఎవరి లోపాన్ని అయినా సంకల్పంలో స్వీకరించకూడదు. ఇలా ఒకటి అయినా శక్తిశాలి సంఘటన ఉంటే ఒకరి ద్వారా ఇంకొకరు, వారి ద్వారా మరొకరు అలా అలా **108** మాల యొక్క సంఘటన తయారైపోతుంది. పూస కానీ, దారం కానీ దూరదూరంగా ఉంటే బావుండదు కదా! సంఘటనలో పురుషార్థం లేదా విశేష అనుభవాలు పరస్పరం ఇచ్చి పుచ్చుకుంటూ ఉండాలి అప్పుడు చూడండి వినాశన జ్వాల యొక్క రెక్కలు ఎలా విచ్చుకుంటాయో!

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-03-81) ఎంత పెద్ద సంగఠన ఉంటే అన్ని విషయాలు వస్తూ ఉంటాయి. సంగఠనలో విషయాలు ఉండటం సహజం. విషయాల యొక్క సమయంలో బాబా స్మృతిలో ఉంటున్నారా? విషయాలు సమాప్తి అయిపోతే బాబా స్మృతి వస్తారు అని ఆలోచించకండి. కానీ విషయాలను సమాప్తి చేసేటందుకే బాబా యొక్క స్మృతి ఉండాలి. ఎప్పుడైతే మనం ముందుకు వెళతామో అప్పుడే విషయాలు సమాప్తి అవుతాయి. విషయాలు సమాప్తి అయితే మేము ముందుకు వెళతాము అని భావించకండి. మనం ముందుకు వెళుతూ ఉంటే విషయాలు వెనుక ఉండిపోతాయి. మార్గం ముందుకు వెళ్ళదు. వెళ్ళేవారే ముందుకు వెళతారు. ఎప్పుడైనా మార్గం ముందుకు వెళుతుందా? ఎవరైనా మార్గం దాటేవారు, మార్గం ముందుకు వెళితే నేను ముందుకు వెళతాను అని ఆలోచిస్తారా? మార్గం అయితే అక్కడే ఉండిపోతుంది. దానిని దాటేవారు ముందుకు వెళతారు. మార్గమధ్య దృశ్యాలు ముందుకు వెళ్ళవు. కానీ వాటిని దాటేవారు ముందుకు వెళ్ళిపోతారు. కనుక ఈ శక్తి ఉందా? ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు. ఈ పాఠం మనసా, వాచా, కర్మణా నిరంతరం స్మృతి ఉంటుందా? రెండవ వ్యక్తి ఎవరూ లేరు. ఇది ఒక సబ్జక్టు. కానీ ఏదైనా వైభవం ఉందా? ఏదైనా విఘ్నం ఉందా? ఏదైనా వ్యర్థ సంకల్పం ఉంటే, ఒక బాబా మరియు రెండవ వ్యర్థ సంకల్పం ఉంటే, రెండయిపోయాయి కదా! సంకల్పంలో కూడా వ్యర్థం ఉండకూడదు. మాటలో కూడా వ్యర్థం ఉండకూడదు. ఆత్మలతో సంబంధం నిలుపుకుంటూ స్మృతిలో బాబా ఉండాలి. వ్యక్తి మరియు సంబంధాల యొక్క విస్తారం ఉండకూడదు. ఈవిధంగా ఉన్నారా? ఈరోజు ఒక వస్తువుపై రేపు మరో వస్తువుపై, అప్పుడప్పుడు వ్యక్తులపై, దీనిలో సమయం వెళ్ళిపోవడం లేదు కదా! వ్యక్తులు వెళ్ళిపోతే వైభవాలు వస్తాయి. వైభవాలు వెళ్ళిపోతే వ్యక్తులు వస్తారు. ఇలా లైను ఉంటుంది. ఎందుకంటే మాయకు తెలుసు, కొద్దిగా అవకాశం

లభించినా బహురూపాలలో వస్తూనే ఉంటుంది. అప్పుడప్పుడు విషయాలు క్రిందకు తీసుకువస్తాయి. అప్పుడప్పుడు ఎవరో ఒక వ్యక్తి నిమిత్తమౌతారు, అప్పుడప్పుడు వాయుమండలం లేదా ఏదో వస్తువు నిమిత్తమౌతుంది. ఇది ఉండకూడదు అని అనుకోకూడదు. కానీ మీరు వాటిలో ఉంటూ ఏకీరసంగా ఉండండి. దానికి యుక్తి ఆలోచించండి. ఏదోక క్రొత్త ఆవిష్కరణ చేయండి. అందరూ ఓహో! ఓహో!అనేవిధంగా ఆవిష్కరణ ఉండాలి. వీరు మంచి యుక్తి వినిపించారు అని అనాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (29-03-81) అన్ని సమస్యలకు మూల కారణం - బాబాతో సంబంధం వదులు అవ్వడమే! ఇది ఒకే విషయం. డ్రామాలో నాకు పాత్ర లేదు, నాకు సహయోగం లేదు, నాకు స్థానం లభించలేదు, ఇవన్నీ వ్యర్థవిషయాలు. కేవలం బాబాతో సంబంధాన్ని మంచిగా చేసుకోండి. సర్వశక్తులు మీ ముందు తిరుగుతూ ఉంటాయి. వాటికి ఎక్కడికీ వెళ్ళడానికి ఖాళీయే ఉండదు. బాప్‌దాదా ఎదురుగా వెళ్ళి కూర్చోండి. అప్పుడు సంబంధం జోడించడంలో బాప్‌దాదాయే మీకు సహయోగి అవుతారు. ఒకవేళ ఒకటి, రెండు సెకన్లు అనుభవం కాకపోయినా అలజడి అవ్వకండి. తెగిపోయిన సంబంధాన్ని జోడించడానికి ఒకటి లేక రెండు సెకనులు పట్టినా ధైర్యాన్ని వదలకండి. నిశ్చయం యొక్క పునాదిని కదుపుకోకండి. నిశ్చయాన్ని ఇంకా పక్కాగా చేసుకోండి. బాబా నావాడు మరియు నేను బాబా వాడిని! ఈ నిశ్చయం ఆధారంగా, పునాదిని పక్కాగా చేసుకోండి. బాబాని కూడా మీ నిశ్చయం యొక్క బందనలో బంధింపగల్గుతున్నారా? బాబా కూడా వెళ్ళలేరు. అంత అధికారం ఈ సమయంలో పిల్లలకు లభించింది. మీ అధికారాన్ని, జ్ఞానాన్ని ఉపయోగించండి. పరివారం యొక్క సహయోగాన్ని ఉపయోగించండి. ఫిర్యాదులు తీసుకుని రాకండి. సహయోగం కూడా అడగకండి. బాబాకి మనపై ఎంత ప్రేమ ఉందంటే, ఇతరులతో వెళ్ళటం బాబాకి చూడాలనిపించడం లేదు. బాబాకి తెలుసు, ఎంతో భ్రమించి అలజడి అయ్యి బాబా దగ్గరకు చేరుకున్నారు. ఇక మిమ్మల్ని అయోమయం ఎలా అవ్వనిస్తారు. సాకారంలో కూడా చూశారు కదా! స్థూలంగా కూడా పిల్లలు ఎక్కడికైనా వెళుతుంటే, రండి పిల్లలూ! రండి పిల్లలూ! అని అనేవారు. ఎప్పుడైనా మాయ తన రూపం చూపిస్తుంటే, ఈ మాట స్మృతి ఉంచుకోండి. అమృతవేళ స్మృతిని శక్తిశాలిగా చేసుకునేటందుకు, మొదట మీ స్వరూపాన్ని శక్తిశాలిగా చేసుకోండి, బిందురూపంలో కూర్చోండి లేదా ఫరిస్తా స్వరూపంలో కూర్చోండి. కారణం ఏమిటంటే, మీ స్వరూపాన్ని పరివర్తన చేయటం లేదు, కేవలం బాబాని ఆ స్వరూపంలో చూస్తున్నారు. బాబాని బిందురూపంలో లేదా ఫరిస్తారూపంలో చూడటానికి ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఎప్పటివరకు స్వయం ఆవిధంగా తయారవ్వరో అప్పటి వరకు కలయిక జరుపుకోలేరు. కేవలం బాబాని ఫరిస్తా స్వరూపంలో చూడటానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇది భక్తిమార్గంతో సమానం. వారు కేవలం దేవతలను శ్రేష్ఠ రూపంలో చూస్తారు, స్వయం ఎలాంటివారో అలాగే ఉండిపోతారు. ఆ సమయంలో సంతోషంగా ఉంటారు లేదా కొద్ది సమయం ఆ ప్రభావం పడుతుంది కానీ అనుభూతి ఉండదు. అందువలన మొదట స్వ-స్వరూపాన్ని పరివర్తన చేసుకునే అభ్యాసం చేయండి. అప్పుడు చాలా శక్తిశాలి స్థితి అనుభవం అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (2-10-81) అమృతవేళ నుండి రోజుయొక్క సమాప్తి సమయం వరకు కేవలం ఒక మాట - ధర్మం కర్మలోకి తీసుకువస్తే సదా కలయిక యొక్క ఊయలలో ఊగుతూ ఉంటారు. ఈ కలయిక యొక్క ఊయలలో ఊగుతూ ఉంటే ప్రకృతి మరియు మాయ రెండు ఊయలను ఊపే దాసీగా అయిపోతాయి. సర్వ ఖజానాలు మీ శ్రేష్ఠ ఊయల యొక్క అలంకారంగా అయిపోతాయి. శక్తులను, గుణాలను శ్రమతో ధారణ చేయవలసిన అవసరం ఉండదు. కానీ అవే స్వయం మీ అలంకరణగా అయ్యి మీ ఎదురుగా వస్తాయి. ఈవిధమైన కలయిక యొక్క ఊయలలో బాబా మరియు మీరు సమానంగా ఇమిడి ఉంటారు. ఈ ఊయలలో ఊగటానికి ఆధారం ఒకే మాట - బాబా సమానంగా అవ్వాలి! (బిందు స్వరూపంగా)

**శివపరమాత్మ మహావాక్యం:-** (17-10-81) భిన్నభిన్న పరిస్థితులలో ఏమి చేయను? ఎలా చేయను? ఇలా శ్రమ చేస్తూ పరిస్థితి పెద్దదిగా మరియు మీరు చిన్నవారిగా అయిపోతున్నారు. పరిస్థితి శక్తిశాలీగా మరియు మీరు బలహీనంగా అవుతున్నారు. ప్రకృతి ఆధారంగా ఏదైనా పరిస్థితి వచ్చినా మీ యొక్క లేక ఇతరుల యొక్క సంస్కారాల ఆధారంగా ఏదైనా పరిస్థితి వచ్చినా సర్వ పరిస్థితులలో ఎందుకు? ఏమిటి? అనేదానికి ఒకే సమాధానం - "ఎగిరే పక్షిగా అవ్వండి". అప్పుడు పరిస్థితి క్రింద ఉండిపోతుంది. మీరు ఉన్నతంగా ఉంటారు. పైనుండి

చూసినప్పుడు క్రిందవున్న వస్తువు ఎంత పెద్దది అయినా చిన్నదిగానే కనిపిస్తుంది. అందువలన సర్వ పరిస్థితులను సహజంగా దాటే సహజమైన మార్గం " ఫరిస్తాగా అవ్వండి - ఎగిరే పక్షిగా అవ్వండి". కనుక సహజ పురుషార్థం ఏమిటో అర్థమైందా! ఇది నా స్వభావం, సంస్కారం, బందన అంటున్నారు. మరజీవ అయిన తర్వాత కూడా ఈ "నాది" అనే బంధనను సమాప్తి చేయలేదా? ఫరిస్తా యొక్క భాష నాది నాది అని కాదు, నాది అనే దాని నుండి నీది (బాబాది)గా అయిపోయింది". నాది - నాది అనేది నరకవాసిగా చేస్తుంది మరియు నీది నీది అనేది సింహాసనాధికారిగా చేస్తుంది. కనుక ఫరిస్తాగా అవ్వడం అంటే నాది-నాది అనే బందన నుండి ముక్తులుగా అవ్వడం. అలౌకిక జీవితంలో కూడా నాకు ఒక్క శివబాబా తప్ప మరెవ్వరూ లేరు, ఈవిధమైన ఫరిస్తాగా అయ్యారా?

**శివపరమాత్మ మహావాక్యం:-** (12-03-82) సమయం తక్కువగా ఉంది, కానీ ప్రాప్తిని చాలా తయారుచేసుకోవాలి. అందువలన తనువుని ఉపయోగించాలి, మనస్సు మరియు ధనాన్ని కూడా సేవలో ఉపయోగించాలి. కావున మూడు విధాలుగా సేవ చేయవలసి ఉంటుంది. ఇలా చేయడం ద్వారా మీకు కొంచెం సమయంలోనే మూడు రకాలుగా ప్రాప్తి జమ అవుతుంది. ఎందుకంటే ధనానికి కూడా మార్కులు ఉంటాయి. ఆ మార్కులు జమా చేసుకోవటం ద్వారా నంబర్ ముందుకు వెళుతుంది. మీ ధనము ఉపయోగించండి అని మీ లాభం కోసమే చెప్పబడింది. ధనం యొక్క సబ్జక్టులో ఒకటికి పద్మాల (కోటానుకోట్ల) సంపాదన జమఅవుతుంది. ఒకే సమయంలో అన్ని రకాలుగా లాభం లభిస్తుంటే ఎందుకు చేయకూడదు? మీకు అసలు సమయమే లేదు, ఖాళీయే లేదు. తినడానికి కూడా సమయం లేదు. అంతగా మీరు బిజీ అయిపోయినట్లు, నిమిత్తమైనవారు చూస్తే, వారే మిమ్మల్ని స్వతహాగానే ముక్తులను చేస్తారు. కానీ అంత బిజీ అయ్యేటంతవరకు ఇది తప్పనిసరి. ఇది వ్యర్థమవ్వదు. దీనికి కూడా మార్కులు జమ అవుతున్నాయి. బిజీ అయిపోతే డ్రామాయే ఆ ఉద్యోగం చేయనివ్వదు. మీరు చేయాలనుకున్నా, ఏదొక కారణంగా చేయలేరు. అందువలన ఇప్పుడు ఎలా నడుస్తున్నారో దానిలోనే కళ్యాణం ఉంది. మేము సమర్పణ అవ్వలేదు అని భావించకండి. బాబా డైరెక్షన్ ప్రకారం చేస్తున్నారు. కనుక సమర్పణ అయినట్లే! మీ ఇష్ట ప్రకారం చేస్తుంటే సమర్పణ కానట్లు. దీనిలో మీ మతాన్ని అనుసరిస్తున్నారా? లేదా నేను చేయను? ఇలా మన్మతం నుండి స్వయాన్ని సదా తేలికగా ఉంచుకోండి. నిమిత్తమైన ఆత్మలు ఏమి చెబుతున్నారో దానిలో మా కళ్యాణం నిండి ఉంది అని భావించండి. ఇక దీనిలో మీరు నిశ్చింతగా ఉండండి. బహుశా నాకు పాత్ర లేదేమో, నాకు ఎందుకు చెప్పటం లేదు, ఇలా ఎక్కువగా ఆలోచించుకుంటే అది వ్యర్థం.

**శివపరమాత్మ మహావాక్యం:-** (29-03-82) ఇతరుల యొక్క అవగుణాలను వర్ణన చేయడం అంటే స్వయం కూడా పరచింతన అనే అవగుణానికి వశం అవ్వటం. ఇతరుల యొక్క బలహీనతలు వర్ణన చేయడం అంటే మీ ఇముడ్చుకునే శక్తి యొక్క లోపాన్ని బహిర్గతం చేసుకోవటం అనేది తెలుసుకోవడం లేదు. ఏ ఆత్మనైనా సదా గుణమూర్తిగా చూడండి. ఒకవేళ ఎవరిలోనైనా బలహీనత వున్నా, మర్యాదలకు వ్యతిరేకంగా కార్యం చేస్తున్నా, బాప్‌దాదా నిమిత్తంగా చేసిన సుప్రీంకోర్టులోకి తీసుకురండి. స్వయమే వకీలుగా లేదా న్యాయమూర్తిగా అవ్వకండి. సోదరుల యొక్క సంబంధాన్ని మర్చిపోయి వకీలుగా, న్యాయమూర్తిగా అవుతున్నారు. అందువలనే, సోదరుల యొక్క దృష్టి నిలవడం లేదు. కేసు పెట్టడానికి నిషేదం లేదు. కానీ దానిలో కల్తీ చేయకండి. నమ్మకద్రోహం చేయకండి. ఎంతవీలైతే అంత శుభభావన ద్వారా సైగ చేయండి. మీ మనస్సులో పెట్టుకోకండి మరియు మన్మనాభవ అవ్వటంలో ఇతరులకు విఘ్నరూపంగా అవ్వకండి. ఏ చతుర ఆట ఆడుతున్నారు? ఏ విషయాన్ని ఇముడ్చుకోవాలో, ఆ విషయాన్ని వ్యాపింపచేస్తున్నారు. ఏ విషయాన్ని వ్యాపింపచేయాలో ఆ విషయాన్ని ఇముడ్చుకుంటున్నారు. ఈ లోపం అందరిలోనూ ఉంది. కనుక సదా స్వయాన్ని అశుద్ధత నుండి దూరంగా ఉంచుకోండి. మనస్సులోనైనా, వాచాలోనైనా, కర్మలోనైనా అశుద్ధత అనేది సంగమయుగం యొక్క శ్రేష్ఠ ప్రాప్తి నుండి వంచితం చేస్తుంది. పొందాలి అనే జాబితాలో నిలబడవలసి వస్తుంది. ప్రాప్తి స్వరూపం యొక్క జాబితాలో ఉండరు. సర్వ ఖజానాల యజమాని యొక్క పిల్లలైన మీరు అప్రాప్తి యొక్క జాబితాలో నిలబడటం బాగుంటుందా? అందువలన ప్రాప్తి పొందటంలో నిమగ్నమవ్వండి. ఏవిధమైన వికారాలకు వశమై మీ యొక్క వ్యతిరేకమైన తెలివిని చూపించకండి. ఈ వ్యతిరేకమైన తెలివి ఇప్పుడు అల్పకాలికంగా మిమ్మల్ని సంతోషం చేస్తుంది. లేదా సహయోగులు కూడా మీ తెలివి యొక్క పాటలు పాడుతూ ఉంటారు. కానీ కర్మల యొక్క గతిని కూడా స్మృతి ఉంచుకోండి. అతి తెలివి మిమ్మల్నే

చిక్కుకునేలా చేస్తుంది. ఇప్పుడు అల్పకాలికంగా పని నడిపించుకోవడానికి తెలివిని చూపిస్తారు. కాని అంతగానే నడిపించడానికి బదులు అరవవలసి వస్తుంది. ఇలాంటి తెలివిని చూపిస్తూ బాప్‌దాదా, దాదీ, దీదీల ముందు కూడా నడిచేస్తున్నారు. అన్ని పద్ధతులు తెలుసు. అల్పకాలిక వ్యతిరేక ప్రాప్తి కోసం ఒప్పించారు, అలా నడిచారు, కానీ దానివలన పొందినది ఏమిటి మరియు పోగొట్టుకున్నది ఏమిటి? 2, 3 సం॥లు పేరు పొందారు కానీ అనేక జన్మల యొక్క శ్రేష్ఠ పదవినుండి పేరు పోగొట్టుకున్నారు. అది పొందటం అయ్యిందా? లేక పోగొట్టుకోవడం అయ్యిందా? మరో చతురత గురించి చెప్పనా? ఇటువంటి సమయంలో జ్ఞానం యొక్క పాయింట్సు కూడా ఉపయోగిస్తున్నారు. ఇప్పుడైతే ప్రత్యక్ష ఫలం పొందండి. భవిష్యత్తు గురించి చూద్దాం! అని. కానీ ప్రత్యక్ష ఫలమైన అతీంద్రియ సుఖం సదాకాలికమైనది, అల్పకాలికమైనది కాదు. ఎంతగా ప్రత్యక్ష ఫలం తింటాం అని ప్రతిజ్ఞ చేసి ఎంతగా చెప్పినా కానీ అల్పకాలిక పేరు, సంతోషంతో పాటు వెనువెంట మధ్యలో అసంతుష్టత యొక్క ముళ్ళు కూడా తప్పకుండా తింటూ ఉంటారు. మనస్సు యొక్క ప్రసన్నత లేదా సంతుష్టతను అనుభవం చేసుకోలేరు. అందువలన పడిపోయేకళ యొక్క పిల్లిమొగ్గలాట ఆడకండి. ఇటువంటి ఆత్మలను చూసి బాప్‌దాదాకి దయ వస్తుంది. ఎలా తయారవ్వడానికి వచ్చారు? ఎలా తయారవుతున్నారు? అని. సదా ఈ లక్ష్యం పెట్టుకోండి "నేను ఏ కర్మ అయితే చేస్తున్నానో, అది ప్రభువుకి ఇష్టమైనదిగా చేస్తున్నానా?" అని. బాబా మిమ్మల్ని ఇష్టపడ్డారు కనుక పిల్లల యొక్క పని "ప్రతీ కర్మ బాబాకు ఇష్టమైనదిగా చేయాలి". బాబా ఎలాగైతే గుణాల యొక్క మాల కంఠానికి ధరిస్తారో, అదేవిధంగా మీరు కూడా గుణాల మాల ధరించండి. కానీ రాళ్ళు యొక్క మాల కాదు. రత్నాలను ధరించండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (03-04-82) అన్నీవదిలేశాము, ఈ ఒక కర్మేంద్రియం విచలితం అవుతుంది అంతే, అది కూడా సమయానికి సరి అయిపోతుంది, అని నిర్లక్ష్యంగా ఉండకండి. ఎందుకంటే ఏ ఒక్క కర్మేంద్రియం యొక్క ఆకర్షణ అయినా కానీ అది ఒకే బాబావారిగా కానివ్వదు. నెంబర్-వన్‌గా అవ్వనివ్వదు. వజ్రవైఢూర్యాలు, మహలు అన్నీ వదిలేసారు కానీ పగిలిపోయిన మట్టిపాత్రపై మోహం ఉంటే ఏమౌతుంది? వజ్రం తనవైపుకి ఎంత ఆకర్షించుకుంటుదో అదేవిధంగా ఆ వజ్రం కంటే కూడా ఎక్కువగా ఈ పగిలిపోయిన పాత్ర మిమ్మల్ని మాటిమాటికి ఆకర్షిస్తుంది. వద్దు అనుకున్నా కానీ, మాటిమాటికి బుద్ధి అక్కడికే భ్రమిస్తూ ఉంటుంది. అదేవిధంగా ఒకవేళ ఏ కర్మేంద్రియం యొక్క ఆకర్షణ అయినా ఉండిపోతే శ్రేష్ఠ పదవి నుండి మాటిమాటికి క్రిందికి తీసుకువచ్చేస్తుంది. కనుక పాత ఇంటిని మరియు పాత సామాగ్రిని అన్నింటిని త్యాగం చేయాలి. ఇది చాలా చిన్నది అని అనుకోకండి. కానీ ఈ చిన్నది కూడా చాలా ప్రాప్తిని పోగొడుతుంది. కనుక సంపూర్ణ త్యాగం చేయాలి. ఈ పాత దేహాన్ని బాప్‌దాదా ద్వారా లభించిన తాకట్టు వస్తువుగా భావించండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (06-04-82) దేహంతో పాటు వ్యక్తుల యొక్క సంబంధం, దీనిలో లౌకిక - అలౌకిక సంబంధాలు రెండూ వస్తాయి. ఈ రెండు సంబంధాలలో మహత్యాగి అంటే నష్టోమోహగా అవ్వండి. నష్టోమోహగా అయినవారి గుర్తు - ఎవరిపై అసహ్యం (ఈర్ష్య) ఉండదు, ఎవరిపై తగుల్పాటు, లొంగుబాటు ఉండదు. ఒకవేళ ఎవరిపైన అయినా అసహ్యం ఉంటే ఆ ఆత్మ యొక్క అవగుణాలు, మీ మనస్సుకు ఇష్టంలేని కర్మ మాటిమాటికి మీ బుద్ధిని విచలితం చేస్తాయి. వద్దనుకున్నా కానీ సంకల్పంలో, మాటలో, కర్మలో, స్వప్నంలో కూడా ఆ వ్యతిరేక చింతన స్వతహాగా నడుస్తూ ఉంటుంది. బాబాను స్మృతి చేస్తూ ఉంటారు కానీ, ఆ ఆత్మ ఎదురుగా వస్తుంది. మనస్సు యొక్క లొంగుబాటు అనే విషయంలో వద్దనుకున్నా కానీ మనకు తగుల్పాటు ఉన్న ఆత్మ తనవైపు ఆకర్షిస్తుంది. తగుల్పాటు ఉన్న ఆత్మ గుణాలు మరియు స్నేహం రూపంలో ఆకర్షిస్తుంది. కానీ ఈర్ష్య వున్న ఆత్మలో స్వార్థం ఉంటుంది. ఆ స్వార్థం పూర్తి అవ్వని కారణంగా బుద్ధిని విచలితం చేస్తుంది. ఈర్ష్యకి బీజం స్వార్థం. స్వార్థం యొక్క సూక్ష్మరూపం కావాలి అనే భావన. దీనికి ఇది చేయాలి, ఇది చేయకూడదు, ఇది జరగాలి, ఇలా కావాలి అనే కోరిక ఆ ఆత్మతో వ్యర్థ సంబంధాన్ని జోడింప చేస్తుంది. ఈర్ష్యభావన ఉన్న ఆత్మ పట్ల సదా వ్యర్థచింతన నడుస్తుంది. అందువలన పరదర్శన చక్రధారిగా అవుతారు. కానీ వ్యర్థసంబంధం కూడా నష్టోమోహగా అవ్వనివ్వదు. సర్వశక్తివంతుడిని వదిలేసి యధాశక్తి కలిగిన ఆత్మలను ఎందుకు తోడు పెట్టుకుంటున్నారు? ఇది కూడా ఒక కర్మలగుహ్య లెక్క. దీనిని కూడా బుద్ధిలో ఉంచుకోండి. కర్మలలెక్క ఎంత

గుహ్యమైనదో తెలుసుకోండి. ఏ ఆత్మ ద్వారానైనా అల్పకాలిక తోడు తీసుకున్నారు లేదా ప్రాప్తిని ఆధారంగా చేసుకున్నారంటే ఆ ఆత్మవైపే బుద్ధి యొక్క తగుల్పాటు ఉంటుంది. అందువలన కర్మాతీతంగా అవ్వడానికి బదులు కర్మబంధనలో బంధింపబడతారు. ఒకరు ఇచ్చారు, మరియు రెండవవారు తీసుకున్నారు అంటే ఆత్మ ఆత్మ నుండి ఇచ్చిపుచ్చుకోవడం అయ్యింది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (11-04-82) వికర్మ లేదా వ్యర్థకర్మ చేస్తే జమ అవ్వదు. శ్రేష్ఠకర్మ చేయటం ద్వారా దానికి ప్రత్యక్షఫలంగా వర్తమానంలో సంతోషం, శక్తి అనుభవం అవుతాయి. స్వయానికి కూడా ప్రత్యక్ష ఫలం లభిస్తుంది మరియు అటువంటి శ్రేష్ఠాత్మలను చూసి ఇతరులకు కూడా మనం కూడా ఇలా తయారవ్వగలం అని పురుషార్థం యొక్క ఉత్సాహ ఉల్లాసాలలోకి వస్తారు. స్వయానికి కూడా ప్రత్యక్ష ఫలం, ఇతరులకి కూడా సేవ జరుగుతుందంటే డబల్ జమ అయ్యింది కదా! వర్తమానం ద్వారా భవిష్యత్తు స్వతహాగానే జమ అయిపోతుంది. కనుక ఈ లెక్కతో ఒకవేళ వ్యర్థం అంటే సాధారణ కర్మ చేస్తే ఎంత నష్టం జరుగుతుందో చూసుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (23-02-97) ఒకవేళ ఎవరైనా ఏమీ పురుషార్థం చేయలేకపోయినా కేవలం ఒక లక్ష్యం పెట్టుకోండి. - ఏది ఏమైనా మీ మనస్సు యొక్క స్థితి ద్వారానైనా, ఇతర ఆత్మల ద్వారానైనా, వాయుమండలం ద్వారానైనా ఏవిధమైన పరీక్షలు వచ్చినా కానీ నేను మాత్రం సంతోషం వదలను. ఇది సహజ పురుషార్థం కదా!

**శివపరమాత్మ మహావాక్యం:-** (03-04-97) చాలామంది సమయం అనుసరించి; ఎల్లప్పుడు కాదు కానీ అప్పుడప్పుడు మహారథుల యొక్క విశేషతలు తక్కువ చూస్తున్నారు. మరియు బలహీనతలు చాలా లోతుగా చూస్తున్నారు, అనుసరిస్తున్నారు కూడా. ఒకరికొకరు వర్ణించి చెప్పుకుంటున్నారు. అందరినీ చూసాము, మహారథులు కూడా ఇలా చేస్తున్నారు, మేమైతే వెనుక వచ్చాము అంటున్నారు. మహారథీలు మారిపోతే మేము కూడా మారిపోతాము అంటున్నారు. కానీ మహారథీల తపస్సు, మహారథీల చాలాకాలం యొక్క పురుషార్థానికి వారికి ఎగ్రస్ట్రా మార్కులు యిచ్చి పాస్-విత్ ఆనర్ చేస్తారు బాబా. మీరు ఇదే నిరీక్షణలో ఉండిపోతారు. మహారథులు మారితే మేము మారిపోతాము అని దీనిలో మోసపోతారు. అందువలన మనస్సుని అంతర్ముఖీగా చేసుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (13-11-97) ఆత్మిక వ్యక్తిత్వం ప్రత్యక్షరూపంలో ఎలా కనిపిస్తుందంటే వారి నయనాలు, ముఖం, నడవడిక, సంకల్పం మరియు సంబంధం అన్నింటిలో ప్రసన్నత కలిగి, సదా ప్రసన్నచిత్త్‌గా ఉంటారు. ప్రశ్నచిత్త్‌గా కాదు. ఒకవేళ ప్రశ్నచిత్త్‌గా ఉంటే, వారి వ్యక్తిత్వంలో ప్రసన్నత యొక్క మెరుపు కనిపించదు. ఏది ఏమైనా ఆత్మికవ్యక్తిత్వం ఉన్నవారిలో ప్రసన్నత దాగదు. ప్రసన్నచిత్త్ ఆత్మ ఏ ఆత్మ ఎలాగున్నా, అశాంతిలో ఉన్నా తన ప్రసన్నత యొక్క దృష్టి ద్వారా ప్రసన్నం చేసుకుంటుంది. బాబా యొక్క మహిమ - దృష్టి ద్వారా అద్భుతం చేసేవారు; ఇది కేవలం బాబా యొక్క మహిమయే కాదు, మీ యొక్క మహిమ కూడా. ఇప్పుడు సమయం సమీపంగా వస్తుంది కనుక దృష్టి ద్వారా అద్భుతం చేసే సమయం వస్తుంది. ఏడురోజుల కోర్సు చెప్పే సమయం ఉండదు. ఒకే దృష్టితో అద్భుతం జరుగుతుంది. వారి మనస్సు యొక్క ఆశ మీద్వారా పూర్తవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (23-10-99) స్వ-ఉన్నతి, మధ్యమధ్యలో సాధన లేని కారణంగా అలసట యొక్క ప్రభావం పడుతుంది. బుద్ధి కూడా అలసిపోతుంది. చేతులు పాదాలు కూడా అలసిపోతున్నాయి. కానీ మధ్యమధ్యలో సాధనకి సమయం తీస్తే అలసట ఏదైతే ఉందో అది తొలగిపోతుంది. సంతోషం ఉంటుంది, సంతోషంలో ఎప్పుడూ అలసట ఉండదు. పనిలోకి వెళ్ళినప్పుడు ఎక్కువగా కర్మ యొక్క అభిమానంలోకి వెళ్ళిపోతున్నారు. ఇలా అవుతుంది కదా! కర్మ యొక్క అభిమానానికి మార్కులు లభిస్తాయి. కానీ ఆత్మాభిమాని స్థితిలో ఉండి చేసే కర్మకు మరియు కర్మ యొక్క అభిమానంలో ఉండి చేసే కర్మకు మార్కులలో చాలా తేడా ఉంటుంది కనుక సమానతను ఉంచుకోండి. లింకును తెంచుకోకండి, జోడించి ఉంచుకోండి. ఎందుకంటే డబల్ విదేశీయులు పనిలో డబల్ బిజీగా ఉంటున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు పని మంచిగా చేస్తున్నారు కానీ సమానత కూడా ఉంచుకోండి. సాధనకు ఎంతోకొంత సమయం తీయండి, సెకను తీయండి లేదా నిమిషం తీయండి కానీ తప్పకుండా తీయాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-**(15-11-99) బాప్‌దాదా సదా చెప్తున్నారు - మనస్సు నుండి "బాబా" అని రావాలి. బాబా, బాబా, అని ఒక మంత్రంలాగ అనడం కాదు, బయటి ప్రపంచం ఆత్మలు రామ, రామ అని అంటారు.

మనస్సుతో "బాబా" అని రావాలి. ప్రతీ కర్మ చేసే ముందు తనువు, మనస్సు, ధనానికి బాబా నుండి ఏ ఆజ్ఞ లభించింది అని ఆలోచించుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-11-99) ఈర్ష్య, ద్వేషం, అసహ్యం.... ఇవన్నీ మాయ యొక్క భావనలు. సదా శుభభావం మరియు భావన ఉండాలి. ఇలా ఉన్నారా? పరిశీలించుకోండి. సమయం యొక్క ఖజానా, మాట యొక్క ఖజానా, సంకల్ప ఖజానా, శక్తుల ఖజానా, జ్ఞాన ఖజానా, గుణాల ఖజానా - ఇలా ఒక్కొక్క ఖజానాను పరిశీలించుకోండి. ఎందుకంటే ప్రతీ ఖజానాకు జమఖాతా జమ అవుతుంది. ఫుల్ మార్కులు అంటే సర్వ ఖజానాల యొక్క ఖాతా నిండుగా ఉన్నప్పుడే పాస్-విత్- ఆనర్ అవుతారు. ఒక ఖజానా తక్కువైనా పరవాలేదు అని అనుకోకండి. పాస్-విత్-ఆనర్ అవ్వాలంటే సర్వ ఖజానాల యొక్క ఖాతాను నింపుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-02-2000) బాప్‌దాదా చూసారు, సర్వశక్తుల యొక్క జ్ఞానం అందరిలో ఉంది, ధారణ కూడా చేస్తున్నారు కానీ ఒక విషయంలో తేడా వస్తుంది. ఏ బ్రాహ్మణాత్మనైనా అడిగితే ఒక్కొక్క శక్తి గురించి చాలా మంచిగా వర్ణన చేస్తారు. ప్రాప్తి యొక్క వర్ణన కూడా చాలా మంచిగా చేస్తారు. తేడా ఏమిటంటే సమయానికి ఏ శక్తి అవసరమో ఆ శక్తిని కార్యంలో ఉపయోగించడం లేదు. సమయం అయిన తర్వాత ఈ శక్తి అవసరం అని అనుభవం చేసుకుంటున్నారు. బాప్‌దాదా చెప్తారు, సర్వశక్తుల యొక్క వారసత్వం ఎంత శక్తిశాలీ అంటే ఏ సమస్య మీ ముందు నిలబడలేదు, సమస్యాముక్తులుగా అయిపోతారు. కేవలం సర్వశక్తుల యొక్క స్మృతిని ప్రత్యక్షంలోకి తీసుకురండి మరియు సమయానికి కార్యంలో ఉపయోగించండి. దీనికొరకు మీ బుద్ధి యొక్క లైన్ స్పష్టంగా ఉంచుకోండి. ఎంత బుది లైన్ స్పష్టంగా మరియు స్వచ్ఛంగా ఉంటుందో అంత ఆ సమయంలో ఏ శక్తి అవసరమే ఆ శక్తిని కార్యంలో ఉపయోగించగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-03-2000) సత్యమైన మనస్సుతో పొరపాటు అయిపోయింది అని బాప్‌దాదా ముందు అనుభూతితో చెప్పండి. బాబాకి చెప్పేశాము అని కాదు, నాద్వారా ఈ పొరపాటు జరిగింది, ఇక మరలా జరగకూడదు అని ఆర్డర్ చేస్తారు కదా! అలా సత్యమైన మనస్సుతో, అనుభూతి శక్తితో, బాబాకు చెప్పండి. మనస్సుతో చెప్పండి కానీ బుద్ధితో కాదు. అప్పుడు మనస్సు ఖాళీ అయిపోతుంది, మురికి సమాప్తి అయిపోతుంది. ఒకవేళ మీ మనస్సులో చిన్న చిన్న విషయాలు, పెద్ద విషయాలు కాదు, చిన్న విషయాలే ఉంటున్నాయి. కానీ ఇలా చిన్నచిన్న విషయాలు కలసి మనస్సు నిండిపోతుంది. దీనితో ఖాళీ ఉండటం లేదు కదా! మనస్సు ఖాళీగా లేకపోతే మనోభిరాముడైన బాబా ఎక్కడ కూర్చుంటారు. కూర్చోవడానికి స్థలం ఉండాలి కదా? అవసరం లేదా? సత్యమైన మనస్సుకి యజమాని రాజీ అవుతారు. ఎలావున్నా ఏవిధంగా ఉన్నా మేము బాబా వారము అంటున్నారు. నంబర్‌వార్‌గా ఉండవలసిందే! బాప్‌దాదాకి కూడా తెలుసు. అందువలన తెలిసి కూడా బాప్‌దాదా ఆ దృష్టితో చూడటం లేదు. కానీ సత్యమైన మనస్సు మరియు సదా బుద్ధి యొక్క లైన్ క్లియర్‌గా ఉండాలి. లైన్‌లో అలజడి ఉండకూడదు. కట్ అవ్వకూడదు. కట్ అయితే బాబా ఒక్కొక్కసారి ఎగస్ట్రా సమయంలో శక్తి ఇవ్వాలి అనుకుంటారు, ఆశీర్వాదాలు ఇవ్వాలి అనుకుంటారు, ఎగస్ట్రా సహాయం ఇవ్వాలి అనుకుంటారు కానీ అది లభించదు.లైన్ క్లియర్‌గా స్వచ్ఛంగా లేకుండా కట్ అయిపోతే బాబా నుండి లభించే ప్రాప్తి కూడా కట్ అయిపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (20-01-2001) దేహాభిమానం యొక్క నేను అనేది చాలా సూక్ష్మమైనది మరియు రకరకాలుగా ఉంటుంది. అన్నింటికంటే మొట్టమొదటి నేను అంటే - నేను శరీరాన్ని, నేను ఫలానా... ఇంకా ముందుకు వెళితే సంబంధంలో చిక్కుకునేలాంటి రకరకాల నేను అనే భావం మరియు ఇంకా ముందుకు వెళితే, రకరకాల పొజిషన్ (పదవి) కారణంగా నేను అనే భావం కూడా వస్తుంది. దీనికంటే సూక్ష్మమైనది, స్వయంలోని విశేషత కారణంగా నేను అనే భావం, ఇది పైనుండి క్రిందికి తీసుకు వచ్చేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (04-11--2001) ఎవరైతే సత్యమైన మనస్సుతో ఉంటారో వారు సదా సంకల్పంలో, మాట మరియు కర్మలో సంబంధ సంప్రదింపులలో రాజయుక్తంగా ఉంటారు. అంటే రహస్యాన్ని అర్థం చేసుకునేవారిగా ఉంటారు మరియు నడుస్తారు. రాజయుక్తం అంటే రహస్యం తెలుసుకున్నవారు. ఎప్పుడు తమ స్వస్థితిలో కోపంలోకి రారు అంటే చింతించరు. అందరి యొక్క మరియు తమ యొక్క సంస్కారాలను తెలుసుకుని రాజయుక్తంగా ఉంటారు. బాబాని కూడా రాజీ చేసుకునే విధి - రాజయుక్తంగా అయ్యి నడవటం. రాజయుక్త్

అంటే స్వయంపై కోపంలోకి రాకూడదు, ఇతరుల పట్ల కోపంలోకి రాకూడదు. మాయ అప్‌సెట్ చేయడానికి ప్రయత్నం చేస్తుంది, కావున క్యాచింగ్ పవర్ కలిగి ఉండాలి. ఎందుకంటే ఇప్పుడు సమయం చాలా నాజూకుగా అవుతూ ఉంటుంది. స్థాపనకు నిమిత్తమైన ఆత్మలు ఇప్పుడు ఏదొక విషయంలో స్వయంపట్ల అయినా, ఇతరుల పట్ల అయినా ఆలోచించడంలో సమయం పోగొట్టుకో కూడదు. సెకనులో స్పష్టమైన ప్రేరణ క్యాచ్ చేయాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-12-2001) ఎవరి భావన లేదా భావం అయినా మంచిగా లేకపోయినా కానీ మీ శుభభావన వారి భావాన్ని కూడా మార్చేయగలదు. వారి స్వభావాన్ని కూడా మార్చగలదు. వాస్తవానికి స్వభావం అంటే - స్వ అనగా మంచి, శుభభావం. ప్రతీ సమయం ప్రతీ ఆత్మకి ఈ అవినాశి శుభాకాంక్షలు ఇస్తూ వెళ్ళండి. ఎవరు మీకు ఏమి ఇచ్చినా కానీ మీరు అందరికీ శుభబావన ఇవ్వండి. అవినాశీ ఆత్మిక స్థితిలో స్థితులైతే ఆత్మ పరివర్తన అయిపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-2002) నిరాకారీ స్థితి ద్వారా నిరాకారీ బాబా స్వతహాగానే స్మృతి వస్తారు. ఏవిధంగానైతే బాబా చేయించేవారో, అదేవిధంగా ఆత్మనైన నేను చేయించేవాడిని అనే స్మృతి ఉండాలి. దీని ద్వారా కర్మ బంధనలో చిక్కుకోరు. అతీతంగా ఉంటారు. ఎందుకంటే కర్మ బంధనలో చిక్కుకోవడం ద్వారానే సమస్యలు వస్తాయి. కనుక మొత్తం రోజంతటిలో పరిశీలన చేసుకోండి - చేయించే ఆత్మగా అయ్యి కర్మ చేస్తున్నానా?

**శివపరమాత్మ మహావాక్యం:-** (03-02-2002) సంబంధ సంప్రదింపులు కూడా చాలా అవసరం. కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు - బాప్‌దాదాతో అయితే సంబంధం ఉండనే ఉంది, పరివారంతో ఉంటే ఏమిటి, లేకపోతే ఏమిటి? బీజంతో అయితే ఉంది కదా! అని. కానీ మీరయితే విశ్వంపై రాజ్యం చేయాలి కదా, అయితే రాజ్యంలో సంబంధంలోకి రావలిసే ఉంటుంది. అందువలన సంబంధ, సంప్రదింపులలోకి రావలసిందే కానీ సంబంధ సంప్రదింపుల ద్వారా ఆశీర్వాదాలు యొక్క యధార్థ ఖజానా లభిస్తుంది. సంబంధ సంప్రదింపులు లేకుండా ఆశీర్వాదాల ఖజానా జమ అవ్వదు. తల్లి, తండ్రి యొక్క ఆశీర్వాదాలు అయితే ఉన్నాయి కానీ సంబంధ, సంప్రదింపులలో కూడా ఆశీర్వాదాలు తీసుకోవాలి. ఒకవేళ యధార్థరీతిలో సంబంధ సంప్రదింపులు ఉంటే ఆశీర్వాదాల యొక్క అనుభూతి అవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (11-03-2002) మీరందరూ క్రొత్తవారైనా, ఆదిలోనివారైనా, మధ్యలోనివారైనా కానీ విశేషమైనవారు మరియు విశేషంగానే ఉంటారు. విశ్వంలోని సర్వాత్మల దృష్టి మొత్తం కల్పం అంతా శ్రేష్ఠాత్మలైన మీ యొక్క మహనతవైపే ఉంటుంది. అయితే మీ విశేషతల గురించి మీకు తెలుసా? వాటిని సేవలో ఉపయోగిస్తున్నారా? వేరేవిధంగా ఉపయోగించడం లేదు కదా! విశేషత అనేది పరమాత్మ ఇచ్చిన కానుక. పరమాత్మ యొక్క కానుకను సదా విశ్వసేవలో అర్పించాలి. విశేషతలను వ్యతిరేక రూపంలో ఉపయోగిస్తే అది అభిమానరూపం అయిపోతుంది. ఎందుకంటే జ్ఞానంలోకి వచ్చిన తర్వాత బాబా ద్వారా చాలా విశేషతలు ప్రాప్తిస్తాయి. కనుక ఆ విశేషతలను పరమాత్మ ఇచ్చినట్లు భావిస్తే, ఆ విశేషతలో పరమాత్మ యొక్క శక్తులు నిండుతాయి. నాది అనుకోవడం ద్వారా అభిమానం మరియు అవమానం రెండింటిని ఎదుర్కోవలసి ఉంటుంది. ఏరకమైన అభిమానం అయినా అంటే, జ్ఞానం యొక్క అభిమానం, సేవ యొక్క అభిమానం, యోగం యొక్క అభిమానం లేదా బుద్ధి యొక్క లేదా ఏదైనా గుణం యొక్క, ఏ విశేషత యొక్క అభిమానం ఉన్నాకానీ దానికి గుర్తు - వారు తొందరగా అవమానాన్ని అనుభవం చేసుకుంటారు. అందువలన విశేషాత్మలు అంటే పరమాత్మని కానుకకు అధికారులు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (28-03-2002) ఒక్క నెల యదార్ధ చార్ట్ పెట్టుకుని నెంబర్‌వన్‌గా అయితే బాప్‌దాదా వారి మార్కులు కట్ చేయరు. కానీ మీరు తప్పకుండా చేయాలి. శ్రీమతానికి గౌరవం ఇవ్వకపోతే మార్కులు కట్ అయిపోతాయి. డ్రామానుసారం అంతిమంలో మీ ఖాతాను మీ మనస్సుఅనే టి.వి. లో బాప్‌దాదా చూపిస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-12-2002) పరమాత్మ కలయిక యొక్క ఆనందం మొత్తం కల్పంలో ఇప్పుడే లభిస్తుంది. సంగమయుగం యొక్క ఒక్కొక్కరోజు ఏవిధంగా ఉంటుంది? ఆనందమే ఆనందం!

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-02-2008) ఇప్పుడు ప్రమాదకర సమయం రానున్నది. ఇటువంటి సమయంలో శాంతిశక్తి ద్వారా ప్రేరణాశక్తి (టచ్చింగ్ పవర్) మరియు గ్రహణశక్తి (క్యాచింగ్ పవర్) చాలా అవసరం. ఈ సాధనాలు

ఏమీ చేయలేవు. అటువంటి సమయం రానున్నది. కేవలం ఆధ్యాత్మిక శక్తి, బాప్‌దాదా ఆజ్ఞ యొక్క ప్రేరణ మాత్రమే కార్యం చేయించగలదు. కనుక స్వయంలో పరిశీలించుకోండి. అటువంటి సమయంలో నా మనస్సు మరియు బుద్ధిలో బాప్‌దాదా యొక్క ప్రేరణ రాగలదా? దీనికొరకు చాలాకాలం యొక్క అభ్యాసం కావాలి. దీనికి సాధనం - మనస్సు మరియు బుద్ధి సదా స్వచ్ఛంగా మరియు స్పష్టంగా ఉండాలి. ఇప్పుడు అసలు ఆటకు ముందు జరిగే ఆటలు, ఇవన్నీ రిహార్సల్స్, కానీ సెకండులో ఇదే రియల్ అంటే నిజమయిపోతాయి. మనస్సులో కానీ, బుద్ధిలో కానీ ఏ ఆత్మ గురించి అయినా, ఏ కార్యం గురించి అయినా, మీతోపాటు ఉన్నవారి గురించి లేదా సహయోగి గురించి అయినా కానీ కొంచెమైనా అశుభం ఉంటే దానిని స్వచ్ఛత మరియు శుభ్రత అని అనరు. సేవ చేయండి కానీ శాంతిశక్తి సంపన్న సేవ చేయండి. దీనిద్వారా మీరు కోరుకున్న దానికంటే ఎక్కువ ఫలితం వస్తుంది. రోజురోజుకి ఎవరు ఎక్కడ సేవ చేస్తున్నా కానీ, మంచిగా చేస్తున్నారు కానీ స్వయంలో శాంతిశక్తిని జమాచేసుకునే మరియు పరివర్తన చేసుకునే విషయంపై మరింత ధ్యాస పెట్టండి. విశ్వ పరివర్తకులుగా ఆఖరుకి ఎవరు నిమిత్తమవుతారు? అని ప్రపంచమంతా ఎదురుచూస్తుంది. ఎందుకంటే రోజురోజుకి దు:ఖం మరియు అశాంతి పెరిగిపోతున్నాయి, మరియు పెరగవలసిందే! భక్తులు తమ ఇష్ట దేవతలను జ్ఞాపకం చేస్తున్నారు. కొందరు అతిలోకి వెళ్ళిపోయి అలజడితో బ్రతుకుతున్నారు. ధర్మ గురువులవైపు దృష్టి వెళుతుంది మరియు వైజ్ఞానికులు కూడా ఎలా చేయాలి? ఇలా ఎంతవరకు జరుగుతుంది? అని ఆలోచిస్తున్నారు. వీరందరికి జవాబు ఇచ్చేవారు ఎవరు? అందరి హృదయాలలో పిలుపు ఏమిటంటే స్వర్ణిమ ఉదయం ఆఖరుకు ఎప్పుడు రానున్నది?

**శివపరమాత్మ మహావాక్యం:-**(05-03-2008) నేను అనే మాట రాగానే వెంటనే "ఆత్మ" అని రావాలి, ఇది అలవాటు చేసుకోండి. నాది అనే మాట రాగానే ఒక మాట జ్ఞాపకం రావాలి - నా బాబా అని రావాలి. చేసి చేయించే బాబా చేయిస్తున్నారు అని చేసే సమయంలో చేయించే బాబా స్మృతి సదా ఉండాలి" అప్పుడిక నాది అనేది రాదు. నా ఆలోచన, నా కర్తవ్యం, ఇలా కర్తవ్యం యొక్క నషా కూడా ఉంటుంది కదా! మీ కర్తవ్యమే కానీ ఆ డ్యూటీ ఇచ్చిన దాత ఎవరు? ఈ బాధ్యతలు ప్రభువు ఇచ్చిన కర్తవ్యం.

## దివ్యగుణ ధారణ

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-9-69) ఒకొక్కరిలో ఉన్న విశేష గుణాన్ని ప్రతి ఒక్కరూ ధారణ చేస్తే ఏవిధంగా అవుతారు? సర్వగుణ సంపన్నులు అవుతారు. సర్వులలో ఆత్మ రూపాన్ని చూస్తున్నారు కదా అదేవిధంగా కర్మలోకి వచ్చినప్పుడు ప్రతి ఒక్కరి విశేష గుణాన్ని చూడండి. అప్పుడు మిగతా విషయాలు మర్చిపోతారు. గుణాలనే మీలో నింపుకునే ప్రయత్నం చేయాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (28-11-69) సరళ స్వభావం గల వారిలో మలుచుకునే శక్తి ఉంటుంది. అందరికీ సహయోగి అవుతారు, మాయ తక్కువగా ఎదుర్కొంటుంది. వ్యర్థ సంకల్పాలు చేయరు, బుద్ధి విశాలంగా ఉంటుంది. స్వచ్ఛత తప్పక ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (20-12-69) అతి నిర్మాణత మరియు అతి యజమాని స్థితి రెండూ నష్టం చేస్తాయి. వీటిలో సమానత ఉండాలి. ఈ పరీక్షలో పాస్ అయితే ధారణ చేయడానికి ఇంతకంటే పెద్ద విషయం ఉండదు.

**శివపరమాత్మ మహావాక్యం:-**(25-6-70) ఎంతగా మిమ్మల్ని మీరు అధికారిగా భావిస్తారో అంతగా ఉదార హృదయులుగా కాగలరు, ఎంత ఉదార హృదయం ఉంటుందో అంతగా అనేకులకి ఉదాహరణగా స్వరూపంగా కాగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (22-1-71) ప్రతి కర్మ ద్వారా సర్వాత్మలకి సుఖం, శాంతి, ఆనందం అనుభవం అవ్వాలి. దీనినే బాబా గుణాల యొక్క సమానత అని అంటారు. అప్పుడు మీరు అర్థం చేయించవలసిన పని

ఉండదు. మీ కర్మ చూసి వారి మనసులో సంకల్పం వస్తుంది. వీరు ఎవరి పిల్లలు? ఎవరి ద్వారా ఇలా అయ్యారు? అని.

**శివపరమాత్మ మహావాక్యం:- (9-10-71)** అందరి స్వభావాలను కలుపుకోవటం కూడా ఒక కళ. ఇలా **16** కళల సంపన్నంగా కాగలరు. మనస్సు యొక్క భావాలను కూడా కలుపుకోవాలి మరియు స్వభావాలను కూడా కలుపుకోవాలి అప్పుడే సమీపంగా రాగలరు. ఇప్పుడు స్వభావాలలో భిన్నత కనిపిస్తుంది. ఇది సంపూర్ణతకి గుర్తు కాదు, సర్వ కళలు స్వయంలో నిండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (3-10-71)** మాయ కూడా ఏ ఆత్మ ద్వారా అయినా సమస్యగా, విఘ్నంగా లేదా పరీక్షగా వస్తే ఆ ఆత్మని నిర్దోషిగా భావించాలి. మాయయే ఆ ఆత్మ ద్వారా తన ఆటను చూపిస్తుంది. కనుక నిర్దోషిపై ఏ భావన ఉంటుంది? దయ, జాలి ఉంటాయి. ఈవిధంగా ఏ ఆత్మ అయినా కానీ నిమిత్తం అవుతుంది కానీ వారు నిర్దోషి. ఈ దృష్టితో ప్రతీ ఆత్మను చూస్తే పురుషార్థం యొక్క వేగం ఢీలా అవుతుందా? ప్రతి సెకను వృద్ధి కళ యొక్క అనుభవం చేసుకుంటారు. కనుక వృద్ధి కళలోకి వెళ్ళేటందుకు ఈ విషయాన్ని అర్థం చేసుకునే కళ ఉండాలి. **16** కళా సంపన్నంగా అవ్వాలి కదా! కనుక ఇది కూడా కళ. ఈ కళను తెలుసుకుంటే ఇక వృద్ధి కళయే.

**శివపరమాత్మ మహావాక్యం:- (5-10-71) 16** కళలు అనగా ప్రతి కర్మ కళారూపంగా కనిపించాలి. అలాంటి వారినే **16** కళా సంపూర్ణులు అని అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (12-11-71)** బుద్ధిని స్థిరం చేయటం కూడా ఒక కళ. ఈ కళ ద్వారా మిగిలిన కళలు అన్నీ స్వతహాగానే వస్తాయి.

## సంపూర్ణత

**శివపరమాత్మ మహావాక్యం:- (23-3-70)** ఒకరి విషయాలు ఒకరు స్వీకరించాలి మరియు గౌరవించాలి. దీని ద్వారా సంపూర్ణత మరియు సఫలత సమీపంగా వస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (9-5-72)** సంపూర్ణ నిర్వికారి అంటే ఏ శాతంలో ఏ వికారానికి కలలో గాని, సంకల్పంలో గాని వశం అవ్వకూడదు. ఈ స్థితి యొక్క అభ్యాసం చాలాకాలం నుండి ఉండాలి. అప్పుడు మహిమ కూడా సదాకాలికంగా ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (21-7-73)** సర్వ సంపన్నంగా మరియు సంపూర్ణంగా కానంత వరకు ఇచ్ఛా మాత్రం అవిద్య స్థితి రాదు. వచ్చే సమస్య రూపి తుఫానులు అలజడిని పెంచుతున్నాయా? లోతులకి వెళ్ళి అనుభవం చేసుకుంటే క్రొత్త క్రొత్త రత్నాలు లభిస్తాయి. అలజడి అయితే అది సంపూర్ణ స్థితి కాదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (11-5-77)** సంపన్న ఆత్మకు అశుభ చింతన, వ్యర్థ చింతన సమాప్తి అయిపోతాయి. ఎందుకంటే ఆ ఆత్మ దగ్గర శుభ చింతన, సత్య జ్ఞానం యొక్క ఖజానా చాలా ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (14-11-79)** మధ్యలో బీజం తొలగిపోతుంది. ఇది అర్థం కాక ఖాళీ అయిపోతున్నారు. మరలా నింపుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. బీజాన్ని వదిలేసిన కారణంగా కార్యంలో ప్రత్యక్ష ఫలం పొందటం లేదు. మీ త్యాగం గొప్పది అని అంటున్నారు కానీ మీ భాగ్యం గొప్పది అని అనాలి. భాగ్యం గుప్తం అయిపోయింది. వారు మీ భాగ్యం ఎంత గొప్పదో తెలుసుకుంటే ఒక్క సెకనులో పరివర్తన అయిపోతారు. త్యాగం చూస్తున్న కారణంగా భయపడుతున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (7-3-90) బాబాతో సంబంధం పెట్టుకోవటం ఎంత అవసరమో ఈశ్వరీయ పరివారంతో జోడించటం కూడా అంత ముఖ్యం. నేను బాబావాడిని, బాబా నా వాడు అనుకోవటం కాదు, ఇది కూడా పాస్‌విత్‌ఆనర్ అయ్యే వారి గుర్తు కాదు. ఎందుకంటే మీరు సన్యాసులు కాదు, ఋషి, ముని ఆత్మలు కాదు, విశ్వానికి దూరంగా వెళ్ళిపోయేవారు కాదు, మీరు విశ్వానికి తోడు, అతీతం కాదు, విశ్వ కళ్యాణకారులు, బ్రాహ్మణాత్మల విషయం వదిలేయండి, ప్రకృతిని కూడా పరివర్తన చేసేవారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (7-2-75) ఆత్మ సంపూర్ణం అవుతుంది అని ఏ విషయాల ఆధారంగా తెలుసుకోవచ్చు. ముఖ్య విషయం – ఆ ఆత్మ స్వయాన్ని అన్ని సబ్జక్టులలో సంపన్నంగా అనుభవం చేసుకుంటుంది. మరియు ఇతరాత్మలు కూడా వారితో సంతుష్టంగా ఉంటారు. అందువలన సంతుష్టతయే సంపూర్ణతకి గుర్తు. ఎంతెంత ఇతరాత్మల నుండి సంతుష్టత యొక్క ఆశీర్వాదాలు, సూక్ష్మ స్నేహం మరియు సహయోగం లభిస్తాయో అంతగా సంపూర్ణతకి సమీపంగా వెళ్తున్నట్లు. ఎటువంటి సంస్కారం గల వారు అయినా, అసంతుష్ట ఆత్మలు అయినా కానీ సంపర్కంలోకి రాగానే – నేను నా సంస్కారం కారణంగానే అంతుష్టంగా ఉన్నాను ఈ విశేష ఆత్మ నా పట్ల స్నేహం, సహయోగం యొక్క దృష్టితో చూస్తున్నారు అని అర్థం చేసుకుంటారు అనగా వారి బలహీనతను వారే అనుభవం చేసుకుంటారు. నిమిత్త ఆత్మ నన్ను సంతుష్టం చేయలేదు అనే ఫిర్యాదు రాదు. సర్వ ఆత్మల ద్వారా సంతుష్ట మణి అనే గుర్తింపు పొందారా? అప్పుడే సంపూర్ణతకి సమీపంగా వెళ్ళినట్లు. ఎంతెంత సంపూర్ణత వస్తూ ఉంటుందో అంతంత సర్వాత్మల ద్వారా సంతుష్టత వస్తుంది. నయనాలలో ప్రేమ, శీతలత మరియు సంస్కారాలలో అలౌకికత ఉండాలి. ఇదే శక్తి స్వరూప అంతిమ సంపూర్ణతకి గుర్తు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (28-11-81) ప్రతీ ఒక్క బ్రాహ్మణాత్మకి సంపూర్ణ స్థితి యొక్క స్వరూపం ఉంటుంది. దీనిని అవ్యక్తవతనంలో ప్రత్యక్షం చేసి బాప్‌దాదా చూస్తూ ఉంటారు మరియు చూపించగలరు కూడా! సంపూర్ణ స్థితికి గుర్తు బ్రహ్మబాబాని చూసారు కదా! బ్రహ్మబాబా పురుషార్థీ స్వరూపంలో ఉన్నా కానీ, ఎదురుగా వెళ్ళిన వారు బాబాలో ఫరిస్తా రూపాన్ని, భవిష్య శ్రీకృష్ణుని రూపాన్ని చూసేవారు మరియు వర్ణన చేసేవారు.

## కర్మాతీత స్థితి

**శివపరమాత్మ మహావాక్యం:-** (11-2-71) కర్మాతీతస్థితి పొందిన ఆత్మ దివ్యబుద్ధి ద్వారా ఒక్క సెకండులో మూడు లోకాలు విహరించగలదు. దీనినే అంతఃవాహక స్థితి అంటారు. భక్తిలో ఈ స్థితినే ఎగిరే గుర్రం అంటారు. సంగమయుగంలో ఈ స్థితిలో మీకు అనుభవం అయిన విషయాలే భక్తిలో ద్వాపరయుగం నుండి కథల వలె తయారుచేశారు. ఈ స్థితి వలన తక్కువ సమయంలో అనేక ఆత్మలకి సాక్షాత్కారాల ద్వారానే సేవ జరుగుతుంది. ధ్వనికి అతీతంగా వెళ్ళే స్థితియే శాంతిస్థితి. ఈ స్థితి సర్వ వ్యక్త ఆకర్షణలకి అతీతంగా, అతిప్రియంగా ఒక్క సెకండులో తీసుకువెళ్తుంది. ఆ ఒక్క సెకండు స్థితి ద్వారా రోజంతా కర్మ చేస్తున్నా కానీ స్వయంలో విశేషంగా శాంతిశక్తిని అనుభవం చేసుకుంటారు. దీనినే కర్మాతీతస్థితి లేదా బాబా సమాన సంపూర్ణ స్థితి లేదా మాస్టర్ బీజరూపి స్థితి లేదా మాస్టర్ సర్వశక్తివాన్ స్థితి అని అంటారు. ఈ స్థితి ద్వారా ప్రతీ కార్యంలో సఫలతను అనుభవం చేసుకుంటారు. బ్రాహ్మణ జీవితం యొక్క లక్ష్యమే కర్మాతీత స్థితిని పొందటం. ఈ లక్ష్యాన్ని పొందటానికి విశేషంగా స్వయంలో మలుచుకునే శక్తి, ఇముడ్చుకునే శక్తి కావాలి. ఎందుకంటే వికారి జీవితంలో మరియు భక్తి జీవితంలో బుద్ధి విస్తారంలోకి వెళ్ళింది ఈ స్థితి ద్వారా సూక్ష్మంలోకి రావాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-1-87) సేవలో సూక్ష్మ కోరికలు కూడా బంధనలో బంధిస్తాయి. కానీ సత్యమైన సేవాధారులు ఈ కర్మలఖాతా నుండి ముక్తులుగా ఉంటారు. దీనినే కర్మాతీతస్థితి అని అంటారు. దేహ

బంధన, దేహ సంబంధ బంధన, సేవలో స్వార్థం యొక్క బంధన కర్మాతీతంగా అవ్వటంలో విఘ్నం వేస్తాయి. కర్మాతీతంగా అవ్వటం అంటే ఈ సూక్ష్మ కర్మలఖాతా నుండి కూడా ముక్తులవ్వటం.

**శివపరమాత్మ మహావాక్యం:- (14-12-87)** జ్ఞాని, యోగి మరియు తండ్రి సమానంగా కర్మాతీత ఆత్మగా అవ్వాలి. ఈ మూడింటిలో ఏ ఒక్కటి లోపించినా కానీ బ్రాహ్మణ జీవితం యొక్క విశేషతను అనుభవం చేసుకోలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-12-87)** చేయించే ఆత్మ చేసే కర్మేంద్రియాలకు వశం అయితే దానిని కర్మబంధన అని అంటారు. చేయించే ఆత్మగా భావించి కర్మ చేస్తే అది కర్మ సంబంధం అవుతుంది. ఈ కర్మ బంధనకి అతీతంగా కర్మ సంబంధంలో ఉండటమే కర్మాతీత స్థితి. కర్మాతీత స్థితి అంటే దేహము, దేహ సంబంధాలు, దేహ పదార్థాలు లౌకికం మరియు అలౌకిక బంధనాలకి అతీతంగా ఉండటం. కర్మాతీత స్థితి అంటే మీ వెనుకటి కర్మలఖాతా యొక్క బంధన నుండి కూడా ముక్తి అవ్వాలి. మన మనస్సు యొక్క సంస్కారాలు ఇతరాత్మలతో కలవకపోయినా కానీ కర్మాతీతంగా ఉండాలి. కర్మాతీత స్థితి కలిగిన వారికి అశరీరి అభ్యాసం ఎక్కువ ఉంటుంది. అందువలన వారు శారీరక కర్మభోగంతో కూడా అతీతంగా ఉంటారు. కర్మభోగాన్ని కర్మయోగంలోకి మార్చుకుంటారు. కర్మాతీత స్థితి కలిగిన ఆత్మ ఏది జరిగినా మంచిది, నేను మంచివాడిని, బాబా మరియు డ్రామా కూడా మంచిది అనే నిశ్చయంలో ఉంటారు.

## నిమిత్తస్థితి

**శివపరమాత్మ మహావాక్యం:- (23-11-79)** సేవలోను, స్వయంలోను నేను నిమిత్తం, చేసి చేయించేవారు బాబా అనే స్మృతి ద్వారా నిరాకారి, నిరహంకారి, నమ్రచిత్ మరియు నిస్సంకల్ప స్థితి వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-6-69)** నిమిత్త స్థితి ద్వారా నమ్రతా గుణం వస్తుంది, దీని వలన మీకు అందరు నమస్కరిస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (24-1-70)** నిమిత్త స్థితి గల ఆత్మలకు బాబా సంపూర్ణంగా అర్పణ అవుతారు. దీని ద్వారా బాబా ఖజానా పిల్లల స్వంతం అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-1-84)** నిమిత్తంగా భావించి చేసే కర్మకు ప్రత్యక్ష ఫలం తప్పక లభిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (24-2-84)** హద్దులోని నాది అనేది విఘ్నాలను తీసుకువస్తుంది. బేహద్‌లోని నాది అనే భావన నిర్విఘ్నంగా, విఘ్న వినాశకులుగా చేస్తుంది. హద్దులోని నాది అనేది వలయంలోకి తీసుకువస్తుంది. బేహద్‌లోని నాది అనేది అనేక జన్మల వలయాల నుండి విడిపిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (1-1-90)** నిమిత్త భావన స్వతహాగా నష్టోమోహగా చేస్తుంది. స్వచ్ఛతను మరియు పవిత్రతను తీసుకువస్తుంది.

## బీజరూపి స్థితి - బిందురూపి స్థితి

**శివపరమాత్మ మహావాక్యం:- (23-7-69)** కర్మ చేస్తూ అశరీరి ఆత్మగా భావించినప్పుడు మాత్రమే బిందురూప స్థితి వస్తుంది. బిందురూప స్థితియే అతీత స్థితి. మున్ముందు ప్రేతాత్మల ఫోర్స్ బీజరూపిస్థితి ద్వారానే నివారణ అవుతుంది. సూక్ష్మస్వరూపం యొక్క స్థితిని పెంచుకోవాలి. బీజరూపి స్థితిలో స్థితులై ప్లాను తయారు చెయ్యండి. అప్పుడు తప్పక సఫలత వస్తుంది. సంఖ్య తయారుచేస్తున్నారు కానీ సారాన్ని వదిలేస్తున్నారు. అందువలన సేవాఫలితంలో సంఖ్య వస్తోంది కానీ లక్షణాలు ఉండటంలేదు. మొదట స్వస్థితిని బాగా ఉంచుకుంటే దీని ద్వారా ఇతరులసేవ బాగా జరుగుతుంది. మీ సర్వీసు వదిలి కేవలం ఇతరుల సేవలో నిమగ్నం అయితే మీకు తెలియకుండానే

సమయం, సంకల్పం వ్యర్థం అవుతాయి. ఇప్పుడిప్పుడే తయారుచేసుకుని ఇప్పుడిప్పుడే తినేస్తున్నారు. కావున భవిష్య జన్మలకొరకు ప్రాప్తి శూన్యం.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(18-6-77)** సమయం సంపన్నంగా అవ్వటానికి సమీపంగా వస్తుంది. శివబాబా నుంచి ఏ ఆజ్ఞ లభిస్తుందో ఆ ఆజ్ఞ ప్రకారం ఒక్క సెకండులో బిందువు పెట్టి స్వస్థితిలో స్థితులవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(11-2-76)** బిందురూపిస్థితి అంటే శక్తిశాలి స్థితి. దీనిలో వ్యర్థసంకల్పాలు నడవవు. దీని కారణంగా పురుషార్థం తీవ్రగతిలో ఉంటుంది. కర్మ కూడా శ్రేష్టం అవుతుంది. సాక్షిస్థితిలో ఉండగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(8-4-92)** బ్రాహ్మణ ఆత్మలు బ్రాహ్మణుల నుండి ఫరిస్తా, ఫరిస్తా నుండి దేవత అయితే మనస్సుతో, ప్రేమతో సేవ చేయాలి అని ప్రకృతి ఎదురుచూస్తుంది. ఎందుకంటే ఫరిస్తా కాకుండా దేవత కాలేరు. బ్రాహ్మణుల నుండి ఫరిస్తా అవ్వాలి. ఫరిస్తా అంటే పాత ప్రపంచం, పాత సంస్కారాలు, పాత దేహం యొక్క ఏ ఆకర్షణ ఉండకూడదు మూడింటిలో పాస్ అవ్వాలి. ఆ తర్వాత జీవన్ముక్తి యొక్క వారసత్వం. వయా ముక్తిధామం వెళ్ళకుండా మీరు జీవన్ముక్తిలోకి వెళ్ళలేరు. కనుక ఫరిస్తా అంటే ముక్తి మరియు ముక్తి ఫరిస్తా నుండి జీవన్ముక్తి దేవత అవుతారు.

## అవ్యక్త స్థితి

**శివపరమాత్మ మహావాక్యం:-** **(9-6-69)** అవ్యక్తస్థితిలో మహాన్‌గా అవ్వటానికి ఈ పాత ప్రపంచంలో అతిథిగా భావించాలి. ఎట్టి పరిస్థితిలోను మహిమలోకి రాకూడదు. అవ్యక్తస్థితి ప్రతి ఒక్కరికి తక్కువలో తక్కువ 8 గంటలైనా ఉండాలి. సంపూర్ణస్థితి యొక్క లెక్కతో చూస్తే ఇది కూడా తక్కువ సమయం. చదువు యొక్క సంపూర్ణస్థితియే అశరీరి స్థితి, ఈ స్థితి ద్వారా ధైర్యం మరియు అంతర్ముఖీ స్థితి వస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(17-7-69)** అవ్యక్త స్థితి ఆధారంగా ఇతరులు మాట్లాడకుండానే వారి లోపలి భావన తెలుసుకోవచ్చు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(2-2-70)** పాత ప్రపంచానికి అతిథిగా భావిస్తే అతీత స్థితి వస్తుంది. అతీత స్థితి ఆధారంగా ఉపరామ్ స్థితి వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(9-4-71)** కేవలం అవ్యక్తస్థితిలోనే సర్వ దైవీగుణాలు ఇమిడి ఉన్నాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(24-12-72)** ఎవరైతే అవ్యక్తస్థితి గురించి, బాబాతో మధురాతి మధుర ఆత్మిక సంభాషణ గురించి పురుషార్థం చేస్తారో అటువంటి పురుషార్థి ఆత్మకి, సంలగ్నలత జోడించే ఆత్మకి సహజంగానే వరదాన రూపంలో అవ్యక్త అమూల్య అనుభవాలు ప్రాప్తిస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(21-7-73)** అవ్యక్త స్థితిలో స్థితులైనప్పుడు ఏదైనా జరగబోయే ముందు ధ్వని లేదా ప్రేరణ లేదా సూక్ష్మ సంకల్పం అందుతుంది. కానీ బుద్ధి లైను స్పష్టంగా ఉన్నప్పుడు మాత్రమే ఆ ప్రేరణను గ్రహించగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(30-6-74)** నిరాకారి ఆత్మ అవ్యక్త స్థితి నుండి వ్యక్తంలోకి రావటానికి కారణం 1. కర్మబంధన 2. సంబంధ బంధన 3. వ్యక్త సృష్టిపై పాత్ర యొక్క బంధన 4. దేహ బంధన.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(9-1-93)** ఒకవేళ ఏ ఆత్మ పట్ల అయినా భావనలో ఈర్ష్య ఉండి నావారు అనే ఆత్మిక భావన లేకపోతే ఆ వ్యక్తి యొక్క ప్రతీ నడవడిక, మాట ద్వారా మీకు చెడు భావం కనిపిస్తుంది. భావన భావాన్ని మారుస్తుంది. ప్రతీ ఆత్మ పట్ల శుభభావన, శుభబావం ఉంటోందా? అని పరిశీలించుకోండి భావంలో తేడా రావటం ద్వారా, పొరపాటు భావన వలన మాయ వస్తుంది. అవ్యక్తస్థితిని తయారు చేసుకోవడానికి విశేషంగా మీ భావన మరియు భావం పరిశీలించుకోవాలి, అప్పుడు అవ్యక్త స్థితిలో విశేష అనుభవం చేసుకుంటారు.

## అశరీరి స్థితి

**శివపరమాత్మ మహావాక్యం:- (20-12-69)** 1. చాలా కాలం నుండి అశరీరి స్థితి యొక్క అభ్యాసం లేకపోతే శరీరం యొక్క ప్రేమలోకి వెళ్ళిపోతారు. అప్పుడు పశ్చాత్తాపం మిగుల్తుంది. 2.మృత్యువు ద్వారా శివబాబాని ప్రత్యక్షం చేసే సబ్జక్టు ఈ అశరీరి అభ్యాసం మీదనే ఆధారపడి ఉంటుంది. 3.అశరీరి అభ్యాసం ఉన్నవారు విశ్వానికి ప్రియంగా అయ్యి విశ్వానికి సేవ చేస్తారు. 4. వర్తమాన సమయంలో మరియు ద్వాపరయుగం నుంచి భక్తులు పూలవర్షం కురిపిస్తారు. 5. పాత అక్కయ్యలే ఈ స్థితి పొందుతారు అనుకోకండి, కొత్తవారు కూడా ఈ అభ్యాసంలో అద్భుతం చేసి చూపిస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-11-72)** ఒక్క సెకనులో శరీరాన్ని ధారణ చేయాలి తిరిగి ఒక్క సెకనులో అతీతం అయిపోవాలి. ఈ అభ్యాసం పక్కా అయిపోతే కర్మభోగం కూడా కర్మయోగ రూపంలోకి మారిపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (6-2-80)** అశరీరిగా అవ్వటానికి 4 విషయాలు ధ్యాసలో ఉండాలి. 1.బాబా సత్యమైన ప్రేమ 2.బాబాను సత్యమైన మిత్రుడుగా చేసుకోవాలి. 3. మనస్సు యొక్క బాబా పాట పాడాలి, మనస్సుతో ఏదైనా పాట పాడుతున్నప్పుడు కూడా స్వయం మరియు సమయం యొక్క స్మృతి ఉండదు కదా! 4. యదార్ధ రీతి (విధానం)లో అశరీరి అయి బాబాను కలుసుకోవాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-12-89)** ఒక గంట ఎవరికైనా శ్రమతో చెప్పిన దానికంటే 15 ని॥లు అతీతం మరియు అతిప్రియం యొక్క స్థితిలో ఉండి చెప్తే ఆ తరంగాలు వెంటనే సఫలతను తీసుకువస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (6-4-95)** రోజంతటిలో మధ్య మధ్యలో అశరీరి అభ్యాసం చేయండి ఎంత బిజీగా ఉన్నా కానీ మధ్య మధ్యలో ఒక్క సెకను అయినా కానీ అశరీరిగా అయ్యే అభ్యాసం చేయండి. ఈ అభ్యాసం చేయడానికి నేను బిజీగా ఉన్నాను అని ఎవరూ అనలేరు కదా! ఒకవేళ ఎవరితో మాట్లాడుతున్నా కానీ వారితో కూడా ఒక్క సెకను ఈ అభ్యాసం చేయించండి. ఎందుకంటే సమయ ప్రమాణంగా ఈ అశరీరి స్థితి యొక్క అనుభవం లేదా అభ్యాసం ఎవరికి ఎక్కువగా ఉంటుందో వారే ముందు నెంబర్ తీసుకుంటారు. ఎందుకంటే సమయం అకస్మాత్తుగా సమాప్తి అయిపోతుంది. అశరీరిగా అయ్యే అభ్యాసం ఉంటే వెంటనే సమయం సమాప్తి యొక్క తరంగాలు వస్తాయి. అందువలన ఇప్పటి నుండీ ఈ అభ్యాసాన్ని పెంచండి తర్వాత చేస్తాం అని అనకండి. ఎంత ఎక్కువ సమయం కలుపుకుంటారో అంత రాజ్యభాగ్యం యొక్క ప్రాప్తిని పొందుతారు. మధ్యమధ్యలో ఈ అభ్యాసం చేస్తూ ఉంటే స్వతహాగానే శక్తిశాలీ స్థితిని సహజంగానే అనుభవం చేసుకుంటారు. మిగిలిన చిన్న చిన్న విషయాల కోసం పురుషార్ధం చేయవలసిన అవసరం ఉండదు.

## శ్రీమతం

**శివపరమాత్మ మహావాక్యం:- (9-6-69)** ముఖ్య శ్రీమతం ఎక్కువలో ఎక్కువ శివబాబా స్మృతిలో ఉండాలి. దీని ద్వారా పవిత్రత, దైవీ గుణాలు, సేవలో సఫలత లభిస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (24-1-70)** శ్రీమతంపై నడవటం అంటే ప్రతీ కర్మలో అలౌకికత తీసుకురావటం. ఆ అలౌకిక కర్మ ఇతరులను కూడా అలౌకికంగా చేసే ప్రేరణ తప్పకుండా ఇస్తుంది. శ్రీమతం ఆధారంగా చేసే కర్మ మాత్రమే శ్రేష్ఠకర్మ అవుతుంది. కనుక కర్మ చేసే ముందు శ్రీమతాన్ని (శివబాబా యొక్క శ్రేష్ఠ సలహా) బుద్ధిలో ఉంచుకోవాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-6-71)** ఎవరైతే శ్రీమతం ఆధారంగా నడుస్తారో మరియు స్వయాన్ని నిమిత్తంగా భావిస్తారో వారు బాబా మహావాక్యాన్ని వర్ణన చేసి కేవలం బుద్ధి వరకే ఉంచుకోరు, స్వరూపంగా అవుతారు. బిందురూపంలో స్థితులవుతారు. వారే సుపుత్రులు, నమ్మకధారి, ఆజ్ఞాకారి.

**శివపరమాత్మ మహావాక్యం:- (6-6-73)** ఒకే బాబా యొక్క మతంపై మరియు ఒకే సంలగ్నతలో నిమగ్నం

అయితే స్థితి ఏకీరసంగా ఉంటుంది. మీ పాత సంస్కారాలను కలిపితే అది ఏకీమతం కాదు. అది ఆత్మ యొక్క మతం, తన కర్మల ద్వారా ఆత్మ తయారుచేసుకున్న సంస్కారం. పరమాత్మ జ్ఞానం ద్వారా తయారైన సంస్కారం కాదు. పాత సంస్కారాలు కలిస్తే స్థితి ఏకీరసంగా ఉండదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (29-9-73)** మొదటి శ్రీమతం ఏమిటి? దేహ సహితంగా అన్నింటినీ మనస్సుతో మరిచిపోవాలి. ఎవరైతే దేహ బంధన లేదా దేహ సంబంధాలను మనస్సుతో త్యాగం చేశారో వారి యొక్క తిథి, తారీఖు, వేళ అన్నీ డ్రామాలో బాప్‌దాదా దగ్గర నిర్ణయింపబడి ఉంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-9-75)** స్వయానికి స్వయం ఋజువు చేసుకునేవారు ఎప్పటికీ ప్రసిద్ధి కాలేరు. ఇది ఈశ్వరీయ నియమం.

**శివపరమాత్మ మహావాక్యం:- (9-6-71)** శ్రీమతం అనుసారంగా సంకల్పం నడిస్తే శక్తి ఉంటుంది. వ్యర్థ సంకల్పం శ్రీమతం కాదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (1-2-76)** ఇలా చేయండి అని బాబా శ్రీమతాన్ని స్పష్టంగా ఇస్తున్నారు కానీ పిల్లలు ఇలా అనే దానిని ఎలా అనే దానిలోకి మార్చేసుకుంటున్నారు. ఎలా అనే దానిని సమాప్తి చేసుకుని బాబా ఏవిధంగా నడిపిస్తే ఆవిధంగా నడవండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (3-5-77)** శ్రీమతంలో మన్మతం కలపకపోతే పశ్చాత్తాపం నుండి అతీతంగా ప్రాప్తి స్వరూపులుగా కాగలరు. పురుషార్థంలో సహజ వేగాన్ని పొందగలరు మరియు సదా సద్బుద్ధిని పొందుతారు.

## అష్టరత్నాలు

**శివపరమాత్మ మహావాక్యం:- (6-8-70)** అష్టరత్నాలు మనస్సులో లేదా సంకల్పంలో కూడా అలజడి చెందరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (2-4-72)** స్వ పురుషార్థంలో, సేవలో మరియు సర్వుల ద్వారా సంతుష్టత సర్టిఫికెట్ లభించాలి. అది కాగితంపై వ్రాసి లభించదు. అనుభవం ద్వారా తెలుస్తుంది. సర్వాత్మలను సంతుష్టం చేయటంలో ఎవరైతే విజయం పొందుతారో వారే ఇష్ట దేవతగా, విజయీరత్నంగా అవుతారు. మూడు రకాల సంతుష్టత లేకపోతే అష్ట రత్నాలలోకి రాలేరు. అష్ట రత్నాలలోకి రావడానికి సర్వుల ద్వారా సంతుష్టత అనే పాస్‌పోర్టు లభించాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** కర్మభోగం తీవ్రంగా ఉన్నప్పుడు అది పరీక్షా సమయం. కర్మేంద్రియాలు పూర్తిగా కర్మభోగానికి వశం అయినప్పుడు కర్మయోగంలోకి పరివర్తన చేసుకుని సాక్షియై కర్మభోగాన్ని అనుభవించే వారే అష్టరత్నాలు. అష్ట రత్నాలలో అష్ట శక్తులు సదా స్థిరంగా ఉంటాయి. ఈవిధమైన అష్టదేవతలే భక్తులకి అల్పకాలిక శక్తుల వరదానం ఇచ్చే ఇష్టదేవతగా అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** అష్ట రత్నాలలోకి కేవలం శక్తులే కాదు, పాండవులు కూడా వస్తారు. ఆత్మ రూపంలో అందరూ సోదరులు అనే పాఠం పక్కాగా ఉన్నవారు వస్తారు. పంచతత్వాలు మరియు పంచ వికారాల ఆకర్షణకి అతీతంగా ఉండేవారే అష్టరత్నాలు.

**శివపరమాత్మ మహావాక్యం:- (24-6-74)** నిద్రను కూడా యోగంలోకి మార్చుకునేవారే అష్టరత్నాలు. అష్టరత్నాలకి డ్రామానుసారం బాబాను కలుసుకునేటందుకు విశేష పాత్ర నిర్ణయమై ఉంది. వారికి బాబా నెంబరు లభించడానికి శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. నిరంతర నిర్వికారి ఆత్మల సంబంధం సదా బాబాతోనే ఉంటుంది. సంకల్పం చేయగానే మిలనం అయిపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (2-9-75)** అంతిమ పరిక్ష ఒక్క సెకండు ఉంటుంది మరియు ఒకే ప్రశ్న నష్టోమోహ. ఈ పరీక్షలో విజయం పొందిన వారే అష్ట రత్నాలలోకి వస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** ప్రతీ సంకల్పం కూడా విశ్వకళ్యాణార్థం, సేవార్థం ఉంటుంది. ప్రతీ మాటలో నమ్రత, నిర్మాణత, మహానత ఉంటాయి. స్మృతి స్వరూపం ఒకవైపు, బేహద్ యజమాని స్థితి రెండవవైపు ఉంటాయి.

సర్వులపట్ల సత్కారిగా ప్రతీ ఆత్మ పట్ల బాప్ సమాన స్థితిలో దాతగా, వరదాతగా ఉంటారు. శత్రువుని కూడా ఏదొక జన్మ యొక్క కర్మలఖాతా పూర్తిచేసేటందుకు నిమిత్త ఆత్మ అని అనుకుంటారు. తనను శ్రేష్టస్థితి నుంచి క్రిందకి దింపేసే ఆత్మలపట్ల కూడా దాతగా, వరదాతగా ఉంటారు. నిందను కూడా స్తుతిలోకి మార్చుకునేవారు, గ్లానిని కూడా మహిమలోకి మార్చుకునేవారు, అపకారికి కూడా ఉపకారం చేసేవారు, అవమానాన్ని స్వఅభిమానంలోకి పరివర్తన చేసుకునేవారు, మాయా విఘ్నాలను కూడా శివబాబాపై సంలగ్నత పెంచడానికి (స్మృతి) సాధనంగా భావించి పరివర్తన చేసుకునేవారే అష్ట రత్నాలు. ద్వాపరయుగం నుండి శివబాబాను నిందించినాగాని దయాహృదయులై జ్ఞానాన్ని ఇస్తున్నారు కదా అదేవిధంగా బాబా సమానస్థితిలో విజయీగా అయినవారే అష్టరత్నాలు అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(23-10-75)** నాలుగు సబ్జక్టుల యొక్క (జ్ఞానం, యోగం, ధారణ, సేవ) నాలుగు రేఖలు ఎవరిలో స్పష్టంగా ఉంటాయో వారే ఫస్ట్‌క్లాస్‌లోకి అంటే మొదటి తరగతిలోకి వస్తారు. పాస్ విత్ ఆనర్ అయ్యేవారిలో ఈ నాలుగు రేఖలు ఒకేవిధంగా స్పష్టంగా మెరుస్తాయి వారే అష్టరత్నాలు. తర్వాత **108** మాలలోకి వచ్చేవారిలో **4** రేఖలు కనిపిస్తాయి కానీ సమానంగా స్పష్టంగా ఉండవు. ఒకటి తక్కువ ఎక్కువ ఉంటాయి అనగా వీరు రెండవ తరగతి వారు మరియు **108** మాలలోకి వచ్చేవారు **4** సబ్జక్టులలో మూడింటిలో **50%** మార్కులు ఒక సబ్జక్టులో **25%** మార్కులు వస్తాయి. ఒకే సమయంలో అష్టశక్తులూ ప్రత్యక్షంలోకి తీసుకువచ్చేవారే అష్టరత్నాలు.

## ఆజ్ఞాకారి - నమ్మకదారి

**శివపరమాత్మ మహావాక్యం:-** **(25-12-69)** మనస్సుని బాబా యొక్క తాకట్టు వస్తువుగా భావించినవారే నమ్మకదారి. నాది అనేది కలపకూడదు. ఇతర ఆత్మలను కూడా అదేవిధంగా భావించాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(11-9-71)** సంపూర్ణ నమ్మకధారి యొక్క ముఖ్యగుణం - వారు తమ ప్రాణంపోయినా ప్రతి వస్తువుని సంభాళిస్తారు. ఎప్పుడైతే అలౌకిక జన్మ తీసుకున్నారో అప్పటినుండి మనసు, సమయం, కర్మ ఈశ్వరీయ సేవకోసం మాత్రమే ఉపయోగిస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(26-5-74)** బాబా ఆత్మిక పిల్లలపై పెట్టుకున్న ఆశలను పూర్తిచెయ్యటమే నమ్మకధారి యొక్క లక్షణం. అందుకే ఈ జన్మకూడా ప్రత్యేకించి పిల్లలకు లభించింది.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(14-1-88)** ఆజ్ఞాకారి విశేషంగా బాబా యొక్క ఆశీర్వాదాలు అనుభవం చేసుకుంటారు. ప్రతి కర్మ సంతుష్టంగా ఫలదాయకంగా ఉంటుంది. కారణం అమృతవేళ నుంచి నిదురించే వరకు ఆజ్ఞ ప్రమాణంగా నడుస్తారు. ఎప్పుడూ మనసు ద్వారా దుఃఖం అనుభవం అవ్వదు ఎందుకంటే కర్మబంధనల బరువు ఉండదు. వర్తమాన సమయ ప్రమాణంగా కొద్దిమంది శ్రేష్ట ఆజ్ఞాకారి పిల్లల ద్వారా అప్పుడప్పుడు కొందరు ఆత్మలు తమకితాము అసంతుష్టతను అనుభవం చేసుకుంటారు. కారణం **1.** వారి బుద్ధి ప్రమాణంగా (శ్రీమతానికి విరుద్ధంగా) పెద్దవారుగా కావాలనుకుంటున్నారు కానీ ఆజ్ఞాకారి ఆత్మల ద్వారా వారి కోరిక పూర్తి అవ్వని కారణంగా అసంతుష్టత అనుభవమౌతుంది. ఆజ్ఞాకారి ఆత్మల నుండి సహయోగం వారికి లభించదు. **2.** కొందరు వెనుకటి స్వభావ సంస్కారాలు కర్మలఖాతా కారణంగా ఆజ్ఞాకారి పిల్లల శ్రేష్టకర్మ కూడా వారికి సంతుష్టత ఇవ్వలేదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(26-1-95)** స్వప్నంలో అయినా ఇతరుల స్మృతి వస్తే నమ్మకధారి అని అనరు. బ్రహ్మాబాబాని చూడాలి. సంకల్పం కూడా ఇతరులవైపు ఉండకూడదు అన్నీ ఒకే బాబాయే. వారినే నమ్మకధారి

అంటారు. ఒకవేళ ఏదైనా పదార్థం లేదా సాధనాల ఆకర్షణ ఉంటే సాధన ఖండితం అయిపోతుంది. విధేయత ఖండితం అయిపోతుంది. ఖండితం అయినది ఎప్పుడూ పూజకు యోగ్యం కాదు. అందువలన పరిశీలించుకోండి. సంకల్పంలో కూడా ఏ ఆకర్షణ అవిధేయునిగా తయారు చేయటం లేదు కదా! ఒకవేళ కొంచెంగానైనా ఎవరిపట్ల అయినా విశేష తగుల్పాటు ఉంటే కొంచెం అయినా వ్యక్తిగత తగుల్పాటు ఉంటే, ఏదైనా గుణం గురించి కానీ, మంచి సంస్కారం గురించి కానీ ఎక్కువగా ప్రభావితం అయితే వారిని నమ్మకధారి అని అనరు. అందరి విశేషత, బేహద్ విశేషతపై ఆకర్షితం అవ్వటం అనేది వేరే విషయం కానీ ఎవరైనా విశేషవ్యక్తి లేదా వైభవానికి ఆకర్షితం అయితే నమ్మకధారి జాబితాలోకి రారు. అందువలన పరిశీలించుకోండి. ఖండితమూర్తిని కాదు కదా? పూజ్యులే కదా? ఎక్కడైనా ఎక్కువ మోహం, తగుల్పాటు లేదు కదా? సంకల్పమాత్రంగా కూడా తగుల్పాటు ఉండకూడదు. వాచా, కర్మణా విషయం వదిలేయండి కానీ సంకల్పమాత్రంగా కూడా ఉంటే ఖండిత జాబితాలోకి వస్తారు. పరిశీలించుకోవటం వస్తుందా కదా? మంచిది.

**శివపరమాత్మ మహావాక్యం:-** సాధనాలను స్వయం కోసం స్వీకరించటం వేరు, సేవకోసం ఉండటం వేరు, స్వయం కోసం స్వీకరించటం మరియు సేవకోసం కార్యంలో ఉపయోగించటంలో ఉన్న తేడా తెలుసు కదా?

## సమర్పణ

**శివపరమాత్మ మహావాక్యం:- (25-1-69)** దేహ సంబంధాలు, మనసు యొక్క సంకల్పాలలో కూడా ఆత్మస్థితి రావాలి. దేహాభిమానం పూర్తిగా తొలగిపోవాలి. దానినే సర్వ సమర్పణమయ జీవితం అని అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (17-4-69)** ఇతరుల అవగుణాల్ని చూడటం కూడా త్యాగం చెయ్యాలి. దీని కొరకు సరళత, సహనశీలత వుంటే ఇతరుల అవగుణాలు ఆత్మను ఆకర్షించవు.

**శివపరమాత్మ మహావాక్యం:- (28-11-69)** మనసుతో సమర్పణ అయితే నెంబరు ముందు ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-1-70)** సంపూర్ణ సమర్పణ కానంతవరకు ఆత్మలో శక్తి రాదు. ఆలోచించి ఆలోచించి అర్పణ అయితే దానికి ఫలం లభించదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (3-1-70)** ఎంతగా మిమ్మల్ని మీరు బాబాకి అర్పణ చేసుకుంటారో అంతగా బాబా నుండి వరదానం ప్రాప్తిస్తుంది. వరదానం అయితే అందరికీ లభిస్తుంది కానీ ఎవరు ఎంతగా స్వయాన్ని అర్పణ చేసుకుంటారో అంతగా వరదానానికి పాత్రులు అవుతారు. ఈ త్యాగానికి కూడా చాలా భాగ్యం తయారవుతుంది, కానీ త్యాగం గురించి మనస్సులో కూడా సంకల్పం ఉత్పన్నం కాకూడదు. దానినే మహాబలి అని అంటారు. దాని ద్వారానే మహాన్ బలం ప్రాప్తిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (11-6-70)** నేను చేశాను, నాకు ఇది తెలుసు, నేను ఇది చేయగలను ఇలా నేను - నాది అనే అభిమానాన్ని త్యాగం చేయాలి. నేను అనే దానికి బదులు బాబా అని రావాలి, నాకు ఇది తెలుసు అని కాదు, బాబా ద్వారా నేను ఇది తెలుసుకున్నాను అని అనాలి. జ్ఞానంలోకి వచ్చిన తర్వాత ఏదైతే స్వ అభిమానం వస్తుందో దానిని కూడా త్యాగం చేయాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-6-70)** ఏ కర్తవ్యం అయితే చేస్తున్నారో దానికి ఏదైతే ఫలితం వచ్చిందో దానిని బాబాకి అర్పణ చేసేస్తే ఇక ఏ ఇతర సంకల్పాలు రావు.

**శివపరమాత్మ మహావాక్యం:- (29-6-70)** సమర్పణ యొక్క విశాల రూపం ఏమిటి? దీనిలో నాలుగు విషయాలు ఉన్నాయి. 1. ప్రతి సంకల్పం 2. ప్రతి సెకను 3. కర్మ 4. సంబంధం మరియు ధనం వీటన్నింటినీ సమర్పణ చేయాలి. సర్వ సంబంధాలను కూడా సమర్పణ చేయాలి. వినాశీ ధనం యొక్క సమర్పణ గొప్ప విషయం కాదు. అవినాశి ధనం అనగా సుఖం, శాంతి, పవిత్రత, ప్రేమ, ఆనందాలు జన్మ సిద్ధ అధికార రూపంలో ఏవైతే

లభించాయో వాటిని ఆత్మల సేవలో అర్పణ చేయాలి. ఇలా విశాల రూపంతో సమర్పణను ధారణ చేసిన వారే సంపూర్ణమూర్తి మరియు సఫలతామూర్తిగా కాగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (4-10-75)** సర్వ సమర్పణ అనగా సంకల్పం, శ్వాస, మాట, కర్మ, సంబంధం, సర్వ వ్యక్తి వైభవాలు, సంస్కారం, స్వభావం, వృత్తి, దృష్టి మరియు స్మృతి అన్నింటినీ అర్పణ చేయాలి. చేశారా? దానినే సమర్పణ అని అంటారు. సర్వస్వత్యాగి అనగా సంబంధ సంపర్కాలు, భావ స్వభావాలు, స్వభావ సంస్కారాలు మరియు గత **63** జన్మల నుండి మిగిలిపోయిన కర్మల ఖాతా యొక్క అంశాన్ని కూడా వంశ సహితంగా త్యాగం చేయాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-(9-4-73)** కష్ట విషయాన్ని సహజంగా చేయటాన్నే త్యాగం అని అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-(20-3-87)** ప్రవృత్తిలో ఉన్నా, సేవాకేంద్రంలో ఉన్నా ఎవరైతే మనస్సుతో " నా బాబా " అని అంటారో వారిని బాబా తనవారిగా చేసుకుంటారు. ఇక్కడ మనస్సు యొక్క వ్యాపారం, నోటి యొక్క స్థూల వ్యాపారం కాదు. సమర్పణ అంటే శ్రీమతం యొక్క ఆధీనంలో ఉండటం.

**శివపరమాత్మ మహావాక్యం:-(2-3-92)** దేహాభిమానం అంశమాత్రం కూడా లేకుండా సమర్పణ చేయాలి. దీనినే శివబాబాపై బలి అవ్వటం అంటారు. బలి అవ్వటం అంటే మహాబలవాన్‌గా అవ్వటం. కొందరు అభిమానంలోకి వస్తున్నారు, కొందరు నిరాశలోకి వస్తున్నారు. ఈ రెండూ కూడా మహాబలవాన్‌గా అవ్వనివ్వవు. ఎక్కడ అభిమానం ఉంటుందో అక్కడ అవమానం కూడా ఎక్కువ ఉంటుంది.

## సంకల్పశక్తి

**శివపరమాత్మ మహావాక్యం:- (23-1-70)** వ్యర్థ సంకల్పాలు నడుస్తున్న కారణంగా వాస్తవంలో బాప్‌దాదా ద్వారా లభించిన ప్రేరణ లేదా శుద్ధ జవాబులో వ్యర్థ సంకల్పాలు కలిసిపోతున్నాయి. ఎవరికైతే వ్యర్థ సంకల్పాలు నడవవో వారు తమ అవ్యక్తస్థితిని ఎక్కువ పెంచుకోగలరు. శుద్ధ సంకల్పాలు నడవాలి కానీ వాటిని కూడా అదుపులో పెట్టుకునే శక్తి ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-1-70)** ఈ సంగమయుగి సమయం మరియు సంకల్పం వ్యర్థం కాకూడదు. సంకల్పం శక్తిశాలిగా ఉంటే మీ సంకల్పం ఆధారంగా మీ కొరకు సత్యయుగి సృష్టి తీసుకువస్తుంది. బలహీనంగా ఉంటే మీ కొరకు త్రేతాయుగి సృష్టి వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (7-6-70)** ప్రతి ఒక్కరి సంకల్పాలను గ్రహించగల అభ్యాసం వుంటే వ్యర్థ సంకల్పాలు నడవవు. సహజంగానే ఒకే సంకల్పంలో, ఏకీరస స్థితిలో ఒక్క సెకండులో స్థితులవ్వగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-6-70)** ఒక్క సంకల్పం అయినా వ్యర్థంగా వెళ్తే ప్రాప్తి కూడా తగ్గిపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (1-2-71)** ఒకరికొకరి స్వభావాల్లో సమానత ఉంటే వారి భావాన్ని సహజంగా అర్థం చేసుకోగలరు. అదేవిధంగా బాబా సమానతకి సమీపంగా వెళ్ళటం ద్వారా నోటి ద్వారా మాటని ఎలా గ్రహించగలుగుతున్నారో అలా మనస్సు యొక్క భావాలను గ్రహించగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (1-3-71)** సంకల్ప సిద్ధి కొరకు ముఖ్య పురుషార్ధం ఏమిటంటే వ్యర్థ సంకల్పాలను రచించకుండా సమర్ధ సంకల్పాలనే రచించండి. సంకల్పం రచన ఎంత తక్కువగా ఉంటే అంత సంకల్పానికి శక్తి ఉంటుంది. వర్తమాన సమయంలో వ్యర్థ రచన రచించి దాని పాలన విషయంలో చాలా సమయం వ్యర్థం చేస్తున్నారు. దాని కారణంగా సంకల్ప సిద్ధి మరియు కర్మలో సఫలత తక్కువగా ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-(15-4-71)** మాస్టర్ త్రికాలదర్శి అయ్యి సంకల్పాన్ని కర్మలోకి తీసుకువచ్చినపుడు ఆ కర్మ వ్యర్థకర్మగా కానీ, వికర్మగా కానీ అవ్వదు. దీనినే సంపూర్ణస్థితి అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-1-71)** మనస్సు యొక్క రహస్యం తెలుసుకోవటానికి అంతర్ముఖీ స్థితి కావాలి. ఎంత ఇతరుల మనస్సు యొక్క రహస్యం తెలుసుకుంటే అంతగా అందరినీ రాజీ చేసుకోగలరు. అప్పుడే విజయీ, సరళచిత్త్‌గా అవుతారు. సరళచిత్త్ అనగా ఏ విషయం వినినా, చూసినా అది సారయుక్తంగా ఉంటుంది

మరియు వారు సారాన్నే తీస్తారు. ఏ కర్మ చేసినా దానిలో కూడా సారం నిండి ఉంటుంది. వీటి ఆధారంగా ఆల్‌రౌండర్‌గా ఉంటారు. వారికి ధైర్యం హెచ్చుగా ఉండటం వలన ఎప్పుడో చేసేది ఇప్పుడే చేస్తారు. దీని ఆధారంగా ప్రపంచానికి ఉదాహరణ అవుతారు. అన్ని విషయాలలో ఉదాహరణ అవ్వటం వలన పాస్‌విత్‌ఆనర్ (అష్టరత్నాలు) అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(8-6-71)** సంకల్పశక్తి కర్తవ్యాన్ని పూర్తిచేస్తుంది. దీని ద్వారా ఎవరికైనా కార్యం యొక్క ప్రేరణ ఇవ్వవచ్చు. ఒకచోట ఉండి అనేకమందిని ఆహ్వానం చెయ్యవచ్చు. సంకల్పం కూడా అష్టశక్తులలో ఒక ముఖ్యశక్తి. సంకల్పం కూడా శ్రీమతానుసారంగా ఉంటేనే శక్తి వస్తుంది. వ్యర్థసంకల్పం శ్రీమతం కాదు. అందుకే అంతిమంలో శక్తికి ఎక్కువ మహిమ ఉంటుంది. సాకారంలో అంతిమకర్తవ్యం యొక్క సమాప్తి కూడా ఈ సంకల్పశక్తి ద్వారానే జరుగుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(29-6-71)** మనసు యొక్క సంకల్పాలు నడిపించటంలో కూడా సహనశక్తి చాలా అవసరం. దీనినే కంట్రోలింగ్ పవర్ అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(4-3-71)** సంకల్పంలో శ్రేష్ఠత లేకపోతే క్రొత్త సృష్టిలో పదవి కూడా సాధారణంగానే ఉంటుంది. మీ పరివర్తన ద్వారా ఆత్మలను మీవైపు లేక బాబా వైపు ఆకర్షితం చెయ్యండి. మీ దేహం వైపు కాదు.

**శివపరమాత్మ మహావాక్యం:-(20-5-72)** సంకల్పంలో కూడా పొరపాట్లు జరగకూడదు. దీనికి కూడా కఠినమైన కర్మలఖాతా తయారవుతుంది. అందుకే సంకల్పమే సంపద అని కూడా అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-(23-1-77)** బుద్ధికి భోజనం సంకల్పాలు. కాబట్టి ఏ సమయంలో ఏ సంకల్పం చెయ్యాలో అదే చెయ్యండి.

**శివపరమాత్మ మహావాక్యం:-(26-5-77)** వ్యర్థ సంకల్పాలకి మూలకారణం తగుల్పాటు. ఇది **2** రకాలు, **1.** స్థూలం **2.** సూక్ష్మం.

**శివపరమాత్మ మహావాక్యం:-(2-5-83)** మాస్టర్ రచయిత స్థితి అనే సహజ ఆసనంపై స్థితి అయిన శక్తిశాలి ఆత్మ ముందు మొత్తం రచన అంతా దాసి రూపంలో సహయోగి అయిపోతుంది. మాస్టర్ రచయితలు ఒక్క సెకనులో తమ శుద్ధ సంకల్ప రూపి ఆజ్ఞ ద్వారా ఏ వాయుమండలాన్ని తయారుచేయాలంటే దానిని తయారు చేయగలరు. ఎటువంటి తరంగాలను వ్యాపింపచేయాలంటే వాటిని వ్యాపింపచేయగలరు. ఏ శక్తిని ఆహ్వానిస్తే ఆ శక్తి సహయోగి అయిపోయి ఏ ఆత్మకి ఏ అప్రాప్తి ఉంటుందో దానిని తెలుసుకుని సర్వ ప్రాప్తుల యొక్క మాస్టర్ దాత అయ్యి ఆ ఆత్మలకి ఇవ్వగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:-(17-12-84)** సమర్థ సంకల్పాలు, బాబా యొక్క కలయికని అనుభవం చేయిస్తాయి. మాయని ఓడిస్తాయి. సఫలతాస్వరూప సేవాధారిగా చేస్తాయి. వసంత ఋతువు సమానంగా స్వస్థితిని పచ్చగా ఉంచుతాయి. ఆత్మిక శక్తిని జమ చేస్తాయి. సదా శ్రేష్ఠ గౌరవం యొక్క స్మృతి స్వరూపంగా ఉంచుతాయి. బాప్‌దాదా సమర్థ సంకల్పాల యొక్క ఖజానాను ఇచ్చారు. అది జ్ఞానమురళి. మురళీ యొక్క ఒక్కొక్క మహావాక్యాన్ని మననం చేస్తూ ఉండండి అప్పుడు సమర్థ బుద్ధిలోకి వ్యర్థం రాలేదు. వ్యర్థ సంకల్పాలు ఆత్మిక శక్తి మరియు సమయం వ్యర్థమవ్వడానికి నిమిత్తమవుతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-(28-1-85)** మనసాసేవను తీవ్రవేగంతో చేయండి అప్పుడే **9** లక్షల ఆత్మలు తయారవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(22-2-90)** ఆత్మల యొక్క ఒకొక్క శుభ సంకల్పం ద్వారానే వాయుమండలం యొక్క సృష్టి రచించబడుతుంది. ఈ శుభ సంకల్పం, శుభభావన నలువైపుల ఉన్న వాతావరణాన్ని అంటే సృష్టిని మార్చేస్తుంది. అందువలన వచ్చే ఆత్మలు కూడా మంచి మంచి అనుభవాలు చేసుకుంటారు. ఇది అతీతం మరియు అతి ప్రియమైన అతి చిన్న సంసారంలా అనుభవం చేసుకుంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-(14-12-78)** వ్యర్థ సంకల్పాల యొక్క తుపాను స్వయమే రచించుకుంటున్నారు మరియు ఆ తుఫానులో స్వయమే కదిలిపోతున్నారు. అనేక ప్రాప్తుల ఆధారంగా నిశ్చయం యొక్క పునాది కదిలిపోతుంది. వినాశనం అవుతుందో, అవ్వదో? భగవంతుడు చెప్పింది నిజమో, కాదో? ప్రపంచం వారికి

నిశ్చయంతో చెప్దామా, వద్దా? గుప్తంగా ఉంచుదామా, ప్రత్యక్షం చేద్దామా? ఇంకా ధనం సంపాదించుకుందామా లేక సేవలో ఉపయోగించుదామా? కుటుంబాన్ని సంభాళిద్దామా లేక సేవలో ఉండిపోదామా? ఆఖరికి ఏమౌతుందో? బాబా అయితే నిరాకారుడు మరియు ఆకారి అయిపోయారు. సాకారంలో ఎదుర్కోవలసింది మేము.... ఇలా వ్యర్ధ సంకల్పాల యొక్క తుఫాను స్వయమే రచించుకుంటున్నారు. స్వయమే అలజడి అయిపోవుచున్నారు. నిశ్చయం అనే పునాదిని కదిపేసుకుంటున్నారు. ఈ వ్యర్ధ సంకల్పాల యొక్క తుఫాను తీవ్ర పురుషార్ధం నుండి పురుషార్ధంలోకి తీసుకువచ్చేస్తుంది. ఇటువంటి తుఫానులోకి రాకండి. ఇటువంటి పిల్లలతో శివబాబా అడుగుతున్నారు మీరు నిమిత్తమాత్రులా లేక గృహస్థీలా? మీరు నిమిత్తం అయితే బాధ్యత ఎవరిది? మీదా లేక బాబాదా? బాధ్యత బాబాదే అయితే... అవుతుందా? అవ్వదా? ఏమి అవుతుంది? ఇది కూడా బాబాదే బాధ్యతా లేక మీదా? నిశ్చయబుద్ధికి మొదటి గుర్తు ఏమిటి? నిశ్చయబుద్ధి అంటే సదా నిశ్చింత. బాబా మీ చింతలన్నీ తనపై ఉంచుకుంటే ఇక మీకు చింత ఎందుకు? బ్రాహ్మణజీవితం ఉన్నతకళ యొక్క జీవితం, సర్వఖజానాలతో సంపన్నజీవితం, సర్వ అనుభూతులతో సంపన్నజీవితం ఇటువంటి జీవితం ఇష్టం అనిపించడం లేదా? త్వరగా అయిపోవాలి అని అనుకుంటున్నారా? ఏదైనా కష్టం ఉందా? భక్తిమార్గంలో కూడా పిలిచారు కదా! ఈ అతీంద్రియ సుఖం యొక్క జీవితం ఒకటికి నాలుగురెట్లు అవ్వాలి అని కానీ ఇప్పుడు అలసిపోయారు. ఇలాంటి సంకల్పాలు చేసేవారు అంటే బాబాకి నవ్వు వస్తుంది. ఇటువంటి సంకల్పాలు చేస్తున్నారు. అసలు మీకు అప్రాప్తి (లోటు) ఏమిటి? కళ్యాణకారి బాబా మరియు కళ్యాణకారి జీవితం. బాబా ఏదైతే చెప్తున్నారో దానిలో కళ్యాణమే నిండి ఉంటుంది, ఎందుకు చెప్పారు? ఎలా చెప్పారు? ఇలాంటి సంకల్పాలతో నిశ్చయం యొక్క పునాదిని ఎందుకు కదుపుకుంటున్నారు? ఇలాంటి చిన్న చిన్న తుఫానులలో పునాది కదిలిపోతే మహావినాశనం యొక్క మహాతుఫానులలో ఎలా ఉండగలరు? ఇప్పుడు అయితే కేవలం మీ వ్యర్ధ సంకల్పాల యొక్క తుఫానులు ఉన్నాయి. కానీ మహావినాశనంలో అనేక రకాలుగా నాలుగువైపులా తుఫాన్లు ఉంటాయి. అప్పుడు ఏం చేస్తారు? ఇంత చిన్న విషయంలో ఎందుకు అలజడి అవుతున్నారు. ఇప్పుడు అయితే ఇంకా సమయం లభించింది, బాబా సహాయం లభించింది, అనేక రకాల ఖజానాలు లభించాయి. అన్నీ లభించి కూడా ఇది సమాప్తి అయిపోవాలి అని ఎందుకు అనుకుంటున్నారు? సుఖం యొక్క రోజులు రానున్నవి, ధైర్యం వహించండి. ఎప్పుడు మరియు ఎందుకు అనే అధైర్యంలోకి వెళ్ళవద్దు. మీ వ్యర్ధ సంకల్పాల యొక్క తుఫానుని సమాప్తి చేసుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-12-79)** ఎలాగైతే ద్వాపరయుగం నుండి పరోక్షంగా దాన పుణ్యాలు చేసిన అల్పకాలిక రాజులు గురించి చూశారు లేదా విని ఉంటారు. వారిలో రాజ్యశక్తి పూర్తిగా ఉండేది. ఏ ఆజ్ఞ చేస్తే దానిని ఎవరూ మార్చలేరు. ఎవరిని ఏవిధంగా చేయాలంటే ఆవిధంగా చేసేవారు. ధనవంతంగా చేయాలన్నా, ఉరి తీయాలన్నా రెండింటి అధికారాలు ఉండేది. ఇది పరోక్షంగా చేసిన దాన పుణ్యాల యొక్క శక్తి. దానిని ద్వాపరయుగం యొక్క ఆదిలో యదార్ధంగా ఉపయోగించేవారు. తర్వాత నెమ్మది నెమ్మదిగా ఆ రాజ్యశక్తి అయదార్ధరూపంలోకి వచ్చేసింది. ఇక అంతిమంలో పూర్తిగా సమాప్తి అయిపోయింది. కానీ రాజ్యశక్తిలో కూడా తమ ప్రజలను లేదా పరివారాన్ని అల్పకాలికంగా సుఖ శాంతివంతులుగా తయారు చేసే శక్తి ఉంది. అలాగే పుణ్యాత్ములు లేదా మహాదానీలకు కూడా స్వయంగా బాబా ద్వారా ప్రకృతిజీత్, మాయాజీత్ అనే బిరుదులు లభించాయి. అంటే మీరు సర్వశక్తివంతులు కదా! మీ శక్తుల ఆధారంగా, పుణ్యం ఆధారంగా, శుద్ధ సంకల్పాల ఆధారంగా ఏ ఆత్మని ఎలా కావాలంటే అలా తయారుచేయగలరు. మీ సంకల్పంలో ఎంత శక్తి ఉంది అంటే ఒక్క సెకనులో బాబాతో సంబంధాన్ని జోడించి వారిని ధనవంతులుగా చేయగలరు. వారు ఆజ్ఞ చేస్తారు, మీరు సంకల్పం చేస్తారు. వారు తమ ఆజ్ఞానుసారం ఏది కావాలంటే అది చేస్తారు. అలాగే మీరు ఒక్క సంకల్పం ఆధారంగా ఆత్మలని ఎంత ఉన్నతంగా చేయాలంటే అంతగా చేయగలరు. ఎందుకంటే మీకు స్వయంగా పరమాత్మ అధికారం లభించింది. అంత శ్రేష్ఠ ఆత్మలే కదా? కానీ ఇప్పుడు ప్రత్యక్షంగా ఎందుకు అవ్వటం లేదు? అధికారం ఉంది, సర్వశక్తులూ ఉన్నాయి కానీ వాటిని ఎందుకు ఉపయోగించ లేకపోవుచున్నారు? కారణం ఏమిటి? ఈ శ్రేష్ఠ సేవ ఇప్పటివరకు ఎందుకు మొదలుపెట్టలేదు?

**శివపరమాత్మ మహావాక్యం:-(14-4-94)** బలహీన సంకల్పాలను ఉత్పన్నం చేయకండి. వాటి పాలనలో

చాలా సమయం వ్యర్ధం అయిపోతుంది. ఇవి చాలా త్వరగా ఉత్పన్నం అవుతాయి. ఒక్క సెకనులో 100 వచ్చేస్తాయి. అప్పుడు వాటిని పాలన చేయడానికి ఎంత సమయం పడుతుంది, తొలగించుకోవడంలో కూడా చాలా సమయం అవుతుంది. బాబా యొక్క వరదానాల నుండి, ఆశీర్వాదాల నుండి వంచితం అయిపోతారు. సర్వుల ఆశీర్వాదాల నుండి కూడా వంచితం అయిపోతారు. మనం శుద్ధ సంకల్పాలు అనే బంధనలో బంధింపబడాలి. ఎవరైనా బలహీన ఆత్మ వస్తే ఆ శుద్ధ సంకల్పాలు ఛత్రచ్ఛాయగా పనిచేయాలి. వారి రక్షణకు సాధనం అవ్వాలి, కోటగా అవ్వాలి. శుద్ధసంకల్పాల యొక్క శక్తిని ఇప్పుడు కొంచెంగానే గ్రహించారు. ఒక శుద్ధ సంకల్ప లేదా శ్రేష్టశక్తిశాలి సంకల్పం ఏమి అద్భుతం చేస్తుందో అనుభూతి చేసి చూడండి. మొదట అభ్యాసంలో యుద్ధం జరుగుతుంది. వ్యర్ధ సంకల్పాలు, శుద్ధ సంకల్పాలను త్రెంచేస్తాయి. కౌరవులు, పాండవుల బాణాలు చూపిస్తారు కదా! ఒక బాణాన్ని మరొక బాణం మధ్యలోనే సమాప్తి చేసే ప్రయత్నం చేస్తుంది. అంటే సంకల్పం ద్వారా సంకల్పాన్ని సమాప్తి చేసే ప్రయత్నం చేస్తుంది కానీ ధృడ సంకల్పం గలవారికి తోడు శివబాబా, మీకు సదా విజయీ తిలకం లభించింది. అప్పుడు వ్యర్ధం స్వతహాగానే పోతుంది. వ్యర్ధానికి సమయం ఇస్తున్నారు, వాటిని తొలగించటం లేదు వాటి రంగులో ఉండిపోతున్నారు. సెకనులో లేదా సెకను కంటే తక్కువ సమయంలోనే వాటిని త్రెంచేయాలి. శుద్ధ సంకల్పాల యొక్క వాతావరణం అద్భుతం చేసి చూపిస్తుంది. ఇది ఇలా అవుతూనే ఉంటుంది అని ముందు నుండే అలా ఆలోచించకండి. చాలా చేశాం. చాలా చేస్తున్నాం, చాలా వింటున్నాం, మంచిగా అనిపిస్తుంది కానీ అలా అవ్వటంలేదు అని అనకూడదు. ఈ వ్యర్ధ వాయుమండలం కూడా బలహీనం చేసేస్తుంది. అవ్వాల్సిందే లేదా ఎందుకు అవ్వదు అనే ధృధ సంకల్పం ఉంచుకుని ఎగరండి.

**శివపరమాత్మ మహావాక్యం:-(28-12-79)** తీవ్ర పురుషార్థానికి సహజ సాధనం - ఏకాగ్రత. సంకల్పం సిద్ధి పొందకపోవడానికి కారణం ఏకాగ్రత యొక్క లోపం. ఏకాగ్రత తక్కువ అయిన కారణంగానే అలజడి వస్తుంది. ఎక్కడ ఏకాగ్రత ఉంటుందో అక్కడ స్వతహాగానే ఏకీరసస్థితి ఉంటుంది. ఎక్కడ ఏకాగ్రత ఉంటుందో అక్కడ సంకల్పం, మాట, కర్మలలో వ్యర్ధం ఉండదు, సమర్ధత ఉంటుంది సమర్ధంగా ఉన్న కారణంగా అన్నింటిలోనూ సిద్ధి లభిస్తుంది. ఏకాగ్రత అంటే ఒకే సంకల్పంలో సదా స్థితులవ్వటం. ఈ ఒక్క బీజరూపి సంకల్పంలో మొత్తం వృక్షం యొక్క విస్తారం ఇమిడి ఉంది. ఏకాగ్రతను పెంచుకోండి. అప్పుడు సర్వరకాల అలజడులు సమాప్తి అయిపోతాయి. ఏకాగ్రత ఆధారంగానే ఏ వస్తువు ఎలాంటిదో అలా స్పష్టంగా అనుభవం చేసుకుంటారు. అప్పుడు ప్రశ్నలు ఉండవు. అదేవిధంగా స్వస్వరూపం లేదా బాబా యొక్క స్వరూపం ఏకాగ్రత ద్వారా స్పష్టంగా చూడగలరు. ప్రతీ సంకల్పం, మాట, కర్మ యొక్క ఆది, మధ్య, అంత్యాలు కూడా వర్తమాన సమయం కనిపిస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుంది. సంకల్పరూపీ బీజం శక్తిశాలిగా ఉంటే ఫలదాయకంగా ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** ఈరోజుల్లో ప్రపంచంలో అలజడులతో గొడవలు వస్తున్నాయి. రాజనీతి యొక్క అలజడి, వస్తువుల రేట్లు యొక్క అలజడి, కర్మభోగం యొక్క అలజడి, ధర్మం యొక్క అలజడి... ఇలా అనేక రకాలుగా గొడవలు వస్తున్నాయి. విజ్ఞాన సాధనాలు కూడా మొదట్లో సుఖసాధనాలుగా అనుభవం అయ్యేవి ఈనాడు రోజురోజుకీ ఆ సాధనాలు కూడా అలజడిని అనుభవం చేయిస్తున్నాయి. అలాగే ఇక్కడ కూడా బ్రాహ్మణ ఆత్మలు సంపర్కంలో అలజడితో అలసిపోయారు. అందువలన సహజవిధి - ఏకాగ్రత. దీని కొరకు ఏకాంతవాసిగా అవ్వండి. ఏకాంతవాసులుగా అయితే స్వతహాగానే ఏకాగ్రత వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-(26-3-93)** ఇప్పుడు కొద్ది సమయంలో ఎక్కువ సేవాసఫలత లభించాలి. సఫలత లభించే విధి ఏమిటంటే వాణీతో పాటు మీ స్థితి మరియు స్థానం యొక్క తరంగాలను శక్తిశాలిగా తయారుచేస్కోండి. వాచా ద్వారా చెప్పినది అప్పుడప్పుడు కొంతమంది మర్చిపోతారు. కానీ తరంగాల యొక్క ముద్ర ఎక్కువ సమయం ఉంటుంది. మీ జీవితంలో మీరు అనుభవీలే కదా ఎవరి యొక్క వ్యతిరేక వైబ్రేషన్ అయినా మీ మనస్సులో ఉండిపోతే ఆ వ్యతిరేకత ఎంత సమయం ఉంటుంది? వైబ్రేషన్ లోపల ఉండిపోతుంది కదా! మాటలు అయితే మర్చిపోతారు కానీ వైబ్రేషన్ రూపంలో మనస్సు మరియు బుద్ధిలో ముద్ర పడిపోతుంది మరియు ఎంత సమయం ఆ వైబ్రేషన్‌కి వశం అయి ఆ వ్యక్తితో వ్యవహారంలోకి వస్తారు? అది చెడు అయినా, మంచి అయినా వైబ్రేషన్ కష్టంతో తొలగుతుంది. కానీ ఆత్మిక వైబ్రేషన్ వ్యాపింపచేయడానికి ముందు మీ మనస్సులో, బుద్ధిలో

వ్యర్థ వైబ్రేషన్ సమాప్తి అయితేనే ఆత్మిక వైబ్రేషన్‌ని వ్యాపింపచేయగలరు. ఎవరిపట్ల అయినా కానీ వ్యర్థ వైబ్రేషన్ ఉంటే ఆత్మిక వైబ్రేషన్‌ని వ్యాపింపచేయలేరు. ఆ వ్యర్థ వైబ్రేషన్ ఆత్మిక వైబ్రేషన్ ముందు గోడలా ఉంటుంది. సూర్యుడు ఎంత ప్రకాశంగా ఉన్నా కానీ మేఘాలు వస్తే లేదా గోడ అడ్డు వస్తే సూర్యప్రకాశం కనిపించదు. అదేవిధంగా పక్కాగా ఉండిపోయిన వైబ్రేషన్ గోడ వంటిది, తేలికగా ఉన్న వైబ్రేషన్ తేలికైన మేఘం లేదా నల్లని మేఘం వంటిది. అవి ఆత్మిక వైబ్రేషన్‌ని చేరనివ్వవు. సముద్రంలో వల వేసి అనేక వస్తువులని ఎలా అయితే బయటికి తీస్తారో అలాగే వైబ్రేషన్ ద్వారా ఒకే సమయంలో అనేక ఆత్మలని ఆకర్షితం చేయగలరు. వైబ్రేషన్ వాయుమండలాన్ని తయారుచేస్తుంది. కనుక ఇక ముందు చేసే సేవలో వృత్తి ద్వారా ఆత్మిక వైబ్రేషన్‌తో పాటు సేవ చేయండి. అప్పుడే సేవ తీవ్రం అవుతుంది. వైబ్రేషన్ మరియు వాయుమండలంతో పాటు వాక్కు ద్వారా సేవ చేస్తే ఒకే సమయంలో అనేక ఆత్మల కళ్యాణం చేయగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-3-93)** ఒక్కొక్క సమయంలో విశేషంగా సేవ చేయలేరు. కనుక ఆ సమయంలో మీ ఉన్నతి కోసం విశేష రూపం ద్వారా భట్టీలు పెట్టుకోండి. సంవత్సరమంతా యోగం చేయలేరు, సంవత్సరమంతా సేవ చేయలేరు రెండూ వెనువెంట జరిగే లక్ష్యం పెట్టుకోండి. ఎలా ఉన్నా కానీ ఒకవేళ వ్యర్థ వైబ్రేషన్ మార్చి మంచి వైబ్రేషన్‌లోకి తీసుకుని వస్తే ఆ ఆత్మ కూడా వ్యర్థం నుంచి మంచిలోకి రావల్సిందే. ఎందుకంటే ఎప్పటి వరకూ ఈ వ్యర్థ వైబ్రేషన్ మనస్సులో ఉంటుందో అంతవరకు తీవ్రంగా సేవ జరుగదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (15-04-81)** సంకల్పశక్తి ద్వారా ఏ ఆత్మకైనా సేవ చేయవచ్చు. సంకల్పం అనే బటన్ నొక్కగానే అక్కడికి సందేశం చేరుకోవాలి. ఏవిధంగానైతే అంత:వాహక శరీరం ద్వారా సహయోగం చేస్తున్నారో అదేవిధంగా సంకల్పశక్తి ద్వారా అనేక ఆత్మల సమస్యలను పరిష్కరించగలరు. మీయొక్క శ్రేష్ఠ సంకల్పం ఆధారంగా వారి యొక్క వ్యర్థ లేదా బలహీన సంకల్పాలను పరివర్తన చేయగలుగుతున్నారా! ఈ విశేషమైన సేవ సమయం అనుసరించి పెరుగుతూ ఉంటుంది. సమస్యలు ఏవిధంగా వస్తాయంటే స్థూలసాధనాలు కూడా సమాప్తి అయిపోతాయి. అప్పుడేమి చేయాల్సి ఉంటుంది? స్వయం యొక్క సంకల్పాలను ఎంత శక్తిశాలీగా చేసుకోవాలంటే వాటి యొక్క ప్రభావం చాలాదూరం వరకు చేరుకోవాలి. మీరు ఇక్కడ సంకల్పం చేయగానే అక్కడ వారికి ఫలం లభించాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (04-10-81)** అమెరికాలో ఉన్న ఆత్మ అయినా గాని, మీ దివ్యదృష్టి (దివ్యదృష్టి అనేది ట్రాన్స్ కాదు, ఆత్మీయతతో నిండిన దివ్యదృష్టి) ద్వారా స్వతహాగా ఆ ఆత్మలకు ఆత్మ మరియు ఆత్మల యొక్క తండ్రి (పరమాత్మ) కూడా కనిపిస్తారు. ఆత్మను చూడాలి అని శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. పురుషార్థం చేయవలసిన అవసరం ఉండదు. కానీ నేను ఆత్మను, అందరూ ఆత్మలు అని అనుభవం అయిపోతుంది. సెకనులో ఈ దర్పణం ద్వారా ఆత్మిక స్వరూపం యొక్క అనుభవం అయిన కారణంగా బాబావైపు ఆకర్షితమై ఓహో ప్రభూ! అనే పాట పాడుతుంది. దేహాభిమానం సహజంగా అర్పణం అయిపోతుంది. ఓహో మీ భాగ్యం.....! ఓహో నా భాగ్యం......! ఇలా భాగ్యం యొక్క అనుభూతి అయిన కారణంగా దేహం మరియు దేహసంబంధీకుల స్మృతిని త్యాగం చేసేస్తుంది. ఎందుకంటే బాగ్యం ముందు త్యాగం చేయటం చాలా సహజం. మీరందరూ కూడా ఈ సహజ త్యాగం మరియు భాగ్యాన్ని తీసుకోవాలనుకుంటున్నారా? లేక ఇచ్చేవారిగా అవ్వాలి అనుకుంటున్నారా? ఇన్ని సం॥లు శ్రమ చేసేకంటే అంతిమ సమయంలో సహజ త్యాగం మరియు భాగ్యం తీసుకునేవారిగా అవుదాము అని అలోచించడం లేదు కదా! ఇది ఇష్టమా? అంతిమంలో సహజంగా తప్పకుండా అనుభవం చేసుకుంటారు. కానీ ఎంత సమయం చేసుకుంటారు? ఎంత కొద్ది సమయం గ్రహిస్తారో అంత కొద్ది సమయానికే ప్రాప్తి వస్తుంది. మీరందరు చాలా సమయం యొక్క సహయోగులు. కనుక చాలా సమయం యొక్క రాజ్యాధికారి అవుతారు. అంతిమంలో వచ్చే బలహీన ఆత్మలపట్ల మహాదాని, వరదానియై అనుభవం యొక్క దానం మరియు పుణ్యం చేయండి. ఈవిధంగా ఒక్క సెకను యొక్క శక్తిశాలిస్థితి ద్వారా చేసిన పుణ్యమే అర్ధకల్పం పూజ్యనీయంగా మరియు మహిమాయోగ్యంగా చేస్తుంది. ఎందుకంటే అంతిమంలో సంపూర్ణ ఆత్మలైన మీ ద్వారా పొందిన ప్రాప్తి యొక్క

అనుభవం మరియు సంపూర్ణ స్వరూపం యొక్క ప్రత్యక్షత యొక్క సంపన్న స్వరూపం అనుభవం చేసుకుని ఆ అంతిమ అనుభవాన్నే అంతిమ సంస్కారంగా తీసుకువెళ్ళి అర్ధకల్పం తమ ఇంటిలో (పరంధామం) విశ్రాంతి తీసుకుంటారు. కొంతమంది ప్రజలుగా, కొంతమంది భక్తులుగా అవుతారు. ఈ అంతిమ సమయం యొక్క స్థితి ఆధారంగా ద్వాపరయుగంలో భక్తి సమయంలో అంటే శ్రేష్ఠ భక్తుల మాలలో శిరోమణి ఆత్మలుగా అవుతారు. కొంతమంది విశ్వరాజ్యాధికారి రూపంలో చూస్తారు. వారికి ప్రజలుగా అయ్యే సంస్కారం కారణంగా మీయొక్క రాజ్యంలో ప్రజలుగా అవుతారు. కొంతమంది అతి పూజ్య స్వరూపంలో చూస్తారు, కనుక భక్తి ఆత్మలు అవుతారు. ఇంత సిద్ధిని పొందేటటువంటి శ్రేష్ఠ స్థితి ఇది. ఈ శ్రేష్ఠతను అనుభవం చేసుకుంటున్నారా? సంకల్ప ఖజానా యొక్క గొప్పతనం తెలుసుకుంటూ శ్రేష్ఠ సంకల్పశక్తిని జమా చేసుకుంటున్నారా? అంతిమ స్థితి ఏమిటో అర్థమైందా?

## పవిత్రతా శక్తి

**శివపరమాత్మ మహావాక్యం:- (17-10-87)** పూజ్యనీయంగా అవటానికి విశేష ఆధారం పవిత్రత. సర్వుల సంపర్కంలో అయినా జ్ఞానీ, అజ్ఞానీ ఆత్మలపై సదా వృత్తి, దృష్టి, వాతావరణం యుదార్థంగా నిలుపుకోవాలి. స్వప్నంలో కూడా స్వయం పట్ల లేక ఇతరాత్మల పట్ల, ఈర్ష్య, ఆవేశాలకి వశమై కర్మ లేక మాట వస్తే పవిత్రత ఖండన అయినట్లే. వృత్తి, దృష్టి, వాతావరణం, సంబంధ సంపర్కాలలో సంపూర్ణ పవిత్రత ఉండాలి. పవిత్రత ఆధారంగానే కర్మ యొక్క ఫలితం ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** ప్రవృత్తిలో (కుటుంబంలో) ఉంటూ పవిత్రంగా ఉండటం అసంభవం మరియు తమపట్ల కఠినమని ద్వాపరయుగం నుంచి పేరు గాంచిన ఋషులు, మునులు, మహాన్ ఆత్మలు భావిస్తున్నారు. కానీ మీరు "ఇది ఆత్మ యొక్క ఆది, అనాది నిజ స్వరూపం" అంటారు. ఆత్మకు పావనస్థితి, అనుభూతిశక్తి పిల్లలైన మీకు శివబాబా ఇచ్చి సహాయం చేశారు. మీ మొదటి అడుగు ధైర్యానికి శివబాబా ద్వారా వర్తమాన సమయంలో కోట్లానుకోట్ల సహాయం లభించింది.

**శివపరమాత్మ మహావాక్యం:-(14-1-79)** మొదటి విశేషత - మనస్సు యొక్క పవిత్రత. జన్మ తీసుకున్న దగ్గర్నుండి ఇప్పటి వరకూ సంకల్పంలో కూడా అపవిత్రతా సంస్కారం రాకూడదు. అపవిత్రత అంటే విషాన్ని వదిలేయాలి. బ్రాహ్మణులుగా అవ్వటం అంటేనే అపవిత్రతను త్యాగం చేయటం మరియు పవిత్రత అనే శ్రేష్ట భాగ్యం పొందటం. బ్రాహ్మణ జీవితంలో సంస్కారాలే పరివర్తన అయిపోతాయి. మనస్సులో సదా శ్రేష్ట స్మృతి ఉండాలి. ఆత్మిక స్వరూపం అంటే అందరూ సోదరులు అనే స్మృతి ఆధారంగానే మనసా పవిత్రతలో మార్కులు లభిస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-(16-3-92)** ఎవరైతే బ్రాహ్మణులు అవుతారో వారిని బ్రహ్మాకుమార్ మరియు కుమారీలు అంటారు. కుమార్ మరియు కుమారీ అవ్వడం అంటే పవిత్రంగా అవ్వటం. పవిత్రత యొక్క పరిభాష చాలా సూక్ష్మం. కేవలం బ్రహ్మచర్యమే కాదు. తనువుతో బ్రహ్మచారి అంటే దేహంయొక్క తగుల్పాటుతో అతీతం. కేవలం తనువుతో బ్రహ్మచారిగా అయితే దానిని సంపూర్ణ పవిత్రత అనరు. మనస్సుతో కూడా బ్రహ్మచారి అంటే మనస్సు కూడా బాబా వైపు తప్ప ఎవరితోనూ తగులుకోకూడదు. సంబంధంలో, సంస్కారంలో కూడా బ్రహ్మచారి అవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-3-86)** ప్రపంచంలోని వారు సుఖం, శాంతి వెనుక పరిగెడుతున్నారు. కానీ సుఖం, శాంతి యొక్క పునాదియే పవిత్రత. అందువలన పవిత్రత యొక్క పునాది గట్టిగా లేని కారణంగా అల్పకాలిక సుఖశాంతులు లభిస్తున్నాయి కానీ సదాకాలిక సుఖశాంతులు పవిత్రత లేకుండా లభించవు. మీరు పునాది బాగా వేసుకున్నారు. అందువలన సుఖశాంతుల కొరకు పరుగు పెట్టడంలేదు. సుఖం మరియు శాంతి పవిత్ర ఆత్మల దగ్గరికి స్వతహాగానే వస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-3-86)** మొత్తం కల్పంలో ఇతరాత్మలు కూడా పావనంగా, పవిత్రంగా అవుతాయి. పావన ఆత్మలు ధర్మపిత రూపంలో ధర్మస్థాపన చేయడానికి నిమిత్తం అవుతాయి. వెనువెంట గొప్ప ఆత్మలు కూడా పావనంగా అవుతారు. కానీ వారు పావనంగా అవ్వడంలో మరియు మీరు పావనంగా అవ్వడంలో తేడా ఉంది. మీరు పావనంగా అయ్యే సాధనం చాలా సహజం. ఏ శ్రమ లేదు. ఎందుకంటే బాబా ద్వారా మీకు సుఖం, శాంతి, పవిత్రత యొక్క వారసత్వం సహజంగా లభించింది. ఈ స్మృతి ద్వారా సహజంగా మరియు స్వతహాగానే అవినాశి అవుతారు. ప్రపంచం వారు పావనంగా అవుతారు కానీ శ్రమ ద్వారా అవుతారు. వారు **21** జన్మలు పవిత్రతను వారసత్వరూపంలో పొందలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** పవిత్ర జీవితం అంటే శివబాబా ద్వారా లభించిన వరదాని జీవితం. బ్రాహ్మణుల సంకల్పంలో, నోటితో ఎప్పుడూ ఈ మాట రాకూడదు – ఈ విషయం కారణంగా లేదా ఈ వ్యక్తి యొక్క వ్యవహారం కారణంగా నాకు దుఃఖం వచ్చింది అని. అప్పుడప్పుడు సాధారణ పద్ధతిలో అటువంటి మాటలు మాట్లాడుతున్నారు, అనుభవం చేసుకుంటున్నారు. ఇవి పవిత్ర బ్రాహ్మణ జీవితం యొక్క మాటలు కావు. బ్రాహ్మణ జీవితం అంటే ప్రతీ సెకనూ సుఖమయ జీవితం, దుఃఖం ఉన్నా కానీ, ఎక్కడ పవిత్రత యొక్క శక్తి ఉంటుందో వాళ్ళు ఎప్పుడూ దుఃఖం యొక్క అనుభవం చేసుకోరు. దుఃఖహర్త, సుఖకర్త బాబా సమానంగా దుఃఖం యొక్క వాయుమండలంలో కూడా దుఃఖమయ వ్యక్తులకి సుఖం, శాంతి యొక్క వరదానిగా అయ్యి, మాష్టర్ సుఖదాత అయ్యి దుఃఖాలని ఆత్మిక సుఖం యొక్క వాయుమండలంలోకి పరివర్తన చేస్తారు. వారినే దుఃఖహర్త – సుఖకర్త అంటారు. విజ్ఞానశక్తి అల్పకాలికంగా దుఃఖం లేదా రోగాన్ని సమాప్తి చేస్తుంది. పవిత్రతాశక్తి అంటే శాంతిశక్తి దుఃఖం మరియు రోగాన్ని సమాప్తి చేయలేదా? విజ్ఞానశక్తితో తయారైన మందులో అల్పకాలిక శక్తి ఉంటుంది. పవిత్రతా శక్తిలో, పవిత్రత యొక్క ఆశీర్వాదాలలో ఎంత గొప్ప శక్తి ఉంటుంది? సమయ ప్రమాణంగా ఎప్పుడైతే మనుష్యులు మందుల కారణంగా విసిగిపోతారో జబ్బులు ఎక్కువ వచ్చినప్పుడు పవిత్ర దేవీ దేవతల దగ్గరకి ఆశీర్వాదాలు తీసుకోవడానికి వస్తారు. మమ్మల్ని దుఃఖం, అశాంతి నుండి సదాకాలికంగా దూరం చేయండి అంటారు. పవిత్ర దృష్టి, వృత్తి సాధారణ శక్తి కాదు. ఈ కొద్దిసమయం యొక్క దృష్టి లేదా వృత్తి సదాకాలిక ప్రాప్తినిస్తుంది. వర్తమాన సమయంలో శారీరక వైద్యులు మరియు వైద్యశాలలు సమయం అనుసరించి పెరుగుతున్నాయి, ముస్ముందు వైద్యులకి ఖాళీ ఉండదు, వైద్యస్థానాలలో స్థానం ఉండదు, రోగుల క్యూ సదా ఉంటుంది. ముస్ముందు వైద్యశాలలు లేక వైద్యుల దగ్గరికి మందు తీసుకోవడానికి వెళ్ళరు. ఎక్కువమంది నిరాశ అయిపోతే ఏం చేస్తారు? మందుతో నిరాశ అయిపోతే ఎక్కడికి వెళ్తారు? మీ దగ్గర కూడా క్యూ ఉంటుంది. ఇప్పుడు మీ యొక్క లేదా బాబా యొక్క జడచిత్రాల ముందు ఓ దయాసాగరా! దయ చూపించండి అని దయ లేదా ఆశీర్వాదాలు ఎలా అడుగుతున్నారో అలాగే చైతన్య పవిత్ర పూజ్య ఆత్మల దగ్గరికి ఓ పవిత్ర దేవా! ఓ పవిత్ర దేవతలూ మాపై దయచూపించండి అని అడగడానికి వస్తారు. ఈరోజులలో అల్పకాలిక సిద్ధులు చేసే వారి దగ్గరికి ఆర్యోగం, సుఖం, శాంతి, దయ కొరకు భ్రమిస్తున్నారు. దూరం నుండే దృష్టి పడితే చాలు అనుకుంటున్నారు. మీరు పరమాత్మ యొక్క విధి ద్వారా సిద్ధి స్వరూపంగా అయ్యారు. ఎప్పుడైతే అల్పకాలిక తోడు సమాప్తి అయిపోతుందో ఇక ఎక్కడికి వెళ్తారు? అల్పకాలిక సిద్ధి చేసేవారు అల్పకాలిక పవిత్రత యొక్క విధి ద్వారా అల్పకాలిక సిద్ధిని పొందుతున్నారు. ఇది సదా నడవదు, ఇది కూడా అంతిమంలో పై నుండి వచ్చిన ఆత్మలు పవిత్ర ముక్తిధామం నుండి వచ్చిన కారణంగా మరియు డ్రామా నియమప్రమాణంగా, సత్వప్రధాన స్థితి ప్రమాణంగా పవిత్రత యొక్క ఫలస్వరూపంగా అల్పకాలిక సిద్ధులు లభిస్తాయి, కానీ అవి సదాకాలిక సిద్ధులు కావు. పరమాత్మ విధి ద్వారా సిద్ధి కాదు. అందువలన కొంచెం సమయంలోనే సతో, రజో, తమో మూడు స్థితులు పొందుతారు కనుక సదాకాలిక సిద్ధి ఉండదు. అందువలనే అక్కడక్కడ స్వార్ధం లేక అభిమానం, ప్రాప్తిని సమాప్తి చేసేస్తుంది. కానీ పవిత్ర ఆత్మలైన మీరు సదా సిద్ధిస్వరూపులు, సదా ప్రాప్తి పొందేవారు. కేవలం చమత్కారం చూపించేవారు కాదు కానీ మెరిసే జ్యోతి స్వరూపులు, అవినాశి భాగ్య సితారలు. అందువలనే ఇవన్నీ కొద్దిసమయం కొరకే కానీ

చివరకు మీ పవిత్ర ఆత్మల దగ్గరికే తీసుకోవడానికి వస్తారు. కనుక మీరు అంతగా సుఖ శాంతుల జనని యొక్క పవిత్ర ఆత్మలుగా అయ్యారా? ఆశీర్వాదాల స్టాక్ అంతగా జమ చేసుకున్నారా? లేక మీ కొరకు ఇప్పటి వరకు ఆశీర్వాదాలు అడుగుతున్నారా? కొంతమంది పిల్లలు ఇప్పుడు కూడా బాబాని అడుగుతున్నారు. ఈ విషయంలో ఆశీర్వాదాలు ఇవ్వు అని, ఇలా అడిగేవారు దాతగా ఎలా అవుతారు? అందువలన పవిత్రత యొక్క మహానత తెలుసుకుని పవిత్ర, పూజ్య దేవాత్మలుగా ఇప్పటి నుండి అవ్వండి, అంతిమంలో అవుతాం అని కాదు. చాలాకాలం నుండి జమ అయిన శక్తియే అంతిమంలో పనిచేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** పవిత్రంగా, బ్రహ్మచారిగా ఉన్నారు కానీ సంకల్పం ద్వారా, వృత్తి ద్వారా, వాయుమండలం ద్వారా, వాణీ ద్వారా, సంపర్కం ద్వారా సుఖం శాంతి యొక్క జనని అవ్వాలి. వీరినే పవిత్ర ఆత్మ అంటారు. కొంతమంది పిల్లలకి సంపూర్ణ పవిత్రత యొక్క స్థితిలో ముందుకి వెళ్ళడంలో శ్రమ అనిపిస్తుంది. అందువలన మధ్యమధ్యలో కొందరికి తోడు యొక్క సంకల్పం వస్తుంది మరియు సాంగత్యం కూడా అవసరం అనే సంకల్పం కూడా వస్తుంది. సన్యాసిగా అవ్వకూడదు కానీ ఆత్మల సాంగత్యంలో ఉంటూ బాబా తోడుని మర్చిపోకూడదు. లేకపోతే కనుక సమయానికి ఆ ఆత్మ తోడు స్మృతి వస్తుంది, బాబాని మర్చిపోతారు. కనుక సమయానికి మోసపోవటం సంభవం. ఎందుకంటే సాకార శరీరధారి యొక్క అలవాటు అవుతుంది. కనుక అవ్యక్త బాబా మరియు నిరాకారి బాబా తర్వాత స్మృతి వస్తారు. మొదట శరీరధారి స్మృతి వస్తారు. ఒకవేళ ఏ సమయంలోనైనా మొదట సాకారతోడు స్మృతి వస్తే నెంబర్‌వన్ ఆ ఆత్మ అయ్యింది. బాబా రెండవ నెంబర్ అయ్యారు. ఎవరైతే బాబాని రెండవనెంబరుగా పెడతారో వారికి ఏమి పదవి లభిస్తుంది? మొదటి నెంబరా లేక రెండవ నెంబరా? కేవలం సహయోగం ఇవ్వటం, స్నేహిగా ఉండటం ఇది వేరే విషయం కానీ తోడుగా చేసుకోవటం అనేది వేరే విషయం, ఇది చాలా గుహ్య విషయం. దీనిని యదార్ధంగా తెలుసుకోవాలి. కొందరు సంఘటనలో స్నేహి అవ్వడానికి బదులు అతీతం అవుతారు, తెలియకుండా చిక్కుకుపోతాం, దూరంగా ఉండటం మంచిది అని భయపడతారు. కానీ అలా కాదు. **21** జన్మలు కూడా ప్రవృత్తిలో, పరివారంలో ఉండాలి కదా! భయపడి అతీతం అయితే అది కర్మసన్యాసం యొక్క సంస్కారం అవుతుంది. కర్మయోగి అవ్వాలి కానీ కర్మసన్యాసిగా కాదు. సంఘటనలో ఉండాలి, స్నేహి అవ్వాలి కానీ బుద్ధి ద్వారా ఒకే బాబాని తోడు పెట్టుకోవాలి, ఇంకెవ్వరు ఉండకూడదు. బుద్ధిని ఏ ఆత్మ యొక్క గుణాలకి లేదా విశేషతలకి ఆకర్షితం చేయకూడదు. ఇదే పవిత్రత.

**శివపరమాత్మ మహావాక్యం:-** వరదాత ద్వారా జన్మ యొక్క వరదానం తీసుకోని కారణంగా పవిత్రతలో శ్రమ అనిపిస్తుంది. వరదానంలో శ్రమ ఉండదు. ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మకి బ్రాహ్మణ జన్మ యొక్క వరదానం - యోగి భవ! పవిత్ర భవ!

**శివపరమాత్మ మహావాక్యం:-** (24-03-82) కేవలం బ్రహ్మచారిగా అవ్వటం భవిష్య పవిత్రత కాదు. కానీ బ్రహ్మచారితో పాటు బ్రహ్మ ఆచారిగా కూడా అవ్వాలి. శివ ఆచారిగా కూడా అవ్వాలి. అంటే బ్రహ్మ యొక్క ఆచరణలో నడిచేవారిగా మరియు శివబాబా చెప్పిన మాటలపై నడిచేవారిగా ఉండాలి. ఏ ఆత్మ యొక్క బలహీనత, అశుద్ధత కొద్దిగా అయినా మీ సంకల్పంలో ధారణ అయ్యిందంటే ఆ అశుద్ధత ఇతర ఆత్మలకు సుఖశాంతి యొక్క అనుభూతిని చేయనివ్వదు. అంటే ఆ ఆత్మపట్ల వ్యర్థం లేదా అశుద్ధ బావం ఉంది, కావున మీ మనసా పవిత్రత యొక్క శాతంలో లోపం వచ్చింది. దీనికారణంగా ఇతరుల వరకు ఆ పవిత్రత యొక్క ప్రభావం పడటం లేదు. స్వయం వరకు ఉంటుంది, కానీ ఇతరుల వరకు చేరటంలేదు. లైట్ ఉంది, కానీ సెర్చ్‌లైట్ లేదు. కనుక సంపూర్ణ పవిత్రత యొక్క పరిభాష - సదా స్వయంలో కూడా సుఖశాంతి స్వరూపంగా ఉంటారు మరియు ఇతరులకు కూడా సుఖశాంతి ప్రాప్తి యొక్క అనుభూతి చేయించగలరు. ఈవిధమైన పవిత్ర ఆత్మ తన యొక్క ప్రాప్తి ఆధారంగా ఇతరులకు కూడా సుఖం, శాంతి, శీతలత యొక్క కిరణాలు వ్యాపింపచేసే విధంగా ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (13-02-99) పవిత్రతా వ్రతం అంటే కేవలం బ్రహ్మచర్య వ్రతం కాదు, కానీ బ్రహ్మబాబా సమానంగా ప్రతీ సంకల్పం, మాట మరియు కర్మలో పవిత్రత. వీరినే బ్రహ్మచారి మరియు బ్రహ్మచారి

అంటారు. ప్రతీ మాటలో పవిత్రత యొక్క వైబ్రేషన్స్ నిండి ఉండాలి. ప్రతీ సంకల్పంలో పవిత్రత యొక్క మహత్వం నిండి ఉండాలి. కర్మ మరియు యోగము అంటే కర్మయోగి యొక్క అనుభవం అవ్వాలి వీరినే బ్రహ్మాచారీ అంటారు. బ్రహ్మాబాబాని చూసారు కదా! ప్రతీ మాట మహావాఖ్యంలా ఉండేది, సాధారణ వాఖ్యం కాదు. ఎందుకంటే మీ జన్మ సాధారణమైనది కాదు. అలౌకికమైనది. అలౌకికత యొక్క అర్థమే పవిత్రత. కనుక రోజు రాత్రి మీకు మీరు టీచరై పరిశీలన చేసుకోండి. మరియు మీ శాతం అనుసరించి మీకు మీరే మార్కులు ఇచ్చుకోండి. వందశాతం తయారవ్వాలి. కానీ ప్రతి రోజు మీకు మీరు చూసుకోండి, ఇతరులను చూడటం కాదు. బాప్‌దాదా చూస్తున్నారు, తమని తాము చూసుకోవడానికి బదులు ఇతరులను చూడటంలో నిమగ్నమైపోతున్నారు. కనుక మీకు మీరు చూసుకోండి. ఈరోజు సంకల్పం, మాట మరియు కర్మలో ఎంతశాంత పవిత్రత ఉంది అని.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-02-2006)** పవిత్రత అంటే కేవలం బ్రహ్మచర్య వ్రతమే కాదు. జీవితంలో, ఆహారంలో, విహారంలో, సంసారంలో, సంస్కారంలో - అన్నింటిలోనూ పవిత్రంగా ఉండాలి.

## నష్టోమోహ

**శివపరమాత్మ మహావాక్యం:-(16-11-84)** బేహద్ వైరాగి అంటే దేహరూపి ఇంటితో కూడా వైరాగ్యం రావాలి. దేహం కూడా బాబాది, నాది కాదు అనేంతగా దేహాభిమానం నుండి అతీతంగా ఉంటారు. బేహద్ వైరాగి ఎప్పుడు కూడా స్వభావ సంస్కారాలు, సాధనాలు వేటికీ వశీభూతం అవ్వరు. అతీతంగా అయ్యి, యజమానిగా అయ్యి సాధనాల ద్వారా సిద్ధి స్వరూపంగా అవుతారు. సాధనను విధిగా చేసుకుంటారు. విధి ద్వారా స్వ ఉన్నతిలో వృద్ధిని సిద్ధిగా పొందుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-(20-11-85)** స్మృతిస్వరూపంగా అయితే స్వతహాగానే నష్టోమోహులుగా అవుతారు. పాత ప్రపంచం యొక్క ఏ వస్తువును బుద్ధితో స్వీకరించకండి, స్వీకరించారు అంటే మోసపోయినట్లే, మోసపోవటం అంటే దుఃఖం పొందటం.

**శివపరమాత్మ మహావాక్యం:-(24-4-73)** అన్నింటికంటే ఎక్కువగా మీ దేహం యొక్క కర్మలఖాతా, మిగిలిపోయిన కర్మభోగం రూపంలో వచ్చే పరిస్థితులు మిమ్మల్ని ఆకర్షితం చేసుకుంటున్నాయా? ఈ ఆకర్షణ కూడా సమాప్తి అయిపోవాలి దానినే సంపూర్ణ నష్టోమోహ అని అంటారు. ఏ వస్తువుతో మోహం అంటే తగుల్పాటు ఉంటుందో ఆ వస్తువు మాటిమాటికి ఆకర్షించుకుంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-1-77)** నష్టోమోహ స్మృతి స్వరూపంగా అయ్యారా? లేక ఇప్పుడు అవ్వాలా? **1976** వరకు అవ్వవలసిందే కదా?అంతిమ వినాశనం కొరకు ఆగి ఉందా? వినాశనం కోసం ఎదురుచూడటంలేదు కదా! వినాశనం కోసం ఎదురుచూడటం అంటే మీ మృత్యువు యొక్క తారీఖుని స్మృతిలో ఉంచుకోవటం లేదా మృత్యువుని ఆహ్వానించటం. ఎన్ని సంకల్పాలు చేస్తున్నారో, వినాశనం ఎందుకు అవ్వలేదు, ఎప్పుడు అవుతుంది? ఎలా అవుతుంది? సంగమయుగం సౌభాగ్యంగా అనిపిస్తుందా లేక సత్యయుగమా? వినాశనం ఎందుకు అవ్వలేదు అని ఎందుకు భయపడుతున్నారు? స్వయం ఈ ప్రశ్న నుండి ప్రసన్నంగా ఉంటే ఇతరులను కూడా చేయగలరు. స్వయమే ప్రశ్నలో ఉంటే ఇతరులు కూడా అడుగుతారు. అందువలన భయపడకండి. కొంతమంది అడుగుతున్నారు - వినాశనం ఎందుకు అవ్వలేదు అని, వారికి చెప్పండి మీ కారణంగా అవ్వలేదు అని. బాబాతోపాటు మేం కూడా విశ్వకళ్యాణకారులం, విశ్వ కళ్యాణ కార్యంలో మీలాంటి అనేక ఆత్మల కళ్యాణం మిగిలి ఉంది. అందువలన ఇప్పుడు కూడా అవకాశం ఉంది. కానీ ఏం జరుగుతుందంటే ఎవరైనా ప్రశ్నించినపుడు స్వయమే ఏమిటి? ఎందుకు? అని అలజడి అయిపోతున్నారు. అవును, చెప్పాము, వ్రాసాము ఆవిధముగానే అవ్వాలి కానీ ఇలా

అంటే వారు సంతుష్టం చెందరు. చాలా బలంగా చెప్పాలి. కళ్యాణకారి బాబా యొక్క ఆ మాటలో కూడా కళ్యాణం నిండి ఉంది, అది మాకు తెలుసు, ఇక ముందు మీరు కూడా తెలుసుకుంటారు అని చెప్పండి. భయపడకండి. ఎలా చెప్పారో, ఏమి చెప్పాలో అని దూరం అయిపోకండి. మీరు ఎవరికైతే చెప్పారో వారికి భయపడి దూరం అయిపోకండి. ఒకవేళ ఏదైనా వ్యతిరేక ప్రోపగాండ జరిగినా అది అనేకమందికి మంచిగా తయారుచేస్తుంది. ప్రత్యక్షతకి సాధనం అవుతుంది. పిల్లలే అడుగుచున్నారు, బయటివారు అడిగితే అది ఏమైనా గొప్పవిషయమా? ఆలోచిస్తున్నారు ఇది చేద్దామా? వద్దా? ప్రవృత్తిని ఎలా నడిపిదాం? వ్యవహారాన్ని ఎలా చేద్దాం? పిల్లల పెళ్ళి చేద్దామా, వద్దా? ఇల్లు కట్టుకుందామా, వద్దా? వాస్తవానికి ఈ ప్రశ్నలకి వినాశనము యొక్క తారీఖుకి ఏ సంబంధం లేదు. ఒకవేళ ఆస్తి ఉండి ఇల్లు కట్టుకుందాం అనే సంకల్పం ఉంది అంటే అది స్వయంపట్ల ఉపయోగించాలనే భావన ఉన్నట్లు రుజువు అవుతుంది. ఈశ్వరీయ సేవలోనే ఉపయోగించాలని అనుకుంటే ఇల్లు కట్టుకుందామా లేక ఆస్తిని అలాగే ఉంచుదామా అనే ప్రశ్నలే రావు. ఒకవేళ ఇల్లు అవసరం ఉండి బాబా ఆజ్ఞానుసారం కట్టుకుంటే అది వ్యర్ధం అవ్వదు, జమా అవుతుంది. కాబట్టి వినాశనం కారణంగా భయపడాల్సిన అవసరంలేదు. ఎందుకంటే శ్రీమతం పైన నడవటం అంటే భీమా చేసినట్లు. వారికి దాని యొక్క ఫలం లభించనున్నదే.

ఇక మిగిలింది. పెళ్ళి చేయటం లేదా స్వయం చేసుకునే ప్రశ్న. దీనికొరకు ముందు నుండి ఉన్న ఆజ్ఞ ఏమిటంటే ఎంతవరకూ స్వయాన్ని, ఇతరులని రక్షించుకోగలరో అంతవరకూ రక్షించండి. ఒకవేళ **1976**లో వినాశనం అయిపోతుందన్న కారణంగా పవిత్రంగా ఉన్నారా ఏమిటి? పవిత్రత బ్రాహ్మణ జన్మ యొక్క స్వధర్మం. పవిత్రత యొక్క సంకల్పం బ్రాహ్మణ జన్మ యొక్క లక్ష్యం మరియు లక్షణం. ఎవరికైతే పవిత్రత నిజ సంస్కారముగా ఉంటుందో వారికి వినాశనం యొక్క తారీఖుతో సంబంధం ఉండదు. ఇదంతా స్వయం యొక్క బలహీనతను దాచుకునే సాకు. ఎందుకంటే బ్రాహ్మణులకు సాకులు చెప్పడం చాలా బాగా తెలుసు. ఇక మిగిలింది ఇతరులకి పెళ్ళిచేసే విషయం. వారిని కూడా ఎంతవరకూ రక్షించాలో అంతవరకూ రక్షించండి. మీరు బలహీనంగా అయి వారికి ఉత్సాహం ఇవ్వకండి. ఇప్పుడు ఇక చేయాల్సిందే అని మనస్సులో కూడా సంకల్పం చేయకండి. **10** సంవత్సరాల ముందు కూడా ఎవరినైతే రక్షించలేకపోయారో వారిని ఏమి చేశారు? సాక్షి అయ్యి సంకల్పం ద్వారా, వాణీ ద్వారా రక్షించడానికి ప్రయత్నం చేశారు అదేవిధంగా ఇప్పుడు కూడా ధృడంగా ఉండండి. కానీ ఎవరైతే పడిపోవాలి అనుకున్నారో వారిని ఏం చేస్తారు? వినాశనం కారణంగా స్వయం అలజడి అవ్వకండి. మీ అలజడి అజ్ఞానీ ఆత్మలను కూడా అలజడిలోకి తీసుకువస్తుంది. మీరు అచంచలంగా ఉండండి. నిర్భయంగా మాట్లాడండి. అప్పుడు బయటవారు స్వతహాగానే నిశ్శబ్దం అయిపోతారు, ఏమీ మాట్లాడలేరు. నిశ్చయబుద్ధి నుండి సంకల్పంలో కూడా సంశయబుద్ధిగా అవ్వకండి. ఇలాగే జరగాలి కానీ బాబా ఎందుకు అలా చెప్పారో తెలియదు, ముందునుండే బాప్‌దాదా అంటూండేవారు, ఇప్పుడు ఇతరుల ఎదురుగా ఎలా వెళ్ళాలి అని సూక్ష్మ రూపంగా సంశయం వస్తుంది. ఈ సూక్ష్మ సంశయం ప్రపంచంవారిని కూడా సంశయబుద్ధిగా చేయటానికి నిమిత్తమవుతుంది. ఇతరులు ప్రశ్నిస్తే – అవును, చెప్పాము, ఇప్పుడు కూడా చెప్తున్నాము అని నిశ్చయం మరియు నషాలో ఉంటే మీ నిశ్చయానికి మా ధన్యవాదాలు అని నమస్కరించడానికి వస్తారు. అర్ధమైందా? భయపడకండి. జైలుకి వెళ్ళడానికి భయమా? ఎదుర్కొనే శక్తి లేదా? భయపడకూడదు. ఏదైతే చెప్పామో దానిలో కళ్యాణం ఉంది. ఇప్పుడు కూడా చెప్తున్నాము అని వారికి ఈశ్వరీయనషా మరియు రమణీయతతో చెప్తే వారు మరింత నవ్వుతారు. కానీ మొదట స్వయం గట్టిగా ఉండాలి. ఈరోజు అందరి సంకల్పం చేరుకుంది, **18**వ తారీఖున బాబా ఏమి చెప్తారో అని అందరూ ఎదురుచూస్తున్నారు. బాప్‌దాదా తోడుగా ఉన్నారు, ఎవరూ ఏమి చేయలేరు, ఏమీ అనలేరు. మీ తోడు సాధారణమైనవారు కాదు. సర్వశక్తివాన్ కాబట్టి నిశ్చయబుద్ధి విజయంతి! తారీఖు చెప్పాల్సిన అవసరం లేదు.

ఎప్పుడూ కూడా వినాశనం యొక్క ఫైనల్ డేట్ నిర్ణయించబడదు. తారీఖు నిర్ణయిస్తే సీట్స్ కూడా నిర్ణయించబడతాయి. అప్పుడు పాస్‌విత్‌ఆనర్ అయ్యే వారి క్యూ పెరిగిపోతుంది. అందువలన తారీఖు నుండి నిశ్చింతగా ఉండండి. ఎప్పుడైతే అందరూ నిశ్చింత అయిపోతారో అప్పుడే తారీఖు కూడా వచ్చేస్తుంది. ఎప్పుడైతే అందరూ ఈ సంకల్పం (వినాశనం యొక్క సంకల్పం) నుండి నిస్సంకల్పం అయిపోతారో అదే వినాశనము యొక్క తారీఖు.

**శివపరమాత్మ మహావాక్యం:- (20-1-86)** స్మృతి స్వరూపంగా అవ్వండి. స్మృతి స్వరూపం స్వతహాగానే నష్టోమోహులుగా చేస్తుంది. మోహం యొక్క లిస్ట్ పెద్దది. స్వయం యొక్క కుటుంబం, హద్దు యొక్క ప్రాప్తుల యొక్క కుటుంబం వీటన్నింటి నుంచి నష్టోమోహులుగా అవ్వటం అంటే అతీతంగా అయ్యి ప్రియంగా అవ్వండి. "నాది" అంటే మోహం. దీనితో నష్టోమోహులుగా అవ్వండి. అప్పుడు చాలా సమయం యొక్క ప్రాప్తికి అధికారి అవుతారు.

## స్మృతియాత్ర - యోగం

**శివపరమాత్మ మహావాక్యం:-(24-7-69)** బీజంలోనే వృక్షం మొత్తం సారం ఇమిడి ఉంటుంది. అలాగే ఆత్మలో బాబా స్మృతి ఇమిడి వుంటే అన్ని రసనలు సహజంగా అనుభవం అవుతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-(25-1-70)** ఇప్పుడు మనం ఏవైతే వస్తువులు చూస్తున్నామో అవి శాశ్వతమైనవి కావు, మనతో అవినాశిగా ఉండేవారు బాబా ఒక్కరే. బాబా స్మృతిలోనే సర్వ ప్రాప్తులు ఇమిడి ఉన్నాయి సర్వులని స్మృతి చేస్తే ఏ ప్రాప్తి ఉండదు.

**శివపరమాత్మ మహావాక్యం:-(26-1-70)** సమయానికి యుక్తి (తెలివి) రావటం లేదంటే యోగబలం లేనట్లే.

**శివపరమాత్మ మహావాక్యం:-(1-2-71)** బిందురూపాన్ని స్మృతి చెయ్యటం ఎక్కువమంది ఆత్మలకి కొద్దిగా కష్టం అనిపిస్తుంది. అందుకే శివబాబా శ్రేష్ట ఆత్మల ద్వారా వరదానం ఇస్తారు. కారణం శ్రేష్టాత్మలలో త్యాగం, స్నేహం, సేవ, సర్వ సహయోగి స్థితి ఉంటాయి, బాబా కర్తవ్యంలో వారు సహయోగిగా ఉంటారు. బుద్ధితో గ్రహించలేని ఆత్మలకి వారి కర్మ ద్వారా సహజ ప్రేరణ లభిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-(26-1-71)** ఏ కార్యం చేసే ముందు లేదా తర్వాత రెండు - నాలుగు నిమిషాలు స్మృతిలో ఉండేందుకు సమయాన్ని తీయండి. దాని ద్వారా వాయుమండలంపై ప్రభావం పడుతుంది. అందరూ ఒకరినొకరు అనుసరిస్తారు. బుద్ధికి విశ్రాంతి కూడా లభిస్తుంది మరియు శక్తి కూడా నిండుతుంది. వాయుమండలం యొక్క సహయోగం లభిస్తుంది. అమూల్య స్థితి అనుభవం అవుతుంది. శివబాబా స్మృతిలో ఉన్నారా అని మీరు ఒకరికొకరు గుర్తు చేసుకునేవారు కదా! అదేవిధంగా ఎప్పుడైనా ఎవరైనా వ్యక్త భావంలో ఎక్కువగా ఉంటే మీరు అవ్యక్త శాంతి రూపాన్ని ధారణ చేయండి ఆ సైగతో వారికి అర్థమవ్వాలి, అప్పుడు వాతావరణం అవ్యక్తంగా ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-(13-3-71)** యోగి అనగా సహయోగి. ఎవరు ఎంత యోగిగా ఉంటారో అంతగా వారికి సహయోగం తప్పక లభిస్తుంది. కనుక సర్వుల నుండి సహయోగం లభించాలంటే యోగి అవ్వండి. యోగికి సహయోగం ఎందుకు ప్రాప్తిస్తుంది? ఎందుకంటే యోగి బీజంతో (శివపరమాత్మ) యోగం జోడిస్తారు. బీజం యొక్క స్నేహంలో లీనం అవుతారు. సాధారణ వృక్షానికి మొదలు వద్ద నీళ్ళు పోస్తే ప్రతి ఆకు ఆకుకి అందుతుంది. అదేవిధంగా ఒక్క బీజంతో సంబంధం జోడిస్తే సర్వుల నుంచి సహయోగం సహజంగా లభిస్తుంది. బీజం(పరమాత్మ)తో యోగం లేకుండా ఏ ఆకు అనగా ఏ ఆత్మ ద్వారా సహయోగం ఎట్టి పరిస్థితిల్లోను లభించదు. ఇదే దగ్గరి మార్గం.

**శివపరమాత్మ మహావాక్యం:-(22-1-71)** స్మృతి ద్వారా మొదట మీలో శక్తి నిండుతుంది. తర్వాత ఏ కార్యం చేసినా ఆ కార్యం తప్పక సఫలత పొందుతుంది. దీనికి అనుభవం ఎలాగంటే కార్యం చేయకముందు స్వయాన్ని నిర్బలంగా భావిస్తారు. స్మృతి ద్వారా బలం వచ్చి కార్యంలో ఉత్సాహ ఉల్లాసాల ద్వారా ముందుకి వెళ్ళిపోతారు. శక్తిశాలి స్మృతి ద్వారా ప్రతి కర్మ విజయం పొందుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-(8-6-71)** స్మృతియాత్ర ద్వారా ఆత్మలో శక్తి వస్తుంది. ఎంతెంత ఆత్మికశక్తి ధారణ చేస్తారో బుద్ధిని అంత సమయం ఉపయోగించగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:-(4-7-71)** పూర్తిశక్తిశాలి స్మృతిలో వికర్మలను వినాశనం చేసుకోవచ్చు. శుద్ధ సంకల్పాలు మనస్సులో నింపుకోవటం ద్వారా వికర్మలు వినాశనం చేసుకోవచ్చు. ఈ సమయంలో మీరు ఏ కర్మ చేస్తున్నా దానిలో చేసి చేయించే వాడు "బాబా", చేసే మనం 'నిమిత్తం' ఈ స్మృతిలో నిరంతరం వుండి కర్మ చేస్తే స్మృతి సహజంగా మరియు నిరంతర యోగిగా అవుతారు. అప్పుడు ఇతర నిర్బలాత్మలకు బలం ఇవ్వగలరు. ఈవిధంగా ఎవరు ఎంత సహజ పురుషార్థి అవుతారో వారు మనసా, వాచా, కర్మలలో కూడా సరళం అవుతారు. వారినే ఫరిస్తా అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-(18-7-71)** రోజు సమాప్తి అయిన తర్వాత రాత్రి సమయంలో ఆ రోజంతటి పాతఖాతాను యోగాగ్నిలో సమాప్తి చెయ్యాలి. రెండవరోజుకు అప్పు వుంచకూడదు. లేకుంటే అది బుద్ధిని బలహీనం చేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-(11-6-71)** ఇంటిని కూడా సేవాస్థానంగా భావించి బుద్ధిలో సేవాస్మృతి ఉంటే ఆ స్మృతిశక్తి ద్వారా కర్మబంధన కూడా సహజంగా మరియు వెంటనే సమాప్తి అయిపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-(1-11-71)** యోగ్య శివబాబాకి సహయోగిగా అవ్వటమే యోగం మరియు యోగయుక్తస్థితి. నిరంతర యోగి యొక్క లక్షణాలు - ప్రతీ సంకల్పం, వాక్కు, కర్మలలో బాబాకి లేక రాజ్యస్థాపనా కర్తవ్యంలో సదా సహయోగిగా ఉంటారు. వీరినే జ్ఞాని - యోగి మరియు సత్యమైన సేవాధారి అంటారు. బుద్ధి ద్వారా సహయోగి అవ్వటం కష్టమైతే వాచా, కర్మణాలో అవ్వండి. వారిని కూడా యోగి అంటారు. మనస్సు ద్వారా లేకుంటే, తనువు ద్వారా లేకుంటే, ధనం ద్వారా అయినా సహయోగం చేయవచ్చు. మూడింటి ద్వారా ధైర్యం లేకుంటే ఉల్లాసం ద్వారా అయినా ఇతరులకు ధైర్యం ఇవ్వండి. ఇలా సహయోగి అవ్వటం ద్వారా కూడా భాగ్యం లభిస్తుంది. దీని ద్వారా కూడా సహయోగం అనే సబ్జక్టులో మార్కులు జమ అవుతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-(11-7-74)** రకరకాలైన ఫిర్యాదులు చేస్తున్నారు - యోగం కుదరటం లేదు, వ్యర్థ సంకల్పాలు వస్తున్నాయి లేదా ఫలానా శక్తి ధారణ చేయలేకపోతున్నాం అని. వీటన్నింటికీ కారణం - వ్యర్థ సంకల్పాలు. రోజూ మురళీ ద్వారా ఏవైతే ఆజ్ఞలు లభిస్తాయో వాటిని అనగా మురళీని ధ్యాసగా విని ధారణ చేయటం లేదు. వ్యర్ధ సంకల్పాలు నడవడానికి ముఖ్య కారణం ఏమిటంటే ప్రతీ రోజూ బాబా ద్వారా ఏదైతే జ్ఞాన ఖజానా లభిస్తుందో ఆ ఖజానా లోపంగా ఉంది. సమయమంతా జ్ఞానరత్నాలతో ఆడుకోవటంలో మరియు స్మరణ చేయటంలో బుద్ధి నిమగ్నమై ఉంటే వ్యర్థ సంకల్పాలు రావు.

**శివపరమాత్మ మహావాక్యం:-(16-10-75)** కర్మయోగి అంటే కర్మ లేకుండా ఒక్క సెకను కూడా ఎలా అయితే ఉండలేరో అదేవిధంగా యోగం లేకుండా ఒక్క సెకను కూడా ఉండకూడదు అనగా బుద్ధికి స్మృతి చేసే అభ్యాసం స్వతహాగానే ఉండాలి. యోగం కుదరటం లేదు అంటే కర్మేంద్రియాల ద్వారా అల్పకాలిక సుఖం ఇచ్చే మరియు సదాకాలిక సుఖం యొక్క ప్రాప్తి నుంచి వంచితులుగా చేసే భోగాన్ని భోగించటంలో మునిగిపోయారు. భోగం ఉన్నచోట యోగం ఉండదు. అందువలనే స్మృతి కష్టంగా అనిపిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-(19-3-88)** స్మృతిలో ఉండటం మరియు సేవ చేయటం ఇది ఒక సాధారణ దినచర్య అయిపోయింది కానీ స్మృతి అంటే కేవలం యోగం గదిలో కూర్చోవటం కాదు, శరీరానికి ఏవిధంగా అయితే యోగ్య స్థానం ఇస్తున్నారో అదేవిధంగా బుద్ధికి కూడా స్థితి అనే స్థానాన్ని ఇవ్వండి. అప్పుడు ఈశ్వరీయ నషా స్వతహాగానే వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-10-91)** తపస్సు యొక్క ప్రత్యక్ష ఫలం సంతోషం. తపస్సు అంటే ఆత్మ అంటుంది - నేను నీవాడిని అని, బాబా అంటారు - నీవు నావాడవు అని. తపస్సు సర్వ అవసరాలను సమయానికి పూర్తి చేస్తుంది. ముమ్ముందు అసంభవం సంభవం ఏవిధంగా అవుతుంది అనేది ఎక్కువగా అనుభవం చేసుకుంటారు. విఘ్నాలు రావటం అనేది ఆది నుండి అంతిమం వరకు నిర్ణయింపబడి ఉంది ఆ విఘ్నాలలో కూడా రహస్యం ఇమిడి ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-11-93)** శ్రేష్ఠ సంస్కారాలను పరివర్తన చేసేటటువంటి ఎటువంటి వ్యక్తి

అయినా, పరిస్థితి అయినా యోగాన్ని ప్రయోగం చేసే ఆత్మను శ్రేష్టత నుండి సాధారణతలోకి తీసుకురాలేవు. ప్రయోగి ఆత్మలు సంస్కారాల ద్వారా లేదా ప్రకృతి ద్వారా వచ్చే పరిస్థితులపై విజయీగా ఉంటారు. ప్రయోగి ఆత్మ సాధనకు సాధనాలు స్వతహాగానే లభిస్తాయి. వికారాలపై విజయం పొందుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (1-2-94)** ప్రతీ ఒక్కరు యోగ ప్రయోగంలో లీనం అయితే ప్రయోగశాలి ఆత్మల సంఘటన ఎంతో శక్తిశాలిగా ఉంటుంది. ఆ యోగతరంగాలు చాలా కార్యాలు చేసి చూపిస్తాయి. మీ ధృడత యొక్క ప్రభావం ఇతరులపై పడాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (13-10-92)** యోగం జోడిస్తున్నారు కానీ యోగి జీవితం గల వారిగా అవ్వాలి. యోగి జీవితం అంటే స్వతహాగానే యోగి నడవడిక ఉండాలి. జ్ఞానం మరియు యోగం ముఖ్య సంస్కారంగా అయిపోవాలి. దీనినే యోగి మరియు జ్ఞాని జీవితం అని అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (19-3-90)** రోజూ అమృతవేళ రోజంతటిలో ఏ స్మృతి ద్వారా ఉత్సాహ ఉల్లాసాలలో ఉండాలో ఆ పాయింట్స్ తీయండి. నేను జ్యోతిబిందువు, బాబా కూడా జ్యోతిబిందువు, ఇంటికి వెళ్ళాలి తిరిగి రాజ్యంలోకి రావాలి ఇలా ఒకే విషయం అయితే పిల్లలకి అప్పుడప్పుడు బోర్ అనిపిస్తుంది. కొంచెం క్రొత్తదనం కావాలి అనుకుంటున్నారు. కానీ రోజూ మురళీలో ఉత్సాహ ఉల్లాసాల యొక్క రకరకాల పాయింట్స్ ఉంటాయి. ఆ ఉత్సాహ ఉల్లాసాల యొక్క విశేష పాయింట్స్‌ని మీరు నోట్ చేస్కోండి. మనుష్యాత్మ సంస్కారం ఏమిటంటే క్రొత్తదనం కావాలి. అందువలన జ్ఞానం యొక్క పాయింట్స్‌ని మననం చేయండి లేదా ఆత్మిక సంభాషణ చేయండి, రోజంతా ఒకేలా స్మృతిలో ఉంటే బోర్ అనిపిస్తుంది. బాబా మరియు మీరు కూడా బిందువే కానీ సంగమయుగంలో మీరు హీరో పాత్రధారులు కూడా. హీరో కనుక రోజంతటిలో వెరైటీ పాత్రలను అభినయిస్తారు. బిందువైన నాకు కల్పం మొత్తంలో ఏమేమి పాత్రలు లభించాయి, ఈ సమయంలో ఎవరితో నా పాత్ర ఉంది, ఎంత సమయం మరియు ఎలాంటి పాత్రను అభినయించాలి ఇలా వెరైటీగా బిందువై మీ హీరో పాత్ర యొక్క స్మృతిలో ఉండండి. అలాగే స్మృతిలో కూడా రకరకాలు అంటే ఒకసారి బీజరూపి స్థితి, ఒకసారి ఫరిస్తా రూపంలో, అప్పుడప్పుడు ఆత్మిక సంభాషణ చేస్తూ ఉండాలి. అప్పుడప్పుడు బాబా ద్వారా లభించిన ఖజానాలని, ఒకొక్క రత్నాన్ని ఎదురుగా తీసుకురావాలి. ఏ సమయంలో ఏ రుచి కావాలో ఆవిదంగా స్మృతి చేయండి. ఏ సమయంలో ఏ సంబంధంతో బాబాని కలుసుకోవాలంటే ఆ సంబంధంలో కలుసుకోండి. సర్వ సంబంధాలతో బాబా మిమ్మల్ని తన వారిగా చేసుకున్నారు. కేవలం ఒక్క సంబంధంతోనే కాదు. యోగం అంటే బాబా మరియు బాబా ఇచ్చే ఖజానాలు, ప్రాప్తులు తప్ప మరేమీ జ్ఞాపకం రాకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (13-12-90)** తపస్సుకి సదా మరియు సహజ పునాది - బేహద్ వైరాగ్యం. బేహద్ వైరాగ్యం అంటే నలువైపుల ఉన్న హద్దుని వదిలివేయాలి. సమయప్రమాణంగా, శ్రీమతానుసారంగా నిమిత్త ఆత్మల సైగ ప్రమాణంగా బుద్ధి ప్రియం నుండి అతీతం అవ్వాలి. ప్రియంగా అవ్వటంలో తెలివైనవారు కానీ అతీతంగా అవ్వటంలో ఆలోచిస్తున్నారు. అతీతంగా అవ్వటం అంటే హద్దుని వదలటం, దీనిలో ధైర్యం కావాలి. హద్దుని వదలటమే అనంతమైన వైరాగ్యం. హద్దుని తోడుగా చేసుకుని పెట్టుకోవటం వస్తుంది కానీ వదలడంలో ప్రశ్నార్ధకాలు పెడుతున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** సేవకి ఇన్‌చార్జి అవ్వటం చాలా మంచిది కానీ వెనువెంట స్వయం మరియు ఇతరుల బ్యాటరీని చార్జ్ చేయటంలో కష్టం అనిపిస్తుంది. అందువలన వర్తమాన సమయంలో తపస్సు ద్వారా వైరాగ్యవృత్తి చాలా అవసరం. తపస్సు అంటే ఒక్కరినే జ్ఞాపకం చేయటం.

**శివపరమాత్మ మహావాక్యం:-** తపస్సు అంటే మనస్సు, బుద్ధిని ఏకాగ్రం చేయటం. తపస్సు అంటే ఏకాంతప్రియులుగా ఉండటం. తపస్సు అంటే స్థితిని ఏకీరసంగా ఉంచుకోవటం. తపస్సు అంటే లభించిన సర్వ ఖజానాలను వ్యర్ధం నుండి రక్షించుకోవటం.

**వపరమాత్మ మహావాక్యం:-** పరిస్థితులు వ్యక్తుల ద్వారా లేదా మాయ ద్వారా లేదా ప్రకృతి ద్వారా రావలిసే ఉన్నాయి. కానీ స్వ స్థితి యొక్క శక్తి పరిస్థితిని సమాప్తి చేస్తుంది ఏవిధంగా అంటే ఒక మనోరంజన దృశ్యం వచ్చింది మరియు వెళ్ళింది అని. సంకల్పంలో కూడా పరిస్థితుల యొక్క అలజడి యొక్క అనుభవం ఉండదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** స్మృతియాత్ర సహజంగా మరియు శక్తిశాలిగా కూడా ఉండాలి. శక్తిశాలి స్మృతి ఒకే సమయంలో రెండు అనుభవాలను చేయిస్తుంది. 1. స్మృతి అగ్ని వలె పాతఖాతాను భస్మం చేస్తుంది 2. సంతోషం మరియు తేలికదనాన్ని అనుభవం చేయిస్తుంది. ఈవిధమైన విధిపూర్వక శక్తిశాలి స్మృతినే యదార్ధ స్మృతి అని అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-1-92) ఇప్పుడిప్పుడే కర్మయోగి, ఇప్పుడిప్పుడే ఫరిస్తా అంటే మాటలకి అతీతం. వాతావరణం శబ్దాలతో ఉంది అని అనకూడదు. ఎందుకంటే అంతిమ సమయంలో సలువైపుల ప్రకృతి యొక్క అలజడి, వ్యక్తుల యొక్క అలజడి ఉంటుంది. అరుపులు మరియు అలజడి ఇదే వాతావరణం ఉంటుంది. ఆసమయంలో ఒక్క సెకనులో అవ్యక్త ఫరిస్తా నుండి నిరాకారి అవినాశి ఆత్మను ఈ అభ్యాసమే విజయీగా చేస్తుంది. ఇదే విజయీమాలలోకి తీసుకువస్తుంది. ఈ అభ్యాసం ఇప్పటి నుండీ చాలా అవసరం. దీనినే ప్రకృతిని, మాయని జయించటం అని అంటారు.

## బంధన

**శివపరమాత్మ మహావాక్యం:-** (2-12-85) బంధనకి గుర్తు – బంధన ఆత్మలు సదా ఇతరులకి వశం అయ్యి ఉంటారు. బంధనాత్మలు ఆంతరంగిక సంతోషంలో లేదా సుఖంలో తమని తాము అనుభవం చేసుకోరు. లౌకిక ప్రపంచంలో అల్పకాలిక సాధనాల అల్పకాలిక సంతోషం లేదా సుఖం యొక్క అనుభూతి చేసుకుంటారు కానీ ఆంతరంగిక అవినాశి సుఖం అనుభవం చేసుకోరు. ఈవిధంగా సూక్ష్మ బంధనలో బంధించబడిన ఆత్మ ఈ బ్రాహ్మణ జీవితంలో కూడా కొద్ది సమయం కొరకు సేవాసాధనాలు, సంఘటనాశక్తి, ఏదొక ప్రాప్తి , శ్రేష్ట సాంగత్యం యొక్క ఆధారంతో నడుస్తుంది. ఎప్పటి వరకు ఆ ఆధారం ఉంటుందో అప్పటి వరకు సంతోషం లేదా సుఖం యొక్క అనుభూతి చేసుకుంటుంది. అప్పుడప్పుడు సంతోషంలో ఇటువంటి ఆత్మలు ఎవరూ లేరు అనేవిధంగా నాట్యం చేస్తారు కానీ మరలా చిన్న రాయి వంటి పరిస్థితిని కూడా పెద్ద పర్వతంలా అనుభవం చేసుకుని ఆగిపోతారు. ఎందుకంటే వాస్తవిక శక్తి లేని కారణంగా సాధనాల ఆధారంగా సంతోషంలో ఉంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** ముఖ్య బంధన – మనసా సంకల్పాలను అదుపు చేసుకునే శక్తి లేదు. ఎవరైతే స్వయం సంకల్పాల యొక్క బంధనలో ఉంటారో వారు చాలా సమయం దానిలోనే నిమగ్నం అయ్యి ఉంటారు. అదేవిధంగా సంకల్పాల బంధనలో బంధించబడిన ఆత్మ కొంచెం తయారు చేసుకుంటుంది మరియు కొంచెం పోగొట్టుకుంటుంది. స్వయమే ఈ వ్యర్ధ కార్యంతో అలసిపోతుంది. బలహీనంగా కూడా అయిపోతుంది. అప్పుడప్పుడు అభిమానంలోకి వచ్చి తన పొరపాటుని ఇతరులపై కూడా పెడుతుంది. తర్వాత సమయం అయిపోయిన తర్వాత నేను సరిగా చేయలేదు అని లోపల అనుకుంటుంది, ఆలోచిస్తుంది. కానీ అభిమానంతో ఇతరులకి వశం అయిపోయిన కారణంగా తనని తాను రక్షించుకోవడానికి ఇతరులని దోషిగా చేస్తుంది. అన్నింటికంటే కఠినమైన బంధన మనసా బంధన. ఈ బంధన బుద్ధికి తాళం వేసేస్తుంది. అందువలన ఎంత అర్ధం చేయించడానికి ప్రయత్నించినా కానీ వాళ్ళకి అర్ధం కాదు. మనసా బంధనకి విశేష గుర్తు – అనుభూతి శక్తి సమాప్తి అయిపోతుంది. అందువలన ఈ సూక్ష్మ బంధనని సమాప్తి చేసుకోకుండా ఎప్పుడూ కూడా ఆంతరంగిక సంతోషం, సదాకాలిక అతీంద్రియ సుఖాన్ని అనుభవం చేసుకోలేరు. వ్యర్ధ సంకల్పాలు, ఈర్ష్య, ద్వేషం యొక్క సంకల్పాలు మనసా బంధనకి గుర్తు. పెద్ద పెద్ద త్రాళ్ళు సమాప్తి అయిపోయినవి. ఇప్పుడు చాలా లోతైన దారపు పోగులు ఉన్నాయి. మేము బంధనలో బంధించబడి ఉన్నాము అని కూడా తెలియటం లేదు. ఎందుకంటే ఈ బంధన అల్పకాలిక సంతోషాన్ని కూడా ఇస్తుంది. వినాశి నషాలో ఉన్నవారు ఎప్పుడూ కూడా తమని తాము నీచంగా భావించరు వారు ఉండేది మురికివాడలో కానీ మహల్‌లో ఉన్నాము అని భావిస్తారు. అదేవిధంగా ఈ నషా ఉన్నటువంటి వారు కూడా తమని తాము ఎప్పుడూ అసత్యంగా భావించరు. సదా తమని తాము సత్యంగా ఋజువు చేసుకుంటారు. ఇది ఇలా జరుగుతూనే ఉంటుంది, ఈవిధంగా నడుస్తూనే ఉంటుంది అనే సోమరితనాన్ని చూపిస్తారు. ఇది మనసా బంధన.

## హర్షితముఖత

**శివపరమాత్మ మహావాక్యం:-(25-1-69)** శ్వాస శ్వాసలో స్మృతి ఆధారంగానే హర్షితముఖత వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (27-4-72)** సంకల్పంలో కూడా దుఃఖం యొక్క అల రాకూడదు. వీరినే హర్షితంగా ఉండేవారు అంటారు. ఎలాగైతే వర్షం వస్తున్నప్పుడు ప్రజలు తమని రక్షించుకోవడానికి వర్షం లేని చోటికి పరుగెడ్తారు. ఆ స్థానం పిలవదు కానీ వాతావరణం అనుసరించి ఆ స్థానమే రక్షణ సాధనంగా భావించి పరుగుపెడ్తారు. అదేవిధంగా నలువైపులా ప్రపంచంలో దుఃఖం, అశాంతి యొక్క మేఘాలు ఉన్నప్పుడు హర్షితంగా ఉన్నవారి వద్దకు సహజంగా ఆకర్షింపబడి వస్తారు

**శివపరమాత్మ మహావాక్యం:- (21-11-92)** నిశ్చింత చక్రవర్తి యొక్క విశేషత - ఆ ఆత్మ సదా ప్రశ్నచిత్‌కి బదులు ప్రసన్నచిత్‌గా ఉంటుంది. ప్రతీకర్మలో స్వ మరియు సర్వుల సంబంధంలో సదా ఏ విషయంలోనూ ప్రశ్నార్థకం ఉండదు. పసన్నచిత్ ఆత్మ శాంతిశక్తి ద్వారా చెడు విషయం అయినా, సంబంధాలు చెడుగా అనుభవం అవుతున్నా కానీ ఆ చెడుని మంచిలోకి పరివర్తన చేసి స్వయం ధారణ చేస్తుంది మరియు ఇతరులకి కూడా తన శుభ భావన, శ్రేష్ట సంకల్పం ద్వారా చెడుని మార్చి మంచిని ధారణ చేసే శక్తిఇస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-1-69)** మనస్సు పూర్తిగా డ్రామా యొక్క పట్టాలపై ప్రతి సెకండు నడవాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-2-94)** మన్మనాభవ అవ్వటమే అన్నింటికంటే గొప్ప మనోరంజనం. ఎందుకంటే సర్వ సంబంధాల రసన లేక అనుభూతి చేసుకోవటమే మన్మనాభవ. బుద్ధిలో ఉండే విషయాలు త్వరగా తీసేయవచ్చు. కానీ మనసులోని విషయాలు మొత్తం ప్రపంచం ఏకమై తీసివేయాలని చూసినా గాని తీసివెయ్యలేరు.

## సంగమయుగం

**శివపరమాత్మ మహావాక్యం:- (23-1-70)** సంగమయుగం యొక్క సమయం చాలా తక్కువ. ఇందులో 15 రోజులు కూడా చాలా ఎక్కువ సమయం. చివర వచ్చినా పురుషార్థంలో ముందుకు వెళ్ళిపోవచ్చు.

**శివపరమాత్మ మహావాక్యం:-** సంగమయుగంలో ప్రతీ ఆత్మ తన యొక్క యోగశక్తిననుసరించి వరదాత శివబాబా నుండి వరదానం పొందుతూ ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-9-75)** మొత్తం కల్పంలో ఈ సంగమయుగానికి ఉన్న వరదానం - ఇప్పుడిప్పుడే ఇవ్వటం మరియు ఇప్పుడిప్పుడే తీసుకోవటం అనగా ప్రత్యక్షఫలం. ఈ యుగంలోనే భగవంతుడైన శివపరమాత్మ ప్రత్యక్షమౌతారు. ఉన్నతోన్నతమైన బ్రాహ్మణుల ప్రత్యక్షత, మీ 84 జన్మల కథ యొక్క ప్రత్యక్షత, శ్రేష్ట ఈశ్వరీయ జ్ఞానం యొక్క ప్రత్యక్షత జరుగుతుంది. భవిష్య ప్రాలబ్ధం కంటే గొప్ప యుగం ఈ సంగమయుగం.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-1-85)** బాబా సహయోగం మరియు భాగ్యము లభించే ఈ సంగమయుగ సమయం ఇప్పుడు కొద్దిగానే ఉంది. ఇప్పుడు తండ్రి రూపంలో స్నేహం ఉన్న కారణంగా ప్రతి సమయం, ప్రతీ పరిస్థితితో సహయోగి అయి దాటిస్తున్నారు. కానీ ఈ కొద్ది సమయం తర్వాత సహయోగానికి బదులు సాక్షి అయి చూసే పాత్ర ఉంటుంది. సర్వశక్తిసంపన్నం అయినా, శక్తిననుసరించి తయారైనాగాని ఇరువురిని సాక్షి అయి చూస్తారు. వినాశనం ఇంకా ఎన్నో సంవత్సరాలు వుందని సృష్టి పరివర్తనా సమయాన్ని మరియు ప్రాప్తి సమయాన్ని రెండింటిని కలపకండి. ఈ సోమరితన సంకల్పంతో ఆలోచిస్తూ ఉండిపోకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:-(14-11-2002)** సంగమయుగంలో బాబా బ్రాహ్మణ పరివారాన్ని రచిస్తారు. అందువలన మీరు బాబాకి ప్రియంగా మరియు పరివారానికి ప్రియంగా అవ్వడం అవసరం. బ్రాహ్మణ జీవితానికి పునాది - నిశ్చయం. ఎక్కడైతే నిశ్చయం ఉంటుందో అక్కడ ప్రతీ సంకల్పంలో, ప్రతీ కార్యంలో విజయం తప్పక లభించే ఉంటుంది. సఫలత జన్మసిద్ధ అధికార రూపంలో స్వతహాగా మరియు సహజంగా ప్రాప్తిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (20-02-2005) సంగమయుగంలో అనుభవం చేసుకోలేకపోతే భవిష్య ప్రాప్తి కూడా ఉండదు. ఎందుకంటే ఈ పురుషార్థి జీవితంలో చేసే శ్రేష్ఠ కర్మల ద్వారానే భవిష్యప్రాప్తి తయారవుతుంది. అంతిమంలో అనుభవీ స్వరూపులుగా అయిపోతాం అని అనుకోకండి. సంగమయుగంలో చాలాకాలం యొక్క అనుభవం ఉండాలి.

## సాక్షిస్థితి

**శివపరమాత్మ మహావాక్యం:- (2-2-70)** సాక్షిస్థితిలో ఉంటే సాక్షాత్కారమూర్తిగా కాగలరు. వారి మస్తకంలో ఆత్మ సదా మెరుస్తూ కనిపిస్తుంది. ఎవరు ఏ ఆలోచనతో వారి ఎదురుగా వచ్చినా వారి దేహాన్ని చూడకుండా మెరుస్తున్న ఆత్మ రూపి బల్బును చూస్తారు. ఎప్పుడైతే దేహాన్ని చూడరో తమోగుణీ దృష్టి, వృత్తి కూడా సమాప్తి అయిపోతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (13-3-71)** బంధనముక్త స్థితి త్వరగా పొందాలంటే సాక్షిస్థితిలో ఉండటం ఎంతైనా అవసరం.

**శివపరమాత్మ మహావాక్యం:- (8-6-71)** సహన శీలంగా ఉన్న వారే సాక్షిస్థితిలో ఉంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (7-10-75)** రాజ ఋషి అనగా రాజు అంటే సర్వాధికారి, ఋషి అంటే బేహద్ వైరాగ్య వృత్తి కలిగియుండాలి. వీరు ప్రతీ సంకల్పం, కార్యంలో త్రికాలదర్శి అయిన కారణంగా తప్పక సిద్ధిని (సఫలత) అనుభవం చేసుకుంటారు. పురాతన స్వభావ సంస్కారాలకు ఉపరామ్‌గా, సాక్షిగా ఉంటారు. విజయీ అయ్యే బుద్ధి కలిగి ఉంటారు. ఇటువంటి గుర్తులున్న వారినే రాజ ఋషి అంటారు.

## పరిశీలనాశక్తి

**శివపరమాత్మ మహావాక్యం:- (8-5-69)** మీ ఎదురుగా ఎవరైనా కొత్తవారు వస్తే వారి చరిత్ర వినకుండా వారిని ఎలా పరిశీలిస్తారు? వారి యొక్క మానసిక తరంగాలు (వైబ్రేషన్స్) ఆధారంగా వారి వాస్తవిక స్థితి తెలుస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (9-6-69)** ఏవిధమైన విఘ్నాలను దాటాలన్నా ముఖ్యంగా పరిశీలనాశక్తి కావాలి. పరిశీలనాశక్తి పెంచుకోవటానికి మనస్సు యొక్క స్వచ్ఛత కంటే బుద్ధి యొక్క స్వచ్ఛత ఎక్కువ ఉండాలి. సంకల్పానికి బ్రేకు వేసే శక్తి మలుచుకునే శక్తి తప్పక ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-10-69)** పాండవులకు (అన్నయ్యలకు) ముఖ్యంగా పరిశీలనాశక్తి కావాలి. కారణం లౌకిక, తమోగుణీ ఆత్మల సంపర్కంలో ఎక్కువ సమయం ఉండవలసి వస్తుంది కదా! ఒకని స్మృతి (శివబాబా)లో, ఒకని కార్యంలో నిమగ్నం అయిన ఆత్మ యదార్థంగా పరిశీలించగలదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (9-6-73)** శక్తులన్నింటిలో శ్రేష్ఠ శక్తి - పరిశీలనాశక్తి. ఇది మిగిలిన అన్ని శక్తులను ధారణ చేయిస్తుంది. కారణం పరిశీలనాశక్తియే పరివర్తనకు ఆధారం. ఈ శక్తియే ఆత్మల యొక్క స్వభావ సంస్కారాలని కలిపి అందరినీ ఒకటిగా చేస్తుంది.

## సహనశీలత

**శివపరమాత్మ మహావాక్యం:- (25-1-69)** సహనశీలతకు ఆధారము - శ్వాసశ్వాసలో స్మృతి..

**శివపరమాత్మ మహావాక్యం:- (17-4-69)** సరళత మరియు సహనశీలత ఇవే సర్వస్వత్యాగికి గుర్తులు. ఎవరిలె సరళత మరియు సహనశీలత ఉంటాయో వారు ఇతరులని ఆకర్షించగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-6-69)** ఎంతగా సహనశక్తి ఉంటుందో అంతగా సేవలో సఫలత లభిస్తుంది.

సంఘటనలో ఉండేటందుకు కూడా సహనశక్తి అవసరం. అంతిమ వినాశన పరీక్షలో కూడా పాస్ అయ్యేటందుకు కూడా సహనశక్తి కావాలి. ఎంతెంత బాబాకి స్నేహి అవుతారో అంతంత సహనశక్తి వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (5-3-70)** సహనశీలతను ధారణ చేస్తే ఎందుకు అనే సంకల్పాల వరుస సమాప్తి అవుతుంది మరియు ఆసురీ సంస్కారాలపై విజయం పొందుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (30-11-70)** నమ్మకదారి మరియు ధైర్యవంతులతో పాటు సహనశక్తి గల వారిగా కూడా అవ్వాలి. అప్పుడు ఆశావాదుల నుండి సఫలతామూర్తి అయిపోతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (8-6-71)** సఫలతామూర్తులయ్యేటందుకు ముఖ్య ఆధారం సహనశీలత. సహనశీలత మరియు సరళత ఏ కార్యాన్నైనా సఫలం చేస్తాయి. సహనశీలత ఏవిధమైన కఠిన సంస్కారాలు గలవారినైనా పరివర్తన చేస్తుంది. ఎటువంటి కఠిన కార్యాన్నైనా శీతలంగా చేయగలదు. సహనశీలత గలవారు గంభీరంగా ఉంటారు. గంభీరం అంటే జ్ఞానం యొక్క లోతులకు వెళ్ళి ఏ కార్యానికి భయపడరు. బాహ్య తరంగాలకే గాక, మనసు యొక్క సంకల్పాలు తెలిసి కూడా భయపడరు. తమ సహనశీలతతో ఎదుర్కొంటారు. సహనశీలత గల వారి ముఖంలో సదా సంతుష్టత కన్పిస్తుంది. సహనశీలత చాలా ముఖ్య ధారణ. సహనశీలత మననశక్తిని ఇస్తుంది. ఆ కారణంగా ప్రతీ విషయంలో లోతులకి వెళ్ళి ఆలోచిస్తారు మరియు వారి ముఖమే గుణమూర్తిగా ఉంటుంది. సహనశీలత గల వారే డ్రామా అనే దాలుపై నిలువగలరు. వారే సాక్షి అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** సరళతతో పాటు ఎదుర్కొనే శక్తి ఉండాలి. ఎదుర్కొనేవారికి సహించేశక్తి లేకపోతే సరళత చాలా అమాయక రూపం ధారణచేసి నష్టం తీసుకువస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (30-1-88)** ఎవరైనా గౌరవిస్తే సంతోషించటం సహనశీలత కాదు. శత్రువులు, క్రోధిలు అపకారి మాటలు మాట్లాడినా ఆ సమయంలో కూడా సదా నవ్వుతూ ఉండాలి. సంకల్పమాత్రంగా కూడా వాడిపోవటం యొక్క గుర్తులు ముఖంలో ఉండకూడదు. దీనినే సహనశీలత అంటారు. మహావీర్ హనుమంతుడు పెద్ద పర్వతాన్ని కూడా బంతివలె తెచ్చాడు అని శాస్త్రాలలో చూపిస్తారు కదా!

**శివపరమాత్మ మహావాక్యం:-** (16-02-2000) చిన్నచిన్న విషయాలు అనే ఆటబొమ్మలతో ఉండి సమయాన్ని పోగొట్టుకుంటున్నారు. ఇవి మార్గమధ్యలో దృశ్యాలు. భిన్నభిన్న సంస్కారాల యొక్క విషయాలు, నడవడిక, ఇవన్నీ సంపూర్ణగమ్యం యొక్క మార్గంలో దృశ్యాలు. ఇలాంటి విషయాలు ఆలోచించడం, వాటి ప్రభావంలోకి రావడం, వాటిలో సమయం పోగొట్టుకోవడం, వాటిని ఆసక్తిగా వినడం, వినిపించడం, ఆ వాతావరణాన్ని తయారుచేయడం... ఇవి సంపూర్ణ గమ్యం నుండి దూరం చేసేస్తాయి లేదా మిమ్మల్ని మధ్యలో ఆపివేస్తాయి. చాలా శ్రమ చేస్తున్నారు, బాబా సమానంగా అవ్వవలసిందే అని చాలా కోరిక ఉంది, శుభసంకల్పం, శుభ కోరిక ఉంది. కానీ శ్రమ చేస్తూ కూడా ఆగిపోతున్నారు. రెండు కళ్ళు ఉన్నాయి, రెండు చెవులు ఉన్నాయి, నోరు ఉంది కదా; కనుక వినవలసి వస్తుంది, మాట్లాడవలసివస్తుంది అంటున్నారు. కానీ బాబా యొక్క పాత స్లోగన్ సదా స్మృతి ఉంచుకోండి - చూస్తూ కూడా చూడకండి, వింటూ కూడా వినకండి. వినిన దాని గురించి ఆలోచించకండి. వింటూ లోపల ఇముడ్చుకోండి, వ్యాపింపచేయకండి. ఈ పాత స్లోగన్ గుర్తు ఉంచుకోవడం చాలా అవసరం. ఎందుకంటే ఎలాగైతే అందరికీ పాత శరీరం యొక్క కర్మలఖాతా రోగాల రూపంలో పూర్తవుతుందో అదేవిధంగా పాత సంస్కారాల యొక్క పాతరోగాలు కూడా అన్నీ బయటకు వచ్చి సమాప్తి అవుతాయి. కనుక ఇంకా విషయాలు పెరిగిపోతున్నాయి ఏమిటో తెలియడం లేదు. మొదట్లో ఇవి లేవు అని ఇలా భయపడకండి. ఏవైతే ఆదిలో లేవో ఆ విషయాలు వస్తాయి. రావలసిందే! మీ యొక్క ఎదుర్కొనేశక్తి, సహనశక్తి, మలచుకునేశక్తి, నిర్ణయశక్తికి పరీక్ష. పది సం॥ల పరీక్షపేపర్ వస్తుందా ఏమిటి? దీ:సా, వీ:సా, యొక్క పరీక్ష పేపర్ రావాలా లేదా? అందువలన ఏమి జరుగుతుంది అని భయపడకండి. ఇది జరుగుతుంది, అది జరుగుతుంది అని ఆటను చూడండి. ఈ పేపర్స్‌లో పాస్ అయ్యి పాస్-విత్-ఆనర్ అవ్వండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-10-2002) మీ సహనశీలత ద్వారా నిందించేవారు కూడా మీకు దగ్గర అవుతారు. సహనశీలతలో అంత శక్తి ఉంది. కనుక కొద్దిగా సహించవలసి ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (20-02-2005) సహనశక్తి యొక్క ఫలం చాలా మధురంగా ఉంటుంది. సహించవలసి

ఉంటుంది కానీ ఫలం చాలా మధురంగా ఉంటుంది. ఇంటింటిని స్వర్గంగా తయారు చేసుకుంటాం, మందిరంగా తయారు చేసుకుంటాం, ఆశ్రమంగా తయారు చేసుకుంటాం - అనేవారు చేతులెత్తండి. ఒకరిని చూసి ఒకరు చేతులెత్తకండి. మీవద్దకు కొంచెం క్రోధం, లోభం, మోహం, అభిమానం పొరపాటున వచ్చేసినా కానీ తిరిగి బాబాకు ఇచ్చేయాలి. బాబా! ఇది మీకు ఇచ్చేసిన వస్తువు. మీదే భారం, నాది కాదు అని. బాబా సాగరుడు కదా! ఆ సాగరంలో కలిపివేయాలి. మీరు ఉపయోగించుకోకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-02-2006) ఎవరిలోనైతే సహనశక్తి, ఇముడ్చుకునే శక్తి ఉంటాయో, వారు సహజంగా క్రోధముక్తులు అవుతారు.

## అతీంద్రియ సుఖం

**శివపరమాత్మ మహావాక్యం:- (17-5-69)** జ్ఞానం యొక్క విషయాలలో మగ్నస్థితిలో ఉన్నప్పుడు మాత్రమే అతీంద్రియ సుఖం వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-1-71)** అతీంద్రియ సుఖం ద్వారా ఇంద్రియాల సుఖం సమాప్తి అవుతుంది. ఇంద్రియాల సుఖం దుఃఖాన్నిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-(3-5-71)** మాయతో మాటిమాటికి యుద్ధం చేసే సంస్కారం మిగిలివుంటే అతీంద్రియ సుఖం రాదు. అతీంద్రియసుఖం స్థిరంగా, అచంచలంగా ఉన్నప్పుడే బాబా వారసత్వానికి అధికారి అవుతారు. వారసులకు శివబాబా తనదంతా అర్పణ చేస్తారు.

## ప్రేమ

**శివపరమాత్మ మహావాక్యం:- (25-1-69)** జ్ఞాన సహితంగా ఏదైతే ప్రేమ వున్నదో అదియే యదార్థమైన ప్రేమ.

**శివపరమాత్మ మహావాక్యం:- (2-2-72)** ప్రీతిబుద్ధి ఆత్మలు సదా బాబాకి సమ్ముఖంగా ఉన్న కారణంగా వారి నోటి నుండి వారి మనస్సు నుండి సదా ఇదే మాట వస్తుంది – నీతోనే తింటాను, నీతోనే కూర్చుంటాను, నీతోనే సర్వ సంబంధాలు నిలుపుతాను మరియు సర్వ ప్రాప్తులు పొందుతాను అని. వారు నోటి ద్వారా మాట్లాడకపోయినా కానీ నయనాలు మాట్లాడతాయి. తనువు ఏదొక సమయంలో వినాశనం అయిపోతుంది అని స్మృతి ఉండటం ద్వారా ప్రీతిబుద్ధి అవుతారు. అంతిమంలో అజ్ఞానులు కూడా బాబాని స్మృతి చెయ్యడానికి తప్పక ప్రయత్నిస్తారు కానీ పరిచయం లేని కారణంగా ప్రీతిని జోడించలేరు, ఇది అంతిమ సమయం కాదు అంతిమ ఘడియ అని స్మృతి ఉండటం ద్వారా ఇంకెవ్వరూ స్మృతి ఉండరు. ఈవిధంగా ప్రీతి బుద్ధిగా అయ్యారా!

**శివపరమాత్మ మహావాక్యం:-(18-1-73)** ఏ వస్తువుపైనైనా ప్రేమ ఉంటే బాబాపై ఉండే మనస్సు యొక్క ప్రేమలో శాతం వచ్చినట్లే. ఎక్కడ ప్రేమ లేదో అక్కడ నాది అనేది వస్తుంది. అక్కడ శివబాబా తోడు ఉండరు. శివబాబాపై ప్రేమలో శాతం ఉంటే స్వయం పరిపక్వం కాలేరు, ఇతరులను పరిపక్వం చేయలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (6-2-80)** దయాహృదయులుగా ఎందుకవటం లేదంటే దయాభావనకు బదులు అహంభావంలోకి వచ్చేస్తున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (19-12-83)** కొత్తవారు ముందుకి వెళ్ళటానికి కేవలం ఒక విషయం జ్ఞాపకం ఉంచుకోండి. శివబాబా ప్రేమకు దాహంతో కాదు, పాత్రులుగా అవ్వాలి. వారే సుపుత్రులు.

**శివపరమాత్మ మహావాక్యం:-(18-3-87)** సర్వసంబంధాల యొక్క అనుభూతి ఒక్క బాబాతో మనసు ద్వారా చేసుకోవాలి. కేవలం సంబంధం ద్వారా కాదు. సర్వం అనే పదాన్ని సమయ ప్రమాణంగా సంబంధం యొక్క

అనుభూతి ద్వారా లేక జ్ఞానం ఆధారంగా సంబంధం ఉంటోందా! లేక మనస్సు యొక్క అనుభూతితో ఉంటోందా? పై మూడింటిలో కేవలం మనసు యొక్క అనుభూతి ద్వారానే సత్యమైన బాబా రాజీ అవుతారు. సంతుష్టతయే దీనికి గుర్తు. అనుభూతితో పాటు ప్రాప్తి స్వరూంగా కూడా ఉండాలి. ఇదే సత్యమైన ప్రేయసికి గుర్తు.

మనస్సు యొక్క ఆకలి అంటే గౌరవ మర్యాదలు, వాతావరణం, సాధనాలు మంచిగా ఉండాలనుకోవటం. కానీ వీటని జయించి మనస్సులో ఒక్క అవినాశి తండ్రి శివబాబాను ఉంచుకోవటమే తృప్తి ఆత్మగా అవ్వటం. ఇదే సత్యమైన ప్రేయసికి గుర్తు.

**శివపరమాత్మ మహావాక్యం:-** పరమాత్మ ప్రేమ దూరదూరాల నుండి ఆకర్షించి తీసుకువస్తుంది. ఏవిధమైన పరిస్థితులైనా కానీ పరమాత్మ ప్రేమ ముందు పరిస్థితులు నిలువలేవు. పరమాత్మ ప్రేమ బుద్ధిమంతులకు బుద్ధి అయ్యి పరిస్థితిని శ్రేష్ట స్థితిలోకి మారుస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (7-3-90)** శివబాబాతో అచంచల, అఖండిత, తెగిపోని ప్రేమ, నిశ్చయం ఎలా అయితే ఉందో అలాగే బ్రాహ్మణ ఆత్మలు నెంబర్‌వార్ అయినా కానీ అందరిపట్ల ఉండే ఆత్మిక ప్రేమ అచంచలంగా, అఖండితంగా ఉందా? రకరకాల నడవడిక, సంస్కారాలు చూసి ప్రేమిస్తే అది అచంచల లేదా అఖండిత ప్రేమ కాదు. ఇతరులకి మీ పట్ల లేదా మీకు ఇతరుల పట్ల నడవడిక లేదా సంస్కారం మనస్సుకి నచ్చకపోతే ప్రేమలో శాతం తగ్గిపోతుంది కానీ ఆ ఆత్మని శ్రేష్ట ఆత్మభావనతో, ఆత్మిక ప్రేమ ఇస్తే దానిలో లోపం ఉండదు. ఎటువంటి సంస్కారాలు, నడవడిక కల్గిన వారైనా కానీ బ్రాహ్మణ ఆత్మ కనుక మొత్తం కల్పంలో అచంచల సంబంధం ఉంటుంది. ఈశ్వరీయ పరివారంవారిగా, బాబా ప్రతీ ఆత్మని విశేషంగా భావించి ఈశ్వరీయ పరివారంలోకి తీసుకువచ్చారు, మీకు మీరు రాలేదు, బాబా తీసుకువచ్చారు. కనుక బాబాని ఎదురుగా ఉంచుకుని ప్రతీ ఆత్మ పట్ల ఆత్మిక అచంచల ప్రేమ ఉండాలి. ఏ ఆత్మ యొక్క ఏ విషయం అయినా మీకు నచ్చకపోతే ఆ ఆత్మతో ప్రేమ తగ్గిపోతుంది. కానీ ఆ సమయంలో బుద్ధిలో ఒక్క విషయం స్మృతిలో ఉంచుకోవాలి ఏమిటంటే ఈ ఆత్మని బాబా ఎన్నుకున్నారు అంటే ఏదొక విశేషత ఉంటుంది అందుకే బాబా ఎన్నుకున్నారు అనుకోవాలి. మొదట్లో బాబా పిల్లలకి ఇదే చెప్పేవారు. ఎవరిలోనైనా 36 గుణాలలో 35 అవగుణాలు ఉండిపోయినా ఒక మంచి గుణం మాత్రం ఉంటుంది అందుకే బాబా ఎన్నుకున్నారు. బాబా వారిలో 35 అవగుణాలు చూసారా? లేక ఒక గుణం చూసారా? ఏం చూసారు? అన్నింటికంటే ఉన్నతమైన విశేషత లేక గుణం బాబాని గ్రహించే బుద్ధి, బాబావారిగా అయ్యే ధైర్యం, బాబాతో ప్రేమ ఉంచుకునే విధి. ఇది మొత్తం కల్పంలో ధర్మపితలలో, రాజ్యనేతలు, ధనవంతులలో కూడా లేదు కానీ ఆ ఆత్మలో ఉంది. బాబా మీ అందరినీ అడుగుతున్నారు - మీరు బాబా దగ్గరికి వచ్చేముందు గుణసంపన్నులు అయ్యే వచ్చారా? అని. బాబా మీ బలహీనతలను చూసారా? ఏ ఆత్మనైనా విశేషాత్మగా భావించి సంబంధ, సంపర్కంలోకి వచ్చి బాబాని ఎదురుగా ఉంచుకున్నట్లయితే ఆ ఆత్మపై స్వతహాగానే ఆత్మిక ప్రేమ కలుగుతుంది. బాబాకి స్నేహితో పాటూ, సర్వులకి స్నేహిగా అవుతారు. మరియు ఆత్మిక స్నేహం ద్వారా అందరి నుండి సదా సద్భావన, సహయోగం యొక్క భావన ఆశీర్వాదాల రూపంలో ప్రాప్తిస్తాయి. దీనినే ఆత్మిక శ్రేష్ట సంభాళనా శక్తి అని అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (13-12-92)** మొత్తం కోట్లాది ఆత్మలు ఒకటి అయినా, ప్రకృతి, మాయ పరిస్థితులు అన్నీ కలిసి పరమాత్మ ప్రేమలో ఉన్న ఆత్మను వేరు చేయాలన్నా వేరు చేయలేవు. పరమాత్మ కలయిక నుండి వేరు చేసే బలం వేటికీ లేదు. దానినే సత్యమైన ప్రేమ అంటారు. ప్రేమని తొలగించేవారు తొలగిపోతారు కానీ ప్రేమ తొలగదు. ఈ సమయంలోని పరమాత్మ ప్రేమ అనేక జన్మలు ప్రేమ సంపన్న జీవితం యొక్క ప్రాలబ్ధం తయారుచేస్తుంది. ప్రాప్తి పొందే సమయం ఇదే. లవలీన ఆత్మలను ఎదుర్కొనేటందుకు సమీపంగా వచ్చే ధైర్యం ఎవరికీ ఉండదు. కానీ కేవలం ప్రేమించేవారిగా కాదు, లీనం అయిపోండి.

**శివపరమాత్మ మహావాక్యం:-(26-3-93)** మహానతకి గుర్తు నిర్మాణత. ఎంత నిర్మాణముగా అవుతారో అంత అందరి మనస్సులో మహాన్‌గా స్వతహాగా అవుతారు. నిర్మాణత లేకుండా అందరికీ మాస్టర్ సుఖదాతగా కాలేరు.

నిర్మాణత నిరహంకారిగా సహజంగా చేస్తుంది. నిర్మాణత బీజం మహానత యొక్క ఫలాన్ని స్వతహాగానే ఇస్తుంది. నిర్మాణత అందరి మనస్సులో నిర్మాణ ఆత్మ పట్ల సహజప్రేమ యొక్క స్థానం తయారుజేస్తుంది. నిర్మాణ ఆత్మ మహిమాయోగ్యంగా స్వతహాగా అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-**(11-03-81) సర్వ సంబంధాల ప్రేమ ఒక్క శివబాబా నుండి పొందవచ్చు. కొందరికి టీచర్ ఇష్టంగా అనిపిస్తారు, కొందరికి ప్రియుడు ఇష్టంగా అనిపిస్తారు. కొందరికి స్నేహితుడు మంచిగా అనిపిస్తారు. కానీ ఉన్నది ఒక్కరే కదా! అందువలన ఒకనితోనే ఏ సంబంధం జోడించినా సర్వప్రాప్తి స్వరూపంగా అయిపోతారు. ఇదే గారడీ. ఒకనితోనే ఏ సంబంధం కావాలంటే ఆ సంబంధం జోడించవచ్చు. ఇంకెక్కడికీ వెళ్ళవలసిన అవసరం లేదు. దీని ద్వారా ఇంకొకరు కావాలి అనే కోరిక సమాప్తి అయిపోతుంది. ఒక్క శివబాబాతోనే సర్వసంబంధాల యొక్క ప్రేమను నిలుపుకునే అనుభవీగా అయిపోయారా?

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-97) ఎవరు ఎలావున్నా కానీ అసహ్య భావన రాకూడదు. వీరు మారరు, వీరు ఇంతే అని అనకూడదు. ఇప్పుడు దయాహృదయులుగా అయ్యే అవసరం ఉంది. ఎందుకంటే కొంతమంది పిల్లలు బలహీనంగా ఉన్న కారణంగా తమ శక్తి ద్వారా పెద్ద సమస్యలను దాటలేకపోతున్నారు. కనుక మీరు సహయోగీ అవ్వండి. కేవలం శిక్షణ ద్వారా కాదు, ఈరోజుల్లో ప్రేమ లేదా శుభభావన లేకుండా శిక్షణ రూపంలో చెబితే ఎవరూ వినడం లేదు, ఇది అంతిమ ఫలితం. శిక్షణ పనిచేయడం లేదు. కానీ శిక్షణతోపాటు శుభభావన, దయహృదయులు అవ్వండి. ఇది సహజంగా పనిచేస్తుంది. బ్రహ్మాబాబాను చూడండి, ఈరోజు ఈ పిల్లవాడు తప్పు చేశాడు అని తెలుసు, అయినప్పటికి ఆ పిల్లవానికి శిక్షణను కూడా పద్ధతితో ఇచ్చేవారు మరియు వారికి చాలా ప్రేమ యిచ్చేవారు. దానిద్వారా బాబాకి మాపై ప్రేమ ఉంది అని అర్థం చేసుకుని ఆ ప్రేమలో తమ పొరపాటుని అనుభవం చేసుకునే శక్తి కూడా వారిలో వచ్చేది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (06-03-97) వస్తువు పెద్దది కాదు కానీ వస్తువులో ప్రేమ నిండి ఉంటే ఆ చిన్న వస్తువు కూడా గొప్పది అయిపోతుంది. కనుక బాప్‌దాదా వస్తువుని చూడటం లేదు, కాగితపు కార్డులను లేదా ఉత్తరాలను చూడటం లేదు. కానీ వాటిలో నిండివున్న మనస్సు యొక్క ప్రేమని, స్నేహాన్ని చూస్తున్నారు. అందువలనే బాబా దగ్గర ప్రేమ (స్నేహం) యొక్క మ్యూజియం ఉంది అని చెబుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-**(25-11-2000) 95% ఎవరైనా సంస్కారానికి వశమై, పరవశమై, పైకి క్రిందకి చేసినా కానీ వారిలో కూడా 5% మంచి ఉంటుంది. మీరు ఐదు శాతం మంచిని తీసుకుని మొదట వారిలో ధైర్యం నింపండి, ఇది చాలా మంచిగా చేశారు అనండి. తర్వాత వారికి ఇది మంచిగా చేసుకోండి అని చెప్పండి, అప్పుడు వారు ఫీల్ అవ్వరు. ఒకవేళ మీరు ఎందుకు చేశారు, ఇలా చేయకూడదు, ఇలా చెప్తే మొదటే తెలియకుండానే సంస్కారానికి వశమై ఉన్నారు కనుక నీరసం అయిపోతారు, ఉన్నతి చేసుకోలేరు. ఐదు శాతం మంచికి ధైర్యం ఇప్పించండి. ఈ విషయం మీలో మంచిగా ఉంది, ఇది మీరు మంచిగా చేయగలరు. మరలా వారికి ఆ సమయం మరియు స్వరూపం తెలుసుకుని విషయం చెబితే పరివర్తన అయిపోతారు. ధైర్యం ఇవ్వండి. పరవశం అయిన ఆత్మలో ధైర్యం ఉండదు. బాబా మిమ్మల్ని ఎలా పరివర్తన చేశారు? మీ లోపాలను వినిపించారా? మీరు వికారీలు, మీరు మురికివారు అని అన్నారా? మీకు స్మృతి ఇప్పించారు - మీరు ఆత్మ, ఈ శ్రేష్ఠ స్మృతితో మీలో సమర్థత వచ్చింది, పరివర్తన చేసుకున్నారు. అలాగే వారికి ధైర్యం యొక్క స్మృతి యిప్పించండి. స్మృతి సమర్థతను స్వతహాగానే ఇప్పిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-12-2005) బ్రాహ్మణజీవితంలో పరమాత్మ ప్రేమ తక్కువగా అనుభవం అయితే జీవితం రమణీయంగా అనిపించదు, నిస్సారంగా ఉంటుంది. పరమాత్మ ప్రేమయే బ్రాహ్మణ జీవితంలో సదా సహయోగం కూడా యిస్తూ ఉంటుంది. మరియు తోడుగా, సదా సహయోగిగా ఉంటుంది. ఎక్కడ ప్రేమ, తోడు ఉంటుందో అక్కడ అన్నీ సహజం మరియు సరళం అవుతాయి. శ్రమ అనుభవం అవ్వదు. ఈవిధమైన అనుభవం ఉంది కదా! పరమాత్మ ప్రేమలో ఉన్నవారు ఏ వ్యక్తి లేదా సాధనాల యొక్క ఆకర్షణలోకి రారు. ఎందుకంటే పరమాత్మ ప్రేమ అనేది ఎలా అనుభవం చేయిస్తుందంటే, సదా ప్రేమ కారణంగా లవలీనం అయిపోతారు. దీనినే ప్రజలు పరమాత్మలో లీనం అయిపోవడం అనుకుంటారు. పరమాత్మలో లీనం అవ్వరు కానీ పరమాత్మ ప్రేమలో లీనం అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (03-02-2006) పరమాత్మ ప్రేమను మొత్తం కల్పంలో ఈ సంగమయుగ

సమయంలోనే అనుభవం చేసుకుంటారు. మిగతా సమయం అంతా ఆత్మల ప్రేమను, మహానాత్మల ప్రేమను, ధర్మాత్మల ప్రేమను అనుభవం చేసుకుంటారు. కానీ ఇప్పుడు పరమాత్మ ప్రేమకు అధికారులు అయ్యారు.
**శివపరమాత్మ మహావాక్యం:-** (16-11-2006) ఆఖరి నంబరు బిడ్డపై కూడా బాబాకి అతి ప్రేమ ఉంటుంది. ఆఖరి నెంబరు అయినా కానీ బాబాకి బిడ్డయే కదా!

## ఎడ్వాన్సుపార్టీ కర్తవ్యం (సూక్ష్మవతనంలో)

**శివపరమాత్మ మహావాక్యం:-**(18-1-86) ఎడ్వాన్స్‌పార్టీ ఆత్మలు కొంతమంది స్వయం శ్రేష్ఠ ఆత్మలను ఆహ్వానించడానికి తయారయ్యారు మరియు అది జరుగుతుంది. కొంతమంది తయారు చేయడంలో నిమగ్నం అయ్యారు. వారి సేవావిధానం మిత్రత మరియు సమీపతకు సంబంధం ఉంది. వారితో ఏమి జ్ఞానచర్చ చేయటంలేదు కానీ జ్ఞానీఆత్మ సంస్కారం ఉన్న కారణంగా ఒకరికొకరు శ్రేష్ఠసంస్కారం, శ్రేష్ఠ వైబ్రేషన్ మరియు సదా పవిత్రత మరియు వారి సంతోషముఖం ఒకరికొకరు ప్రేరణ ఇచ్చే కార్యం చేస్తుంది. " మనవారు " దీని ఆధారంగా ఒకరికొకరు గ్రహిస్తున్నారు. ఇప్పుడు సమయం సమీపంగా వస్తుంది కనుక ఎడ్వాన్స్‌పార్టీ యొక్క కార్యం తీవ్రంగా జరుగుతుంది. ఇలా ఇవ్వటం,తీసుకోవటం వతనంలో జరుగుతుంది. జగదాంబ పిల్లలందరికీ రెండు మధురమాటలు చెప్తున్నారు. ఆ రెండు మాటలలో అందరికీ స్మృతి ఇప్పించింది. సఫలతకి ఆధారం - సహనశక్తి లేదా ఎదుర్కొనేశక్తి. ఈ విశేషతల ద్వారా సఫలత సహజంగా, శ్రేష్ఠంగా అనుభవం అవుతుంది. ఈరోజు సంభాషణ రోజు. విశేషంగా కలయికతో పాటు ప్రతి ఒక్కరు తమ అనుభవాన్ని వర్ణన చేస్తున్నారు. ఇంకా ఎవరు చెప్పారు? (విశ్వకిషోర్‌దాదా) ఈయన తక్కువ మాట్లాడతారు.ఆయన కూడా ఒక మాటలో మొత్తం అనుభవం చెప్పారు. ఏ కార్యంలో అయినా సఫలతకి ఆధారం - స్థిరమైన నిశ్చయం మరియు సంపన్ననషా.నిశ్చయం స్థిరంగా ఉంటే స్వతహాగానే ఇతరులకి సంతోషం అనుభవం చేయించగలరు. అందువలనే నిశ్చయం మరియు నషా సఫలతకి ఆధారం. ఇది ఆయన అనుభవం. ఎలా అయితే సాకార బ్రహ్మాబాబాకి నేను భవిష్యత్తులో విశ్వమహారాజు అవుతాను అని సదా నిశ్చయం నషా ఉండేదో అలాగే విశ్వకిషోర్‌దాదాకు కూడా మొదటి విశ్వమహారాజు యొక్క మొదటి రాజకుమారుడిని ఈ నషా వర్తమానంలో మరియు భవిష్యత్తులో స్థిరంగా ఉంది. కనుక సమానత అయ్యింది కదా! దీదీ ఏమి చెప్పారు? ఆమె అంటున్నారు - మీరు అందరికీ సూచన ఇవ్వకుండా ఎందుకు పిలిచారు? అని. శెలవు తీసుకుని వస్తాను కదా అన్నారు. బాబా పిల్లలతో ఆత్మికసంభాషణ చేస్తున్నారు. దేహసహితంగా దేహసంబంధాలు,దేహసంస్కారాలు అన్ని సంబంధాలు లౌకికం నుండి అలౌకికంగా అయ్యాయి కదా! అలౌకిక సంబంధాల నుండి, దేహం నుండి, సంస్కారాల నుండి నష్టోమోహగా అయ్యి నీ బాధ్యతకు చేరుకున్నావు.విశ్వకిషోర్‌దాదాకు మొదట తెలిసింది కానీ వెళ్ళిపోయే సమయంలో అది కూడా మర్చిపోయారు. ఇది కూడా డ్రామాలో నష్టోమోహ అయ్యే విధి నిర్ణయం అయిన దానిని రిపీట్ చేస్తున్నారు. ఎందుకంటే కొంచెం మీ శ్రమ మరియు కొంచెం బాబా కర్మబంధన తొలగించడంలో డ్రామానుసారం సహాయకారి అవుతారు. కానీ బాబా సహాయం గుప్తంగా ఉంటుంది. చాలా కాలం నుండి సహయోగి పిల్లలకు ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు అనే ముఖ్య సబ్జక్టులో పాస్ అయిన వారికి బాబా విశేషంగా ఆ సమయంలో తప్పకుండా సహాయం చేస్తారు. కొంతమంది వీరందరు కర్మాతీతం అయిపోయారు ఇదే కర్మాతీతస్థితి అని భావిస్తున్నారు కానీ ఆది నుండి సహయోగి పిల్లలకు విశేష సహయోగం లభిస్తుంది.
అందువలన మీ శ్రమ కనిపిస్తుంది. కానీ బాబా సహాయం ఆ అంతిమంలో ఎక్కువ మార్కులు ఇచ్చి పాస్‌విత్ఆనర్ చేస్తుంది. అది గుప్తంగా ఉంటుంది. అందువలన ఇలా జరిగిందా అనే ప్రశ్న వస్తుంది కానీ ఇది సహయోగానికి రిటన్. మనస్సుతో సహయోగి అయిన వారికి ఆ సమయంలో రిటన్‌లో ఎగ్స్ట్రా మార్కులు లభిస్తాయి. ఈ రహస్యాన్ని అర్థం చేసుకున్నారా? అందువలన నష్టోమోహ విధి ద్వారా ఎగ్స్ట్రామార్కుల బహుమతి ద్వారా సఫలత పొందారు. చివరికి ఏమౌతుంది? అని అడుగుతున్నారు కదా! ఈరోజు ఈ ఆత్మికసంభాషణ వినిపిస్తున్నారు.

దీదీ ఏమన్నారు? ఆమె అనుభవం అందరికీ తెలుసు కదా! ఆమె ఇదే మాట చెప్పేవారు – సదా బాబా మరియు దాదా యొక్క వ్రేలు పట్టుకోండి మరియు వ్రేలు ఇవ్వండి. రెండు రూపాల ద్వారా వ్రేలు పట్టుకుని వెంట అనుభవం చేసుకుని నడవటం ఇదే నా సఫలతకు ఆధారం. ఇదే ఆత్మికసంభాషణ జరిగింది. అది రత్నాల సంఘటనలో దీదీ ఎలా మిస్ అయ్యారు? అందువలన దీనిలో ఉన్నారు. ఇవి ఎడ్వాన్స్‌పార్టీ యొక్క విషయాలు. మీరు ఏం చేస్తారు? ఎడ్వాన్స్‌పార్టీ తన పని తను చేస్తుంది. మీరు ఎడ్వాన్స్‌గా బలం నింపండి. దాని ద్వారా పరివర్తన యొక్క కోర్స్ పూర్తి అవుతుంది. ఎందుకంటే అది పునాది. బేహద్‌సేవయే బేహద్‌బాబాని ప్రత్యక్షం చేస్తుంది. ప్రత్యక్షత యొక్క నగాధా తొందరగా ఈ సృష్టిపై మ్రోగుతూ వినిపించాలి. నలువైపులా ఒకే నగాధా ఒకే పాటలో మ్రోగుతుంది. లభించారు, వచ్చారు అని. ఇప్పుడు చాలా పని ఉంది. మీరు అర్థం చేసుకుంటే పూర్తి అవుతుంది. ఇప్పుడు వాణీ ద్వారా మార్చే కార్యం నడుస్తుంది. ఇప్పుడు వృత్తి ద్వారా వృత్తులు మారతాయి. ఇప్పుడు ఈ రీసెర్చ్ ప్రారంభం కాలేదు. కొద్ది కొద్దిగా చేస్తే ఏమి అవుతుంది? ఈ సూక్ష్మసేవ స్వతహాగానే కొంతమంది బలహీనతలను తొలగిస్తుంది. ఇది ఎలా అవుతుంది అని కొంతమంది భావిస్తున్నారు. ఎప్పుడైతే ఈ సేవలో బిజీ అవుతారో అప్పుడు స్వతహాగానే వాతావరణం ఇలా తయారవుతుంది, తమ బలహీనతలు స్వతహాగానే అనుభవం అవుతాయి మరియు వాయుమండలం కారణంగా స్వయమే సిగ్గుపడి పరివర్తన అవుతారు. చెప్పవలసిన అవసరం ఉండదు. ఇప్పటివరకు చెప్పి చూసాము. ఇప్పుడు ఈ పద్ధతి తయారుచేయండి. జిజ్ఞాసువులు చాలా మంది పెరగాలి అని దీని గురించి చింత చేయకండి. ఇల్లు కూడా పెద్దది కావాలి, దీని గురించి కూడా చింత చేయకండి అన్నీ లభిస్తాయి. ఈ విధి ఎలాంటిదంటే సిద్ధిస్వరూపంగా అయిపోతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** గర్భమహల్ తయారుచేయాలి. అప్పుడే యోగబలం యొక్క కొత్త రచన ప్రారంభం అవుతుంది. యోగబలం కొరకు మనసా శక్తి ద్వారానే స్వయం నిమిత్తం కాగలరు. లేకపోతే సాకార సహయోగం సమయం పరిస్థితులు ప్రమాణంగా ప్రాప్తి లభిస్తుంది. ఆ సమయంలో మనసా శక్తి అంటే శ్రేష్ట సంకల్పశక్తి, ఒకనితో లైన్ స్పష్టంగా లేకపోతే మీ బలహీనతలు పశ్చాత్తాపరూపంలో భూతాలువలె అనుభవం అవుతాయి. ఎందుకంటే బలహీనత స్మృతి రావటం వలన భయం భూతంలా అనుభవం అవుతుంది. అందువలన ఇప్పటినుండి విశాల సేవ కొరకు, స్వరక్షణ కొరకు మనసాశక్తి మరియు నిర్భయతాశక్తి జమ చేసుకోండి. అప్పుడే అంతిమంలో బేహద్ కార్యంలో సహయోగి అయ్యి బేహద్ విశ్వరాజ్యాధికారి అవుతారు. ఇప్పుడు మీ తోడుగా ఉండేవారు, సహయోగులు ఎదురుచూస్తున్నారు. కార్యం వేరు వేరు అయినా పరివర్తనకు ఇద్దరూ నిమిత్తులే.

**శివపరమాత్మ మహావాక్యం:-** వారసుల క్వాలిటీ తయారుచేయండి. ఇక్కడ వారసులను తయారుచేస్తే అక్కడ ఎడ్వాన్స్‌పార్టీ కూడా ప్రత్యక్షం అవుతుంది. మరియు బాబా పేరు యొక్క, ప్రత్యక్షత యొక్క నగాధా నలువైపుల మ్రోగుతుంది. ఇప్పటివరకు ఫలితంలో మీరు కూడా మంచిపని చేస్తున్నారు అంటున్నారు. లేదా కొంతమంది అయితే మీరే చేస్తున్నారు అంటున్నారు. కానీ చేయించే పరమాత్మ వైపు ధ్యాస వెళ్ళాలి. శివపరమాత్మ యొక్క ఈ కార్యం నడుస్తుంది - అది ఇప్పుడు గుప్తంగా ఉంది. పిల్లలు తమయొక్క శక్తితో, స్నేహంతో బాబాని ప్రత్యక్షం చేయడానికి మంచి పురుషార్థం చేస్తున్నారు కానీ ఎప్పటి వరకు స్నేహి, సహయోగి అవ్వరో అప్పటివరకు బాబా ప్రత్యక్షత మైదానంలోకి రాదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (03-04-97) ఎడ్వాన్స్‌పార్టీలో మాకు ఏదైతే జన్మ లభించిందో అది విశేష కార్యం కోసం యిచ్చారు. ఎక్కువమంది మంచి మంచి యోగి ఆత్మలు, జ్ఞాని ఆత్మలు, మహావీర్ ఆత్మలు కూడా చాలామంది ఎడ్వాన్స్‌పార్టీలోకి వెళ్ళారు. మరియు వారివెంట వెళ్ళినవారు కూడా చాలామంది స్నేహీ, గుప్త యోగి ఆత్మలు. కల్తీ అందరిలో ఉంటుంది కానీ మీ లెక్కతో ఎవరినైతే మహారథీ అనడం లేదో, సాధారణం అని భావిస్తున్నారో వారు కూడా స్నేహం కారణంగా యోగంలో శక్తిశాలీగా ఉన్నారు. మరియు విశేషంగా యోగం యొక్క శక్తిలో ముందు ఉన్నటువంటి ఆత్మలు కూడా. వారు యోగబలం ద్వారా జన్మ యివ్వడానికి నిమిత్తంగా అయ్యి, క్రొత్త సృష్టి స్థాపన చేస్తున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-2000) మేము తయారైపోయాము అని ఎడ్వాన్స్‌పార్టీవారు చెబుతున్నారు. ఏ విషయం కోసం తయారయ్యారు? ప్రత్యక్షతా నగాఢా మ్రోగించగానే మేమందరం ప్రత్యక్షం అయ్యి, క్రొత్త సృష్టి యొక్క రచనకి నిమిత్తంగా అవుతాము అని వారు చెబుతున్నారు. మేము ఆహ్వానం చేస్తున్నాము, క్రొత్త సృష్టి యొక్క రచన చేసేవారు రావాలి అని. ఇప్పుడు కార్యం అంతా మీపైన ఉంది. ఇప్పుడు ఆత్మిక తండ్రి వచ్చేశారు, వచ్చేశారు.... అనే నగాఢా మ్రోగించండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (19-03-2000) ఎడ్వాన్స్‌పార్టీ యొక్క పాత్ర యిప్పటివరకు గుప్తంగా ఉంది. వారు ఏమి చెప్తున్నారు? అని మీరు అనుకుంటున్నారు కదా! వారు మిమ్మల్ని ఆహ్వానం చేస్తున్నారు - సంపూర్ణంగా అయ్యి దివ్యజన్మ ద్వారా క్రొత్త సృష్టికి నిమిత్తం అవ్వండి అని. అందరూ తమ పాత్రతో ఆనందంగా ఉన్నారు. మేము సంగమయుంగం నుండి వచ్చాము అని మాత్రం వారికి స్మృతి లేదు. దివ్యత, పరమాత్మ సంలగ్నత ఉంది కానీ జ్ఞానం పూర్తిగా లేదు. అతీత స్థితి ఉంది కానీ ఒకవేళ జ్ఞానం కనుక ప్రత్యక్షం అయితే అందరూ పరుగుపెట్టుకుని మధుబన్ వచ్చేస్తారు కదా! కానీ వీరి యొక్క పాత్ర అతీతమైనది. జ్ఞానం యొక్క శక్తి ఉంది, శక్తి తక్కువ అవ్వలేదు. నిరంతరం మర్యాదాపూర్వక ఇంటి వాతావరణం, తల్లి తండ్రి యొక్క సంతుష్టత మరియు స్థూల సాధనాలు అన్నీ ఉన్నాయి. మా యొక్క పూర్వజన్మ, పునర్జన్మ మహాన్‌గా ఉండేది అని అనుభవం చేసుకుంటున్నారు. ముఖకవళికలు కూడా ఎక్కువమందికి రాయల్ ఫ్యామిలీ యొక్క తృప్తి ఆత్మలు, నిండుగా ఉండే ఆత్మలు, హర్షిత ఆత్మలు మరియు దివ్యగుణాలతో సంపన్న ఆత్మలుగా కనిపిస్తున్నారు. ఇది ఎడ్వాన్స్‌పార్టీ వారి యొక్క చరిత్ర.

**శివపరమాత్మ మహావాక్యం:-**(15-12-2001) బాబా సమానంగా అయితే ఎడ్వాన్స్‌పార్టీలోకి వెళతారు. ఎడ్వాన్స్‌పార్టీ అనేది పెరుగుతూ ఉంటుంది.

## పరోపకారి

**శివపరమాత్మ మహావాక్యం:-** (12-12-78) పరోపకారి ప్రతి సమయం బాబా సమానంగా ప్రతి ఆత్మలో గుణాలను చూస్తారు.

2. పరోపకారి ఇతరుల బలహీనత లేదా అవగుణాన్ని చూస్తూ కూడా తమ శుభబావనతో, సహయోగం యొక్క కామనతో ఆ ఆత్మకి గుణవంతంగా అయ్యే శక్తిని దానం ఇస్తారు.

3. పరోపకారి అంటే సదా బాబా సమానంగా స్వయం యొక్క ఖజానాలని సర్వాత్మలకి ఇచ్చే దాతగా ఉంటారు.

4. పరోపకారులు సదా స్వయం ఖజానాలతో సంపన్నంగా నిశ్చింతాచక్రవర్తులుగా అనుభవం చేసుకుంటారు. ఎక్కడ ఏ చింత ఉండదు. సంకల్పంలో కూడా చింత అనుభవం అవ్వదు.

5 పరోపకారి అంటే సదా విశేష రూపంతో మనస్సు ద్వారా అంటే సంకల్పశక్తి ద్వారా, వాచా శక్తి ద్వారా, తమ సాంగత్యం యొక్క రంగు ద్వారా, సంబంధం యొక్క స్నేహం ద్వారా, సంతోషం అనే తరగని ఖజానా ద్వారా అఖండదానం చేస్తూ ఉంటారు. ఏ ఆత్మ సంపర్కంలోకి వచ్చినా సంతోషం యొక్క ఖజానాతో సంపన్నం అయ్యి వెళ్తుంది. ఇలా అఖండదానిగా ఉంటారు, సర్వులపట్ల మహాదానిగా ఉంటారు.

6. పరోపకారి స్వయం సంపన్నంగా ఉన్న కారణంగా ఏ ఆత్మ నుండి అయినా తీసుకుని అప్పుడు ఇవ్వాలి అనే కోరిక ఉండదు. "వీరి ఇది చేస్తే నేను ఇది చేస్తాను" అని సంకల్పంలోకి కూడా రాదు. వీరు మారితే నేను మారతాను, కొంచెం వారు మారితే కొంచెం నేను మారతాను అని అనరు. ఒక ఆత్మ ఒకటి పరివర్తన అయితే నేను 10 విషయాలలో పరివర్తన అవుతాను అనే భావన ఉన్నవారిని పరోపకారి అనరు. మహాదానిగా అవటానికి బదులు వ్యాపారం చేసే వ్యాపారస్థులుగా అయిపోతున్నారు. "మీరు ఇంత ఇస్తే నేను ఇంత ఇస్తాను" సదా నేనే ఒంగి ఉండాలా? నేనే ఇవ్వాలా? ఎప్పటివరకు ఎంతవరకూ చేస్తాను? ఇలాంటి సంకల్పాలు ఇచ్చేటటువంటి

దాతలకి ఉండవు. ఏ ఆత్మ అయినా బలహీనతలకి, సంస్కారానికి, స్వభావాలకి, ప్రకృతి సాధనాలకి వశం అయిపోతే అటువంటి పరవశం అయిపోయిన ఆత్మ ఆ సమయంలో బికారీ ఆత్మ, అంటే శక్తిహీన ఆత్మ. శక్తుల ఖజానాతో ఖాళీగా ఉంటుంది. మహాదానులు బికారీల నుండి ఒక్క నయాపైసా కూడా తీసుకునే కోరిక ఉంచుకోరు. వీరు మారాలి, వీరు చేయాలి, వీరు కొంచెం సహయోగం ఇవ్వాలి, అడుగు ముందుకు వేయించాలి. ఇటువంటి సంకల్పాలు లేదా సహయోగం తీసుకోవాలనే భావనకి వశం అయిపోయిన శక్తిహీన, బికారీ ఆత్మలతో సంబంధం పెట్టుకోరు. కొంచెం తీసుకున్న తర్వాత కొంచెం ఇవ్వాలి అనుకునే వారిని పరోపకారి అని అనరు.

**7.** పరోపకారి అంటే బికారీలను కూడా సంపన్నం చేసేవారు. అపకారులకి ఉపకారం చేసేవారు, గ్లాని చేసే వారిని దగ్గరకి తీసుకునేవారు. తమ పరోపకారి శుభ భావనతో, స్నేహంతో, శక్తితో, మధురమైన మాటలతో, ఉత్సాహ ఉల్లాసాల యొక్క సహయోగంతో బలహీన ఆత్మలను, శక్తివంతులుగా తయారుచేస్తారు. అంటే బికారీలను కూడా చక్రవర్తులుగా తయారుచేస్తారు.

**8.** పరోపకారులు త్రికాలదర్శులుగా ఉంటారు. అందువలన ప్రతీ ఆత్మ యొక్క సంపూర్ణ సహయోగాన్ని ఎదురుగా ఉంచుకుని, ప్రతి ఆత్మయొక్క బలహీనతలని పరిశీలించి ఆ బలహీనతను స్వయంలో ధారణ చేయరు, వర్ణన చేయరు. కానీ ఇతరాత్మల యొక్క బలహీనత అనే ముళ్ళని కళ్యాణకారి స్వరూపంతో సమాప్తి చేస్తారు. ముళ్ళకి బదులు ముళ్ళని కూడా పువ్వులుగా చేస్తారు. ఈవిధంగా పరోపకారులు సదా సంతుష్టమణి సమానంగా స్వయం సంతుష్టంగా ఉంటారు మరియు సర్వులని కూడా సంతుష్టం చేస్తారు. అద్భుతం ఏమిటంటే నిరాశావాదులలో కూడా ఆశను ఉత్పన్నం చేస్తారు.

**9.** ఎవరి గురించి అయితే అందరూ నిరాశ వ్యక్తం చేస్తారో ఆ వ్యక్తిలో లేదా అటువంటి స్థితిలో కూడా సదా ఆశాదీపాన్ని వెలిగిస్తారు. మీ జడచిత్రాలు ఇప్పటివరకూ అనేక ఆత్మల యొక్క అల్పకాలిక మనోకామనలను పూర్తిచేస్తున్నాయి. అలాగే చైతన్య రూపంలో ఒకవేళ మీ సహయోగి అక్కయ్య లేదా అన్నయ్య, పరివారంలోని ఆత్మలు తెలివితక్కువగా అమాయకంగా అల్పకాలిక వస్తువులను సదాకాలిక ప్రాప్తిగా భావించి, అల్పకాలిక పేరు, గౌరవాలను, అల్పకాలిక ప్రాప్తులను కావాలనే కోరిక ఉంచుకుంటే అటువంటి సమయంలో ఇతరులకి గౌరవం ఇచ్చి స్వయం నిర్మాణంగా ఉండాలి. ఇదే పరోపకారం. ఇలా ఇవ్వటమే మనం సదాకాలికంగా తీసుకోవటం. చిన్న పిల్లలు నష్టం చేసే వస్తువులని కూడా ఆటబొమ్మల్లా భావిస్తారు. అప్పుడు వారికి మరొకటి ఏదైనా ఇచ్చి దాన్ని తీసుకుంటారు కదా! మొండిగా తీసుకుంటే సదాకాలిక నష్టం జరుగుతుంది. అలాగే అమాయక ఆత్మలు ఆ సమయంలో అల్పకాలిక ప్రాప్తిని అంటే సదాకాలిక నష్టం చేసే విషయాలను తమ కళ్యాణం యొక్క సాధనంగా భావిస్తారు. ఇటువంటి ఆత్మలను వెంటనే ఈ విషయాల నుండి తొలగిస్తే వారు వ్యాకులతలోకి వచ్చి పురుషార్థ జీవితాన్ని పోగొట్టుకుంటారు. అందువలన వారికి ఏదైనా ఇచ్చి అప్పుడు వాటినుండి సదాకాలికంగా విడిపించాలి. ఇలా యుక్తీయుక్తంగా నడవడం ద్వారా స్వతహాగానే అల్పకాలిక ప్రాప్తుల యొక్క బికారీ ఆత్మ తెలివితక్కువ నుండి తెలివైనదిగా అవుతుంది. అప్పుడు వారికి వారే అనుభవం చేసుకుంటారు ఇది అల్పకాలిక సాధనం అని. ఇలా తెలివితక్కువ ఆత్మలపై కూడా పరోపకారి అవ్వాలి. ఇలాంటి పరోపకారులు స్వతహాగానే స్వ ఉపకారులుగా ఉంటారు. ఇవ్వటం ద్వారానే స్వయానికి లభిస్తుంది. మహాదానులే సర్వ అధికారిగా ఉంటారు. పరోపకారి యొక్క పరిభాణ ఇంత గుహ్యం. ఇటువంటి పరోపకారులే సర్వాత్మల ద్వారా మనస్సు యొక్క ఆశీర్వాదాలకు అధికారులు కాగలరు. ఇటువంటి పరోపకారి ఆత్మలపై సదా సర్వాత్మల నుండి గౌరవం యొక్క పూలవర్షం కురుస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-4-71) దానాలు 3 రకాలు - 1. జ్ఞానదానం 2. యోగదానం 3. దివ్యగుణాల దానం.

1. జ్ఞానదానం అనగా వాక్కు ద్వారా జ్ఞానరత్నాలని ఇతరులకు వినిపించటం. జ్ఞానరత్నాల దానం చేసేవారి ఒక్కొక్క మాటను విలువైనరత్నంగా భావించి వారి మాట వినటానికి అనేక ఆత్మలు దాహంతో ఉంటాయి. ఒకొక్క మాటలో సారం నిండి వుంటుంది. వారు మాస్టర్ జ్ఞానయుక్తలుగా, సారయుక్తులుగా విలువైనవారిగా గౌరవింపబడ్డారు. వీరు స్వయం సంతోషంగా ఉంటూ జ్ఞానరత్నాల ద్వారా ఇతరులను కూడా సంతోషపెడతారు. ప్రాప్తి కొరకు పురుషార్థం చెయ్యరు కానీ స్వతహాగా సంతోషం అనే వరదానం ప్రాప్తిరూపంలో లభిస్తుంది.

2. యోగం ద్వారా ప్రాప్తించిన ఈశ్వరీయ శక్తులు యొక్క దానం - మనసాదానం చేసేవారికి ప్రత్యక్షవరదానం - సంకల్పాలపై విజయీ అయ్యే శక్తి లభిస్తుంది. దీని ఆధారంగా ఎంత చంచల సంకల్పం గలవారినైనా ఒక సెకండులో అచంచలంగా, శాంతిగా చేస్తారు. మనసా మహాదాని అయ్యే వారి ప్రతీ సంకల్పం వెంటనే సిద్ధిస్తుంది. వ్యర్థ సంకల్పానికి వశం అవ్వరు. ఎప్పుడు శ్రేష్ట సంస్కారాలని నింపాలో, ఎప్పుడు చెడు సంకల్పాలని నాశనం చెయ్యాలో తెలుసుకుని ఆవిధంగా పాలన చేసే శక్తి వారికి ఉంటుంది. వీరి సన్ముఖంలోకి వచ్చే వారు పురుషార్థహీనులుగా ఉంటారు. కావున ఈ మనసా దాని ఆత్మల ద్వారా కొద్ది సమయం శాంతి, సుఖాన్ని పొంది తృప్తి అవుతారు.

3. దివ్యగుణాల దానం - ఇది శ్రేష్ట కర్మల ద్వారా ఋజువు అవుతుంది. వీరి నడవడిక, ముఖం ఫరిస్తావలె కనిపిస్తుంది. వీరి వద్ద రెండు రకాలైన విశేషతలు ఉంటాయి. 1. ప్రకాశం 2. తేలికదనం. ప్రతీ కర్మలో సదా బాబాని తోడుగా చేసుకుంటారు. దీని కారణంగా సర్వుల నుండి సహయోగం లభిస్తుంది. ప్రతి ఒక్కరూ పరిశీలించుకోండి - పై మూడింటి లెక్క ఏదొక రూపంలో పూర్తిచెయ్యాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (8-6-71) నిర్బల సంస్కార ఆత్మలు సేవ చేయలేరు. వారికి సహాయం ఇచ్చి ముందుకు తీసుకువెళ్ళటమే పాలన. కొన్ని ఆత్మలు తమ స్వ శక్తి ద్వారా పాత సంస్కారాలను తొలగించుకోలేవు. వారి వికర్మలను వినాశనం చేయటంలో సహాయం చేయాలి. సంకల్పంలోకి కూడా ఇది రాదు. ఏ సమయంలో అయితే ఏ ఆత్మలోనైనా క్రొత్త దైవీ సంస్కారాల యొక్క రచన చేసే సమయంలో జ్ఞానమూర్తిగా కావాలి. పాలన చేసే సమయంలో దయ మరియు స్నేహమూర్తిగా ఉండాలి. దయ లేకపోతే స్నేహం కూడా ఉండదు. కనుక పాలన సమయంలో దయాహృదయులు మరియు స్నేహమూర్తిగా కావాలి. పాత సంస్కారాలను నాశనం చేయించే సమయంలో శక్తిరూపం మరియు ఆత్మీయత అవసరం.

**శివపరమాత్మ మహావాక్యం:-** సంగమయుగంలో శ్రేష్ట ఆరోగ్యం - ఆత్మ యొక్క ఆరోగ్యం అనగా నిర్వికారి స్థితి. ఈ సమయంలో ఆత్మిక ఆరోగ్యం జన్మజన్మాంతరాలకు శరీరం యొక్క ఆరోగ్యాన్ని కూడా ఇప్పిస్తుంది. కానీ ఈ సమయంలో ప్రకృతి తన రూపం చూపిస్తుంది. అదేమీ గొప్ప విషయం కాదు. సంపత్తి, సర్వ సంబంధాలు, ఆరోగ్యం శివబాబా మనకు ఈ సమయంలో అవినాశి వరదానం రూపంలో ఇచ్చారు. ఆ వరదానాన్ని శ్రీమతానుసారంగా మాటిమాటికి స్మృతి అనే నీరు ఇచ్చి, స్థితి అనే సూర్యకాంతినిచ్చి సఫలీకృతం చేసుకోండి.


**శివపరమాత్మ మహావాక్యం:-** (3-3-88) ఒకే సమయంలో మూడు రకాల సేవలు వెనువెంట చేయాలి. 1. మీ యొక్క సంతుష్టత, ఇది స్వ సేవ. 2. సంఘటనలో సంతుష్టత, ఇది పరివారం యొక్క సేవ 3. ఉపన్యాసం ద్వారా లేదా ఏదొక విధి ద్వారా విశ్వాత్మల యొక్క సేవ. ఏదైనా కార్యక్రమం తయారుచేస్తే ఈ మూడు రకాల సేవలు నిండి ఉండాలి. ఏవిధంగా అయితే విశ్వ సేవ యొక్క ఫలితం లేదా విధి ధ్యాసలో పెట్టుకుంటారో అదేవిధంగా స్వ మరియు సంఘటన యొక్క సేవ ఉండాలి. అప్పుడే సేవ యొక్క నెంబరువన్ సఫలత లభిస్తుంది. ఈ

మూడురకాల సేవలలో సఫలత వచ్చినప్పుడే ప్రత్యక్షత యొక్క నగాధా నలువైపుల మ్రోగుతుంది. ఏదో ఒక మూలలో మ్రోగితే అది కుంభకర్ణుల చెవుల వరకు చేరదు. ఎప్పుడైతే నలువైపుల ఈ నగాధా మ్రోగుతుందో అప్పుడే కుంభకర్ణులందరూ మేల్కొంటారు. ఇప్పుడు ఒకరు మేల్కొంటే రెండవవారు నిద్రపోతున్నారు. రెండవవారు మేల్కొంటే మూడవవారు నిద్రపోతున్నారు. కొద్దిగా మేల్కొని మంచిది, మంచిది అంటూ మరలా నిద్రపోతున్నారు. కానీ మేల్కోవాలి మరియు నోటి ద్వారా లేక మనస్సు ద్వారా ఓహో ప్రభూ! అనాలి మరియు ముక్తి వారసత్వం తీసుకోవాలి. అప్పుడే సమాప్తి అవుతుంది. మేల్కొన్నప్పుడే ముక్తి వారసత్వం తీసుకుంటారు. మూడు రకాల సేవల యొక్క సర్టిఫికెట్ వెనువెంట తీసుకోవాలి. దీనిలో పరస్పరం సహయోగి అవ్వండి. ఇతరుల రక్షణలోనే మీ రక్షణ.

## ఉదారచిత్

**శివపరమాత్మ మహావాక్యం:- (11-4-85)** ఉదారచిత్ అంటే ప్రతి విషయంలో విశాల హృదయులుగా ఉంటారు. సర్వుల పట్ల శుభ భావనతో వారిని ముందుకి తీసుకువెళ్ళటంలో విశాల హృదయం ఉండాలి. నాదే నీది, నీదే నాది ఎందుకంటే అందరం ఒకే బాబా వాళ్ళం. ఈ బేహద్ సంకల్పంలో విశాల హృదయం, ఉదార మనస్సు అనగా దాత భావన యొక్క మనస్సు ఉండాలి. మీకు లభించిన గుణాలు, శక్తులు, విశేషతలు అన్నింటిలో మహాదాని అవ్వటంలో విశాల హృదయం ఉండాలి. ఉదారచిత్ ఆత్మ ఈర్ష్య, అసహ్యం మరియు దెప్పిపొడవటం అనే మూడు విషయాల నుండి ముక్తిగా ఉంటుంది. ఈర్ష్య స్వయాన్ని మరియు ఇతరులని కూడా అలజడి చేస్తుంది. క్రోధం ఎలా అయితే అగ్నియో అదేవిధంగా ఈర్ష్య కూడా అగ్ని వలె పనిచేస్తుంది. క్రోధం మహాఅగ్ని అయితే ఈర్ష్య చిన్న అగ్ని. అసహ్యం ఎప్పుడూ శుభచింతక స్థితిని అనుభవం చేయించదు. అసహ్యం అంటే స్వయం కూడా పడిపోవటం మరియు ఇతరులని కూడా పడవేయటం. చిన్నగా దెప్పిపొడిచినా, పెద్దగా దెప్పిపొడిచినా ఎదుటి వారు బలహీనం అయిపోతారు. ఆ దెప్పిపొడుపు గురించే ఆలోచిస్తారు. అది ఎంత వరకు స్మృతి ఉంటుందో అంత వరకు దెప్పిపొడిచిన వారే గుర్తు వస్తూ ఉంటారు. ఇది సాధారణ విషయం కాదు, వేళాకోళంగా దెప్పిపొడిచినా అది దుఃఖరూపం అవుతుంది. అది కూడా దుఃఖం ఇచ్చిన జాబితాలోకి వచ్చేస్తుంది. ఎంత ఆధారస్వరూపులో అంత ఉద్ధార స్వరూపం, ఉదార హృదయం, నిమిత్త భావం ఉండాలి. దాత పిల్లలు, మాస్టర్ దాత ఆత్మలు స్వతహాగానే విశాల హృదయంతో ఉండాలి.

సేవ యొక్క సదాకాలిక సఫలతకి ఆధారం - ఉదారత. అందరి లక్ష్యం, శుభ సంకల్పం చాలా మంచిది మరియు ఒకటే. ఇప్పుడు కేవలం ఒక విషయం జత చేయాలి. ఒకే బాబాని ప్రత్యక్షం చేయాలి. ఒకటిగా అయ్యి ఒకనినే ప్రత్యక్షం చేయాలి. కేవలం ఇది కలపాలి. ఒక బాబా పరిచయం ఇవ్వడానికి అజ్ఞాని ఆత్మలు ఒకే వ్రేలు చూపిస్తారు. రెండు వ్రేళ్ళు చూపించకూడదు. సహయోగ శక్తికి కూడా ఒకే వ్రేలు చూపిస్తారు. మీ విశేష ఆత్మల యొక్క ఈ విశేషత స్మృతిచిహ్నం నడుస్తూ వచ్చింది. ఏకత మరియు ఏకాగ్రత. కార్యంలో సఫలత పొందడానికి ఈ రెండు అవసరం. ఏకాగ్రత అంటే వ్యర్ధం లేని సంకల్పం. ఎక్కడ ఏకత మరియు ఏకాగ్రత ఉంటాయో అక్కడ సఫలత కంఠహారం అయిపోతుంది. ఈ ఒక మాటపై సదా ధ్యాస పెట్టుకుని ముందుకి వెళ్ళండి. ఒకడే మరియు ఒకని కార్యమే. ఏ మూల జరుగుతున్నా, దేశంలో జరుగుతున్నా, లేక విదేశంలో జరుగుతున్నా ఒకని కార్యమే. అందరిదీ ఇదే సంకల్పం కదా! ఏ జోన్‌లో అయినా దక్షిణం అయినా, ఉత్తరం అయినా కానీ ఒకరే, ఒకే కార్యం చేస్తున్నారు. మొదట ఈ ప్రతిజ్ఞ అంటే ధృఢ సంకల్పం చేయాలి. ఏమైనా కానీ చలించకూడదు. స్థిరంగా ఉండాలి.



**శివపరమాత్మ మహావాక్యం:- (28-9-69)** స్వచ్ఛత ఉన్నవారు సత్యంగా ఉంటారు. వారు అందరికీ మరియు ప్రభువుకి ప్రియంగా ఉంటారు. ప్రభువు వారికి రాజీ అవుతారు. దృష్టి, వాణి, కర్మలలో వారు అలజడి అవ్వరు. ఇతరులని అలజడి చేయరు. పరిపక్వంగా ఉంటారు. వారి ప్రతి కర్మ ఇతరుల సేవకి నిమిత్తం అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (30-11-70)** ఏవిధమైన కోరిక ఉన్నా అది స్వచ్ఛతను సమాప్తి చేసేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (9-4-71)** సత్యత అనగా ఏ విషయం సంకల్పంలో వస్తుందో దానిని సంకల్పంలో కూడా దాచాలనే ఆలోచన రాకూడదు. దీనినే సత్యం అంటారు, సఫలత మరియు ఓటమి రెండూ స్పష్టంగా వినిపించాలి. ఇదే సత్యత. సత్యత ఉన్నవారే తమ ప్రతిజ్ఞలను నిలుపుకుంటారు.

శివపరమాత్మ మహావాక్యం:- **(28-12-78)** పరమాత్మ ప్రత్యక్షతకి ఆధారం సత్యత. **1.** స్వస్థితిలో సత్యత **2.** సేవలో సత్యత. సత్యతకి ఆధారం స్వచ్ఛత మరియు నిర్భయత. ఈ రెండింటిలో కొద్దిగా అస్వచ్ఛత వస్తే బాబా ప్రత్యక్షం అవ్వరు. ఇప్పటివరకు ఆత్మ యొక్క ప్రత్యక్షత చేశారు కాని ఇక నుంచి పరమాత్మ ప్రత్యక్షత చెయ్యండి. ఎవరు వినినా వారినోటి నుంచి ఇదే ధ్వని రావాలి - శివబాబా వచ్చారు, సర్వశక్తివంతుని యొక్క కర్తవ్యం నడుస్తోంది అని. సత్యత అనగా ఆత్మ సతోప్రధాన స్వరూపంలో స్థితులవ్వాలి. సాంగత్యం కూడా సదా బాబాతోనే ఉండాలి. సంకల్పంలో చెడు ఆలోచించినా, చెడు తాకినా, వినినా, మాట్లాడినా, చూసినా అది స్వచ్ఛత కాదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-12-84)** వర్తమాన సంగమ సమయంలో రాజ్యశక్తి, ఈశ్వరీయశక్తి విశేష పాత్రగా నడుస్తున్నాయి. రాజ్యశక్తి అలజడిగా ఉంది. ఈశ్వరీయ శక్తి సదా అచంచలంగా, అవినాశిగా ఉంది. ఈశ్వరీయశక్తిని సత్యతాశక్తి అంటారు. ఎందుకంటే ఇచ్చేటటువంటి వాడు సత్య తండ్రి, సత్య శిక్షకుడు, సద్గురువు. అందువలన సత్యతాశక్తి సదా శ్రేష్ఠమైనది. సత్యతశక్తి ద్వారా సత్యయుగ స్థాపన జరుగుతోంది. సత్యం అంటే అవినాశి. వారసత్వము, చదువు, పదవి, వరదానం, అవినాశి తండ్రి నుంచి ప్రాప్తిస్తున్నాయి. మొత్తం విశ్వంలో ఈ సత్యతా శక్తిగల ఆత్మలకే భక్తిమార్గంలో పూజ జరుగుతోంది. ఈవిధంగా సత్యం అవినాశి అయింది. సత్యతాశక్తి యొక్క నౌక అలజడి ఆట ఆడిస్తుంది. కానీ మునిగిపోదు. ఎటువంటి భయానక పరిస్థితి అయినా, మాయ యొక్క విరాటరూపం అయినా, సంబంధ సంపర్కాలలో అలజడి చేసేవారైనా, వాయుమండలం ఎంత కఠినంగా ఉన్నా కానీ సత్యతాశక్తి ఉన్నవారు వీటన్నింటినీ సంతోషంతో నాట్యం చేసే స్టేజ్‌గా మార్చుకుంటారు. కృష్ణుని చరిత్రలోనే ఇటువంటి విషయాలు ఉంటాయి. రాముని చరిత్రలో ఇలాంటి విషయాలు ఉండవు కదా!

**శివపరమాత్మ మహావాక్యం:- (21-2-85)** సత్యత మరియు శీతలత రెండూ సమానంగా మరియు వెనువెంట ఉండాలి. ఈరోజులలో విశ్వంలో ప్రతీ ఒక మానవాత్మ ఏదొక వికారాల అగ్నిలో కాలిపోతుంది. అలాంటి అగ్నిలో కాలిపోతున్న ఆత్మలను మొదట శీతలతా శక్తి ద్వారా చల్లార్చాలి. అప్పుడే శీతలత ఆధారంగా సత్యతను తెలుసుకోగలరు. (శీతలతా శక్తి అనగా ఆత్మికస్నేహం యొక్క శక్తి) మొదట చంద్రుడు (బ్రహ్మ) శీతలతా శక్తి ద్వారా యోగ్య ఆత్మలను గురిస్తారు. తరువాత జ్ఞాన సూర్యుడు (శివబాబా) సత్యతాశక్తి ద్వారా ఆ ఆత్మలను యోగిగా చేస్తారు. శీతలతా శక్తిగల ఆత్మ స్వయం సంకల్పాల గతిలో, మాటలో, సంపర్కంలో ప్రతీ పరిస్థితిలో శీతలంగా ఉంటుంది. శీతలతాశక్తి గల ఆత్మ అనేక వ్యర్థం నుంచి రక్షింపబడుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-2-88)** ఎవరైతే సత్యమైన మనసుతో మనస్సు యొక్క సమాచారాన్ని శివబాబా ముందు పెడ్తారో ఆ సత్యమైన మనస్సుకే బాబా రాజీ అవుతారు. అనగా మనసులోని చిన్న చిన్న విషయాలు కూడా బాబాకు తెలియచేయాలి. బాబా రాజీ అవటం అంటే బాబా సహాయం ద్వారా మాయను జయించటం.

**శివపరమాత్మ మహావాక్యం:- (15-11-89)** సత్యమైన మనస్సు గలవారు సెకండులో బిందువై, బిందురూపీ

బాబాను స్మృతి చేస్తారు. సమయప్రమాణంగా, డ్రామా ప్లాను అనుసారంగా, యజమాని రాజీ అయిన కారణంగా వారి బుద్ధికి టచ్చింగ్ వస్తుంది. అది అన్ని విషయాలలో వారికి సహాయం చేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-6-77)** ఎంతెంత నిజాయితీగా ఉంటారో అంతంత పవిత్రంగా ఉంటారు. పవిత్రంగా అవ్వటానికి ముఖ్య సాధనం - బాబాతో సత్యంగా ఉండటం. కేవలం బ్రహ్మచర్యాన్ని ధారణ చేయటం అనేది పవిత్రత యొక్క ఉన్నతిస్థితి కాదు. పవిత్రత అంటే సత్యత. ఇలా సత్యమైన మనస్సు కలిగినవారే బాబా హృదయ సింహాసనంలో ఉంటారు. హృదయ సింహాసనాధికారులే రాజ్యసింహాసనాధికారులు అవుతారు. **2.** నిజాయితీ కలవారు బాబా ద్వారా లభించిన ఖజానాలను బాబా యొక్క ఆజ్ఞ లేకుండా ఏ కార్యంలోనూ ఉపయోగించరు. సమయాన్ని, వాక్కుని, కర్మని, శ్వాసని, సంకల్పాన్ని, సాంగత్య దోషంలోకి వచ్చి మన్మతం లేదా పరమతంపై ఉపయోగిస్తే స్వచింతనకి బదులు పరచింతన వస్తుంది. ఇలా శ్రీమతానికి విరుద్ధంగా నడిచేవారిని నిజాయితీపరులు అనరు. ఈ అన్ని ఖజానాలు శివబాబా విశ్వకళ్యాణార్థం ఇచ్చారు. ఏ కార్యం కోసం ఇచ్చారో దానిలో ఉపయోగించకుండా మరొక కార్యంలో ఉపయోగిస్తే అది తాకట్టు పెట్టిన వస్తువుని మోసం చేసి మనదిగా భావించటం అవుతుంది. అన్నిటికంటే ఉన్నతమైన పవిత్రత యొక్క స్థితి - నిజాయితీగా ఉండటం. **3.** నిజాయితీ గలవారిలో సదా సర్వులపట్ల శుభ భావన మరియు శ్రేష్టకామన ఉంటుంది. **4.** నిజాయితీ అంటే సదా సంకల్పం, మాట మరియు కర్మ ద్వారా సదా నిమిత్తంగా మరియు నిర్మాణంగా ఉండటం. **5.** నిజాయితీ అంటే ప్రతి అడుగులో సమర్థస్థితి యొక్క అనుభవం చేసుకోవటం. సదా ప్రతి అడుగులో బాబా యొక్క తోడు మరియు సహయోగీ హస్తం తమపై ఉన్నట్లు అనుభవం చేసుకోవటం. **6.** నిజాయితీ అంటే ప్రతీ అడుగులో ఎగిరేకళను అనుభవం చేసుకోవటం. **7.** నిజాయితీ అంటే బాబా ఎవరు, ఎలాంటివారో ఆవిధంగా పిల్లల ముందు ప్రత్యక్షం అయ్యారు. అలాగే పిల్లలు కూడా ఎవరు, ఎలాంటివారో అలా బాబా ముందు స్వయాన్ని ప్రత్యక్షం చేసుకోవాలి. బాబాకి అన్నీ తెలుసు అనుకోకూడదు. ఇలా బాబా ముందు స్వయాన్ని ప్రత్యక్షం చేసుకోవటమే సహజంగా ఎగిరేకళకి సాధనం. ఇదే బుద్ధి యొక్క భారాన్ని సమాప్తి చేసుకునే సరళమైన యుక్తి. కానీ బాబా ముందు, పిల్లలు కొన్ని చెప్తున్నారు. కొన్ని దాచేస్తున్నారు. చతురతతో తమ కేసుని మన్మతం మరియు పరమతం ఆధారంగా చేసుకుని మంచి ప్లాన్ తయారుచేసుకుని బాబా ముందు లేక నిమిత్తమైన వారి ముందు హాజరుపరుస్తున్నారు. కానీ శివబాబాకి, నిమిత్తమైన ఆత్మలకి అన్నీ తెలుసు. కానీ వారిని సంతోషపెట్టడం కోసం "అలాగే" అని అంటారు. ఏ ఆత్మకి ఎంత సహనశక్తి లేక ఎదుర్కోనేశక్తి ఉంది? అని వారికి తెలుసు. ఈ రహస్యాన్ని తెలుసుకుని వారితో కోపగించరు. వారిని ఇంకా ముందుకి తీసుకువెళ్ళడానికి యుక్తి ఇస్తారు. వారిని రహస్యంతో రాజీ చేసుకుంటారు కానీ మనస్సుతో రాజీ చేసుకోరు. రెండింటికీ తేడా ఉంది. ఆ ఆత్మలు చాలా చతురంగా ఉండాలి అనుకుంటారు. కానీ చాలా అమాయకులుగా అవుతారు. ఓటమిని విజయంగా భావించి చాలా తెలివైనవారము అనుకుంటారు. ఈ పరదాలో ఉంటూ స్వయానికి స్వయమే అకళ్యాణానికి నిమిత్తం అవుతారు. అయినా కానీ వారికి శ్రేష్ట పురుషార్థం చేయటం నిర్ణయించబడలేదు అని బాబా అంటారు.

**8.** నిజాయితీ అంటే ఏ విషయాల ఆధారంగా పునాదిని తయారుచేసుకోకూడదు. విషయం ఆధారంగా పునాది కదిలితే నిశ్చయంలో సంశయం వస్తుంది. ఇక ఎందుకు, ఏమిటి అనే ప్రశ్నలలోకి వచ్చేస్తారు. **1976**లో వినాశనం అయిపోతుంది అన్నారు కదా అప్పటివరకు పవిత్రంగా ఉంటాం అని శివబాబా ముందు చాలా రమణీయమైన విషయం చెప్తున్నారు. కానీ బ్రాహ్మణుల నిజసంస్కారం - పవిత్రత. ఒక జన్మ యొక్క పవిత్రత అనేది హద్దుసన్యాసం. సమయానుసారంగా పవిత్రంగా ఉండటం అనేది నిజాయితీ ఆత్మల లక్షణం కాదు. నిజాయితీ అంటే సదా పవిత్రంగా ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (20-12-92)** ఏదైనా పరిస్థితి ప్రమాణంగా ఇముడ్చుకునే శక్తి కావాలి అని సంకల్పం చేస్తున్నారు. మేము తప్పకుండా ఇముడ్చుకునేశక్తి ద్వారా ఈ పరిస్థితి దాటుతాను, విజయీ అవుతాను అంటారు కానీ ఏమి జరుగుతుంది? **10** మంది ముందు ఇముడ్చుకుని ఒకరిద్దరి ముందు ఇముడ్చుకోలేకపోతే దానిని ఇముడ్చుకునేశక్తి అనరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (11-12-90)** కొంతమంది పిల్లలు విషయాలను కలపటంలో మరియు తయారు చేయటంలో చాలా తెలివైనవారిగా ఉన్నారు. ఎందుకంటే ద్వాపరయుగం నుండి కల్తీ మరియు ఆడంబర కథలు చాలా విన్నారు. కనుక బ్రాహ్మణ జీవితంలో ఆ సంస్కారం నిండి ఉంటుంది. ఈవిధంగా మంచిరూపంతో విషయాలు తయారుచేస్తున్నారు. అసత్యాన్ని సత్యంగా చేస్తున్నారు మరియు సత్యాన్ని అసత్యంగా సిద్ధి చేస్తున్నారు. దీనినే లోపల ఒకటి, బయట ఇంకొకటి అంటారు. కానీ హోదా అంటే సత్యత.

**శివపరమాత్మ మహావాక్యం:- (11-12-91)** హోదా కల్గిన ఆత్మకి స్థూలంగా అయినా, సూక్ష్మంగా అయినా అడుక్కునే సంస్కారం ఉండదు. ఎందుకంటే హోదా కలిగిన ఆత్మ సంపన్నంగా, నిండుగా ఉంటుంది.

**1.** బయటకి నిండుతనం అంటే స్థూలవస్తువులతో, సాధనాలతో నిండుగా ఉండటం. **2.** మనస్సు యొక్క నిండుతనం. మనస్సుతో నిండుగా ఉన్నవారి దగ్గర స్థూల వస్తువులు లేదా సాధనాలు ఉండవు. కానీ మనస్సు నిండుగా ఉంటారు.. మనస్సు నిండుగా లేని ఆత్మ బయటికి ఎంత వస్తువులతో, సాధనాలతో నిండుగా ఉన్నా తమని తాము నిండుగా భావించరు. ఆ ఆత్మకి కోరిక కారణంగా కావాలి, కావాలి అనే పాట పాడుతూ ఉంటుంది. మనస్సుతో నిండుగా ఉన్న ఆత్మ అన్నీ పొందాను, లభించాయి అనే పాట పాడుతుంది. ఇది ఉండాలి. ఇది చేయాలి అనటం కూడా రాయల్ కోరిక. బేహద్ సేవ కోసం ఇది ఉండాలి. ఇది చేయాలి అనటం వేరే విషయం కానీ స్వయం యొక్క హద్దు ప్రాప్తుల కోసం కావాలి అనేది రాయల్‌గా అడుక్కోవటం. హోదా కలిగిన ఆత్మలో అడుక్కునే సంస్కారం అంశమాత్రంగా కూడా ఉండదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (15-4-92)** మేము అసత్యం చూడలేకపోతున్నాను, వినలేకపోతున్నాము అందువలన అసత్యం చూస్తూ, అబద్ధం వింటూ లోపల అవేశం వస్తుంది అని విశేష భాష మాట్లాడుతున్నారు. ఈ భాష సత్యమేనా? వారు అసత్యం చేస్తే ఆ అసత్యం వలన మీకు ఆవేశం వస్తుంది. ఆ ఆవేశం సత్యమా లేక అసత్యమా? ఆవేశం కూడా అసత్యమే కదా! మేము ఇది చేసి చూపిస్తాము, అసత్యాన్ని సమాప్తి చేసి చూపిస్తాము అంటున్నారు ఈ ప్రతిజ్ఞ సత్యమా? స్వయం సత్యత ద్వారా అసత్యం సమాప్తి చేయాలనుకుంటున్నారు. ఈ లక్ష్యం మంచిదే కానీ అసత్యతను సమాప్తి చేయడానికి మీలో కూడా సత్యతాశక్తి కావాలి. ఆవేశం సత్యతకి గుర్తా? సత్యతలో ఆవేశం వస్తుందా? ఒకవేళ అబద్ధం చూసి నాకు ఆవేశం వస్తుంది అంటే ఇది సత్యమా? ఎక్కడైనా అగ్ని ఉంటే వేడి రాకుండా ఉంటుందా? సత్యతకి గుర్తు - సభ్యత. సత్యతశక్తి మీలో ఉంటే సభ్యత వదలకండి. సత్యత సిద్ధిచేయండి కానీ సభ్యతా పూర్వకంగా చేయండి. సభ్యత వదిలి అసభ్యతలోకి వచ్చి సత్యాన్ని సిద్ధి చేస్తే అది సిద్ధి అవ్వదు. మొండితనం అవుతుంది. అసభ్యతకి గుర్తు - మొండితనం, సత్యతకి గుర్తు - నిర్మాణం. సత్యతని సిద్ధిచేసేవారు స్వయం నిర్మాణంగా అయ్యి సభ్యతాపూర్వకంగా వ్యవహారం చేయాలి. నేను పూర్తిగా 100% సత్యం మాట్లాడుతాను అని కొద్దిమంది పిల్లలు ఈ బాషలో మాట్లాడతారు. కానీ సత్యాన్ని సిద్ధి చేసుకోవలసిన అవసరం లేదు. సత్యం సూర్యుని వలె దాగదు. ఎన్ని తలుపులు ముందు పెట్టినా సత్యతా ప్రకాశం దాగదు. సత్యమైన వ్యక్తి ఎప్పుడూ నేను సత్యం అనరు, వీరు సత్యం అని ఇతరులు అనాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-12-91)** ఎవరు నిజాయితీగా ఉంటారో వారిపై బాబా యొక్క, పరివారం యొక్క మనస్సు యొక్క ప్రేమ మరియు విశ్వాసం స్వతహాగానే ఉంటాయి. విశ్వాసం కారణంగా వారికి పూర్తి అధికారం ఇస్తారు. నిజాయితీ ఆత్మకి స్వతహాగానే బాబా యొక్క పరివారం యొక్క ప్రేమ అనుభవం అవుతుంది. పెద్దవారైనా, చిన్నవారైనా విశ్వాసం అనుభవం అవుతుంది. ఒక్కొకసారి అంటూంటారు నేను మంచివాడినే కానీ నాపై విశ్వాసం లేదు అని. దాని కారణంగా చాలా చెప్తారు. కొన్ని తయారుచేస్తారు కూడా. కానీ మనసు యొక్క, బుద్ధి యొక్క నిజాయితీ కూడా కావాలి. లేకపోతే బుద్ధి అలజడి అవుతుంది. సత్యతను రుజువు చేయవలసిన అవసరం లేదు, సత్యత స్వతహాగానే రుజువు అవుతుంది. రుజువు చేయకండి. రుజువు స్వరూపంగా అవ్వండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-12-91)** తపస్వీ ఆత్మ అంటే సదా నిజాయితీ ఆత్మ. నిజాయితియే తపస్వీ యొక్క విశేషత. నిజాయితీ అంటే నమ్మకధారి మరియు విశ్వాసపాత్రుడు. వారి ప్రతి అడుగు స్వతహాగానే

శ్రీమతం యొక్క సైగ అనుసారంగా నడుస్తుంది, నడిపించవలసిన అవసరం లేదు. విజ్ఞాన శక్తి ద్వారా స్వతహాగా నడిచే సాధనాలు ఉంటాయి, కానీ విజ్ఞాన శక్తి అల్పకాలికమైనది, శాంతిశక్తి సదాకాలికమైనది. దీని ద్వారా సదా మరియు స్వతహాగానే నడుస్తారు. బ్రాహ్మణ జీవితం లభిస్తూనే దివ్యబుద్ధిలో శివబాబా శ్రీమతం నింపారు. నిజాయితీ ఆత్మ శ్రీమతం యొక్క సైగ ద్వారా స్వతహాగా నడుస్తుంది. కనుక నిజాయితీ యొక్క మొదటి గుర్తు- ప్రతి సెకండు, ప్రతి అడుగు శ్రీమతంపై నడవడం, కొందరు సహజంగా తీవ్రగతిలో నడుస్తారు. ఎందుకంటే ఆ ఆత్మకి శ్రీమతం సదా స్పష్టంగా స్మృతిలో ఉన్న కారణంగా సమర్థత ఉంటుంది. ఇది మొదటి నెంబర్ నిజాయితీ, మొదటి నెంబర్ ఆత్మకి ఆలోచించవలసిన అవసరం ఉండదు. ఇది శ్రీమతమా లేక కాదా, ఇది సత్యమా లేక అసత్యమా అని. ఎందుకంటే స్పష్టంగా ఉంటుంది. రెండవ నెంబర్ ఆత్మలకి స్పష్టంగా లేని కారణంగా కొన్నిసార్లు ఆలోచిస్తారు. అందువలన తీవ్రగతి నుండి మధ్యగతిలోకి వచ్చేస్తారు. వెనువెంట కొందరు ఆలోచిస్తున్నారు అందరు నడుస్తారు. కానీ ఆలోచించడం మరియు అలసిపోయేవారు రెండవ నెంబరు అయిపోతారు. ఎందుకు అలసిపోతున్నారు? నడుస్తూ నడుస్తూ శ్రీమతం యొక్క సైగలలో మన్మతం, పరమతం కలుపుతున్నారు. అందువలన స్పష్టమైన మరియు సరైన మార్గం నుంచి భ్రమించి అడ్డదారిలోకి వెళ్ళిపోతారు. చివరికి తిరిగి రావలసే ఉంటుంది. ఎందుకంటే గమ్యం యొక్క మార్గం ఒక్కటే, స్పష్టంగా మరియు సహజంగా ఉంది. స్పష్టమైన దానిని అడ్డంగా చేసుకుంటున్నారు. కనుక మీరు ఆలోచించండి. అడ్డదారిలో వెళ్ళేవారు ఎక్కడి వరకు వెళ్తారు, ఏ వేగంతో వెళ్తారు? మరియు ఫలితం ఏముంటుంది? అలసిపోతారు మరియు నిరాశ అయి తిరిగివస్తారు. అందువలనే రెండవ నెంబర్ వస్తుంది. ఇలా ఎన్ని సెకనులు, శ్వాసలు, సర్వశక్తులు పోగొట్టుకున్నారు. అందువలన రెండవ నెంబర్ అయిపోయారు. మేము నడుస్తున్నాము అని కేవలం దీనిలోనే సంతోషపడకండి. కానీ మీ యొక్క నడక మరియు వేగం రెండింటిని పరిశీలించుకోండి. కనుక అర్థమైందా, నిజాయితీ అనే దేనిని అంటారు? నిజాయితీ ఆత్మ యొక్క ఇంకొక గుర్తు ఎప్పుడూ ఏ ఖజానాని కూడా వ్యర్థం చేయరు. కేవలం స్థూల ధన ఖజానా విషయం కాదు, ఇంకా అనేక ఖజానాలు మీకు లభించాయి. నిజాయితీ ఆత్మ సంగమయుగ సమయం యొక్క ఖజానాని ఒక సెకను కూడా వ్యర్థం చేయదు. ఎందుకంటే ఒక సెకను ఒక సం॥ము కంటే కూడా ఎక్కువ, ఏవిధంగా అయితే బీద ఆత్మల **8** అణాలు **800** కు సమానం ఎందుకంటే సత్యమైనమనస్సు యొక్క భావనతో **8** అణాలు ఇచ్చినా అవి **800** కంటే ఎక్కువ. అదేవిధంగా సంగమయుగం యొక్క సమయం ఒక సెకను ఎంతో గొప్పది. ఎందుకంటే ఒక సెకనులో ఎన్నికోట్లు జమ అవుతాయి. సెకండు పోగొట్టుకున్నారు అంటే కోటానుకోట్ల సంపాదన యొక్క సమయం పోగొట్టుకున్నట్లు. అదేవిధంగా సంకల్పం యొక్క ఖజానా, జ్ఞానధనం యొక్క ఖజానా, సర్వగుణాలు, సర్వశక్తుల ఖజానా ఏదీ వ్యర్థం చేయరు. ఒకవేళ సర్వశక్తులు, సర్వగుణాలు లేదా జ్ఞానాన్ని స్వయంపట్ల లేక సేవపట్ల ఉపయోగించకపోతే దానిని వ్యర్థం అంటారు. దాత ఇచ్చారు మరియు తీసుకునేవారు ధారణ చేయలేదు అంటే వ్యర్థం అయినట్లు కదా! ఎవరైతే నిజాయితీగా ఉంటారో వారు కేవలం ధనం ప్రోగు చేసుకుని ఉంచుకోరు నిజాయితీకి గుర్తు- ఖజానాని పెంచటం. పెంచుకునే సాధనం - కార్యంలో ఉపయోగించటం.వీరి కారణంగా నాపై విశ్వాసం లేదు కనుక నేను విశ్వాసపాత్రంగా ఎలా అవుతాను అని అనకూడదు. మిమ్మల్ని మీరు పాత్రులుగా చేసుకోండి. చాలాసార్లు ఈవిధంగా అంటారు - నేను మంచివాడినే కానీ నాపై విశ్వాసంలేదు అని. తర్వాత దీనికి కారణాలు చాలా వినిపిస్తారు. వారు అనేక కారణాలు చెప్తారు కూడా మరియు కొన్ని కారణాలు తయారుచేస్తారు. కూడా. ఒకవేళ అన్నిరకాల నిజాయితీ మీలో ఉంటే కనుక ఆ నిజాయితీ విశ్వాసం లేని వారిని ఈరోజు కాకపోతే రేపు అయినా విశ్వాసంలోకి తీసుకువస్తుంది. అంటారు కదా - సత్యమైన నావ ఊగుతుంది కానీ మునగదు. అందువలన సత్యత యొక్క ధైర్యం ద్వారా విశ్వాసపాత్రులుగా అవ్వండి. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా - సత్యతను సిద్ధి చేయవలసిన అవసరం లేదు. సత్యం స్వయమే సిద్ధి అవుతుంది. సిద్ధి చేయకండి కానీ సిద్ధి స్వరూపం అయిపోండి.

## మోహం

**శివపరమాత్మ మహావాక్యం:- (20-2-69)** మోహం తొలగించుకుంటే అంతర్ముఖిగా, అవ్యక్తంగా, అలౌకికంగా, అతీతంగా అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-1-71)** ప్రతి సంకల్పం, ప్రతి సెకండు శివబాబా స్మృతిలో అర్పణ చేయటం ద్వారా నష్టోమోహులుగా అవుతారు. ఎప్పుడైతే మోహం పోతుందో అప్పుడే బంధన్ముక్తులుగా అవుతారు. బంధన్ముక్తులే యోగయుక్తులు, జీవన్ముక్తులు అవుతారు. మొత్తం ప్రాప్తికి ఆధారం సంగమయుగం యొక్క సమయం.

**శివపరమాత్మ మహావాక్యం:-** సంతుష్టత అనే విశేషత మిగతా విశేషతలను స్వతహాగానే సమీపంగా తీసుకువస్తుంది. కానీ సదా సంతుష్టంగా ఉన్నారా? పరిస్థితి ఎంత మారినా కానీ సంతుష్టత మారకూడదు. పరిస్థితియే మారిపోతుంది. సంతుష్టత యొక్క స్థితి స్వతహాగానే ఉన్నతంగా ఉంటుంది. మిమ్మల్ని చలింపచేసే పరిస్థితి ఏది మీ ఎదురుగా వచ్చినా కానీ కీలుబొమ్మ ఆట చూస్తున్నట్లు అనుభవం అవుతుంది. అన్నీ ఉంటాయి కానీ కీలుబొమ్మ. ఎటువంటి పరిస్థితి వచ్చినా ఆట వలె అనిపిస్తుందా? ఈరోజుల్లో ఫ్యాషన్ అయిన కార్టూన్ ఆట మంచిగా అనిపిస్తుందా? ఆ ఆటలో పులి ఉంటుంది, పిల్లి కూడా ఉంటుంది. అయినా కానీ అది కథ మాత్రమే. నిజమైనది కాదు. అదేవిధంగా ఎటువంటి పరిస్థితి వచ్చినా ఈ బేహద్ స్టేజ్‌పై కార్టూన్ ఆట జరుగుతుంది అని భావించండి. మాయ లేదా ప్రకృతి కూడా ఒక ఆట. ఈ ఆటని సాక్షి స్థితిలో, సదా సంతుష్ట స్వరూపంలో చూస్తూ ఉండండి.

## మధురత

**శివపరమాత్మ మహావాక్యం:-(25-12-88)** మధురమైనది తినటం మరియు తినిపించటం ద్వారా సంతోషం అవుతారు కదా! అదేవిధంగా మధురమైన మాట స్వయానికి మరియు ఇతరులకు కూడా సంతోషాన్ని ఇస్తుంది. కనుక సదా సర్వుల నోటిని మధురం చేస్తూ ఉండండి. సదా మధుర దృష్టి, మధుర మాటలు, మధుర కర్మ ఉండాలి. ఇదే క్రిస్మస్ జరుపుకోవటం. ఎవరికైనా రెండు నిమిషములు మధుర దృష్టిని ఇవ్వండి లేదా రెండు మధుర మాటలు మాట్లాడండి ఈ రెండు నిమిషముల మధుర దృష్టి, మాటలు ఆ ఆత్మ యొక్క సృష్టిని మారుస్తుంది. ఆ రెండు మాటలు వారి యొక్క సదాకాలిక పరివర్తనకు నిమిత్తమవుతాయి. మధురత ద్వారా కఠిన ధారణ కూడా మధురం అవుతుంది. మధురతలో ఆ విశేషత ఉంది. మీరందరూ మారడానికి కారణం బాబా యొక్క మధుర మాటలే కదా! బాబా యొక్క మధుర దృష్టి మిమ్మల్ని మార్చేసింది. అదేవిధముగా సదా మధురత ద్వారా ఇతరులను కూడా మధురంగా చేయండి.

## సంతోషం

**శివపరమాత్మ మహావాక్యం:-(13-1-88)** సంకల్పం లేదా కర్మ యదార్థంగా లేకపోతే సంతోషం ఉండదు. అపవిత్రత అని కేవలం పంచవికారాలని అనరు, సంపూర్ణాత్మలకు అయదార్థ, వ్యర్థ, సాధారణ సంకల్పం, మాట లేదా కర్మని కూడా పవిత్రత అని అనరు. పరిశీలన చేసుకోండి. సంతోషం ఏ సాధనాల ఆధారంగానైనా, ఏదైనా హద్దు యొక్క ప్రాప్తి ఆధారంగా అయినా, గౌరవం ఆధారంగా, మనస్సు యొక్క హద్దు కోరికల ఆధారంగా లేదా వ్యక్తి, స్థానం, వైభవం ఆధారంగా ఉండటం లేదు కదా అని. ఈ ఆధారాల వలన సంతోషం లభించడం - ఇది వాస్తవిక సంతోషం కాదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** ఏదైనా కర్మ చేయండి లేదా ఎంత పెద్ద సేవ యొక్క పని అయినా కానీ ఏ సేవ అయితే ఆంతరంగిక సంతోషం, ఆత్మిక సంతోషం, బేహద్ ప్రాప్తి నుంచి క్రిందకి తీసుకువచ్చేస్తుందో అంటే

హద్దులోకి తీసుకువచ్చేస్తుందో ఈరోజు ఆనందం, రేపు అయోమయం, ఈరోజు సంతోషం, రేపు వ్యర్థం, అలజడిలోకి రావడం ఈ స్థితి సంతోషం నుంచి వంచితం చేస్తుంది. ఈవిధమైన సేవని వదిలేయండి కానీ సంతోషాన్ని వదలకండి. సత్యమైన సేవ సదా బేహద్ స్థితి యొక్క బేహద్ సంతోషాన్ని అనుభవం చేయిస్తుంది. సదా ఈ లక్ష్యం పెట్టుకోండి – సేవ ద్వారా స్వ ఉన్నతి, సర్వప్రాప్తులు, సంతుష్టత మరియు మహానత అనుభవం అవుతుందా? అని. ఎక్కడ సంతుష్టత యొక్క మహానత ఉంటుందో అక్కడ అవినాశి ప్రాప్తి యొక్క అనుభూతి ఉంటుంది. సేవ అంటే పచ్చని పూలతోట తయారుచేయటం, సేవ అంటే పూలతోటని అనుభవం చేసుకోవటం కానీ ముళ్ళ అడవిలో చిక్కుకోవడం కాదు. అలజడి, అప్రాప్తి, మనస్సు యొక్క అయోమయం మరియు అప్పుడప్పుడు ఆనందం, అప్పుడప్పుడు అయోమయం ఇవి ముళ్ళు. ముళ్ళు నుంచి తొలగిపోవడం అంటే బేహద్ సంతోషం యొక్క అనుభవం చేసుకోవడం, ఏమైనా కానీ, హద్దు యొక్క ప్రాప్తిని త్యాగం చేయవలసి వచ్చినా, కొన్ని విషయాలు వదలవలసి వచ్చినా, ఆ విషయాలు వదిలేయండి కానీ సంతోషాన్ని వదలకండి.

## మహారథి స్థితి

**శివపరమాత్మ మహావాక్యం:- (26-3-70)** జ్ఞానదానంతో పాటు దివ్యగుణాలు కూడా ఇతరులలో నింపాలి. మహారథులకు కేవలం జ్ఞానంపై మరియు బాబా పరిచయంపై నిశ్చయమే కాకుండా సంకల్పం మరియు వాణీలో నిశ్చయబుద్ధి కల్గివుంటారు. వారి నోటి నుండి ధైర్యహీనమైన మాటలు రావు. వారినే మహారథి అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-10-70)** మహారథిగా కావటానికి రెండు విషయాలు స్మృతిలో ఉంచుకోవాలి. 1. సదా సాతీ (తోడు) 2. సారధి (నడిపించే ఆత్మ స్థితి) శివబాబాను సాతీగా చేసుకుంటే మాయ దూరం నుంచే మూర్ఛితం అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-4-73)** మహారథులు పరివర్తన అవ్వటంలో సమయం పడితే అంతిమ పరివర్తనకు కూడా సమయం పడుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (6-2-74)** మహారథీలు ఏ సమస్యనైనా, పరీక్షనైనా ముందే తమ స్వస్థితి ద్వారా తెలుసుకుంటారు. విఘ్నాలను ముందుగానే పరిశీలించిన కారణంగా సమస్యలనే తుఫానులను ఎదురుగా రానివ్వరు. వచ్చిన విఘ్నం దాటడానికి ఒక సెకండు పట్టినా కానీ మహారథి స్థితి కాదు. ఎంతెంత యోగయుక్తంగా, యుక్తియుక్తంగా ఉంటారో అంతగా రాబోయే విఘ్నం ముందుగా స్పష్టంగా కన్పిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** బాబా స్మృతి లేకుండా ఎంత సమయం వియోగిగా ఉంటారో అంత సమయం మహారథి ఆత్మకు భవిష్య ప్రాప్తిలో సమాప్తి అయిపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** మహారథి అంటే తమ సర్వస్వాన్ని విశ్వ కళ్యాణంలో ఉపయోగిస్తారు. ఈ గుర్తు ద్వారా మీ నెంబరు తెలుసుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (20-2-74)** బాబా యొక్క కర్తవ్యంలో సదా సహయోగిగా, స్నేహిగా ఉంటే బాబా సమానమైన మహిమ మీరు కూడా పొందుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (15-10-75)** మహాన్ కర్తవ్యం చేసేవారు మహారథిలు, ఆత్మ యొక్క విశేష శక్తులైన మనస్సు, బుద్ధి, సంస్కారముల ద్వారా ఏమి చేయాలి అని దినచర్యను ఫిక్స్ చేసుకోవాలి ఏ సంకల్పం వచ్చేస్తే అది చేసెయ్యకూడదు. శ్రేష్ట కర్మకు సింబల్ (గుర్తు) మరియు సింపుల్ (ఉదాహరణ)గా ఉంటారు. మహారథీలు అనగా మహాన్ పురుషార్ధి ఆత్మలు.

**శివపరమాత్మ మహావాక్యం:- (13-10-75)** ఎప్పుడైతే మహారథీలు సిద్ధి స్వరూపంగా అయ్యే లెక్కాచారం పెట్టుకుంటారో అప్పుడే అభ్యాసం పెరుగుతుంది. జ్ఞానధనం పంచే కొలదీ ఇతరాత్మల ద్వారా స్వతహాగానే సంతుష్టత యొక్క సర్టిఫికెట్ లభిస్తుంది. సర్వుల సంతుష్టత కూడా మన పురుషార్ధంలో సహాయం చేస్తుంది. ఇప్పుడు విని బుద్ధిలో నింపుకుని తిరిగి వాటి గుహ్యతలోకి వెళ్ళాలి. అప్పుడే ఇతరులను కూడా గుహ్యతలోకి తీసుకువెళ్ళగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:-(22-2-84)** మహారథీలు తమ విశేషతతో బాబాకు ప్రియం. అలాగే బాబా ముందు తమతమ రూపాలతో అందరూ మహారథీలే, మహాన్ ఆత్మలే. కార్యం కొరకు కొందరిని స్నేహంతో నిమిత్తం చేయవలసి ఉంటుంది. కార్యార్ధం ఎవరి స్థానాలు వారికి లభించాయి. అందరూ దాదీలు అయిపోతే పని జరుగుతుందా? నిమిత్తంగా చేయవలసి ఉంటుంది కదా! కానీ అందరూ దాదీలే. అందరిని దాదీ, దీదీ అంటారు కదా! మీరందరు కలిసి ఒకరిని నిమిత్తంగా చేశారు కదా! అందరూ చేశారా లేక కేవలం బాబాయే చేశారా? కేవలం కార్యం కోసం తమ తమ కార్యాలనుసారంగా నిమిత్తంగా చేయవలసి ఉంటుంది. అంతే కానీ మీరు మహారథీ కాదు అని అర్ధం కాదు, మీరు కూడా మహారథీ మరియు మహావీర్‌లే. మాయకి ప్రతిజ్ఞ చేసేవారు మహారథీ కాకపోతే ఇంకెవరు?

**శివపరమాత్మ మహావాక్యం:- (3-3-88)** మహారథీలు కూడా రెండు రకాలు. **1.** తమ వరదానం లేదా వారసత్వం యొక్క ప్రాప్తి యొక్క పురుషార్ధం ఆధారంగా మహారథీలు **2.** సేవ యొక్క విశేషతతో మహారథీలు. ఇద్దరూ మహారథీలే. కానీ స్థితి ఆధారంగా మహారథీగా ఉన్నవారు సదా మనస్సుతో అతీంద్రియ సుఖం యొక్క, సంతుష్టత యొక్క, సర్వుల మనస్సు స్నేహం యొక్క, ప్రాప్తి స్వరూపం యొక్క ఊయలలో ఊగుతారు. మరియు రెండవ నెంబరు వారు సేవ యొక్క విశేషత కలిగిన వారిలో తనువు ద్వారా అంటే బయటి సేవ యొక్క విశేషత స్పష్టంగా కనిపిస్తుంది. సేవ యొక్క విశేషత కారణంగా సేవ ఆధారంగా మనస్సు యొక్క సంతుష్టత, సర్వులకి స్నేహిగా ఉంటారు కానీ మనస్సు ద్వారా లేదా హృదయం ద్వారా సదా ఉండరు. అప్పుడప్పుడు బయటి రూపం ద్వారా, అప్పుడప్పుడు మనస్సుతో ఉంటారు కానీ సేవ యొక్క విశేషత మహారథీగా చేస్తుంది. మహారథీల జాబితాలోకి వస్తారు.

## భాగ్యశాలి ఆత్మ

**శివపరమాత్మ మహావాక్యం:- (15-2-69)** ఎవరికైతే తండ్రి, టీచరు సద్గురువుతో పూర్తి సంలగ్నత, సంబంధం ఉంటుందో వారే సౌభాగ్యశాలి ఆత్మ.

**శివపరమాత్మ మహావాక్యం:- (4-10-75)** ప్రతీ సంకల్పంలో భాగ్యం తయారుచేసుకునేవారు పదమాపద భాగ్యశాలిగా ఉంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-12-84) 63** జన్మల నుండి మోసపోవటంలో అనుభవీలేకదా! ఈ శ్రేష్ట సంగమసమయంలో మోసపోతే సౌభాగ్యహీనులుగా అయిపోతారు. భగవంతుడే సహయోగి అయినప్పుడు వినాశీ సాధనాలకి, హద్దు యొక్క తోడుకి ఆకర్షితం కాకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (8-11-85)** భాగ్యవాన్ ఆత్మ సదా సంపన్నం అవ్వటం ద్వారా ఇచ్ఛామాత్రం అవిద్యాగా (కోరిక అంటే ఏమిటో తెలియని స్థితి) ఉంటారు. ఆ కారణంగా మహాదాని పుణ్యాత్మ అయి ఇతరుల భాగ్యాన్ని తయారు చేస్తారు. వారి బుద్ధి ఎప్పుడూ బాబా ఒడిలో ఉండి పాలింపబడుతూ ఉంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-1-79)** గౌరవం అనేది బ్రాహ్మణ జీవితం యొక్క వృద్ధికళకు సాధనం, ఎవరైతే గౌరవాన్ని ఇస్తారో వారికి వర్తమాన సమయంలో మరియు జన్మజన్మాంతరాలు ఇతరాత్మల ద్వారా

గౌరవం పొందే పాత్రులుగా అవుతారు. బాబా సాకార సృష్టిపై పాత్రను అభినయిస్తూ ఆదికాలం నుండి పిల్లకు గౌరవం ఇచ్చేవారు, పిల్లలని స్వయం కంటే శ్రేష్టంగా భావించి పిల్లలు ముందు స్వయం సమర్పణ అయిపోయారు. మొదట పిల్లలు తర్వాత బాబా అనేవారు. పిల్లలని తన శిరోకిరీటంగా చేసుకున్నారు. పిల్లలే డబల్ పూజ్యులుగా అవుతారు. పిల్లలే బాబాని ప్రత్యక్షం చేయటానికి నిమిత్తం అవుతారు. బాబా కూడా ఆదికాలం నుండి గౌరవం ఉంచుకున్నారు. అలాగే ఫాలోఫాదర్ చేసే పిల్లలు ఆది నుండి తమ గౌరవం యొక్క రికార్డ్‌ని బాగా ఉంచుకున్నారు. ప్రతి ఒక్కరూ మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి – గౌరవం యొక్క రికార్డ్ ఎలా ఉంది అని. గౌరవం ఉంచుకోవటంలో మొదట విషయం 1. బాబాపై గౌరవం. 2. బాబా ద్వారా లభించిన జ్ఞానంపై గౌరవం. 3. స్వయంపై గౌరవం 4. సంపర్కంలోకి వచ్చిన వారు బ్రాహ్మణాత్మలు అయినా కానీ, అజ్ఞానీ ఆత్మలు అయినా కానీ వారిపై కూడా గౌరవం ఉంచుకోవాలి.

మొదటి విషయం శివబాబాపై గౌరవం – అంటే బాబా ఎవరు, ఎలాంటివారు ఆ స్వరూపంతో యదార్ధంగా గుర్తించి బాబాతో సర్వ సంబంధాల యొక్క మర్యాదను నిలుపుకోవాలి. తండ్రి సంబంధంతో బాబాకి గౌరవం ఇవ్వటం అంటే బాబానే అనుసరించాలి. శిక్షకుని సంబంధంతో గౌరవం అంటే బాబా చెప్పే చదువు రోజూ సర్గిగా చదువుకోవాలి. చదువు యొక్క అన్ని విషయాలపై పూర్తి ధ్యాస పెట్టాలి. సద్గురువు సంబంధంతో గౌరవం అంటే సద్గురువు యొక్క ఆజ్ఞ – దేహ సహితంగా దేహం యొక్క సర్వసంబంధాలను మర్చిపోయి. ఆత్మికస్థితిలో అంటే సద్గురువు సమానంగా నిరాకారి స్థితిలో స్థితులు అవ్వాలి. సదా తిరిగి ఇంటికి వెళ్ళిపోవడానికి సిద్ధంగా ఉండాలి. అలాగే ప్రియుడు సంబంధంతో గౌరవం ఇవ్వటం అంటే ప్రతీ సంకల్పం మరియు సెకను ఒకే సంలగ్నతతో ప్రేయసిగా ఉండాలి. నీతోనే ఉంటాను, నీతోనే తింటాను, నీతోనే ప్రతీ కర్మ చేస్తాను అనే ప్రతిజ్ఞను నిలుపుకోవాలి. సఖుడు లేదా బంధువు సంబంధంతో గౌరవం ఉంచుకోవటం అంటే సదా అన్ని విషయాలలో తోడుగా అనుభవం చేసుకోవాలి. గౌరవం ఉంచుకోవటం అంటే ఒక్క బాబా తప్ప మరెవ్వరూ లేరు. బాబా చెప్పగానే పిల్లలు చేసేయాలి. అడుగులో అడుగు వేసి నడవాలి. మన్మతం, పరమతం అనేవి బుద్ధి నుండి పూర్తిగా తీసేయాలి, అవి అంటే ఏమిటో తెలియకూడదు. ఒకే శ్రీమతంపై నడవాలి. విన్నా బాబాతోనే, మాట్లాడినా బాబాతోనే, చూసినా బాబానే, నడిచినా బాబాతో, ఆలోచించినా బాబా విషయాలను, చేసినా బాబా చెప్పే శ్రేష్టకర్మనే చేయాలి. దీనినే బాబాపై గౌరవం యొక్క రికార్డ్ అంటారు.

రెండవ విషయం జ్ఞానంపై గౌరవం – అంటే ఆదినుండి ఇప్పటివరకు బాబా ఏవైతే మహావాక్యాలు చెప్పారో ఆ మహావాక్యాలపై అచంచల నిశ్చయం ఉండాలి. ఎలా అవుతుంది,ఎప్పుడు అవుతుంది, అవ్వాలి నిజమే కానీ... ఇలా ప్రశ్నలు రావటం అంటే సూక్ష్మ సంకల్ప రూపంలో సంశయం రావటం. ఇది కూడా జ్ఞానాన్ని అగౌరవపరిచినట్లే. మహాన్ ఆత్మలకి రచయిత అయిన పరమపిత శివబాబా యొక్క సత్యమైన జ్ఞానంలో సంశయం యొక్క సంకల్పాలు రావటం, ప్రశ్నలు రావటం కూడా జ్ఞానాన్ని అగౌరవపరిచినట్లు. 1. ఆ వాక్యం స్పష్టంగా అర్థం చేసుకోవటానికి ప్రశ్నలు వస్తాయి. 2. సూక్ష్మ సంశయంతో ప్రశ్నలు రావటం. ఇలా రెండవరకంగా వస్తే అగౌరవపరిచినట్లు. బాబా అయితే చెప్తారు కానీ అలా అవ్వటం అసంభవం, కష్టం అనుకుంటే ఆ సంకల్పం కూడా ఏ ఖాతాలోకి వెళ్తుందో పరిశీలించుకోండి.

మూడవ విషయం స్వయంపై గౌరవం – ఈ అలౌకిక శ్రేష్టజీవితం లేదా బ్రాహ్మణ జీవితానికి బాబా ద్వారా చాలా బిరుదులు లభించాయి మరియు అనేక గుణాలు మరియు కర్తవ్యాల ఆధారంగా స్వరూపానికి లేదా స్థితికి మహిమ ఉంది. ఎలాంటి వాళ్ళమో అలాగే తెలుసుకుని, అలా భావించి నడవాలి. ఎవరిని అంటే శ్రేష్ట ఆత్మను, డైరెక్ట్ బాబా సంతానాన్ని, బేహద్ ఆసిక్తి అధికారిని, మాస్టర్ సర్వశక్తివాన్‌ని... ఇలా మనం ఎలాంటి వాళ్ళమో అలా భావించి నడవాలి. దానినే అంటారు స్వయంపై గౌరవం అని. నేను బలహీనుడని, నాలో ధైర్యం లేదు అని అనకూడదు. బాబా అంటున్నారు నేను తయారుకాలేను. డ్రామాలో నా పాత్ర వెనుక ఉంది. ఎంత ఉందో అంత మంచిది... ఇలా స్వయం బలహీనం అవ్వటం కూడా స్వయాన్ని అగౌరవపరిచినట్లు. అందువలన స్వయంపై గౌరవం యొక్క రికార్డ్ ఎలా ఉంది అని కూడా పరిశీలించుకోండి.

నాల్గవ విషయం సంబంధ సంపర్కాలలోకి వచ్చే ఆత్మలపై గౌరవం – అంటే మన దగ్గరికి వచ్చిన ప్రతీ ఆత్మపై

గౌరవం అంటే బ్రాహ్మణాత్మ అయినా, అజ్ఞాని ఆత్మ అయినా కానీ ప్రతి ఒక్కరిపై శ్రేష్ఠ భావన అంటే ఉన్నతంగా చేసే భావన మరియు ముందుకి తీసుకువెళ్ళే భావన, విశ్వకళ్యాణం యొక్క భావన ఉండాలి. ఈ ధారణతో ప్రతీ ఆత్మ యొక్క సంపర్కంలోకి రావాలి అదే గౌరవం ఉంచుకోవటం. సదా ఆత్మ యొక్క గుణాలను లేదా విశేషతలను చూడాలి. అవగుణాలను చూస్తూ కూడా చూడకూడదు. మీ యొక్క ఉన్నతమైన శుభ వృత్తి ద్వారా శుభచింతన స్థితిలో ఆ అవగుణాలను కూడా పరివర్తన చేయాలి. దీనినే అంటారు - ఒక ఆత్మ మరొక ఆత్మకి ఇచ్చే గౌరవం అని. సదా మీ స్మృతి యొక్క సమర్థత ద్వారా ఇతరాత్మలకు సహయోగం ఇవ్వటమే గౌరవం ఇవ్వటం. సదా మొదట మీరు అనే మంత్రాన్ని సంకల్పంలోకి మరియు కర్మలోకి తీసుకురావాలి. ఎవరి అవగుణాన్ని లేదా బలహీనతని అయినా మీ అవగుణం లేదా బలహీనతగా భావించి దానిని వెదజల్లకూడదు, మనలో ఇముడ్చుకోవాలి మరియు పరివర్తన చేయాలి దానినే గౌరవం అంటారు. బలహీనమైనవారిని శక్తిశాలిగా చేయాలి. సాంగత్యం యొక్క రంగులోకి రాకూడదు. కానీ వారిని కూడా సదా ఉత్సాహ ఉల్లాసాలలోకి తీసుకురావాలి. దానినే గౌరవం అంటారు. ఇలా ఈ నాల్గవ విషయం కూడా పరిశీలించుకోండి. దీనిలో ఎన్ని మార్కులు వచ్చాయి? అని అర్థమైందా! ఎలా గౌరవం ఇవ్వాలో? ఇలాగే నాలుగు విషయాలలో గౌరవాన్ని బాగా ఉంచుకున్నవారు విశ్వంలోని ఆత్మల ద్వారా గౌరవం పొందటానికి పాత్రులుగా అవుతారు. అంటే ఇప్పుడు విశ్వకళ్యాణకారి రూపంలో మరియు భవిష్యత్తులో విశ్వమహారాజు రూపంలో మరియు మధ్యలో శ్రేష్ఠ పూజ్యరూపంలో ప్రసిద్ధి అవుతారు. అందువలన విశ్వమహారాజుగా అవ్వాలంటే మీ రికార్డ్‌ని ఇలా తయారుచేసుకోండి. గౌరవం ఇవ్వటమే గౌరవం తీసుకోవటం, ఇవ్వటమే తీసుకోవటం. ఒకటి ఇస్తే పది తీసుకుంటారు. సహజమే కదా!

**శివపరమాత్మ మహావాక్యం:- (19-11-89)** తనువు ద్వారా భాగ్యం - తనువు యొక్క కర్మలఖాతా అప్పుడప్పుడు పురుషార్థంలో విఘ్నం వేస్తుంది. తనువు ఎప్పుడూ కూడా సేవ నుండి వంచితం కాకూడదు. కర్మభోగం యొక్క సమయంలో కూడా భాగ్యవాన్ ఆత్మ ఏ రకంగా అయినా కానీ సేవ చేస్తుంది. కర్మభోగాన్ని శాంతిగా అనుభవిస్తారు. కానీ వారు కర్మభోగం గురించి అరవరు. అరవటం అంటే కర్మభోగాన్ని వర్ణన చేయటం మరియు బుద్ధి సదా కర్మభోగం వైపు ఉంటుంది. సమయాన్ని కూడా దానికే ఉపయోగిస్తారు. చిన్న విషయాన్ని పెద్దగా చేసి వర్ణన చేయటాన్ని అరవటం అంటారు. పెద్దదాన్ని కూడా జ్ఞానం యొక్క సారం ద్వారా సమాప్తి చేసుకోవటాన్ని కర్మభోగాన్ని సమాప్తి చేసుకోవటం అంటారు. కాబట్టి మనం సదా ఇదే స్మృతిలో ఉంచుకోవాలి ఏమిటంటే యోగి జీవితానికి ఇది చిన్న కర్మభోగం అనుకోవాలి. ఎంత పెద్దది అయినా కానీ వర్ణన చేయకూడదు. కర్మభోగం యొక్క కథని విస్తారం చేసి చెప్పకూడదు. ఎందుకంటే విస్తారం చేయటం ద్వారా సమయం, శక్తి రెండూ దానికే అయిపోతాయి. అప్పుడు ఆత్మాభిమాని స్థితి ఉండదు. ఆరోగ్య అభిమానిగా అయిపోతాం. ఇది ఆత్మాభిమానిస్థితిని బలహీనం చేసేస్తుంది. కాబట్టి ఎప్పుడూ కూడా కర్మభోగాన్ని ఎక్కువగా వర్ణన చేయకూడదు. యోగీ జీవితం అంటే కర్మభోగాన్ని కర్మయోగంలోకి మార్చుకోవాలి. ఇదే తనువు ద్వారా భాగ్యం సంపాదించుకునే వారి గుర్తు. మనస్సు ద్వారా భాగ్యం - వీరి మనస్సు సదా హర్షితంగా ఉంటుంది. ఎందుకంటే భాగ్యం లభించినదానికి గుర్తు సంతోషంగా ఉండటం. సదా సర్వ ఖజానాలతో నిండుగా ఉన్నవారు సదా మనస్సుతో హర్షితంగా ఉంటారు. వీరు సదా ఇచ్ఛామాత్రం అవిద్యాగా అంటే కోరిక అంటే ఏమిటో తెలియనివారిగా ఉంటారు. వీరు సర్వ ప్రాప్తులతో నిండుగా ఉన్న కారణంగా మనసు యొక్క తగుల్పాటు ఏ వ్యక్తిపై కానీ, ఏ వస్తువుపై కానీ ఉండదు. దీనినే సారరూపంలో మన్మనాభవ స్థితి అంటారు. మనస్సు స్వతహాగానే బాబా వైపు ఉంటుంది. శ్రమ చేయవలసిన పని లేదు. నాకు ఒక్క శివబాబా తప్ప మరెవ్వరూ లేరు అనే అనుభూతితో ఉండటమే మనస్సు ద్వారా భాగ్యం తయారుచేసుకోవటం.

ధనం ద్వారా భాగ్యం - జ్ఞానధనంతోపాటు స్థూలధనానికి కూడా గొప్పతనం ఉంది. ధనం ద్వారా భాగ్యం సంపాదించుకోవటం అంటే బ్రాహ్మణ జీవితంలో లక్షాధికారిగా అవ్వటం కాదు. బ్రాహ్మణ జీవితంలో ధనవంతులు అంటే తినటానికి, త్రాగటానికి విశ్రాంతిగా ఉండటానికి చాలినంత ధనం ఉంటే చాలు. సేవ చేయటానికి కూడా ధనం కావాలి కదా దానిలో కూడా లోపం ఉండకూడదు. ఎక్కడైనా ఏరకంగా అయినా సేవ చేస్తుంటే ఆ సమయంలో భాగ్యవిధాత ద్వారా ధనం ఏదోవిధంగా లభిస్తుంది. ధనం ద్వారా భాగ్యం సంపాదించే

బ్రాహ్మణాత్మలు ఎప్పుడూ కూడా పేరు, ప్రతిష్టలు కోసం సేవ చేయరు. పేరు ప్రతిష్ఠల కోసం సేవ చేస్తే ఆ సమయంలో భాగ్యవిధాత ద్వారా సహయోగం లభించదు. అవసరం మరియు కోరిక రెండింటికి రాత్రి పగలుకి ఉన్నంత తేడా ఉంది. సత్యమైన మనస్సుతో బాబాని రాజీ చేసుకున్న దానికి గుర్తు - సదా సర్వ ఖజానాలతో నిండుగా ఉంటారు. ఇదే ధనం ద్వారా భాగ్యం తయారుచేసుకోవటం. విస్తారం అయితే చాలా ఉంటుంది. కానీ సారరూపంలో విన్పిస్తున్నాను.

జనం ద్వారా భాగ్యం - జనం అంటే లౌకిక పరివారం, బ్రాహ్మణ పరివారం. ఎవరైతే జనం ద్వారా భాగ్యం సంపాదించుకుంటారో వారి గుర్తు సదా జనం ద్వారా స్నేహాన్ని, సహయోగాన్ని పొందుతారు. తక్కువలో తక్కువ **95%** ఆత్మల ద్వారా అనుభవం పొందాలి. **5%** ఆత్మలు మనకి వ్యతిరేకంగా ఉంటే వారి ద్వారా మన కర్మలఖాతా పూర్తి అయిపోతుంది. కానీ **5%** కంటే ఎక్కువ ఉండకూడదు. అటువంటి ఆత్మలపై కూడా శుభభావన, శుభకామన ద్వారా కర్మలఖాతాను పూర్తిచేసుకోవాలి. జనం ద్వారా భాగ్యం సంపాదించుకునే ఆత్మలు సదా జనం ద్వారా ప్రసన్నంగా ఉంటారు, ప్రశ్నచిత్తులుగా ఉండరు. ఇది ఎందుకు జరిగింది? ఇలా ఎందుకు అన్నారు? ఈ విషయం ఇలా ఉంది ఏమిటి? అనే ప్రశ్నలు బుద్ధిలో రావటాన్నే ప్రశ్నచిత్తులుగా అవ్వటం అంటారు. ఇటువంటి వారు ఎప్పుడు ప్రసన్నంగా కాలేరు. వారి బుద్ధిలో సదా ఎందుకు అనే ప్రశ్న ఉంటుంది. ఈ ఎందుకు అనే ప్రశ్నని సమాప్తి చేసుకోవటంలో సమయం వ్యర్థం అయిపోతుంది. సమయం వ్యర్థం అవ్వకూడదు అనుకున్నా వ్యర్థం అయిపోతుంది. ఎందుకంటే ఈ ఎందుకు అనే ప్రశ్నలని మనమే రచించుకున్నాం. కాబట్టి ఆ రచనను కూడా మనమే పాలన చేయాలి. కాబట్టి ఈ వ్యర్థ రచనను సమాప్తి చేసుకోవాలి. అర్థమైందా!

**శివపరమాత్మ మహావాక్యం:- (23-11-89)** బాబా వరదాత రూపంలో చాలా అమాయకంగా ఉంటారు. దాత, వరదాత, భాగ్యవిధాత ఈ మూడు రూపాలలో వరదాత రూపాన్ని భోళానాథ్ రూపం అంటారు. ఎందుకంటే వరదాత త్వరగా రాజీ అవుతారు. కేవలం రాజీ చేసుకునే విధి తెలుసుకుంటే సహజంగా వరదానాలతో జోలెను నింపుకోగలం. వరదాతను రాజీ చేసుకునే సహజమైన విధి ఏమిటి? వరదాతకి అందరికంటే ప్రియం అని ఎవరు అనిపిస్తారు? వరదాతకి ఒకటి అనే మాట చాలా ఇష్టం. ఏ పిల్లలైతే ఆది నుండి అంతిమం వరకూ ఏకవ్రతగా ఉంటారో వారే అతిప్రియం. ఏకవ్రత అంటే కేవలం పతివ్రత కాదు. సర్వసంబంధాలతో ఏకవ్రతగా ఉండాలి. సంకల్పంలో, స్వప్నంలో, వృత్తి (ఆలోచన)లో కూడా ఏకవ్రతగా ఉండాలి. నాకు ఒక శివబాబా తప్ప ఇంకెవ్వరూ లేరు. ఈ వ్రతం పక్కాగా ఉండాలి. కొంతమంది పిల్లలు ఏకవ్రత అవ్వటంలో చాలా చతురంగా ఉంటున్నారు. ఏమి చతురత? కొంతమంది పిల్లలు బాబాకి చాలా మధురమైన మాటలు వినిపిస్తున్నారు. ఏమిటంటే తండ్రిగా, టీచర్‌గా, సద్గురువుగా నీతోనే జోడిస్తున్నాము. బాబా, కానీ మేము ఇంకా సాకార శరీరధారిగా ఉండటం వలన, సాకార ప్రపంచంలో ఉండటం వలన, సాకారంగా, సేవలో, సహయోగం కొరకు, సేవకి సలహాలు చెప్పటానికి సాకారంగా కావాలి కదా బాబా, అంటున్నారు. బాబా నిరాకారి కదా కాబట్టి సేవలో కొంచెం సాకార తోడు కావాలి కదా అంటున్నారు. ఎందుకంటే నిరాకారిని, ఆకారిని కలుసుకోవాలంటే స్వయం కూడా నిరాకారి, ఆకారి స్థితిలోకి రావల్సి ఉంటుంది. కానీ అది అప్పుడప్పుడు కష్టం అనిపిస్తుంది. అందుకని సమయాన్ని అనుసరించి సాకారతోడు కావలసి వస్తుంది అంటున్నారు. బుద్ధిలో చాలా విషయాలు ఉన్నాయనుకోండి అప్పుడు ఎవరు కావాలి! వినేవారు కావాలి కదా! కానీ ఏకవ్రత ఆత్మకి అటువంటి విషయాలుండవు. ఒకవైపు బాబాని సంతోషపెడుతున్నారు అంటే నువ్వే సదా నా వెంట ఉంటావు. సదా నువ్వే నా తోడు అంటారు. కానీ మరలా ఆ సమయంలో బాబా ఎక్కడికి వెళ్ళిపోతున్నారు? బాబా వెళ్ళిపోతున్నారా! లేక మీరే వెళ్ళిపోతున్నారా? సదా తోడు ఉంచుకుంటున్నారా లేక **6** లేదా **8** గంటలు ఉంచుకుంటున్నారా? మనం చేసిన ప్రతిజ్ఞ ఏమిటి? నీతోనే ఉంటాం, నీతోనే తింటాం.. ఇది పక్కాయేనా? బ్రహ్మాబాబా మొత్తం కల్పంలో పాత్ర అంతా సదా తోడుగా ఉండే ప్రతిజ్ఞ చేసారు, ఇలా ప్రతిజ్ఞ చేస్తే ఇంకా ఎవరైనా సాకారంలో తోడు కావాలా? బాబా దగ్గర అందరి యొక్క జన్మపత్రాలు ఉన్నాయి. బాబా ముందు అంటున్నారు - నువ్వే మా తోడు అని. మరల పరిస్థితులు వచ్చినప్పుడు బాబాతో మరలా ఇలా అయిపోయింది అని చెప్తున్నారు. వీరిని ఏకవ్రత అంటారా? ఏకవ్రత ఆత్మలకి అందరూ తోడుగానే ఉంటారు కానీ విశేషంగా ఎవరినీ తోడు పెట్టుకోరు. అటువంటి

వారే ఏకవ్రత వరదాతకి అటువంటి పిల్లలు చాలా ఇష్టం. ఇటువంటి పిల్లల యొక్క బాధ్యతలన్నీ ప్రతీ సమయం బాబా స్వయమే చూస్తారు. ఇటువంటి వరదాని ఆత్మలు ప్రతీ పరిస్థితిలో వరదానాల యొక్క ప్రాప్తితో సంపన్నంగా ఉంటారు. కాబట్టి ఆ పరిస్థితిని సహజంగా ఎదుర్కొంటారు మరియు పాస్‌విత్‌ఆనర్ కూడా అవుతారు. బాధ్యత బాబాకి ఇచ్చేసి మరలా మీరు ఎందుకు తీసుకుంటున్నారు? మన బాధ్యతగా భావిస్తే పరిస్థితిలో పాస్‌విత్‌ఆనర్ కాలేరు. కేవలం పాస్ అవుతాం అంతే ఎవరైనా నెట్టడం ద్వారా పాస్ అవుతాం. కారు బ్యాటరీ ఫుల్ ఛార్జింగ్ లేకపోతే ఎవరొకరు నెట్టవలసి ఉంటుంది కదా నెట్టడానికి ఒకరు చాలరు ఇంకొకరు కావాలి కదా అదేవిధంగా వీరు కూడా ఇంకొకరు నెట్టడం ద్వారా పాస్ అవుతారు. అందుకే నెంబర్‌వారీ అయిపోతున్నారు. వరదాతకి ఒక మాట ఇష్టం అది ఏకవ్రత. ఒకే బలం, ఒకే నమ్మకం, ఒకే మతం ఉండాలి. మన్మతం కానీ, పరమతం కానీ ఉండకూడదు, ఏకీరసంగా ఉండాలి. వ్యక్తి లేదా వైభవాల యొక్క రసనకి ఆకర్షితం కాకూడదు. ఈవిధంగా ఏకవ్రతగా, ఏకాంత ప్రియులుగా ఉండాలి. ఒకటి అనే మాట బావుంది కదా? బాబా ఎంత అమాయకుడు కేవలం ఒకటిలోనే రాజీ అయిపోతారు. కాబట్టి బోళానాథుడు అయిన వరదాతను రాజీ చేసుకోవటం కష్టం కాదు. కేవలం ఒకటి అనే పాఠాన్ని పక్కా చేసుకోవాలి. **4,6** లోకి వెళ్ళవలసిన పనిలేదు. వరదాతను రాజీ చేసుకునే వారు అమృతవేళ నుండి రాత్రి వరకూ గల దినచర్యలో ప్రతీ కర్మలో వరదానాల ద్వారా పాలింపబడతారు, వరదానాల ద్వారానే నడుస్తారు, ఎగురుతారు. ఇటువంటి వరదాని ఆత్మలు మనసు ద్వారా కానీ, సంబంధ సంపర్కాల ద్వారా కానీ కష్టాన్ని అనుభవం చేసుకోరు. ప్రతీ సంకల్పంలో, ప్రతీ సెకండు, ప్రతీ కర్మలో, ప్రతీ అడుగులో వరదాతని, వరదానాలని సదా సమీపంగా, సన్ముఖంగా సాకారరూపంలో అనుభవం చేసుకుంటారు. వాళ్ళు సాకారంగా ఎవరో మాట్లాడుతున్నట్లు అనుభవం చేసుకుంటారు. శ్రమని అనుభవం చేసుకోరు. వరదాని ఆత్మకి నిరాకారి, ఆకారి స్వరూపం సాకారంలా అనుభవం చేసుకోవటం అనేది విశేషవరదానం. వరదాతని రాజీ చేసుకునే విధి మరియు సిద్ధి ఒక్క సెకనులో చేయగల్గుతున్నారు. ఒకటిలో రెండు కలవకూడదు. ఇంకా ఒకటి అనే పాఠం యొక్క విస్తారం తర్వాత వినిపిస్తాను. బాబా దగ్గర పిల్లలందరి యొక్క చరిత్ర ఉంది మరియు చతురత కూడా ఉంది. రిజల్ట్ అంతా శివబాబా దగ్గరే ఉంది. చతురత కూడా చాలా ఉంది. క్రొత్త క్రొత్త మాటలు వినిపిస్తున్నారు, వింటున్నారు. శివబాబా పేర్లు చెప్పటం లేదు కదా అని బాబాకి తెలియదులే అనుకుంటున్నారు. అయినా కానీ బాబా మరలా ఛాన్స్ ఇస్తున్నారు. దీనిలో అమాయకంగా అవ్వకండి. పిల్లలందరూ వరదానాలతో సిద్ధి పొందటానికి సహజ యుక్తి చెప్పాను కదా దానిని ప్రయోగం చేసుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (17-11-94)** ఈరోజుల్లో కోటీశ్వరులు కూడా సాధారణమైన వారు. సాధారణ పిల్లల్లో భావన ఉంటుంది. మరియు బాబాకి ఏమి కావాలి? భావన కావాలా లేక దేహాభిమానం ఉన్నవారు కావాలా? ఎంత ఉన్నతంగా ఉంటారో అంత వారిలో భావన ఉండదు, అభిమానం ఉంటుంది. బాబా భావనకి ఫలం ఇస్తారు. భావన ఎవరిలో ఉంటుంది? సాధారణ ఆత్మలలో ఉంటుంది. గొప్పవారి దగ్గర భావన ఉండదు, సమయం ఉండదు. కనుక ఎంత సాధారణమైన వారు మరియు ఎంత శ్రేష్ట భావన యొక్క ఫలం పొందుతున్నారు అని బాబా చూస్తున్నారు. అందువలన డ్రామానుసారం సంగమయుగంలో సాధారణంగా అవ్వటం కూడా భాగ్యానికి గుర్తు.

## స్వమానస్థితి

**శివపరమాత్మ మహావాక్యం:- (1-12-89)** స్వమానంలో ఉండేవారికి కల్పం మొత్తం సన్మానం లభిస్తుంది. ఒక్క జన్మ స్వమానధారి మొత్తం కల్పం సన్మానధారి. మీ రాజ్యంలో ప్రజల ద్వారా సన్మానం లభిస్తుంది, అర్ధకల్పం భక్తుల ద్వారా సన్మానం లభిస్తుంది. ఇప్పుడు ఈ అంతిమ జన్మలో కూడా భక్తులు దేవాత్మలను లేదా శక్తిరూపాన్ని సన్మానం చేస్తూనే ఉన్నారు. ఎంతో ప్రేమతో ఇప్పటివరకూ కూడా సన్మానం ఇస్తున్నారు. ఇంత శ్రేష్ట భాగ్యాన్ని ఎలా పొందారు? కేవలం ఒకే ఒక విషయం యొక్క త్యాగం ద్వారా ఈ భాగ్యం లభించింది. అది ఏమి త్యాగం? దేహాభిమానం త్యాగం చేశారు. ఎందుకంటే దేహాభిమానాన్ని త్యాగం చేయకపోతే స్వమానస్థితిలో ఉండలేరు.

ఈ త్యాగానికి ఫలితంగా భాగ్యవిధాత బాబా ఈ భాగ్యాన్ని ఇచ్చారు. రెండవ విషయం స్వయం బాబా, పిల్లలైన మీకు స్వమానాన్ని ఇచ్చారు. బాబా తన పిల్లలను చరణాల యొక్క దాసదాసీల నుండి శిరోకిరీటాలుగా చేశారు. ఎంత గొప్ప స్వమానాన్ని ఇచ్చారు. ఈ స్వమానాన్ని పొందే పిల్లలను బాబా కూడా సన్మానిస్తారు. బాబా పిల్లలను తనకంటే ముందుంచుతారు. సదా పిల్లల యొక్క గుణాలను పాడుతూ ఉంటారు. ప్రతీరోజూ ప్రేమతో ప్రియస్మృతులు ఇస్తారు. పరంధామం నుండి సాకారవతనం వచ్చి ఇస్తున్నారు, అక్కడి నుండి పంపించటంలేదు వచ్చి చెప్తున్నారు. రోజూ ప్రియస్మృతులు లభిస్తున్నాయి కదా! ఇంత శ్రేష్ఠ స్వమానాన్ని ఎవ్వరూ ఇవ్వలేరు. స్వయం బాబాయే సన్మానం ఇచ్చారు. అందుకే అవినాశి సన్మానానికి అధికారిగా అయ్యారు. అంత భాగ్యాన్ని అనుభవం చేసుకుంటున్నారా? స్వమానం మరియు సన్మానం రెండింటికీ సంబంధం ఉంది. స్వమానధారి పిల్లలు స్వమానంలో ఉంటున్నారు. ఇతరులతో కూడా సన్మానంతో మాట్లాడుతున్నారు. సన్మానంతోనే సంబంధ సంపర్కాలలోకి వస్తున్నారు. స్వ సన్మానం అంటే స్వయానికి సన్మానం ఇచ్చుకోవటం. బాబాకి విశ్వంలోని సర్వాత్మల ద్వారా సన్మానం లభిస్తుంది కదా! బాబాకి ఎంత లభిస్తుందో పిల్లలకు కూడా అంతే లభిస్తుంది. ఎవరైతే ఇతరులకి ఇవ్వరో వారు దేవతగా కాలేరు. అనేక జన్మలు దేవతగా అవుతారు మరియు అనేక జన్మలు దేవతా స్వరూపానికి పూజ జరుగుతుంది. కానీ ఈ ఒక్క జన్మ బ్రాహ్మణులుగా అవ్వాలి. సన్మానం ఇచ్చేవారు నిందకులని కూడా మిత్రులుగా భావిస్తారు. కేవలం సన్మానం ఇచ్చేవారినే తమవారిగా భావించరు. నిందచేసే వారిని కూడా తమవారిగా భావిస్తారు. ఎందుకంటే వారికి ప్రపంచం అంతా తమ పరివారమే. సర్వాత్మలకి ఆధారం - బ్రాహ్మణులు. ఈ అన్ని శాఖలు అంటే భిన్నభిన్న ధర్మాత్మలు మూలం అయిన మీ నుండే వచ్చారు. అంటే అందరూ మనవారే కదా! ఈవిధంగా స్వమానధారి ఆత్మ మాస్టర్ రచయితగా భావించి సర్వులకీ సన్మానదాతగా ఉంటుంది.

## నిర్భయత - ధైర్యం

**శివపరమాత్మ మహావాక్యం:- (26-5-69)** నిరాకారి స్థితి ఆధారంగా మాత్రమే నిర్భయత వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (19-7-69)** బాబాకి సమర్పణ అయ్యేటందుకు ధైర్యం అవసరం, అప్పుడే బాబా నుండి సహాయం లభిస్తుంది,సేవలో వారసులు తయారవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-11-84)** ధైర్యం మరియు ఉల్లాసంతో ఏకీరస స్థితిలో ఉండే పిల్లలకు మొదటి నెంబర్ లభిస్తుంది. శివబాబాను ఆత్మలు నిందిస్తున్నారు - నీవు నిరాకారుడవు, నీకేమి తెలుసు, పురుషార్థం చేయటం చాలా కష్టం అంటున్నారు. దీనికి కారణం చిన్న చిన్న పొరపాట్లు (అవాజ్ఞలు) కానీ ధైర్యం ఉన్న పిల్లలకే బాబా సహాయం చేస్తారు. ఈ రహస్యాన్ని మరచిపోతున్నారు. ఇది డ్రామా యొక్క గుహ్యకర్మలగతి. ఒకవేళ ఈ విధానం లేకపోతే అందరూ విశ్వం యొక్క మొదటి మహారాజు అయిపోతారు. నెంబర్‌వన్‌గా అయ్యే విధానం ఈ విధి కారణంగానే తయారయింది. "బ్రహ్మనే ఎందుకు మొదటి నెంబర్‌గా చేశావు, మేము కూడా అవుతాము" అని బాబాని నిందిస్తారు. అందువలనే ఈ ఈశ్వరీయ విధానము డ్రామానుసారంగా, నిమిత్తంగా సహాయ సాగరుడు తోడు ఉన్నప్పటికీ కూడా ఈవిధంగానే నిర్ణయించబడింది. కుటుంబంలో ఉంటున్నా, సమర్పణ అయి సెంటర్లో ఉంటున్నా వారసత్వ అధికారం సమానం. కానీ విధి ద్వారా మాత్రమే ప్రాప్తి. ఇదే అందరి కొరకు ఈశ్వరీయ శాసనం.

**శివపరమాత్మ మహావాక్యం:- (28-12-78)** మొదట మీ పాత తమోగుణీ సంస్కారాలపై విజయం పొందటంలో నిర్భయంగా ఉండాలి. ఏం చేయము అవ్వటం లేదు, చాలా ప్రబలంగా ఉంది అనటం నిర్భయత కాదు. ఇతరాత్మల సంబంధ సంపర్కాలలో సంస్కారాలను కలుపుకోవటం మరియు ఇతరాత్మల సంస్కారాలను పరివర్తన చేయటంలో కూడా నిర్భయత ఉండాలి. నడవగలనో? లేదో? నిలబెట్టుకోగలనా? అంగీకరించనా? వద్దా?.. ఇలా భయం ఉంటే దానిని సంపూర్ణ నిర్భయత అనరు. విశ్వసేవలో నిర్భయత అంటే సేవాక్షేత్రంలో వాయుమండలం మరియు అనేక ఆత్మల సిద్ధాంతాల పరిపక్వతను చూసి సంకల్పంలోనైనా ఆ పరిపక్వత, వాతావరణం, వాయుమండలం ఏదైనా మనపై ప్రభావం పడితే అది కూడా భయమే. వీరు ఏమైనా గొడవ చేస్తారేమో, అలజడి చేస్తారెమో అనుకోకూడదు దీనిలో కూడా నిర్భయంగా ఉండాలి. ఆత్మిక జ్ఞానులు అయిన మీ నుండి వచ్చిన

శాఖలు వారు. అయినా కానీ వాళ్ళ యొక్క అల్పకాలిక మాన్యతలతో నిర్భయంగా ప్రభావం వేస్తున్నారు. వారు తమ అల్పకాలిక మతాన్ని ప్రత్యక్షం చేయటంలో నిర్భయంగా ఉంటున్నారు. కానీ మీరు సర్వజ్ఞుడైన బాబా యొక్క శ్రేష్ఠమతాన్ని లేదా అనాది ఆది సత్యాన్ని ప్రత్యక్షం చేయటంలో సంకోచించడం కూడా భయమే. కొమ్మలు కదులుతాయి కానీ కాండం స్థిరంగా ఉంటుంది కదా? కానీ కొమ్మలు నిర్భయంగా ఉంటున్నారు. కాండంలో సంకోచం, భయము యొక్క అలజడి వస్తుంది అంటే దానిని ఏమంటారు. అందువలన ప్రత్యక్షతకి ఆధారం అయిన స్వచ్ఛతని మరియు నిర్భయతని పరిశీలించండి. దీనినే సత్యత అంటారు. సత్యత ఆధారంగానే ప్రత్యక్షత అవుతుంది. అందువలన అంతిమశక్తివంతమైన బాంబ్ – పరమాత్మ ప్రత్యక్షత. అది ఇంకా ప్రారంభించలేదు. ఇప్పటి వరకు ఫలితంలో రాజయోగి ఆత్మలు శ్రేష్టము, రాజయోగము శ్రేష్టము, కర్తవ్యం శ్రేష్టము, పరివర్తన శ్రేష్టము అని ప్రత్యక్షత జరిగింది. కానీ నేర్పించేవారు స్వయం సర్వశక్తివంతుడు మరియు జ్ఞాన సూర్యుడు సాకారసృష్టిపై ఉదయించాడు అనేది గుప్తంగా ఉంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (15-1-86)** బాబాకు అమాయకులంటేనే ఇష్టం. ప్రపంచం యొక్క బాహర్ముఖత, చతురత బాబాకి ఇష్టమనిపించవు. ఇది కలియుగిరాజ్యం. ఇప్పుడిప్పుడే లక్షాధికారులుగా, కోటీశ్వరులుగా ఉంటారు. కానీ మీరందరూ సదాకాలికంగా కోటానుకోట్లకు అధిపతిగా అవుతున్నారు. భయం యొక్క రాజ్యంలేదు. నిర్భయంగా ఉంటారు. ఈరోజులలో ప్రపంచంలో ధనం కూడా ఉంది, భయం కూడా ఉంది. ఎంత ధనమో అంత భయంతోనే తింటున్నారు. భయంతోనే నిద్రపోతున్నారు. మరి మీరు నిశ్చింతాచక్రవర్తులుగా ఉంటున్నారు, నిర్భయంగా ఉంటున్నారు. భయాన్ని కూడా భూతము అంటారు. మీరు ఆ భూతం నుంచి కూడా విడించుకుంటున్నారు. విడిపోయారు కదా! ఏమైనా భయం ఉందా? ఎక్కడ "నాది" అనేది ఉంటుందో అక్కడ భయం ఉంటుంది. " నా బాబా " అనుకుంటే నిర్భయంగా ఉంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** బ్రహ్మాబాబా తన వృత్తి ద్వారా ప్రతి ఆత్మని ఉత్సాహ, ఉల్లాసాలలోకి తీసుకువచ్చేవారు, ఈ విశేషత సదా ప్రత్యక్షరూపంలో చూసారు. మాట సదా ధైర్యం ఇచ్చేవిధంగా, నిరాశ ఆత్మలను ఆశలోకి తీసుకువచ్చేవిధంగా, నిర్బల ఆత్మలను ఎగిరే కళ యొక్క విధి ద్వారా ఎగిరింపచేసేవిధంగా, సేవకి యోగ్యంగా చేసేవిధంగా ఉండేది. ప్రతిమాట అమూల్యంగా, మధురంగా, యుక్తీయుక్తంగా ఉండేది. అదేవిధంగా కర్మలో, పిల్లలతో పాటు కర్మలో సహయోగి అయ్యి కర్మయోగిగా కర్మ చేసారు. కేవలం సాక్షి అయ్యి చూసేవారు కాదు. స్థూలకర్మ యొక్క గొప్పతనాన్ని అనుభవం చేయించడానికి కర్మలో కూడా సహయోగి అయ్యారు. ఏ కర్మ నేను చేస్తానో, నన్నుచూసి పిల్లలు స్వతహాగానే చేస్తారు అనే పాఠాన్ని సదా కర్మలో చూపించారు. సంబంధ, సంపర్కాలలో చిన్న పిల్లలలో చిన్న పిల్లవానిగా అయ్యి సంతోషం చేసేవారు, వానప్రస్థస్థితి వారికి కూడా వానప్రస్థస్థితి ద్వారా అనుభవీ అయ్యి సంబంధ, సంపర్కాలలో సదా ఉత్సాహం ఇచ్చారు. బాలలతో బాలరూపంగా, యువకులతో యువరూపంగా, వృద్ధులతో వృద్ధునిగా అయ్యి ముందుకి తీసుకువెళ్ళారు. సదా సంబంధ, సంపర్కాలలో ప్రతి ఒక్కరికి "నా వాడు" అనే అనుభవం అయ్యేది. చిన్నపిల్లవాడు కూడా అనేవాడు – బాబా నాకు ఇచ్చినంత ప్రేమ ఎవ్వరికి ఇవ్వలేదు అని. ప్రతి ఒక్కరూ " నా బాబా " అనేవారు అంత ప్రేమనిచ్చారు. ఇది సంబంధ-సంపర్కం యొక్క విశేషత. చూడటంలో ప్రతి ఆత్మ యొక్క విశేషతలు, గుణాలు చూడాలి. ఆలోచనలో కూడా, ఈ ఆత్మ మాలలో చివరి పూస అని తెలిసినప్పటికీ అటువంటి ఆత్మల పట్ల కూడా శుభచింతన ఉండేది. ఈ విశేషతలు పిల్లలందరూ అనుభవం చేసుకున్నారు. ఈ అన్ని విషయాలలో బాబా సమానంగా అవ్వాలి అంటే బాబాని అనుసరించాలి. ఈవిధంగా అనుసరించటం కష్టమా? దీనినే బాబాపై ఉన్న స్నేహానికి బదులు ఇవ్వటం అని అంటారు. శివబాబా చూస్తున్నారు. ప్రతి ఒక్క పిల్లవాడు ఇప్పటివరకు ఎంత ఫలితం ఇచ్చారు అని? లక్ష్యం అందరికీ ఉంది కానీ ప్రత్యక్ష జీవితంలో నెంబర్‌వార్. అందరు నెంబర్‌వన్ అవ్వాలనుకుంటున్నారు. రెండు, మూడు నెంబర్ అవ్వడం ఇష్టమనిపించటం లేదు అంటే లక్ష్యం శక్తిశాలిగా ఉంది కానీ లక్ష్యం మరియు లక్షణాలు సమానంగా ఉండాలి. ఇదే సమానంగా అవ్వటం. దీనికొరకు బ్రహ్మాబాబా మొదటి అడుగు ఏమి వేసారు? దీని ద్వారానే కోటానుకోట్ల భాగ్యవాన్‌గా అయ్యారు. ఆ మొదటి అడుగు – ధైర్యం. అన్ని విషయాలలో సమర్పణత. అన్నీ సమర్పణ చేసారు, ఏమి ఆలోచించలేదు, ఏమౌతుందో,

ఎలా అవుతుందో? అని ఆలోచించలేదు. ఒక సెకండులో బాబా యొక్క శ్రేష్టమత ప్రమాణంగా బాబా సైగ చేసారు, శివబాబా సైగ చేయగానే బ్రహ్మాబాబా కర్మ చేసారు. దీనినే ధైర్యం యొక్క మొదటి అడుగు అంటారు. తనువుని కూడా సమర్పణ చేసారు, మనస్సుని సదా మన్మనాభవ యొక్క విధి ద్వారా సిద్ధిస్వరూపంగా చేసారు అందువలనే మనస్సు అంటే ప్రతి సంకల్పం సిద్ధి పొందేది. ధనాన్ని కూడా భవిష్యచింత లేకుండా నిశ్చింతగా సమర్పణ చేసారు. ఎందుకంటే నిశ్చయం ఉంది - ఇది ఇవ్వడం కాదు, కోటానుకోట్లు తీసుకోవడం అని. అదేవిధంగా సంబంధాలను కూడా సమర్పణ చేసారు. అంటే లౌకికాన్ని అలౌకిక సంబంధంలోకి పరివర్తన చేశారు. వదిలి వేయలేదు, పరివర్తనచేసారు. నాది అనేది సమర్పణ చేసారు. అందువలనే సదా తనువు, మనసు, బుద్ధి ద్వారా నిర్మలంగా, శీతలంగా, సుఖదాయిగా అయ్యారు. లౌకిక పరివారం నుండి లేదా బయట ప్రపంచ ఆత్మలతో పరిస్థితులు వచ్చినా కాని సంకల్పంలో లేదా స్వప్నంలో కూడా ఎప్పుడూ సూక్ష్మరూపంగా కానీ సంశయం రాలేదు.బ్రహ్మాబాబా విశేషంగా ఈ విషయంలో అద్భుతం చేసిచూపించారు. మీ అందరి ముందు ఉదాహరణగా బ్రహ్మాబాబా ఉన్నారు. కానీ బ్రహ్మాబాబా ముందు ఎవరూ లేరు. కేవలం అచంచలమైన నిశ్చయం, బాబా శ్రీమతాన్ని ఆధారంగా తీసుకున్నారు. మీకైతే చాలా సహజం కదా! ఇంక ముందు ఎవరైతే వస్తారో వారికి ఇంకా సహజం! ఎందుకంటే అనేక ఆత్మల యొక్క శ్రేష్ట జీవితం ఎదురుగా ఉంటుంది. ఇది చేయాలి, ఈవిధంగా అవ్వాలి అని స్పష్టంగా ఉంటుంది. అందువలన మీకు ఎందుకు? ఏమిటి? అనే ప్రశ్నలు రావాల్సిన అవసరం లేదు. అన్నీచూస్తున్నారు కానీ బ్రహ్మాబాబాకి ప్రశ్నవచ్చే అవకాశం ఉంది. ఏం చేయాలి, ఇక ముందు ఏమౌతుందో, సరియైన విధంగా చేస్తున్నానా, తప్పుగా చేస్తున్నానా... ఇలా బ్రహ్మాబాబాకి సంకల్పాలు రావడం సంభవం కానీ ఒకే బలం, ఒకే నమ్మకంతో నిశ్చయబుద్ధి నెంబర్‌వన్ విజయీ అయ్యారు. ఈ సమర్పణ కారణంగా బుద్ధి సదా తేలికగా ఉండేది, మనసు నిశ్చింతగా ఉండేది, ముఖంలో సదా నిశ్చింత చక్రవర్తి యొక్క గుర్తులు స్పష్టంగా కన్పించేవి. **350** మంది పిల్లలకు తినడానికి తిండి లేదు. ఆలోచించండి! అటువంటి పరిస్థితిలో ఎవరైనా నిశ్చింతగా ఉండగలరా? ఒంటి గంటకి గంట కొట్టాలి ఏం చేయాలి? **11** గం॥ వరకు రొట్టెలకు పిండి లేదు. అలాంటి పరిస్థితులలో ఎవరు నిశ్చింతగా ఉండగలరు? అటువంటి పరిస్థితులలో కూడా బాబా నిశ్చింతగా ఉన్నారు. ఇది బాబా యొక్క భాధ్యత, నాది కాదు, నేను కూడా బాబా పిల్లవాడిని, నేను నిమిత్తుడిని... ఈవిధంగా ఎవరు నిశ్చింతగా ఉండగలరు? మనస్సు, బుద్ధితో సమర్పణ అయిన ఆత్మ ఉండగలదు. ఏమౌతుందో? వీళ్ళందరూ ఆకలితో ఉంటే ఎలా? ఇలా అవకూడదు? అలా అవకూడదు?... ఇటువంటి వ్యర్థ సంకల్పాలు బాబాకి రాలేదు. బాబా రక్షకుడు, కళ్యాణకారి... అనే శ్రేష్టసంకల్పాలు నడిచాయి. ఇది సమర్పణ యొక్క విశేషత. ఏవిధంగా అయితే బ్రహ్మాబాబా సమర్పణ యొక్క మొదటి అడుగు వేసారో ఆవిధంగా బ్రహ్మాబాబాను అనుసరించండి. నిశ్చయానికి తప్పకుండా విజయం లభిస్తుంది. సమయానికి పిండి కూడా లభించింది. గంట కూడా మ్రోగింది, ఉత్తీర్ణులయ్యారు. దీనినే ప్రశ్నార్థకం యొక్క మార్గంలో వెళ్లడం కాదు, కళ్యాణ భావన అనే బిందువు పెట్టడం అంటారు.

## శుభ చింతన

**శివపరమాత్మ మహావాక్యం:-(14-1-85)** " నేను శ్రేష్టాత్మను" అనే భావన గలవారు శుభ చింతన చేస్తారు. శుభచింతన అంటే జ్ఞాన రత్నాలను మననం చెయ్యటం. రచయిత మరియు రచన యొక్క గుహ్యా రమణీయ రహస్యాలను మననం చేయటం. జ్ఞానం యొక్క అమూల్య వాక్యాన్ని అనుభవంలోకి తీసుకురావటం. మగ్నస్థితిలో ఉండే వారి వద్దకు ఏ మాయా విఘ్నం రాదు. సదా శుభ చింతనలో ఉంటారు. కనుక ఎవరి గురించీ అశుభం ఆలోచించే సమయం వారికి ఉండదు. వృత్తి, దృష్టి స్వతహాగానే శ్రేష్టం అయిపోతాయి. బలహీన ఆత్మలకు రెక్కలిచ్చి ఎగిరింప చేస్తారు. వీరిలో జ్ఞానమే లేదు. పాత్రులు కాదు అని భావించకుండా బాబా ద్వారా లభించిన శక్తులు ఆ బలహీనాత్మలకు దానం చేస్తారు. శుభ చింతన గల ఆత్మ ఎదుటి వారి బలహీనతలు తెలిసినప్పటికీ ఆ ఆత్మకి తమ విశేష శక్తితో సమర్థత ఇప్పిస్తూ వారిని కూడా సమర్థంగా చేస్తారు. ఎవరి పట్ల అసహ్య దృష్టి

ఉండదు. కేవలం స్వయం శుభ చింతనలో ఉండటం, స్వయం శక్తిశాలి ఆత్మ అవ్వటం ఇది మొదటి స్థితి కాదు. వీరిని శుభ చింతకులు అనరు. శుభ చింతకులు అంటే తమ ఖజానాలను మనసు ద్వారా, వాచా ద్వారా, తమ ఆత్మిక సంబంధ సంపర్కాల ద్వారా ఇతర ఆత్మల పట్ల సేవలో ఉపయోగించాలి. శుభచింతకులు నెంబర్‌వన్ సత్యమైన సేవాధారులు.

**శివపరమాత్మ మహావాక్యం:- (11-5-77)** శుభ చింతనలో ఉండేవారు రోజంతటిలో సంబంధ సంపర్కాలలోకి వచ్చిన ఆత్మ ఎటువంటి ఆత్మ అయినా కానీ తమోగుణీ ఆత్మ అయినా కానీ అందరిపట్ల శుభ చింతకులుగా అంటే అపకారికి కూడా ఉపకారిగా ఉంటారు. ఎప్పుడూ ఏ ఆత్మ పట్ల అసహ్యాభావన ఉండదు. ఎందుకంటే వారికి తెలుసు వీరు అజ్ఞానానికి వశీభూతం అయ్యి ఉన్నారు అని. అంటే తెలివితక్కువ పిల్లలు. తెలివి తక్కువ పిల్లలు ఏ పనిచేసినా అసహ్యాభావన ఉండదు, ఇంకా ఆ పిల్లలపై దయ, స్నేహం వస్తాయి. శుభ చింతకులు సదా తమని తాము విశ్వ పరివర్తకులుగా, విశ్వకళ్యాణకారిగా భావిస్తూ ఆత్మల పట్ల దయా హృదయులుగా ఉంటారు. అందువలన ఈర్ష్య భావం ఉండదు. కానీ సదా శుభ చింతన మరియు శుభ భావన ఉంచుకుంటారు. శుభ చింతన లేకుండా శుభ చింతకులుగా కాలేరు. రెండింటికి సంబంధం ఉంది. వ్యర్థసంకల్పాలు నడిస్తే శుభచింతన యొక్క స్థితిలో ఉండలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (27-11-89)** సంగమయుగానికి డ్రామానుసారం ప్రత్యక్ష ఫలం యొక్క వరదానం ఉంది. అందుకే మన భావన యొక్క ప్రత్యక్ష ఫలం ఆత్మలకి అందుతుంది. ఏ ఆత్మలైనా మన సంబంధ సంపర్కాలలోకి వస్తే ఆ సమయంలో ఆ ఆత్మ శాంతి, స్నేహం యొక్క ఫలాన్ని అనుభవం చేసుకుంటుంది. శుభ భావన అనేది శుభకామన లేకుండా రాదు. ప్రతీ ఆత్మ పట్ల సదా దయ ఉంచుకోవాలి. ఈ ఆత్మ కూడా వారసత్వానికి యజమానిగా అవ్వాలి అని. ప్రతీ ఆత్మ పట్ల జాలి వస్తుంది. ఈ ఆత్మ కూడా మన పరివారమే కానీ ఎందుకు వంచితంగా ఉంది అని. శుభ కామన ఉంటుంది కదా? శుభ భావన, శుభకామన ఈ రెండూ సేవకి చాలా అవసరం. ఏ ఆత్మకైనా సేవ చేస్తున్నపుడు ఆ ఆత్మపట్ల శుభ భావన, శుభకామన లేకపోతే ఆ ఆత్మలకి ప్రత్యక్షఫలం లభించదు. సేవ అనేది రెండు రకాలుగా ఉంటుంది. 1. నీతి ప్రమాణంగా 2. రీతి ప్రమాణంగా 1. ఏది విన్నారో అది వినిపిస్తారు. 2. శుభభావన, శుభకామన ద్వారా చేసేది. మన శుభ భావన బాబాలో కూడా భావన తీసుకువస్తుంది. బాబా నుండి ఫలం పొందటానికి నిమిత్తం అవుతుంది. శుభ భావన ద్వారా ఎంత దూరంలో ఉన్న ఆత్మకి అయినా ఫలం అందుతుంది. సైన్స్ సాధనాలు దూరంలో ఉన్న వారికి సందేశం అందిస్తున్నాయి, దృశ్యాన్ని చూపిస్తున్నాయి అంటే కేవలం విజ్ఞాన శక్తియే అల్పకాలికంగా సమీపత యొక్క ఫలాన్ని ఇస్తున్నాయి కానీ శాంతిశక్తి యొక్క శక్తిశాలి శుభభావన దూరంలో ఉన్న ఆత్మలకి ఫలం ఇవ్వలేదా? దీనికి ఆధారం స్వయంలో శాంతిశక్తి జమ అయి ఉండాలి. శాంతిశక్తి అలౌకిక అనుభవం చేయిస్తుంది. మున్ముందు ఈ విషయాన్ని ప్రత్యక్షంగా అనుభవం చేసుకుంటారు. శుభభావన అంటే శక్తిశాలి సంకల్పం. అన్ని శక్తుల కంటే సంకల్పశక్తి చాలా వేగవంతమైనది. ఏ ఆత్మ పట్ల అయినా కానీ, బేహద్ విశ్వంలోని ఆత్మలపట్ల కళ్యాణ భావన పెట్టుకోవాలి. అంటే శక్తిశాలి శుద్ధ సంకల్పం చేయాలి – ఈ ఆత్మకి కూడా కళ్యాణం జరగాలి అని. మనలో ఎప్పుడైతే ఈ సంకల్పం లేదా భావన ఉత్పన్నం అవుతుందో అప్పుడు ఆ ఆత్మ కూడా నాకు ఎవరో విశేషంగా శాంతి, శక్తి, సహయోగం ఇస్తున్నారు అని అనుభవం చేసుకుంటుంది. అప్పుడప్పుడు పిల్లలు అంటూంటారు – ఈ పనిలో నాకు ధైర్యం లేదు, యోగ్యత లేదు కానీ శివబాబా యొక్క సహాయంతో ఈ కార్యం సమాప్తి అయ్యింది లేదా విఘ్నాలు సమాప్తి అయినవి అని. అదేవిధంగా మాస్టర్ విశ్వకళ్యాణకారి ఆత్మలైన మన సూక్ష్మసేవ ప్రత్యక్షరూపంలో అనుభవం అవుతుంది. దీనిలో సమయం, సాధనాలు, సంపత్తి అన్నీ తక్కువే, ఎక్కువ అవసరం ఉండదు. కానీ మనస్సు, బుద్ధి సదా తేలికగా ఉండాలి. చిన్నచిన్న విషయాలలో బుద్ధిని, మనసుని ఎక్కువ ఉపయోగిస్తున్నారు. దీని కారణంగా సూక్ష్మసేవని పెంచలేకపోతున్నారు. దీనికొరకు విశేషంగా

ఏకాంతం మరియు ఏకాగ్రత కావాలి. ఏకాంతప్రియ ఆత్మ ఎంత బిజీగా ఉన్నా కానీ ఒకటి, రెండు నిమిషాలు తీసి ఏకాంతాన్ని అనుభవం చేసుకుంటుంది. ఏకాంతప్రియ ఆత్మ తన సూక్ష్మశక్తులపై కూడా శక్తిశాలిగా ఉంటారు. అంటే మనసు, బుద్ధిని ఏ సమయంలో ఎక్కడ కావాలంటే అక్కడ ఉపయోగించగలరు. బయట పరిస్థితులు ఎంత అలజడిగా ఉన్నా కానీ ఏకాంతప్రియ ఆత్మలు ఒక్క సెకనులో ఏకాగ్రం కాగలరు.

## స్నేహం

**శివపరమాత్మ మహావాక్యం:- (17-4-69)** సంస్కారాలు, సంకల్పాలు కలసినపుడే నిజమైన స్నేహి అవుతారు. ఆత్మిక స్నేహం రాయిని కూడా నీరుగా చేస్తుంది. దీని ద్వారా ఎటువంటి పరిస్థితిపైనైనా విజయం పొందవచ్చును.
**శివపరమాత్మ మహావాక్యం:- (26-1-70)** శివబాబాతో స్నేహం ఆధారంగానే బేహద్ వైరాగ్యవృత్తి వస్తుంది.
**శివపరమాత్మ మహావాక్యం:- (20-9-71)** సదా బాబాకి స్నేహీగా కాలేకపోతే ఇతరాత్మలకి సదాకాలిక స్నేహాన్ని ఇవ్వలేరు. స్నేహీ ఆత్మలైనవారు బాబాకు అన్నీ బలిహారం చేస్తారు.
**శివపరమాత్మ మహావాక్యం:- (9-5-72)** అందరినీ ముక్తి ధామంలో కూర్చోబెట్టి స్నేహి, సహయోగి, రీతిని నిలుపుకునే పిల్లలకి స్వర్గరాజ్య భాగ్యాన్ని ఇస్తున్నాను. ఈవిధంగా ప్రీతిని నిలుపుకొనే పిల్లల మహిమ రాత్రింబవళ్ళు బాబా చేస్తుంటారు. సంకల్పాన్ని, సమయాన్ని, శ్వాసని, జ్ఞానధనాన్ని, స్థూలధనాన్ని ఒకవేళ ఏ ఒక్క ఖజానానైనా మన్మతం ద్వారా వ్యర్థంగా పోగొడ్తే అది బాబాను మోసం చేసినట్లవుతుంది మరియు ఆ సంస్కారం జన్మజన్మలకు వచ్చేస్తుంది.
**శివపరమాత్మ మహావాక్యం:- (20-5-74)** కేవలం సంకల్పంలోనే కాక సాకారంలో కూడా ఒక్క శివబాబా తప్ప ఇంకెవరూ లేరు అనే స్నేహం యొక్క అనుభవమే సత్యమైన స్నేహం. అదే సంపత్తి, సర్వప్రాప్తులను సహజంగా ఇస్తుంది.
**శివపరమాత్మ మహావాక్యం:- (30-4-77)** లౌకికంలో స్నేహితులు దుఃఖం ఇస్తారు, మోసం చేస్తారు, భావనలను మార్చుకుంటారు. ఆ మోసం నుంచి రక్షించుకుని ఒక్క శివబాబాతో సత్యమైన స్నేహీగా ఉండండి. బాబాతో స్నేహం చేసే వారి స్నేహమే చెయ్యాలి. బ్రాహ్మణాత్మలలో కూడా 2 రకాల స్నేహీలు ఉంటారు. 1. పూర్తి కులంవారు. వారు ఎల్లప్పుడు బాబాతో ఉంటారు. 2. సగం కులంవారు. వారు క్షత్రియులు. వారు త్రేతాయుగంలో వస్తారు. వారితో స్నేహం శివబాబా మంజూరు చెయ్యరు. ఆగిపోయే కళలో ఉంటారు. దైవీ పరివారం అందరితో స్నేహీగా ఉండాలి కదా అని భోళా అవ్వకండి. ఎవరితో స్నేహం చెయ్యాలో పరిశీలించుకోవాలి. ఈ యజ్ఞంలో కృత్రిమమైన బంగారు లేడి లాంటి వారుంటారు.
**శివపరమాత్మ మహావాక్యం:- (2-1-85)** 1. సంకల్పం, స్వప్నంలో కూడా ఇతర ఏ వ్యక్తి, వైభవం పట్ల ఆకర్షితం కాకూడదు. ఒకే బాబాతో ఏకీరస, తెగిపోని స్నేహం ఉండాలి 2. మనసు యొక్క స్నేహం 3. సమయ ప్రమాణంగా అవసర కారణంగా తమ కష్టాన్ని తొలగించుకోవటానికి చేసే స్నేహం.
4. బాబాతో సర్వసంబంధాలు జోడించే స్నేహం. స్నేహం సదా ఉంచుకోవాలి. ఉదా॥ చిన్న మనమడు, చిన్నమనమరాలు సంబంధం మీకు ఆకర్షిస్తే ఆ సంబంధాన్ని బాబాతో జోడించండి. లేకుంటే ఆ సంబంధం కూడా మిమ్ములను మోసం చెయ్యటానికి నిమిత్తమౌతుంది.
**శివపరమాత్మ మహావాక్యం:- (20-3-87)** వాక్కులో స్నేహం, నమ్రత గలవారే అధికారి అవుతారు. అల్పకాలిక దేహాభిమానం ఉన్నవారికి అహంకారం ఉంటుంది. సత్యత ఉన్నవారు నిరహంకారిగా ఉంటారు. వీరు సత్య జ్ఞానాన్ని ప్రత్యక్షం చేయగలరు.
**శివపరమాత్మ మహావాక్యం:- (1-10-87)** ఏ ఆత్మలలో ఈశ్వరీయ స్నేహం యొక్క బీజం పడుతుందో అది సహయోగి అయ్యి వృక్షాన్ని పుట్టిస్తుంది. కొన్ని ఫలాలు సమయానికి వస్తాయి, కొన్ని త్వరగా వస్తాయి. శివవంశీ

బ్రహ్మకుమారీ కుమారుల ద్వారా ఈ ప్రేమ, స్నేహం లభిస్తుందని అందరు అంగీకరించి అనుభవం చేసుకుంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (6-1-88)** జ్ఞానమనే బీజం మొలకెత్తాలంటే స్నేహమనే నీరు తప్పకుండా మనసుతో ఇవ్వాలి. మనసు యొక్క స్నేహం కర్మలఖాతా తయారవనివ్వదు మరియు వెనుకటి కర్మలఖాతాను భస్మం చేసేస్తుంది. మనసు లేకుండా స్నేహం చేస్తే స్వార్థం, తగుల్పాటు వస్తాయి. ఒక్కొక్క జ్ఞానరత్నం ధారణ చేస్తూ ఉంటే పరిస్థితులు, విఘ్నాలు నిలబడలేవు. జ్ఞానం బుద్ధిలో ఉండి ఉపయోగించే విధి రాకపోతే విజయం పొందలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (12-3-88)** స్వచ్ఛంగా, లోతుగా, సూక్ష్మబుద్ధి, దివ్యబుద్ధి, విశాలబుద్ధిలో శివబాబాతో సర్వ సంబంధాలు సదా అనుభవం చేసుకునే వారినే నెం.1 యదార్థ స్నేహి ఆత్మ అంటారు. వారికి శివబాబా ద్వారా ప్రతీకార్యంలో సహాయం అనుభవం అవుతుంది. స్వతహాగా భగవంతుడే సహాయం చేస్తున్నట్లు అనుభవమౌతుంది. దీనికి కారణం బాబాతో స్నేహం అఖండంగా, అచంచలంగా, అవినాశిగా ఉంటుంది. 2,3 నెంబర్ ఆత్మల గురించి మీకు తెలుసు. వారు సమయం మరియు సమస్య ప్రమాణంగా లేక బ్రాహ్మణాత్మల సంపర్క ప్రమాణంగా స్నేహం చేస్తారు, ఆది నుండి అంతిమం వరకు ఏకీరసంగా ఉండలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (30-10-85)** మనస్సు యొక్క స్నేహం సర్వప్రాప్తులు పొందటానికి మూలాధారం. స్నేహమే దూరదూరంగా ఉన్నవారిని మధువన నివాసీగా చేస్తుంది. మనోభిరాముడైన బాబాకి ఇష్టమైనది మనస్సు యొక్క స్నేహం.

**శివపరమాత్మ మహావాక్యం:- (4-3-86)** ఎప్పటివరకు అయితే మీకు జ్ఞానంతోపాటు ఆత్మిక స్నేహం యొక్క అనుభూతి ఉండదో అంతవరకు జ్ఞానం ఎవరూ వినరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (27-2-86)** ప్రతీ స్థానంలో ఎవరో ఒకరు బాబా యొక్క రత్నాలు ఉన్నారు. ఎక్కడ పాదం పెట్టినా ఎవరో ఒకరు వస్తారు. నిశ్చింతగా, నిర్భయంగా సేవలో సంలగ్నతతో ముందుకి వెళ్తే కోటానుకోట్ల సహాయం లభిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-3-86)** స్నేహం చాలా గొప్ప అమూల్యరత్నం. స్నేహానికి విలువ ఉంటుంది కానీ వస్తువుకి కాదు. ఎవరు ఎంత ఇచ్చినా స్నేహం లేకపోతే అది జమ కాదు. స్నేహంతో కొద్దిగా జమ చేసినా అది కోటానుకోట్ల జమ అవుతుంది. కనుక బాబాకి స్నేహమంటే ఇష్టం.

**శివపరమాత్మ మహావాక్యం:-** (02-02-2004) మూడు విషయాలు స్వయంలో సంకల్పమాత్రంగా కూడా ఉండకూడదు. ఇది పరివర్తన చేసుకోండి. 1) పరచింతన 2) పరదర్శనం స్వదర్శనానికి బదులు పరదర్శనం చేయకండి. 3) పరమతం లేక పర సాంగత్యం. చెడు సాంగత్యం చేయకండి, శ్రేష్ఠ సాంగత్యం చేయండి. ఎందుకంటే సాంగత్యదోషం అనేది చాలా నష్టం చేస్తుంది. పర అంటేనే వ్యతిరేక సాంగత్యం.

## నిశ్చయబుద్ధి

**శివపరమాత్మ మహావాక్యం:-** నిశ్చయబుద్ధి అనగా 4 విషయాలలో పూర్తి శాతం నిశ్చయం ఉండాలి.

1. బాబాపై నిశ్చయం అనగా బాబా ఎవరు, ఎలాంటి వారో ఆ రూపంలో తెలుసుకుని అంగీకరించాలి.

2. బాబా ద్వారా లభించిన జ్ఞానంపై నిశ్చయం. జ్ఞానాన్ని అనుభవం ద్వారా తెలుసుకుని అంగీకరించాలి.

3. స్వయంపై నిశ్చయం అనగా శ్రేష్టజీవితాన్ని, స్థానాన్ని స్వయంలో అనుభవం చేసుకుని ఆత్మిక స్థితిలో నడచుకోవాలి.

4. సంగమయుగీ సమయంపై నిశ్చయం అనగా ఎగిరేకళ యొక్క సమయం ఇది అని అంగీకరించాలి మరియు ఆవిధంగా నడవాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-5-77)** నిశ్చయబుద్ధి పిల్లలకు శివబాబా కూడా తన సర్వసంపత్తి సహితంగా బలిహారం అయిపోతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (27-12-87) నిశ్చయబుద్ధి అంటే సదా బాబాపై బలిహారం అయ్యేవారు. బలిహారం అంటే సర్వంశ సమర్పణ. దేహాభిమానంలోకి తీసుకువచ్చే వికారాల యొక్క వంశం, దేహ సంబంధాల వంశం, వినాశీ పదార్థాల యొక్క కోరికల వంశం కలిసి సర్వాంశం అవుతాయి. మధువనంలో లేదా సేవాకేంద్రంలో ఉండిపోతే దీనిని సమర్పణ అనరు, ఇది కూడా ఒక మెట్టు. సేవార్థం అర్పణ అయ్యారు కానీ సర్వాంశ సమర్పణ మెట్టు యొక్క గమ్యం. సర్వస్వత్యాగి యొక్క భాష చాలా గుహ్యమైనది. నిశ్చయబుద్ధి ఆత్మ సదా నిశ్చింతా చక్రవర్తిగా, విజయీగా ఉంటుంది. వారి దృష్టి త్రినేత్రిగా ఉంటుంది. సంకల్పంలో కూడా మాయా తుఫాన్లు ఉండవు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-11-85) నిశ్చయబుద్ధి విజయీ ఆత్మకు మనస్సులో కూడా తన యొక్క కర్మపట్ల ఎప్పుడూ సంశయం ఉండదు, రైట్ చేస్తున్నానా, రాంగ్ చేస్తున్నానా అని. ఇతరులకి చెప్పటం వేరే విషయం. ఇతరులకి కొంతమంది అసత్యం చెప్తారు కానీ మన మనస్సులో నిశ్చయబుద్ధిగా ఉండాలి, నేను విజయీ ఆత్మను అని. బాబాపై నిశ్చయంతో పాటూ స్వయంపై కూడా నిశ్చయం ఉండాలి. నిశ్చయం అంటే విజయం యొక్క మనస్సు అంటే సంకల్పశక్తి సదా స్వచ్ఛంగా ఉన్న కారణంగా అవునా లేక కాదా అనే నిర్ణయం స్వయంపట్ల, ఇతరులపట్ల స్పష్టంగా, సత్యంగా ఉంటుంది. అందువలన ఏమో తెలియదు అనే సంశయం ఉండదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** నిశ్చయబుద్ధి విజయీరత్నాల గుర్తులు – సత్యం నిర్ణయం అయిన కారణంగా మనస్సు కొంచెం కూడా అయోమయం అవ్వదు. సదా ఆనందంలో ఉంటుంది. సంతోషం యొక్క అల ఉంటుంది. పరిస్థితులు అగ్నిసమానంగా వచ్చినా కానీ వారికి అగ్ని పరీక్ష కూడా విజయం యొక్క అనుభవం చేయిస్తుంది. నిశ్చయబుద్ధి ఆత్మలు ఎప్పుడూ కూడా, ఏ కార్యంలోనూ ఒంటరిగా అనుభవం చేసుకోరు. అందరూ ఒకవైపు ఉన్నా బాబా నా తోడు ఉన్నారు అని భావిస్తారు. ఎక్కడ బాబా ఉన్నారో అక్కడ మొత్తం ప్రపంచం బాబాలో ఉంటుంది. నిశ్చయబుద్ధి ఆత్మలు సదా విజయీగా ఉంటారు. అందువలన సదా సంతోషంతో నాట్యం చేస్తూ ఉంటారు. అప్పుడప్పుడు ఉదాశీనత లేదా అల్పకాలిక వైరాగ్యంలోకి రారు. విజయీరత్నాలు ఓటమిలో కూడా విజయం అనుభవం చేసుకుంటారు. సమస్య నుండి, వ్యక్తి నుండి వేరు అవ్వరు. కానీ ప్రతీ కర్మ చేస్తూ ఎదుర్కుంటూ, సహయోగి అవుతూ బేహద్ వైరాగ్యవృత్తిలో ఉంటారు. నిశ్చయబుద్ధి ఆత్మలు ఎప్పుడూ విజయాన్ని వర్ణన చేయరు. ఇతరులని నిందించరు. నిశ్చయబుద్ధి ఆత్మలు వ్యర్థం నుండి సదా రక్షణగా ఉంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (20-03-2004) 16108 మాలలోకి లేదా 108 మాలలోకి పాతవారే రావలసి ఉంటుంది. క్రొత్తవారైతే వెనుక వస్తారు. కొంతమంది లాస్ట్ సో ఫాస్ట్ కూడా ఉంటారు. కొంతమంది లాస్ట్ సో ఫాస్ట్, ఫాస్ట్ సో ఫస్ట్ వచ్చేస్తారు. కొంతమంది దీనికి ఉదాహరణగా ఉంటారు కానీ కొద్దిమందే ఉంటారు. మిగిలినవారు మీరే ఉంటారు. ప్రతీ కల్పం మీరే తయారయ్యారు. మీరే తయారవ్వాలి. విదేశంలో ఉన్నా, దేశంలో ఉన్నా, ఎక్కడ ఉన్నా కానీ ఎవరైతే చాలా సమయం పక్కా నిశ్చయబుద్ధిగా ఉంటారో వారే తప్పక అధికారులు అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (14-11-2002) ఏది వచ్చినా కానీ అంటే శారీరక రోగం వచ్చినా, సేవలో పరీక్ష వచ్చినా రెండింటిని తమ శక్తి ద్వారా దాటి విజయీ అవుతారు. శారీరక రోగం అనేది కూడా ఒక పరీక్ష. ఇతర పరీక్షలలో ఎలాగైతే పాస్ అవుతున్నారో ఇది కూడ ఒక పరీక్ష. దీనిలో కూడా పాస్ అవుతూ ఉన్నారు మరియు సహజంగా పాస్ అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-12-87)** ఈరోజు శివపరమాత్మ మూడు రకాలైన పిల్లలను చూస్తున్నారు. **1.** వర్ణన చేసేవారు **2.** మననం చేసేవారు **3.** అనుభవంలో నిమగ్నం అయ్యేవారు. ఈ మూడు రకాలైన పిల్లలని దేశ విదేశ పిల్లల్లో చూశారు. వర్ణన చేసే పిల్లలని ఎక్కువ సంఖ్యలో చూసారు. మననం చేసే పిల్లలని మధ్య సంఖ్యలో చూసారు. అనుభవంలో నిమగ్నం అయ్యేవారిని వీరి కంటే తక్కువ సంఖ్యలో చూసారు. వర్ణన చేయటం చాలా సహజం. ఎందుకంటే **63** జన్మల యొక్క సంస్కారం, వినిపించడం మరియు విన్నదానిని వర్ణన చేస్తూ వచ్చారు. భక్తిమార్గం అంటేనే వినటం, కీర్తన ద్వారా, ప్రార్థన ద్వారా వర్ణన చేయటం, వెనువెంట దేహాభిమానంలోకి వచ్చిన కారణంగా వ్యర్థం మాట్లాడటం. ఇది పక్కా సంస్కారం అయిపోయింది. ఎక్కడ వ్యర్థమాటలు ఉంటాయో అక్కడ స్వతహాగా విస్తారం ఉంటుంది. స్వచింతన అంతర్ముఖిగా చేస్తుంది. పరచింతన వర్ణన చేసే విస్తారంలోకి తీసుకువస్తుంది. వర్ణన చేసే సంస్కారం అనేక జన్మల నుండి ఉన్న కారణంగా జ్ఞానంలోకి వచ్చిన తర్వాత జ్ఞానాన్ని వర్ణన చేయటంలో తెలివైనవారు అయ్యారు. వర్ణన చేసేవారు వర్ణన చేసే సమయంలో సంతోషాన్ని, శక్తిని అనుభవం చేసుకుంటారు కానీ సదాకాలికంగా కాదు. నోటి ద్వారా జ్ఞానదాత అయ్యి జ్ఞానాన్ని వర్ణన చేసిన కారణంగా శక్తి - సంతోషం ప్రత్యక్షఫలంగా లభిస్తాయి కానీ శక్తిశాలి స్వరూపం, సదా సుఖ స్వరూపంలో ఉండరు. అయినప్పటికీ జ్ఞానరత్నాలు, డైరెక్ట్ భగవానువాచ కనుక శక్తిననుసరించి ప్రాప్తి స్వరూపంగా అవుచున్నారు.

మననం చేసేవారు ఏదైతే వింటున్నారో దానిని మననం చేసి స్వయం కూడా స్వరూపంగా అవుచున్నారు. మననం చేయటం అంటే బుద్ధి ద్వారా జ్ఞానభోజనాన్ని అరిగించుకోవటం, స్థూలభోజనం అరగకపోతే శక్తి రాదు. నోటివరకే ఉండిపోతుంది. అదేవిధంగా వర్ణన చేసేవారు నోటి యొక్క వర్ణన వరకు ఉంటారు కానీ మననం చేసే వాళ్ళు బుద్ధి ద్వారా జ్ఞానాన్ని ధారణ చేసి శక్తిశాలిగా అవుతారు. మనన శక్తి గల వారు సర్వవిషయాలలో శక్తిశాలిగా ఉంటారు. ఎందుకంటే వారి బుద్ధి బిజీగా ఉంటుంది, వారి బిజీ చూసి మాయ వెళ్ళిపోతుంది. రెండవ విషయం - మననం చేయటం ద్వారా శక్తిశాలి అయిన కారణంగా స్వస్థితి ఏ పరిస్థితులలోనూ చలించదు. కనుక మననశక్తి గల అంతర్ముఖి ఆత్మలు సదా సుఖీగా ఉంటారు, సమయ ప్రమాణంగా శక్తులని కార్యంలో ఉపయోగించే శక్తి ఉన్న కారణంగా ఎక్కడ మనసా శక్తి ఉంటుందో అక్కడ మాయ ఉండదు. అటువంటి ఆత్మలు విజయీ పిల్లల లిస్ట్‌లోకి వస్తారు.

మూడవ రకం పిల్లలు - సదా సర్వ అనుభవాలలో నిమగ్నం అయ్యేవారు. మననం చేయటం అనేది రెండవ స్థితి. మననం చేస్తూ నిమగ్నం అవ్వటం అనేది మొదటిస్థితి. మననం చేసేవారు స్వతహాగానే నిర్విఘ్నంగా ఉంటారు. కానీ దానికంటే ఉన్నత విఘ్నవినాశక స్థితి అంటే స్వయం నిర్విఘ్నంగా అయ్యి ఇతరుల విఘ్నాలను కూడా వినాశనం చేయడానికి సహాయం చేస్తారు. అనుభవం అన్నిటికంటే గొప్ప అధికారం. అనుభవం యొక్క అధికారం ద్వారా బాబా సమానమైన మాస్టర్ సర్వశక్తివాన్ స్థితిని అనుభవం చేసుకుంటారు. మగ్నస్థితి ఆత్మలు తమ అనుభవం ఆధారంగా ఇతరులకి నిర్విఘ్నంగా అయ్యే ఉదాహరణ అవుతారు. ఎందుకంటే బలహీన ఆత్మలు వారిని చూసి స్వయం కూడా ధైర్యం, ఉత్సాహంలోకి వస్తారు. మేము కూడా ఆవిధంగా అవ్వాలి అని. మగ్న స్థితి ఉన్న ఆత్మలు బాబా సమానంగా ఉన్న కారణంగా స్వతహాగానే వైరాగ్యవృత్తి కలిగినవారిగా, బేహద్ సేవాధారి మరియు బేహద్ ప్రాప్తి యొక్క సంతోషంలో ఉంటారు. మగ్నస్థితిలో ఉండే ఆత్మలు సదా కర్మాతీతంగా అంటే కర్మ బంధనకి అతీతంగా మరియు సదా బాబాకి ప్రియంగా ఉంటారు. మగ్న ఆత్మ సదా తృప్తి ఆత్మగా, సంపన్న ఆత్మగా, సంపూర్ణతకి సమీప ఆత్మగా ఉంటారు. సదా అనుభవం యొక్క అధికారం కారణంగా సహజయోగి, స్వతహాయోగిగా ఉంటారు. అతీతం మరియు ప్రియమైన జీవితాన్ని అనుభవం చేసుకుంటారు.

వారి నోటి ద్వారా వచ్చే మాటలు అనుభవీ మాటలు కారణంగా మనస్సులో నిండుతాయి. వర్ణన చేసేవారి మాటలు బుద్ధి వరకు చేరుకుంటాయి. కనుక అర్థమైందా? మొదటి స్థితి ఏమిటి? మననం చేసేవారు కూడా విజయీలే కాని సదా మరియు సహజంలో తేడా వస్తుంది. మగ్నం అయ్యేవారు సదా బాబా స్మృతిలో నిమగ్నం అయ్యి ఉంటారు. మొదట వర్ణన ద్వారా మననంలోకి రండి. మనన శక్తి ద్వారా మగ్నస్థితి సహజంగా పొందగలరు. అందువలన మననశక్తిని పెంచుకోండి. వినటం మరియు వినిపించటం చాలా సహజం. మనన శక్తి, మగ్నస్థితిలో ఉండేవారు సదా పూజ్యులుగా ఉంటారు. వర్ణన చేసేవారు కేవలం మహిమా యోగ్యులుగా అవుతారు. కనుక మిమ్మల్ని మీరు మహిమ మరియు పూజకు యోగ్యులుగా చేసుకోండి.

## శాంతి శక్తి

**శివపరమాత్మ మహావాక్యం:-** నోటి మాట వినపడినట్లుగా మనసు యొక్క భావన పైకి వినపడదు. స్విచ్ వేయగానే టి.వి.లో ధ్వని, దృశ్యం వచ్చినట్లుగా శాంతిశక్తి ద్వారా ఎక్కడో వున్న ఆత్మల యొక్క దుఃఖం, అశాంతి స్థితిని మరియు ధ్వని స్పష్టంగా తెలుస్తుంది. టి.వి.కి కరెంటు ఎలాగైతే నిమిత్త సాధనమో అలాగే శ్రేష్టభావన, శ్రేష్టకామన అనే స్విచ్ వేయాలి శివబాబాతో సంబంధం కావాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (21-2-83)** శాంతిశక్తిని శరీరం యొక్క వ్యాధులపై ప్రయోగం చేసి చూడండి. కర్మబంధన రూపం మధుర సంబంధరూపంలోకి మారిపోతుంది. సాక్షి దృష్టి, మనస్సు యొక్క డబల్ లైట్ స్థితి రెండూ కలసినపుడు కర్మలఖాతా యొక్క కఠిన బంధనాలు నీటిపై రేఖలా అనుభవమౌతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-11-87)** శాంతిశక్తికి అవసర సాధనాలు - శుభ సంకల్పాలు, శుభ భావన మరియు నయనాల యొక్క భాష. ముందు ముందు వాణీ లేక స్థూల సాధనాల ద్వారా సేవ చేసే సమయం ఉండదు. ఆ సమయంలో శాంతిశక్తి చాలా అవసరం. వాచా కంటే శుద్ధ సంకల్పాలకి సూక్ష్మశక్తి ఎక్కువ. అందువలనే తక్కువ సమయంలో ఎక్కువ సఫలత లభిస్తుంది. ఎక్కడ వాక్కు ద్వారా కార్యం సిద్ధి అవ్వదో, అక్కడ ఈ శాంతిశక్తి ద్వారా సఫలత పొందవచ్చును. ఈ అభ్యాసం కొరకు ఎక్కువ సమయం గంటల తరబడి ఏకాంతవాసి, అంతర్ముఖి స్థితులు అవసరం లేదు. కానీ గంటకి కనీసం 3 నిమిషాలైనా పై రెండు స్థితులు యొక్క అభ్యాసం ఉండాలి. ఈ అభ్యాసం స్వయానికి, ఇతరులకు కూడా చాలా లాభం. ఇప్పటి నుండీ చేసే ఈ అభ్యాసం అంతిమంలో చాలా ఉపయోగపడుతుంది. ఏకాంతవాసి అంటే ఎక్కడ కూర్చున్నా మనస్సు, బుద్ధిని స్థిరం చెయ్యటం. వాక్కు శక్తి బుద్ధి వరకు వెళ్తుంది, శాంతిశక్తి మనస్సు వరకు వెళ్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (3-12-79)** అన్నింటికీ ఆధారం - శాంతి. వర్తమాన సమయంలో శాంతిశక్తిని జమ చేస్కోండి. మనస్సు యొక్క ధ్వని సంకల్పాల రూపంలో ఉంటుంది. మనస్సు యొక్క ధ్వనిని అంటే వ్యర్థ సంకల్పాలను సమాప్తి చేసుకుని శుద్ధ సంకల్పంలో ఉండండి. సంకల్పాల విస్తారాన్ని ఇముడ్చుకుని సారరూపంలో తీసుకుని రండి. అప్పుడే శాంతిశక్తి స్వతహాగా పెరుగుతుంది. వ్యర్థం అంటే బాహర్ముఖత. సమర్థం అంటే అంతర్ముఖత అలాగే నోటి మాటలను కూడా వ్యర్థాన్ని సమాప్తి చేసుకుని సారంలోకి తీసుకుని రండి. అప్పుడే శాంతిశక్తిని జమా చేసుకోగలరు. శాంతిశక్తి యొక్క విచిత్ర ఋజువుని చూస్తారు. అలాగే దూరంలోని ఆత్మలు మీ ముందుకి వచ్చి అంటారు - మాకు సరైన మార్గం చూపించారు నేను వచ్చేశాను అని. మీ దివ్య స్వరూపం వారి మస్తకరూపి టి.వీలో స్పష్టంగా కనిపిస్తుంది. ఎదురుగా కలయిక జరుపుకున్నట్లు అనుభవం చేసుకుంటారు. ఎలాగైతే మొదట్లో దూరంగా ఉన్నా కానీ బ్రహ్మాబాబా యొక్క రూపం స్పష్టంగా కనిపించి ఈ స్థానానికి వెళ్ళండి అనే గుర్తు కనిపించేది. అలాగే అంతిమంలో మీ అందరిలో విశేష విశ్వకళ్యాణకారి ఆత్మల పాత్ర ఈవిధంగానే నడుస్తుంది. దీనికోసం ఆత్మ సర్వబంధనాలతో ముక్తిగా, స్వతంత్రంగా ఉండాలి. ఎక్కడ ఏ శక్తి కావాలంటే ఆ శక్తిని కార్యంలో ఉపయోగించాలి. ఈవిధమైన నిర్బంధన ఆత్మ అనేకులని జీవన్ముక్తులుగా తయారుచేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (13-11-81) శాంతిశక్తి యొక్క అనుభూతి ద్వారా పరిశీలనాశక్తి మరియు నిర్ణయశక్తి లభిస్తుంది. దానివలన పరివర్తన కూడా తీవ్రంగా జరుగుతుంది. శాంతిశక్తి క్రోధాగ్నిని సమాప్తి చేస్తుంది. శాంతిశక్తి వ్యర్థసంకల్పాల యొక్క అలజడిని సమాప్తి చేస్తుంది. శాంతిశక్తి ఎటువంటి పాత సంస్కారాలనైనా సమాప్తి చేస్తుంది. శాంతిశక్తి అనేక రకాల మానసిక రోగాలను సహజంగా సమాప్తి చేస్తుంది. శాంతిశక్తి శాంతిసాగరుడైన బాబాతో అనేక ఆత్మలను కలుపుతుంది. శాంతిశక్తి అనేక జన్మల నుండి భ్రమిస్తున్న ఆత్మలకు గమ్యం యొక్క అనుభూతి చేయిస్తుంది. మహాన్ ఆత్మ, ధర్మాత్మ అందరినీ తయారుచేస్తుంది. శాంతిశక్తి ఒక్క సెకనులో మూడులోకాలను విహరింప చేస్తుంది. కనుక శాంతిశక్తి ఎంత ఉన్నతమైనదో అర్థమైందా? శాంతిశక్తి ద్వారా తక్కువ శ్రమ, తక్కువ ఖర్చు, ఎక్కువ ఫలితం వస్తుంది. శాంతిశక్తి ద్వారా సమయం యొక్క ఖజానా కూడా పొదుపు అవుతుంది అంటే తక్కువ సమయంలో ఎక్కువ సఫలతను పొందవచ్చు. శాంతిశక్తి హా హాకారాలను, జై జై కారాలుగా చేస్తుంది. కావున నలువైపుల వున్న సేవాకేంద్రాలను మరియు కుటుంబ స్థానాలను శాంతికుండంగా తయారుచేసుకోండి. అప్పుడు నలువైపుల యొక్క శాంతి కిరణాలు విశ్వంలోని ఆత్మలను శాంతి యొక్క అనుభూతివైపుకు ఆకర్షితం చేస్తాయి. అయస్కాంతంగా అవుతాయి. ఈవిధమైన సమయం కూడా రానున్నది. మీయొక్క అన్ని స్థానాలు శాంతిని ప్రాప్తింపచేసే స్థానాలుగా అయిపోతాయి. మీరు వెళ్ళవలసిన అవసరం ఉండదు, వారికివారే మీవద్దకు వస్తారు. కానీ ఎప్పుడైతే అందరిలో సంకల్పం, మాట, కర్మలో శాంతి యొక్క మహాన్ శక్తి నిరంతరం ఉంటుందో అప్పుడు అందరూ ఆకర్షితమై మీ వద్దకు వస్తారు, అప్పుడు మీరు మాస్టర్ శాంతిదేవ్‌గా అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (13-06-82) శాంతిదేవ్ ఆత్మలైన మీ ద్వారా ఒక్క సెకను అయినా గానీ పూర్తి శాంతి యొక్క అనుభూతి వారికి అయ్యిందంటే వారు మాటిమాటికి మీకు ధన్యవాదాలు చెబుతారు. మిమ్మల్నే భగవంతునిగా భావిస్తారు, ఎందుకంటే చాలా అలజడిగా ఉన్నారు కదా! బుద్ధి ఎంత పెద్దదో అంత అలజడి. ఇలా అలజడిగా ఉన్న ఆత్మలకు కొద్దిగానైనా ప్రాప్తి దొరికితే, అదే వారి జీవితానికి వరదానం అవుతుంది. ఎవరిగురించి అయినా అవకాశం లభించగానే మాట్లాడుతూ మాట్లాడుతూ ఉండగానే శాంతిలోకి తీసుకువెళ్ళండి. ఒక్క సెకను అయినా వారిని శాంతి యొక్క అనుభూతిలోకి తీసుకువెళితే వారు చాలాచాలా ధన్యవాదాలు తెలుపుతారు. ఏవో శాంతి కిరణాలు వ్యాపించినట్లుగా అనుభవం అయ్యేవిధంగా వాతావరణాన్ని తయారుచేయండి. ఒకటి లేదా అర సెకను అయినా కానీ అనుభవం అవ్వాలి. ఎందుకంటే ఈ అనుభవం అనేది వాయుమండలం ద్వారానే అవుతుంది. ఎక్కువ సమయం ఉండలేరు. ఒక్క అరసెకను అయినా కానీ వాయుమండలం తేలికగా అయితే మనస్సు నుండి చాలా ధన్యవాదాలు తెలియజేస్తారు. ఎందుకంటే చాలా గందరగోళంలో ఉన్నారు. వారిని చూసి బాప్‌దాదాకి కూడా దయ వస్తుంది. రాత్రి నిద్ర ఉండదు, పగలు నిద్ర ఉండదు. భోజనం కూడా తినే విధంగా తినరు. తమపై ఏదో భారం ఉన్నట్లుగా ఉంటారు. ఏమౌతుందో? ఎలాగౌతుందో? అనుకుంటారు. ఇటువంటి ఆత్మలకు ఒక్కసారైనా మెరుపు అనుభవం అయితే ఏమౌతుంది? సూర్యుడు క్రిందికి దిగివచ్చినట్లు భావిస్తారు. ఒక్కసారిగా మెరుపు కనిపించాలి. ఆ శక్తిని వారు ఎక్కువ ధారణ చేయలేరు. ఇది కొన్ని సెకనుల విషయం. అలా వచ్చి వెళ్ళినట్లు అనిపించాలి. ఈ మాత్రం అనుభవం కూడా వారికి చాలా ఎక్కువ. ఎందుకంటే చాలా అలజడితో ఉన్నారు. కొద్దిగా తీరం దొరికినట్లు అనుభవం అయినా కానీ ఎక్కువ అనుకుంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-12-99) శ్రేష్ఠ శక్తి, శుభభావన, శుభకామన యొక్క సంకల్పశక్తి, మనస్సు, బుద్ధిని ఏకాగ్రం చేసే శక్తి - ఇవి మీ దగ్గర ఉన్నాయి. ఎంత ముందుకు వెళుతూ ఈ సంకల్పశక్తిని జమ చేసుకుంటూ ఉంటారో, వ్యర్థంగా పోగొట్టుకోరో అంత జమా అవుతుంది. సంకల్పశక్తి వ్యర్థంగా పోవడానికి ముఖ్య కారణం - వ్యర్థ సంకల్పాలు. బాప్‌దాదా చూసారు - ఎక్కువమంది పిల్లల్లో వ్యర్థం ఇప్పటివరకు చాలావుంది. ఎలాగైతే స్థూలధనాన్ని పొదుపుగా ఉపయోగించుకునేవారు సంపన్నంగా ఉంటారు మరియు వ్యర్థంగా పోగొట్టుకునేవారు ఎక్కడో అక్కడ మోసపోతారు. అదేవిధంగా శ్రేష్ఠ సంకల్పశక్తిలో ఎంత శక్తి ఉందంటే మీయొక్క క్యాచింగ్ పవర్, వైబ్రేషన్స్ క్యాచ్ చేసే పవర్ చాలా పెరుగుతుంది. వైర్‌లెస్, టెలిఫోన్.... ఇలా ఎలాగైతే సైన్స్

సాధనాలు కార్యం చేస్తున్నాయో, అలాగే శుద్ధ సంకల్పాల శక్తి ఖజానా ఏవిధమైన కార్యం చేస్తుందంటే లండన్‌లో ఉన్న ఆత్మ యొక్క వైబ్రేషన్ మీకు ఎంత స్పష్టంగా క్యాచ్ అవుతుందంటే వైర్‌లెస్, టెలిఫోన్, టి.వి.... ఎన్ని సాధనాలు వాచ్చాయి, వీటికంటే ఎక్కువ క్యాచింగ్ పవర్ ఏకాగ్రతా శక్తి ద్వారా పెరుగుతుంది. ఈ సాధనాలు అనే ఆధారాలన్నీ సమాప్తి అవ్వవలసిందే! ఈ అన్ని సాధనాలు వేటి ఆధారంగా నడుస్తున్నాయి. కరెంట్ ఆధారంగా నడుస్తున్నాయి. సుఖసాధనాలన్నీ ఎక్కువగా కరెంట్ ఆధారంగానే నడుస్తాయి. కనుక మీ ఆధ్యాత్మిక లైట్, ఆత్మిక లైట్ ఈ కార్యం చేయలేవా? ఏకాగ్రతా శక్తి దూరంగా మరియు దగ్గరగా ఉన్న వైబ్రేషన్స్‌ను క్యాచ్ చేస్తుంది. మనస్సు, బుద్ధి రెండింటి ఏకాగ్రతాశక్తి ఉంటే క్యాచింగ్ పవర్ వస్తుంది. చాలా అనుభవం చేసుకుంటారు. నిస్వార్థంగా, స్వచ్ఛంగా, స్పష్టంగా సంకల్పం చేయగానే చాలా తొందరగా అనుభవం చేయిస్తుంది. శాంతిశక్తి ముందు సైన్స్‌శక్తి వంగిపోతుంది. ఇప్పుడు సైన్సులో కూడా ఏదో లోటు ఉంది, దానిని నింపాలి అని భావిస్తున్నారు. అందువలనే బాప్‌దాదా మరలా నొక్కి చెబుతున్నారు - అంతిమ స్థితి, అంతిమ సేవ, సంకల్పశక్తి ద్వారా జరుగుతుంది. అందువలనే సంకల్పశక్తిపై ధ్యాస పెట్టండి. వ్యర్థం నుండి రక్షించుకోండి. సమర్థం జమ చేసుకోండి. ఈ సంకల్పశక్తి ద్వారానే ప్రయోగం జరుగుతుంది. సైన్స్‌కు ఎందుకు గొప్పతనం ఉంది? ప్రయోగంలోకి వస్తుంది కనుక అందరూ సైన్సు మంచిపని చేస్తుందని భావిస్తున్నారు. కనుక శాంతిశక్తిని ప్రయోగం చేయడానికి ఏకాగ్రతా శక్తి కావాలి మరియు ఏకాగ్రతకి ఆధారం - మనస్సు యొక్క కంట్రోలింగ్ పవర్. దీని ద్వారా మనోబలం పెరుగుతుంది.

## మహావీర్ స్థితి

**శివపరమాత్మ మహావాక్యం:-** (13-3-71) మహావీరులు ఎవ్వరికీ భయపడరు. వారి ముందుకు వచ్చేవారికి భయం ఉంటుంది. మహావీరులు సమయాన్ని స్పష్టం చేసే గడియారం లాంటివారు. మహావీరులు మరియు మహారథులకు ఇటువంటి పరివర్తన ప్రత్యక్షంగా రావాలి - ఎవరి నోటి నుండీ కూడా మొదటి నుండీ వీరిలో ఈ సంస్కారం ఉండిపోయింది అనే మాట రాకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-7-73) తనువు, మనసు బాబావే! స్వంతంకాదు. నా మనసు చంచలం అవుతోంది అంటారు. బాబాకిచ్చిన తర్వాత నాది అనేదేముంది? అందుకే మహావీరులకు చిత్రకారులు తోకను చూపిస్తారు. తగుల్పాటు స్వభావమే తోకకు గుర్తు. తోకకు నిప్పంటించే వరకు మాయా రావణ వికారీ గుణాల లంకకు నిప్పంటుకోదు. మహావీరులు తగుల్పాటు అనే తోకకి నిప్పంటించటమే వినాశనం యొక్క హెచ్చరిక. మహావీరులు యొక్క సైలెన్స్ శక్తి ఒక్క సెకనులో దుఃఖి, అశాంతి, నిర్బల ఆత్మలకి శాంతిని అనుభవం చేయించగలదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (6-2-74) మహావీరులకు గుర్తు - అష్టశక్తులను సదా ప్రత్యక్షరూపంలో తీసుకురావాలి. అట్టివారే అష్టరత్నాలలోకి వస్తారు. మహావీర్ అంటే శాంతిలో శాంతిగా ఉండటమే కాదు అశాంతి వాతావారణంలో కూడా శాంతిగా ఉంటారు. వీరినే జ్ఞాన స్వరూపులు, సర్వగుణ స్వరూపులు మరియు స్మృతి స్వరూపులు అని కూడా అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-5-74) రోజురోజుకి ఎవరైతే మహారథి అవుతారో వారి నోటినుంచి వచ్చే ప్రతీమాట సత్యం అవుతుంది. ఇప్పుడు అవ్వటంలేదు ఎందుకంటే వ్యర్థం, సాధారణ మాటలు ఎక్కువగా ఉన్నాయి. డ్రామానుసారం ఈ భాగ్యం కొంతమంది ఆత్మలకే లభించింది. ప్రతీ మాటపై ధ్యాస పెట్టాలి. సాధారణంగా మాట్లాడుతున్నానా లేక మహాన్‌గా మాట్లాడుతున్నానా! అని, మీ మాట సత్యం అయితే ఆత్మలకు కళ్యాణమౌతుంది, వ్యర్థం అయితే ఆత్మల అకళ్యాణానికి నిమిత్తం అవుతుంది. ఇతరాత్మలు మీ నుంచి వ్యర్థం వినటం ద్వారా పురుషార్థంలో హీనస్థితికి వెళ్ళిపోతారు. ఆ శాపానికి మీరే నిమిత్తులు. అందుకే భక్తిలో వరదానంతోపాటు శాపానికి కూడా మహిమ ఉంది. సంపూర్ణత యొక్క ఫలితం బయటపడే సమయం రానున్నది.

శివబాబా నోటిద్వారా గాని, ఏ కాగితంపై గాని, బోర్డుపై గాని ఎవరి యొక్క నెంబరు వ్రాయరు. ఆత్మ యొక్క సత్యత ద్వారా సత్యవృత్తి, సత్యమాట, సత్యదృష్టి, సత్యమైన వాయుమండలం, సత్యవాతావరణం, సత్య సంఘటన నెంబర్‌వారీగా ప్రసిద్ధమౌతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (27-4-83)** పరివర్తన విషయంలో ఎప్పుడో కాదు, ఇప్పుడే అనేవారే మహావీరులు. మహావీరులు రాముని (శివబాబా) ఆజ్ఞాకారులు.

**శివపరమాత్మ మహావాక్యం:- (2-4-72)** సంతుష్టంగా ఉన్నవారిని సంతుష్టం చేయటం మహావీరత కాదు. కానీ ఎలా అయితే బాబా అపకారులకు కూడా ఉపకారం చేస్తారో, ఎవరు ఎంత అసహయోగి అయినా తన సహయోగశక్తి ద్వారా అసహయోగులను సహయోగిగా చేయాలి దీనినే మహావీరత అంటారు. ఈ కారణంగా ఇది అవ్వటంలేదు, వీరు ముందుకి వెళ్ళటంలేదు. అందువలన ఇది అవ్వటం లేదు... ఇలా అనకూడదు. వారు వెళ్ళినా, వెళ్ళకపోయినా మీరు ముందుకు వెళ్తున్నారు కదా! ఇది కూడా సంబంధం యొక్క స్నేహం అని భావించాలి. ఒకవేళ ఎవరైనా సంబంధీకులు ఏవిషయంలోనైనా బలహీనంగా ఉంటే బలహీనులని బలహీనులని వదిలివేయటం మర్యాద అనబడదు. ఈశ్వరీయ మర్యాద ఏమిటంటే – బలహీన ఆత్మలని బలహీనంగా భావించి వదలకూడదు. వారికి బలం (శక్తి) ఇచ్చి బలవంతులుగా చేయాలి మరియు సహయోగిగా చేసి అటువంటి బలహీన ఆత్మలను హైజంప్ చేసే యోగ్యంగా చేయాలి. అలాంటి వారినే మహావీరులు అని అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (15-02-2007)** ఏ సమయంలో మహారథులు పొరపాటు చేశారో ఆ సమయంలో వారు మహారథీయా? మహారథీ అనే పేరును ఎందుకు పాడు చేస్తారు? ఆ సమయంలో వారు మహారథీ కానేకారు. మహారథీలే అలా చేస్తున్నారు అని స్వయాన్ని బలహీనం చేసుకోవడం అంటే మిమ్మల్ని మీరు మోసం చేసుకోవడం. ఇతరులను చూడటం సహజం. కానీ స్వయాన్ని చూసుకునేటందుకు కొంచెం ధైర్యం కావాలి.

## భోజనము

**శివపరమాత్మ మహావాక్యం:- (30-5-71)** శక్తిశాలి స్మృతి ఉండటం ద్వారా స్మృతి స్వరూపంగా అవుతారు. స్వరూపం స్థితిని తయారుచేస్తుంది కావున వంట చేసేటప్పుడు ఈశ్వరీయ సేవగా భావించి ఈశ్వరీయ స్వరూపంలో ఉండి వంట చేస్తే ఆ భోజనం మనసుపై మంచి ప్రభావం వేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (24-4-84)** సత్యయుగంలో 36 రకాల భోజనం ఇప్పటి ఈ బ్రహ్మాభోజనం ముందు తక్కువే! ఎందుకంటే స్వయంగా భగవంతునికి నైవేద్యం పెట్టి ఆ భోజనాన్ని పరమాత్మ ప్రసాదంగా తీసుకుంటున్నారు. ఈ అంతిమ జన్మలో ఈనాటి వరకూ కూడా భక్తులలో కూడా ప్రసాదానికి ఎంతవో విలువ వుంటుంది. మీరు సాధారణ భోజనం తినటంలేదు. ప్రభు ప్రసాదం తింటున్నారు. ఒక్కొక్క కణం కోట్లకంటే శ్రేష్టం అటువంటి సర్వశ్రేష్టాత్మలు మీరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-2-88)** మీవంటి శుద్ధ భోజనం, స్మృతి భోజనం విశ్వంలో ఎవ్వరికి లభించదు. ఈ భోజనాన్నే దుఃఖం పోగొట్టే భోజనం అంటారు. స్మృతి భోజనం అన్ని దుఃఖాలను దూరం చేస్తుంది ఎందుకంటే శుద్ధ అన్నం ద్వారా మనస్సు మరియు తనువు రెండూ శుద్ధం అవుతాయి. ఒకవేళ ఆసురీ ధనం అయితే సంతోషం మాయం అవుతుంది. చింత వస్తుంది. ఎంత ఆసురీధనం వస్తుందో, ఒక లక్ష రూపాయిల ధనం ద్వారా కోటానుకోట్ల చింత. చింతనే చితి అంటారు. చితిపై కూర్చున్న వారికి సంతోషం ఎలా ఉంటుంది! ఆసురీ ధనం, ఆసురీ మనస్సుతో వస్తుంది. మొదట మనస్సులో అపవిత్ర సంకల్పం వస్తుంది. కానీ శుద్ధ అన్నం మనస్సుని శుద్ధం చేస్తుంది. అందువలన ధనం కూడా శుద్ధం అవుతుంది. స్మృతి అన్నానికి మహత్యం ఉంది. అందుకే బ్రహ్మాభోజనానికి మహిమ ఉంది. ఒకవేళ స్మృతిలో తయారుచేసి స్మృతిలో తినకపోతే ఆ అన్నం స్థితిని క్రిందకి తీసుకువచ్చేస్తుంది. స్మృతిలో తయారు చేసి స్మృతిలో తిన్నవారికి అన్నం మందులా పనిచేస్తుంది మరియు ఆశీర్వాదాలు లభిస్తాయి. స్మృతి అన్నం ఎప్పుడూ కూడా నష్టం చేయదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (7-3-88)** బ్రహ్మాభోజనం ఎవరు తినిపిస్తున్నారు? పేరు బ్రహ్మాభోజనం. బ్రహ్మభోజనం కాదు బ్రహ్మా భోజనం. బ్రహ్మ సదా యజ్ఞానికి రక్షకుడు. యజ్ఞంలోని ప్రతీ ఒక్క బిడ్డకు బ్రహ్మాబాబా ద్వారా బ్రహ్మాభోజనం లభిస్తుంది. భగవంతుడు తినిపిస్తున్నారు అంటారు కానీ భగవంతుడు ఎవరు? అనేది తెలియదు కానీ తినిపిస్తున్నాడు అంటారు. లౌకిక సంపాదనద్వారా భోజనం తింటున్నా కానీ మొదట మీ సంపాదన కూడా బాబా బండారాలో వేస్తున్నారు. బాబా బండారా భోళానాథ్ బండారా. ఎప్పుడూ కూడా ఈ విధిని మర్చిపోకూడదు. లేకపోతే స్వయం సంపాదించుకుంటున్నాం, స్వయం తింటున్నాం అని అనుకుంటారు. నిమిత్తం అనుకుంటే మా సంపాదన అనే సంకల్పం రాదు. అంతా నీది, నాది కాదు అంటారు. నిమిత్తం అంటే నీది అని భావించటం, గృహస్థం అంటే నాది అని భావించటం. మీరెవరు? గృహస్థీ కాదు కదా? భగవంతుడు తినిపిస్తున్నారు, బ్రహ్మాభోజనం లభిస్తుంది. బ్రాహ్మణ ఆత్మలకు ఈ సంతోషం స్వతహాగానే ఉంటుంది. మరియు బాబా యొక్క గ్యారంటీ 21 జన్మలు బ్రాహ్మణాత్మలు ఎప్పుడూ ఆకలితో ఉండరు. చాలా ప్రేమతో పప్పు రొట్టె పెడతారు. ఈ జన్మలో కూడా ప్రేమగా పప్పురొట్టె తింటారు. శ్రమతో కాదు ఇంత భాగ్యం ఎవరికీ లభించలేదు.

## కుమారీలు

**శివపరమాత్మ మహావాక్యం:- (26-5-69)** కుమారీలు ముఖ్యంగా సాంగత్యదోషం (వేరు వేరు మార్గాలలోకి తీసుకువెళ్ళేవారు) నుంచి రక్షించుకోవాలి. దీనికి ముఖ్యంగా పరిశీలనాశక్తి కావాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-6-69)** ఇతరుల అవగుణాలను చూసే అలవాటు ఉండకూడదు. మీలో ఈ స్థితి యొక్క ధారణ లేకపోతే ఇతరులను ఈ యజ్ఞంలోకి తీసుకురాలేరు. ఇదే శ్రేష్ట సేవలో జమ అవుతుంది, ఇది ఒక లెక్క.

**శివపరమాత్మ మహావాక్యం:-(9-11-69)** కుమారీలు అద్భుతం చేస్తేనే తోడైన శివబాబా తోడుగా ఉంటారు లేకుంటే సాక్షి అయిపోతారు. సాక్షి స్థితిలో సహాయం లభించదు.

**శివపరమాత్మ మహావాక్యం:-(28-5-70)** కుమారీలు శీతలంగా ఉండకూడదు. సేవా కర్తవ్యంలో కాళీరూపంగా ఉండాలి. కాళీరూపం అంటే ఎవరిపట్ల ప్రభావితం కాకూడదు, అనేకులను బాబావైపు ప్రభావితం చెయ్యాలి. అప్పుడు ఏ సమస్యలు ఉండవు. సేవలో సఫలతను పొందగలరు. మీరు విఘ్న వినాశకులుగా అవ్వటం కోసం ఈ రెండు విషయాలు ఎదురుగా ఉంచుకోవాలి. 1.ముక్తి 2.జీవన్ముక్తి

**శివపరమాత్మ మహావాక్యం:- (28-10-75)** కుమారీలు అందరూ బాబాతో మొదట ప్రతిజ్ఞ చేసారు కదా! నాకు ఒక్క శివబాబా తప్ప ఇంకెవరూ లేరు అని, దానిని నిలబెట్టుకున్నారా? ఈ ప్రతిజ్ఞను సదా నిలబెట్టుకునే కుమారి విశ్వకళ్యాణార్థం నిమిత్తం అవుతుంది. కుమారీలకు పూజ జరుగుతుంది. పూజకి ఆధారం – సంపూర్ణ పవిత్రత. కుమారీలకు గొప్పతనం పవిత్రతపై ఆధారపడి ఉంది. ఒకవేళ కుమారి, కుమారీగా ఉంటూ పవిత్రత లేకపోతే కుమారి జీవితానికి గొప్పతనం లేదు. కుమారీ జీవితానికి ఏదైతే విశేషత ఉందో దానిని సదా వెంట ఉంచుకోండి, వదలకండి. మీ విశేషతని వదిలేస్తే వర్తమాన జీవితం యొక్క సుఖాన్ని, భవిష్యత్ యొక్క రాజ్యసుఖం నుండి వంచితులైపోతారు. బ్రహ్మాకుమారీగా ఉంటూ అతీంద్రియసుఖం అనే సంగమయుగీ వారసత్వాన్ని అనుభవం చేసుకోలేరు. ఎప్పుడైతే సదా బ్రహ్మాకుమారీ జీవితం యొక్క మహత్వాన్ని స్మృతిలో ఉంచుకుంటామో అపుడే సఫల టీచర్‌గా కాగలరు. ఈ లక్ష్యం ఉంటే కుమారీ స్థితి యొక్క విశేష లక్షణాలను స్మృతిలో ఉంచుకోండి. మాయ ఈ విశేషతను ఊపడానికి ఎంత ప్రయత్నించినా కానీ అగందుని సమానంగా అచంచలంగా ఉండండి. కుమారీలు నిర్బంధనులే కానీ భయం ఉంటుంది. ఎక్కడ కుమారీగా ఉంటూ మాయకి వశం అయిపోతామోనని.

పరివర్తన చేసుకునే శక్తి కావాలి. ఎటువంటి పరిస్థితి అయినా కానీ స్వయాన్ని పరివర్తన చేసుకునే శక్తి ఉంటే సఫల టీచర్‌గా, శక్తిశాలిగా కాగలరు. సంపూర్ణ పవిత్రత మరియు పరివర్తనాశక్తి ఈ రెండు విశేషతలతో సేవ,

స్నేహం, సహయోగంలో విశేష ఆత్మగా కాగలరు. లేకపోతే ప్రయత్నం చేస్తాను అనే వారి జాబితాలోకి వెళ్ళిపోతారు. సమర్పణ అనే జాబితాలోకి రారు. ఈ రెండు విశేషతలను స్మృతిలో ఉంచుకున్న కుమారీ మహిమ మరియు పూజాయోగ్యంగా అవుతుంది. అల్పకాలిక వైరాగ్యం ఉండటం కాదు. సదాకాలిక వైరాగ్యం ఉండాలి అంటే త్యాగం, తపస్సు ఉండాలి. అప్పుడే విశేషకుమారీ అంటారు. ఇప్పటి వరకు విశేషత కనిపించలేదు అందువలన సేవ ఆగి ఉంది. ఎవరి ద్వారా ఏ ఫిర్యాదు వినిపించకూడదు. అప్పుడే సంపూర్ణ టీచర్‌గా, 100 మంది బ్రాహ్మణుల కంటే ఉత్తమకన్యగా కాగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:-(27-11-89)** కుమారీలు కూడా చాలామంది వచ్చారు. కుమారీలు అంటే కాబోయే టీచర్స్, కుమారీలు ఏమి చేస్తారు? ఉద్యోగం అనే గంపను ఎత్తుకుని ధనం వెనుక వెళ్తున్నారా? శివబాబాకి కుమారీల గురించి చాలా నవ్వు వస్తుంది. ఉద్యోగం అనే గంపను నెత్తిమీద పెట్టుకోవటానికి తయారవుచున్నారు కానీ భగవంతుని ఇంట్లో, సేవాస్థానంలో ఉండటానికి ధైర్యం ఉండటం లేదు. ఇటువంటి బలహీన కుమారీలు కాదు కదా! చదువుకుంటున్నారు కానీ లక్ష్యం ముందు నుంచే పెట్టుకుంటారు. ఉద్యోగంచేయాలి అని. ఉద్యోగం చేయలా? విశ్వసేవ చేయాలా? ఉద్యోగంచేస్తారు కానీ విశ్వానికి బాబా పాలన ఇవ్వాలనే లక్ష్యం పెట్టుకోండి. అనేక ఆత్మలని పాలన చేసేటప్పుడు స్వయం యొక్క పాలన ఎంత? అనేకమంది నుండి ఆశీర్వాదాలు తీసుకోవటం అనేది ఎంత గొప్ప సంపాదన. ఆ సంపాదన ఐదువేలు, ఐదు లక్షలు ఉంటుంది. కానీ అనేకమంది నుండి ఆశీర్వాదాలు ఎంత గొప్ప సంపాదన. ఇది అనేక జన్మలకు సంపాదన. ఆ ఐదు లక్షలు ఉంటే ఇంట్లో ఉంటాయి లేకపోతే బ్యాంకులో ఉంటాయి. సంగమయుగంలో ప్రతీ దానిని బేహద్ సేవలో ఉపయోగించే స్వర్ణిమ అవకాశం లభిస్తుంది. సత్యయుగంలో కూడా ఈ అవకాశం లభించదు. ఉద్యోగం కోసం వార్తాపత్రికలు కూడా చూస్తుంటారు. ఏదైనా అవకాశం లభిస్తుందేమోనని కానీ బాబా స్వయమే సేవకి అవకాశం ఇస్తున్నారు. కాబట్టి యోగ్యమైన కుడిభుజంగా అవ్వండి. సాధారణ బ్రహ్మాకుమారీలు అవ్వకూడదు. యోగ్య సేవాధారిగా అవ్వటం కష్టమైన విషయం కాదు. యోగ్యటీచర్ కాకపోతే బయపడతారు. ఏమి అవుతుందో! నడవగలనో లేదో?అని యోగ్యత లేకపోతే భయం అనిపిస్తుంది. యోగ్యత ఉంటే నిశ్చింత చక్రవర్తుల్లా ఉంటారు. స్థూల యోగ్యత అయినా, జ్ఞానం యొక్క యోగ్యత అయినా కానీ అది మనకి విలువ పెంచుతుంది. యోగ్యత లేకపోతే విలువ ఉండదు. యోగ్యత గల ఆత్మ ఏ విషయంలోనూ దాగదు. యోగ్యంగా అవ్వటం అంటే " నాకు ఒక్క శివబాబా తప్ప ఇంకెవ్వరూ లేరు".

**శివపరమాత్మ మహావాక్యం:-**(04-11-2001) కుమారీలు జ్ఞానస్వరూపంగా అయ్యేవారే కదా! కేవలం కోర్సు ఒక్కటే చెప్పేవారిగా అవ్వకూడదు. ఉపన్యాసం చెప్పేవారిగానే కాదు జ్ఞానం యొక్క శక్తి మరియు ప్రకాశం, సంకల్పం, మాట మరియు కర్మలలో వెనువెంట ఉండాలి. కుమారీలంటే బాప్‌దాదాకి విశేషమైన ప్రేమ.

## కుమారులు (అవివాహిత యువకులు)

**శివపరమాత్మ మహావాక్యం:- (16-10-69)** ప్రతీ సేవాకేంద్రం నుండి ఈ కుమారుడు "అవతరిత కుమారుడు" అనే మాట రావాలి. అప్పుడే సఫలత వచ్చినట్లు భావించండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (11-3-71)** కుమారులు అంటే పవిత్ర స్థితి. పైపైకి అతీతం కాకుండా మనస్సులో కూడా తగుల్పాటు లేకుండా, సంకల్పంలో కూడా పవిత్రత ఉంటే బాబాకి ప్రియంగా అవుతారు. బాబాకి ప్రియం అయితే పరివారానికి మరియు ప్రపంచానికి కూడా ప్రియం అవుతారు. సాధారణత అనేది కేవలం వస్త్రధారణలోనే కాదు కానీ నిరహంకారి మరియు క్రోధముక్తులుగా ఉండటం కూడా సాధారణతయే. దీని ఆదారంగా మొదట కర్మ చేసి తరువాత చెప్పాలి. కుమారులలో కోరికలను పూర్తి చేసుకోవాలనే సంస్కారం ఉంటుంది. జేబుఖర్చు కొరకు ఏదొక పాత వికారి సంస్కారాన్ని దాచుకోకూడదు. అది తప్పక మోసం చేస్తుంది.

ఏకీరస స్థితిలో, ఆత్మిక స్థితిలో ఉండాలి. ప్రతీ కర్మేంద్రియం ద్వారా ఆత్మాభిమానిస్థితిలో ఉండాలి. శంకరుని వలె తపస్సు ద్వారా తమోగుణాలను భస్మం చేయాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (24-4-83) బ్రహ్మకుమార్ అంటే పవిత్ర స్వరూపులు. వారు బాబా సమానంగా ఉన్నప్పుడు అద్భుతం చేసి చూపించగలరు. కుమారుల గ్రూపు ద్వారా ప్రభుత్వం కూడా మేల్కొంటుంది. కానీ వారు కూడా పరిక్షిస్తారు. మొదట ఒప్పుకోరు, గుప్తంగా సి.ఐ.డిల ద్వారా పరిక్షిస్తారు - ఎంతవరకు వీరు వికారాలపై విజయం పొందారు? అని పరిక్షిస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (27-11-89) కుమారులు చాలా వేగంగా పరుగు పెట్టగలరు. అదేవిధంగా సేవలో కూడా ఉత్సాహ ఉల్లాసాలతో పరుగుపెడతారు. కానీ కుమారుల విశేషత ఆది నుండి ఇప్పటి వరకు నిర్విఘ్నంగా ఉండాలి. నిర్విఘ్న కుమారులుగా ఉన్నవారికి చాలా మహిమ ఉంటుంది. ఎందుకంటే ప్రపంచం వారు కుమారీల కంటే కుమారులు యోగ్యంగా అవ్వటం కష్టం అని భావిస్తారు. వారు అసంభవం అంటారు కానీ మీరు మేము నిర్విఘ్న కుమారులం అని ప్రతిజ్ఞ చేయాలి. ఈవిధంగా విశ్వానికి ఉదాహరణ చూపించే కుమారులే గొప్ప కుమారులు. శివబాబా అటువంటి కుమారులకి మనస్సుతో శుభాకాంక్షలు చెప్తారు. ఇప్పుడిప్పుడే మంచిగా, మరలా ఇప్పుడిప్పుడే విఘ్నాలతో అలజడి అవ్వకూడదు. కుమారులు అంటే సమస్యగా అవ్వకూడదు, సమస్యలతో ఓడిపోకూడదు. కుమారులు, కుమారీల కంటే ముందు నెంబరుకి వెళ్ళిపోవచ్చు కానీ నిర్విఘ్న కుమారులే వెళ్ళగలరు. కానీ కుమారులకి ఇదే విఘ్నం వస్తుంది - తోడు ఎవరైనా కావాలి అని. ఏదొక విధంగా తోడు తయారుచేసుకుంటారు. మాట్లాడుకోవడానికి, కూర్చోవడానికి తోడుని తయారుచేసుకుంటున్నారు. కానీ కొంతమంది కుమారులు కేవలం బాబానే తోడు పెట్టుకుంటున్నారు. వారికి ఇంకెవరి తోడు అవసరం లేదు. అటువంటి కుమారులు సదా సుఖిగా ఉంటారు. మీకు మొత్తం పరివారం అంతా తోడుగా ఉన్నారు. ఇక ఒకరిద్దరు కావాలనుకోవటం పొరపాటు. చివరికి విశ్వం మనముందు, బాబా ముందు వంగాలి. కుమారుల యొక్క అద్భుతం విశ్వాన్ని వంచుతుంది. విశ్వం అంతా మీ గుణగానం చేస్తుంది. కుమారుల అద్భుతం ఇది అని. కుమారీలు చాలామంది సేవలో తోడుగా ఉంటారు. కానీ కుమారులకి కొంచెం తోడు కావాలి అనే సంకల్పం వస్తుంది. యోగ్యకుమారులుగా మరియు నిర్విఘ్న కుమారులుగా అవ్వండి. సేవాక్షేత్రంలో స్వయం సమస్యగా అవ్వకండి, సమస్యని తొలగించేవారిగా అవ్వండి. అప్పుడే కుమారుల విలువ పెరుగుతుంది. కుమారులు లేకపోయినా కానీ సేవ జరగదు.

**శివపరమాత్మ మహావాక్యం:-**(25-11-2001) కుమారులు కూడా తక్కువ కాదు. కుమారులు ఇప్పుడు మంచి కుమారులుగా అయిపోయారు. కుమారులు లేకుండా సేవాకేంద్రం నడవదు. కుమారులలో ఒక మంచి విశేషత ఉంది - ఏదైతే ధృఢ సంకల్పం చేస్తారో, దానిని ప్రత్యక్షంలోకి తీసుకురాగలరు. కానీ మంచి కుమారులు వ్యతిరేక విషయాలు చేయరు సరైనవే చేస్తారు. ఏది కావాలంటే అది చేయగల ధృఢసంకల్పం యొక్క బహుమతి కుమారులకు లభించింది. ఇది బహుమతి దీనిని ప్రయోగించడం మీ చేతుల్లోనే ఉంది.

## అధర్ కుమారులు (వివాహిత సోదరులు)

**శివపరమాత్మ మహావాక్యం:-**(9-6-69) తనువు, మనసు, బుద్ధి, ధనము, సమయం, సంబంధము అలౌకికం వైపు సగం కంటే ఎక్కువగా ఉండాలి. గుహ్యరహస్యం ఏమిటంటే పరమార్ధం ద్వారా వ్యవహారం సిద్ధి అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** నా కుటుంబం, నా వారు అనే స్మృతి రావటంకూడా తప్పు. వీరు "నా రచన కాదు - బాబా ద్వారా నిమిత్తంగా అయి వీరిని సంభాళిస్తున్నాను, ఈ ఆత్మలని ఈశ్వరీయ సేవకి యోగ్యంగా చేసి సేవలో ఉపయోగించాలి అని భావిస్తూ గృహస్థి సంకల్పానికి అతీతం అవ్వాలి. మీ నడవడికను చూసి "వీరు అతీతమైనవారు" అని ఇతరులు సర్టిఫికెట్ ఇవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-(1-9-75)** పాండవులు తీవ్ర పురుషార్థులా! లేక శక్తులా! పాండవులు కూడా పురుషార్థంలో శక్తి స్వరూపులు, పాండవులని ముందుంచకపోతే శక్తులు ఎలా ప్రత్యక్షం అవుతారు? శక్తుల కంటే పాండవులు వెనుక ఉండిపోతే బ్రహ్మాబాబా యొక్క గౌరవాన్ని దక్కించలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (1-10-75)** పాండవులు సిద్ధిస్వరూపులు వారికి మహిమ వుంది - సెకనులో ఎక్కడ బాణం వేస్తే అక్కడ గంగ వచ్చింది అని దీనినే సిద్ధి అంటారు. పాండవుల స్మృతిచిహ్నం నుండే భక్తులు సిద్ధి అడుగుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (14-1-80)** లౌకిక బాధ్యతలను నిలుపుకోవల్సిందే అంటున్నారు. ఈశ్వరీయ బాధ్యతలను నిలుపుకోవాలి అంటున్నారు. అది నిలుపుకోవలసిందే మరియు ఇది నిలుపుకోవాలి అని అంటున్నారు. అందువలన ఒకవైపు బరువు ఎక్కువ అయిపోతుంది. ఫలితం ఏమి వస్తుంది? ఈ భారం వాళ్ళనే క్రిందకి తీసుకువచ్చేస్తుంది. భూమి పైకి వచ్చేస్తున్న కారణంగా ఈశ్వరీయ సేవా మైదానంలో తేలికగా అయ్యి సదా సఫలతామూర్తిగా అవ్వలేకపోతున్నారు. భస్మం అయిపోయే లోకం యొక్క మర్యాదలను సదా స్మృతిలో ఉంచుకుంటున్నారు కానీ ఈశ్వరీయ నియమాలను స్మృతి ఇప్పిస్తున్నా కానీ అప్పుడప్పుడు మాత్రమే స్మృతిస్వరూపులుగా అవుచున్నారు. గృహస్థ వ్యవహారం మరియు ఈశ్వరీయ వ్యవహారం రెండింటిలో సమానత ఉంచుకోండి అంటే రెండింటిలో సదా తేలికగా మరియు సఫలంగా అవ్వండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (27-7-71)** ఎలా అయితే గవర్మెంట్ ఆఫీసర్స్ అన్యాయం యొక్క కొంచెం ఆధారం దొరికినా కానీ పట్టుకుంటారో, అలాగే కొంచెం దాచినా కానీ మాయ ఏదొక విధంగా పట్టుకుంటుంది. అందువలన అంటించే వెళ్ళాలి. కుమారులకి జేబుఖర్చు సంస్కారం ఉంటుంది అని చెప్పానుకదా! అలాగే కుటుంబంలో ఉండేవారికి ఏదొకటి దాచుకునే సంస్కారం ఉంటుంది. లక్షాధికారులు అయినా ఆ సంస్కారం ఉంటుంది. ఇప్పుడు ఆ సంస్కారం పురుషార్థంలో విఘ్నం వేస్తుంది. కొంతమంది అంటారు - కొంచెం అయినా లోభం యొక్క సంస్కారం లేకపోతే ఎలా సంపాదించుకుంటాం అంటారు. లేక అహంకారం లేకపోతే ప్రజల ముందు గొప్పతనం ఎలా కనిపిస్తుంది అంటారు. ఈవిధంగా కార్యంకొరకు అంటే జీవితం కొరకు కొద్దిగా పాత సంస్కారాల ఖజానా దాస్తున్నారు. ఈ సంస్కారమే మోసం చేస్తుంది. ఇది ఏమీ వ్యక్తిత్వం కాదు మరియు ఈ పాత సంస్కారాల రూపం కుటుంబాన్ని పాలన చేయడానికి సాధనం కాదు. పాత సంస్కారాల సూక్ష్మ రూపంలో ఉంటాయి. మాలో లోభం లేదు అంటారు కానీ అది లోభం యొక్క అంశం. కుటుంబంలో, వ్యవహారంలో ఎక్కడైనా ఎక్కువ ప్రాప్తి లభిస్తున్నప్పుడు ఆ ప్రాప్తి వెనుక నిమగ్నం అయిపోతున్నారు. ఈశ్వరీయ సంపాదన తక్కువ చేసుకుంటున్నారు. దీనివైపు ధ్యాస తక్కువగా, అటువైపు ఎక్కువగా ఉపయోగించటం లోభం యొక్క అంశం కాదా? ఈవిధంగా జీవితం కొరకు ఏదైతే పాత సంస్కారాల ఆస్తిని అంటే ఖజానాని కొద్దిగా సమయానికి ఉపయోగించటం కోసం దాస్తున్నారు. ఆ సంస్కారాలను ఇప్పుడు సమాప్తి చేయాలి. కొంచెం కూడా, ఎక్కడా ఏ మూలలో పాత సంస్కారాలు లేవు కదా! అని పరిశీలించుకోండి. అదేవిధంగా మోహం - కుటుంబం వైపు ఎక్కువ ధ్యాస వెళ్ళటం  మోహం యొక్క అంశం. ఈ బేహద్ కుటుంబం **21** జన్మలు నడుస్తుంది. కానీ ఆ కుటుంబం కర్మబంధన పూర్తి చేసుకునే కుటుంబం. ఖాతా పూర్తి చేసుకునే కుటుంబం వైపు ఎక్కువ ధ్యాస ఉపయోగిస్తున్నారు అంటే ఇది మోహం యొక్క సూక్ష్మ అంశం అవ్వలేదా? ఈ అంశం వృద్ధి పొందుతూ విఘ్నరూపం అయ్యి విజయీ అవ్వనివ్వదు. అందువలన కుటుంబంలోని వారు మహాదాని, మహాజ్ఞాని ఆత్మలు. కానీ దాచుకున్న ఈ వికారాల యొక్క అంశం కూడా సమాప్తి చేయాలి. ఈ ధ్యాస ఉంచుకోవాలి. కోర్సు లభించింది. పాస్ అయ్యాను అని కాదు. ఇప్పుడు దేనిలో పాస్ అవ్వాలి? పూర్తిగా అంటే కొంచెం కూడా ఏ మూలలో పాత ఖజానా యొక్క గుర్తులు ఉండకూడదు. వీరినే మరజీవ లేక సర్వస్వత్యాగి, సర్వసమర్పణ, లేక నిమిత్తులు, యజ్ఞస్నేహీలు, సహయోగులు అంటారు. ఇది కోర్స్ కానీ కోర్సు వెనుక ఫోర్స్ కావాలి. అప్పుడే విజయం పొందగలరు. ఎప్పుడూ ఫెయిల్ అవ్వరు. కొంచెం కూడా గుర్తులు ఉండకూడదు. గుర్తులు ఉంటే బుద్ధి గమ్యానికి చేరుకోలేదు. ఈ ఉన్నత పేపర్ దాటాలి. ఇదే పాస్‌విత్ఆనర్ (అష్ట రత్నాలు)కి గుర్తు. ఇప్పుడు ఏమి

చేయాలో అర్ధమైందా? మీ పాత ఖాతా పూర్తిగా అంటించి వెళ్ళాలి. ఎలాఅయితే బట్టలు ఉతికిన తర్వాత ఇస్త్రీ లేకపోతే మెరుపురాదు కదా అలాగే కోర్స్ తర్వాత ఫోర్స్ లేకపోతే చమత్కారి అయ్యి చమత్కారం చూపించలేరు.
**శివపరమాత్మ మహావాక్యం:-** (25-11-2001) అధర్ కుమారుల విశేషత ఏమిటి? అదర్ కుమారులు విశ్వంలో ఆత్మల యొక్క ఒక భ్రాంతిని పోగొట్టారు. అది ఏమిటంటే - ప్రజలు అనుకునేవారు బ్రాహ్మణులుగా అవ్వడం అంటే ఇంటిని, గృహస్థాన్ని వదిలేయాలి అని. కానీ అదర్ కుమారీ కుమారులను చూసి వారు కూడా ప్రేరణ పొందుతున్నారు. మేము కూడా బ్రాహ్మణులం కాగలం అని అనుకుంటున్నారు. మొదట్లో భ్రాంతులు ఉండేవి. బ్రహ్మాకుమారీల దగ్గరకు ఎవరూ వెళ్ళకూడదు అనుకునేవారు, వాటిని ఇప్పుడు మీరు పోగొట్టారు. అంటే అధర్ కుమారులు సేవా వృద్ధి యొక్క ద్వారాన్ని తెరిచారు.

## మాతలు (వివాహిత సోదరీలు)

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-9-69) మాతలు ముఖ్యంగా "నష్టోమోహ"గా అవ్వాలి. బాబాపై సత్యమైన స్నేహం ఆధారంగా నష్టోమోహగా అవుతారు.
**శివపరమాత్మ మహావాక్యం:-** (18-9-69) శివబాబా ఏది చెప్తారో, ఏది చేయిస్తారో, ఏది తినిపిస్తారో, ఎక్కడ కూర్చోపెడ్తారో అదే చేస్తామని ప్రతిజ్ఞ పక్కాగా చేయాలి.
**శివపరమాత్మ మహావాక్యం:-** (23-1-70) శివబాబాను తోడు చేసుకుని శ్రేష్ఠ దంపతులుగా జీవితం గడపాలి. బాబా నుండి ఎప్పుడూ వేరు కాకూడదు.
**శివపరమాత్మ మహావాక్యం:-** శివబాబాకి ముసలి మాతలంటే చాలా ఇష్టం. కారణం వారు జీవితంలో దుఃఖాలతో అలసిపోయి ఉన్నారు. ఇంట్లో కూర్చునే స్మృతియాత్ర ద్వారా మనస్సు శుద్ధం అవుతుంది మరియు పాసవుతారు.
**శివపరమాత్మ మహావాక్యం:-**(16-3-71) మాతలు జ్ఞానం వినటం, వినిపించటం అనుభవం చేసుకోవాలి. బంధనాలలో ఉన్నప్పటికి లెక్క చెయ్యకుండా సేవలో పాల్గొంటే మీ కర్మలఖాతా సహజంగా పూర్తవుతుంది. లేకుంటే సేవా సబ్జక్టులో మంచి మార్కులు పొందలేరు. డ్రామానుసారంగా మాతలు కోనకోనలో ఆత్మలందరికీ సందేశం ఇచ్చే కార్యం మాతలపై ఉంది. ఇది మీ బాధ్యత. ఒక్కొక్క కుమారీ 100 మంది బ్రాహ్మణులకంటే ఉత్తమమైనది. అదేవిధంగా ఒక్కొక్క మాత జగన్మాత. కనుక ఎవరిది ఉన్నత మహిమ? జగన్మాతగా అయి విశ్వంలో ఆత్మలపై దయ, స్నేహం, కళ్యాణకారి భావన ఉంచుకుని ఆత్మిక సేవ చెయ్యాలి, విఘ్నాలకు భయపడకూడదు. శివశక్తి స్వరూపంలో జ్ఞానయుక్తంగా ఎదుర్కోవాలి. ఆసక్తి ఉంటేనే విఘ్నాలు వస్తాయి. అనాసక్తిగా ఉంటే మీలో శక్తి వస్తుంది. ఎప్పుడూ మీ శక్తిని తక్కువ చేసుకోకండి.
**శివపరమాత్మ మహావాక్యం:-**(5-3-71) మాతలు జ్ఞానయోగ శక్తితో సేవామైదానంలోకి వస్తే ఈరోజులలో ఎంతో అహంకారంతో ఉండేవారు కూడా మీ చరణాలపై పడ్తారు. కారణం ప్రవృత్తిలో ఉంటూ పవిత్రంగా ఉండే పరీక్షలో పాసయ్యారు. ఆ అహంకారుల వెనుక వారి శిష్యులు కూడా వచ్చేస్తారు. మాతలు ఈ ప్రత్యక్ష పేపర్లో పాస్ అవ్వవలసివుంది.
**శివపరమాత్మ మహావాక్యం:-** అంతిమంలో బాబా యొక్క ప్రత్యక్షత మాతల ద్వారా జరుగుతుంది.
**శివపరమాత్మ మహావాక్యం:-** (21-3-83) హద్దులోని ఇంటిని సేవాస్థానంగా చేసుకునే సుపుత్రులలో ఎక్కువ సంఖ్య మాతలదే! శివబాబా బ్రహ్మా తల్లిని ముందుంచారు బ్రహ్మా తల్లి సరస్వతిమాతను ముందుంచారు. అదేవిధంగా ఏ విషయంలో అయినా పాండవులు ముందుకు వెళ్తే శక్తులకు సదా సంతోషం ఉంటుంది కదా! సదా ఇలా భావించండి. ఇతరులను ముందుంచడంలోనే మనం ముందుండడం నిండి ఉంది. అందరికంటే శివబాబా ముందు మాతలపై దృష్టి వేశారు. అప్పటి నుంచి ప్రపంచంలో వారు కూడా " స్త్రీలు ముందు" అనే సూక్తి

పెట్టారు. భారతదేశపు రాజనీతిలో కూడా పురుషులు నారీలను మహిమచేస్తారు. అలా అనుకుంటే పాండవులు కూడా ఒక లెక్కలో చూస్తే స్త్రీలే! ఆత్మ నారి, పరమాత్మ పురుషుడు. ఆత్మ చెప్పింది" అని అంటారు కానీ ఆత్మ చెప్పాడు అనరు కదా! పరమాత్మ ముందు ఆత్మ స్త్రీ ప్రేయసి కదా! ఇదయితే ప్రతిజ్ఞ కదా! "ఒక్క శివబాబా తప్ప మరెవ్వరూ లేరు" అనే అనుభవంలో సదా ఉండేవారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-2-87)** బాబా మాతలను, కన్యలను ముందుంచారు. మాతలకంటే కన్యలు చాలా బీదవారు. మాతల వద్ద దాచుకున్న సంపద ఎంతో కొంత ఉంటుంది. కానీ కన్యలు బీదవారి కన్నా బీదవారు. ఇటువంటి వారే పరమాత్మ శక్తిని ప్రపంచం ముందు ప్రత్యక్షంగా ఋజువు చేస్తున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-11-2001)** బాబాకి మాతలంటే విశేష ప్రేమ. మాతలకు లేదా పిల్లలందరికీ ఇదే సహజ విషయం చెబుతున్నారు - నడుస్తూ, తిరుగుతూ సంబంధ సంప్రదింపులలోకి వస్తూ ప్రతీ ఒక్క ఆత్మకి మనస్సుతో శుభభావన యొక్క ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఇతరుల నుండి కూడా ఆశీర్వాదాలు తీసుకోండి. మీకు ఎవరైనా ఏది ఇచ్చినా, శాపం ఇచ్చినా కానీ, మీరు ఆ శాపాన్ని కూడా మీ యొక్క శుభభావనా శక్తి ద్వారా ఆశీర్వాదంగా పరివర్తన చేసుకోండి. ఇప్పుడు పురుషార్థంలో తీవ్ర వేగం కావాలి. దీనికి విధి - కారణం అనే మాట సమాప్తి అయిపోయి, సదా నివారణా స్వరూపంగా అయిపోవాలి. ఎందుకంటే ఇప్పుడు ఆత్మలందరినీ నిర్వాణధామానికి పంపాలి. స్వయాన్ని నివారణా స్వరూపంగా తయారుచేసుకున్నప్పుడే, ఆ నివారణా స్వరూపం ద్వారా విశ్వంలోని సర్వాత్మాల యొక్క సమస్యలన్నింటినీ నివారణ చేసి నిర్వాణధామానికి పంపగలరు. ఇప్పుడు విశ్వంలోని ఆత్మలు ముక్తిని కోరుకుంటున్నారు. అయితే బాబా ద్వారా ముక్తి వారసత్వం ఇవ్వడానికి మీరే నిమిత్తమయ్యారు. అందువలన నిమిత్త ఆత్మలైన మీరు స్వయాన్ని భిన్నభిన్న సమస్యల యొక్క కారణాన్ని నివారణ చేసుకుని ముక్తులుగా తయారు చేసుకున్నప్పుడు విశ్వానికి ముక్తి వారసత్వం ఇవ్వగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (31-12-2002)** మాతలు ఏ సెంటరులో ఉంటే ఆ సెంటరు సదా ఫలీభూతంగా ఉంటుంది. వారు సంపాదించకపోయినా, హృదయం చాలా విశాలంగా ఉంటుంది, భావన చాలా విశాలంగా ఉంటుంది. బాబా కూడా భావన మరియు సత్యమైన హృదయాన్ని ఇష్టపడతారు.

## మురళీ

**శివపరమాత్మ మహావాక్యం:- (7-12-83)** మురళీధరుని మురళి ద్వారా అవినాశి ఆశీర్వాదాలు అనే మందు లభిస్తుంది. దాని ద్వారా తనువు, మనసు కూడా ఆరోగ్యంగా ఉంటాయి. మురళీ యొక్క నషా నిశ్చింతా చక్రవర్తిగా, స్వరాజ్యాధికారిగా చేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** ఒకే మురళీ ద్వారా కొందరు రాజులు అవుచున్నారు, కొందరు ప్రజలు అవుచున్నారు ఎందుకంటే విధి ద్వారా సిద్ధి లభిస్తుంది. ఎవరు ఎంత విధిపూర్వకంగా మురళీ వింటారో అంతగానే సిద్ధి స్వరూపులుగా అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** యదార్థంగా, విధి పూర్వకంగా మురళీ వినేవారు మరియు లీనం చేసుకునేవారు స్వరూపంగా తయారవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** మురళీధరుడైన బాబాపై గౌరవం ఉంది అంటే మురళీ యొక్క ఒక్కొక్క మాటపై గౌరవం ఉండాలి. ఒకొక్క వాక్యం 2,500 సంవత్సరాల సంపాదనకి ఆధారం. అందువలన ఒక్క వాక్యం మిస్ అయ్యింది అంటే ఒకటి కాదు కోట్లు పొగొట్టుకున్నట్లు.

**శివపరమాత్మ మహావాక్యం:-** కర్మలగతి ఎలాగైతే గుహ్యమైనదో అలాగే విధిపూర్వకంగా మురళీ వినటం మరియు లీనం చేసుకునే గతి కూడా అతి శ్రేష్ఠమైనది. మురళీయే బ్రాహ్మణ జీవితం యొక్క శ్వాస. క్రొత్తవారు చివరలో వచ్చినా ముందుకి వెళ్ళిపోవాలంటే మురళీని విధిపూర్వకంగా వినాలి మరియు చదువుకోవాలి దీని ద్వారా రోజంతటి ప్రతీ కర్మలో సిద్ధి స్వరూపులుగా కాగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** మురళీ అనేది లాఠీ దీనిద్వారా ఏదైనా లోపం ఉంటే అది తొలగిపోతుంది. దీని ఆధారంగానే మన ఇంటివరకు (పరంధామం), రాజ్యం వరకూ చేరుకోగలం. కానీ లక్ష్యంతో వినాలి కానీ నియమపూర్వకంగా కాదు. సంలగ్నతతో మురళీ చదవాలి లేదా వినాలి. మురళీధరుని యొక్క సంలగ్నతలో ఉండాలి. మురళీధరునిపై స్నేహానికి గుర్తు – ఎంత మురళీతో స్నేహం ఉంటుందో అంత మురళీధరునితో స్నేహం ఉన్నట్లు. మురళీ ద్వారా సత్యమైన బ్రాహ్మణులని పరిశీలించగలం. మురళీపై సంలగ్నత ఉంటేనే సత్యమైన బ్రాహ్మణులు. మురళీపై సంలగ్నత తక్కువ అయితే సగం బ్రాహ్మణులే. (ఆఫ్ క్యాస్ట్ బ్రాహ్మణ్)

**శివపరమాత్మ మహావాక్యం:-** (17-03-81) మీరు విన్నటువంటి జ్ఞానం సమయానికి జ్ఞాపకం రావాలి. పాయింట్స్ బుద్ధిలో లేదా డైరీలలో చాలా ఉంటాయి. కానీ సమయం అనే డైరీలో ఆ సమయంలో ఆ పాయింట్ కనిపించాలి. దీనికొరకు జ్ఞానం యొక్క ముఖ్య పాయింట్స్ రోజు రివైజ్ చేసుకుంటూ ఉండండి. అనుభవంలోకి తీసుకువస్తూ ఉండండి. పరిశీలన చేసుకుంటూ ఉండండి మరియు మిమ్మల్ని మీరు పరిశీలన చేసుకుంటూ పరివర్తన చేసుకోండి. అప్పుడు సమయం వ్యర్థం అవ్వదు. మరియు కొద్ది సమయంలోనే చాలా అనుభవాలు చేసుకుంటారు. సదా మిమ్మల్ని మీరు మాస్టర్ సర్వశక్తివాన్‌గా అనుభవం చేసుకుంటారు.

## టీచర్లు

**శివపరమాత్మ మహావాక్యం:-** **(22-1-71)** ఏ ఆత్మ కూడా మా నిమిత్త టీచరు మాకు ఈ విషయంపై ధ్యాస ఇప్పించలేదు అని నిందించకూడదు. వారు చేసినా చేయకపోయినా అది వారి అదృష్టం. కానీ మీరు అందరికి శివబాబా యొక్క దివ్యజ్ఞానంలోని ప్రతీ పాయింట్ తప్పక తెలియచేసి వారిని యోగ్యంగా తయారుచెయ్యాలి. లేకపోతే మీపై నింద వస్తుంది. విద్యార్థులు నిమిత్త అక్కయ్యల ద్వారా అన్ని విషయాలు తెలుసుకోవాలి. టీచర్లు వారి ప్రవర్తన, ఫరిస్తా స్థితి యొక్క ముఖకవళికల ద్వారా కూడా సేవ చేయాలి. ఈరోజులలో స్టూడెంట్స్ వినటంలేదు. ముందుకు వెళ్ళటంలేదు, ఆగిపోతున్నారు, శ్రమ చేస్తున్నారు. నిమిత్త ఆత్మల బలహీనతలు చూసి ఆగిపోతున్నారు. ఈ విషయాలన్నీ టీచర్ బలహీనతకు ప్రత్యక్ష ఋజువు. శివబాబా యొక్క పనిసైగ చెయ్యటం.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(26-1-71)** టీచర్స్ ఎప్పుడూ " నేను విద్యార్థిని" అనే స్మృతి ఉంచుకోవాలి. విద్యార్థి జీవితం స్మృతిలో లేకపోతే ఇతరులను సఫల విద్యార్థిగా తయారు చెయ్యలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(7-2-76)** నెంబర్‌వన్ టీచర్‌గా అవ్వాలంటే ముందు స్వయంలో ధారణచేసి ఇతరులకి చెప్పండి. లక్షణాలు కల్గిన టీచర్లను తయారుచెయ్యాలి. సంఖ్యను పెంచటంకాదు. సెంటర్లో ఉండటం కూడా గొప్ప విషయంకాదు. విశేష పాత్రధారియై పాత్రను అభినయించాలి. అందరి నోటి నుండి ఇది అద్భుతం అని రావాలి. ఈ ఆత్మ బాబా సమానమైన సంపన్నస్వరూపం అని. ఈర్ష్యతో మొదట నేను అనకూడదు. అది నష్టపరుస్తుంది. దీనివలన మొదటి నెంబరు బదులు చివరకు వెళ్ళిపోతారు. ఒకవైపు ఉపన్యాసం చెప్పటం, రెండవవైపు సామాన్లు శుభ్రం చేయటం రెండింటిలో యోగయుక్తస్థితి ప్రత్యక్షంగా ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(2-1-90)** టీచర్ల యొక్క ఇప్పటి త్యాగం, భాగ్యం ముందు గొప్ప విషయం కాదు. ఎందుకంటే ప్రాప్తి చాలా ఎక్కువ. కేవలం తెల్లబట్టలు వేసుకుంటున్నారు. ఇందులో ఇదివరకటికంటే అందంగా తయారవుతున్నారు. ఇంకేమి చేశారు! ఆహార నియమాలు పాటిస్తున్నారు, ఇదైతే ఈరోజుల్లో వైద్యులు కూడా చెప్తున్నారు – ఎక్కువ తినకండి. తక్కువగా సాధారణంగా తినండి అని. ఇంకేం వదిలారు! నగలు ధరించటం మానేశారు. ఈరోజుల్లో బయటవాళ్ళు కూడా దొంగల భయంతో నగలు పెట్టుకోవటం లేదు. కనుక మనం చేసిన త్యాగం కంటే భాగ్యం చాలా గొప్పది.

**శివపరమాత్మ మహావాక్యం:-** విశాల హృదయం ఉన్నవారికి అన్నిరకాల కర్మలలో తనువు, మనసు, ధనంతో సఫలత ఉంటుంది. హద్దు స్థానం యొక్క ప్రభావం మనస్సుపై పడకూడదు. అలాపడితే అక్కడ శివబాబా ఉండరు. శివబాబా బేహద్ హృదయం గలవారు. టీచర్స్ ఇది నా సెంటరు, వీరు నా విద్యార్థులు అని

అనుకోకూడదు. విద్యార్థులు కూడా వీరు మా టీచరు అని అనుకోకూడదు. మధ్య శివబాబా ఉండాలి. లేకపోతే ఇరువురికి ఖాతా ఏర్పడుతుంది. ఇది గుహ్య రహస్యం. ఎన్ని సెంటర్సు తెరిస్తే అంత, ఎంత సేవ చేస్తే అంత రాజుగా అవుతాను అనుకోవద్దు. హద్దు యొక్క నామరూపాలు ఉండకూడదు. సెంటర్సు తెరవండి మంచిదే కాని హద్దుభావన పెట్టుకోకండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** తపస్య అంటే నీది. నాది అనే భావన వస్తే తపస్సు భంగం అయినట్లే. శివబాబా టీచర్లను బదిలీ చేస్తానంటే చిన్నచిన్నవారు ముందుకు వస్తున్నారు. పెద్దవారు ఆలోచిస్తున్నారు. విద్యార్థులు కూడా టీచర్లు మారినా మనస్సు అచంచలంగా ఉండాలి. దాదీ దీదీల బాధ్యత కాదు శివబాబాదే బాధ్యత. ఈ నష్టోమోహ పరీక్షలో అందరూ పాసవ్వాలి. ఇదే అంతిమ పరీక్ష. జోన్‌హెడ్‌ని మారుస్తాను, పాండవులను కూడా మారుస్తాను. మీదా ఏమిటి? శివబాబా ఇచ్చారు మరలా శివబాబా తీసుకుంటారు. అందరూ ఎవరెడీగా ఉన్నారు కదా!

**శివపరమాత్మ మహావాక్యం:- (13-12-89)** చిన్న చిన్న గీతాపాఠశాలలే మిమ్మల్ని చక్రవర్తిగా చేస్తాయి. పెద్ద పెద్ద సేవాస్థానాల్లో మాయ కూడా పెద్దగా ఉంటుంది. అందుకే గ్రామాల్లో ఉండే వారంటే బాబాకు చాలా ఇష్టం. సేవాకేంద్రాలు దుకాణాలు కానీ మధువనం అందరి ఇల్లు.

**శివపరమాత్మ మహావాక్యం:- (20-10-75)** టీచర్స్ అంటే సేవాధారులు. సేవాధారి అంటే త్యాగి మరియు తపస్విమూర్తులు. టీచర్స్ స్వయానికి స్వయం లోతైన చెకింగ్ చేసుకోవాలి. సాధారణంగా కాదు. లోతైనరూపంతో చెక్ చేసుకోవాలి. ఎలా అంటే నేను మొత్తం రోజంతా త్యాగమూర్తిగా ఉన్నానా లేక ఏ వ్యక్తికి అయినా, వస్తువుకి అయినా వశం అయ్యానా! ఎవరైతే త్యాగమూర్తులుగా ఉంటారో వారు ఎప్పుడూ ఏ వస్తువునీ స్వీకరించరు. ఎప్పుడైతే స్వీకరించాలి అనే సంకల్పం వస్తుందో అప్పుడు తపస్య కూడా సమాప్తి అయిపోతుంది. త్యాగమే తపస్విమూర్తులుగా చేస్తుంది. ఎక్కడైతే త్యాగం, తపస్య సమాప్తి అయిపోతాయో అక్కడ సేవ కూడా సమాప్తి అయిపోతుంది. పైకి ఎంత పెద్ద సేవ చేసినా కానీ త్యాగం, తపస్య లేకపోతే సేవలో సఫలత రాదు. కొంతమంది టీచర్స్ అనుకుంటున్నారు. సేవలో సఫలత ఎందుకు రావటంలేదు అని. సర్వీస్ వృద్ధి లేకపోవటం వేరే విషయం కానీ విధిపూర్వకంగా నడవడమే సేవ యొక్క సఫలత. ఇది ఎప్పుడు లభిస్తుంది? త్యాగం, తపస్య ఉన్నపుడు. నేను టీచర్‌ని, నేను ఇన్‌చార్జిని, నేను జ్ఞానిని లేదా యోగిని అని అనుకోవడాన్ని త్యాగం అనరు. ఇతరులు అనవచ్చు కానీ స్వయం అనుకోకూడదు. ఒకవేళ స్వయానికి స్వయమే అనుకున్నట్లైతే దానిని స్వ అభిమానం అంటారు. త్యాగం యొక్క పరిభాష సాధారణమైనది కాదు, స్థూల రూపంలో త్యాగం చేయటం ప్రజలుగా అయ్యేవారు చేస్తారు. కానీ ఇంత లోతైన త్యాగం నిమిత్తమైన వారు చేయాలి. ఏ పదవి కానీ, వస్తువులు కానీ ఏ వ్యక్తి ద్వారా తీసుకోకూడదు. దీనినే త్యాగం అంటారు. ఇక్కడే సిద్ధిని స్వీకరించటం అంటే జ్ఞాన యోగాల ద్వారా గౌరవ మర్యాదలు కావాలి అనుకోవటం కూడా సిద్ధిని కోరుకున్నట్లే. ఇక్కడ ఎవరైతే సిద్ధి కావాలి అనుకుంటారో వారికి ఇక్కడే ప్రాలబ్ధం సమాప్తి అయిపోతుంది. భవిష్యత్తుకి రాదు. కనుక టీచర్స్ యొక్క చెకింగ్ చాలా లోతైన రూపంలో ఉండాలి. తపస్య అంటే ఒకే బాబా యొక్క సంలగ్నతలో ఉండటం. ఏ అల్పకాలిక ప్రాప్తి యొక్క భాగ్యంతో బుద్ధి తగుల్కొంటే సేవలో సఫలతామూర్తులుగా కాలేరు. సఫలతా మూర్తులుగా అయ్యేటందుకు త్యాగం మరియు తపస్య కావాలి. త్యాగం అంటే అన్ని బంధనాలు వదిలేసి ఇక్కడికి వచ్చి కూర్చోవటంకాదు. గౌరవాన్ని, మహిమను, ప్రకృతిని అన్నింటినీ త్యాగం చేయాలి. ఇదే త్యాగం. అప్పుడు శ్రమ తక్కువ ఫలితం ఎక్కువ లభిస్తుంది. కానీ ఇప్పుడు శ్రమ ఎక్కువ ఫలితం తక్కువ ఎందుకు? ఎవరిలో అయితే త్యాగం, తపస్య ఉంటుందో వారే యదార్థమైన టీచర్ అంటే పనికి వచ్చే టీచర్, లేకపోతే నామమాత్రపు టీచర్ అంటారు. టీచర్స్ ఏ సబ్జక్టులోనూ బలహీనం అవ్వకూడదు. ఒకవేళ టీచరే బలహీనంగా ఉంటే ఎవరికైతే నిమిత్తులుగా ఉన్నారో వారు కూడా బలహీనంగానే ఉంటారు. కాబట్టి టీచర్స్ అన్ని సబ్జక్టుల్లో ఫక్కాగా ఉండాలి. ఏమి చేయను? ఎలా చేయను? చేయటం రావటం లేదు ఇవి టీచర్స్ యొక్క మాటలు కాదు. ప్రజల మాటలు. మిమ్మల్ని మీరు సఫలతామూర్తులుగా భావిస్తున్నారా చెక్ చేసుకోండి. ఎక్కడైనా ఏదైనా విఘ్నం ఉందా? అని ఎక్కడైతే త్యాగం, తపస్య యొక్క ఆకర్షణ ఉంటుందో అక్కడికి సర్వీస్ స్వతహాగానే ఆకర్షితం అయ్యి వస్తుంది. ఈవిధంగా సఫలతామూర్తి టీచర్‌గా అవ్వండి. అటువంటి టీచర్ ద్వారా స్వతహాగానే సర్వీస్ యొక్క వృద్ధి అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (6-3-85)** టీచర్స్ మేము చేరుకుంటాము అని ఆలోచిస్తున్నారు. బాబా మీకు అక్కడ ఉండే డైరెక్షన్ ఇస్తారు. అక్కడ ఏదొక విశేష కార్యం ఉంటుంది. ఎవరికో ఇతరులకి శక్తిని ఇవ్వాలి. మరియు వెంట తీసుకువెళ్ళాలి ఇలా కూడా జరుగుతుంది. కానీ బాబా సలహా ప్రకారం జరుగుతుంది. మన్మతంతో కాదు. తగుల్పాటుతో కాదు. అయ్యో! నా సెంటర్ అని జ్ఞాపకం రాకూడదు. ఫలానా వారిని వెంట తీసుకుని వెళ్ళాలి, వీరు గొప్పవారు, సహాయకారులు ఇలా అనుకోకూడదు. ఎవరికోసమైనా ఆగిపోతే ఉండిపోతారు. ఇలా తయారైఉన్నారు కదా! వీరినే ఎవర్‌రెడీ అంటారు. అన్నీ సర్దుకునే ఉండాలి. ఆ సమయంలో సర్దుకునే సంకల్పం రాకూడదు. సాకారంలో సేవాధారి పిల్లలకి ఎప్పుడూ స్థూల బ్యాగ్స్ సదా తయారుగా ఉండేవి. రైలు అయిదు నిమిషాల్లో బయలుదేరుతుందనగా ఆజ్ఞ లభించేది, వెంటనే వెళ్ళిపోయేవారు. అలాగే ఇక్కడ కూడా మనస్సు యొక్క పెట్టె బెడ్డింగ్ తయారుగా ఉండాలి. బాబా పిలవగానే పిల్లలు తయారుగా ఉండాలి. వీరినే ఎవర్‌రెడీ అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (19-11-89)** సత్యమైన మనసుకి బాబా ఎంత రాజీ అవుతారో విని టీచర్స్ అందరూ రాజయుక్తంగా అయ్యారా? లేక ఈ విషయం నాలో లోపంగా ఉంది అనుకుంటున్నారా? అప్పుడప్పుడు ధనం ద్వారా కానీ, జనం ద్వారా కానీ అలజడి అవ్వటంలేదు కదా! టీచర్స్ యొక్క ముఖ్య స్లోగన్ ఏమిటంటే సదా బాబా పిల్లల ముందు అలాగే, అలాగే అని అనాలి. ఎప్పుడైతే మనం అలాగే అంటామో అప్పుడు ఏ విషయంలోనూ లోపంరాదు. సదా సంపన్నంగా ఉండగలం. టీచర్స్‌కి డ్రామానుసారం చాలా భాగ్యం లభించింది. రోజంతా బాబా మరియు సేవ తప్ప ఇంకేమీ పని ఉండదు. ఇదే మీ వ్యాపారం. ప్రవృత్తిలో ఉన్నవారు అయితే ఎన్ని ఎదుర్కోవాలి. కానీ మీకు ఒకే పని అన్నింటిలోనూ స్వతంత్ర పక్షులు. మీ భాగ్యం మీకు తెలిసిందా? ఏవిధమైన బంగారు పంజరాలు కానీ వజ్రాల పంజరాలను తయారుచేసుకోవటం లేదు కదా! స్వయమే తయారుచేసుకుంటున్నారు, స్వయమే చిక్కుకునిపోతున్నారు. బాబా స్వతంత్ర పక్షిగా చేస్తున్నారు. ఎగిరే పక్షిగా చేస్తున్నారు. ఎవరి విశేషత వారిది.

**శివపరమాత్మ మహావాక్యం:- (27-11-89)** టీచర్స్ పనే సేవ. టీచర్స్ యొక్క గొప్పతనం సేవ. ఒకవేళ సేవ యొక్క ప్రత్యక్ష ప్రమాణం చూపించకపోతే ఆ టీచర్ యోగ్య టీచర్స్ యొక్క జాబితాలోకి రారు. టీచర్స్ యొక్క మహోన్నత సేవ. వాణీ ద్వారా సేవ చేస్తున్నా దానితోపాటు మనస్సు యొక్క శుభ భావన యొక్క సేవ కూడా వెనువెంట ఉండాలి. మాట, భావన రెండూ పనిచేయాలి. ఈ సూక్ష్మసేవ యొక్క అభ్యాసం చాలా కాలం నుండి అంటే ఇప్పటినుండి ఉండాలి. ఎందుకంటే ముందు ముందు సేవ యొక్క రూపురేఖలు మారనున్నాయి. అటువంటి సమయంలో సూక్ష్మసేవలో మనల్ని మనం నిమగ్నం చేసుకోలేము. బయట పరిస్థితులు బుద్ధిని ఆకర్షితం చేసేస్తాయి. ఫలితం ఏమి వస్తుంది? స్మృతి, సేవ రెండింటినీ సమానంగా ఉంచలేరు. కాబట్టి ఇప్పటి నుండీ మన మనస్సు, బుద్ధి యొక్క సూక్ష్మసేవని మంచిగా ఉంచుకోవాలి. టీచర్స్‌కి తమని తాము పరిశీలించుకోవటం వస్తుంది కదా! యోగ్య టీచర్ యొక్క విశేషత మనసా, వాచా, కర్మణా ఏదొక విధంగా సేవలో తత్పరులై ఉంటారు. అప్పుడు బుద్ధి ఇతర విషయాలతో స్వతహాగానే ఖాళీ అయిపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** టీచర్స్ అందరికీ బాబాతో ఎంత ప్రేమ ఉంది? బాబా సదా టీచర్స్‌ని తన తోడుగా ఉండే సేవాధారులు అని భావిస్తారు. ఎందుకంటే మొదట టీచర్స్‌నే అందరు అనుసరిస్తారు కదా! దీనిలో సదా ఇదే లక్ష్యం పెట్టుకోండి " మొదట నేను" అని. ఈర్ష్యతో మొదట నేను అనకూడదు, అది నష్టపరుస్తుంది. మొదట నేను అనే అంటారు. కానీ ఈర్ష్యకి వశం అయిపోతారు. దీని ద్వారా మొదటికి బదులు చివరికి వెళ్ళిపోతారు. ఫాలోఫాదర్ అంటే మొదట నేను అనాలి. అప్పుడు ముందు ఉండేవారితో ముందు ఉండగలరు. బ్రహ్మ ఫస్ట్ నెంబర్ కదా! కనుక సదా ఇదే లక్ష్యం పెట్టుకోండి. టీచర్స్ అంటే నెంబర్‌వన్, ఫాలోఫాదర్ చేసేవారు అని. ఏవిధంగా అయితే బ్రహ్మాబాబా మొదటినెంబరో అదేవిధంగా అనుసరించేవారు కూడా మొదటి నెంబర్ అవ్వాలనే లక్ష్యం పెట్టుకోవాలి. టీచర్స్ అందరూ అంత పక్కాయేనా? ధైర్యంఉందా? అనుసరించడానికి. ఎందుకంటే టీచర్స్ అంటే నిమిత్తంగా అయినవారు, మీరు అనేకాత్మలకి నిమిత్తులు. మరి నిమిత్తంగా అయిన వారిపై ఎంత బాధ్యత ఉంటుంది? బ్రహ్మాబాబా ఏవిధంగా నిమిత్తం అయ్యారో చూడండి.

బ్రహ్మబాబాని చూసి ఎంతమంది బ్రాహ్మణులు తయారయ్యారు. టీచర్స్ ఏ పనిచేస్తున్నా కానీ వంట చేస్తున్నా, బట్టలు ఉతుకుతున్నా కానీ ప్రతీ కర్మ చేస్తూ నేను నిమిత్తం అని భావించాలి. " నేను ఎలా ఏది చేస్తానో నన్ను చూసి అనేకాత్మలు చేస్తారు". అని అందుకే సదా బాబా చెప్తారు. ఒకవైపు ఉపన్యాసం చెప్పాలి. రెండవ వైపు సామానులు కూడా శుభ్రం చేయాలి. రెండు పనులలో యోగయుక్తంగా, యుక్తీయుక్తంగా ఉండాలి. ఉపన్యాసం చెప్పేటప్పుడు యోగయుక్తంగా ఉండి సామానులు శుభ్రం చేసేటప్పుడు సాధారణ కర్మ అని సాధారణంగా ఉండకూడదు. ప్రతీ సమయం ఫాలోఫాదర్ చేయాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** కొందరు టీచర్లు యోగంలో కూర్చున్నప్పుడు ఆత్మాభిమాని స్థితికి బదులు సేవా స్మృతి వస్తుంది అని అంటున్నారు కానీ ఇది పొరపాటు ఎందుకంటే అంతిమంలో అశరీరిగా అవ్వడానికి బదులు సేవ యొక్క సంకల్పం నడిస్తే సెకండు యొక్క పేపర్లో ఫెయిల్ అయిపోతారు. సేవా సంకల్పమే కదా! వికారీ వ్యర్ధ సంకల్పం కాదు కదా అనుకుంటారేమో? దీనిని తేలికగా తీసుకోకండి, కంట్రోలింగ్ మరియు రూలింగ్ పవర్ ఉంచుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (04-10-81):** సేవాదారి అంటే త్యాగి మరియు తపస్వి. ఎక్కడ త్యాగము, తపస్సు ఉంటాయో అక్కడ భాగ్యం దాసి వలె వారి ముందుకు వస్తుంది. కనుక అందరూ సేవాదారులే కదా! లేకపోతే ఏమౌతుంది? ఒకవేళ మిమ్మల్ని మీరు టీచర్‌గా భావిస్తే, వచ్చేవారు కూడా కొద్దిగా ముందుకు వెళ్ళిన తర్వాత తమని తాము టీచర్‌గా భావిస్తారు. టీచర్‌గా భావించడం ద్వారా స్టేజ్ (గద్దె) లభించాలి, స్థానం లభించాలి అనే సూక్ష్మ కోరిక ఉత్పన్నం అవుతుంది. ఇది మాయ యొక్క చాలా పెద్ద విఘ్నం. టీచర్ అనుకుంటే సీటు కావాలి, పేరు కావాలి, గౌరవం కావాలి. సేవాధారులు అంటే ఇచ్చేవారిగా ఉంటారు కానీ తీసుకునేవారిగా కాదు. కనుక నిమిత్త ఆత్మలైన మీరు ఏవిధంగా ఉంటారో, అదేవిధంగా మిమ్మల్ని చూసి సేవాదారులు కూడా అదేవిధంగా ఉంటారు. అప్పుడు నలువైపుల త్యాగము, తపస్సు యొక్క వాతావరణం ఉంటుంది. ఎక్కడ త్యాగం, తపస్సు యొక్క వాతావరణం ఉంటుందో అక్కడ సదా నిర్విఘ్నస్థితి ఉంటుంది. అన్ని విఘ్నాలకు మూలం - మిమ్మల్ని టీచర్‌గా భావించి స్టేజ్ తీసుకోవడం. అప్పుడు అందరూ ఫాలో టీచర్ అవుతారు కానీ ఫాలో ఫాదర్ అవ్వరు. వృద్ధిని అయితే పొందుతూనే ఉన్నారు కానీ వృద్ధితోపాటు విధిపూర్వక వృద్ధిని పొందుతూ ఉండండి. విధి తక్కువగా ఉంటే వృద్ధిలో విఘ్నాలు ఎక్కువగా ఉంటాయి. కనుక విధి ద్వారా వృద్ధి పొందేవారిగా అవ్వండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-01-97)** మీరు - నేను టీచర్‌ను, నేను విధ్యార్థిని, నేను సేవాధారిని - ఇలా భావించడానికి బదులు అమృతవేళ నుండి ఈ అభ్యాసం చేయండి - నేను ఆత్మను ఈ పాఠం ఇప్పుడు యింకా గట్టిగా చేసుకోండి. మీరు ఆత్మ యొక్క అభిమానాన్ని ధారణ చేస్తే ఈ ఆత్మిక అభిమానం మాయ యొక్క అభిమానాన్ని సదాకాలికంగా సమాప్తి చేస్తుంది. కానీ ఈ ఆత్మాభిమాని స్థితి నడుస్తూ, తిరుగుతూ కూడా ఉండాలి.

## సెంటర్స్

**శివపరమాత్మ మహావాక్యం:- (1970)** అహంకారి, శాస్త్ర అభిమాన బుద్ధికలవారు సెంటరుకు వచ్చినప్పుడు వారికి వాక్కు ద్వారా సేవ చేసే కంటే అవ్యక్త వాయుమండలం ద్వారా (శాంతిశక్తి ద్వారా) బాబాకి వారిని సమీపం చెయ్యాలి. వాక్కులోకి వస్తే అహంకారం యొక్క గొడవలోకి వచ్చేస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-2-75)** ప్రతీ ఒక్క సేవాకేంద్రానికి దగ్గరలో ఉన్న స్థానాలకి సందేశం ఇచ్చే కార్యక్రమాన్ని తీవ్రవేగంతో చేయండి. సందేశం ఇవ్వటం నుండి వంచితం అయిపోతే మరలా ఇక సందేశం ఇచ్చే అవకాశం ఉండదు. వంచితమైన ఆత్మల యొక్క భారం మిగిలిన అనేకాత్మలపై ఉంటుంది. నిమిత్తమైన ఒక్కొక్క శ్రేష్టాత్మ కేవలం 2-4 స్థానాలలోనే కాదు, చుట్టుప్రక్కల వున్న అనేక స్థానాలలో తిరగటానికి నిమిత్తమవ్వాలి. మరియు ప్రతీ స్థానంలో నిమిత్తంగా మీ సమానంగా వారిని చేస్తూ ముందుకు వెళ్తూ ఉండండి, ఆ స్థానంలోనే ఆగిపోకండి. దీని కొరకు కేవలం లక్ష్యం, ధైర్యం, పరిశీలన అవసరం. ప్రత్యక్షఫలం సహజంగా పొందుతారు.

పాండవులు బాణం వేస్తే నీరువచ్చిందని మహిమవుంది కదా! అనగా మీరు ప్రయత్నిస్తే వెంటనే ఫలం వస్తుంది. ఇప్పుడు ప్రత్యక్షఫలం యొక్క సమయం. దీని లాభాన్ని పొందండి. మీ సాధనాలను, సమయాన్ని, ధనాన్ని స్వయంపట్ల ఉపయోగించటం త్యాగం చెయ్యండి. అప్పుడు ప్రత్యక్షఫలం యొక్క భాగ్యం పొందగలరు. అర్పితం చేసిన ధనాన్ని స్వయంకోసం ఉపయోగిస్తే సఫలత ఎప్పటికీ రాదు. ఆదిలో రొట్టెలు తక్కువ తీసుకుని ఆ ధనాన్ని సేవలో ఉపయోగించిన ఆధారంతో ప్రత్యక్షఫలంగా మీరు వచ్చారు. మధ్యలో బాబా లేదా డ్రామా స్వయం కోసం సహజ సాధనాలను అనుభవం చేయించారు. కానీ ఇప్పుడు అంతిమ సమయం కాబట్టి సాధనాలను స్వయం పట్ల కాక సేవ పట్ల ఉపయోగించండి. ఎందుకంటే ఇక ముమ్ముందు అనేకాత్మలు తమ సాధనాలను, ధనాన్ని మీ కంటే ఎక్కువగా అర్పణ చేస్తారు. కానీ వాటిని స్వయం కోసం స్వీకరించకూడదు. స్వీకరిస్తే స్వయాన్ని శ్రేష్ఠ పదవినుంచి జన్మ జన్మలకు వంచితం చేసుకున్నట్లే.

**శివపరమాత్మ మహావాక్యం:- (27-3-85)** ఈశ్వరీయ స్మృతి స్థానాలే సెంటర్స్. కొన్ని సెంటర్లు స్థూల సాధనాలతో ఆకర్షితం చేసేవిగా ఉన్నాయి. కొన్ని తపస్సు యొక్క తరంగాలు ద్వారా ఆకర్షితం చేసేవిగా ఉన్నాయి. కొన్ని శ్రేష్ఠభాగ్యంతో స్వచ్ఛతతో, శ్రేష్ఠ వాయుమండలంతో ఆకర్షితం చేసేవిగా ఉన్నాయి. కొన్ని సాధారణ రూపంలో ఉన్నాయి. ఆ స్థానాలలో ఉండే బ్రాహ్మణాత్మల యొక్క స్థితికూడా రకరకాలుగా ఉంటోంది. ఎక్కువమంది పెద్దపెద్ద బంధనాల నుంచి ముక్తి అయ్యారు. కానీ చిన్నచిన్న బంధనాలు ఉండిపోయాయి. చిన్నచిన్న బంధనాలు తెలుసుకోవాలంటే సూక్ష్మ, లోతైన, ఆధ్యాత్మిక చింతన కల్గిన బుద్ధి కావాలి. ఎందుకంటే బంధన్ముక్త ఆత్మ మాత్రమే జీవన్ముక్త స్థితిని అనుభవం చేసుకుంటుంది. మొదటి బంధన సూక్ష్మ స్వరూపంలో ఎక్కువ మందికి మిగిలి ఉంది. సేవలో సహయోగి అయిన కారణంగా, సేవావృద్ధికి నిమిత్తం అయిన కారణంగా, కొన్ని సంస్కారాలు కలిసిన కారణంగా, ఏదొక విశేషత కారణంగా ఒకరికొకరు సేవా సమయంలో తగుల్పాటులోకి వచ్చేస్తున్నారు. కానీ ఈ పరివారం మరియు వారి విశేష గుణాలు శివబాబా ద్వారా లభించాయనే శ్రేష్ఠభావన మరచి ఒకరికొకరు బంధీ అవుతున్నారు. ఈ బంధన పెరిగి విరాఠరూపం అయి తొలగించుకోవటం కష్టం అవుతుంది. శ్రీమతం ప్రకారం ఒకే శివబాబా ఆధారం ఉండాలి. మనుష్యాత్మల ఆధారం ఉండకూడదు. బాబా, ఏ సహయోగిని నిమిత్తం చేసినప్పటికి మధ్యలో బాబాని మర్చిపోరాదు. బాబాని మర్చిపోతే డ్రామాప్లాననుసారం మహాపాపంలో చిక్కుకుంటారు. రెండవ సూక్ష్మబంధన- సాధనాల ఆధారంగా సేవ చేస్తున్నారు. సాధన ద్వారా సాధనాలను యోగయుక్త స్థితిలో ఉపయోగించుకోవాలి. అపుడే ఏకీరస స్థితి, ఏకాగ్రత, ఎగిరేకళ మూడూ అనుభవమౌతాయి. పంచతత్వాల ద్వారా తయారైన వస్తువులు మహారథికి మహాపాపం తయారు చెయ్యటానికి నిమిత్తమౌతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (13-12-89)** చిన్న చిన్న గీతాపాఠశాలలే మిమ్మల్ని చక్రవర్తిగా చేస్తాయి. పెద్దపెద్ద సేవాస్థానాల్లో మాయ కూడా పెద్దగా ఉంటుంది. అందుకే గ్రామాల్లో ఉండేవారంటే బాబాకు చాలా ఇష్టం. సేవాకేంద్రాలు దుకాణాలు. మధువనం అందరి ఇల్లు.

**శివపరమాత్మ మహావాక్యం:- (6-1-90)** ఆత్మిక ఆకర్షణయే సేవని, సేవాకేంద్రాన్ని స్వతహాగా వృద్ధి చేస్తుంది. యోగ్యటీచరు యొక్క భండారా సదా నిండుగా ఉంటుంది. సేవ ఎలా జరుగుతుంది? ఈ నెల ఎలా గడుస్తుంది? అనే చింత పెట్టుకోనక్కరలేదు. సేవతో పాటు సాధనాలు కూడా స్వతహాగానే ప్రాప్తిస్తాయి. ఎప్పుడు? సత్యత, స్వచ్ఛత, ఆత్మీయత కలిగి ఉన్నప్పుడు.

**శివపరమాత్మ మహావాక్యం:- (2-8-75)** ఇతర మతస్థులకి స్వర్గంలోకి వచ్చే పాత్రలేదు. కానీ ఎవరైతే ఇతర ధర్మాలలోకి మారిపోయారో వారిని మన ధర్మంలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. అటువంటి వారు కూడా చాలా కొంచెం మంది ఉంటారు. విదేశీ సేవ యొక్క లక్ష్యం ఏమిటంటే విదేశాల ద్వారానే భారతదేశం వరకూ ధ్వని వ్యాపించే రహస్యం డ్రామానుసారం నిర్ణయించబడిపోయింది. అందువలనే విదేశీ సేవకి ముందు అవకాశం ఇవ్వటం జరిగింది. అంతే కానీ గీతాపాఠశాలలు తెరవడం, టి.వి.లో చెప్పటం ఇవే లక్ష్యం కాదు, అవి లక్ష్యాన్ని చేరే సాధనాలు మాత్రమే అర్థమైందా? అందువలన ఇప్పుడు పరస్పరం ఆలోచించుకోండి. త్వరత్వరగా ధ్వని భారతదేశానికి ఎలా వ్యాపింపచేయాలి? అని.

**శివపరమాత్మ మహావాక్యం:- (3-2-88)** సేవలో ముందుకి వెళ్ళేటప్పుడు మాయ వస్తుంది అంటున్నారు. ఒక్కొక్కసారి వాతావారణం చూసి సేవ కంటే స్మృతిలో ఉండటం మంచిది. సేవ అంతా వదిలి యోగభట్టీలో కూర్చోవటం మంచిది అంటారు. వాస్తవానికి సేవలో మాయ ఎందుకు వస్తుంది? దీనికి కారణం మనస్సు యొక్క స్నేహం లేదు. అది లేని కారణంగా అప్పుడప్పుడు సేవ మాయారూపం అవుతుంది. మరియు ఆవిధమైన సేవ సేవాఖాతాలో జమ అవ్వదు. కొందరు **50 - 60** సెంటర్స్ తెరవడానికి నిమిత్తం అయ్యారు కానీ సేవాఖాతాలో మాయతో ముక్తి అయ్యి, యోగయుక్తంగా చేసిన సేవయే జమ అవుతుంది. ఒకరు **2** సెంటర్స్‌కి ఇన్‌ఛార్జి, మరొకరు **50** సెంటర్స్‌కి ఇన్‌ఛార్జి అయినా ఒకవేళ ఆ **2** సేవా కేంద్రాలు నిర్విఘ్నంగా, మాయ నుండి, అలజడి నుండి, ముక్తి అయ్యి ఉంటే ఆ రెండు సేవాకేంద్రాలు **50** సేవా కేంద్రాలు కంటే ఎక్కువ సేవా ఖాతాలో జమ అవుతాయి. మాకు **30, 40** సెంటర్స్ ఉన్నాయి అని సంతోషపడిపోకండి. కానీ మాయతో ముక్తి అయ్యి ఎన్ని సేవాకేంద్రాలు ఉన్నాయి? సెంటర్స్ కూడా పెరుగుతున్నాయి, మాయ కూడా పెరుగుతుంది. ఈవిధమైన సేవ రిజిష్టర్లో జమ అవ్వదు. మేము చాలా సేవ చేస్తున్నాము. రాత్రి, పగలు నిద్రపోవటం లేదు. వంట కూడా పగలుకి, రాత్రికి ఒకేసారి చేసుకుంటున్నాము, ఇంత బిజీగా ఉంటున్నాము అంటారు. కానీ సేవతోపాటు మాయతో కూడా బిజీగా ఉండటం లేదు కదా? ఇది ఎందుకు జరిగింది, ఇది ఏవిధంగా అయ్యింది, వీళ్ళు ఎందుకు చేసారు, నేను ఎందుకు చేయలేదు, నా హక్కు, మీ హక్కు అంటున్నారు కానీ బాబా హక్కు ఎక్కడికి వెళ్ళిపోయింది? అర్ధమైందా? సేవ అంటే దానిలో స్వ మరియు సర్వుల సహయోగం లేదా సంతుష్టత యొక్క ఫలం ప్రత్యక్షంగా కనిపించాలి. ఒకవేళ సర్వుల శుభభావన - శుభకామన యొక్క సహయోగం లేదా సంతుష్టత ప్రత్యక్షఫలరూపంలో లభించకపోతే పరిశీలించుకోండి - కారణం ఏమిటి, ఎందుకు ఫలం రాలేదు? విధిని పరిశీలించుకుని మార్పు చేసుకోండి. ఈవిధమైన సేవని పెంచడమే సేవ పెంచడం. నేను చాలా మంచిగా సేవ చేస్తున్నాను అని మనస్సులో సంతోషపడటం కాదు. కానీ బాబా యొక్క మనస్సుని సంతోషం చేయండి మరియు బ్రాహ్మణ పరివారం యొక్క ఆశీర్వాదాలు తీసుకోండి. దీనినే సత్యమైన సేవ అంటారు. సేవ పైకి చాలా కనిపిస్తుంది. కానీ మనస్సు యొక్క సేవ ఉన్నచోట మనస్సు యొక్క స్నేహం ఉంటుంది. దీనినే పరివారం పట్ల బ్రహ్మాబాబా యొక్క ఆశపూర్తి చేయటం అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (11-12-85)**వ్యక్తిగతంగా ఒకరిద్దరికి సహయోగి కాదు. అది స్వార్ధం యొక్క సహయోగం అవుతుంది. సత్యమైన సహయోగిగా, అనంతమైన సహయోగిగా అవ్వాలి. మీ అందరి బిరుదు ఏమిటి? విశ్వకళ్యాణకారియా లేక కేవలం సెంటర్ కళ్యాణకారియా? దేశం యొక్క కళ్యాణకారియా లేక కేవలం క్లాస్ విద్యార్ధుల యొక్క కళ్యాణకారియా? విశ్వకళ్యాణకారి, విశ్వయజమాని అయ్యేవారా లేక కేవలం మీ మహల్‌కి యజమాని అయ్యేవారా? ఎవరైతే కేవలం సెంటర్ యొక్క హద్దులో ఉంటారో వారు కేవలం మహల్‌కి యజమానిగా అవుతారు. కానీ మీరు బేహద్ బాబా ద్వారా బేహద్ వారసత్వం పొందేవారు, సెంటర్ యొక్క వారసత్వం కాదు. కనుక సర్వులకి సహయోగి అయ్యే విశేషతను కార్యంలోకి తీసుకురావాలి. అటువంటి వారినే సహయోగి ఆత్మ అంటారు. ఈ విధి ద్వారా శక్తిశాలి ఆత్మ సర్వశక్తులు కేవలం స్వయం పట్లే కాకుండా సర్వుల పట్ల సేవలో ఉపయోగిస్తుంది. అందరిలో సహనశక్తి ఉండదు. మీ దగ్గర ఉంది. ఆ శక్తి ఇతరులకి ఇవ్వాలి. ఇది శక్తిని సేవలో ఉపయోగించటం. కేవలం నేను సహనశీలతతో ఉంటాను అని ఆలోచించకండి. కానీ మీ సహనశీలతాగుణం యొక్క లైట్ మైట్ ఇతరుల వరకు చేరాలి. లైట్‌హౌస్ యొక్క ప్రకాశం కేవలం తన పట్లే ఉండదు. ఇతరులకి వెలుగు ఇచ్చేదిగా, మార్గం చూపేవిధంగా ఉంటుంది. ఈవిధంగా శక్తిరూపంగా అంటే లైట్‌హైస్, మైట్‌హౌస్ అయ్యి ఇతరులకి దాని లాభాన్ని అనుభవం చేయించాలి. వాళ్ళు నిర్భలత యొక్క అంధకారం నుంచి శక్తి యొక్క వెలుగులోకి వచ్చినట్లు అనుభవం చేసుకోవాలి. ఈ ఆత్మ తన శక్తి ద్వారా నన్నుకూడా శక్తివంతంగా చేయటంలో సహయోగి అయ్యింది అని అనుభవం చేసుకోవాలి. నిమిత్తంగా అయ్యి బాబాతో సంబంధం జోడింపచేస్తారు కానీ సహయోగం ఇచ్చి, తమతో తగుల్కొనేటట్లు చేయరు. బాబాకి దానం ఇచ్చేస్తున్నాము ఈ స్మృతి మరియు శక్తి ద్వారా విశేషతలని సేవలో ఉపయోగిస్తారు. సత్యమైన సేవాధారికి గుర్తు ఇదే. ప్రతీ

కర్మలో వారి ద్వారా బాబా కనిపిస్తారు. వారి మాట ప్రతీ ఒక్కరికీ బాబా యొక్క స్మృతి ఇప్పిస్తుంది. సదా బాబాయే కనిపిస్తారు. వారు ఆ ఆత్మలని చూడకుండా బాబాని చూస్తారు. నా సహయోగి అనుకోవటం ఇది సత్యమైన సేవాధారి గుర్తు కాదు. సంకల్ప మాత్రంగా కూడా ఇలా ఆలోచించకూడదు – నా విశేషత కారణంగా వారు నాకు చాలా సహయోగి అయ్యారు అని ఒకవేళ బాబాని చూడకుండా మిమ్మల్ని చూస్తే అది సేవ కాదు, ద్వాపరయుగి గురువుల వలె చేసినట్లు, బాబాని మరచిపోతే అది సేవ కాదు, పుణ్యం కాదు, పాపం. ఎందుకంటే బాబా లేకపోతే పాపం తప్పకుండా ఉంటుంది. కనుక సత్యమైన సేవాధారి సత్యం వైపే సంబంధం జోడిస్తారు. శివబాబాకి అప్పుడప్పుడు పిల్లలు యొక్క లక్ష్యం మరియు లక్షణాలు చూసి నవ్వు వస్తుంది. ఆత్మలను బాబా దగ్గరికి చేర్చాలి కానీ తమ దగ్గరికి చేర్చుకుంటున్నారు. ధర్మపితలు పై నుంచి క్రిందకు తీసుకువచ్చేస్తున్నారు. ఆవిధమైన వారిగా మీరు కాకండి. పిల్లలు అక్కడక్కడ స్పష్టమార్గంలో వెళ్ళడానికి బదులు సందులలో చిక్కుకుపోతున్నారు, మార్గం మారిపోతున్నారు అందువలన నడుస్తున్నారు కానీ గమ్యానికి చేరుకోవడంలేదు. మరి అర్థమైందా! సత్యమైన సేవాధారి అని ఎవరిని అంటారో! ఈ మూడు శక్తులు లేదా విశేషతలని బేహద్ దృష్టి ద్వారా బేహద్ వృత్తి ద్వారా సేవలో ఉపయోగించండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-3-86)** సాకారరూపంలో సేవా సాధనాల ద్వారా, సేవా ప్రోగ్రామ్స్ యొక్క పద్ధతులను తయారుచేయటంలో మరియు వెనువెంట స్వ ఉన్నతి కొరకు ఏదైనా సలహా కావలసివస్తే ఆ అవసరార్థం కనెక్షన్ అని పెట్టారు, ఇది కూడా నిమిత్త మాధ్యమం. దీని ద్వారా సహజంగా పరిష్కారం లభిస్తుంది అని. కొన్నిసార్లు మాయా తుఫాను కారణంగా బుద్ధి స్పష్టంగా ఉండదు ఈ సమయంలో బాప్‌దాదా యొక్క సలహాని, శక్తిని గ్రహించలేరు. అటువంటి సమయంలో అవసరార్థం సాకార మాధ్యమాన్ని నిమిత్తం చేశారు, వారినే మీరు దాదీలు, దీదీలు అంటారు. వీరు నిమిత్తులు. ఈ విధి ద్వారా సమయం వ్యర్థం అవ్వదు. అయినా కానీ బాప్‌దాదాకి తెలుసు మీరు ధైర్యం గల వారని. అక్కడి నుండే వచ్చి అక్కడే సేవకి నిమిత్తమయ్యారు అంటే "ఇంటి నుండే ఉద్ధరణ ప్రారంభం చేయాలి" అనే పాఠం పక్కా చేసారు. అక్కడి సేవకి నిమిత్తం అయ్యి వృద్ధి చేస్తున్నారు, చాలా మంచిది. కళ్యాణభావన ద్వారా ముందుకు వెళ్తున్నారు. ఎక్కడ దృఢసంకల్పం ఉంటుందో అక్కడ సఫలత లభించి తీరుతుంది. ఏమైనా కానీ సేవలో సఫలత లభించవలసిందే అనే ఈ శ్రేష్ఠ సంకల్పమే ఈరోజు ప్రత్యక్ష ఫలాన్ని ఇచ్చింది. ఇప్పుడు మీ శ్రేష్ఠ పరివారాన్ని చూసి సంతోషపడుతున్నారు మరియు విశేషంగా పాండవులే టీచర్స్. శక్తులు సదా సహాయకారులు. పాండవుల ద్వారా సదా సేవ యొక్క విశేష వృద్ధి యొక్క ప్రత్యక్షఫలం లభిస్తుంది. మరియు సేవ ద్వారా కూడా ఎక్కువ సేవాకేంద్రం యొక్క మెరుపు, సేవాకేంద్రం యొక్క వెలుగు శక్తుల ద్వారానే వస్తుంది. శక్తులు మరియు పాండవులు ఎవరి పాత్ర వారిది. అందువలన ఇద్దరూ తప్పనిసరి. ఇప్పుడు మీరు మేల్కొని ఉంటే అనేకులు మేల్కొంటారు. శ్రమ మరియు సమయం పట్టింది కానీ మంచి వృద్ధి పొందుతున్నారు. దృఢ సంకల్పం ఎప్పుడూ సఫలం అవ్వకపోవటం అనేది జరగదు. దాని యొక్క ప్రత్యక్షఋజువు చూస్తున్నారు. ఇలా జరగకూడదు... అంటూ కొద్దిగా అయినా బలహీన సంకల్పం ఉంటే సేవలో కూడా తేడా వస్తుంది. దృఢత యొక్క నీటి ద్వారా త్వరగా ఫలం వస్తుంది. దృఢతయే సఫలతను తీసుకువస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-1-95)** వర్తమాన సమయప్రమాణంగా ఇప్పుడు మీ యొక్క సేవ లేదా సేవాస్థానాలలో బేహద్ వృత్తి యొక్క దినచర్యను తయారుచేసుకోండి. ఇప్పుడు విశ్రాంతి యొక్క దినచర్య కలిసిపోయింది. ఈ సోమరితనం శరీరం యొక్క చిన్నచిన్న రోగాలను కూడా సాకులుగా తయారుచేస్తుంది. ఆదిలో అనారోగ్యంగా ఉన్నా కానీ సేవ యొక్క ఉల్లాసం రోగాన్ని మరిపింపజేసేది. ఏదైనా మీ మనసుకి ఇష్టమైన సేవ ఉంటే అనారోగ్యం జ్ఞాపకం వస్తుందా? మీకు ఆరోగ్యం సరిగా లేదు కదా, ఇంకొకరిని చేయనివ్వండి అని ఇన్‌చార్జి అక్కయ్య చెప్తే చేయనిస్తారా? ఆ సమయంలో జ్వరం లేదా తలనొప్పి ఎక్కడికి వెళ్ళిపోతాయి? సేవ ఇష్టం లేనపుడు ఏమౌతుంది? తలనొప్పి వచ్చేస్తుంది, కడుపునొప్పి కూడా వచ్చేస్తుంది, జ్వరం అని సాకు చెప్తే థర్మామీటర్ పెట్టుకోమని టీచర్ అంటారు. కానీ తలనొప్పికి, కడుపునొప్పికి థర్మామీటర్ ఉండదు కదా! మూడ్

సరిగ్గా ఉండదు అప్పుడు కడుపునొప్పి అంటారు. ఇవన్నీ సోమరితనం యొక్క సాకులు. బేహద్ వైరాగ్యవృత్తి గుప్తం అయిపోయి సాకులు ప్రత్యక్షం అవుతున్నాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (12-12-98) అందరు ఇప్పుడు పేపర్ తీసుకుంటారా? మధుబన్ వారు మధుబన్ వదిలేయాలి. జ్ఞాన సరోవరంలో ఉన్నవారు జ్ఞాన సరోవరం వదిలేయాలి. సెంటర్‌లోని వారు సెంటర్, విదేశంలోని వారు విదేశం వదిలేయాలి. ఇలా అన్నీ వదిలేయడానికి ఎవరెడీయేనా? ఇప్పుడు సైగ చేస్తున్నాను, ఎవరెడీ అవ్వాలి. తర్వాత ఆర్డర్ చేస్తాను. మధుబన్ వారిని మారుస్తాను. మదుబన్ వారు సెంటర్‌కి వెళ్ళాలి, సెంటర్‌వారు మదుబన్‌కు వెళ్ళాలి. మీ బీరువాలు ఖాళీచేసి ఉంచండి. దేనికీ తాళంవేసి ఉంచకండి. మంచిది, ఇది కూడా మజా కదా! ఇది కూడా మజాతో కూడిన ఆట.

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-11-2000) బాప్‌దాదా చూసారు, ప్రతీ ఒక్క బ్రాహ్మణాత్మ దగ్గరక, ప్రతీ ప్రాంతానికి బాప్‌దాదా చక్రం తిరుగుతున్నారు. సెంటర్‌కి మరియు ప్రవృత్తికి కూడా చక్రం తిరుగుతున్నారు. ప్రతీ ఒక్కరి సెంటర్‌లో, ప్రతి ఒక్కరి ప్రవృత్తి స్థానంలో అక్కడక్కడ "బ్రహ్మాబాబా యొక్క చిత్రాలు" చాలా పెట్టి ఉన్నాయి. అవ్యక్త బాబా యొక్క చిత్రాలైనా, బ్రహ్మాబాబా యొక్క చిత్రాలైనా, చిత్రాలే చిత్రాలు కనిపిస్తున్నాయి! అయితే కేవలం చిత్రాన్నే చూస్తున్నారా? చిత్రాన్ని చూసి ప్రేరణ వస్తుంది కదా! బాప్‌దాదా ఇంకేమీ చెప్పటం లేదు. కేవలం ఒకే మాట చెబుతున్నారు - ఫాలో చేయండి అంతే! ఆలోచించకండి, ఎక్కువ ప్లాన్లు తయారుచేయకండి. ఇది కాదు, అది చేయాలి, ఇలా కాదు అలా, అలా కాదు ఇలా అని. బాబా ఏదైతే చేసారో అది కాపీ చేయటం కూడా రావటం లేదా! సైన్స్ అయితే ఫోటోస్టాట్ కాపీ యొక్క మిషన్ కూడా తయారుచేసింది. మిషన్ వచ్చింది కదా! ఇక్కడ ఫోటో కాపీ ఉంది కదా! బ్రహ్మాబాబా యొక్క చిత్రం పెట్టుకుంటున్నారు. భలే పెట్టుకోండి, మంచిగా పెట్టుకోండి. పెద్ద పెద్దవి పెట్టుకోండి కానీ ఆ ఫోటోని కాపీ అయితే చేయాలి కదా! బాప్‌దాదా నలువైపుల చక్రం తిరుగుతూ ఇది చూస్తున్నారు - చిత్రంతో ప్రేమ ఉందా లేక చరిత్రతో ప్రేమ ఉందా? అని.

**శివపరమాత్మ మహావాక్యం:-**(18-01-2001) ఎక్కువ వాదనలు చేసే శిక్షణలు ఇవ్వకండి, శక్తి ఇవ్వండి. వారి యొక్క బలహీనతలు చూడకండి వారిలో ఏ విశేషత, శక్తి లోపంగా ఉందో దానిని నింపుతూ వెళ్ళండి. ఈరోజుల్లో నిమిత్తఆత్మలు ఈ పాలనకి నిమిత్తం అవ్వటం అవసరం. జిజ్ఞాసువులు పెరగటం, సెంటర్స్ పెరగటం అనేది సాధారణ విషయం కానీ ప్రతీ ఆత్మను బాబా సహాయం ద్వారా శక్తిశాలిగా తయారుచేయాలి, ఇప్పుడు ఇది అవసరం. సేవ అయితే అందరూ చేస్తున్నారు, సేవ చేయకుండా ఉండలేకపోతున్నారు కానీ సేవలో శక్తిస్వరూపం యొక్క వైబ్రేషన్స్ ఆత్మలకు అనుభవం అవ్వాలి. శక్తిశాలి సేవ చేయండి, సాధారణ సేవ అయితే ఈరోజుల్లో ప్రపంచంలో చాలామంది చేస్తున్నారు. కానీ మీ యొక్క విశేషత శక్తిశాలి సేవ చేయటం. బ్రాహ్మణాత్మలకు కూడా శక్తి యొక్క పాలన అవసరంగా ఉంది.

## పాపం

**శివపరమాత్మ మహావాక్యం:-** (1-6-73) మీ దగ్గరకు వచ్చే ఆత్మకు ఏ శక్తి కావాలంటే ఆ శక్తి దానం ఇవ్వాలి. ఇవ్వలేకపోతే ఆ పాపం మీదే!

**శివపరమాత్మ మహావాక్యం:-** ఏదైనా హద్దు యొక్క ప్రాప్తి సంకల్పంలో ఆకర్షించినా పాపం తయారవుతుంది. ఈ పాపం ఎంతో నష్టాన్ని తీసుకువస్తుంది. ఆ పాపం బీజరూపి స్థితి మరియు ఉన్నత స్థితిలో స్థితులవ్వనివ్వదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** పంచవికారాలకి వశమై చేసిన కర్మ పాపకర్మ అవుతుంది. మహారథి స్థితిని పొందుతూ ఉన్నప్పుడు పంచతత్వాలు కూడా భిన్నభిన్నరూపాల ద్వారా తమవైపు ఆకర్షితం చేసుకుని మహారథీలకి మహాపాపం తయారు చేయటానికి నిమిత్తం అవుతాయి. పంచవికారాలని అర్థం చేసుకుని వాటిని జయించటం కూడా తేలికే కానీ పంచతత్వాల ఆకర్షణకి అతీతం అయినవారు, పది వికారాలకి అతీతం అయినవారికే విజయదశమి అనే ఉత్సవం జరుగుతుంది. వీరే " అష్టరత్నాలు".

**శివపరమాత్మ మహావాక్యం:-** ఒకొక్క ఈశ్వరీయ మర్యాద ద్వారా మార్కులు ప్రాప్తిస్తాయి మరియు వెనువెంట తలపై భారం యొక్క లెక్క కూడా ఉంటుంది. ఏ మర్యాదలు అయితే మీరు తేలికగా తీసుకుంటున్నారో వాటికి కూడా ప్రాప్తి మరియు భారం యొక్క లెక్క ఉంటుంది. సంకల్పం, మాట, సమయం మరియు శక్తులు ఇవన్నీ ఖజానాలు, వీటిని వ్యర్థం చేయటం ద్వారా భారం వస్తుంది. యజ్ఞంలో స్థూల వస్తువులు లేదా అన్నాన్ని వ్యర్థం చేయటం ద్వారా పాపం వస్తుంది కదా అదేవిధంగా మరజీవ జీవితం యొక్క సమయాన్ని, సర్వశక్తులను బాబా విశ్వసేవార్థం ఇచ్చారు. మనస్సుని శుద్ధ సంకల్పాలు చేసేటందుకు ఇచ్చారు మరియు తనువుని విశ్వకళ్యాణం యొక్క సేవార్థం ఇచ్చారు. మీరందరు తనువు, మనస్సు, ధనాలు ఏవైతే ఇచ్చారో అవి మీవా? అర్పణ చేసినవి బాబావి కదా! బాబా తిరిగి వాటిని మీకు విశ్వసేవార్థం ఇచ్చారు. శ్రేష్ఠ సంకల్పంతో వాయుమండలం మరియు వాతావరణాన్ని శుద్ధం చేసేటందుకు మనసుని ఇచ్చారు. ఇలా ఈశ్వరుని ద్వారా పొందిన వాటిని వ్యర్థంగా ఉపయోగిస్తే పాపభారం తయారవుతుంది కదా! మందిరాలలో జడమూర్తుల ద్వారా లబించిన ప్రసాదాన్ని వ్యర్థం చేయరు. పొరపాటున క్రింద పడిపోతే పాపం అని భావించి మస్తకానికి అద్దుకుని మరీ తింటారు. అనేకులకి పంచి ప్రసాదాన్ని సఫలం చేయడానికి చూస్తారే కానీ వ్యర్థం చేయరు. అదేవిధంగా తనువు లేదా మనస్సు అనేవి స్వయం బాబా ద్వారా లభించినవి. వీటిని వ్యర్థంగా ఉపయోగిస్తే పాపభారం రాదా? సమయం యొక్క వేగం ఎలా అయితే గుహ్యమౌతూ ఉన్నదో అదేవిధంగా ఇప్పుడు పురుషార్థం యొక్క ప్రాప్తి మరియు బారం యొక్క వేగం గుహ్యం కానున్నది. కర్మల గతి అతి గుహ్యం అని దీనినే అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-6-75)** ఏ బ్రాహ్మణాత్మకైనా ఒకవేళ సంకల్పంలో వికారీ దృష్టి, వృత్తి ఉంటే ఆ భావన ఉన్నవారు మహాపాపీ జాబితాలో ఉంటారు. బ్రాహ్మణ జీవితంలో అన్నిటికంటే పెద్దమచ్చ లేక పాపం ఈ వికారీ భావన. బ్రాహ్మణులంటే దివ్యబుద్ధి, దివ్య నేత్రం యొక్క వరదానం కలవారు. మీ శుద్ధ సంకల్పరూపీ భోజానాన్ని వదిలి అపవిత్ర సంకల్పాలు అనే అశుద్ధ ఆహారం స్వీకరించకూడదు. సంకల్పంలో అయినా వశీభూతం అయ్యారంటే వారిని పాపం నీడలా వెంటాడుతూ ఉంటుంది. ఈ మహాపాపం యొక్క శిక్ష చాలా కఠినరూపంలో అనుభవించాలి. కనుక దివ్యబుద్ధి గల వారిగా, శుద్ధ ఆహారిగా అవ్వండి. సేవా సబ్జక్టులో మెజారిటీ మైదానంలో కొచ్చేవారు పాండవులే! అందుచే వికారీ వాతావరణ తరంగాల మధ్య ఎక్కువగా ఉండవలసి వస్తుంది. అయినప్పటికీ అతీతంగా మరియు ప్రియంగా సేవపట్ల నిరంతర సేవాధారి బుద్ధి కలిగి ఉండాలి. వీరికి ఈ కారణంగా శక్తులకంటే ఎగ్స్ట్రా మార్కులు లభిస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (12-1-77)** స్మృతి స్వరూపులే సమర్థ స్వరూపులు. ఎవరు ఎంత శాతం ఏ రూపంలో శివబాబా సమర్పణ అయ్యారు? అనగా కష్టంతో అయ్యారా, ప్రేమతో అయ్యారా, నియమ ప్రమాణంగా అయ్యారా? మనస్సు యొక్క స్నేహంతో చేస్తేనే శివబాబా స్వీకరిస్తారు మరియు పుణ్య ఖాతా జమ అవుతుంది. నియమంగా కష్టంతో చేస్తే అది వ్యర్థం అయిపోతుంది. కొంగ భక్తులుగా అయి స్వయం మోసపోవద్దు. సత్యమైన బాబా సత్యాన్నే స్వీకరిస్తారు. మిగిలినవన్నీ పాప ఖాతాలో జమ అయిపోతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (28-4-77)** ఎలాయితే లౌకిక జీవితంలో ఇతర పురుషుల గురించి సంకల్పం లేదా స్వప్నం వస్తే సౌభాగ్యానికి మహాపాపం అంటారు కదా! అలాగే అలౌకిక జీవితంలో ఏ దేహధారిపైనైనా తగుల్పాటు ఉంటే సౌభాగ్యానికి మహాపాపం వస్తుంది. సౌభాగ్యశాలి అంటే ఒక్క శివబాబా తప్ప మరెవ్వరూ ఉండకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (2-1-79)** వ్యర్థానికి మరియు సమర్థానికి ఫలితం లక్ష రెట్లు పొందుతారు. స్వయాన్ని విశేషాత్మగా భావించి ప్రతీ సంకల్పం మరియు కర్మ చేయండి. ప్రతి ఒక్కరిలో విశేషతను చూడండి, విశేషంగా తయారు చేయాలనే శుభకామన ఉంచుకోండి. అవగుణాలు అనే మురికిని సంకల్పంలో కూడా ధారణ చేయకండి. అది మహాపాపం. ఈ విషయంపై విశేష ధ్యాస ఉంచుకుని బలహీనతలను లేదా అవగుణాలను చూసే నేత్రాన్ని సదాకాలికంగా మూసేయండి. మీ ఖజానాలను ఇతరాత్మలకు పంచి పెట్టండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (6-2-80)** ఒకరి బలహీనతలు ఒకరు ధారణ, వర్ణన చేయకండి వాతావరణంలో

వ్యాపింపచేయకండి. ఎవరైనా వినిపిస్తున్నా కానీ శుభభావనతో వాటిని తొలగించండి. వారు చెప్పారు కానీ నేను అనలేదు అని అనకండి. చెప్పిన వారికి మరియు విన్న వారికి కూడా పాపం తయారవుతుంది. కానీ శాతంలో తేడా ఉంటుంది. కానీ మొత్తం మీద తయారయింది కదా పాపం! వ్యర్ధ చింతన, బలహీన విషయాలు రాకూడదు. జరిగిపోయిన విషయాలను దయాహృదయులుగా అయి ఇముడ్చుకోండి. ఇముడ్చుకుని శుభభావనతో ఆ ఆత్మ కొరకు మనసాసేవ చేయండి. మీరు సహయోగి బ్రాహ్మణాత్మలు. మీకు పంచతత్వాలపట్ల కూడా శుభభావన ఉండాలి. వారు వారి సంస్కారాలకి వశం అయ్యి వ్యతిరేకంగా మాట్లాడినా, చేసినా, విన్నా కానీ మీరు ఆ ఒక్కరిని పరివర్తన చెయ్యండి. ఒకరి నుంచి రెండవ వారికి, రెండవ వారి నుండి మూడవ వారికి ఇలా వ్యర్ధ విషయాల మాల తయారవ్వనివ్వకండి. ఈ గుణం తప్పక ధారణ చేయండి. ఎవరిదీ వినకూడదు, వినిపించకూడదు, ఇముడ్చుకోవాలి. సహయోగిగా అయ్యి మనస్సు ద్వారా లేదా వాణీ ద్వారా వారిని కూడా ముందుంచాలి. లేకుంటే వారు కూడా అనేక మందిని నాల్గువైపులా పాడుచెయ్యటానికి నిమిత్తమౌతారు. ఈ విషయంపై విశేష ధ్యాస ఉంచండి. మంచిది.

**శివపరమాత్మ మహావాక్యం:-** ఈర్ష్య కూడా విశేషతల ఆధారంగా ఉత్పన్నం అవుతుంది. సంస్కారాల ఘర్షణ జరుగుతుంది. ఈర్ష్య పోవాలంటే ఆ విశేష ఆత్మ యొక్క విశేషతను చూసి వారిని నిమిత్తంగా చేసింది శివబాబాయే కదా అని స్మృతి ఉంచుకోవాలి. ఒకవేళ వారు తప్పు చేస్తున్నా వారి పట్ల శుభభావన పెట్టుకోండి. ఎందుకంటే ఈర్ష్య కూడా పాపఖాతాలో జమ అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (7-3-84)** సమస్యగా అవ్వటం లేదా సమస్యకి వశం అవ్వటం ఇది కూడా పాప ఖాతాలో జమ అవుతుంది. పాపం ఉన్నచోట బాబా ఉండరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (21-11-84)** స్మృతి జ్వాలారూపంగా అయినప్పుడు మాత్రమే ఇతరుల పాపాలను తొలగించేవారిగా అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (2-3-85)** భగవంతుడు వెంట ఉన్న కారణంగా మీరు అమూల్యంగా తయారయ్యారు. ఈ మాట మర్చిపోతే నేను అనే భావం వస్తుంది. అప్పుడు పాపం తయారవుతుంది. బాబాను తొలగిస్తే పాపం తయారవుతుంది. బాబా పేరున్నచోట పాపం నామమాత్రంగా కూడా ఉండదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (3-4-91)** గుణాలు కూడా బాబాకు సమర్పణ చెయ్యాలి. ఇది నా గుణం, ఇది నా శక్తి అని స్వప్నంలో కూడా రాకూడదు. పరమాత్మ సేవ కోసం మీకు బహుమతిగా ఇచ్చారు, పరమాత్మ ద్వారా పొందినవి 'నావి' అనటం మహాపాపం. నా సెంటరు, నేను తయారు చేశాను, నా అధికారం ఉండాలి. మేము సెంటరుకు ఇల్లు కట్టించి ఇచ్చాము' అనటం కూడా పాపం. ఎప్పుడైతే బాబాకు అర్పణ చేశారో ఇక మీదంటూ ఏమీ లేదు. ఇవన్నీ అంతిమంలో సాక్షాత్కారం అవుతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-5-77)** నా స్వభావం, నా సంస్కారం అని అనుకున్నంత వరకూ అవి లాగుతూనే ఉంటాయి. ఎలాగైతే రచన రచయితని ఆకర్షితం చేసేస్తుందో అలాగే నా స్వభావ సంస్కారాలు అనే రచన ఆత్మ రచయితని కూడా ఆకర్షితం చేసేస్తుంది. నాది అనకూడదు అవి శూద్ర సంస్కారాలు. శూద్ర సంస్కారాలను నావి అనుకోవటం మహాపాపం. దొంగతనం మరియు మోసం కూడా చేస్తున్నారు ఎలాగంటే శూద్రుల వస్తువులను బ్రాహ్మణులు దొంగిలిస్తే అంటే నావి అంటే మహాపాపం కదా! బాబా ఇవన్నీ నీవి అని చెప్పి మరలా నావి అంటే అది మోసం కాదా! ఇలా పాపాలు చేసి పాపభారం పెరిగిపోతున్న కారణంగా బుద్ధి ఉన్నతస్థితిలో స్థితులు కాలేకపోతుంది. అందువలన వ్యర్ధ సంకల్పాలతో క్రిందకి వచ్చేస్తున్నారు. మరలా ఏమి చేయము? అని అరుస్తున్నారు. వ్యర్ధ సంకల్పాలకి మరొక కారణం రోజంతటి దినచర్యలో మనసా, వాచా, కర్మణా బాబా ద్వారా మర్యాదా సంపన్నమైన శ్రీమతం లభించింది. దానిని ఏదొక రూపంలో ఉల్లంఘన చేస్తున్నారు. అజ్ఞాకారి నుండి అనాజ్ఞాకారి అయిపోతున్నారు. మర్యాదరూపీ రేఖ నుండి మనసు ద్వారా అయినా కానీ బయటకి వచ్చారు అంటే వ్యర్ధ సంకల్పాలు అనే రావణుడు యుద్ధం చేసేస్తాడు. అందువలన ఇది కూడా పరిశీలించుకోండి. సంకల్పం, వాణీ, కర్మ, సంబంధ సంపర్కాల ద్వారా బ్రాహ్మణుల నీతి మరియు రీతిని

ఉల్లంఘన చేయటం లేదు కదా! ఏదైనా నియమం పాటించలేదు అంటే అప్పుడు తప్పకుండా బుద్ధిలో వ్యర్థసంకల్పాలు కలుస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (3-4-71)** బాబాకి చెప్పారు అంటేనే పాపం పోయింది. బాబాకి చెప్పకపోతే పాపం వస్తుంది. పాపానికి వశమై చేస్తారు తర్వాత బుద్ధి పనిచేయదు. ఎంతగా సత్యం అని చెప్పినా, అర్థం చేసుకోరు. ఇది జరగాలి, ఇది చేయాలి అంటారు. బాబాకి కూడా దయ వస్తుంది. ఎందుకంటే ఆ సమయంలో పాపానికి వశం అవుతున్నారు. బాబాని మర్చిపోతే పాపం వస్తుంది. మరియు పాపానికి వశం అయిపోయిన కారణంగా మేము ఏమి చేస్తున్నాం అనేది అర్థం చేసుకోవటంలేదు. ఎందుకంటే పరవశం అవుతున్నారు. సదా జ్ఞానం యొక్క సంతోషంలో ఉండండి. పాపంలోకి రాకండి. మధ్యమధ్యలో మాయ యొక్క అల వస్తుంది. క్రొత్తవారు ఈ విషయాల నుండి రక్షింపబడాలి. కొద్దికొద్దిగా పాతవారు అయితే నాది అనే మాయ చాలా వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (21-11-92)** కర్మల గుహ్యరహస్యాన్ని ఎదురుగా ఉంచుకోండి. ఒకవేళ ఎవరి చెడు లేక పొరపాటు విషయం మనస్సులో ఉంచుకోవటంతో పాటు వర్ణన చేస్తున్నారు అంటే ఈ వ్యర్థవర్ణన ఎలా అయితే నూతిలో అరిస్తే ఆ అరుపు తిరిగి మనకే ఇంకా పెద్దగా వినిపిస్తుందో అలాగే ఒకవేళ ఎవరికైనా చెడు చూసేటటువంటి, పొరపాటుని పొరపాటుగా వ్యాపించే అలవాటు ఉంటే అది కూడా ఇలాగే ఉంటుంది. ఈరోజు మీరు ఎవరిని నిందిస్తున్నారో అంటే మిమ్మల్ని మీరు గొప్ప తెలివైనవారిగా, పొరపాటుకి దూరంగా ఉండేవారిగా భావించి వర్ణన చేస్తున్నారు. కానీ ఫక్కా నియమం లేదా కర్మల గుహ్యగతి ఏమిటంటే ఈరోజు మీరు ఎవరినైనా నింద చేస్తే వారు మిమ్మల్ని 10 రెట్లు నింద చేస్తారు. ఎందుకంటే ఈ పొరపాటు విషయాలు ఎంత తీవ్రంగా వ్యాపిస్తాయి అంటే ఏదైనా అంటువ్యాధి ఎంత తొందరగా వ్యాపిస్తుందో అలాగే ఎవరిని నింద చేసారో అది వెళ్ళి వాళ్ళవరకూ చేరుకుంటుంది. మీరు ఒక నింద చేశారు మరియు వారు తమ పొరపాటుని సిద్ధి చేసుకోవడానికి 10 నిందలు చేస్తారు. ఫలితం ఏమి వచ్చింది? కర్మలగుహ్యగతి ఏమి అయ్యింది? తిరిగి ఎక్కడికి వచ్చింది? ఒకవేళ మీకు ఆ ఆత్మని మంచిగా చేయాలనే శుభభావన ఉంటే పొరపాటు విషయాన్ని శుభభావన స్వరూపంలో విశేష నిమిత్త స్థానంలో చెప్పండి. అంతే కానీ వ్యాపింపచేయటం తప్పు. కొందరు అంటారు - మేము ఎవరికీ చెప్పలేదు కానీ వారు చెప్తుంటే నేను కూడా అవును, అవును అన్నాను మాట్లాడలేదు అంటారు. భక్తిమార్గం యొక్క శాస్త్రాలలో కూడా చెడుపని చేయకపోయినా, చెడు చూసినా, సహాయం చేసినా పాపం అని వర్ణన చేస్తారు. అవునులో అవును కలపటం ఇది కూడా కర్మలగుహ్యగతి ప్రమాణంగా పాపంలో భాగం పంచుకోవటం.

**శివపరమాత్మ మహావాక్యం:- (28-6-71)** మనం పూర్తిగా పాస్ అవ్వాలంటే ప్రతీ సబ్జక్టు ద్వారా సేవకి నిమిత్తంగా అవ్వాలి 1. పాస్ విత్ ఆనర్ (గౌరవయుక్తంగా శిక్షలు లేకుండా పాసవ్వటం) 2. కేవలం పాసవ్వటం. కేవలం పాస్ అయితే ధర్మరాజుపురిలో శిక్షలు అనుభవిస్తారు, పాస్‌విత్‌ఆనర్ అయ్యేవారు అనుభవించరు. ప్రతి ఖజానా యొక్క బడ్జెట్ తయారు చేసుకోండి అంటే వ్యర్థం చేయకండి. ప్రతీ సెకనూ, సంకల్పం స్వయం శక్తిశాలిగా అవ్వటానికి లేదా విశ్వంలోని సర్వాత్మల పట్ల సేవార్థం ఉపయోగించండి. వెనుకటి జన్మలలో మిగిలిపోయిన కర్మలఖాతా యొక్క భారం ఏమీ పెద్ద విషయం కాదు. కానీ బ్రాహ్మణులుగా అయ్యి లేదా బ్రహ్మకుమారీ కుమారులుగా పిలువబడుతూ, విశ్వకళ్యాణకారి, విశ్వసేవాధారిగా పిలవబడుతూ వికల్పాలు లేదా వికర్మలు చేసినట్లైతే 100 రెట్లు ఎక్కువగా ఉంటుంది. సంస్కారాలకి, స్వభావాలకి బుద్ధి యొక్క అభిమానానికి, పేరు, గౌరవం కావాలనే స్వార్థానికి, స్వయం యొక్క ప్రాప్తికి, నిర్లక్ష్యం, సోమరితనానికి వశం అయిపోయి ఎంత భారాన్ని ఎత్తుకున్నారు. సదా ఇదే ధ్యాస ఉంచుకోండి. జ్ఞానీ ఆత్మలు, సేవాధారులుగా అయి బాబాకి డిస్ సర్వీసు (అకళ్యాణం) చేసే పనులు కానీ వాతావరణం ఉత్పన్నం చేయటానికి నిమిత్తం కాకూడదు. ఎందుకంటే సర్వీసు చేశారు కానీ ఒకసారి డిస్ సర్వీసు జరిగిందంటే అది పదిసార్లు చేసిన సర్వీస్‌ను సమాప్తి చేసేస్తుంది. ఎలాగైతే రబ్బరు ద్వారా రాసినదంతా చెరిగిపోతుందో అదేవిధంగా నేను చాలా సేవ చేస్తున్నాను అనుకుంటారు

కానీ ఖాతా అంతా ఖాళీ అయిపోతుంది. ఈవిధంగా అభిమానానికి వశం అయిన వారి గుర్తులు - స్మృతిలో శక్తి లేదా ప్రాప్తి యొక్క అనుభవం అవ్వదు. లోపల సంతుష్టత ఉండదు. ప్రతీ సమయం ఏదొక పరిస్థితి ద్వారా, వ్యక్తులు, ప్రకృతి యొక్క వైభవాల ద్వారా స్థితి అలజడి అయిపోతుంటుంది. అవి సంతోషం శక్తిని సమాప్తి చేసేస్తాయి. కానీ పైకి ఎంత బాగా ఉంటారంటే ఇతరాత్మలు వారిని పరిశీలించలేని కారణంగా వారు చాలా సంతోషంగా ఉన్నట్లు మరియు మంచి పురుషార్థులు అని అనుకుంటారు. కానీ వారికి లోపల అంతా అలజడి. పైకి పేరు గౌరవం యొక్క ఖాతా నిండుగా ఉంటుంది. కానీ ఖజానాలు, అనుభూతులు యొక్క ఖాతా ఖాళీగా ఉంటాయి. ఇలాంటి ఆత్మ స్వయం విఘ్నాలకి వశం అయిపోయిన కారణంగా సేవలో విఘ్నరూపంగా అవుతుంది. **1.** ప్రతీ సమయం బరువు పెరిగిపోతున్న కారణంగా అనేక రకాల మానసిక వ్యర్థ చింతనలు లేదా మానసిక అశాంతి ఇలా అనేక రోగాలు వస్తాయి. **2.** బరువు ఉన్న కారణంగా పురుషార్థంలో తీవ్రంగా ముందుకు దుమకటం ఎలాగున్నా అసలు పరిగెత్తలేరు. **3.** గుహ్య విషయం ఏమిటంటే ఇటువంటి ఆత్మలు విఘ్నరూపం లేదా డిస్ సర్వీసుకి నిమిత్తం అయి, బాబాకి అర్పణ చేసిన తనువుని, మనసుని ఈశ్వరీయ సేవార్థం లభించిన ధనాన్ని వారి విఘ్నాల కారణంగా వ్యర్థం చేస్తున్నారు అంటే సఫలత పొందటంలేదు. ఆకారణంగా ఒకటికి **100** రెట్లు బరువు ఎక్కువవుతుంది. పాపాల యొక్క గుహ్యగతిని మంచిగా తెలుసుకోండి. ధర్మరాజుపురిలోకి వెళ్ళే ముందు పరిశీలించుకోండి. పాపం మరియు పుణ్యం యొక్క ఖాతా ఎంత వుంది, ఏమి జమచేసుకోవాలి. స్వయం కోసం ఇప్పటి నుండి విశేష ప్లాను తయారుచేసుకోండి. అందరూ సంపన్నంగా అవ్వాలి అని శివబాబా అనుకుంటారు. ప్రకృతి లేదా వాతావరణం సమయానుసారంగా తీవ్రంగా పనిచేస్తాయి. కనుక వాతావరణాన్ని అనుసరించి సంపాదన తీవ్రవేగంతో జమ చేసుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (24-10-75)** ఇప్పటివరకు వచ్చిన ఫలితంలో మూడు రకాల ఫలితాలు ఉన్నాయి. **1.** దాచటం **2.**ఎక్కడో అక్కడ చిక్కుకుపోవటం **3.** నిర్లక్ష్యంతో సాకులు తయారుచేయటం. వీరు సాకులు తయారుచేయటంలో చాలా తెలివైనవారుగా ఉంటారు. తమకి తాము వారి పొరపాటును దాచుకోవటానికి చాలా అద్భుతమైన విషయాలు తయారుచేస్తున్నారు. ఆది నుండి అంతిమం వరకూ ఒక పెద్ద శాస్త్రంలా అన్ని విషయాలు తయారుచేస్తున్నారు. వారు పొరపాటును పొరపాటుగా భావించడానికి బదులుగా దానిని యదార్థంగా అంటే అసత్యాన్ని, సత్యంగా నిరూపించటంలో నల్లకోటు ప్లీడరులాగా దెబ్బలాడటంలో చాలా తెలివైనవారుగా ఉంటారు. కానీ ఇది స్మృతి ఉండటం లేదు - ఇప్పుడు తమకి తాము ఋజువు చేసుకోవటం అంటే బాబా ద్వారా జన్మజన్మాంతరాల సర్వసిద్ధులు అనే ప్రాప్తి నుండి వంచితులు అయిపోతాం అని. ఎవరైతే ఇలా తమని తాము ఋజువు చేసుకుంటారో వారికి మూర్ఖత్వ సంస్కారం ఉంటుంది. ఇటువంటి ఆత్మ సద్గతి పొందలేదు. ఇప్పటి వరకూ చాలా మంది మొదటిపాఠంలో అంటే పవిత్ర దృష్టి, సోదరీ సోదరుల దృష్టిలో అందరూ ఫెయిల్ అయిపోయారు. ఇప్పటి వరకూ ఈ మొదటి ఆజ్ఞపై నడిచే ఆజ్ఞాకారి ఆత్మలు చాలా కొద్దిమంది ఉన్నారు. మాటిమాటికి ఈ ఆజ్ఞని ఉల్లంఘన చేస్తున్న కారణంగా తమపై భారం పెట్టుకుంటారు. దీనికి కారణం పవిత్రత అనే ముఖ్య సబ్జక్టు యొక్క మహత్యం తెలుసుకోలేదు. దానివలన వచ్చే నష్టాన్ని తెలుసుకోలేదు.

ఏ దేహధారి యొక్క సంకల్పంలో కానీ, కర్మలో కానీ చిక్కుకోవటం మరియు ఈ వికారీ దేహరూపీ సర్పాన్ని ముట్టుకోవటం అంటే మీరు చేసుకున్న సంపాదన పోగొట్టుకోవటం. ఎంత జ్ఞానం యొక్క అనుభవం ఉన్నా, ఎంత స్మృతి ద్వారా శక్తిని అనుభవం చేసుకున్నా, తనువు, మనసు, ధనంతో సేవ చేసినా కానీ సర్వప్రాప్తులు ఈ దేహరూపీ సర్పం యొక్క విషం కారణంగా అంటే విషంతో మనుష్యులు ఎలాగైతే చనిపోతారో అదేవిధంగా దేహంలో చిక్కుకున్న విషంతో మొత్తం సంపాదన పోతుంది. మొదట చేసుకున్న సంపాదన యొక్క రిజిష్టర్‌లో మచ్చ వచ్చేస్తుంది. ఏవిధంగా అయితే యోగ అగ్ని పాత పాపాలను భస్మం చేస్తుందో అదేవిధంగా ఈ వికారీ అగ్నిపాత పుణ్యాన్ని భస్మం చేసేస్తుంది. ఇది సాధారణ విషయం కాదు. దీనిని కొంతమంది పిల్లలు నిర్లక్ష్యంతో సాధారణ విషయంగా భావిస్తున్నారు. కానీ ఈరోజు మరలా ఇటువంటి పాపాత్మలకి, జ్ఞానాన్ని గ్లాని చేసేవారికి భగవంతుడు వార్నింగ్ ఇస్తున్నారు. ఒకవేళ ఈరోజు నుండి దీనిని పెద్ద పొరపాటుగా భావించి తొలగించుకోకపోతే

చాలా పెద్ద శిక్ష అనుభవించాల్సి ఉంటుంది. మాటిమాటికి అవాజ్ఞ కారణంగా ఉన్నతస్థితికి ఎగరలేరు. ప్రాప్తి చేసుకున్నవారి వరుసలో ఉండటానికి బదులు పశ్చాత్తాపం పడేవారి వరుసలో ఉంటారు. ప్రాప్తి పొందేవారు జై జై అంటారు. అవాజ్ఞ చేసిన వారి నయనాలనుండి, ముఖం నుండి హా, హా అనే మాటలు వస్తాయి. అప్పుడు సర్వప్రాప్తులు పొందిన బ్రాహ్మణ ఆత్మలు వీరిని కులకళంకితులుగా చూస్తారు. వీరు చేసిన వికర్మల యొక్క నలుపుదనం ముఖంలో స్పష్టంగా కనిపిస్తుంది. కాబట్టి ఇప్పటినుండి దీనిని వికారీ పొరపాటుగా భావించి వెనుకటి పొరపాట్లను పశ్చాత్తాప హృదయంతో బాబాతో స్పష్టంచేసి మీ భారాన్ని తొలగించుకోండి ఇక ముందు శిక్షల నుండి తప్పించుకోండి. ఒకవేళ ఇప్పుడు కూడా దాస్తే బాబాతో మిమ్మల్ని మీరు సత్యంగా ఋజువు చేసుకోవడానికి ప్రయత్నిస్తే అంతిమంలో మరియు ఇప్పుడు కూడా అరవాల్సి వస్తుంది. సంతోషం ఉండటం లేదు, సఫలత రావటం లేదు, సర్వప్రాప్తుల అనుభూతి అవ్వటం లేదు అని. ఈ విషయాన్ని సాధారణంగా భావించి నడిపించేస్తే జన్మజన్మాంతరాల భాగ్యాన్ని తగులబెట్టుకున్నట్లు. అందువలన ఈ విషయంపై విశేష ధ్యాస పెట్టుకోండి. సంకల్పంలో కూడా ఈ విషంతో నిండి ఉన్న సర్పాన్ని ముట్టుకోకూడదు. సంకల్పంలో అయినా ముట్టుకోవటం అంటే మిమ్మల్ని మీరు మూర్ఛితులు చేసుకోవటం. కాబట్టి ఇప్పుడు మీకు మీరు పశ్చాత్తాపపడండి. మీకు మీరు మంచి రీతిలో ప్రతి సబ్జక్టుని పరిశీలించుకోండి. సర్వమర్యాదలని, బాబా యొక్క ఆజ్ఞలని మరియు శ్రేష్టమతాన్ని ఎంతవరకూ ధారణ చేసాను అని పరిశీలించుకోవాలి మరియు మధువనం అనే మహాయజ్ఞంలో అంతిమ ఆహుతి చేయండి. ఇప్పుడు బాబా ప్రేమని వ్యతిరేకంగా తీసుకోవద్దు. లేకపోతే మహాకాలుడి ముందు ఒక తప్పుకి వెయ్యిరెట్లు పశ్చాత్తాప పడవలసి వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (3-12-78)** మనం చేసే ప్రతిజ్ఞ మరియు చేసే పని రెండూ సమానంగా ఉండాలి. ప్రతిజ్ఞ మరియు ప్రత్యక్షత రెండింటిలో సమానత లేకపోతే సేవాధారికి బదులు అనేక ఆత్మలని వంచితం చేయటానికి నిమిత్తం అవుతారు అంటే పుణ్యాత్మలకి బదులు భారం కల్గిన ఆత్మలుగా అవుతారు. అందువలన ఈ పాపం మరియు పుణ్యం యొక్క గుహ్యగతిని తెలుసుకోండి. సంకల్పం ద్వారా కూడా పాపం వస్తుంది. సంకల్పంలో అయినా కానీ స్వయం యొక్క బలహీనత అంటే ఏదైనా వికారం ఉంటే అది కూడా పాపఖాతాలో జమ అవుతుంది. కానీ ఇతరాత్మలపట్ల సంకల్పంలో కూడా ఏవికారానికైనా వశీభూతం అయిన వృత్తి ఉంటే అది కూడా మహాపాపం. ఏ ఇతర ఆత్మ గురించి అయినా వ్యర్ధంగా మాట్లాడినా అది కూడా పాపఖాతాలో జమ అవుతుంది. అలాగే కర్మ అంటే సంబంధ సంపర్కాల ద్వారా కూడా ఎవరి గురించి అయినా శుభభావనకి బదులు ఇక ఏ భావన ఉన్నా అది కూడా పాపఖాతాలో జమ అవుతుంది. శుభభావన పుణ్యఖాతాను పెంచుతుంది. వ్యర్ధభావన, ఈర్ష్య, అసూయ యొక్క భావన పాప ఖాతాను పెంచుతుంది. అందువలన బాబాకి పిల్లలుగా అయ్యాము వారసత్వానికి అధికారిగా అయ్యాము పుణ్యాత్మలుగా అయ్యాము ఈ నిశ్చయం మరియు నషా మంచిదే కానీ నషా మరియు ఈర్ష్య రెండింటిని కలపకూడదు. బాబా వారిగా అయిన తర్వాత లెక్కలేనంత ప్రాప్తి కానీ పుణ్యంతో పాటూ పాపానికి కూడా **100** రెట్లు ఉంటుంది. అందువలన సోమరిగా అవ్వద్దు. బాబా మరియు వారసత్వాన్ని తెలుసుకున్నారు. బ్రహ్మకుమారీలుగా పిలవబడుతున్నారు. ఇప్పుడు పుణ్యమే పుణ్యం, పాపం సమాప్తి అయిపోయింది లేదా సంపూర్ణం అయిపోయాం అని ఆలోచించవద్దు. బ్రహ్మకుమారీ జీవితం యొక్క నియమాలను ధ్యాసలో ఉంచుకుని సదా మర్యాదలను ఎదురుగా ఉంచుకుని పుణ్యం మరియు పాపం రెండింటి జ్ఞానాన్ని బుద్ధిలో ఉంచుకోండి. పరిశీలించుకోండి. పుణ్యాత్మలుగా పిలవబడుతూ మనసా, వాచా, కర్మణా ఏ పాపం చేయలేదు కదా అని. బాబా దగ్గర ప్రతి ఒక్కరి ఖాతా స్పష్టంగా ఉంటుంది. స్వయం ముందు కూడా స్పష్టం చేసుకోండి. మిమ్మల్ని మీరు మోసం చేసుకోకండి. ఇది ఇలా అవుతూనే ఉంటుంది. ఇది అందరిలోనూ ఉంది అని, అందరిలో ఉన్నా కానీ మనం రక్షణగా ఉండాలి. అటువంటి శుభభావన ఉన్నప్పుడే విశ్వసేవాధారిగా కాగలరు. సంఘటిత రూపంలో ఏకీమతం మరియు ఏకీరస స్థితిని అనుభవం చేసుకోగలరు. సదా పుణ్యాత్మభవ అనే వరదానం తీసుకోండి. అజ్ఞానీ ఆత్మలు సూక్తి చెప్తారు కదా – చెడు వినకండి. చూడకండి, ఆలోచించకండి అని కానీ ఇప్పుడు బాబా చెప్తున్నారు వ్యర్ధం వినకండి, వినిపించకండి, వ్యర్ధం మాట్లాడకండి. వ్యర్ధాన్ని కూడా

శుభభావనతో వినండి. సర్వాత్మల మాటలని, భావాలని పరివర్తన చేసుకుని సదా భావం మరియు భావనని శ్రేష్ఠంగా ఉంచుకుంటే సదా పుణ్యాత్మలుగా అవుతారు. స్వయం పరివర్తన అవ్వండి కానీ ఇతరుల పరివర్తన గురించి ఆలోచించకండి. స్వ పరివర్తనయే ఇతరుల పరివర్తన, దీనిలో మొదట నేను అని ఆలోచించండి. ఇలా మరజీవగా అవ్వటంలోనే మజా, దీనినే మహాబలి అంటారు. భయపడకండి, సంతోషంతో చనిపోండి ఇలా చనిపోవటం అంటే జీవించటం ఇదే సత్యమైన జీవదానం.

**శివపరమాత్మ మహావాక్యం:- (12-4-84)** ఈరోజు శివబాబా ప్రతీ ఒక్క బ్రాహ్మణాత్మ ఎంతవరకు హంసగా అయ్యారు అని చూస్తున్నారు. మరియు పవిత్రత అంటే హోలీగా అయ్యే శక్తి అనగా సంకల్పం, మాట, కర్మ, సంబంధ సంపర్కాలలోకి తీసుకువచ్చారు. బ్రాహ్మణ జీవితానికి పునాది పవిత్రత. ఈ మహాన్ పవిత్రతా శక్తి ముందు ఏ అపవిత్ర సంకల్పం కూడా యుద్ధం చేయలేదు. కానీ ఎప్పుడైతే స్వయం సంకల్పం, మాట, కర్మల్లో ఓడిపోతారో అప్పుడు స్వయం బాబాతో సర్వసంబంధాలు జోడించటంలో ఓడిపోయినట్లే. బాబాని మర్చిపోతే ధర్మరాజురూపంలో లభిస్తారు. తండ్రి యొక్క సుఖాన్ని ఎప్పుడూ పొందలేరు. అందువలన దాచవద్దు, దాటేయవద్దు, ఇతరులను దోషిగా చేయవద్దు, ఎండమావుల ఆకర్షణలో మోసపోవద్దు. పవిత్రత అనే పునాదిలో బాబా ధర్మరాజు ద్వారా ఒకటికి 100 రెట్లు, కోట్ల రెట్లు శిక్ష ఇస్తారు. దీనిలో మోసం జరగదు. దయాహృదయులుగా ఉండరు. ఎందుకంటే ఎవరికో ప్రభావితం అయ్యి తండ్రి పరమాత్మ ప్రభావం నుండి తొలగిపోయి ఆత్మల ప్రభావంలోకి రావటం అంటే బాబాని గుర్తించలేదు, గ్రహించలేదు. అట్టివారి ముందు బాబా తండ్రిగా కాదు, ధర్మరాజు రూపంలో ఉంటారు. ఎక్కడ పాపం ఉంటుందో అక్కడ బాబా ఉండరు, సోమరిగా అవ్వవద్దు. చిన్నవిషయంగా భావించకండి. ఎవరికైనా ప్రభావితం అవటం అంటే కామన, ఇది మహాశత్రువు. ఇది రెండు రూపాలలో వస్తుంది. 1. ప్రభావితం చేస్తుంది. 2. లేకుంటే అలజడి చేస్తుంది. ఏరకమైన కామన ఉన్నా ఎండమావులు సమానంగా మోసం చేస్తుంది. స్వయంపై స్వయమే కఠినదృష్టి ఉంచుకోండి. వికర్మలపై విరాటరూపం ధరించండి. కేవలం బ్రహ్మచర్యమేకాదు. కామవికారానికి పిల్లలు ఇంకా ఉన్నారు. బ్రాహ్మణులుగా అయి బ్రాహ్మణాత్మలపై వ్యర్ధమైన లేక వికారీ దృష్టి వృత్తి వెళ్ళటం అంటే అది కులకళంక విషయం. అనటం అక్కయ్యగారు లేదా అన్నయ్యగారు అని కానీ చేసేది ఏమిటి? లౌకిక సోదరిపై కూడా ఏదైనా చెడు దృష్టి సంకల్పంలో వస్తే వారిని కుల కళంకితులు అంటారు. అయితే ఇక్కడ ఒకటి కాదు అనేక జన్మలకు కళంకం తీసుకువచ్చేవారు, రాజ్యభాగ్యాన్ని కాలదన్నుకోవటం అవుతుంది. ఇటువంటి కోటి రెట్లు వికర్మ ఎప్పుడు చేయగూడదు. అర్ధం చేసుకోండి. రక్షించుకోండి. ఈ పాపం యమదూతలా అంటిపెట్టుకుని ఉంటుంది. ఇప్పుడు అనుకుంటున్నారు చాలా మజాలో ఉన్నాం! ఎవరు చూశారు, ఎవరికి తెలుసు అని. కానీ పాపంపై పాపం పెరిగిపోయి ఈ పాపమే తినడానికి వస్తుంది. బాబాకి తెలుసు దాని ఫలితం ఎంత కఠినమో! సదా ఎదురుగా ఈ పాపాల యొక్క యమదూతలు ఉంటారు. అంత కఠిన అంతం ఉంటుంది. వర్తమానంలో పొరపాటున కూడా అటువంటి పాపం చేయకూడదు. బాబా కేవలం ఎదురుగా కూర్చున్న పిల్లలకు చెప్పటంలేదు. నలువైపుల ఉన్న పిల్లలని సమర్ధంగా తయారుచేస్తున్నారు. తెలివిగా జాగ్రత్తగా తయారు చేస్తున్నారు. ఇప్పటివరకూ ఈ విషయంలో చాలామంది బలహీనంగా ఉన్నారు అర్ధమైందా!

**శివపరమాత్మ మహావాక్యం:- (9-5-83)** లౌకిక పరివారంలో అయినా, అలౌకిక పరివారం అయినా, లౌకిక స్మృతిలో ఉండే ఆత్మలు అయినా అందరిపట్ల పరమపూజ్య ఆత్మలు లేదా పూజ్యులుగా తయారుచేయాలి అనే దృష్టితో చూడాలి. పూజ్య ఆత్మపట్ల అయినా కానీ ఒకవేళ ఏదైనా అపవిత్ర దృష్టి వస్తుంది అంటే స్మృతి యొక్క పునాది బలహీనంగా ఉన్నట్లు మరియు ఇది మహా మహా మహాపాపం. ఏ పూజ్య ఆత్మ పట్ల అయినా కానీ అపవిత్రత అంటే దైహిక దృష్టి వెళ్తుంది అంటే ఈ సేవాధారి చాలా మంచివారు, ఈ శిక్షకులు మంచివారు అని కానీ మంచి ఏమిటి? ఉన్నతస్మృతి, ఉన్నత దృష్టి ఉండటం ఇది కూడా బంగారు జింక యొక్క రూపం. ఇది సేవ కాదు, సహయోగం కాదు కానీ స్వయాన్ని మరియు సర్వులని వియోగిగా చెయ్యటానికి ఆధారం ఇది ధ్యాసలో ఉంచుకోండి. సేవాధారి ఆత్మ యొక్క ముఖ్యలక్షణం త్యాగం మరియు తపస్సు అనే దృష్టి ఉంచుకోండి.

ఎందుకంటే ఈ మహాపాపం ద్వారా ప్రాప్తి స్వరూప అనుభూతి వుండదు. సదా స్మృతి ఉండాలి. పూజ్యాత్మకు బదులు పాపాత్మగా అవ్వద్దు. ఈ ఒక్క వికారం ద్వారా మిగిలిన వికారాలు స్వతహాగానే ఉత్పన్నం అవుతాయి. ఈ విషయాన్ని తేలికగా భావించి సోమరిగా అవ్వద్దు. బయటికి శుభసంబంధం, సేవా సంబంధం అనే రాయల్ రూపం యొక్క పాపానికి దోషులు ఎవరైనా కానీ ఇతరులను దోషిగా చేసి స్వయం సోమరిగా అవ్వద్దు. స్వయం దోషిగా గుర్తించనంతవరకు ఈ మహాపాపం నుండి ముక్తి అవ్వలేరు. ఏరకమైన సంకల్పం, మాట, సంపర్కం అయినా ఆకర్షింపబడటం అంటే తగుల్పాటుకి గుర్తు. ఇంకేమీ చెయ్యటం లేదు. కేవలం మాట్లాడుతున్నారంతే, ఇది తగుల్పాటు యొక్క శాతం. ఇంకా మొండికెత్తితే దానిని స్పష్టీకరణ చెయ్యటానికి ప్రయత్నిస్తున్నారు. అంటే మీ పాపాన్ని మీరు స్పష్టం చేసుకున్నట్లు, విషయ స్పష్టీకరణ కాదు అది పాప రేఖను పెంచుకోవటం. విశ్వ పరివర్తనా కార్యంలో వున్నాం కాబట్టి స్వపరివర్తన చేసుకోవటం తెలివైన పని. ఏమి లేకపోతే ఏమి చేయకండి. అంటే స్వపరివర్తన చూసుకుని ఈ విషయం యొక్క నామరూపాలను సమాప్తిచేయండి. ఇది ఎందుకు? అది ఎందుకు? ఇది ఇలా అవుతూనే ఉంటుంది! అలా అనటం అంటే వాయుమండలం అనే అగ్నిలో నూనె వేసి అగ్నిని పెంచటం, విషయం పెంచటం. బిందువు పెట్టేయాలి. ఉందా, లేదా అనే చర్చలోకి వెళ్ళకండి. ఈ పాపం నుండి రక్షించుకోవటానికి ఇదే విధి. సంకల్పం, మాట, సంపర్కంలో పరివర్తన తీసుకురండి. అర్ధమైందా! బ్రాహ్మణ పరివారంలో ఈ సంస్కారం నామమాత్రంగా కూడా ఉండకూడదు. క్రోధం యొక్క మహాభూతం గురించి మరలా వినిపిస్తాను.

**శివపరమాత్మ మహావాక్యం:- (14-1-88)** కొంతమంది పిల్లలు బాబా ముందు తమ మనస్సు యొక్క పరిస్థితిని వినిపిస్తూ ఒకొక్క సమయంలో తమనితాము ఖాళీగా భావిస్తున్నారు. సంపన్నత లేదా సుఖం యొక్క అనుభూతి అవ్వటంలేదు అంటున్నారు. కొన్నిసార్లు ఆ సమయంలో ఏ వ్యతిరేక కర్మ లేక పొరపాటు జరగటంలేదు. కానీ నిర్లక్ష్యంలో సమయం అనుసరించి ఆజ్ఞ ప్రమాణంగా కర్మ చేయడంలేదు. మొదటి సమయం యొక్క అవాజ్ఞ ఏదొక సమయంలో మిమ్మల్ని ఆకర్షిస్తుంది. ఎందుకంటే ఏవైనా ఖాతాలు, ఈ జన్మ యొక్క లేక వెనుకటి జన్మల యొక్క ఖాతాలని సంలగ్నత అగ్ని స్వరూపం యొక్క స్మృతి లేకుండా భస్మం చేసుకోలేరు. సదా అగ్ని స్వరూపస్థితి అంటే శక్తిశాలి స్మృతి యొక్క స్థితి, బీజరూపిస్థితి, లైట్‌హౌస్, మైట్‌హౌస్ స్థితి సదా లేని కారణంగా కర్మలఖాతా భస్మం అవ్వటంలేదు. అప్పుడప్పుడు మనస్సు స్మృతిలో, సేవలో ఉంటుంది, అప్పుడప్పుడు ఉదాశీనత యొక్క అలవస్తుంది. 1. జ్ఞానం ద్వారా శాంతి యొక్క అనుభవం 2. సంతోషం, శాంతి లేకుండా శక్తి అనుభవం కాదు. అవాజ్ఞ అంటే 1. పాపకర్మ చేయటం లేదా ఏదైనా పెద్ద పొరపాటు చేయటం మరియు 2. చిన్న చిన్న అవాజ్ఞలు కూడా జరుగుతున్నాయి. అయితే బాబా యొక్క ఆజ్ఞ అమృతవేళ విధి పూర్వకంగా శక్తిశాలి స్మృతిలో ఉండండి. ప్రతి కర్మ కర్మయోగి అయ్యి చేయండి, నిమిత్త భావంతో చేయండి, నిర్మాణంగా అయ్యి చేయండి ఇవి ఆజ్ఞలు, ఇలా చాలా లిస్ట్ ఉంది. దృష్టి, వృత్తి అన్నింటి కొరకు ఆజ్ఞ ఉంది. ఈ అన్ని ఆజ్ఞలను విధిపూర్వకంగా పాలన చేయకపోతే అవాజ్ఞ అంటారు. ఈ ఖాతా జమ అయిపోతే అది తన వైపు ఆకర్షిస్తుంది. అందువలనే ఎంత ఉండాలో అంత ఉండటం లేదు. జ్ఞానసాగరులుగా ఉన్నప్పటికీ ఎంత ఉండాలో అంత ఉండటంలేదు. కారణం వెనకటి వర్తమానఖాతా యొక్క బరువు లైట్‌గా అవ్వనివ్వదు. అప్పుడప్పుడు డబల్‌లైట్ అవుతున్నారు. సదా అతీంద్రియ సుఖం లేదా శాంతి, సంపన్నత అనుభవం చేసుకోవటంలేదు. శివబాబా నుండి ఆశీర్వాదాల యొక్క ప్రాప్తి అనుభవం అవ్వదు. అందువలనే ఒకో సమయంలో శ్రమ అనిపిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-1-90)** మన కర్మలని పరిశీలించుకోవాలి మరియు ఇతరుల కర్మని పరిశీలించాలి. తప్పుని ఒప్పులా చెప్పకూడదు. అలా చెప్తే దానిని పరిశీలనాశక్తి యొక్క లోపం అంటారు. ఒకొక్కసారి సాధారణ కర్మ లేదా వ్యర్థ కర్మ చేస్తున్నారు అది తప్పో ఒప్పో స్వయానికే తెలియదు. అప్పుడు పరవశం అయిపోతారు. అటువంటి పరిస్థితిలో కూడా విజయం పొందాలంటే దానికి కూడా శ్రేష్ట విధి ఏమిటి? ఆ సమయంలో మీ బుద్ధి పరవశం అయిపోతుంది. ఒప్పును కూడా తప్పుగా భావిస్తారు, తప్పుని తప్పుగా భావించరు, ఒప్పు అంటారు, ఒప్పుగా చెప్తారు లేదా మొండిగా అంటారు. ఇదే వశీభూతం అయిపోయిన బుద్ధికి

గుర్తు. ఆ సమయంలో శివబాబా యొక్క ఒక శ్రేష్ఠ సలహాని స్మృతి ఉంచుకోండి – బాబా ఎవరినైతే నిమిత్తం చేసారో వారి ఆజ్ఞకు విలువనివ్వాలి. నిమిత్తం అయిన వారి ద్వారా ఏదైతే సలహా లేదా ఆజ్ఞ లభిస్తుందో దానికి విలువ ఇస్తే ఒకవేళ ఏదైనా చెడుపని జరిగినా మీ బాధ్యతేమీ ఉండదు. బ్రహ్మాబాబా గురించి చెప్తూ ఉండేవారు కదా – ఒకవేళ బాబా ద్వారా పొరపాటు జరిగినా కానీ ఆ పొరపాటు కూడా మీకు మంచిగా మారుతుంది అనేవారు అదేవిధంగా నిమిత్తంగా అయిన ఆత్మల గురించి ఎప్పుడూ వ్యర్థ సంకల్పాలు రాకూడదు. వారు ఇచ్చిన సలహా మీకు నచ్చకపోయినా కానీ దానికి మీ భాధ్యత ఏమీ ఉండదు. బాబా పాపాన్ని కూడా మార్చేస్తారు ఇది గుహ్య రహస్యం. కనుక నిమిత్తమైన శ్రేష్ఠ ఆత్మల యొక్క ఆజ్ఞకు విలువనిచ్చి కార్యంలో ఉపయోగించండి. దీనిలో మీకు లాభం ఉంటుంది నష్టం కూడా లాభంలోకి మారిపోతుంది. ఇది బాబా యొక్క గ్యారంటీ. అర్థమైందా! అందుకే చెప్పాను కర్మల లీల చాలా విచిత్రమైనది అని, బాబాయే బాధ్యుడు. ఎవరిని నిమిత్తం చేసారో వారికి కూడా భాధ్యుడు బాబాయే, మీ పాపాన్ని కూడా మార్చే బాధ్యత బాబాది.

**శివపరమాత్మ మహావాక్యం:- (3-4-91)** ఎప్పుడూ కూడా నాది అనేది ఉంచుకోకండి. బాబాకి చెప్పారు, పాపం పోయింది. బాబాకి చెప్పకపోతే పాపం తయారవుతుంది. పాపానికి వశమై చేస్తారు తర్వాత బుద్ధి పనిచేయదు. ఎంత ఇది సత్యం అని చెప్పినా అర్థం చేసుకోరు ఇది జరగాలి ఇది చేయాలి అంటారు. బాబాకి కూడా దయ వస్తుంది. ఎందుకంటే ఆ సమయంలో పాపానికి వశం అవుతున్నారు. బాబాని మర్చిపోతే పాపం వస్తుంది మరియు పాపానికి వశం అయిన కారణంగా స్వయం కూడా మేము ఏమి చేస్తున్నాం అనేది అర్థం చేసుకోవటంలేదు పరవశం అవుతున్నారు. సదా జ్ఞానం యొక్క సంతోషంలో ఉండండి పాపంలోకి రాకండి. మధ్యమధ్యలో అల వస్తుంది. కొత్తవారైన మీరు ఈ విషయాలలో రక్షించబడాలి. నేను నాది లోకి వెళ్లకూడదు. పాతవారికి ఈ నేను – నాది అనే మాయ చాలా వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (15-4-92)** ఒకవేళ ఏవైనా అసత్య మాటలు విన్నా, మాట్లాడినా అసత్య వాయుమండలాన్ని వ్యాపింపచేయకండి. కొందరు అంటున్నారు – అది పాపకర్మ కదా ఆ పాపకర్మను చూడలేకపోతున్నాం అంటారు కానీ స్వయం వాయుమండలంలో అసత్యవిషయాలను వ్యాపింపచేయటం ఇది ఏమిటి? దానిని ఏమంటారు? అసత్యం చూసారు లేదా విన్నారు అయినప్పటికీ అందరూ పరివారమే కదా లౌకికంలో కూడా ఆవిధమైన విషయాలు విన్నా, చూసినా ఏమి చేస్తారు? వ్యాపింపచేస్తారా? పేపర్‌లో వేస్తారా? చెవులతో విన్నారు మరియు మనస్సులో దాచుకుంటారు. ఈ వ్యర్థవిషయాలని వ్యాపింపచేయటం, ఇది పాపం యొక్క అంశం. ఈ చిన్న చిన్న పాపాలు ఏవైతే ఉన్నాయో అవి ఎగిరేకళ యొక్క అనుభవాన్ని సమాప్తి చేసేస్తాయి ఎందుకంటే అన్నింటికంటే బాగా బరువైనది పాపం. మరి పాపం యొక్క అంశం ఉంటే ఎలా ఎగురుతారు? బరువు ఉన్నవారు ఎగురగలరా? ఈరోజుల్లో చాలా సూక్ష్మ భాషలో ఈ విషయాలను వ్యాపింప చేసుకుంటున్నారు. కొత్త సమాచారాన్ని తీసుకువచ్చాను, మీరు చాలా తెలివితక్కువవారు, మీకు ఏమీ తెలియదు, మాకు చూడండి ఎన్ని విషయాలు తెలుసో అంటారు. ఇలా అందరి సమాచారాలు వినేవారికి పాపం తయారవుతుంది మరియు చెప్పిన వారికి ఇంకా ఎక్కువ పాపం తయారవుతుంది. కనుక ఈ తపస్యా సంవత్సరంలో ఈ సూక్ష్మ పాపాల యొక్క భారాన్ని సమాప్తి చేసుకోండి అప్పుడే సమానంగా కాగలరు. మేము ఏ పొరపాటు చేయలేదు కదా అనుకుంటున్నారు కానీ ఇటువంటి సూక్ష్మ పాపాలు చాలా చేస్తున్నారు. నేను కేవలం అలా చెప్పానంతే నాకేమీ అటువంటి భావం లేదు అని అంటారు. కానీ ఫలితం ఏమి వచ్చింది ఇలా అసత్య విషయాలను వ్యాపింపచేయటం అంటే పాపభారానికి అధికారిగా అవ్వటం. ప్రస్తుతం ఇది ఒక పద్ధతి అయిపోయింది – పరస్పరం కలుసుకున్నపుడు కొత్త కొత్త సమాచారాలు వినిపించుకుంటారు, ఎవరికీ చెప్పకండి, మీకే చెప్తున్నాం అంటారు కానీ బాబా అయితే విన్నారు. రిజిష్టర్‌లో మచ్చ పడుతుందా లేదా? అందువలన ఈ విషయంపై ధ్యాస పెట్టండి. బాప్‌దాదాకు తెలియదు అనుకోకండి. దాదీలు ఎక్కడో ఉన్నారు వారికి ఏమి తెలుసు అనుకుంటారు. దాదీలకి తెలియదు కానీ రిజిష్టర్‌లో స్వతహాగానే నోట్ అయిపోతుంది. ఈరోజులలో కంప్యూటర్‌లో మొత్తం రికార్డ్ నిండిపోతుంది అలాగే మీ రిజిష్టర్‌లో ఈ రికార్డ్ అంతా స్వతహాగా నిండదా ఏమిటి? దాదీలు చూడటం లేదు. కాని రిజిష్టర్ చూస్తుంది.

కనుక పరివర్తన అవ్వండి. బాప్‌దాదా, తపస్సు శక్తిశాలిగా లేకపోవటానికి కారణం ఏమిటి? అని చూసారు. సదా విజయీ అవ్వటంలో విఘ్నరూపం ఏమిటి? ఈ విఘ్నాలను స్వయంలో సమాప్తి చేసుకోండి. ఇతరులు మారితే నేను మారతాను. వీరిని మారిస్తే మేము మారుతాము ఈ బాష యదార్ధమా? పెద్దవారి ముందు విషయాలు ఉంచటం అనేది అందరి హక్కు కానీ సత్యత మరియు సభ్యతాపూర్వకంగా ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (31-3-90)** చాలామంది ఆత్మలకి జ్ఞాని లేదా అజ్ఞాని ఆత్మలైనా కానీ ఏదొక కారణంగా వర్తమాన సమయంలో జాలి, దయ అవసరం ఉంది. అందువలన దయాసాగరుడైన బాబాని జ్ఞాపకం చేస్తున్నారు. నాలుగువైపులా అవసరాన్ని బట్టి దయాదృష్టితో పిలుస్తున్నారు. ఎందుకంటే భిన్న భిన్న రకాల సమస్యల కారణంగా తమ మనసు, బుద్ధి యొక్క సంతులత లేని కారణంగా దయ కోసం బాబాని లేదా వారికి ఇష్టమైన వారిని దుఃఖంతో, అలజడితో పిలుస్తున్నారు. అజ్ఞానీ ఆత్మలు బాబాని తెలుసుకోలేని కారణంగా ధర్మపితలని లేదా గురువులను లేదా వారి ఇష్టదేవతలను దయాసాగరులుగా భావించి పిలుస్తున్నారు కానీ మీకు తెలుసు ఈ సమయంలో పరమాత్మ బాబా ఒక్కరు తప్ప ఇంకెవ్వరి ద్వారా దయ లభించదు అని. కానీ బాబా వారి కోరిక పూర్తిచేయటానికి లేదా వారి భావనకి ఫలం ఇవ్వటానికి ఏ ఇష్టదేవతని లేక మహాన్ ఆత్మని నిమిత్తం చేసుకున్నా కానీ ఇచ్చే దాత ఒక్కరే. అందువలన వర్తమాన సమయ ప్రమాణంగా దయాసాగరుడైన బాబా తన పిల్లలతో చెప్తున్నారు - బాబాకి సహయోగి భుజాలు బ్రాహ్మణ పిల్లలే అని. వారికి ఏది అవసరమో అది ఇవ్వటం ద్వారా వారు ప్రసన్నం అవుతారు. అంటే మాష్టర్ దయాసాగరులుగా అయ్యారా? వారు కూడా సోదరులే కదా! స్వంతవారైనా, సవతివారైనా మీ పరివారమే కదా! మీ పరివారంలోని అజ్ఞాని, అలజడిగా ఉన్న ఆత్మలపై దయాహృదయులు అవ్వండి. హృదయంలో దయ రావాలి. విశ్వంలో ఉన్న అజ్ఞానీ ఆత్మలపట్ల కూడా దయ రావాలి. మరియు బ్రాహ్మణ పరివారం యొక్క పురుషార్థంలో తీవ్రగతి కోసం, స్వఉన్నతి కోసం దయాహృదయం అవసరం. స్వఉన్నతి కోసం ఎప్పుడైతే స్వయంపై స్వయం స్వ ఉన్నతికి దయా హృదయులుగా అవుతారో ఆ ఆత్మకి సదా బేహద్ వైరాగ్యవృత్తి స్వతహాగానే వస్తుంది. స్వయం పట్ల దయ ఉండాలి. నేను ఎంత ఉన్నతోన్నతమైన బాబా యొక్క పిల్లవాడిని, నేను ఎంత ఉన్నత లక్ష్యధారిని అని. దాని ప్రమాణంగా బాబా సమానంగా స్వతహా శ్రేష్ఠ స్వభావ సంస్కారంలో ఏదైనా లోపం ఉంటే మీ పై మీరు ఉంచుకునే దయలో ద్వారా బలహీనతలపై వైరాగ్యం వస్తుంది. బాప్‌దాదా ఈరోజు ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. పిల్లలు అందరూ జ్ఞానంలో చాలా తెలివైనవారిగా ఉన్నారు, బిందురూపంగా అయ్యారు కానీ ప్రతి బలహీనత కూడా తెలుసు, ఇలా అవ్వకూడదు. ఇలా చేయకూడదు అని తెలుసుకుంటూ కూడా ఆ విషయం యొక్క స్వరూపంగా అవ్వటం మరియు ఏదైనా వ్యర్ధం విన్నా, చూసినా మీలో మీరు దానికి బిందువు పెట్టడం రావటంలేదు. పాయింట్స్ అయితే ఉన్నాయి కానీ వాటి స్వరూపంగా అవ్వాలంటే ఏమి అవసరం ఉంటుంది? " మీపై దయ మరియు ఇతరులపై దయ". భక్తిలో కూడా సత్యమైన భక్తులు ఉంటారు కదా! మీరు భక్తిలో కూడా సత్యమైనవారిగా అయ్యారు కదా! ఆత్మలో సంస్కారం నిండిపోయింది కదా! సత్యమైన భక్తులు సదా దయాహృదయులుగా ఉంటారు. అందువలన వారు పాపకర్మకి జడుస్తారు. బాబాతో భయపడరు, పాపంతో భయపడతారు. అందువలన వారు పాపకర్మ నుండి రక్షణగా ఉంటారు. జ్ఞానమార్గంలో కూడా ఎవరైతే యదార్ధ దయాహృదయులుగా ఉంటారో వారిలో మూడు విషయాలను వదిలేసే శక్తి ఉంటుంది. ఎవరిలో దయ ఉండదో వారు తెలుసుకుని కూడా ఆ మూడు విషయాలకీ పరవశం అయిపోతారు. ఆ మూడు విషయాలు 1. నిర్లక్ష్యం 2. ఈర్ష్య 3. అసూయ. ఏదొక బలహీనత లేదా లోపం కారణంగా 90% ఆత్మలలో ఈ మూడు విషయాలు ఉంటున్నాయి. మరియు ఎవరైతే దయాహృదయులుగా ఉంటారో వారు బాబాతో పాటు ఉన్న ధర్మరాజు యొక్క శిక్షల నుండి కూడా దాటాలనే శుభకోరిక పెట్టుకుంటారు. బ్రాహ్మణులు కూడా బాబాతో ప్రేమ ఉన్న కారణంగా ధర్మరాజును దాటాలి అనే భయం నుండి నిర్లక్ష్యం అయిపోతున్నారు. కానీ బాబా ప్రేమ దానిని తొలగించేస్తుంది. మీ దయాహృదయం నిర్లక్ష్యాన్ని తొలగించేస్తుంది. మనం ఎప్పుడైతే మనపట్ల దయాభావన ఉంచుకుంటామో అంటే ఎటువంటి వృత్తి, స్మృతి ఉంటుందో అటువంటి సర్వబ్రాహ్మణుల సృష్టి పట్ల స్వతహాగానే దయాహృదయులుగా

అవుతాం. ఇదే యదార్ధ జ్ఞానయుక్తమైన దయ. జ్ఞానయుక్తం కానీ దయ ఒక్కొక్కసారి నష్టం చేస్తుంది. కానీ జ్ఞానయుక్తమైన దయ ఎప్పుడూ ఏ ఆత్మ పట్ల ఈర్ష్యని, అసూయని మనసులో ఉత్పన్నం చేయదు. జ్ఞానయుక్తమైన దయతో పాటు స్వయంలో ఆత్మీయత కూడా అవసరం. దయ ఒక్కటే ఉండకూడదు. దయ, ఆత్మీయత రెండూ సమానంగా ఉండాలి. ఒకవేళ జ్ఞానయుక్తమైన దయ లేకుండా సాధారణ దయ ఉంటే ఆ ఆత్మ పట్ల తగుల్పాటు రూపంలో కానీ, బలహీనత రూపంలో కానీ ప్రభావితం అయిపోతారు. ప్రభావితం కూడా అవ్వకూడదు. అసూయ ఉంచుకోకూడదు. ఎందుకంటే మీరు తనువు, మనసు, బుద్ధి సహితంగా బాబాపై ప్రభావితం అయిపోయారు. ఎప్పుడైతే మనసు, బుద్ధి ఒకవైపే అంటే ఉన్నతోన్నతుడు వైపు ఉంటే ఇకవేరే వారివైపు ఎలా ప్రభావితం అవుతుంది? ఒకవేళ ఇతరులకి ప్రభావితం అయిపోతే వారిని ఏమంటారు? ఇచ్చేసిన వస్తువుని మరలా ఉపయోగిస్తే ఫలితం ఏమిటి? మనసు, బుద్ధిని ఇచ్చేశారు మరలా మీది అనేది ఎక్కడ ఉంది ప్రభావితం అవ్వడానికి? బాబాకి పూర్తిగా ఇచ్చేస్తారా! లేక సగమే ఇచ్చారా? ఎవరు పూర్తిగా ఇచ్చారో వారు చేతులెత్తండి. బ్రాహ్మణ జీవితం యొక్క పునాది మహామంత్రం మన్మనాభవ. మన్మనాభవ అయ్యారా జ్ఞానసహితంగా దయాహృదయంగా అయిన ఆత్మ ఎప్పుడూ కూడా ఎవరికి కూడా ఎవరితో గాని, ఏ గుణాలతో గాని, సేవతో గాని, సహయోగం ఇచ్చిన ఆత్మపట్ల గాని ప్రభావితం అవ్వదు. ఎందుకంటే 'బేహద్ వైరాగి అయిన కారణంగా ఒక బాబా స్నేహం, సహయోగం, తోడు తప్ప ఇంకేమీ కనిపించదు. బుద్ధిలో కూడా రావు. నీతోనే లేస్తాను, నీతోనే పడుకుంటాను, నీతోనే తింటాను, నీతోనే సేవ చేస్తాను, నీతోనే కర్మయోగిగా అవుతాను అనే స్మృతి సదా ఉంటుంది. ఏ శ్రేష్ట ఆత్మ ద్వారా సహయోగం లభించినా కానీ వారికి కూడా దాత ఎవరు? అంటే ఒకే బాబా వైపుకి బుద్ధి వెళ్తుంది కదా! సహయోగం తీసుకోండి. కానీ దాత ఎవరు? అనేది మర్చిపోకండి. ఒకే బాబా యొక్క శ్రీమతంలో ఉండాలి. నిమిత్త ఆత్మలు లేక శ్రేష్ట ఆత్మలు ఎప్పుడు ఇలా అనరు - నా మతంపై నడవండి అని. నా మతమే శ్రీమతం అని అనరు కదా! శ్రీమతాన్ని స్మృతిలో ఉంచుకోవాలి. దానినే యదార్ధ సహయోగం ఇవ్వడం మరియు తీసుకోవటం అంటారు. దాదీ, దాదీ శ్రీమతం అనరు కదా! కేవలం నిమిత్తమయ్యి శ్రీమతం యొక్క స్మృతి ఇప్పిస్తారు. అందువలన ఏ ఆత్మకీ ప్రభావితం అవ్వకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-11-2003) మాతలలో, కుమారులలో, కుమారీలలో, అదర్ కుమారీ కుమారులలో ఎవ్వరిలోను అపవిత్రత ఉండకూడదు. బ్రాహ్మణులు అంటేనే పవిత్ర ఆత్మలు, ఒకవేళ ఏదైనా అపవిత్ర కార్యం జరిగితే చాలా పాపం. ఈ పాపం యొక్క శిక్ష కూడా చాలా కఠినంగా ఉంటుంది. ఇది ఇలా నడుస్తూనే ఉంటుంది అని అనుకోకండి. కొద్దిగా అయితే ఉంటుంది పర్వాలేదు అని అనుకోకండి. ఇది మొదటి సబ్జక్టు మరియు నవీనత కూడా పవిత్రతయే. బ్రహ్మాబాబా కూడా పవిత్రతా విషయం గురించే నిందలు పడ్డారు. అయిపోయింది పర్వాలేదు అనుకోకండి. ఇలా వదిలేది లేదు, దీనిలో సోమరిగా కాకండి. ఏ బ్రాహ్మణాత్మ అయినా అనగా సమర్పణ అయినవారైనా, సేవాదారులైనా, కుటుంబంలో ఉండేవారైనా, ఈవిషయంలో తేడా వస్తే ధర్మరాజు కూడా వదిలేది లేదు. బ్రహ్మాబాబా కూడా ధర్మరాజుకు తోడు వస్తారు. కుమారీలు ఎక్కడ ఉంటున్నా, మధువనంలో ఉంటున్నా, సెంటర్‌లో

ఉంటున్నా కానీ సంకల్పమాత్రపు గాయం అయినా కానీ చాలా పెద్దది. మనస్సుని పవిత్రంగా ఉంచుకోండి, తనువుని పవిత్రంగా ఉంచుకోండి - అని పాట పాడతారు కదా! పాట ఉంది కదా - మనస్సు పవిత్రంగా ఉంటే జీవితం కూడా పవిత్రంగా ఉంటుంది కనుక మనస్సులోనైనా తేలికగా అవ్వకండి. కొంచెమే కదా జరిగింది, ఏముందిలే అని అనుకోకండి. కొంచెం అయినా కానీ ఎక్కువే. బాప్‌దాదా అఫీషియల్‌గా, సూక్ష్మంగా సైగ చేస్తున్నారు - ఈ విషయంలో తేడా ఉంటే రక్షించుకోలేరు. ఈ విషయం యొక్క లెక్కాచారాన్ని బాబా మంచిగా తీస్తారు. అందువలన ఎవరైనా కానీ చాలా జాగ్రత్తగా ఉండండి, ధ్యాసతో ఉండండి. అందరూ ధ్యాసతో విన్నారా? రెండు చెవులతో వినండి. వృత్తిలో కూడా టచ్ అవ్వకూడదు, దృష్టిలో కూడా టచ్ అవ్వకూడదు. సంకల్పంలోనే రాకపోతే, ఇక వృత్తి, దృష్టిలోకి ఎలా వస్తుంది? ఎందుకంటే సమయం యొక్క సంపన్నత సమీపంగా వస్తుంది కనుక పూర్తిగా పవిత్రంగా కావాలి. ఆ లెక్కతో చూస్తే ఇలాంటి విషయాలు తెల్లకాగితంపై నల్లని మచ్చవంటివి.

**శివపరమాత్మ మహావాక్యం:- (27-6-75)** సదా శ్రేష్ఠ సంకల్పాలు మనస్సులో నడుస్తున్నంత సేపు శ్రేష్ఠజీవితం సదాకాలికంగా తయారైపోతూ వుంటుంది మరియు ధర్మరాజు శిక్షల నుండి రక్షించుకోగలరు. స్వర్గంలో కూడా విశ్వమహారాజు యొక్క శ్రేష్ఠ పదవిని పొందుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (3-5-77)** తండ్రి రూపంలో శివబాబా దయా హృదయులై రెండు,మూడుసార్లు క్షమిస్తారు. రెండవవైపు ఉన్నత న్యాయాధికారి రూపంలో కళ్యాణకారి కాబట్టి పిల్లల కల్యాణం కొరకు ఈశ్వరీయ నియమాలు కూడా చెప్తారు. అన్నిటికంటే ఉన్నతోన్నత అనాది సంగమయుగి నియమం ఏమిటంటే ఒకటికి లక్షరెట్లు ప్రాప్తి అలాగే పశ్చాత్తాపం కూడా. ఈ నియమం అలాగే నడుస్తూంటుంది. బాబా స్థూలంగా క్షమించానని చెప్పటం, చెయ్యటం ఉండదు. ఈ కర్మకి ఈ ఫలితం, ఈ శిక్ష అని చెప్పరు స్వతహాగానే ఈశ్వరీయ యంత్రం నడుస్తూనే ఉంటుంది ఈ యంత్రం గురించి పిల్లలెవ్వరూ తెలుసుకోలేరు. కనుక కర్మలగతి చాలా గుహ్యం. కొంతమంది బాబా తోడును, సహయోగాన్ని తీసుకునే ధైర్యం తమలో లేక మార్గంలో నడిచే తమ తోటివారిని పండాగా తయారు చేసుకుంటున్నారు అంటే వారి ద్వారానే తోడు, సహాయం అనుభవం చేసుకుంటున్నారు. వ్యర్ధ సంకల్పాల అలజడి కారణంగా బాబా ప్రేమను అనుభవం చేసుకోలేకపోతున్నారు. కానీ కోట్లలో కొద్దిమంది తుఫానులను కూడా కానుకగా మరియు స్వభావ సంస్కారాల అలజడిని కూడా ముందుకి వెళ్లడానికి ఆధారంగా భావించి బాబాను తోడుచేసుకుని సాక్షిగా పాత్ర అభినయిస్తున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (7-2-80)** ఇప్పటి వరకు పాతఖాతాను సమాప్తి చేసుకోకుండా పెంచుకుంటూ ఉంటే ధర్మరాజపురిలో శిక్షలు అనుభవించవలసి వస్తుంది. ఎంత ఖాతా పెరుగుతుంటుందో అంతగా అరవవలసి ఉంటుంది. ఆ అరవటం చాలా బాధాకరమైనది, ఆ ఒక్కొక్క సెకండు ఒక్కొక్క సంవత్సరంలా అనుభవం అవుతుంది. బాబా పిల్లలకి ఖజానాలు ఇచ్చారు స్వకళ్యాణం మరియు విశ్వకళ్యాణం కోసం కానీ వాటిని వ్యర్ధంగా ఉపయోగించి, శ్రీమతంలో మన్మతం కలిపితే ఒకటికి 100 రెట్లు శిక్షపడుతుంది. కొందరికి మొదట చిన్న మచ్చ వుంటుంది. దానిని దాచి దాచి పెద్దదిగా చేసుకుంటారు. లోతైన మచ్చగా అయి మనసుని ముక్కముక్కలుగా చేసి ఏడుపు వరకు తీసుకువస్తుంది. ఇది నేనే చేశానా! అని మనస్సుని ముక్కలుగా చేసుకుని ఏడుస్తారు. ఆ దృశ్యం ఒక్క సెకండయినా గాని చూస్తే వినాశనకాలం కంటే భయంకరంగా బాధాకరంగా ఉంటుంది. అందువలన సత్యంగా, స్వచ్ఛంగా అవ్వండి. ప్రతీరోజూ మీ స్థూల, సూక్ష్మ కర్మేంద్రియాల కచేరీ పెట్టుకోండి. పరిశీలించుకోవటం ద్వారా పరివర్తన అవ్వండి. బాబా దయతో చెప్తున్నారు. ముస్ముందు బాబా కాలుడికి కాలుడుగా మారిపోతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (9-1-83)** ఒక్క విషయం అర్ధం చేసుకోండి - బ్రాహ్మణాత్మల ద్వారానే బ్రాహ్మణాత్మలకు శిక్షల ఖాతా ఇక్కడే పూర్తవుతుంది. ధర్మరాజపురి నుంచి రక్షించుకొనేటందుకు అక్కడక్కడ బ్రాహ్మణులే నిమిత్తం అవుతారు. అందువలన బ్రాహ్మణ పరివారంలో ఇలా జరుగుతోంది ఏమిటి! అని భయపడకండి. బ్రాహ్మణుల కర్మలఖాతా బ్రాహ్మణుల ద్వారానే పూర్తవుతుంది. దీని ద్వారా శిక్షలు తగ్గి కర్మభోగం పూర్తవుతోంది అనే సంతోషంలో నాట్యం చెయ్యండి. అర్ధమైందా! ఒకవేళ ఇప్పటివరకు కూడా సదా ప్రీతిబుద్ధి అవ్వలేదు అంటే ఎక్కడో అక్కడ సూక్ష్మరూపంలో లేక స్థూలరూపంలో ఎవరితో అయినా లేక ఎక్కడైనా ప్రీతి జోడించి ఉంటే కనుక వర్తమాన సమయంలో కోర్సు సమాప్తి అయ్యి రివైజ్ కోర్సు నడుస్తుంది అంటే పరీక్ష సమయం ఎంత దగ్గరగా ఉందో దీని ద్వారా అర్ధం చేసుకోండి. ఈరోజులలో కౌరవ గవర్నమెంట్ మధ్యమధ్యలో పేపర్ ఇచ్చి మార్కులు అంతిమ పేపర్‌లో జమ చేస్తుంది. అలాగే వర్తమాన సమయంలో ఏ కర్మ చేస్తున్నా అది ప్రత్యక్ష పేపర్. ఈ సమయంలో పేపర్ ఫలితం అంతిమ పేపర్‌లో జమ అవుతుంది. వికర్మలు చేసేవారు

సూక్ష్మరూపంలో శిక్షలు అనుభవం చేసుకుంటారు. ఇది కూడా కొద్ది సమయంలో అనుభవం అవుతుంది. ఎలాగయితే ప్రీతిబుద్ధి ఆత్మలు నడుస్తూ తిరుగుతూ బాబా, బాబా చరిత్ర మరియు బాబా కలయికను అనుభవం చేసుకుంటున్నారో అలాగే విపరీత బుద్ధి ఆత్మలు విముఖంగా అయిన కారణంగా సూక్ష్మశిక్షలు అనుభవం చేసుకుంటారు. అందువలన శివబాబా ముందే వినిపిస్తున్నారు. ఆ శిక్షల అనుభవం చాలా కఠినమైనది. ఈ సమయంలో ఈ ఆత్మ శిక్ష అనుభవిస్తుంది అని వారి ముఖం ద్వారా అందరు అనుభవం చేసుకుంటారు. ఎంతగా తమని తాము దాచుకోవడానికి ప్రయత్నం చేసినా కానీ దాగరు. ఆ ఒక సెకను శిక్ష అనేక జన్మల దుఃఖాన్ని అనుభవం చేయిస్తుంది. ఎలాగైతే బాబాకి సన్ముఖంగా రావటం ద్వారా బాబాతో ఒక్క సెకను యొక్క కలయిక ద్వారా ఆత్మ అనేక జన్మల దాహం తీర్చుకుంటుందో అలాగే విముఖం అయిన వారికి కూడా అనుభవం అవుతుంది. శిక్షల నుండి విడిపించుకుని తిరిగి తమ స్థితికి రావటానికి చాలా శ్రమ అనిపిస్తుంది. అందువలన ముందుగానే హెచ్చరిస్తున్నాను ఇప్పుడు పరీక్షా సమయం నడుస్తుంది అని, ఆ తర్వాత ఈ కర్మకి ఇంత గుహ్యగతి ఉంది అని నాకేమి తెలుసు? అని నిందించవద్దు. ఈ సూక్ష్మ శిక్షల నుండి రక్షించుకోవడానికి మీకు మీరే సదా జాగ్రత్తగా ఉండండి. ఇప్పుడు పొరపాట్లు చేయకండి. ఒకవేళ పొరపాటు చేస్తే **100** రెట్లు శిక్ష ఉంటుంది. మంచి చేస్తే **100** రెట్లు లాభం ఉంటుంది. ఆ మాట ఇప్పుడు ప్రత్యక్షంగా అనుభవం అవుతుంది. అందువలన సదా బాబాకి సన్ముఖంగా, ప్రీతిబుద్ధిగా ఉండండి. ఒకవేళ ఒక్క అడుగులోనైనా ధ్యాస తక్కువ అయితే ఫలితం ఏమి వస్తుంది? ఉన్నతికి బదులు క్రిందకి వచ్చేస్తారు. వర్తమాన సమయంలో ఇంత ధ్యాస ఉందా లేక సోమరితనంగా ఉన్నారా? ఆదిలో సమయం వేరు, అది గడిచిపోయింది. గడిచిన సమయంలో ఆ సమయం అనుసరించి బాబా దయాహృదయుడై ఏదొక యుక్తి ఇస్తూ వచ్చారు. సమయప్రమాణంగా ఆ సమయం సమాప్తి అయిపోయింది. ఇప్పుడు దయాహృదయునిగా లేరు. ఇప్పటి వరకు దయాహృదయునిగా ఉంటే ఆత్మలు తమపై తాము దయాహృదయులు అవ్వరు అందువలన బాబా దయాహృదయుడు ఏది జరిగినా దయ చూపిస్తారు అని భావించవద్దు. ఇప్పుడు ఒక పొరపాటుకి అనేక రెట్లు శిక్ష యొక్క కర్మలఖాతా పూర్తి చేసుకోవాలి. కనుక ఇప్పుడు కొంచెం కూడా పొరపాటు చేసే సమయం కాదు. అడుగడుగులో పూర్తిగా జాగ్రత్తగా ఉంటూ కోట్ల సంపాదన చేసుకుంటూ కోట్లాధిపతి అవ్వండి. పదమాపద భాగ్యశాలి అనే పేరు ఉంది కదా! ఎటువంటి పేరుయో అటువంటి కర్మ ఉండాలి. ప్రతి అడుగులో కోట్ల సంపాదన చేసుకుంటూ కోట్లాధిపతి అయ్యానా అని చూసుకోండి. కోటానుకోట్ల సంపాదన లేకపోతే పదమాపద భాగ్యశాలి అని ఎలా అంటారు? ఒక్క అడుగు కూడా కోటానుకోట్ల సంపాదన లేకుండా ఉండకూడదు. ఈవిధంగా పరిశీలించుకుంటున్నారా లేక కొన్ని అడుగులు వ్యర్థం అయిపోయిన తర్వాత తెలివి వస్తుందా? కనుక ముందు నుండే జాగ్రత్తగా ఉండండి. అంతిమ స్వరూపం – శక్తి స్వరూపం. శక్తి స్వరూపంలో దయా స్వరూపం ఉండదు. శక్తి స్వరూపం సదా సంహారిరూపంగా కనిపిస్తుంది. ఇప్పుడు సంహరించే సమయం సమీపంగా వస్తుంది. సంహరించే సమయంలో దయాహృదయులు కాకూడదు. సంహరించే సమయంలో సంహారి రూపాన్ని ధరించాలి. అందువలన దయాహృదయ పాత్ర కూడా సమాప్తి అయిపోయింది. తండ్రి సంబంధం ద్వారా పిల్లల సోమరితనం లేక అల్లరి అన్నీ చూస్తూ ముందుకి తీసుకువెళ్ళారు కానీ ఇప్పుడు సద్గురువు రూపంలో ఏదొక రూపంగా పావనంగా చేసి ఇంటికి తీసుకువెళ్తారు. ఎలాగైతే తండ్రి పిల్లల అల్లరి లేక సోమరితనం చూసి కూడా ప్రేమతో నడపిస్తాడు అది సద్గురువు రూపం కాదు. సద్గురువు రూపంలో ఎలాగైతే సద్గురువో అలాగే సత్య సంకల్పం, సత్య మాట, సత్య కర్మ తయారు చేసేవాడు. జ్ఞానం ద్వారా అయినా, పురుషార్థం ద్వారా అయినా, శిక్షల ద్వారా అయినా తయారుచేస్తాడు. సద్గురువు సోమరితనం, అల్లరి చూడడు. అందువలన ఇప్పుడు సమయం మరియు తండ్రి రూపాన్ని తెలుసుకోండి. బాబా యొక్క ఈ అంతిమ స్వరూపాన్ని తెలుసుకుంటూ కూడా చిన్నతనం యొక్క సోమరితనంలోకి వచ్చి మిమ్మల్ని మీరు మోసం చేసుకోకండి. అందువలన చాలా జాగ్రత్తగా ఉండాలి. ఒకవేళ ఇప్పుడిప్పుడే ఆసురీ సంస్కారాలని భస్మం చేసుకొనే ధైర్యం పెట్టుకొని సంహారిరూపి అయితే శుభాకాంక్షలు. ఇప్పుడు ఇది కూడా ధ్యాస పెట్టుకోవాలి. సూక్ష్మ శిక్షలతో పాటు స్థూల

శిక్షలు కూడా ఉంటాయి. సూక్ష్మ శిక్షలు సూక్ష్మంలో లభిస్తాయి మరియు రోజురోజుకి ఎక్కువ లభిస్తాయి కానీ ఈశ్వరీయ మర్యాదల ప్రమాణంగా ఒకవేళ ఏదైనా అమర్యాద కర్తవ్యం చేస్తే, మర్యాదలని ఉల్లంఘిస్తే అటువంటి అమర్యాదతో నడిచేవారికి స్థూల శిక్షలు కూడా ఉంటాయి. అప్పుడు ఏమౌతుంది? మీ దైవీ పరివారం యొక్క స్నేహం, సంబంధం మరియు వర్తమాన సమయం యొక్క సంపత్తి ఖజానా నుంచి పంచితం అవుతారు. అందువలన ఇప్పుడు చాలా ఆలోచించి అర్థం చేసుకుని నడవాలి. ఇటువంటి నియమాలు శక్తుల ద్వారా స్థాపన అవుతున్నాయి. మొదటే జాగ్రత్తగా ఉండాలి కదా! ఇది మాకు తెలియదు, ఇది కొత్త విషయం అని చెప్పకండి, ముందుగానే చెప్తున్నాను సూక్ష్మ నియమాలతో పాటు స్థూల నియమాలు కూడా ఉన్నాయి. ఎలాంటి పొరపాటుయో అలాంటి శిక్ష వస్తుంది. కనుక నియమాన్ని తయారుచేసేవారు నియమాన్ని వ్యతిరేకించకూడదు. ఒకవేళ నియమ స్వరూపులు నియమాన్ని వ్యతిరేకిస్తే నియమ స్వరూప రాజ్యం చేసే అధికారి ఎలా అవుతారు? ఎవరైతే స్వయాన్ని నియమ ప్రకారం నడిపించుకోరో వారు నియమపూర్వక రాజ్యాన్ని ఎలా నడిపిస్తారు? అందువలన ఇప్పుడు మిమ్మల్ని మీరు నియమం తయారు చేసేవారిగా భావించి ప్రతి అడుగు నియమ ప్రమాణంగా లేక శ్రీమత ప్రమాణంగా వేయండి. మన్మతాన్ని కలపకండి. మాయ శ్రీమతాన్ని మార్చి మన్మతాన్ని కలిపి దానినే శ్రీమతంగా భావించే బుద్ధి ఇస్తుంది. మాయకి వశం అయ్యి మన్మతాన్ని కూడా శ్రీమతంగా భావిస్తారు. అందువలన పరిశీలనాశక్తిని ఉపయోగించండి. ఎక్కడ పరిశీలనలో తేడా ఉన్నా మిమ్మల్ని మీరు నష్టపరుచుకుంటారు. ఒకవేళ స్వయం పరిశీలన చేసుకోలేకపోతే శ్రేష్ఠ ఆత్మలు, నిమిత్తమైన వారి సహయోగం తీసుకోండి. పరిశీలన చేయించుకోండి – ఇది శ్రీమతమా లేక మన్మతమా అని ఆ తర్వాత ప్రత్యక్షంలోకి తీసుకురండి. అప్పుడు ప్రాప్తి స్వరూపులుగా అవుతారు మరియు పురుషార్థంలో సహజంగా వృద్ధి పొందుతారు. అంటే సదా సద్బుద్ధి లభిస్తుంది. మిమ్మల్ని లేదా ఇతరుల్ని చూసి భయపడకండి. ఏం అవుతుంది? ఇలా అవుతుంది ఏమో? అని భయపడవద్దు. దాని యొక్క లోతులలోకి వెళ్ళండి. ఎందుకంటే వర్తమానంలో అంతిమ సమయం సమీపంగా ఉన్న కారణంగా ఒకవైపు అనేక రకాలైన మిగిలిపోయిన కర్మలఖాతా స్వభావ సంస్కారాలు లేదా ఇతరుల యొక్క సంబంధ సంపర్కాల రూపంలో బయటకి వస్తుంది అంటే అంతిమ వీడ్కోలు తీసుకుంటాయి. బయటకి వస్తున్న అనేక రకాలైన మానసిక పరీక్షల రూపి రోగాలను చూసి భయపడకండి. అతి అంతానికి గుర్తుగా భావించండి. రెండవవైపు అంతిమ సమయం సమీపంగా ఉన్న కారణంగా కర్మలగతి యొక్క యంత్రం చాలా వేగంగా ఉంటుంది. ధర్మరాజపురికి ముందే ఇక్కడే కర్మ మరియు దానికి శిక్ష యొక్క సాక్షాత్కారాలు ఇప్పుడు కూడా అవుతాయి ఇక ముందు కూడా సత్యమైన బాబా యొక్క పిల్లలుగా అయ్యి, సత్యమైన స్థానం యొక్క నివాసిగా అయ్యి, కొద్దిగా అయినా అసత్య కర్మ చేస్తే ప్రత్యక్ష శిక్ష సాక్షాత్కారం అనేక అద్భుతరూపంలో అవుతుంది. బ్రాహ్మణ పరివారంలో లేదా బ్రాహ్మణ భూమిలో ఉండలేరు. ప్రతీ మచ్చ స్పష్టంగా కనిపిస్తూంటుంది. దాచుకోలేరు. స్వయం తాము చేసిన తప్పు కారణంగా మనసులో అలజడి ఉండి బాబాతో సంబంధం జోడించలేరు. స్వయానికి స్వయమే శిక్షను అనుభవిస్తారు. అందువలన భయపడకండి.

## పుణ్యం

**శివపరమాత్మ మహావాక్యం:-** బాబా ద్వారా లభించిన ఖజానాలు స్వయం పట్ల ధారణ చేయటంలో లేదా ఇతరులకు పంచడంలో బిజీగా వుండాలి. అప్పుడు ఇతరుల గురించి సంకల్పం చేసే ఖాళీయే ఉండదు. ఇదే అన్నిటికంటే పెద్దవ్యాపారం పెద్దదానం లేదా పెద్ద పుణ్యం.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-1-76)** స్వయంలో ఏదైనా బలహీనత అనుభవం చేసుకుంటే సేవ నిరంతరం చేస్తూ వుంటే సేవ వలన లభించు పుణ్యం ఆధారంగా, సర్వ ఆత్మల మనస్సు నుండి లభించు ఆశీర్వాదాల ప్రాప్తి ఆధారంగా సంతోషం లభిస్తుంది. సంతోషంతో సేవలో నిమగ్నం అయిపోతారు. సేవలో నిమగ్నం అవటం

వలన పుణ్యం జమ అవుతుంది. దీని ఆధారంగా స్వయం బలహీనతలు సమాప్తి అయిపోతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-1-80)** పవిత్రత యొక్క దానం ఇవ్వటం, పవిత్రంగా తయారు చెయ్యటమే పుణ్యాత్మగా తయారుచేయటం. ఇదే ఈశ్వరీయ సేవలో ఉన్నతోన్నత పుణ్యం. శరీరం, ఆత్మ రెండింటి పవిత్రత ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (21-12-83)** శివబాబా నుండి ఆజ్ఞ లభించగానే వెంటనే త్యాగం చేస్తే మహాపుణ్యం లభిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (24-3-85)** తక్షణ దానమే మహాపుణ్యం, తక్షణమే దానం చేయకుండా ఆలోచించి, సమయం ఉపయోగించి, ప్లాన్ తయారుచేసుకుని ఆ తర్వాత ప్రత్యక్షంలోకి తీసుకువస్తే దానిని తక్షణ దానం అని అనరు. ఆలోచించటం మరియు చేయటంలో గల మధ్య సమయంలో మాయ వస్తే విషయమే మారిపోతుంది. కనుక తనువు, మనస్సు, ధనం అన్నింటిలో తక్షణ దానం మహాపుణ్యం.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-1-87)** గీతాపాఠశాల తెరవటం అంటే పుణ్యాత్మగా అవ్వటం. అన్నిటికంటే పెద్ద పుణ్యం - ప్రతీ ఆత్మని సదాకాలికంగా అనేక జన్మల పాపాల నుంచి ముక్తి చెయ్యటం. మొదటి పాఠం మరియు అంతిమపాఠం అశరీరిగా తయారవటం. సత్యమైన గీతాపాఠశాల యొక్క విధి - కేవలం మురళీ వినిపించటం, వినటం కాదు. స్వయం తయారై ఇతరులను కూడా నిమిత్తం చెయ్యాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (14-5-77)** స్వమానంలో స్థితులవ్వటం ద్వారా సదా విఘ్నవినాశకస్థితిలో ఉండగలం. స్వమానం అంటే ఏమిటో మీకు తెలుసా? బాబా మహిమ ఏదైతే ఉందో అదే మీ స్వమానం. కేవలం ఒక మహిమ అయినా జ్ఞాపకం ఉంచుకుంటే స్వతహాగానే స్వమానంలో స్థితులు కాగలరు. స్వమానంలో స్థితులవ్వటం ద్వారా దేహం యొక్క అభిమానం లేదా బుద్ధి యొక్క అభిమానం అన్నీ సమాప్తి అయిపోతాయి. అప్పుడు సదా విఘ్నవినాశకులుగా ఉంటారు. ఇలా స్వమానంలో స్థితులయ్యేవారు, సదా నిర్మాణంగా ఉంటారు, అభిమానం ఉండదు. అందరి నుండి సదా స్వతహాగానే గౌరవం లభిస్తుంది. గౌరవం తీసుకోవాలి అనే కోరికకి అతీతంగా ఉంటారు కనుక సర్వుల ద్వారా శ్రేష్ఠ గౌరవం పొందటానికి పాత్రులుగా అవుతారు. ఇది అనాది నియమం. సర్వుల నుండి గౌరవం అనేది అడిగితే లభించదు. మనం గౌరవం ఇస్తూ, స్వమానంలో ఉంటే ప్రకృతి దాసి అయిపోయినట్లు గౌరవం కూడా లభిస్తుంది. స్వమానంలో ఉండేవారికి కేవలం ఈ జన్మకే గౌరవం కాదు. మొత్తం కల్పంలో అర్ధకల్పం ఉన్నత కుటుంబంలోని వారిగా ప్రజల నుండి గౌరవం పొందుతారు. మిగిలిన అర్ధకల్పం భక్తుల ద్వారా గౌరవం పొందుతారు. ఇక అంతిమజన్మలో చైతన్యరూపంలో మీ గౌరవాన్ని మీరే చూస్తారు. చైతన్యమైన మీరు మీ జడచిత్రాలను చూస్తున్నారు కదా! మొత్తం కల్పంలో గౌరవం పొందడానికి ఆధారం ఏమిటి? అల్పకాలిక వినాశీ గౌరవాన్ని త్యాగం చేయాలి. అంటే స్వమానంలో స్థితులై, నిర్మాణంగా అందరికీ గౌరవం ఇవ్వాలి. అలా ఇవ్వటమే తీసుకోవటం, గౌరవం ఇవ్వటం అంటే ఆ ఆత్మను ఉత్సాహ ఉల్లాసాలలోకి తీసుకువచ్చి ముందు పెట్టాలి. అల్పకాలిక వస్తువులను దానం ఇస్తే లేదా సహయోగం ఇస్తే అల్పకాలిక పుణ్యం వస్తుంది. కానీ సదాకాలిక ఉత్సాహ ఉల్లాసాలు అంటే సంతోషం అనే ఖజానాని, స్వయం యొక్క సహయోగాన్ని ఇవ్వటం ద్వారా ఆత్మ సదాకాలిక పుణ్యాత్మగా అవుతుంది. అందువలన ఇదే చాలా గొప్ప పుణ్యం. ఒక్క జన్మలో చేసిన ఈ పుణ్యం యొక్క ఫలం మొత్తం కల్పం అంతా లభిస్తుంది. అందువలన గౌరవం ఇవ్వటం అంటే ఇవ్వటం కాదు, తీసుకోవటమే. లౌకికంగా కూడా ఎవరైనా పుణ్యకర్మ చేస్తే అందరి ద్వారా గౌరవనీయంగా ఉంటారు. కానీ ఈ శ్రేష్ఠ పుణ్యం యొక్క ఫలితంగా, గౌరవనీయంగా మరియు పూజ్యనీయంగా అవుతున్నారు. అందువలన మిమ్మల్ని మీరు అడగండి. అలాంటి పుణ్యాత్మగా అయ్యి పుణ్యకర్మ చేస్తున్నానా? అని.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-12-79)** 1. పుణ్యాత్మ అంటే ప్రతీ సంకల్పం మరియు ప్రతీ సెకను తమ కోసం మరియు ఇతరాత్మల కోసం పుణ్యఖాతాను జమా చేసుకునేవారు మరియు చేయించేవారు 2. పుణ్యాత్మ

అంటే సదా ఏదొక ఖజానాని మహాదానం చేసి పుణ్యం సంపాదించుకునే వారు. **3.** పుణ్యాత్మ అంటే సదా వారి నయనాలలో శివబాబా యొక్క మూర్తి మరియు వారి ముఖంలో శివబాబా యొక్క రూపం కనిపిస్తుంది. స్మృతిలో బాబా సమానంగా సమర్ధంగా, నోటి ద్వారా సదా జ్ఞానరత్నాలు అంటే సదా అమూల్య రత్నాలే వస్తాయి. ప్రతీ కర్మ బాబా సమానంగా చరిత్ర రూపంలో, సదా బాబా సమానంగా విశ్వకళ్యాణకారి వృత్తి, ప్రతీ సెకనూ, సంకల్పం కళ్యాణకారిగా ఉంటాయి. దయాహృదయంతో కిరణాలు నాలుగువైపులకూ వెదజల్లి దుఃఖం, అశాంతి యొక్క అంధకారాన్ని దూరం చేస్తారు. **4.** పుణ్యాత్మ తన పుణ్యంతో అనేక బీదవారిని ధనవంతులుగా చేస్తుంది. జ్ఞాన స్వరూప పుణ్యాత్మ యొక్క పుణ్యంలో కూడా చాలా శక్తి ఉంటుంది. ఎందుకంటే స్వయంగా పరమాత్మశక్తి ఆధారంగా ఉన్న పుణ్యాత్ములు. **5.** పుణ్యాత్మల యొక్క సంకల్పం ఒక ఆత్మిక అయస్కాంతంలా ఉంటుంది. అది ఆత్మలను ఆత్మీయత వైపు ఆకర్షిస్తుంది. **6.** పుణ్యాత్మ యొక్క సంకల్పం లైట్‌హౌస్ మాదిరిగా భ్రమించే వారికి సరైన గమ్యం చూపించే విధంగా ఉంటుంది. **7.** పుణ్యాత్మ యొక్క ప్రతీ సంకల్పం శీతల స్వరూపంగా ఉంటుంది. వికారాల అగ్నిలో కాలిపోతున్న ఆత్మని శీతలంగా తయారు చేసేదిగా ఉంటుంది. **8.** పుణ్యాత్మల యొక్క సంకల్పంలో విశేష శక్తి ఉంది. ఎలాగైతే మంత్ర తంత్రాల ద్వారా అసంభవాన్ని కూడా సంభవం చేస్తారో, అలాగే సంకల్ప శక్తి ద్వారా అసంభవాన్ని కూడా సంభవం చేస్తారు. వశీకరణ మహామంత్రం ద్వారా వశీభూత ఆత్మని రాకెట్‌లా ఎగిరింపచేస్తారు. **9.** ఎలాగైతే ఈరోజుల్లో యంత్రాల ద్వారా ఎడారి భూములను కూడా పచ్చదనంగా చేస్తున్నారు. పర్వతాలపై కూడా పూలను పూయిస్తున్నారు. కానీ పుణ్యాత్మలు తమ యొక్క సంకల్పం ద్వారా నిరాశవంతులని ఆశావంతులుగా చేయలేరా? ఈవిధంగా ఒక్క సెకనులో పుణ్యాన్ని జమ చేసుకోండి. ప్రతీ సెకనూ, ప్రతీ సంకల్పం యొక్క విలువను తెలుసుకుని సంకల్పాన్ని మరియు సెకనుని ఉపయోగించండి. ఏ కార్యం అయితే ఈరోజుల్లోని కోటీశ్వరులు చేయలేరో అది మీ యొక్క ఒక సంకల్పం ద్వారా ఆత్మని కోటీశ్వరులుగా తయారుచేస్తుంది. మీ సంకల్ప శక్తి ఎంతో శ్రేష్ఠమైనది. జమా చేసుకోవటం, చేయించటం, వ్యర్ధంగా పోగొట్టుకోవటం రెండూ మీ పైనే ఆధారపడి ఉన్నాయి. పోగొట్టుకునే వారు పశ్చాత్తాప పడవలసి వస్తుంది. జమ చేసుకున్నవారు సర్వప్రాప్తుల యొక్క ఊయలలో ఊగుతారు. ఒకసారి సుఖం అనే ఊయలలో, ఒకసారి శాంతి అనే ఊయలలో, ఒక్కొక్కసారి ఆనందం అనే ఊయలలో ఊగుతారు. పోగొట్టుకున్నవారు ఊయలలో ఊగేవారిని చూసి తమ జోలెను చూసుకుంటారు. కానీ మీరందరూ ఊగేవారే కదా?

**శివపరమాత్మ మహావాక్యం:- (11-5-83)** ఏ వికారానికి వశం అయ్యి ఏదైనా సంకల్పం చేస్తే దానిని ఏమంటారు? పాపమా? లేక పుణ్యమా? పాపమంటారు కదా! స్వయం పట్లకూడా సదా పుణ్యకర్తగా అవ్వండి. సంకల్పంలో కూడా పుణ్యాత్మ, కర్మలో కూడా పుణ్యాత్మగా అవ్వండి. పుణ్యాత్మగా అయితే పాపం యొక్క నామరూపాలు ఉండవు. మేము బ్రాహ్మణాత్మలం, సదా పుణ్యాత్మలం అని జ్ఞాపకం ఉంచుకోండి. ఏ ఆత్మపట్ల అయినా కానీ సదా శ్రేష్ఠభావన మరియు శ్రేష్ఠకామన ఉంచుకోవడం అన్నింటికంటే గొప్పపుణ్యం. విరోధి ఆత్మ అయినా కానీ శ్రేష్ఠభావన యొక్క పుణ్యం ద్వారా ఆ ఆత్మని కూడా పరివర్తన చేయాలి. ఏ ఆత్మకి ఏ వస్తువు అప్రాప్తి ఉంటుందో దానిని ప్రాప్తిని చేయించే కార్యం చేయాలి. అదే పుణ్యం. విరోధి ఆత్మ ఎదురుగా వచ్చినప్పుడు పుణ్యాత్మ అయినవారు వీరు సహనశక్తితో వంచిత ఆత్మ అనే దృష్టితో చూస్తారు. మరియు తమ పుణ్యం ద్వారా, శుభభావన ద్వారా, శ్రేష్ఠ సంకల్పం ద్వారా ఆ ఆత్మకి సహనశక్తిని ఇచ్చి సహయోగి ఆత్మగా చేస్తారు. వారి కోసం అదే పుణ్యకార్యం అవుతుంది. పుణ్యాత్మ సదా దాత యొక్క పిల్లలుగా ఇచ్చేటటువంటి వారిగా భావిస్తారు. ఏ ఆత్మ నుండి అయినా కానీ అల్పకాలిక ప్రాప్తి తీసుకోవాలనే కామనకి అతీతంగా ఉంటారు. ఈ ఆత్మ కొంచెం ఇస్తే నేనూ ఇస్తాను. వీరు కొంచెం చేస్తే నేను కొంచెం చేస్తాను అనే హద్దు యొక్క కామన ఉండదు. దాత పిల్లలుగా అయ్యి సర్వులకూ స్నేహం, సహయోగం, శక్తి ఇచ్చేటటువంటి పుణ్యాత్ములుగా అవుతారు. పుణ్యాత్మకి ఎప్పుడూ కూడా తన పుణ్యానికి బదులు గౌరవం పొందాలనే కామన ఉండదు. ఎందుకంటే పుణ్యాత్మకి తెలుసు, ఈ హద్దు యొక్క గౌరవాన్ని స్వీకరించటం అంటే సదాకాలిక ప్రాప్తి నుండి వంచితం

అవ్వటం. అందువలన వారు సదా ఇవ్వటంలో సాగరుని సమానంగా సంపన్నంగా ఉంటారు. పుణ్యాత్మ సదా తమ యొక్క ప్రతీ మాట ద్వారా ఇతరులకి సంతోషం, బాబా యొక్క స్నేహం, అతీంద్రియసుఖం మరియు ఆత్మిక ఆనందమయ జీవితం యొక్క అనుభవం చేయిస్తారు. వారి యొక్క ప్రతీ మాట సంతోషమనే భోజనంవలె ఉంటుంది. పుణ్యాత్మల యొక్క ప్రతీ కర్మ సర్వాత్మల పట్ల సదా సహయోగాన్నిచ్చే విధంగా ఉంటుంది మరియు ప్రతీ ఆత్మ అనుభవం చేసుకుంటుంది – ఈ పుణ్యాత్మల యొక్క కర్మ చూసి సదా ముందుకు ఎగిరేటటువంటి సహయోగం లభిస్తోంది అని. పుణ్యాత్మల యొక్క లక్షణాలు ఏమిటో, అర్థమైందా! ఈవిధంగా సదా పుణ్యాత్మగా అవ్వండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-4-91)** 1. దానం చేయటం 2. పుణ్యం చేయడం. దానంకంటే కూడా పుణ్యం గొప్పది. పుణ్య కర్మ నిస్వార్ధసేవ యొక్క కర్మ. పుణ్యకర్మ కనిపించదు కానీ మనసులో జరుగుతుంది. దానం కనిపిస్తుంది. పుణ్యకర్మ అంటే అవసర సమయంలో ఏ ఆత్మకైనా సహయోగి అవ్వడం అంటే కర్మలోకి తీసుకునిరావడం. పుణ్యకర్మ చేసే ఆత్మలకు అనేక ఆత్మల నుండి మనస్సు ద్వారా ఆశీర్వాదాలు లభిస్తాయి. కేవలం నోటి ద్వారా శుభాకాంక్షలు లేక కృతజ్ఞతలు చెప్పరు. కానీ మనసు యొక్క శుభాకాంక్షలు గుప్తంగా జమ అవుతాయి. పుణ్యాత్మలు, పరమాత్మ ఆశీర్వాదాలు, ఆత్మల ఆశీర్వాదాలు యొక్క ప్రత్యక్ష ఫలంతో నిండుగా ఉంటారు. పుణ్య ఆత్మల యొక్క వృత్తి, దృష్టి ఇతరులకు కూడా ఆశీర్వాదాలను అనుభవం చేయిస్తాయి. పుణ్యాత్మ ముఖంలో ప్రసన్నత, సంతుష్టత యొక్క మెరుపు కనిపిస్తుంది. పుణ్యాత్మ తనకు లభించిన ఫలం కారణంగా అభిమానం మరియు అవమానానికి అతీతంగా ఉంటుంది. ఎందుకంటే వారు నిండుగా ఉన్న చక్రవర్తులు. అభిమానం మరియు అవమానం నుండి నిశ్చింత చక్రవర్తులు. పుణ్యాత్మలు పుణ్యం యొక్క శక్తి ద్వారా స్వయం యొక్క ప్రతి సంకల్పం, ప్రతి సమయం, ప్రతీ కర్మను సఫలం చేసుకుంటుంది. పుణ్యఖాతా జమ అవుతుంది. జమకు గుర్తు – వ్యర్థం యొక్క సమాప్తి. ఆవిధమైన పుణ్యాత్మ విశ్వ రాజ్య సింహాసనాధికారిగా అవుతుంది. మీ ఖాతాను పరిశీలించుకోండి. ఆవిధమైన పుణ్యాత్మగా ఎంత జమ చేసుకున్నానని. అందరూ పుణ్యాత్మలేనా అని అడిగితే అందరూ అవును అని అంటారు కదా!

**శివపరమాత్మ మహావాక్యం:-** బాబా యొక్క శ్రీమతం దుఃఖం తీసుకోకండి. కనుక దుఃఖాన్ని తీసుకోకండి. దుఃఖాన్ని ఇవ్వకండి అప్పుడే పుణ్యాత్మ అవుతారు, తపస్వి అవుతారు. తపస్సు అంటే పరివర్తన, కనుక దుఃఖాన్ని కూడా సుఖ స్వరూపంతో స్వీకరించండి. పరివర్తన చేసుకోండి. అప్పుడే తపస్వి అంటారు. నిందని ప్రశంసగా భావించండి. అప్పుడే పుణ్యాత్మ అంటారు. జగదాంబ (మమ్మా) సదా ఇదే పాఠాన్ని పక్కా చేయించారు. నిందించేవారిని లేదా దుఃఖం ఇచ్చే ఆత్మను కూడా మీ దయాహృదయ స్వరూపం ద్వారా దయాదృష్టితో చూడండి. నిందించే దృష్టితో చూడకండి, వారు నిందించినా మీరు పువ్వులు జల్లండి. పుణ్యఖాతా జమ చేసుకోవటంలో ఇదే విఘ్నరూపంగా అవుతుంది. నేను దుఃఖం తీసుకోవటం లేదు, ఇవ్వటం లేదు అని అంటారు. మంచి వస్తువు కానప్పుడు దానిని తీసుకుని ఎందుకు జమ చేసుకుంటున్నారు! దుఃఖం తీసుకోవటం అంటే మట్టిని జమ చేసుకుంటారో ఆ మట్టి నుండి ఏమి వస్తాయి? పాపం యొక్క అంశ రూపీ పురుగులు వస్తాయి. పెద్ద పాపాలు అయితే చేయటం లేదు, కానీ ఇప్పటికీ పాపం యొక్క అంశం ఉండిపోయింది. ఆ అంశం కూడా ఉండకూడదు. కొంతమంది పిల్లలు చాలా మధురాతి మధురమైన విషయాలు వినిపిస్తున్నారు. ఆత్మికసంభాషణ అయితే అందరు చేస్తారు కదా! ఒక స్లోగన్ అందరికీ గట్టిగా అయ్యింది, అనుకోలేదు కానీ అయిపోతుంది అని. మీరు కావాలనుకోకపోతే ఎవరు కావాలనుకుంటారు? అవ్వకూడదు కానీ అయిపోతుంది అని ఎవరు అంటారు! ఒకవేళ మీరు మాట్లాడకపోతే ఎవరైనా మాట్లాడతారా? ఈ విషయాల కారణంగానే తపస్సు సిద్ధి పొందటంలేదు. ఏది జరగకూడదో అది జరగకూడదు, ఏది చేయకూడదో అది చేయకూడదు. ఇదే పుణ్యాత్మ యొక్క గుర్తు. రోజంతా సంకల్పం ద్వారా, మాట ద్వారా, కర్మ ద్వారా పుణ్యం జమ చేసుకోవాలి. మాటల్లో ఆశీర్వాదాలు జమ చేసుకోవాలి. సంబంధసంపర్కాల ద్వారా మనసు నుండి సహయోగం యొక్క ధన్యవాదాలు రావాలి. దీనినే తపస్సు అంటారు. ఈవిధమైన తపస్సే విశ్వపరివర్తనకు ఆధారం అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-**(24-02-98) ఎవరు సత్యమైన మనస్సుతో, నిస్వార్ధంగా సేవలో ముందుకు వెళుతున్నారు అని బాప్‌దాదా చూస్తున్నారు. 1) స్వ పురుషార్ధం ద్వారా ప్రాలబ్దం యొక్క ఖాతా 2) సంతుష్టంగా ఉంటూ ఇతరులను సంతుష్టం చేయటం ద్వారా ఆశీర్వాదాల యొక్క ఖాతా 3) యోగయుక్త, యుక్తీయుక్త సేవకు ఫలంగా పుణ్యఖాతా జమ అవుతుంది. ప్రతి ఒక్కరి ఈ మూడు ఖాతాలు బాప్‌దాదా చూస్తున్నారు. ఈ మూడు ఖాతాలు జమా అయిన వారి గుర్తు - వారు స్వయం సహజపురుషార్ధీగా అనుభవం చేసుకుంటారు మరియు ఇతర ఆత్మలకు కూడా ఆ ఆత్మ ద్వారా స్వతహాగా సహజ పురుషార్థిగా అయ్యే ప్రేరణ వస్తుంది. అంటే వారు సహజ పురుషార్ధానికి సింబల్. శ్రమ చేయవలసిన అవసరం ఉండదు. బాబాతో, పరివారంతో, సేవతో ప్రేమ ఉంటే ఈ మూడు రకాలైన ప్రేమ ద్వారా శ్రమ నుండి స్వతహాగా విడిపించబడతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (13-02-2003) ఎప్పుడూ కూడా ఫలానాది ఉంటే నేను చేస్తాను అనే సంకల్పం చేయకండి. దాత స్థితి యొక్క సంస్కారం ఉన్నవారికి అన్నివైపుల నుండి సహయోగం స్వతహాగా లభిస్తుంది. కేవలం ఆత్మల ద్వారానే కాదు ప్రకృతి కూడా సమయానికి సహయోగి అవుతుంది. ఎవరైతే దాతగా అవుతారో ఆ పుణ్యానికి ఫలంగా ఆ ఆత్మకు సమయానికి సహయోగం మరియు సఫలత సహజంగా లబిస్తాయి, ఇది సూక్ష్మ లెక్క. అందువలన సదా దాత స్థితి యొక్క సంస్కారాన్ని ప్రత్యక్షరూపంలో ఉంచుకోండి. పుణ్యఖాతా ఒకటికి పదిరెట్లు ఫలం ఇస్తుంది. కనుక రోజంతటిలో నోట్ చేసుకోండి - సంకల్పం ద్వారా, వాణీ ద్వారా, సంబంధ సంప్రదింపుల ద్వారా పుణ్యాత్మగా అయ్యి పుణ్యఖాతాను ఎంత జమ చేసుకున్నాను? సేవ ద్వారా పుణ్యఖాతా జమ అవుతుంది కనుక పుణ్యఖాతా జమా చేసుకుంటున్నారు. కానీ వెనుకటి సంస్కారాలయొక్క బరువు ఏదైతే ఉందో, అది యోగజ్వాల ద్వారానే భస్మం అవుతుంది. సాధారణ యోగం ద్వారా కాదు. ఇప్పుడు యోగం అయితే చేస్తున్నారు, కానీ పాపం భస్మం అయ్యే జ్వాలారూపం లేదు. అందువలనే కొద్ది సమయం సంస్కారాలు భస్మం అవుతున్నాయి మరలా వచ్చేస్తున్నాయి. సంస్కారాలు పరివర్తన అవ్వకపోతే వ్యర్థ సంకల్పాలు కూడా వస్తాయి. సమయం కూడా వ్యర్ధంగా పోతుంది, నష్టం కూడా వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-11-2006) 1) స్వపురుషార్ధం ద్వారా శ్రేష్ఠ ప్రాలబ్దం యొక్క జమాఖాతా 2) సదా సంతుష్టంగా ఉంటూ సంతుష్టం చేయడం ద్వారా ఆశీర్వాదాల ఖాతా 3) మనసా, వాచా, కర్మణా సంబంధ-సంప్రదింపుల ద్వారా బేహద్ నిస్వార్ధ సేవ ద్వారా పుణ్యఖాతా. బాబా యిలా పిల్లలలో మూడు రకాల ఖాతాలను చూస్తున్నారు. ఈ సర్వ ఖాజానాలను జమ చేసుకునే తాళం చెవి - నిమిత్త భావం. నిర్మాణ భావం, నిస్వార్ధభావం. సర్వ ఖజానాలను ఎక్కువలో ఎక్కువ జమ చేసుకోవాలంటే "మన్మనాభవ" మంత్రాన్ని యంత్రంగా చేసుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:-**(30-11-2006) యజ్ఞసేవ మనస్పూర్వకంగా చేయటం అంటే పుణ్యఖాతాను తీవ్రంగా పెంచుకోవడం. ఎందుకంటే యజ్ఞసేవ ద్వారా సంకల్పం, సమయం మరియు శరీరం మూడూ సఫలం అవుతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-**(02-02-2007) మీరందరు ప్రతీ సమయం మీ జమాఖాతాను పరిశీలించుకోండి. జమ అయ్యిందా? అవ్వలేదా? అనేదానికి విధి - ఏ కర్మ చేసినా ఆ కర్మలో స్వయం కూడా సంతుష్టంగా ఉండాలి, ఎవరితో కర్మ చేసారో వారు కూడా సంతుష్టం అవ్వాలి. ఇద్దరిలో సంతుష్టత ఉంది అంటే ఆ ఖర్మ యొక్క ఖాతా జమ అయినట్లు భావించండి. ఒకవేళ స్వయంలో లేక ఎవరితో సంబంధం ఉందో వారితో సంతుష్టత లేకపోతే అది జమ అవ్వదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** మాయ తొలగాలంటే పంచవికారాలతో (కామం, క్రోధం, లోభం, మోహం, అహంకారం) పాటు బద్ధకం మరియు భయం ఉండకూడదు. భయం కూడా పెద్ద వికారమే.

**శివపరమాత్మ మహావాక్యం:- (17-5-69)** అధికారి స్థితిని మర్చిపోయిన వారు మాయకు ఆధీనం అవుతారు. అధికారం మర్చిపోయిన వారు మనసా, వాచా, కర్మణా దుఃఖీగా అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (9-6-69)** బద్ధకానికి మధురమైన రూపం – సోమరితనం. బుద్ధిలో జ్ఞానం నిండుతున్న కొలదీ సోమరితనం రాకుండా ధ్యాస పెట్టాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-7-69)** పురుషార్థం మరియు సేవ ద్వారా వచ్చే ప్రత్యక్షఫలాన్ని పరిపక్వం కానివ్వకుండా మాయరూపీ పక్షి తినేస్తుంది. స్వయానికి ఈ స్థితిలో ధ్యాస లోపిస్తే ఖండితమూర్తులుగా అవుతారు. పూజా మందిరానికి బదులు మ్యూజియంలో ఉంచవలసి వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-9-69)** వ్యక్తంలోకి రావటం ద్వారా లౌకిక సంకల్పాలు వస్తున్నాయి ఆకారణంగా (మాయ) వ్యర్ధకర్మ జరుగుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-6-70)** సోమరితనం, బద్ధకం, ఉదాశీనత సాకారసంబంధం నుండే కాకుండా బుద్ధి యొక్క సంబందం నుండి కూడా దూరం చేస్తాయి. ఇదే మాయ యొక్క సూక్ష్మరూపం.

**శివపరమాత్మ మహావాక్యం:-(9-4-71)** ఈశ్వరీయరూపంలో వచ్చే మాయని పరిశీలించడం చాలా అవసరం. ఒక్క భగవంతుని మతం (సలహా) పైనే నడుస్తాము అనే ప్రతిజ్ఞ సదా స్మృతిలో ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-1-71)** బంధనాలలో ఉన్నవారు సేవ చేయలేకపోతున్నాము అంటున్నారు కానీ బంధనాలలో ఉన్నవారు స్వతంత్రంగా ఉన్నవారికంటే మంచివారు, కారణం – బంధన బాబా స్మృతివైపుకు తీసుకువెళ్తుంది. స్మృతి ద్వారా జమ అవుతుంది. బంధనాలు లేనివారు సోమరితనంగా ఉంటున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-5-74)** సంశయ సంకల్పమే మాయ.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-6-71)** మాయ ఏ ఆత్మ ద్వారా సమస్యగా లేదా విఘ్నంగా లేదా పరీక్షగా వచ్చినా ఆ ఆత్మను నిర్దోషిగా భావించాలి. మాయయే ఆ ఆత్మల ద్వారా తన ఆట చూపిస్తుంది. కనుక నిర్దోషిపై ఏ భావన ఉండాలి? ఆ నిర్దోషి ఆత్మ పట్ల దయ, జాలి భావన ఉంటే మన పురుషార్థం బలహీనం అవ్వదు. ఎగిరేకళ అనుభవం అవుతుంది. ఇది కూడా ఒక కళ. 16 కళల సంపూర్ణంగా అవ్వాలి కదా!

**శివపరమాత్మ మహావాక్యం:- (5-2-72)** ఎవరైతే సదా సర్వ సంకల్పాల సహితంగా శివబాబాపై అర్పణ అవుతారో వారి ఎదురుగా మాయ ఎప్పుడూ యుద్ధం చేయదు. బాబా పిల్లలుగా కానివారు మాయ నుండి రక్షించబడరు. మొదట రక్షించుకునే యుక్తి చెప్పాను తర్వాత మాయను పంపిస్తాను. ఎందుకంటే బలవంతులుగా అయ్యి ఆటలో విజయం పొందాలి కానీ ఓడిపోకూడదు. ఇది ఈ యుగంలోనే జరుగుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (4-3-72)** మాయపై ఎప్పుడూ దయ చూపించకూడదు. ఎంతగా మాయని తిరస్కరిస్తారో అంతగా భక్తుల ద్వారా, దైవీ పరివారం ద్వారా గౌరవం పొందుతారు. ఎవరైనా పురుషార్థంలో బలహీనంగా ఉంటే వారిపై దయ చూపించండి. నేను పావనుడిని కానీ పతితాత్మ యొక్క ప్రభావం నాపై పడింది అంటే మీరు వారికి ప్రభావితం అయినట్లే.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-5-74)** వైభవానికి వశం అవ్వటం కూడా మాయ యొక్క సూక్ష్మరూపం.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-6-74)** నిర్లక్ష్యం, సోమరితనం ఉన్నవారి గుర్తులు – 1. సదా తమని తాము రక్షించుకోవడానికి జ్ఞానం యొక్క పాయింట్స్ వినిపించడంలో చాలా ప్రవీణులుగా ఉంటారు. 2. స్వయాన్ని నిర్దోషిగా భావించి ఇతరులపై దోషం పెడతారు. 3. లాయర్‌గా అవుతారు కానీ లాఫుల్‌గా ఉండరు. వీరు రెండవ డివిజన్ వారు. వీరు ఆత్మలను శక్తివంతంగా చేయడానికి బదులు నిర్బలంగా చేస్తారు. ఈ స్థితిని తొలగించుకోవడానికి ప్రతి సమయం స్వయాన్ని పరిశీలించుకోవాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (31-5-77)** మాయ విజయీగా చేయడానికి మరియు శక్తులను అనుభవంలో తీసుకురావడానికి నిమిత్తం అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-1-76)** ఏ కర్మేంద్రియం అయినా అపవిత్రతకు వశీభూతం అయితే మిగిలిన భూతాల యొక్క ప్రవేశం జరుగుతుంది. అప్పుడు బ్రాహ్మణుల నుండి శూద్రులుగా అయిపోతారు. ఇదే మాయ.

**శివపరమాత్మ మహావాక్యం:- (9-1-83)** మాయ ఒక్కొక్కసారి సహనశీలతా పాఠం, ఒక్కొక్కసారి ఫకీరుస్థితిలో స్థితులయ్యే పాఠం, ఒక్కొక్కసారి శాంతిస్వరూపంగా అయ్యే పాఠం ఫక్కా చేయించడానికి వస్తుంది. మాయ వస్తుంది అని భయపడిపోతున్నారు కానీ మాయని ఆ రూపంలో చూడకండి, మాయ కూడా మనకి సహయోగి అయ్యి శివబాబా ద్వారా చదువుకున్న పాఠాన్ని ఫక్కా చేయడానికి వస్తుంది, కేవలం వీడ్కోలు కోసం ఆగి ఉంది అని భావించండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (12-1-84)** వ్యర్ధసంకల్పాలు, బలహీనసంకల్పాలు మాయ యొక్క మోహినిరూపంగా అయ్యి ప్రయత్నించడానికి వస్తాయి. రావణుడు బికారి కాదు, కానీ సీత రావణున్ని బికారిగా భావిస్తుంది, రావణుడు ప్రయత్నించడానికి వచ్చాడు సీత అమాయకత్వం చూసి తనదానిగా చేసుకున్నాడు అదేవిధంగా మీరు కూడా అమాయకులుగా అవుతున్న కారణంగా మాయ తనవారిగా చేసుకుంటుంది. బలహీనం అవ్వద్దు, సమర్ధంగా ఉండండి. బాబా ఎన్నుకున్నవారిలో కోట్లలో కొద్దిమందిలో శ్రేష్ఠాత్మలైన మనం కూడా ఉన్నాము అని భావించాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-3-85)** సంతుష్టంగా ఉండేవారు మాయను జయించేవారిగా ఉంటారు. మాయ అందరి వద్దకు వస్తుంది కొందరు భయపడతారు, కొందరు గ్రహించి సంభాళించుకుంటారు. బాబా ఆజ్ఞ యొక్క మర్యాదారేఖను ఉల్లంఘిస్తే మాయ వస్తుంది. సీత ఎందుకు మోసపోయింది? రావణుడిని గ్రహించలేదు, రావణుడిని గ్రహించి ఉంటే శోకవాటిక అనుభవం చేసుకుని ఉండేది కాదు. ఆలస్యంగా గ్రహింపు వచ్చింది దీని కారణంగా మోసపోయింది. దుఃఖం వచ్చింది, యోగి నుండి వియోగి అయ్యింది. బాబా తోడు నుండి దూరం అయ్యింది. ప్రాప్తిస్వరూప ఆత్మగా అవ్వడానికి బదులు పిలిచే ఆత్మగా అయ్యింది. కారణం - మాయా రూపాన్ని గ్రహించేశక్తి లేకపోవడమే. శ్రీమతంపై (బాబా సలహా) నిరంతరం నడవకపోవడమే.

**శివపరమాత్మ మహావాక్యం:- (24-3-85)** తనువు, మనసు, ధనం మూడింటిలో తక్షణమే దానం చేసేవారికి మహాపుణ్యం ఉంటుంది. ఆలోచించి చేయటం వలన, కొంచెం సమయం గడిచిన కారణంగా మాయ ప్రవేశించి వ్యర్ధసంకల్పాలు వచ్చి ఉదాశీనంగా అయిపోయి ఒకటికి సగమే ప్రాప్తి పొందుతారు. సమర్ధ సంకల్పానికి కోటిరెట్లు ప్రాప్తి లభిస్తుంది అలాగే ఒక వ్యర్ధసంకల్పానికి ఒకటికి కోటిరెట్లు కర్మలఖాతా తయారవుతుంది. ఉదాశీనత వస్తుంది, సంతోషం మాయం అయిపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** రాయల్ పురుషార్ధుల యొక్క రాయల్ స్లోగన్ ఏమిటి? ఎవరికైతే ప్రతి విషయంలో రాయల్టీ లేక సహజసాధనాలు కావాలో వారికి రాయల్ అనే మాట వాడతారు. సాధనాల ఆధారంగా లేక ప్రాప్తి ఆధారంగా పురుషార్ధం చేసేవారిని రాయల్‌పురుషార్ధి అంటారు. రాయల్టీకీ రెండవ అర్ధం కూడా ఉంటుంది. ఎవరైతే ఇక్కడ రాయల్ పురుషార్ధులుగా ఉంటారో వారికి ధర్మరాజుపురిలో కూడా రాయల్టీ ఇవ్వబడుతుంది. రాయల్ పురుషార్ధుల యొక్క గుర్తులు ఏమిటి? రాయల్ పరుషార్ధులు బహురూపిగా మరియు చతురంగా ఉంటారు. వీరు ఏవిధమైన సమయమో ఆవిధమైన రూపాన్ని ధారణ చేస్తారు. కానీ రాయల్టీలో రియల్టీ (సత్యత) ఉండదు. కల్తీ ఉంటుంది. వారు తమని తాము ఏకీరసస్థితిలో స్థిరం చేసుకోలేరు. ఈవిధమైన రాయల్ పురుషార్ధి ఆత్మ ఇప్పుడిప్పుడే చాలా ఉన్నతస్థితిలో, ఇప్పుడిప్పుడే అందరికంటే నీచస్థితిలో ఉంటుంది. ఎగిరేకళలో కూడా హీరోపాత్రధారి మరియు పడిపోయేకళలో కూడా అంటే జీరోలో కూడా హీరోగా ఉంటుంది. స్వయం ప్రకృతి లేక వికారాలకు వశం అయ్యి అల్పకాలిక మాయతో నిర్భయంగా ఉంటారు మరియు తమ ద్వారా ఇతరులకు భయం కలిగిస్తారు. వారి స్లోగన్ ఏమిటి? నేను ఇది చేస్తాను, అది చేస్తాను అంటారు. ఈవిధమైన రాయల్‌పురుషార్ధిగా ఎప్పుడూ అవ్వద్దు. ఎప్పుడూ ఈవిధమైన రాయల్‌పురుషార్ధుల యొక్క సాంగత్యంలోకి వెళ్ళకూడదు. ఎందుకంటే మాయకు వశం అయిన ఆ ఆత్మలకి ఇతరాత్మలను స్వయం సాంగత్యంలోకి తీసుకువచ్చి ప్రభావితం చేసే విశేషత మాయ ద్వారా వారికి వరదానంగా లభించింది. వీరు బయటికి చాలా సుందరంగా ఉంటారు కానీ లోపల

నాశనం చేసేవారిగా ఉంటారు. అందువలన శివబాబా పిల్లలందరికీ వర్తమాన సమయంలో మాయ యొక్క రాయల్ స్వరూపం గురించి ముందుగానే హెచ్చరిస్తున్నారు. ఈవిధమైన సాంగత్యంలో సదా సావధానంగా మరియు తెలివిగా ఉండాలి. మాయ కూడా వర్తమాన సమయంలో రాయల్ పురుషార్థుల మాల తయారు చేస్తుంది. అందువలన మాయమాలలో మణులుగా అవ్వకూడదు. ఒకవేళ మాయమాలలో మణులుగా అయితే విజయీమాల నుండి తొలగిపోతారు. ఎందుకంటే ప్రస్తుత సమయంలో రెండుమాలలు తయారవుతున్నాయి 1. మాయ మాల 2. బాబా యొక్క విజయీమాల. ఈ రెండింటి సెలక్షన్ చాలా వేగంగా జరుగుతోంది. ఈ సమయంలో ప్రతి సెకండు నలువైపులా అటెంక్షన్ ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (14-5-77) ఎవరైతే ప్రతీ అడుగులో బాబా యొక్క ఆజ్ఞాకారిగా అయ్యి నడుస్తారో, వారి ముందు మొత్తం విశ్వం బలహీనం అయిపోతుంది మరియు మాయ కూడా సర్వవంశ సహితంగా బలిహారం అయిపోతుంది. మాయ మాటిమాటికి యుద్ధం చేస్తుంది అంటే ప్రతీ అడుగూ బాబా ఆజ్ఞానుసారం లేనట్లే. సదా ఆజ్ఞానుసారంగా నడవటంలేదు. అందుకే మాయ కూడా బలిహారం అవ్వటంలేదు, మాటిమాటికి యుద్ధం చేస్తుంది మరియు మనచేత అరిపిస్తుంది. మనం ఇంకా అరుస్తున్నాం అంటే మాయ వచ్చినట్లే. ఈరోజు మాయ ఈ రూపంలో వచ్చింది, ఏం చేయము? మాయ ఉంటే విఘ్నాలను ఎలా తొలగించుకోము ఇలా మాయ కూడా అరుస్తుంది, మీరు కూడా అరుస్తున్నారు. అందువలన బాబా ఆజ్ఞానుసారము నడిస్తే మాయ బలిహారం అయిపోతుంది. మీరు బాబాకి బలిహారం అయిపోతే మాయ కూడా మీకు బలిహారం అయిపోతుంది. ఎంత సహజ సాధనం. బాబా ఆజ్ఞానుసారంగా నడవాలి. ఆజ్ఞ మరియు స్వమానం సహజమే కదా! మాయ యొక్క చిన్న సమస్యను కూడా పర్వతంలా భావించి "మాయ చాలా బలమైనది, మాయని జయించటం చాలా కష్టం" అని భావిస్తున్నారు. కారణం ఏమిటి? అనుభవం యొక్క లోపం. ఇలాంటి ఆత్మలు బాబా మాటలే చెప్తారు. కానీ వాటి భావం తెలుసుకోరు. బాబా కూడా చెప్పారు కదా – మాయని జయించటం అత్తగారింటికి వెళ్ళి వచ్చినంత తేలిక కాదు, మాయ కూడా సర్వశక్తివంతమైనది అని చెప్పారు అని అంటారు. ఇలాంటి మాటలను ఆధారము చేసుకుని నడుస్తారు. బలహీనంగా ఉన్న కారణముగా మాటిమాటికి అలజడి అయిపోతారు. అందువలన మాటలను ఆధారంగా తీసుకోకండి. బాబా యొక్క భావాన్ని అర్థం చేసుకోండి. అనుభవాన్ని ఆధారంగా చేసుకోండి. అలజడి అయిపోతున్న దానికి కారణము అనుభవం యొక్క లోపం. మాకు కొంచెం కూడా తెలియదు, తెలిస్తే ఇంత త్యాగం చేసుండేవాళ్ళం కాదు, బ్రాహ్మణులం కాకపోదుము, ఇంతగా ఎదుర్కోనవలసి వస్తోంది, సహించవలసి వస్తోంది. కొన్ని వదిలేయాల్సి వస్తోందని, చనిపోయి ఉండవల్సి వస్తోంది అని మాకు తెలియదు అంటున్నారు. త్రికాలదర్శి, జ్ఞానసాగరులు అయ్యి ఉండి కూడా ఇలా అనటం అమాయకత్వం కదా! కానీ ఇవన్నీ ఎందుకు జరుగుచున్నాయి? ఎందుకంటే బాబాని సదా తోడు పెట్టుకోవడంలేదు. సదా బాబాని తోడు ఉంచుకున్న వారు ఇలాంటి బలహీన సంకల్పాలు చేయరు. బాబాని తోడు ఉంచుకున్న దాని కల్పపూర్వం యొక్క స్మృతిచిహ్నం ఇప్పటికీ మహిమ చేయబడుతుంది. అది ఏమిటి? కౌరవసేనలో పెద్ద పెద్ద మహారథులు ఎదురుగా ఉన్నా కానీ పాండవులకు ఏ నషా ఉండేది? పరమాత్మ తోడుగా ఉన్నారు అని. కౌరవసేన అంటే మాయ యొక్క రకరకాలైన స్వరూపాలు ఉన్నా కానీ బాబాని తోడుగా ఉంచుకుంటే అవి ఒక్క క్షణంలో భస్మం అయిపోతాయి. అలాంటి నషా స్మృతిచిహ్నం రూపంలో కూడా కీర్తంచబడుతుంది. మహావీరులని, మహావీరులుగా భావించలేదు. కానీ చనిపోయినవారిలా, శవంలా భావించారు. ఇది ఎవరి స్మృతిచిహ్నం? బాబాని తోడు ఉంచుకునే అనుభవీ ఆత్మలది, అందువలన అనుభవీలు ఎప్పుడూ మోసపోరు, కష్టంగా అనుభవం చేసుకోరు, అజ్ఞానులు కష్టంగా అనుభవం చేసుకుంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (19-12-79) మాస్టర్ భాగ్యవిధాత పిల్లలు కూడా చిన్న చిన్న విషయాలలో బొమ్మలాట చాలా ఆడుచున్నారు. వచ్చే విషయాలు నిజమైనవి కావు. మన కర్మలఖాతా పూర్తి చేయటానికి, మనం చేసే ధారణలను పరీక్షించడానికి, మన స్థితిని పరిశీలించడానికి ఈ విషయాలు క్రొత్త క్రొత్త రూపాలలో జీవితంలో వస్తాయి. ఇవి నిర్జీవ విషయాలు లేదా అసార విషయాలు కానీ ఎదురుగా వచ్చినపుడు ఎలాగైతే వారు జడ చిత్రాలలో ప్రాణం నింపుతారో అలాగే మీరందరూ కూడా ఒక్కొక్కసారి ఈర్ష్య, అహంకారం, అనుమానం,

ఆవేశం అనే మూర్తులని తయారుచేసి వాటికి ప్రాణం పోస్తున్నారు. వాటిని చూసి నిజమైనవి అని అనుభవం చేసుకుంటున్నారు మరియు ఇతరులకు చెప్పుచున్నారు. అలా ప్రాణం పోస్తున్నారు. ఇంకా ఏమి చేస్తున్నారు? ఒక పాట కూడా ఉంది కదా! మునిగిపో, మునిగిపో అంటూ పాట పాడుతున్నారు. ఇంకా ఏమి చేస్తున్నారు? విషయాలను మూర్తిగా తయారుచేసి మరలా స్మృతులతో ముందు వెనుక అలంకరిస్తున్నారు. మరియు దానితో పాటు భక్తులు నైవేద్యం పెట్టినట్లు అలాగే మీరు కూడా ఏమి నైవేద్యం పెడుచున్నారు? జ్ఞానం యొక్క విషయాలను వ్యతిరేకంగా ఆలోచిస్తున్నారు. అంటే వాటికి నైవేద్యం పెడుచున్నారు. ఇది ఇలా అవుతూనే ఉంటుంది. అది అందరిలోనూ ఉంది. డ్రామానుసారంగా పురుషార్థులం కదా, కర్మాతీతంగా అంతిమంలో అవుతాం... ఇలా జ్ఞానం యొక్క రకరకాల విషయాలను రోజూ వాటికి నైవేద్యం పెట్టి వాటిని బలంగా చేస్తున్నారు. మొదట వాటికి నైవేద్యం పెట్టి వాటిని గట్టిగా చేసేస్తున్నారు. మరలా ఆ విషయాలను అంటే ప్రసాదాన్ని ఒంటరిగా తినటంలేదు. తమ తోటి పండాలకు, కుటుంబీకులకు కూడా పెడుతున్నారు. అంటే వారిని కూడా తమని తోడుగా చేసుకుంటున్నారు. కానీ అంతిమంలో ఏమి చేయాల్సి వస్తుంది? జ్ఞానసాగరుడైన బాబా యొక్క స్మృతిలో "జరిగిపోయిందేదో జరిగిపోయింది" అని జ్ఞానసాగరం యొక్క అలలలో, "స్వఉన్నతి మరియు ముందుకి దుమకాలి" అనే అలలలో ఇలా అనేకరకాలైన అలలలో ఆ బొమ్మలను లేదా మూర్తులను ముంచేయాల్సి వస్తుంది. కానీ ఈ సమయాన్ని అంతటినీ ఏమంటారు? బొమ్మలాట. భక్తుల గురించి అంటారు కదా! సమయం వ్యర్థం మరియు ధనం వ్యర్థం అని. అలాగే సంగమయుగీ సర్వశ్రేష్ఠ సమయం మరియు జ్ఞానం, శక్తులు, ఖజానాలు వ్యర్థం చేసుకుంటున్నారు. అందువలన ఈ చిన్న చిన్న విషయాలు అన్నీ ఏమైనవి? బొమ్మలాట అయ్యింది. ఈ ఆటలో మిమ్మల్ని మీరు నిమగ్నం చేసుకోకండి. సదా మీ శ్రేష్ఠ భాగ్యాన్ని చూడండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (91 సం॥) కొంతమంది పిల్లలు అంటున్నారు. క్రోధం రావడంలేదు కానీ ఎవరైనా అబద్ధం చెప్పినపుడు క్రోధం వస్తుంది అని. వారు అబద్ధం మట్లాడారు, మీరు క్రోధంతో మాట్లాడారు. ఇద్దరిలో ఎవరు సత్యం? సత్యతను సిద్ధి చేసేవారు సదా సభ్యత కలిగి ఉంటారు. కొందరు చతురంగా అంటున్నారు. మాకు క్రోధం లేదు మా మాటే పెద్దది, మాటయే అంత స్పీడ్‌గా ఉంటుంది అని. విజ్ఞానసాధనాల ద్వారా ధ్వనిని, మాటని తక్కువగా మరియు ఎక్కువగా చేయగలుగుతున్నారు కదా! మరి అయితే శాంతిశక్తి ద్వారా మీ మాటని తక్కువగా చేసుకోలేరా? మీకంటే టేప్‌రికార్డర్ లేక మైక్ మంచిది ధ్వని తక్కువ లేదా ఎక్కువ చేసుకోవచ్చు. కనుక సత్యతతో పాటు సభ్యత కూడా ఉందా? అని పరిశీలించుకోండి. ఒకవేళ సభ్యత లేకపోతే సత్యత లేదు. కనుక పవిత్రత యొక్క హోదా ప్రత్యక్షంగా కనిపించాలి. లోపల హోదా ఉంది. బయటికి కనిపించడం లేదు అని అనకూడదు. లోపల ఉంటే తప్పకుండా బయటికి కనిపిస్తుంది. సత్యత యొక్క హోదా దాగదు. దీనిలో గుప్తం ఉండదు. కొందరు అంటారు గుప్త పురుషార్థులం అందుకే గుప్తంగా ఉంటున్నాం అని. కానీ ఏవిధంగా అయితే సూర్యుణ్ణి దాచలేరో అదేవిధంగా సత్యతా సూర్యుణ్ణి కూడా దాచలేము. ఏ కారణంగా, ఏ వ్యక్తి కారణంగానైనా దాగదు. సత్యత స్వయమే సిద్ధి అవుతుంది. దీనిని సిద్ధిచేయవలసిన అవసరం లేదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (24-1-92) కొంతమంది పిల్లలు బాబా నావాడే కానీ ఇంకొకరిని కూడా తమవారిగా చేసుకోవాలి అనుకుంటున్నారు. కేవలం ఒక ఆధారం కావాలి అనుకుంటున్నారు. కానీ ప్రతిజ్ఞ ఏమిటి? "ఒక బాబా తప్ప ఇంకెవ్వరు లేరు" అనాలా లేక ఒక బాబా మరియు ఇంకొకరు కావాలి అని అనాలా? అమాయకులు అయిపోతున్నారు. ఒకరిలో (బాబాలో) అనేకులు నిండి ఉన్నారు. ఈ పాత ప్రపంచంలో కూడా ఒక బొమ్మ ఉంటుంది. ఒకటి తెరుస్తూ ఉంటే ఇంకొకటి వస్తుంది, రెండవది తెరిస్తే మూడవది వస్తుంది. ఇది కూడా ఆవిధమైన ఆట బొమ్మ. ఒక బాబా తప్ప సంకల్పంలో కూడా ఒకవేళ ఏ ఆత్మ లేదా ప్రకృతి సాధనాలను మీ తోడుగా తీసుకుంటే స్వతహాగా ఈశ్వరీయయంత్రం చాలా తీవ్రంగా పనిచేస్తుంది. ఏ సెకనులో ఇతరులను తోడుగా చేసుకున్నారో ఆ సెకనులో మనస్సు-బుద్ధి బాబా నుంచి తొలగిపోయింది. సత్యబాబా నుండి బుద్ధి తొలగిపోయిన కారణంగా బుద్ధి అసత్యాన్ని సత్యంగా, రాంగ్‌ని రైట్‌గా అంగీకరిస్తుంది. వ్యతిరేక నిర్ణయం చేస్తుంది. ఎంత ఎవరు ఇది అసత్యం అని చెప్పినా కానీ అర్థం చేసుకోరు, చెప్పేవారిని కూడా అసత్యంగా సిద్ధి చేస్తారు. ఇది కూడా జ్ఞాపకం ఉంచుకోండి. వర్తమాన సమయంలో డ్రామానుసారం అసత్యం యొక్క రాజ్యం

నడుస్తోంది. అసత్య రాజ్యానికి రాజ్యాధికారి, ప్రధానమంత్రి రావణుడు. అసత్యం యొక్క శక్తి కూడా ఎక్కువే. అతని మంత్రులు, మహామంత్రులు కూడా చాలా గొప్పవారు. అతని జడ్జీలు మరియు లాయర్లు కూడా చాలా తెలివైనవారు. అందువలనే వ్యతిరేక జడ్జ్‌మెంట్ (నిర్ణయం) యొక్క విషయాలు చాలా అద్భుతంగా మరియు బయటికి చాలా మధురమైన రూపంలో కనిపిస్తాయి. అందువల్లనే అసత్యాన్ని సత్యంగా సిద్ధి చేయడంలో చాలా తెలివైనవారిగా ఉంటారు. కానీ అసత్యం మరియు సత్యంలో విశేషమైన తేడా ఏమిటి? అసత్యం యొక్క విజయం అల్పకాలికంగా ఉంటుంది. ఎందుకంటే అసత్య రాజ్యమే అల్పకాలికమైనది. సత్యత యొక్క విజయం సదాకాలికమైనది మరియు ఓటమి అల్పకాలికమైనది. అసత్యం యొక్క విజయం అల్పకాలికమైనది, ఆ కొద్ది సమయం సంతోషంగా ఉంటారు, తమని తాము సత్యంగా సిద్ధి చేసుకుంటారు. కానీ సమయం వచ్చినప్పుడు అసత్యం యొక్క అల్పకాలిక సమయం పూర్తయిపోయినపుడు ఆ అసత్యానికి వశం అయి ఎంత ఆనందం పొందారో అంతకు 100 రెట్లు సత్యత యొక్క విజయం ప్రత్యక్షం అయినపుడు పశ్చాత్తాపపడతారు. ఎందుకంటే బాబా నుంచి తొలగిపోయారు. స్థూలంగా తొలగిపోలేదు, స్థూలంగా అయితే జ్ఞానిగా భావిస్తారు కానీ మనస్సు, బుద్ధితో తొలగిపోతారు. బాబాతో తొలగిపోవటం అంటే సదాకాలిక సర్వప్రాప్తుల అధికారంతో సంపన్నం అవ్వటానికి బదులు వంచితులు అవ్వటం. కొంతమంది పిల్లలు అసత్యం యొక్క బలం ద్వారా అసత్య రాజ్యంలో విజయం యొక్క సంతోషం లేక ఆనందం ఇంత సమయం అనుభవించాలి, భవిష్యత్తు ఎవరు చూసారు అంటారు. ఎవరు చూస్తారు మేము కూడా మర్చిపోతాము. అందరూ మర్చిపోతారు అంటారు. కానీ ఇది అసత్య నిర్ణయం. భవిష్యత్తు వర్తమానానికి దాసి. వర్తమానం లేకుండా భవిష్యత్ తయారుకాదు. అసత్యానికి వశీభూతం అయిన ఆత్మ అల్పకాలిక సుఖం యొక్క పేరు, గౌరవం యొక్క ఊయలలో ఊగుతుంది. ఇతరులని ఊగింపచేస్తుంది. కానీ అతీంద్రియ అవినాశి సుఖం యొక్క ఊయలలో ఊగలేదు. అల్పకాలిక గౌరవం, పేరు యొక్క ఆనందంలో ఉంటుంది. కానీ సర్వ ఆత్మల మనసు యొక్క స్నేహం, మనస్సు యొక్క ఆశీర్వాదాలను పొందలేదు. పైకి గౌరవం పొందుతుంది కానీ మనసు ద్వారా పొందలేదు. అల్పకాలిక గౌరవం లభిస్తుంది. కానీ బాబా ద్వారా సదా హృదయ సింహాసన అధికారం యొక్క గౌరవం అనుభవం చేసుకోలేదు. అసత్య సహయోగం ద్వారా పేరు పొందుతుంది. కానీ శివబాబా హృదయంలో పేరు పొందలేదు. ఎందుకంటే బాప్‌దాదా నుండి తొలగిపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(9-1-95)** పరిశీలన చేసుకోవటం అంటే పరివర్తన అవ్వటం. పరివర్తన కాకుండా కేవలం పరిశీలన చేసుకుంటే ఏమౌతుంది? చాలాకాలం నుండి స్వయంలో మనస్సుని బలహీనం చేసుకునే సంస్కారం పక్కా అయిపోతుంది. చాలాకాలం యొక్క సంస్కారమే, అంతిమంలో కూడా తప్పకుండా ఎదురు అవుతుంది. కొందరు ఆలోచిస్తారు. అలా కాదు అంతిమంలో నేను బాబాని తప్ప ఇంకేమీ జ్ఞాపకం చేయను అని, కానీ అలా జరగదు. చాలా కాలం యొక్క అభ్యాసం కావాలి. లేకపోతే ఒక్క సెకను అనుకుంటారు – శివబాబా, శివబాబా అని మరలా ఇంకొక సెకను మాయ అంటుంది. అది కాదు, నీలో శక్తిలేదు, నువ్వు బలహీనుడివి అని.. ఇలా యుద్ధం నడుస్తూ ఉంటుంది. అంతిమంలో మనం ఎలా ఉండాలి, బ్రాహ్మణ జీవితం యొక్క లక్ష్యం ఉంది కదా! అది మీకు తెలుసు కదా! అంతిమకాలం గురించి వర్ణన చేస్తారుకదా! అది నిశ్చింతగా ఉన్నప్పుడే సహజం అవుతుంది. లేకపోతే ఈ వ్యర్థసంకల్పాలే భూతాల రూపంలో, యమదూతల రూపంలో వస్తాయి. యమదూతలు ఏమి చేస్తాయి? తినేస్తాయి కదా? భయపెడతాయి. మిగిలిన వారు విమానంలో వెళ్ళిపోతారు అంటే ఎగిరే కళతో దాటి వెళ్ళిపోతారు. అంతే కానీ విమానాలు అవీ ఉండవు. అది ఎగిరేకళ యొక్క అనుభవం. అందువలన ఏమి చేయాలి? ముందుగానే పరిశీలించుకుని పరివర్తన చేసుకుంటారా లేక కేవలం పరిశీలన చేసుకుంటారా? రెండూ చేస్తారా? ఎప్పటివరకూ చేస్తారు? చేస్తాం అని చెప్పి బాప్‌దాదా సంతోషపెడుచున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(14-12-94)** ఒకవేళ ప్రతీ మాటలో శుభభావన, శ్రేష్ట భావన లేకపోతే తప్పక మాయా భావనలు ఉన్నట్లే. అవి అనేకం వుంటాయి తెలుసు కదా? ఈర్ష్య, అసహ్యం ఇలాంటి భావనలు ఏదొక శాతంలో నిండి ఉంటాయి. బాప్‌దాదా ఒక్కొక్కసారి మాటలు వింటున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (14-03-82) ఎవరితోనైనా సంస్కారాల యొక్క గొడవ జరుగుతుంటే వారి నుండి

అతీతం అవ్వటమే మంచిది. ఏ పరిస్థితులలో సంస్కారాల యొక్క గొడవ జరుగుతుందో దానితో వేరు అవ్వటమే మంచిది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-97) ఓ నా మధురమైన బాబా! ఏమి చెప్పను? నీవే నా ప్రపంచం! ఇలా సంతోషంలో మధురమైన విషయాలు చెపుతున్నారు. మరలా 2, 4 గం॥ల తర్వాత ఏదైనా విషయం వస్తే భూతం వచ్చేసింది. విషయం రావటం లేదు భూతం వచ్చేసింది. బాప్‌దాదా దగ్గర ఇక్కడ ఉన్నవారి అందరి ఫోటోలు ఉన్నాయి. చూడండి భూతనాథుని స్మృతిచిహ్నం ఉంది కదా! కనుక బాప్‌దాదా భూతాలను కూడా చూస్తున్నారు. ఎక్కడి నుండి వచ్చింది? ఎలా వచ్చింది? మరియు ఎలా పారద్రోలుతున్నారు? అని. ఈ ఆట కూడా ఆడుతున్నారు. కొంతమంది అయితే భయపడి బలహీనం కూడా అయిపోతున్నారు. మరలా బాప్‌దాదాకి ఇదే శుభ సంకల్పం వస్తుంది. వీరికి ఎవరో ఒకరి ద్వారా సంజీవని మూలికను తినిపించి బ్రతికించాలి అని. కానీ వారు ఏవిధంగా మూర్ఛపోతున్నారంటే, ఆ సంజీవని మూలికను కూడా చూడటం లేదు. ఇలా అవ్వకండి, మొత్తం తెలివి పోగొట్టుకోకండి, కొంచెం ఉంచుకోండి. కొద్దిగా తెలివి ఉన్నా రక్షించుకోగలరు. ఇప్పటి ఫలితం అనుసరించి బాబా యొక్క జ్ఞానం ద్వారా జ్ఞాన స్వరూపం ఎంతమంది ఉన్నారు. అలాగే మాయ యొక్క జ్ఞానంలో కూడా జ్ఞాన స్వరూపంగా అవ్వాలి, మాయను దూరం నుండే గ్రహించాలి. ఈరోజు ఏదో పరీక్ష రానున్నది అని మొదటే తెలుసుకోవటం ద్వారా సమర్థంగా అయిపోతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-11-2000) మాయతో మీరు ప్రతిజ్ఞ చేశారు. మీ సమస్యలు, విషయాలు, అలజడి - ఇవి మాయ యొక్క రాయల్ రూపాలు. మాయ ఇక వేరే రూపంలో ఏమీ రాదు. ఈ రూపాలలోనే మాయాజీత్ అవ్వాలి. విషయాలు మారవు, సెంటర్ మారదు, స్థానం మారదు, ఆత్మలు మారరు కానీ మనం మారాలి. ఈ స్లోగన్ అందరికీ మంచిగా అనిపిస్తుంది. మనం మారి చూపించాలి. మార్చటం కాదు, మారాలి. ఇదైతే పాత స్లోగన్. క్రొత్త క్రొత్త రూపాలలో రాయల్ రూపంలో మాయ ఇంకా రావలసిందే! మీరు భయపడకండి. అవును, బాప్‌దాదా అండర్‌లైన్ చేయిస్తున్నారు - మాయ అలాంటి రూపాలలో రావలసిందే, వస్తుంది కూడా, ఇంకా రాయల్ రూపంలో రావలసిందే, భయపడకండి. ఎందుకు? ఎవరైనా శత్రువు ఓడిపోతున్నా కానీ వారి దగ్గర ఉన్నఏవో చిన్న పెద్ద శస్త్రాలు ఉంటాయి కదా, వాటిని ఉపయోగిస్తారా ఉపయోగించరా? ఉపయోగిస్తారు కదా! అలాగే మాయ కూడా అంతం అవ్వవలసిందే, కానీ ఎంత అంతిమం సమీపంగా వస్తుందో అంతగా అది క్రొత్త క్రొత్త రూపాలతో తన యొక్క అస్త్రశస్త్రాలను ఉపయోగిస్తుంది. ఉపయోగించవలసిందే. తర్వాత మీ పాదాలపై పడుతుంది. మొదట మిమ్మల్ని వంగింప చేయడానికి ప్రయత్నిస్తుంది తర్వాత స్వయం తల వంచుతుంది. ఈరోజు బాప్‌దాదా ఒక మాటను మాటిమాటికి అండర్‌లైన్ చేయిస్తున్నారు. మీ లక్ష్యం - బాబా సమానంగా అవ్వడం. దీని కొరకు స్వమానంలో ఉండండి మరియు సన్మానం (గౌరవం) ఇవ్వండి. సన్మానం తీసుకోవడం ద్వారా లభించదు, ఇవ్వడం ద్వారానే లభిస్తుంది. ఇవ్వడం అంటే తీసుకోవడం. ఇతరులు గౌరవం ఇవ్వాలి అనుకోవటం యధార్థం కాదు. సన్మానం ఇవ్వడమే తీసుకోవడం. కనుక స్వమానంలో ఉండాలి. దేహాభిమానం యొక్క స్వమానం కాదు, బ్రాహ్మణ జీవితం యొక్క స్వమానం, శ్రేష్ఠ ఆత్మ యొక్క స్వమానం, సంపన్నత యొక్క స్వమానంలో ఉండాలి. స్వమానం మరియు సన్మానం; ఈ రెండు విషయాలలో దృఢత ఉండుకోండి. ఎవరు ఎంత చలింపచేసినా మీ దృఢతను బలహీనం చేసుకోకండి, గట్టిగా అచంచలంగా అవ్వండి.

**శివపరమాత్మ మహావాక్యం:-**(30-11-2002) వర్తమాన సమయంలో మాయ యొక్క రెండు విశేషమైన రూపాలు పరీక్ష తీసుకుంటున్నాయి - 1) వ్యర్థ సంకల్పాలు (వికల్పాలు కాదు) (2) నేనే సత్యం. నేను ఏది చేసినా, చెప్పినా, ఆలోచించినా నేనే సత్యం అనే అభిమానం.

**శివపరమాత్మ మహావాక్యం:-** (17-4-69) 1. పురుషార్థంతో చాలా స్నేహం పెట్టుకోవాలి. ఎందుకంటే పురుషార్థమే ప్రాప్తికి మూలాధారము. పురుషార్థంతో స్నేహం పెట్టుకోవటం అంటే లోపాన్ని వెంటనే తొలగించుకోవటం. 2. గుప్త పురుషార్థి అనగా గుప్త సహాయకారిగా ఉంటారు. వారు మహిమ యొక్క ప్రభావంలోకి రారు. దీని కారణంగా పదవి యొక్క ప్రాప్తి చాలా ఉన్నతంగా ఉంటుంది. 3. సలహా ఇచ్చే సమయంలో యజమాని గాను, నిర్ణయం అయ్యే సమయంలో పిల్లవానిగా ఉండాలి. (మాలిక్ మరియు బాలక్ స్థితి)

**శివపరమాత్మ మహావాక్యం:-** (8-5-69) మనస్సు కొరకు నిరాకారి (ఆత్మికస్థితి), వాచా కొరకు నిరహంకారి, కర్మణా కొరకు నిర్వికారి (ఏ వికారం ఉండకూడదు). ఈ మూడింటి ఆధారంగానే త్రికాలదర్శి అవుతారు మరియు భవిష్యత్తులో విశ్వయజమాని అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-6-69) ఆత్మిక దృష్టి ద్వారా సృష్టిని పరివర్తన చేసే ముఖ్య పురుషార్థం చెయ్యాలి. ఈ దృష్టి ఆధారంగా స్థితి, పరిస్థితి, గుణం, కర్మ కూడా పరివర్తన అవుతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (9-6-69) శక్తిశాలీ పురుషార్థం కొరకు ఏదొక జ్ఞానం పాయింటును దినమంతా మననం చేస్తుండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (28-11-69) జ్ఞానం యొక్క సలహా సరైన మార్గంలో తీసుకోవటానికి బదులు వ్యతిరేక రూపంలో ప్రయోగిస్తున్నారు. దీని కారణంగా పురుషార్థం బలహీనమౌతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (24-1-70) విఘ్నాలని పరీక్షగా భావిస్తే సులువుగా విజయం పొందుతారు. కేవలం విఘ్నాన్ని విఘ్నంగా భావిస్తే అలసిపోయి ఓడిపోతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-1-70) సంజీవని మూలిక (మురళీలు) సదా వెంట ఉంచుకోవాలి. దీని ద్వారా వెనుక వచ్చిన వాళ్ళు ముందుకి వెళ్ళిపోతారు. దీనినే తీవ్రపురుషార్థం అంటారు. ఎందుకంటే ఇది సెకన్ల వ్యాపారం.

**శివపరమాత్మ మహావాక్యం:-** (2-4-70) ఎంత పనిలో వున్నాకానీ మధ్యమధ్యలో ఒక సెకండు తీసి మాటలకు అతీతంగా అయ్యే అభ్యాసం చెయ్యాలి. దీని ఆధారంగా ప్రత్యక్ష రూపం తయారవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (5-4-70) ఎవరికైతే విస్తారాన్ని మలుచుకునే స్థితి వస్తుందో వారు బాబాసమాన స్థితిని పొందుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-6-70) దినచర్య సరిగా లేకుంటే సమయాన్ని సఫలం చేసుకోలేరు. సమయం సఫలం కాకుంటే కార్యం సఫలం అవ్వదు. నా సంస్కారం ఇంతే అని సంస్కారంపై దోషం పెట్టి పురుషార్థం చెయ్యటం మానకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:-**(3-12-70) పురుషార్థంలో ఓడిపోయినవారు కేవలం ఓటమే కాదు ధర్మరాజు శిక్షలు కూడా అనుభవించాలి. భవిష్యత్తులో ఉన్నత పదవి పొందలేరు. దేవతలకు హారాలు చేసేవారిగా అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-**(9-12-70) పురుషార్థానికి ముఖ్య ఆధారం గ్రహించేశక్తి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-3-71) అతీతం అవ్వటానికి పురుషార్థం వుంది గాని అందరికీ ప్రియంగా అవ్వటానికి పురుషార్థం లేదు. అతీతం అనగా ఆత్మలో ఏవైతే పాత సంస్కారాలు వున్నాయో వాటి నుంచి మొదట అతీతం అవ్వాలి. ఈరోజుల్లో స్నేహం స్వార్థంతో వుంటోంది. దీని ఆధారంగా ఆత్మలు తగుల్పాటులో వుండిపోతున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (29-4-71) స్మృతిలో ప్రతీ సెకను నాకు పరీక్ష జరుగుతోందని అనుకోవాలి. దృష్టిలో చదివించే బాబా, నేను చదువుకునే విద్యార్థిని అని వుంటే ఫెయిలవ్వరు. సదా ఈ పురుషార్థం చెయ్యాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-1-71)** ఎవరు అసంతుష్టం చేసినా స్వయం సంతుష్టంగా వుంటే ఇతరులు కూడా మీ స్థితి ద్వారా సంతుష్టం అవుతారు. ఇతరుల లోపం తమ లోపంగా భావించి నడిస్తే స్వయం కూడా సంపూర్ణం అవుతారు. ఫలానా కారణంగా నా పురుషార్థం నడవటంలేదు అని భావించకండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (24-10-71)** బేహద్దులో ఉండే పురుషార్థం ద్వారా హద్దు స్వతహాగానే సమాప్తి అవుతుంది. భక్తి ఆత్మల వలె హద్దు సమాప్తి అయిన తరువాత బేహద్దులోకి వస్తామని భావించకండి. ఇప్పుడా సమయం సమాప్తి అయిపోయింది.

**శివపరమాత్మ మహావాక్యం:- (14-3-72)** ఉల్లాసము సోమరితనాన్ని సమాప్తి చేస్తుంది. సోమరితనం కూడా విశేష వికారం. అది ఆత్మలో ఏవిధంగా విఘ్నం వేస్తుందంటే ఆలోచిస్తాము, చేస్తాము, చేసి తీరతాము అయిపోతుంది, రేపటి నుంచి చేస్తాము, ఫలానా వారు చేస్తే చేస్తాము... ఇవన్నీ సోమరితనపు మధురమైన నిద్రలు. సోమరితనం బాబా నుండి దూరం చేస్తూ మోసం చేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (9-5-72)** జ్ఞానానికి విరుద్ధంగా ఏ వస్తువునైనా స్వీకరిస్తే జ్ఞానీ కాదు, అజ్ఞాని అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (8-6-72)** ఒకవైపు సూక్ష్మ అభిమానం, రెండవవైపు తెలివితక్కువతనం ఇవి పురుషార్థాన్ని బలహీనం చేస్తున్నాయి. అభిమానం కారణంగా ఎవరైనా ఉన్నతి కొరకు సైగ చేసినా సూక్ష్మ సహనశక్తి యొక్క ధారణ లేని కారణంగా అర్థం చేసుకోవటం లేదు. స్వమానంలో ఉంటూ నిర్మాణంగా వుంటే అభిమానం సంపూర్ణంగా సమాప్తి అవుతుంది. పాయింట్సు వినటం మరియు వినిపించటాన్ని వేదాంతం అంటారు. వేదాంతం యొక్క ప్రభావం అల్పకాలికంగా పడ్తుంది. స్వమానం యొక్క ప్రభావం సదాకాలికంగా పడుతుంది. సంకల్పంలో అపవిత్రత లేకపోతేనే స్వమానంలో వుండగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-7-72)** ప్రవృత్తిలో ఉండి మా ఇల్లు, మా సంబంధీకులు అనుకుంటే మోహం వస్తుంది. బేహద్ బాధ్యత స్వతహాగా మోహాన్ని తగ్గిస్తుంది. హద్దులో ఉండి కర్తవ్యం నిలుపుకుంటున్నామని అనుకుంటున్నారు. బ్రాహ్మణాత్మలైన మీరు సమయాన్ని, సంకల్పాన్ని వ్యర్థం చేస్తున్న కారణంగా ఇతరాత్మల భాగ్యాన్ని తయారు చెయ్యటానికి బదులు పాడు చెయ్యటానికి నిమిత్తం అవుతున్నారు. మీ అలౌకిక నడవడికలో వైరాగ్యం లేని కారణంగా అలౌకిక బాబాతో సంబంధం నుండి వారు వంచితమౌతున్నారు. సదా మీ స్మృతిని పరివర్తన చేసుకునే పురుషార్థం చెయ్యండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (4-5-72)** ఒక్క సెకండులో మిమ్మల్ని మీరు అలౌకిక స్థితిలో స్థితులు చేసుకోవాలి. వారినే తీవ్ర పురుషార్థి అంటారు. ఏదైనా విషయంలో 90% వుండి 10% శాతం తక్కువగా ఉంటే ప్రాలబ్ధం కూడా అంత శాతం తగ్గిపోతుంది. ఈ సూక్ష్మ తేడా వలన నెంబరు మారిపోతుంది. పురుషార్థం చూస్తే పైకి అందరిదీ ఒకేలాగ కన్పిస్తుంది. లోతైన రూపంలో చూస్తే తేడా వస్తుంది. సంగమయుగం యొక్క ఒక్క సెకండు యొక్క అనుభవం ప్రాప్తిలో కొన్ని సంవత్సరాలతో సమానం.

**శివపరమాత్మ మహావాక్యం:- (30-5-73)** ఇప్పుడు శివబాబా మరియు సహయోగి శ్రేష్టాత్మలు కూడా పురుషార్థి ఆత్మలకు ఒకటికి వేల రెట్లు, సహయోగం ఇచ్చి, తోడు ఇచ్చి, స్నేహమిచ్చి మరియు సంబంధ రూపంలో బలమిచ్చి ముందుకు తీసుకు వెళ్తున్నారు. కానీ కొద్ది సమయం తర్వాత ఆ సహాయం కూడా ఆగిపోతుంది. అందువలన ఎంత తీసుకోవాలంటే అంత ఇప్పుడే తీసుకోండి తరువాత తండ్రి రూపంలో స్నేహం ఇవ్వడానికి బదులు ఉన్నత న్యాయాధికారి అవుతారు. న్యాయాధికారి ముందు ఎంత స్నేహ సంబంధీకులైనా కానీ నియమమంటే నియమమే. ఆ సమయంలో సహాయం లభించదు. పశ్చాత్తాపం భయంకరంగా పొందుతారు. ఎప్పుడైతే జీవితంలో నిజసంస్కారాలు వుంటాయో వాటికొరకు ఆత్మ ప్రత్యేక పురుషార్థం చేయవలసిన అవసరం లేదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-6-73)** నాలుగు సబ్జక్టులలో ఫుల్ పాసయ్యే పురుషార్థం చెయ్యాలి. లేనిచో చంద్రవంశం (త్రేతాయుగీ జన్మలు) లోకి వెళ్తారు.

శివపరమాత్మ మహావాక్యం:- (21-7-73) ఇప్పుడు జ్ఞానం కోర్సును రివైజ్ చేసుకోవాలి. విధి ద్వారా సిద్ధిని పొందే జడ్జిమెంట్ చేసుకోవాలి. ఇప్పటికీ ఇంకా "టూ లేట్" (బాగా ఆలశ్యం) బోర్డు రాలేదు. ప్రాప్తి పొందవలసిన సమయం ఇప్పటికే చాలా అయిపోయింది, కొద్దిగా ఉంది. పశ్చాత్తాప సమయంలో ప్రాప్తి ఉండదు. ఈ కొంచెం అవకాశం నిమిత్తాత్మలయిన మీ కొరకు ఆగి వుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (23-1-74) మంచి అవకాశం లభిస్తే ఆ ఆనందంలో వుండి పురుషార్థం నుంచి వంచితం అవ్వకూడదు. ఏవిధంగా అయితే చేప నీటితోనే జీవితం యొక్క అనుభవం చేసుకుంటుంది. తగుల్పాటు నీటితో ఉంటుంది. అప్పుడప్పుడు ఒక సెకండు బయటకీ వచ్చినప్పటికీ మరలా లోనికి వెళ్ళిపోతుంది. అదేవిధంగా కర్మేంద్రియాల ఆధారంగా బాహర్ముఖతలోకి వచ్చినా, ఆకర్షణ సాగరునితో (శివబాబా) ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (28-1-74) ఇప్పుడు మీ ఎదురుగా సేవ యొక్క ఫలితం సాధనాల రూపంలో మరియు మహిమ రూపంలో లభించే సమయం. ఈ సమయంలో ఈ ఫలితాన్ని స్వీకరిస్తే కనుక అంతిమమెట్టు అయిన కర్మాతీత స్థితి, సంపూర్ణ తపస్వి మరియు అతీంద్రియసుఖప్రాప్తి యొక్క ఫలం పొందలేరు. జీవితం మరియు పురుషార్థం ఏ వ్యక్తి, వస్తు, వైభవాల ఆధారంగా ఉండకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (21-1-80) పురుషార్థిని అని భావిస్తే ఒకొక్కసారి సోమరిగా అయిపోతారు. శ్రేష్ఠ ప్రాలబ్ధీకులం అని భావించి ప్రతీ అడుగు వెయ్యండి. స్వయంగా పరమపిత శివపరమాత్మ సర్వసంబంధాల అనుభూతితో నడిపిస్తున్నారు అని భావించండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (12-12-83) స్వ అభ్యాసంలో సోమరితనంగా అవ్వవద్దు. ఎందుకంటే అంతిమంలో విశేష శక్తుల యొక్క అభ్యాసం కావాలి. ఆ ప్రాక్టికల్ పరీక్ష ద్వారానే నెంబరు లభిస్తుంది. అశాంతిలో కూడా ఏకాగ్రతాశక్తి ద్వారా ఒకరిలోనే లీనం అయి ఉండాలి, ఈ అభ్యాసం చాలా అవసరం. మధ్యమధ్యలో కొంత సమయం కొన్ని నిమిషాలు తీసి ఏకాగ్రతను అభ్యాసం చెయ్యండి. ఇలా దినమంతటిలో కొన్ని నిముషాలు కలిస్తే కొన్ని గంటలవుతుంది. ఈ అభ్యాసం ఎందుకనగా నిరాశా ఆత్మలు అనేకులు దాహంతో వస్తారు. వారి కోరిక తక్కువ సమయంలో పూర్తి చెయ్యవలసి ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (29-4-94) శక్తిశాలి కర్మకి, శుభభావనకి, శ్రేష్టకామనకి ఫలం స్వతహాగానే లభిస్తుంది. సర్వప్రాప్తులూ వాటంతట అవే మీ వెనుక నీడలా వస్తాయి. మీరు కేవలం జ్ఞాన సూర్యుని ద్వారా లభించిన శక్తుల యొక్క ప్రకాశంలో నడవండి. అప్పుడు సర్వ ప్రాప్తులు నీడ వలె మీ వెనుక వస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (11-4-92) సేవలో నిమిత్తం అయిన వారికి కష్టం ఇవ్వకూడదు. మన సోమరితనంతో ఎవరినీ శ్రమ పెట్టకూడదు. మీ వస్తువులని మీరు సంభాళించుకోవటం ఇది కూడా జ్ఞానం.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-3-85) మనసు శ్రమ చేస్తే అంటే బలహీన రచన చేస్తే దానిని మరలా తప్పక పాలన చెయ్యవలసి ఉంటుంది. అంగవైకల్యం గల పిల్లలు జన్మతీసుకుంటే వారిని పాలన చేయవలసి ఉంటుంది కదా! ఇట్టి సృష్టి ఈశ్వరుడే ఇస్తున్నాడని నెపం పెడ్తున్నారు. అలాగే మీరు మనసును పాడుచేసుకుని వ్యర్థ రచన చేసుకుని మరలా బాబాను అడుక్కుంటున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (6-12-87) స్వమానంలో ఉండే ఆత్మకి అభిమానము, అవమానము అంటే ఏమిటో తెలియదు. వీరు ఇతరులను మనస్సు ద్వారా ముందు పెడ్తారు. ఇతరులు తిరిగి వీరిని కూడా ముందుంచుతారు. ప్రకృతి కూడా వీరిని సన్మానం చేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (14-1-90) వ్యర్థం చాలా నష్టం చేస్తుంది. శారీరక శక్తి, సమయం వ్యర్థంగా పోతాయి. వ్యర్థం మాట్లాడే వారి గుర్తు చిన్న విషయాన్ని చాలా పెద్దది చేసి చెప్తారు. తక్కువగా, నెమ్మదిగా, మధురంగా మాట్లాడండి. హద్దుదాటి వేళాకోళం చేయటం, అక్కడ ఇక్కడ సమాచారం కలిపి వినిపించటం, సేవ చేసే సహయోగుల యొక్క బలహీనతలు వినిపించటం, అయుక్తీయుక్త మాటలు ఇవి వ్యర్థంలో లెక్కించబడతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (3-11-92)** ఎప్పుడైతే **99%** సంకల్పం, మాట, కర్మ రాయల్టీగా ఉంటుందో అప్పుడు భవిష్యత్‌లో కూడా ఉన్నత కుటుంబంలోకి వస్తాను అని భావించండి. మేము వచ్చేస్తాము అని ఆలోచించకండి. సంపన్నంగా కాకపోతే **1%** ఫ్రీ ఇస్తున్నాను. కానీ **99%** రాయల్ సంస్కారము మాట, సంకల్పం స్వతహాగానే ఉండాలి. మాటిమాటికి యుద్ధం చెయ్యకూడదు. స్వతహా సంస్కారం అయిపోవాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (14-12-94)** సమర్ధమాటలు అంటే ఆ మాటలలో ఏ ఆత్మకి అయినా ప్రాప్తి యొక్క భావం లేదా సారం అనుభవం కావాలి. సారం లేకపోతే జమాఖాతా లేనట్లే.

**శివపరమాత్మ మహావాక్యం:- (27-4-72)** ఏదైనా విషయంలో ఎక్కువ పురుషార్ధం చేయవలసి వచ్చినపుడు నా అదృష్టం ఇంతే ఉంది అనే సంకల్పం వస్తోందా? పురుషార్ధం తర్వాత కూడా సఫలత రాకపోతే నా అదృష్టంలో ఇలా ఉంది అని భావిస్తారు కదా! సఫలత లభించకపోవడానికి కారణం ఏమిటి? మీ పద్ధతి ప్రకారము పురుషార్ధం చేసినా సఫలత రాకపోతే ఏమంటారు? డ్రామాలో అలా ఉంది అంటారు. డ్రామా యొక్క తయారయిన అదృష్టమే తీసుకువచ్చింది కదా? నేను పురుషార్ధం చేసినా కానీ ఏదొక అసఫలత వస్తుంది అని పురుషార్ధులు ఎప్పుడూ ఇలా భావించకూడదు. సదా ఏదైతే పురుషార్ధం చేస్తామో అది ఎప్పుడు వ్యర్ధంగా పోదు అని భావించాలి. ఒకవేళ సరైన పద్ధతిలో పురుషార్ధం చేస్తే ఇప్పుడు కాకపోతే ఎప్పుడైనా తప్పకుండా సఫలత వస్తుంది. అసఫలత యొక్క రూపం చూడకుండా "ఇది పరీక్ష దీనిని దాటిన తర్వాత పరిపక్వత వస్తుంది" అని భావించాలి. అది అసఫలత కాదు, మీ పురుషార్ధం యొక్క పునాదిని గట్టిగా చేసే సాధనం. అదేవిధంగా అసఫలతలో సఫలత ఇమిడి ఉంది అని భావించి ముందుకు వెళ్ళాలి. ఒకవేళ పురుషార్ధం మంచిగా ఉంటే అసఫలత అనే మాటే బుద్ధిలోకి రాదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-6-74)** సాధారణ ఆత్మలకి కూడా అల్పకాలిక సిద్ధి లభిస్తుంది. కనుక ఎంత అథార్టీలో ఉంటున్నారు. ఇక్కడ సర్వసిద్ధులు లభిస్తున్నాయి. **1.** నిరోగిగా అయ్యే సిద్ధి **2.** ప్రకృతి తత్వాలని వశం చేసుకునే సిద్ధి **3.** దుఃఖి, అశాంతి ఆత్మని అవినాశి ధనవాన్‌గా, సదా సుఖీగా చేసే సిద్ధి **4.** నిర్బలాత్మలని మహాబలవాన్‌గా చేసే సిద్ధి. **5.** సంకల్పాలని ఒక సెకండు ఏవిధంగా మరియు ఎక్కడ కావాలంటే అక్కడ స్థిరం చేసుకునే లేక సంకల్పాన్ని వశం చేసుకునే సిద్ధి. **6.** పంచవికారాల రూపి మహాభూతాలని వశం చేసుకునే సిద్ధి **7.** నయనహీనులను త్రినేత్రిగా చేసే సిద్ధి. **8.** అనేక పరిస్థితులు, అలజడులలో మూర్ఛపోయే ఆత్మని స్వస్థితి ద్వారా మేల్కొల్పే సిద్ధి **9.** భ్రమించే ఆత్మలకి సదాకాలిక గమ్యాన్నిచ్చేసిద్ధి. **10.** జన్మ జన్మాంతరాలూ ఆయువుని పెంచుకునే సిద్ధి. **11.** అకాల మృత్యువుల నుంచి రక్షించుకునే సిద్ధి. **12.** రాజ్యభాగ్యం లేదా సింహాసనం పొందే సిద్ధి. ఈవిధంగా సర్వసిద్ధులు విధి ద్వారా పొందే ఆత్మలు సదా నషాలో ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-3-90)** శివబాబా ఈ గుహ్యరహస్యం కూడా చెప్తారు. ఎవరైతే విశేషంగా ప్రగతి యొక్క భట్టీ పెట్టుకుంటారో వారికి శివబాబా నుండి మరింత ఆశీర్వాదాలు అనే బహుమతి లభిస్తుంది. స్థూల బహుమతి గొప్ప విషయం కాదు. కానీ విశేషంగా ఆ ఆత్మపట్ల శివబాబా దగ్గర సెకను సెకను యొక్క టి.వి. ఉంటుంది. ఒకే సమయంలో అందరినీ చూడగలరు. అందువలన ఎవరైతే మనసుతో స్వవున్నతి కొరకు సంకల్పం చేస్తారో వారికి శివబాబా నుండి ఆశీర్వాదాలు లభిస్తాయి. ఆరోజు మీరు విశేషంగా ఆశీర్వాదాలు యొక్క అనుభవం చేసుకోగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-3-91)** వారసత్వం ప్రతి ఆత్మకి బాబా నుండే లభించాలి కదా! బాబాని నిందించినా కూడా బాబా ముక్తి యొక్క వారసత్వం ఇస్తారు. మొత్తం విశ్వం యొక్క సర్వ ఆత్మలకు ముక్తి అయినా, జీవన్ముక్తి వారసత్వం అయినా తప్పకుండా లభించాలి. ఎందుకంటే బాబా సృష్టిపై అవతరించిన పిల్లలని వారసత్వం నుంచి వంచితులు చేయడంలేదు. బాబా వారసత్వం ఇవ్వాలి. తీసుకున్నా, తీసుకోకపోయినా బాబా అయితే ఇవ్వాలి మరియు సర్వ ఆత్మలకు బాబా నుండి వారసత్వం లభించనప్పుడే తండ్రి అని పిలుస్తారు

కదా! తండ్రి యొక్క అర్ధమే వారసత్వం ఇచ్చేవారు. ఏ ధర్మంలోకి వెళ్ళిపోయినా తండ్రి అంటూ స్మృతి చేస్తారు కదా! ఒక ఆత్మ కూడా వారసత్వం తీసుకోకుండా ఉండదు. కనుక సాకార సృష్టిలో పాత్ర అభినయిస్తున్న పిల్లలకి వారసత్వం ఇవ్వకపోతే తండ్రి అని ఏవిధంగా అంటారు? కానీ మీరు ప్రత్యక్షంగా వారసత్వం తీసుకుంటున్నారు, గ్రహించి తీసుకుంటున్నారు. మీరు ప్రత్యక్ష సంబంధంలో నిమిత్తంగా సాకార బ్రహ్మ అయినా కానీ బ్రహ్మతో యోగం జోడించడం లేదు, బాబాతో జోడిస్తున్నారు. బ్రహ్మబాబా కూడా చెప్తున్నారు. బాబాని స్మృతి చేయండి అని. నన్ను స్మృతి చేయండి అని చెప్పటంలేదు. తండ్రి ద్వారా తప్ప పూర్తి వారసత్వం ఎప్పుడు కూడా ఏ సంబంధం నుండి లభించదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (31-3-86)** ఇది చివరి అవకాశం కాదు తీవ్రమైన అవకాశం. ఏ విషయం అయినా స్వార్ధం లేకుండా మనస్సుతో త్యాగం చేస్తే దానికి చాలా భాగ్యం లభిస్తుంది. స్వార్ధ త్యాగానికి భాగ్యం లభించదు. నిస్వార్ధ త్యాగానికి చాలా భాగ్యం లభిస్తుంది. శివబాబా పిల్లలందరినీ ఒకరికంటే ఒకరిని ఎక్కువగా చూస్తున్నారు. నెంబర్ తెలిసినప్పటికీ ఇపుడు నెంబర్‌వారీగా చూడటం లేదు. అందరినీ మొదటి నెంబర్ దృష్టితో చూస్తున్నారు. ఎందుకంటే ఇప్పుడు కూడా ముందుకి వెళ్ళే అవకాశం ఉంది. కానీ సమయం తక్కువగా ఉంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (31-12-92)** వ్యర్ధంపై విజయం పొందితే మొదట వస్తారు. వ్యర్ధంపై విజయం పొందకపోతే మొదట నెంబర్‌లోకి రారు. ఇప్పుడు సంకల్పంలో, మాటలో, కర్మలో, సంబంధ సంపర్కంలో వ్యర్థఖాతా ఉంది. పూర్తిగా సమాప్తి కాలేదు. అందువలన అప్పుడప్పుడు వస్తుంది. కానీ లక్ష్యం గమ్యానికి తప్పకుండా చేరుస్తుంది. వ్యర్ధాన్ని ఆగిపోమనగానే ఆగిపోవాలి. ఆపుచేసే శక్తి వస్తే పాత ఖాతా సమాప్తి అయిపోతుంది. ఇంత శక్తి ఉండాలి. ఇది పరమాత్మ సిద్ధి.

**శివపరమాత్మ మహావాక్యం:- (93 సం॥)** కొంతమంది పిల్లలకి దగ్గరదృష్టి బలహీనంగా ఉంది కానీ దూరదృష్టి చాలా తేజంగా ఉంది. దగ్గర దృష్టి అంటే స్వయాన్ని చూడటం, స్వయాన్ని మార్చుకోవటం మరియు దూరదృష్టి అంటే ఇతరులని చూడటం, వారిలో కూడా బలహీనతలు చూడటం, విశేషత కాదు. అందువలన ఉత్సాహ ఉల్లాసాలలో తేడా వస్తుంది. పెద్దపెద్దవారు కూడా అలా చేస్తున్నారు. మేము చిన్నవారము. బలహీనతలని చూసే దూరదృష్టి మోసం చేస్తుంది. అందువలన ప్రతిజ్ఞని ప్రత్యక్షంలోకి తీసుకురావటంలేదు. అర్ధమైందా! కారణం ఏమిటి? ఇప్పుడు స్క్రూ బిగించడం వస్తుందా? "తెలివి" అనే స్క్రూడ్రైవర్ ఉంది కదా!

**శివపరమాత్మ మహావాక్యం:- (23-12-94)** ఎవరు స్వభావ సంస్కారాలలో, సంబంధ సంపర్కాలలో తేలికగా ఉంటారో వారు సర్వులకి ప్రియంగా మరియు అతీతంగా ఉంటారు. ఎందుకంటే బ్రాహ్మణ స్వభావం ఉండాలి. వేరే స్వభావం కాదు. బ్రాహ్మణులు అంటే అందరి మనస్సుకీ ఇష్టమైనవారు స్వభావ సంస్కారాలు, సంబంధ సంపర్కాలలో ఇంతకుముందు కూడా విన్పించాను. మెజారిటీ 95% మనసుకి ప్రియంగా ఉండాలి. 5% కూడా అవకాశం ఇస్తున్నాను. అంతిమం వరకూ కాదు ఇప్పుడు ఇస్తున్నాను. కానీ 95% అందరి మనసుకీ ఇష్టమైనవారిగా అంటే అందరితో తేలికగా ఉండాలి. ఆ తేలికతనం మాటలో, కర్మలో మరియు వృత్తిలో అనుభవం అవ్వాలి. నేను అయితే తేలికగానే ఉన్నాను. కానీ ఇతరులు నన్ను అర్థం చేసుకోవటంలేదు అని భావించకండి. ఇతరులు మిమ్మల్ని గ్రహించటంలేదు అని చాలామంది ఇదే మాట అంటున్నారు. ఒకవేళ వాళ్ళు గుర్తించకపోతే మీరు మీ ఆత్మిక శక్తితో వారికి గుర్తింపు ఇవ్వండి. మీ కర్మని, వృత్తిని పరివర్తన చేయండి. దీనిని పరివర్తన చేయటంలో సహనశక్తి అవసరం.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-12-94)** అభిమానం అనేది అనేక రకాలుగా వస్తుంది. తమ బుద్ధి యొక్క అభిమానం, తమ శ్రేష్ఠ సంస్కారాల అభిమానం, తమ మంచి స్వభావం యొక్క అభిమానం, తమ విశేషతల అభిమానం, తమలో ఉన్న ఏదో ఒక విశేష కళ యొక్క అభిమానం, తమ సేవలో సఫలత యొక్క అభిమానం. ఈ సూక్ష్మ అభిమానం దేహభ్రాంతి కంటే సూక్ష్మమైనది. అభిమానానికి ద్వారం ఏమిటో మీకు తెలుసు కదా? నేను


మరియు నాది, ఇవే అభిమానానికి ద్వారాలు. అందువలన ఫరిస్తా అంటే కేవలం దేహభ్రాంతికి, దేహ ఆకర్షణకి, స్థూల సంబంధాలకి అతీతం అని కాదు కానీ ఫరిస్తా అంటే సూక్ష్మ దేహాభిమానం, సంబంధంతో కూడా అతీతం.

**శివపరమాత్మ మహావాక్యం:- (19-1-95)** ఎవరితో ప్రేమ ఉంటుందో ఆ ప్రేమకి గుర్తు తోడుగా ఉండటం. తోడుగా ఉండటం అంటే ఆబూలో ఉండటం అని కాదు. ఆబూలో చూడండి కొంచెం సంఖ్య ఎక్కువయ్యే సరికి నీళ్ళ ఇబ్బంది వచ్చేసింది. అందువలన సాకారంలో తోడుగా ఉండటం కాదు కానీ మనసులో తోడు నిలుపుకోకపోతే మధువనంలో ఉన్నా దూరంగా ఉన్నట్లే మరియు దేశం యొక్క చివరి ప్రదేశంలో ఉంటూ కూడా మనస్సుతో సమీపంగా ఉంటే వారు వెంట ఉన్నట్లే, అందువలన శివబాబాని మనోభిరాముడు అని అంటారు కానీ శరీర రాముడు అని అనరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-1-95)** జీవితంలో, పురుషార్థంలో సహజంగా ఉండడం సహజ యోగం కాదు. ఎందుకంటే సహజంగా ఉండటం వలన శక్తులు గుప్తం అయిపోయి ప్రత్యక్షం అవ్వవు. సాధనాలు సేవ కోసమే కానీ స్వయానికి విశ్రాంతిని ఇచ్చేటందుకు కాదు. ఇప్పుడు ఆ డన్‌లప్ పరుపులు, తలగడలను తీసేయండి. పట్టారాణులు, రాజులుగా అవ్వండి. పట్టాపై నిద్రపోండి కానీ స్థితి పట్టపురాణీ, రాజుగా ఉండాలి. ఆదిలో సేవా సమయంలో సాధనాలు ఉండేవి కాదు కానీ సాధన ఎంతో శ్రేష్ఠంగా ఉండేది. ఆదిలో సాధనయే ఇంత వృద్ధి చేసింది. సాధన అనే బీజాన్ని విస్తారంలో దాచకండి. ఇప్పటి నుండి మరలా బీజాన్ని ప్రత్యక్షం చేయండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-3-95)** పశ్చాత్తాప పడటం మంచిదే ఎందుకంటే పశ్చాత్తాపం పరివర్తన చేయిస్తుంది కానీ ఎక్కువ సమయం దానిలో ఉపయోగించకండి పశ్చాత్తాపంతో ఏడుస్తూ ఉండేవారంతా ఏడుస్తూనే ఉంటారు. పశ్చాత్తాప పడ్డారు చాలా మంచిది కానీ పశ్చాత్తాప పడాలి మరియు ప్రాప్తి యొక్క సంతోషం రావాలి. ఒక సెకనులో నిర్ణయం చేయండి. ఇది చేయాలా, వద్దా అని ఇంతకు ముందు చెప్పాను కదా నాట్ మరియు డాట్ ఈ రెండు మాటలనూ జ్ఞాపకం ఉంచుకోండి. ఆలోచించకండి, బిందువు పెట్టేయండి. నాలుగు గంటలు ఏడ్చారు. కన్నీళ్లు రాలేదు కానీ మనసులో ఏడ్చారు. అరగంట కన్నీళ్ళు వచ్చాయి మరియు నాలుగు గంటలు మనసులో ఏడ్చారు. ఇది చాలా ఎక్కువ అంతగా పశ్చాత్తాప పడకండి. పశ్చాత్తాపానికి కూడా హద్దు ఉంచుకోండి. బ్రహ్మాకుమారీ కుమారులు అని అందరూ పిలుచుకుంటారు. శివకుమారీ, కుమార్ అని ఎవరూ అనరు కదా! అంటే బ్రహ్మాబాబాతో ఎక్కువ ప్రేమ ఉంది. బ్రహ్మాబాబాకి కూడా సదా పిల్లలపై ప్రేమ ఉంటుంది. పాత స్వభావసంస్కారాలే త్యాగం యొక్క భాగ్యాన్ని సమాప్తి చేసేస్తాయి. అందువలన బాబా బ్రాహ్మణులకి మరింత అండర్‌లైన్ చేయిస్తున్నారు. త్యాగాన్ని కూడా త్యాగం చేయండి. నేను త్యాగిని అనే అభిమానాన్ని కూడా త్యాగం చేయాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-1-95)** దేహ సంబంధీకుల యొక్క త్యాగం అనేది గొప్ప విషయం కాదు. కానీ దేహం యొక్క పాత స్వభావ సంస్కారాల యొక్క త్యాగం కావాలి. సంబంధీకుల యొక్క త్యాగం అయితే ఇతర ధర్మాలవారు కూడా చేస్తున్నారు. కానీ స్వభావ సంస్కారాలను వంశసహితంగా త్యాగం చేయాలి. కేవలం త్యాగం కాదు. సర్వ వంశం, అంశం కూడా ఉండకూడదు వారినే సర్వస్వత్యాగి అంటారు. ఒకవేళ అంశమాత్రంగా అయినా కానీ దేహం యొక్క స్వభావ సంస్కారాలు ఉండిపోతే అవి సమయానుసారంగా వంశం అయిపోతాయి.



**శివపరమాత్మ మహావాక్యం:- (16-7-69)** ముందు ముందు చాలా మంచి దృశ్యాలు చూస్తారు. ఆ దృశ్యాలు మీలో పరివర్తనని తీసుకువస్తాయి, మీ విలువని పెంచుతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (24-1-70)** సమయానికి ముందుగానే మిమ్మల్ని మీరు పరివర్తన చేసుకుంటే ఒకటికి లక్ష రెట్లు ఫలితం ఉంటుంది. సమయానుసారంగా పరివర్తన అయితే మార్కులు సమయానికి వెళ్తాయి. కారణం సమయం టీచరు అయ్యింది.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-1-70)** ఇప్పటివరకు రెండు ఈలలు మ్రోగాయి. **1** మమ్మా (ఆదిలో యజ్ఞ మాత)

**2.** బ్రహ్మాబాబా అవ్యక్తమవ్వటం. రెండు ఈలలు తయారయ్యేటందుకు, మూడవ ఈల ప్రయాణమయ్యేటందుకు. మూడవ ఈల మ్రోగిన తర్వాత మిగిలిపోయినవారు ఇక ఉండిపోతారు. అంటే ఇప్పుడు కొంచెం సమయమే ఉంది. కనుక మూడవ ఈల మ్రోగే లోపు వ్యర్థ సంకల్పాలు అనే బెడ్డింగ్‌ను, సమస్యలు అనే పెట్టెను సర్దుకుని తయారుగా ఉన్నప్పుడు మాత్రమే వెళ్ళగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (8-6-72)** నింద - స్తుతి, జయం - పరాజయం, సుఖం - దుఃఖంలో సమానత ఉండాలి. దీనినే సంపూర్ణ స్థితి అంటారు. దుఃఖంలో కూడా ముఖంలో దుఃఖం యొక్క అలకు బదులు సంతోషం యొక్క అల కన్పించాలి. నింద వింటున్నప్పటికీ కూడా ఇది నింద కాదు, సంపూర్ణస్థితిని సమీపంగా తీసుకువచ్చేటందుకు, నన్ను పరిపక్వం చేసేటందుకు మహిమా యోగ్యమైన మాట అని అనుభవం చేసుకోవాలి. దృష్టిలో కొద్దిగా కూడా వీరు శత్రువులు, వీరు మంచి చేసేవారు అనే ఆలోచన కూడా ఉండకూడదు. దీనినే శుభ చింతక ఆత్మిక కళ్యాణకారి దృష్టి అంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (19-7-72)** శివబాబా కూడా ఎవరికైనా శిక్షణ ఇచ్చేటప్పుడు మొదట స్వమానం ఇచ్చి తరువాత శిక్షణ ఇస్తారు. ఈరోజుల్లో ఎవరు వచ్చినా గౌరవం కోసం వస్తారు. అందువలన అగౌరవపరచకండి. మొదట గౌరవం ఇచ్చి తరువాత సత్యం తెల్పండి. వారి విశేషతలు మొదట గ్రహించి వర్ణన చెయ్యండి. తర్వాత వారి బలహీనతలు చెప్పండి. ఆపరేషన్ చేసేటప్పుడు మొదట ఇంజక్షన్ ఇచ్చి తెలివిని మరిపింప చేస్తారు కదా!

**శివపరమాత్మ మహావాక్యం:- (20-2-74)** అక్కయ్య, అన్నయ్య అనే భావన కంటే ఉన్నత భావన ఇరువురిలోను ఆత్మనే చూడటం. ఈ పరివర్తనా స్థితి ద్వారానే పాండవులు పరమాత్మను పతిగా చేసుకుని ఉన్నతి పొందారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (13-9-75)** పరివర్తనా శక్తి లేని కారణంగా అనుకున్నా కానీ, సాధనాలు ఉన్నా కానీ, సాంగత్యం చేస్తున్నా కానీ, నియమాలు పాటిస్తున్నా కానీ, స్వయాన్ని బ్రాహ్మణులుగా పిలిపించుకుంటున్నా కానీ సంతుష్టంగా ఉండటం లేదు. పరివర్తనాశక్తి సర్వశక్తివంతుడైన బాబాకి మరియు సర్వ శ్రేష్ఠ ఆత్మలకి సమీపంగా తీసుకువెళ్ళే ముఖ్యసాధనం. పరివర్తనాశక్తి లేకపోతే అన్ని ప్రాప్తులనుంచి వంచితం అయిపోయినట్లుగా అనుభవం చేసుకుంటారు. అనేక రకాలైన కోరికలు, ఆశల యొక్క విస్తారం తుఫానుగా మారిపోతుంది. ప్రకృతి, వ్యక్తులు, పరివర్తనాశక్తిగల ఆత్మను ఏమీ చెయ్యలేవు. ఎందుకంటే వారు సదా బాబాతో కంబైండ్ స్వరూపాన్ని నిరంతరం అనుభవం చేసుకుంటారు. పరివర్తనాశక్తిగల ఆత్మకు ఎదురుగా శస్త్రాలు శక్తివంతముగా ఉన్నా గాని నిర్బలం అయిపోతాయి. పరివర్తనాశక్తి ముందు ప్రకృతి పంచతత్వాలు సంకోచించి ఏమీ చెయ్యకుండా ఒక అడుగు దూరంలో ఉండిపోతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (21-6-75)** రీతి (విధానం) నేర్చుకునేటందుకు బాబా ద్వారా లభించిన శక్తులను కార్యంలో ఉపయోగించాలి. ఇది ఈశ్వరీయ నియమం. ఉపయోగించినపుడే అవి వృద్ధి పొందుతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-12-78)** మీ అనుభవాలను ఉల్లాసంతో, బాబాపై స్నేహంతో ఇతరులకు వినిపిస్తే కొందరు ఆత్మలు పరివర్తన అవుతారు. ఈవిధంగా ఒకరి పరివర్తన అనేకుల పరివర్తనకు ఆధారమౌతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-1-80)** సంపన్నం అయ్యే వరకు సంకల్పాలు వస్తాయి అని ఆలోచించకండి. సంకల్పం అనే బీజాన్ని యోగాగ్నిలో కాల్చేయండి. చాలాకాలం యొక్క ఈ అభ్యాసం అంతిమంలో పాస్ చేస్తుంది. ఇదే మనసా పరివర్తన. అంతిమంలో ఇతరాత్మల సేవ కోసమే సమయం లభిస్తుంది. అప్పుడు పురుషార్ధి స్వరూపం ఉండదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** వరదాని అంటే తమ శక్తుల ద్వారా వాతావరణం తయారుచేసి ఆ వాతావరణం ద్వారా ఆత్మలను పరివర్తన చెయ్యాలి. మహాదాని అంటే నిర్భలం అయిన వారికి, మానసికంగా బలహీనంగా ఉన్నవారికి, అసమర్ధ ఆత్మలకి ఎక్కువ బలం ఇచ్చే ఆత్మిక దయాహృదయులుగా అవ్వాలి. ఒక్కొక్కసారి మాయపై దయ చూపిస్తున్నారు. ఏదైనా చెడుపని చేస్తుంటే వారిపై దయ చూపించటం అంటే మాయపై దయ చూపించటమే. ఆ సమయంలో నియమపూర్వకంగా అవ్వాలని ఉంటుంది. కానీ వారితో తగుల్పాటు ఉన్న కారణంగా దయ చూపిస్తున్నాం అంటారు, ఇదే మాయపై దయ చూపటం.

**శివపరమాత్మ మహావాక్యం:-** బ్రాహ్మణులలో పరస్పరం మహాదానిగా కాదు. సోదరులు, సమాన పురుషార్థులు కనుక సహయోగం ఇవ్వాలి కానీ దానం కాదు. అర్ధమైందా! అంతిమంలో ప్రజలు మరియు భక్తుల పట్ల మహాదాని అవ్వాలి. అనుభవశక్తి ఉన్నవారు ఎప్పుడూ ఏరకమైన మాయ యొక్క రకరకాల రాయల్ రూపాలలో మోసపోరు. సదా స్వయాన్ని నిండుగా భావిస్తారు. నిర్ణయశక్తి, సహన శక్తి లేదా ఏ శక్తితోను ఖాళీగా ఉండరు. బీజం నిండుగా ఉన్నట్లుగా, జ్ఞానం, గుణం, శక్తులు కలిసి మాస్టర్ సర్వశక్తివాన్‌గా ఉంటారు. వారి ముందు మాయ వంగి ఉంటుంది. కానీ వారు వంగి ఉండరు.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-2-85)** తనువుసేవలో ఉపయోగించి **21** జన్మలకి సంపూర్ణ నిరోగి తనువును పొందండి. ఎలాంటి బలహీన తనువు అయినా, రోగి అయినా వాచా, కర్మణా సేవ చేయలేకపోయినా మనసాసేవ అంతిమం వరకు చెయ్యవచ్చు. అతీంద్రియసుఖం, శాంతిశక్తులను మీ యొక్క ముఖం, నయనాల ద్వారా చూపించవచ్చు. ఈ జన్మలో చేసే మనసాసేవ ద్వారా **21** జన్మలు మనస్సు సదా సుఖం, శాంతి యొక్క అనుభవంలో ఉంటుంది. తర్వాత అర్ధకల్పం భక్తిలో చిత్రాలద్వారా ఇతరుల మనస్సుకు శాంతినివ్వటానికి నిమిత్తం అవుతారు. ధనం ద్వారా సేవకి నిమిత్తం అయిన వారు **21** జన్మలు లెక్కలేనంత ధనానికి యజమాని అవుతారు. మరియు ద్వాపరయుగం నుండి సంగమయుగం వరకు కూడా ఆ ఆత్మ ఎప్పుడూ ధనం యొక్క బికారీ అవ్వదు. ధనం మట్టి సమానంగా, దాసిగా సహజంగా ఉంటుంది. మీ ప్రజలకి కూడా ప్రజలు అయ్యేవారికి కూడా లెక్కలేనంత ధనం ఉంటుంది. సంగమయుగంలో కూడా సాధారణ భోజనానికి లోటు ఉండదు. ఈ సంగమయుగపు ఈ ఒక్క జన్మ **84** జన్మల ప్రాప్తికి ఆధారమౌతోంది. సమయాన్ని సఫలం చేసుకునేవారు సత్యయుగం ఆదిలో వస్తారు. ఈ బ్రాహ్మణ జీవితంలో సంపూర్ణ సమర్పణ అవ్వకపోతే సగమే అయితే చంద్రవంశంలోకి వెళ్తారు. ఇంకా టూ లేట్ బోర్డ్ పెట్టలేదు. వెనుక వచ్చేవారు కూడా ముందుకు వెళ్ళటానికి అవకాశం ఉంది. కావున ఈ సంగమయుగపు ప్రాప్తుల మహత్యాన్ని స్పష్టంగా తెలుసుకోండి. ఏ ఘడియ మీ బలహీనతలు బాబాకి లేదా నిమిత్తమైన వారికి చెప్తారో వెంటనే అవి సమాప్తి అయినట్లే.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-3-86)** బాబాకి బాధ్యత ఇచ్చేశారు. నిశ్చింతా చక్రవర్తి అయ్యారు. “మీ బాధ్యత” అనుకుంటే చింత ఉంటుంది. బాధ్యత బాబాది, నేను నిమిత్త సేవాధారిని, నేను నిమిత్త కర్మయోగిని, చేసి చేయించేవారు బాబా, నేను నిమిత్తంగా చేస్తున్నాను. ఈ స్మృతి సదా స్వతహాగా ఉంటే సదా నిశ్చింతా చక్రవర్తులుగా ఉంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-12-79)** కామ వికారం శుభకామన రూపంలో మీ పురుషార్థంలో సహయోగిగా అవుతుంది. కామ రూపంలో యుద్ధం చేయడానికి బదులు శుభకామన రూపంలో సేవాధారిగా అయిపోతుంది. శత్రువుకి బదులు మిత్రునిగా అయిపోతుంది. క్రోధ అగ్ని ఈశ్వరీయ సంపదని కాల్చేస్తుంది. ఆవేశం రూపంలో వచ్చి అందరినీ స్పృహతప్పి పడిపోయేలా చేస్తుంది. కానీ క్రోధ వికారం కూడా పరివర్తన

అయిపోయి ఆత్మిక నషా, ఆత్మిక సంతోషం రూపంలో అయిపోతుంది. స్పృహ లేనివారికి స్పృహ ఇచ్చేదిగా అవుతుంది. ఎప్పుడైతే క్రోధం సహనశక్తి అనే శస్త్రంగా అయిపోతుందో అప్పుడు శస్త్రాలు సదా శస్త్రధారి సేవార్ధమే ఉంటాయి. క్రోధ అగ్ని యోగాగ్నిలోకి పరివర్తన అయిపోయి మనల్ని కాల్చకుండా పాపాలను కాల్చుతుంది. అలాగే లోభవికారం నిమిత్త రూపం యొక్క అనాసక్త వృత్తి యొక్క స్వరూపంలోకి అతీతస్థితి యొక్క స్వరూపంలోకి, బేహద్ వృత్తి యొక్క రూపంలోకి పరివర్తన అయిపోతుంది. లోభం సమాప్తి అయిపోతుంది. కావాలి అనే దానికి బదులు ఇచ్ఛామాత్రం అవిధ్యా స్వరూపంగా అయిపోతారు. లోభంతో కావాలి, కావాలి అని అనరు. తీసుకోవాలి అనేది ఇవ్వాలి అనే దానిలోకి పరివర్తన అయిపోతుంది. లోభం అనేది అనాశక్త వృత్తిలోకి, దాత స్వరూపం యొక్క స్మృతి స్వరూపంలోకి పరివర్తన అయిపోతుంది. అలాగే మోహ వికారం మోహం రూపంలో యుద్ధం చేయడానికి బదులు స్నేహ స్వరూపంలోకి పరివర్తన అయిపోయి బాబా స్మృతిలో మరియు సేవలో విశేష సాధనం అవుతుంది. అహంకారం అనే వికారం దేహాభిమానం నుండి పరివర్తన అయిపోయి స్వఅభిమానిగా అయిపోతుంది. స్వ అభిమానం వృద్ధి కళకి సాధనం. దేహాభిమానం పడిపోయేకళకి సాధనం. దేహాభిమానం పరివర్తన అయిపోయి స్వ అభిమానం యొక్క రూపంలోకి స్మృతి స్వరూపంగా అవ్వటంలో సాధనంగా అవుతుంది. ఈవిధంగా ఈ వికారాలు అన్నీ అంటే విరాతరూపధారులందరూ మీ సేవలో సహయోగిగా మీ శ్రేష్ట శక్తుల యొక్క స్వరూపంలోకి పరివర్తన అయిపోతాయి. ఇలా పరివర్తనాశక్తిని అనుభవం చేసుకుంటున్నారా?

**శివపరమాత్మ మహావాక్యం:- (20-2-84)** శివబాబా మూడు సార్లు క్షమిస్తారు. మూడుసార్లు మరలా అవకాశం ఇస్తారు అందువలన సంకోచించకండి. సంకోచాన్ని వదిలి స్నేహంలోకి వచ్చేయండి. మరలా మీ ఉన్నతి చేసుకోగలరు. ఇటువంటి పిల్లలకికూడా విశేషమైన సందేశం ఇవ్వండి. కొంతమంది పరిస్థితులు కారణంగా రాలేకపోయారు. కానీ చాలా దాహంతో స్మృతి చేస్తున్నారు. శివబాబాకి పిల్లలందరి సత్యమైన మనస్సు తెలుసు. సత్యమైన మనస్సు ఉన్నచోట ఈరోజు కాకపోతే రేపు అయినా తప్పక సఫలత లభిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (19-3-90)** అప్పుడప్పుడు తెల్లబట్టలకి బదులు రంగు బట్టలు జ్ఞాపకం వస్తున్నాయా? తెల్లబట్టలు తొందరగా మురికి అయిపోతాయి అని. ఆఫీసుకి వెళ్తున్నప్పుడు, వేరే స్థానానికి వెళ్తున్నప్పుడు దానికి సంబంధించిన బట్టలు వేసుకుంటే దానికి శివబాబా ఏమీ అనరు. కానీ ఇది విదేశీ సంస్కృతి, ఇది నా వ్యక్తిత్వం అనే విధంగా వేసుకోవద్దు. సేవాభావంగా వేస్కోండి కానీ వ్యక్తిత్వం యొక్క లక్ష్యంతో వేసుకోవద్దు. బ్రాహ్మణ జీవితం యొక్క లక్ష్యం పెట్టుకోండి. సేవార్థం అవసరాన్ని బట్టి వేస్కోండి. దానికి ఏమీ అనరు. కానీ అది కూడా నిమిత్తమైన వారితో పరిశీలన చేయించుకోండి. బాబా అయితే అవకాశం ఇచ్చారు. మీరు ఎందుకు వద్దు అంటున్నారు అని అనకండి. తెలివి అయితే చాలా ఉంది కానీ హద్దులో ఉండాలి. తినండి, త్రాగండి,ధరించండి కానీ హద్దులో ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-10-87)** సాధారణ ప్రపంచ ఆత్మలకి నడుస్తూ-తిరుగుతూ, ప్రతి కర్మ చేస్తూ స్వతహాగా మరియు సదా దేహం యొక్క అభిమానం ఉంటుంది. నేను దేహాన్ని అని అభ్యాసం చేయవలసిన అవసరం ఉండదు. సహజంగా స్మృతి ఉంటుంది. అదేవిధంగా కమలాసనధారి బ్రాహ్మణ ఆత్మలు కూడా ఈ దేహాభిమానం నుండి స్వతహాగా అతీతం అవ్వాలి. ఎలా అయితే అజ్ఞాని ఆత్మలు అభిమానం నుంచి అతీతం అయ్యారో ఆవిధంగా అవ్వాలి. శరీరం యొక్క అభిమానం తన వైపు ఆకర్షించకూడదు. బ్రహ్మాబాబాని చూడండి, నడుస్తూ-తిరుగుతూ ఫరిస్తా రూపం లేక దేవతారూపం స్వతహాగా స్మృతిలో ఉండేది. ఆత్మాభిమానిస్థితి సదా ఉండేది. దీనినే దేహాభిమానానికి అతీతమైన స్థితి అంటారు. దేహాభిమానానికి అతీతమైన స్థితియే పరమాత్మకి ప్రియంగా చేస్తుంది. దేహం యొక్క సర్వ సంబంధాలు ఏవైతే ఉన్నాయో, దృష్టి ద్వారా, వృత్తి ద్వారా, కృతి ద్వారా వాటన్నింటికి అతీతం అవ్వాలి. దేహం యొక్క సంబంధాలు చూస్తూ కూడా స్వతహాగానే ఆత్మిక సంబంధం స్మృతి ఉండాలి. అందువలన దీపావళి తర్వాత అన్నా-చెల్లెలు పండుగ జరుపుకుంటారు కదా! మెరుస్తున్న సితార లేక మెరుస్తున్న అవినాశి దీపంగా అవుతున్నారు. అంటే సోదరులు సంబంధం అయ్యింది. ఆత్మిక సంబంధంలో

సోదరులు మరియు సాకార బ్రహ్మావంశీ బ్రాహ్మణులుగా అవ్వటం ద్వారా సోదరి-సోదరుల యొక్క శ్రేష్ట శుద్ధ సంబంధం స్వతహాగా స్మృతిలో ఉంటుంది. కనుక అతీతం అంటే దేహం మరియు దేహసంబంధీకులతో అతీతం అవ్వాలి.

దేహం యొక్క వినాశీ పదార్దాలతో కూడా అతీతం అవ్వాలి. ఒకవేళ ఏదైనా పదార్ధం ఏ కర్మేంద్రియాన్నైనా చలింపచేస్తుంది అంటే ఆసక్తి భావం ఉత్పన్నం అయితే అది అతీతం కాదు. సంబంధం నుంచి అతీతం అవ్వటం సహజం కానీ సర్వ పదార్ధాల యొక్క ఆసక్తి నుంచి అతీతం అవ్వటంలో, అనాసక్తి అవ్వటంలో సూక్ష్మ రూపంలో ఆసక్తి ఉండిపోతుంది. వినిపించాను కదా! ఆసక్తి యొక్క స్పష్ట రూపం - కోరిక. ఈ కోరిక యొక్క సూక్ష్మ లోతైన రూపం - మంచిగా అనిపించడం. కోరిక లేదు కానీ మంచిగా అనిపిస్తుంది అంటే ఇది లోతైన రూపం. మంచిది అనిపించిన తర్వాత అదే కోరికగా మారిపోతుంది. కనుక చెక్ చేసుకోండి - ఏ పదార్ధం లేదా అల్పకాలిక సుఖసాధనాలు ఆకర్షితం చేయటంలేదు కదా! ఏదైనా సాధనం సమయప్రమాణంగా లభించకపోతే కనుక సహజసాధన అంటే సహజయోగిస్థితి చలించడంలేదు కదా! అని. ఏదైనా సాధనానికి వశం అయ్యి ఆ అలవాటు నుండి బలహీనం అవ్వటంలేదు కదా! ఎందుకంటే ఈ సర్వపదార్ధాలు అంటే సాధనాలు ప్రకృతి యొక్క సాధనాలు. కానీ మీరు ప్రకృతిజీత్, కమలాసనధారి బ్రాహ్మణులు. మాయాజీత్‌తో పాటు ప్రకృతిజీత్‌గా కూడా అవుతున్నారు. కనుక మాయ మాటిమాటికి భిన్నభిన్న రూపాలలో వస్తుంది. భిన్నభిన్న పరిక్షలు తీసుకువస్తుంది. సహజంగా వదిలిపెట్టదు అదేవిధంగా ప్రకృతిజీత్‌గా కూడా అవుతున్నారు కనుక ప్రకృతి కూడా పరిక్షలు పెడుతుంది. సహజంగా వదిలిపెట్టదు. ప్రకృతి యొక్క పరిక్ష సాధనాల ద్వారా మీ అందరినీ అలజడిలోకి తీసుకువస్తుంది. నీరు మొదలైనవి లభించవు. ఇప్పుడు పెద్ద పరిక్షలు ఇంకా రాలేదు. కానీ నీరు, అగ్ని, ప్రకృతి ద్వారా తయారైన సాధనాలు మనుష్యాత్మల జీవితానికి అల్పకాలిక సుఖాలకు ఆధారం. ఈ అన్ని తత్వాలు పరీక్ష తీసుకువస్తాయి. ఇప్పుడైతే కేవలం నీరు దొరకటంలేదు కానీ నీటి ద్వారా తయారైన పదార్ధాలు కూడా లభించవు కనుక ఆ సమయంలో అంతిమ పరిక్ష ఉంటుంది. సమయ ప్రమాణంగా ప్రకృతి ద్వారా కూడా పరీక్షలు వస్తాయి. అందువలన దేహపదార్ధాల యొక్క ఆసక్తి లేక ఆధారంతో కూడా నిరాధారంగా అనాశక్తిగా అవ్వాలి. ఇప్పుడైతే అన్ని సాధనాలు మంచిగా లభిస్తున్నాయి ఏ లోటు లేదు కానీ సాధనాలలో ఉంటూ, సాధనాలను ఉపయోగిస్తూ యోగిస్థితి అలజడి కాకూడదు. యోగి అయ్యి ప్రయోగం చేయటాన్నే అతీతం అంటారు. ఏమీ లేకపోవడాన్ని అతీతం అనరు. అన్నింటిలో ఉంటూ నిమిత్తమాత్రంగా, అనాశక్తరూపంతో ఉపయోగించాలి. ఇది పరిశీలించుకోవాలి. ఎక్కడ కోరిక ఉంటుందో అక్కడ ఎంత శ్రమ చేసినా ఆ కోరిక మంచిగా అవ్వనివ్వదు. పేపర్ సమయంలో శ్రమ చేస్తే సమయం గడిచిపోతుంది. మీరు సాధనలో ఉండడానికి ప్రయత్నం చేస్తారు కానీ సాధనాలు మిమ్మల్ని ఆకర్షితం చేస్తాయి. మీరు యుద్ధం చేసి శ్రమ చేసి సాధనాల ఆకర్షణ తొలగించుకోవడానికి శ్రమిస్తున్నారు. యుద్ధంలోనే పేపర్ సమయం అంతా గడిపేస్తున్నారు. ఫలితం ఏమయ్యింది? సాధనాలు సహజయోగి స్థితిని అలజడి చేసాయి కదా! ప్రకృతి యొక్క పేపర్స్ ఇప్పుడు చాలా వేగంగా రానున్నాయి. అందువలన ముందునుండే తినటం, త్రాగటం, ధరించడం, నడవటం, ఉండటం మరియు సంపర్కంలోకి రావటం ఇవన్నీ పరిశీలించుకోండి. ఏ విషయం విఘ్నరూపంగా కావటంలేదు కదా? ఇప్పటి నుండి ప్రయత్నించండి. ఏ సమయంలో పేపర్ వస్తుందో ఆ సమయంలో ప్రయత్నించకండి, ఫెయిల్ అవుతారు. యోగిస్థితి అంటే ప్రయోగిస్తూ అతీతస్థితి. సహజయోగి యొక్క సాధన సాధనాలపై విజయిగా చేస్తుంది. ఇది లేకుండా నడవలేను, ఇది లేకుండా ఉండలేను..... అని అనకూడదు. దీనిని అతీతజీవితం అనరు. మీరు ఈవిధమైన సిద్ధి పొందండి. మీ సిద్ధి ద్వారా అప్రాప్తి కూడా ప్రాప్తి యొక్క అనుభవం చేయించాలి. స్థాపన ఆదిలో ఆసక్తి ఉందా లేదా తెలుసుకోవడానికి మధ్యమధ్యలో 15 రోజులు కేవలం ఫలహారం మరియు పాలు ఇచ్చారు. గోధుమలు ఉన్నప్పటికీ కూడా ప్రయత్నించారు. ఏవిధమైన జబ్బుతో ఉన్నవారైనా 15 రోజులు ఈ భోజనం చేసేవారు. ఏ జబ్బు ఉండేది కాదు. ఉబ్బసం వ్యాధి ఉన్నవారు కూడా మంచిగా అయిపోయారు కదా! బాబా ప్రోగ్రామ్ ఇచ్చారు అని

సంతోషం ఉండేది. భక్తిలో "విషం కూడా అమృతం అయ్యింది" అంటారు. నిశ్చయం మరియు సంతోషం అనేవి ప్రతి పరిస్థితిలో విజయీగా చేస్తాయి. ఇటువంటి పేపరు కూడా వస్తుంది. ఎండిపోయిన రొట్టెలు తినవలసి వస్తుంది. ఇప్పుడయితే సాధనాలున్నాయి. ఇప్పుడు అయితే పళ్ళు నొప్పి పెడుతున్నాయి. జీర్ణం కావు అంటారు కానీ ఆ సమయంలో ఏమి చేస్తారు? ఎప్పుడైతే నిశ్చయము, నషా, యోగశక్తి ఉంటుందో అప్పుడు ఎండిపోయిన రొట్టెలు కూడా మెత్తని రొట్టెలుగా అనిపిస్తాయి, ఆరోగ్యాన్ని అలజడి చేయవు. మీరు మీ సిద్ధి స్వరూపం యొక్క గౌరవములో ఉంటే ఏదీ అలజడి చేయదు. హఠయోగుల ముందు పులి కూడా పిల్లి వలె అయిపోయింది, పాము కూడా బొమ్మలా అయిపోయింది అని చెప్తారు కదా! మీరు సహజ రాజయోగి సిద్ధి స్వరూప ఆత్మలు, మీకు ఇవి అన్నీ గొప్ప విషయాలు కావు. సాధనాలు ఉంటే ఉపయోగించుకోండి కానీ పరిస్థితి, స్థితిని క్రిందకి తీసుకురాకూడదు. దేహసంబంధాలకు అతీతం అవ్వటం సహజం కానీ దేహ పదార్థాలకు కూడా అతీతము అవటం కూడా సహజమే కదా! అదేవిధంగా పాత స్వభావ సంస్కారాలకు కూడా అతీతమవ్వాలి. పాత దేహం యొక్క స్వభావ సంస్కారాలు చాలా కఠినమైనవి. మాయను జయించటములో ఇవి కూడా విఘ్నరూపంగా అవుతున్నాయి. ఒక్కొక్కసారి శివబాబా చూస్తున్నారు. పాత స్వభావ సంస్కారాల సర్పమును సమాప్తి చేస్తున్నారు కానీ చిన్నరేఖ మిగిలి ఉండుట కారణంగా సమయానికి మోసపోతున్నారు. ఈ కఠిన స్వభావ సంస్కారాలు మాయకు వశీభూతము చేస్తున్నాయి. అసత్యాన్ని కూడా అసత్యముగా భావించటము లేదు. అనుభవశక్తి సమాప్తి అయిపోతుంది. వీటికి అతీతము అవ్వాలి అనే పరిశీలన కూడా అవసరం. ఎప్పుడైతే అనుభవశక్తి సమాప్తి అయిపోతుందో ఒక అబద్ధం వెనుక వేల అబద్ధాలు ద్వారా తమ విషయాన్ని సిద్ధి చేసుకోవటం కోసం మాట్లాడతారు. అంతగా పరవశం అవుతారు. తమని తాము సత్యంగా సిద్ధి చేసుకోవాలి అనుకోవటము ఇది కూడా పాత సంస్కారాలకి వశీభూతము అయిన దానికి గుర్తు. 1. యదార్థ విషయమును స్పష్టం చేయటం 2. తమని తాము సిద్ధి చేసుకోవటం. ఏ పాత స్వభావ సంస్కారాలు అంశ మాత్రంగా కూడా దాగిలేవు కదా! అని పరిశీలించుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (2-11-87) పరివర్తనకి సహజ ఆధారం - అనుభూతిశక్తి. ఎప్పటివరకు అనుభూతి శక్తి రాదో అప్పటివరకు అనుభూతి అవ్వదు. ఎప్పటివరకు అనుభూతి అవ్వదో అప్పటివరకు బ్రాహ్మణజీవితపు విశేషత యొక్క ఆధారం గట్టిగా ఉండదు. ఆది నుండి మీ బ్రాహ్మణ జీవితాన్ని ఎదురుగా తీసుకురండి.

మొదటి పరివర్తన - నేను ఆత్మ, బాబా నా వాడు - ఈ పరివర్తన దేని ఆధారంగా వచ్చింది? "నేను ఆత్మను, ఈయనే నా తండ్రి" అని ఎప్పటివరకు అనుభవం చేసుకోరో అప్పటివరకు సాధారణంగా నడుస్తారు. మరియు ఏ సెకనులో అనుభవీ అవుతారో అప్పుడు తీవ్ర పురుషార్థి అవుతారు. ఆవిధంగా పరివర్తన యొక్క విషయాలు - రచయిత, రచన విషయంలో ఎప్పటివరకు అనుభూతి చేసుకోరో ఇది అదే సమయం, అదే యోగం, నేను శ్రేష్ట ఆత్మని అని అనుభవం చేసుకోరో అప్పటివరకు ఉత్సాహఉల్లాసాలు ఉండవు. వాయుమండలం యొక్క ప్రభావం ద్వారా కొద్ది సమయం కొరకు పరివర్తన అవుతారు కానీ ఆ పరివర్తన సదాకాలికంగా ఉండదు. అనుభూతి శక్తి సదాకాలిక, సహజ పరివర్తనను తీసుకువస్తుంది. ఈవిధంగానే స్వపరివర్తనలో కూడా ఎప్పటి వరకు అయితే అనుభూతి శక్తి ఉండదో అప్పటివరకు సదాకాలిక శ్రేష్ట పరివర్తన రాదు. దీనిలో విశేషంగా 2 విషయాలు అనుభవం కావాలి. 1. మీ బలహీనత యొక్క అనుభవం 2. ఏ పరిస్థితి లేక వ్యక్తి నిమిత్తం అవుతున్నారో, వారి అభిరుచి మరియు వారి మనస్సు యొక్క భావన లేక వ్యక్తి యొక్క బలహీనత లేక పరవశ స్థితి అనుభూతి. పరిస్థితి యొక్క పరీక్షని తెలుసుకుని స్వయం పాస్ అవ్వడానికి శ్రేష్ట స్వరూపం యొక్క అనుభవం చేసుకోవాలి. నేను శ్రేష్ట ఆత్మను, స్వస్థితి శ్రేష్టం, పరిస్థితి పరిక్ష. ఈ అనుభూతి సహజ పరివర్తన చేస్తుంది మరియు పాస్ చేస్తుంది. ఇతరుల కోరిక లేక ఇతరులు స్వ ఉన్నతి అనుభూతికి మీ స్వఉన్నతి ఆధారం. అనుభూతి శక్తి లేకుండా స్వయం పరివర్తన అవ్వరు. దీనిలో కూడా 1. సత్యమైన మనస్సు యొక్క అనుభూతి 2. చతురత యొక్క

అనుభూతి. ఎందుకంటే జ్ఞాన సాగరులుగా చాలా మంది అయ్యారు సమయం చూసి తమ పని సిద్ధి చేసుకోవడానికి, తమ పేరుని మంచిగా చేసుకోవడానికి ఆ సమయంలో అనుభవం చేసుకుంటారు కానీ ఆ అనుభవంలో శక్తి లేకపోతే పరివర్తన కాలేరు. మనస్సు యొక్క అనుభవం ద్వారా మనోభిరాముడైన బాబా నుంచి ఆశీర్వాదాలు లభిస్తాయి మరియు చతురత యొక్క అనుభవం కొద్ది సమయానికి స్వయానికి సంతోషం ఇస్తుంది. మూడవరకం యొక్క అనుభూతి – మనస్సు ఇది మంచిది కాదు అని చెప్తుంది, వివేకం ఇది యదార్థం కాదు అని చెప్తుంది కానీ బయట రూపంలో తమని తాము మహారథి అని చెప్పుకోవడానికి, తమ పేరుని ఏదోవిధంగా పరివారంలో బలహీనం లేదా తక్కువ చేసుకోకుండా ఉండడానికి వివేకాన్ని హత్య చేస్తారు. ఈ వివేకాన్ని హత్యం చేయటం కూడా పాపం. ఎలా అయితే ఆత్మహత్య పాపమో అదేవిధంగా ఇది కూడా పాపఖాతాలో జమ అవుతుంది. అందువలనే బాప్‌దాదా నవ్వుతున్నారు మరియు వారి మనస్సు యొక్క (డైలాగ్) మాట వింటున్నారు. చాలా సుందరమైన డైలాగ్ ఉంటుంది. ముఖ్యమైన విషయం – ఆవిధమైన అనుభవం చేసుకునేవారు ఎవరికి ఏమి తెలుసు, ఆవిధంగానే నడుస్తాము... అంటారు కానీ బాబాకి ప్రతి ఆకు గురించి తెలుసు. కేవలం నోటి ద్వారా వినిపించటం వలన తెలియటం కాదు కానీ తెలిసినప్పటికీ కూడా బాబా (భోళానాథ్) అమాయకుడు అయ్యి పిల్లలని నడిపిస్తారు. తెలిసినప్పటికీ అమాయకుడిగా ఎందుకు అవుతున్నారు? ఎందుకంటే బాబా దయసాగరుడు, పిల్లలు బాబా ముందు, నిమిత్త ఆత్మల ముందు చతురంగా అయ్యి ఎదురుగా వస్తున్నారు. అందువలనే బాబా దయాసాగరుడు, అమాయకుడు అవుతున్నారు. బాప్‌దాదా దగ్గర ప్రతి పిల్లవాని కర్మ యొక్క, మనసా సంకల్పాల యొక్క ఖాతా ఉంటుంది. మనసులని తెలుసుకోవలసిన అవసరం లేదు కానీ ప్రతీ పిల్లవాని మనస్సు యొక్క చిత్రం స్పష్టంగా ఉంటుంది. అందువలనే నేను ప్రతి ఒక్కరి మనస్సు తెలుసుకోను ఎందుకంటే తెలుసుకోవలసిన అవసరం లేదు, స్పష్టంగా ఉంటుంది. ప్రతి సెకను మనసా సంకల్పాల చార్ట్ బాప్‌దాదా ఎదురుగా ఉంటుంది. చెప్తారు కూడా తారీఖు, స్థానం, సమయం మరియు ఏమేమి చేసారు అన్నీ చెప్తారు. కానీ తెలిసినప్పటికీ తెలియనివాడి వలె ఉంటారు. కనుక ఈరోజు మొత్తం చార్ట్ చూసారు. స్వపరివర్తన తీవ్రగతిగా లేకపోవడానికి కారణం "సత్యమైన మనస్సు యొక్క అనుభూతి" లోపం. అనుభవశక్తి చాలా మధురంగా అనుభవం చేయిస్తుంది. ఇది అర్థం చేసుకున్నారు కదా! అప్పుడప్పుడు మిమ్మల్ని మీరు బాబా యొక్క కంటి రత్నాలుగా అంటే నయనాలలో నిండి ఉన్న శ్రేష్ట బిందువుగా అనుభవం చేసుకోండి. నయనాలలో బిందువే ఉంటుంది. శరీరం ఉండదు. అప్పుడప్పుడు మిమ్మల్ని మీరు మస్తకంలో మెరిసే మస్తకమణిగా, మెరిసే నక్షత్రంగా అనుభవం చేసుకోండి. అప్పుడప్పుడు మిమ్మల్ని మీరు బ్రహ్మాబాబాకి సహయోగిగా, బ్రహ్మాబాబాకి భుజాలుగా అనుభవం చేసుకోండి. అప్పుడప్పుడు ఆ వ్యక్త ఫరిస్తా స్వరూపం అనుభవం చేసుకోండి.

## అమృతవేళ

**శివపరమాత్మ మహావాక్యం:-** (2-2-69) అమృతవేళ శివబాబాతో అవ్యక్త కలయిక జరుపుకోవాలంటే ఆత్మికస్థితిలో స్థితులై ఆత్మిక సంభాషణ చేయాలి. అప్పుడు నిజంగా బాబాతో మాట్లాడుతున్నట్లు అనుభవం అవుతుంది మరియు గోపనీయ, గుహ్య రహస్యాలు బుద్ధి ద్వారా అనుభవం చేసుకుంటారు. కానీ ఈ అనుభవానికి ముఖ్య ఆధారం – రోజంతటి అవ్యక్తస్థితి మరియు అంతర్ముఖిస్థితి.

**శివపరమాత్మ మహావాక్యం:-** సాయంత్రం 7 గంటల నుండి 7.30 నిమిషాల వరకు అమృతవేళతో సమాన సమయం. ఈ సమయంలో అందరు కలిసి సామూహికంగా మనసు, బుద్ధిని ఏకాగ్రం చేసి అవ్యక్త స్వరూపంలో స్థితులై శివబాబాతో ఆత్మికసంభాషణ చేయాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (17-4-69) అమృతవేళ యోగానికి బదులు శివబాబాకు తమ,తమ కథలు వినిపిస్తున్నారు. శరీరానికి రోగం లేకపోతే, బంధనాలు లేకుంటే పురుషార్థం చేస్తామంటారు. ఒక బంధన తొలగిస్తే వేరొక బంధన వచ్చి కూర్చుంటుంది. స్వ పురుషార్థం ద్వారా మాత్రమే బంధనాలు తొలగించుకోవాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-12-70) కళ్ళు తెరుస్తూనే నేను శరీరాన్ని కాదు, ఆత్మను అని అనుభవం చేసుకోవాలి. తర్వాత మొదటి సంకల్పం బాబాను కలుసుకోవడానికి బ్రాహ్మణాత్మనైన నేను అవతరించాను అనే ఈ శక్తిశాలి సంకల్పం ద్వారా మాట మరియు కర్మ శ్రేష్టంగా అవుతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (24-6-72) అమృతవేళ సమయాన్ని బ్రహ్మాముహూర్తం అని కూడా అంటారు ఎందుకంటే ఆ సమయంలో ఆత్మ బ్రహ్మలోక నివాసి అయ్యే అనుభవం చేసుకుంటుంది. ఆ సమయంలో వాతావరణం స్వతహాగానే శాంతి ఉంటుంది కావున ఆత్మకు శాంతిస్వరూపస్థితి, శాంతిధామనివాసి అయ్యే స్థితి అనుభవం అవుతుంది. ఆత్మ స్మృతిస్వరూపంగా కావడానికి అమృతవేళ సహాయపడుతుంది. ఆ సమయంలో స్వతహాగా సర్వప్రాప్తులు లభిస్తాయి కనుక శ్రమ నుండి విడిపించబడతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (8-7-74) రోజంతటిలో ఏ కర్తవ్యం చేయాలో దానిని అమృతవేళ నిర్ణయించుకోండి. అమృతవేళ సమయంలో భోళానాధుడైన బాబా వరదాత రూపంలో సహయోగిగా ఉంటారు. అమృతవేళ కేవలం లేచి కూర్చోవటం అనేది నియమపాలన అవుతుంది. కానీ ఆ సమయంలో శక్తిని, సర్వప్రాప్తులను అనుభవం చేసుకోవాలి. అప్పుడే రోజంతా అనుభవీమూర్తి అవుతారు. ఆదికాలం అనుభవం చేసుకునే అభ్యాసం లేకపోతే సత్యయుగం ఆదికాలంలో ఉండే సుఖాలు పొందలేరు. శివబాబా మొదట జ్ఞానీ ఆత్మలను కలుసుకునే సమయం. తర్వాత భక్తుల సమయం ఆ సమయంలో మీరు సంబంధం జోడిస్తే వరదానం పొందలేరు. ఇక్కడ ఒక గంట అక్కడ ఒక జన్మకు సమానం. కొందరు అమృతవేళ లేచి కూర్చుంటున్నారు కానీ నిద్రను బలవంతంగా కంట్రోల్ చేసుకుంటున్నారు, మరి కొందరు టైమ్ పాస్ చేస్తున్నారు. శక్తిశాలి స్మృతి లేకపోతే వరదానం నుండి వంచితం అయిపోతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (7-3-88) అమృతవేళ పరంధామం, సూక్ష్మవతనం వెళ్ళి బాబా దగ్గర కూర్చోండి. అమృతవేళ శక్తిశాలిగా ఉంటే మొత్తం రోజంతా సహాయం లభిస్తుంది. కనుక మీ భాగ్యాన్ని సదా స్మృతిలో ఉంచుకోండి. ఓహో నా భాగ్యం అని. దినచర్యయే భగవంతుని ద్వారా ప్రారంభం అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (8-7-74) అమృతవేళ యొక్క సమాచారం వినిపిస్తున్నాను. అమృతవేళ ప్రారంభం అవ్వగానే నలువైపుల ఉన్న పిల్లలందరు మొదటి నెంబర్‌గా కలుసుకునే పురుషార్థం చేస్తున్నారు మరియు కనెక్షన్ జోడించే పురుషార్థం చేస్తున్నారు. లైన్ క్లియర్‌గా ఉన్న కారణంగా కొందరికి నెంబర్ లభిస్తుంది, కొందరికి నెంబర్ లభించడంలో సమయం పడుతుంది. కొందరికి నెంబర్ లభించని కారణంగా బలహీనం అవుతున్నారు. కొందరు కనక్షన్ జోడిస్తున్నారు కానీ మధ్యమధ్యలో మాయ అనే రాంగ్ నెంబరు కలిసిపోతుంది, మాయ ఆ సమయంలో పిల్లల యొక్క కనక్షన్ బాబాతో త్రెంచేస్తుంది. వారిని విసిగిస్తుంది కూడా. ఎందుకు విసిగిస్తుందంటే దీనికి కూడా కారణం ఉంది. వారు మొత్తం రోజంతా నిర్లక్ష్యం మరియు బద్దకానికి వశం అయిన కారణంగా వారికి ధ్యాస తక్కువగా ఉంటుంది. ఈవిధమైన బలహీన ఆత్మలను మాయ విశేషంగా వరదాని సమయంలో బాబా ఆజ్ఞపై నడవనివ్వకుండా చేస్తుంది. మరియు ఆ ఆత్మల దృశ్యం చాలా ఆశ్చర్యకరంగా ఉంటుంది. అమృతవేళ కొద్ది సమయం మధ్యలో అనేక స్వరూపాలు కనిపిస్తాయి. ఒకటి - అప్పుడప్పుడు బాబాతో స్నేహంలో సహయోగం తీసుకుంటారు. అప్పుడప్పుడు మాయతో అలజడి అయ్యి సర్వశక్తిరూపి శస్త్రాలను ఉపయోగించడానికి ప్రయత్నం చేస్తారు. వారు బాబా యొక్క ఆజ్ఞాకారి,నమ్మకదారి మరియు నిరంతర స్మృతిస్వరూపం అవ్వని కారణంగా ప్రయత్నం ఫలించడం లేదు. ఈ దృశ్యం చూస్తే చాలా నవ్వుగా ఉంటుంది. మరియు కొంతమంది ఈవిధమైన భోళాపిల్లలు కూడా ఉంటున్నారు వారికి ఈశ్వరీయప్రాప్తి మరియు మాయ యొక్క ప్రాప్తి రెండింటి తేడా కూడా తెలియటం లేదు. నిద్రని కూడా శాంతిస్వరూపం, బీజరూపస్థితి యొక్క అనుభవం అని భావిస్తున్నారు. అల్పకాలిక నిద్ర ద్వారా విశ్రాంతిని కూడా అతీంద్రియసుఖంగా భావిస్తున్నారు. ఈవిధంగా అనేక రకాల పిల్లల అనేక దృశ్యాలు కనిపిస్తున్నాయి. కానీ మహారథి పిల్లల యొక్క లెక్క ఇప్పటి వరకు తక్కువగా ఉంది. అష్టరత్నాల యొక్క సంకల్పం, మాట మరియు కర్మలో బాబా సమానంగా అయ్యే స్థితి పొందుతున్నారు. ఈవిధమైన అష్టరత్నాలకు డ్రామానుసారం కలుసుకునేటందుకు విశేష వరదానం లభించింది. వారికి నెంబర్ లభించవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఆ ఆత్మల కనక్షన్ నిరంతరం బాబాతో ఉంటుంది. ఆ నిర్వికారి కనక్షన్ నిర్వికారి

ఆత్మలకే లభిస్తుంది. సంకల్పం చేయగానే కలయిక జరుగుతుంది. ఈవిధమైన వరదాని పిల్లలు చాలా తక్కువ. ఇది అమృతవేళ యొక్క దృశ్యం.

**శివపరమాత్మ మహావాక్యం:-** శివబాబా దగ్గర అమృతవేళ 5 రకాలైన క్యూ ఉంది.

1. భిన్న,భిన్న కోరికలు. అప్పుడప్పుడు స్వయం గురించి కోరికలు అడుగుతారు మాకు శక్తి ఇవ్వి, సహయోగం ఇవ్వి, బుద్ధితాళం తెరువు, లేక యుక్తి ఇవ్వి, ధైర్యం ఇవ్వి... ఇలా. అప్పుడప్పుడు సంపర్కంలో వారి కోసం అడుగుతారు. నా పతి లేక ఫలానా సంబంధీకుల బుద్ధితాళం తెరువు అని. అప్పుడప్పుడు సర్వీస్‌లో సఫలత రాకపోతే మాకు సఫలత రావాలి మేము సర్వీస్ చేస్తాము, సఫలత నీవు ఇవ్వాలి, మా స్మృతియాత్ర నిరంతరం మరియు శక్తిశాలిగా ఉండాలి, ఈ సంస్కారాలు పూర్తి అవ్వాలి ఈవిధంగా రకరకాలుగా కోరికలు కోరేవారు బాబా దగ్గరికి వస్తారు.

2.కంప్లైంట్ చేసేవారి క్యూ. వారి భాష ఎలా ఉంటుందంటే. ఇది ఎందుకు? ఇది ఏవిధంగా అవుతుంది? ఎప్పుడు? ఎందుకు అయ్యింది? నేను అనుకున్నాను మరలా ఎందుకు అవ్వలేదు? స్మృతి ఎందుకు ఉండటంలేదు? లౌకికం మరియు అలౌకికి పరివారం నుండి సహయోగం ఎందుకు లభించడంలేదు... ఈవిధంగా అనేక రకాలైన కంప్లైంట్స్ వస్తున్నాయి. దీనిలో కూడా రెండు విషయాలలో వ్యర్ధసంకల్పాలు ఎందుకు వస్తున్నాయి? శారీరక రోగం ఎందుకు వస్తుంది? స్మృతి ఎందుకు తెగిపోతుంది? ఈరకమైన కంప్లైంట్స్ క్యూ పెద్దదిగా ఉంటుంది.

3. కొందరు శివబాబాని జ్యోతిష్యునిగా భావించి క్యూలో ఉంటున్నారు. నా జబ్బు తొలగిపోతుందా? సర్వీస్‌లో సఫలత వస్తుందా? నా ఫలానా సంబంధీకులు జ్ఞానంలోకి వస్తారా? మా గ్రామంలో లేక పట్టణంలో సర్వీస్ వృద్ధి అవుతుందా? వ్యవహారంలో సఫలత వస్తుందా? వ్యవహారం చేయనా లేక వదిలేయనా? వ్యాపారం చేయనా? ఉద్యోగం చేయనా? నేను మహారధి అవుతానా? నేను అవుతాను అని నీవు భావిస్తున్నావా? ఈవిధంగా గృహస్థవ్యవహారం యొక్క చిన్న,చిన్న విషయాలు అనగా నా బంధన తొలగిపోతుందా? నేను స్వతంత్రంగా అవుతానా? నేను మొత్తం సమర్పణ అవుతానా? నా కోరిక పూర్తి అవుతుందా? ఈవిధమైన క్యూ కూడా ఉంది.

4. నిందించేవారి క్యూ – నీవు ఈ సమయంలో ఎందుకు వచ్చావు? మేము ముసలివాళ్లం అయిపోయాము మరియు అనారోగ్యంగా అయిపోయాము. మమ్మల్ని మొదటే ఎందుకు మేల్కొల్పలేదు, తొందరగా ఎందుకు మేల్కొల్పలేదు? నువ్వు సింధుదేశంలోనే ఎందుకు వచ్చావు? మొదట అక్కడ అక్కయ్యలనే ఎందుకు ఉంచావు? సంగమయుగంలో గోపకులైన మమ్మల్ని ఎందుకు తయారుచేయలేదు? శక్తులు ముందు అనే నియమం ఎందుకు? మేము ఈ చివరి జన్మలో బంధీలుగానే అవ్వాలా? ఈవిధమైన కర్మబంధన ఎందుకు నాకు తయారుచేసావు? నన్ను బీదవానిగా ఎందుకు చేసావు? నేను ధనంతో సహాయం చేయక్కర్లేదా? సాకారమిలనం యొక్క పాత్ర నాకు ఎందుకు లేదు? ఈవిధంగా అనేక రకాలుగా నిందించేవారి క్యూ కూడా ఉంటుంది.

5. ఇది రాయల్‌రూపంలో అడుక్కునే వారి క్యూ. కృప చూపించు లేక ఆశీర్వాదం ఇవ్వి అనే మాట రాదు కానీ "కావాలి" అనే మాట ఇమిడి ఉంటుంది.

విన్నారు కదా! ఎన్నిరకాలైన క్యూలు ఉన్నాయో ఇప్పుడు ప్రతి ఒక్కరూ మిమ్మల్ని మీరు చూసుకోండి. మేము ఏ నెంబర్ క్యూలో ఉన్నాము అని. మాస్టర్ నాలెడ్జ్‌ఫుల్ మరియు మాస్టర్ సర్వశక్తివాన్ స్థితిలో ఉంటే కనుక అనేకరకాలైన క్యూ సమాప్తి అయ్యి ఒక్కొక్కరి ముందు మీ ప్రజలు మరియు భక్తుల క్యూ ఉంటుంది. ఎప్పటివరకు అయితే స్వయం ఈ క్యూలో బిజీగా ఉంటారో అప్పటివరకు ఆ క్యూ ఏవిధంగా ఉంటుంది? అందువలన ఇపుడు మీ స్థితిలో మీరు స్థితులవ్వండి. ఈ అన్ని క్యూల నుంచి తప్పుకోండి. బాబాతో మిలనం జరుపుకోవటంలో సమయం ఉపయోగించండి మరియు లవలీనం అవ్వండి. ఈ అన్ని విషయాలు సమాప్తి అవుతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-(17-12-79)** అమృతవేళ శివబాబా విశేషంగా పిల్లలకోసం దాత స్వరూపంలో మరియు కలయిక జరుపుకోవటానికి సర్వ సంబంధాల స్నేహ సంపన్న స్వరూపంలో మరియు సర్వఖజానాలతో మన జోలెను నింపే భోళాభండారా రూపంలో ఉంటారు. ఆ సమయంలో ఏది చేయాలన్నా, బాబాని కలుసుకోవాలన్నా, బాబాని ఆకర్షితం చేయాలన్నా, సంబంధాన్ని నిలుపుకోవాలన్నా, సహజవిధిని అనుభవం

చేసుకోవాలన్నా, ఏ సంబంధం కావాలంటే ఆ సంబంధాన్ని నిలుపుకోవచ్చు ప్రాప్తి యొక్క భండారా మరియు ఇచ్చేటటువంటి దాత సహజంగానే ప్రాప్తిస్తారు. సర్వగుణాల ఖజానా, సర్వశక్తుల ఖజానా, పిల్లలకోసం తెరిచే ఉంటుంది. అమృతవేళ ఒక్క సెకను యొక్క అనుభవం మొత్తం రోజంతటిలో మరియు రాత్రిలో కూడా సర్వప్రాప్తి స్వరూపం యొక్క అనుభూతికి ఆధారం. అమృతవేళ బాబా పిల్లలందరితో మాట్లాడదానికి, వారి ఫిర్యాదులు వినదానికి, బలహీనతలు తొలగించదానికి, అనేక రకాల పాపాలను భస్మం చేయదానికి, ప్రేమను ఇవ్వదానికి అన్నింటికీ తీరికగా ఉంటారు. ఆ సమయంలో బాబా హోదా రూపంలో ఉండరు. భోళా భండారా రూపంలో ఉంటారు. ఇంత స్వర్ణిమ అవకాశం ఉన్నా కానీ కొంతమంది ఆ అవకాశం తీసుకుంటున్నారు, కొంతమంది అవకాశం తీసుకున్నవారిని చూస్తూ ఉంటున్నారు. వారికి కూడా కోరిక ఉంటుంది కానీ అవకాశం తీసుకోలేకపోతున్నారు. మధ్యలో ఏది విఘ్నంగా అవుతుందో తెలుసా? కావాలనుకున్నప్పటికీ ప్రాప్తులనుంచి ఎందుకు వంచితులు అయిపోతున్నారు? మాయ కూడా చాలా చతురమైనది. విశేషంగా ఆ సమయంలోనే బాబా నుండి వేరు చేయదానికి వస్తుంది. విశేషంగా సాకులు చెప్పే ఆటలో పిల్లలను ఆకర్షిస్తుంది. ఎలాగైతే గారడీ చేసేవారు తమగా గారడితో ప్రజలను ఆకర్షితం చేసుకుంటారు కదా! అలాగే మాయ కూడా అనేక రకాల సోమరితనం, నిర్లక్ష్యం మరియు వ్యర్ధ సంకల్పాల యొక్క సాకులతో ఆకర్షితం చేస్తుంది. అందువలన స్వర్ణిమ అవకాశాన్ని పోగొట్టుకుంటున్నారు మరియు ఈ సమయాన్ని పోగొట్టుకున్న కారణంగా, సహజప్రాప్తి నుండి వంచితం అయిపోయిన కారణంగా మొత్తం రోజంతటిలో బలహీనంగా పునాది పడిపోతుంది. మొత్తం రోజులో ఎంత పురుషార్థం చేసినా కానీ రోజు యొక్క ఆదికాలంలో పునాది బలహీనంగా ఉన్న కారణంగా శ్రమ ఎక్కువ చేయవలసి వస్తుంది, ప్రాప్తి తక్కువగా ఉంటుంది. ప్రాప్తి తక్కువగా ఉన్న కారణంగా రెండు స్థితులను అనుభవం చేసుకుంటున్నారు. 1. నడుస్తూ, నడుస్తూ అలసట అనుభవం అవుతుంది. 2. నడుస్తూ, నడుస్తూ మనసు బలహీనం అయిపోతుంది. మరియు మరలా ఏమి ఆలోచిస్తున్నారు? గమ్యానికి ఎప్పుడు చేరుకుంటామో తెలియదు. సమయం సమీపంగా ఉందో లేక దూరంగా ఉందో? ఎప్పుడు ప్రత్యక్షత అవుతుంది. లేదా ఎప్పుడు సత్యయుగానికి వెళ్తామో? ఇలా బలహీనం అయిపోతున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (14-1-90)** బ్రాహ్మణ జీవితం యొక్క ప్రతి సెకండు, తనువు, మనస్సు, ధనం, జనం ద్వారా మజాయే మజా. విశ్రాంతిగా నిద్రపోవాలి, తినాలి, చదువుకోవాలి ఇంకా ఏమైనా కావాలా ఏమిటి? మంచిగా చదువుకుంటున్నారా, అమృతవేళ కూడా పడుకుంటున్నారా? కొంతమంది పిల్లలు అంటున్నారు – సేవలో రాత్రంతా మెలకువగా ఉన్నాము, ప్రొద్దున నిద్ర వచ్చేస్తుంది అని అమృతవేళ పడుకుంటారు. మరి ఎక్కువ జమా ఏమి అయినట్లు? ఎగస్ట్రా జమ ఏమి అవ్వదు. ఒకవైపు సేవ చేసారు మరియు మరోవైపు అమృతవేళ మిస్ చేశారు. అప్పుడు ఏమి అవుతుంది? కేవలం నియమానుసారం లేవటం కాదు. ఆ టి.వి. చాలా బావుంటుంది. బయట యోగాసనాలు వేసేవారు అనేక ఫోజులు మార్చుతుంటారు కదా! అదేవిధంగా ఇక్కడ కూడా అలాగే జరుగుతుంది. సహజయోగమే కదా మామూలుగా కూర్చోవచ్చు అనుకుంటున్నారు. కొంతమంది కంఠం యొక్క ధ్వని కూడా (గురక) శివబాబాకి వినిపిస్తుంది. శివబాబా దగ్గర ఆ క్యాసెట్ కూడా ఉంది. కాబట్టి చాలా ధ్యాస పెట్టండి.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-1-86)** అమృతవేళ యోగం చేశారు. జమ చేసుకున్నారు. క్లాసులో చదువుకుని జమ చేసుకున్నారు. మరలా రోజులో పరిస్థితులకి వశం అయి లేదా మాయ యొక్క యుద్ధానికి వశం అయి లేక సంస్కారాలకి వశం అయ్యి జమ చేసుకున్న వాటిని యుద్ధం చేయడంలో ఖర్చు పెట్టేస్తున్నారు. కనుక ఫలితం ఏమి వస్తుంది? సంపాదించుకున్నారు మరియు తినేశారు. ఏమి జమ అయ్యింది? అందువలన జమాఖాతాని పరిశీలించుకుంటూ ముందుకి వెళ్ళండి. అదేవిధంగా క్లాస్ విన్నానా? యోగం చేసానా? అని చార్ట్‌లో కేవలం టిక్ పెట్టుకోవడం కాదు. కానీ శక్తిశాలి యోగం సమయం ప్రమాణంగా ఉండాలి. ఆవిధంగా ఉన్నానా? అని పరిశీలించుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (06-03-97) బ్రాహ్మణ జీవితం యొక్క అర్థమే ఊగటం. మాయలో కాదు, మాయ కూడా ఊపుతుంది. అమృతవేళ చూడండి - మాయ ఎలా ఊపుతుందో (కునిపాట్లు), సూక్ష్మవతనానికి,

నిరాకారి లోకానికి వెళ్ళడానికి బదులు నిద్రాలోకంలోకి వెళ్ళిపోతున్నారు. యోగం డబల్ లైట్‌గా చేస్తుంది అంటున్నారు కానీ తల బరువై పోతుంది. అంటే మాయ కూడా ఊయలలో ఊపుతుంది కానీ మాయ యొక్క ఊయలలో ఊగకండి. అర్ధకల్పం మాయ యొక్క ఊయలలో చాలా ఊగి చూశారు కదా! ఏమీ లభించింది? అలసిపోయారు కదా! ఇప్పుడు అతీంద్రియ సుఖం యొక్క ఊయలలో ఊగండి, సంతోషం యొక్క ఊయలలో ఊగండి, శక్తుల అనుభూతి అనే ఊయలలో ఊగండి. ఇన్ని ఊయలలు మీకు లభించాయి. ఇవి అక్కడ రాజ - రాణికి కూడా ఉండవు. ఏ ఊయలలో కావాలంటే ఆ ఊయలలో ఊగండి. అప్పుడప్పుడు ప్రేమ యొక్క ఊయలలో ఊగండి, అప్పుడప్పుడు ఆనందం యొక్క ఊయలలో ఊగండి, అప్పుడప్పుడు జ్ఞానం యొక్క ఊయలలో ఊగండి. లెక్కలేనన్ని ఉన్నాయి. ఊయల నుండి క్రిందికి దిగకండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-01-98) అమృతవేళ ముఖ్యంగా ప్లానింగ్ బుద్ధి ఉన్న ఆత్మలను బాబా కార్యానికి నిమిత్తం చేస్తారు. వారికి క్రొత్త క్రొత్త సేవా విధానాలు టచ్ అవుతాయి. కేవలం మీ బుద్ధిని బాబాకి అర్పణ చేసి కూర్చోండి. బుద్ధివంతుడు అయిన బాబా మీ బుద్ధికి టచ్ చేస్తారు. ప్లానింగ్ బుద్ధి ఆత్మలకు ఈ వరదానం లభిస్తుంది కనుక నిమిత్తంగా అవ్వండి.

## సేవ

**శివపరమాత్మ మహావాక్యం:-** సేవలో విఘ్నాలు రాకుండా ఉండాలంటే 1. ఏ సాకు చెప్పకూడదు. 2. ఇతరులచే చెప్పించుకోకూడదు. 3. సేవ చేస్తూ వాడిపోకూడదు. సేవలో సఫలత కొరకు త్యాగం మరియు తపస్సు అవసరం. సేవలో ముఖ్యంగా సంగమయుగం యొక్క అతి తక్కువ సమయం ఉందనే గ్రహింపు ఇవ్వాలి, శివబాబా యొక్క కర్తవ్యం ఇంకా ఎక్కువ సమయం నడవదని గుర్తింపు ఇవ్వాలి. సేవ చేసేటప్పుడు బీజరూపి స్థితిలో స్థితులై సేవ చేస్తే సహజంగా అనేక ఆత్మలకి సమయం యొక్క మరియు బాబా యొక్క గ్రహింపు అనే బీజం పడుతుంది. విస్తారంలోకి వెళ్తే బీజం గుప్తం అయిపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (2-2-69) ఎక్కువ మందికి సేవలో ఒక ముఖ్య విఘ్నం ఎదురుగా వస్తుంది. అది "నేను ఇది చేస్తాను" అని. ఈ నేను అనే భావన రావటాన్ని జ్ఞాన అభిమానం లేదా బుద్ధి అభిమానం లేదా సేవ యొక్క అభిమానం అంటారు. ఈ విఘ్నం రాకుండా ఉండటానికి "నేను నిమిత్తుడను" అని జ్ఞాపకం ఉంచుకోవాలి. నేను అనే భావన రావటం ద్వారా అహంకారము, వాడిపోవటం, నిరాశ వస్తాయి. వీటి ఫలితంగా చివరకు నడుస్తూ నడుస్తూ అభిప్రాయబేధం యొక్క చక్రంలోకి వచ్చేస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (4-3-69) మున్ముందు సేవ కొరకు సమయం ఎక్కువ లభించదు. సమస్యలు, విఘ్నాలు ముందు ముందు ఎక్కువగా వస్తాయి. అయినప్పటికీ స్వయాన్ని సేవా బంధనలో బంధించుకొంటే విఘ్నాలు సహజంగా తొలగిపోతాయి. విఘ్నాలు తొలగిన తర్వాత సేవ చేస్తాము అని భావించవద్దు. మీకు మీరు స్వయంగా సేవ చెయ్యండి. ఇతరులు చెప్పటంవలనకాదు. ఇతరులు చెప్పటం ద్వారా మరియు ఇతరులు ప్రేరణ ఇవ్వటం ద్వారా సేవ చేస్తే వారికి ప్రాప్తి సగభాగం వెళ్ళిపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (17-4-69) నింద - స్తుతి రెండింటిలో కూడా ఒకే స్థితిలో ఉండి సేవ చేయాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-6-69) సేవలో సఫలత కొరకు శరీరానికి మరియు సేవకి కూడా నిమిత్తంగా భావించాలి. వీటి ఆధారంగా సేవలో నమ్రతగుణం వస్తుంది. నమ్రత ద్వారా సేవ కంటే సఫలతయే ముందు నడుస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (23-7-69) సేవలో ఇతరాత్మల అదృష్టాన్ని, వారసత్వాన్ని మేల్కొల్పటం కోసం పరిశీలనా శక్తి చాలా అవసరం. ఏ రూపం ద్వారా వారి అదృష్టం మేల్కొంటుందో పరిశీలించాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (13-11-69) లక్షణాలు కలిగిన ఆత్మలను తయారు చెయ్యాలి. ఆ ఆత్మ సంఖ్యను (అనేక మందిని) స్వతహాగానే తీసుకురాగలదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (20-12-69)** ఏ కల్తీ లేకుండా స్వచ్ఛమైన స్మృతి, సంపూర్ణ సంస్కారాల పరివర్తన ద్వారా శివబాబాను ప్రత్యక్షం చెయ్యగలరు కానీ కేవలం సేవాపద్ధతుల ద్వారా కాదు. ఎక్కడైనా సేవా సంబంధంలోకి వెళ్ళేటప్పుడు ఆ ప్రజల యొక్క పరిస్థితుల ప్రభావంలోకి వెళ్ళకుండా అక్కడ ముందుగానే అలౌకిక తరంగాలను వ్యాపింపచెయ్యాలి. అప్పుడు వారు ఆ అలౌకిక తరంగాల ప్రభావానికి తప్పక ఆకర్షితం అవుతారు. వాచా ద్వారా సేవ చేస్తే ప్రజలు తయారవుతారు. వాక్కు ద్వారా ఎవ్వరికి ఈశ్వరీయ రసాన్ని ఇవ్వలేరు. ఈశ్వరీయ స్నేహం మరియు శక్తి యొక్క సేవ మాత్రమే వారసులని తయారు చేస్తుంది. సేవ జరుగుతున్న సమయంలో ఆది నుండి అంతిమం వరకు 3 రకాల విధానాలు ఉంటాయి. వీటి ఆధారంగా మార్కులు లభిస్తాయి. 1. సమస్యను ఎదుర్కోవటానికి ఎంత సమయం పట్టింది? 2. ఎన్నిసార్లు విజయం లేదా ఓటమి పొందారు? 3. విజయం పొందటంలో ఎంత సమయం పట్టింది? ఈ మూడింటి ఆధారంగా మార్కులు లభిస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-12-69)** ఎలాంటి బీజమో ఆవిధమైన పునాది ఉంటుంది. దాని ద్వారా ఆ ఆత్మల జీవితం తయారవుతుంది. మీలో లక్షణాలు తక్కువగా ఉంటే తక్కువ లక్షణాలు కల్గిన ఆత్మలు వస్తాయి. మీలో దివ్యగుణాలు ఉంటే సంఖ్య పెరుగుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (23-1-70)** సంకల్పం ద్వారా సేవ చెయ్యలేకపోతే, శరీరం ద్వారా అయినా సేవ చెయ్యండి. సేవలో బిజీ అయిపోతే విఘ్నాలు స్వతహాగానే తొలగిపోతాయి. సేవలో ధృడ సంకల్పం గల వారిగా, అలసిపోనివారిగా, ఏకీరసంగా ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-1-70)** ఎవరైతే ఉదాహరణ అవుతారో వారే పరీక్షలో పాసవుతారు. ఉదాహరణ అంటే మనలో ఉన్న నవీనత ద్వారా ఇతరులకు ప్రేరణ లభించాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** ఎవరైతే ఎముకలు అరిగేలా (దధీచివలె) సేవ చేస్తారో వారికి శివబాబా సహాయం చేస్తారు. మరియు వారు బాబాకి ఎదురుగా ఉన్నట్లు, మనస్సుతో సమీపంగా ఉన్నట్లు అనుభవం చేసుకుంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (2-7-70)** ఎవరైతే ఒకే స్థానంలో ఉండి సేవ చేస్తూ బేహద్ చక్రం తిరగరో వారికి భవిష్యత్తులో వ్యక్తిగత రాజ్యం మాత్రమే లభిస్తుంది. ఎవరైతే విశ్వం యొక్క ప్రతీ ఆత్మతో సంబంధం లేక సహయోగి అవుతారో వారు మాత్రమే విశ్వమహారాజుగా అవుతారు. సర్వాత్మలని శివబాబాకి స్నేహిగా, సహయోగిగా, పురుషార్ధంలో శక్తిరూపంగా తయారుచెయ్యాలి. ఇదే సేవ యొక్క సఫలతా స్వరూపం. ఏ ఆత్మకి సేవ చేసినా ఆ ఆత్మలో ఈ మూడు లక్షణాలు ప్రత్యక్షరూపంలో కనిపించాలి. ఏ ఒక్క గుణం లోపంగా ఉన్నా సఫలతలో కూడా లోపం వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (8-12-70)** సేవ కోసం స్వయాన్ని సమర్పణ చేసుకోవాలి. అప్పుడే భగవంతుని నుంచి బహుమతి లభిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-1-86)** బాబాకి హృదయం అంటే ఇష్టం. ప్రాపంచిక జ్ఞానం లేకపోయినా పర్వాలేదు. బాబాకి ప్రాపంచిక బుద్ధి ఇష్టం కాదు, సత్యమైన హృదయం ఆధారంగానే నెంబర్ లభిస్తుంది. సేవ ఆధారంగా కాదు. సేవలో కూడా సత్యమైన మనస్సుతో సేవ చేసారా లేక కేవలం బుద్ధి ఆధారంగా చేసారా? మనస్సు యొక్క ధ్వని మనస్సు వరకు చేరుతుంది, బుద్ధి యొక్క ధ్వని బుద్ధి వరకు చేరుతుంది. బాబా ఈరోజు మనస్సులో ఉండే పిల్లల లిస్ట్ చూస్తున్నారు. బుద్ధితో చేసేవారు పేరు సంపాదించుకుంటున్నారు. మనస్సుతో చేసేవారు ఆశీర్వాదాలు సంపాదించుకుంటున్నారు. రెండు మాలలు తయారవుతున్నాయి. ఎక్కడెక్కడ, ఎవరెవరు కొత్త ప్రపంచం ప్రారంభించడానికి జన్మ తీసుకుంటారు. అది నిశ్చయం అవుతుంది. వారికి కూడా తమ కార్యంలో విశేష సహయోగి సూక్ష్మశక్తిశాలి మనస్సు కావాలి. శక్తిశాలి స్థాపనకి నిమిత్తమైన ఆత్మ స్వయం పావనమే కానీ వాతావరణం, వ్యక్తులు, ప్రకృతి తమోగుణమైనవి, అతి తమోగుణం మధ్యలో అల్ప సతోగుణి ఆత్మలు కమలపుష్పసమానము.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-1-71)** ధ్వనికి అతీతంగా ఉండే స్థితిలో స్థితులై ధ్వనిలోకి వస్తే ఆ ధ్వని ధ్వని వలె అనిపించదు, ఆ ధ్వనిలో అవ్యక్త తరంగాల ప్రవాహం ఉంటుంది. ఆ ప్రవాహం ఏదొక ఆత్మని బాబావైపు ఆకర్షితం చేస్తుంది. ఒక్క సెకండు యొక్క అవ్యక్తస్థితి యొక్క అనుభవం ఆ ఆత్మకి బాబాతో అవినాశి సంబంధాన్ని జోడిస్తుంది. అటువంటి అచంచల సంబంధం జోడించుకున్న అనుభవీ ఆత్మను మాయ కూడా కదిలించలేదు. ధ్వని ద్వారా ప్రభావితమైన ఆత్మలు అవ్యక్త తరంగాలు లేని కారణంగా రాకపోకలలో ఉంటారు. కేవలం ధ్వని ద్వారా ప్రజలు తయారవుతారు. అవ్యక్త స్థితి యొక్క సేవ ద్వారా వారసులు తయారవుతారు. సేవ చేసేటప్పుడు బాబా స్మృతి యొక్క సంలగ్నత ఎక్కువ ఉండాలి. జ్ఞానం యొక్క విస్తారంలోకి వెళ్ళకూడదు. ఈరోజులలో వాచా మరియు సాధనాల ద్వారా అనేక రకాలుగా ఆత్మలను ప్రభావితం చేసుకుంటున్నారు. కానీ మీరు అనుభవం చేసుకుని ఇతరులకు చేయించకుండా ఉంటే వారికి మీరు ఏమి చెయ్యలేరు. ఏమీ చేయించలేరు. ఆత్మికస్థితి యొక్క అనుభవం అనగా మీ ఆత్మ స్వరూపం వారికి సాక్షాత్కారం అవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (22-1-71)** పరిశీలనా శక్తి తక్కువగా ఉంటే సేవలో సఫలత రాదు. ఏమిటి, ఏవిధంగా అనేక ప్రశ్నలతో సేవ చేసే వారికి సఫలత రాదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-1-71)** కొందరికి సేవలో ప్లానింగ్ బుద్ధి ఉంటుంది. కానీ కర్మలోకి తీసుకువచ్చే విశేషత తక్కువ ఉంటుంది. వీరినే (సెన్సిబుల్) తెలివైన ఆత్మలు అంటారు. సేవలో కొందరికి ప్లాను తక్కువ, కర్మలోకి తీసుకువచ్చే విశేషగుణం ఎక్కువ ఉంటుంది. వీరిని సర్వీస్‌బుల్ అంటారు. మరికొందరిలో పై రెండు గుణాలు ఉంటాయి. కానీ స్థాపనా కార్యంలో రెండూ అవసరమే. కారణం ప్లాను, సంకల్పం ఆధారంగా భవిష్యత్తు తయారవుతుంది. సఫలత మాత్రం తప్పనిసరిగా వారివారి అవ్యక్తస్థితి ఆధారంగా ఉంటుంది. కానీ కొందరికి డ్రామానుసారంగా సఫలత యొక్క వరదానము సహజంగా లభించే వుంది. ఆత్మలో శక్తి తక్కువగా ఉంటే జ్ఞానం అర్థం చేయించగలమే కానీ వారి పాత సంస్కారాలను తొలగించలేము.

**శివపరమాత్మ మహావాక్యం:-** కేవలం సేవాధారి అయి సేవ చెయ్యటం ద్వారా సంపూర్ణ సఫలత రాదు. సేవతో పాటు త్యాగము, తపస్సు రెండూ కలిసి ఉండాలి. దీని ఆధారంగా శ్రమ తక్కువ, ప్రాప్తి ఎక్కువ ఉంటుంది. వర్తమాన సమయంలో ఈ కొత్తజ్ఞానం యొక్క ఫలం మీ పురుషార్థంలోను, సేవలోను సఫలత అనుభవం అవుతుంది. త్యాగమనగా ఏ పాత స్వభావ, సంస్కారాలు, వికారీ సంకల్పాలు కనిపించకూడదు. తపస్సు అనగా బుద్ధి రూపీ నేత్రంలో ఆత్మ స్వరూపం తప్ప ఇంకేదీ కనిపించకూడదు. ఈవిధంగా నిరంతర తపస్వీ అవ్వాలి. ఏ సంస్కారం లేక స్వభావం గల వారైనా, రజోగుణి ఆత్మలైనా, తమోగుణి ఆత్మలైనా, స్వభావ సంస్కారాలకి వశమైన ఆత్మలైనా, మీ పురుషార్థంలో పరీక్షకి నిమిత్తమైన ఆత్మలైనా కానీ అందరిపట్ల సేవ అంటే కళ్యాణం యొక్క సంకల్పం, భావన ఉత్పన్నం అవ్వాలి. ఇదే సత్యమైన సేవ అర్థమైందా!

**శివపరమాత్మ మహావాక్యం:-(22-1-71)** ఎవరు ఎలాంటి సేవ చేస్తారో అదేవిధంగా ఖాతాలో జమ అవుతుంది. బాబా సంపర్కంలోకి తీసుకువస్తే భవిష్యత్తులో వారు మీ సంపర్కంలోకొస్తారు. బాబా సంబంధంలో తీసుకుని రాబడినవారు మీ సమీప సంబంధంలో ఉంటారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (20-5-71)** విధాత అంటే జ్ఞానం ద్వారా విధానం తెలిపేవారు. వరదాత అంటే నిర్బలాత్మకు శుభభావన బలం ఇచ్చేవారు. అంతిమంలో జ్ఞానం ఇచ్చే సర్వీసు తగ్గిపోతుంది. వరదానం సేవ ఎక్కువగా ఉంటుంది. వరదాత కొరకు ముఖ్య పురుషార్థం ప్రతి సంకల్పం, ప్రతి సెకండు, ప్రతి కర్మ వరదాత అయిన శివబాబాకు అర్పణ అవ్వాలి. అప్పుడు ఆ ఆత్మను బాబాయే మాస్టర్ వరదానిగా చేస్తారు. ముఖ్యంగా సంకల్పంలో లీనం అయితే మాయ నమస్కారం చేసి వీడ్కోలు ఇచ్చి వెళ్లిపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (11-7-71)** శుభ కళ్యాణకారి భావనయే బీజం. బీజానికి తప్పకుండా ప్రత్యక్ష ఫలం వస్తుంది. కొన్ని బీజాలు కొద్ది సమయం తర్వాత ఫలం ఇస్తాయి. కేవలం నీటి ద్వారా ఫలం ఇవ్వవు. ఫలం రావటం లేదని ధైర్యం వదలకూడదు. అన్నీ ఫలం ఇస్తాయి, కొన్ని వర్షం వచ్చినప్పుడే ఫలం ఇస్తాయి. ఇది

డ్రామాలో నిర్ణయించబడి ఉంది. ఇప్పుడు అవినాశి బీజం వేస్తున్నారు కొన్ని ప్రత్యక్ష ఫలం చూపిస్తాయి. కొన్ని ప్రకృతి ఆపదలు వచ్చినపుడు, డ్రామాలో దృశ్యాలు మారినప్పుడు ఫలం ఇస్తాయి. వినాశనం అవుతుంది ఇది గ్యారంటీ. బీజం అవినాశి కనుక ఫలం రాకుండా ఉండదు. చేసిన సేవ వ్యర్థం అయిపోయిందని ఆలోచించకూడదు. నెంబర్‌వారీగా, సమయ ప్రమాణంగా ఫలం వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (9-10-71)** స్థూల వేదికపై లేదా ఎక్కడవున్నా గాని మీ వృత్తి (సూక్ష్మ సంకల్ప శక్తి) శక్తిశాలిగా ఉంటే వాతావరణంలో ఆత్మీయత ఏర్పడుతుంది. ఇతరులు ఎంత శక్తిశాలిగా మాట్లాడినా వారి ప్రభావం పడదు. భక్తిలో స్థూల యుద్ధంలో బాణం వేస్తుంటే మధ్యలోనే తెగిపడిపోతున్నట్లు చూపిస్తారు కదా! ఇప్పుడలాంటి సేవ జరగాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-5-72)** సేవ మధ్యలో ఒక్క డిస్ సర్వీస్ (అకళ్యాణం) జరిగితే మొట్ట మొదటి నుండి చేసిన సేవ సంపూర్ణంగా సమాప్తి అయిపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (24-12-72)** సూక్ష్మ శ్రేష్ఠ సేవ అనగా అపకారికి ఉపకారం చెయ్యాలి. ఎవరి స్వభావ సంస్కారాలైనా పరీక్ష రూపంలో వచ్చినా, ఎవరు దేహధారి దృష్టితో ఎదురుగా వచ్చినా, ఎవరైనా తమ సాంగత్య దోషంలోకి తీసుకువచ్చే దృష్టితో ఎదురుగా వచ్చినా మీ శ్రేష్ఠ సంకల్ప శక్తి, శ్రేష్ఠ సంస్కారాల శక్తి, శ్రేష్ఠ ఆత్మిక దృష్టి ద్వారా వారిని విఘ్నాలనుండి విజయీ చేసి మీరు కూడా విజయం పొందండి. వారు మనసుతో మీపై బలిహారం అయి ధన్యవాదాలు చెప్తారు. ఈ డ్రామాయే పరివర్తనశాలి. కానీ సమయానికి ముందే మీరు పరివర్తన అయి ఇతరులని పరివర్తన చెయ్యండి. ఇది శ్రేష్ఠ సూక్ష్మ సేవ యొక్క ఖాతాలో జమ అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (9-5-73)** ఆదిలో సేవ కొరకు సాధనాలు, స్థలం, తోడు కావాలి అనే సంకల్పం కూడా ఉండేది కాదు. ఎటువంటి పరిస్థితి అయినా సహనశక్తితో సేవ జరిగింది. ఇది మహాదాని స్థితి. విస్తారంలోకి వారు వెళ్లని కారణంగా వారసులు తయారయ్యారు. స్వయం త్యాగి అయిన కారణంగా ఇతరులని త్యాగిగా చేశారు. కారణం వారు నిరంతరం సాధనలో ఉండేవారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (20-5-74)** అల్పకాలిక వైరాగ్య వృత్తి బయటి ఆత్మలలో సహజంగా ఉంటుంది. మీ యొక్క బేహద్ ఉపరామ్ స్థితి (నిశ్చింత) ఆధారంగా వారికి ఆ వైరాగ్య వృత్తి వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** సేవ కోసం రాత్రి పగలు చింతన చెయ్యటం బంధన కాదు. దీని ద్వారా బాబా నుండి వారసత్వం ప్రాప్తిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (10-2-75)** మీ గుణాల ద్వారా ఇతరులను గుణవంతులుగా చేయాలి, వారి అవగుణాలను చూస్తూ కూడా చూడకూడదు ఇదే శ్రేష్ఠ సేవ. ఇతరులకు గౌరవం ఇస్తూ సేవ చెయ్యాలి. భ్రమించే వారికి గమ్యం చూపించి గ్లాని చేసేవారి గుణగానం చేసేవారే సర్వస్వత్యాగులు.

**శివపరమాత్మ మహావాక్యం:- (3-10-75)** ఏ ఆత్మలకైతే సేవ చేస్తున్నారో వారు అనేక ఆత్మల సేవకి బేహద్దుగా నిమిత్తం అవ్వాలి. దీనిలో కేవలం ధనవంతులు, అధికారం వున్నవారు అని కాదు. సాధారణ ఆత్మ అయినా కూడా తన గుణాలు మరియు సేవ ఆధారంగా ప్రసిద్ధి అవుతుంది. వీరికి రాజులైనా, ధర్మనేతలైనా ప్రభావితం అవుతారు. ఇదే క్వాలిటీ సర్వీసు. సేవలో పేరు ప్రసిద్ధి అనేది రెండు రకాలుగా ఉంటుంది. 1. పదవి లేదా అధికారం కారణంగా 2. గుణాలు మరియు కర్తవ్యం ఆధారంగా ప్రసిద్ధులు. సీటు ఆధారంగా పేరుండే వారి ప్రభావం అల్పకాలికంగా పడుతుంది. వారు మీ వలె రెగ్యులర్ గాడ్లీ స్టూడెంట్‌గా ఉండరు. కేవలం వారి సంబంధం మరియు సంపర్కం స్నేహయుక్తంగా ఉంటుంది. వారి యొక్క అనుభవం ద్వారా అనేకుల సేవకి నిమిత్తం అవుతారు. వారే రాజ్య పదవికి అధికారి అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (26-1-77)** వాచా, కర్మణా ద్వారా చేసే సేవలో నాది, నీది అనే భావన, పేరు, గౌరవం కావాలనే కోరిక, స్వభావ సంస్కారాలలో అలజడి అనే విఘ్నాలు వస్తాయి. వాచా సేవ కొరకు సమయం, ధనం కావాలి. కానీ ఆత్మిక సేవలో ఈ విఘ్నాలు అన్నీ సమాప్తి అయిపోతాయి. ఆత్మిక సేవ కొరకు

ఏకాగ్రత, అంతర్ముఖత కావాలి. అంతర్ముఖి స్థితి వలన లోలోపల చాలా విచిత్రమైనలీలలు అనుభవమౌతాయి. ఆత్మలను ఆహ్వానం చెయ్యటం, సంభాషణ చెయ్యటం, ఆత్మల స్వభావ సంస్కారాలను పరివర్తన చెయ్యటం, వారి సంబంధం బాబాతో జోడించటం, అప్రాప్తి ఆత్మలకు శక్తి, అశాంతి దుఃఖీలకు – శాంతి, సుఖం, రోగి ఆత్మలకు నిరోగి అయ్యే వరదానం ఇవ్వగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(22-1-76)** స్వయం మరియు అన్య ఆత్మల సేవ రెండూ వెనువెంట జరగాలి. వెనుక వచ్చినవారు కూడా ఈ సేవ ద్వారా ముందుకి వెళ్ళిపోతారు. ఈ సాధన ద్వారానే సమయం యొక్క పరివర్తన కూడా అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(28-1-80)** స్వచింతన అంటే మనన శక్తి, శుభచింతన అంటే సేవాశక్తి. శుభ చింతన ద్వారా భూమిని తయారు చేయనంతవరకు వాచా సేవకి ఫలం లభించదు. శుభ చింతన ఆత్మలలో గ్రహణశక్తిని పెంచుతుంది. జిజ్ఞాసువులను పెంచుతుంది. స్వచింతన శక్తి మాయాజీత్‌గా వ్యక్తి వైభవాల ఆకర్షణకు ఆకర్షితం కాకుండా చేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(19-5-84)** ఇప్పుడు చేసే ఈ సేవ జన్మజన్మాంతరాలకి మిమ్మల్ని ముక్తులుగా చేస్తుంది. సదాకాలిక భవిష్యప్రాప్తుల ముందు ఈ కొద్దిపాటి సహించటం అసలు సహించటమే కాదు. భాగవతం మీ అందరి సహనశక్తికి స్మృతిచిహ్నం.

**శివపరమాత్మ మహావాక్యం:-(17-4-84)** బాబా ద్వారా లభించిన ఖజానాలను సేవలో ఉపయోగించేవారే కోటానుకోట్ల భాగ్యవంతులు.

**శివపరమాత్మ మహావాక్యం:-(7-5-84)** ఇంత పెద్ద సేవ చేశాము అనే స్వమానం బాగుంది. కాని ఎంత స్వమానమో అంత నిర్మాణ భావం ఉండాలి. చేసి చేయించే బాబా నిమిత్తంగా అయి సేవ చేయిస్తున్నారు అనే భావన సఫలతా స్వరూపులుగా చేస్తుంది. నేను అనే భావన దేహాభిమానంలోకి తీసుకువస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(30-3-85) 1.** విఘ్నాలను దాటుతూ సేవ చేయటం మరియు **2.** నిర్విఘ్న సేవ, రెండింటిలో తేడా ఉంది. నిర్విఘ్నం అంటే ఎవరికీ విఘ్నం కాకూడదు మరియు ఏ విఘ్నానికి భయ పడకూడదు. **1.** విఘ్నం పాఠం చదివించటానికి, అనుభవీగా చేయటానికి వస్తుంది. చలింప చెయ్యటానికి వస్తుంది కానీ పాఠం చదివి గట్టిగా అయిపోతే ఆ విఘ్నం సంలగ్నతలోకి పరివర్తన అయిపోతుంది. ఒకవేళ విఘ్నానికి భయపడితే రిజిస్టర్‌లో మచ్చ వచ్చేస్తుంది. పవిత్రత యొక్క రికార్డు ఆది నుండి పెట్టుకుంటున్నారు కదా! ఈ ఒక్క పవిత్రతా విషయం ద్వారా పాస్‌విత్‌ఆనర్ అవ్వరు. కానీ సేవలో, స్వస్థితిలో, సంబంధ సంపర్కంలో, స్మృతిలో అన్నింటిలో ఆది నుంచి ఇప్పటివరకు అచంచలంగా వున్నారా! అలజడిలోకి రాలేదు కదా! విఘ్నాలకు వశీభూతం అవ్వలేదు కదా! స్వయం ఎవరి ముందు విఘ్నరూపం కాకూడదు. వీటికి మార్కులు జమ అవుతాయి. **1.** పవిత్రత **2.** స్మృతి మధ్యలో కొద్దిగా కూడా తెగకూడదు. **3.** గుణాలలో సంతుష్టత (స్వయంపట్ల, ఇతరులపట్ల) సర్టిఫికెట్ తీసుకోవాలి. ఇదే పాస్ విత్ ఆనర్ అయ్యేవారి గుర్తు. వారే అష్టరత్నాలు.

**శివపరమాత్మ మహావాక్యం:-** సేవలో నెమ్మది నెమ్మదిగా ఒకవైపే ధ్వని వినిపిస్తుంది. కానీ నలువైపుల నుండి రావాలి. దీనికోసం స్వస్థితి మరియు సేవ వృద్ధి నిర్విఘ్నంగా ఉండాలి. స్వ ఉన్నతి వదిలి కేవలం సేవాఉన్నతి చేస్తే వచ్చేవారు కూడా బలహీనంగా ఉంటారు. వారు స్వపురుషార్థంలో చాలా శ్రమ చేయవలసివస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(20-2-87)** సేవ అంటే సంఘటన యొక్క, సర్వాత్మల యొక్క ఆశీర్వాదాలు పొందే సాధనం.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(1-10-87)** ఉపన్యాసం చెప్పే సేవ అయినా, స్థూల సేవ అయినా, బట్టలు శుభ్రం చేసే సేవ అయినా ప్రేమతో చేస్తే ఆ సేవలో అద్భుతం జరుగుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** **(20-2-88)** సేవ ద్వారా ప్రాప్తి పొందటం లేదా సేవ యొక్క ఫలాన్ని అనుభవం చేసుకోవటం ఇది ఆత్మల యొక్క పని. అందువలన పిల్లలను బాబా నిమిత్తంగా చేస్తున్నారు. చేసి చేయించేవాడు

అవ్యక్తంలో ఉండి చేయిస్తున్నారు. మీరు కీలుబొమ్మవలె సేవలో నాట్యం చేస్తున్నారు. ఒక అడుగులో కోటానుకోట్ల భాగ్యం పొందుతున్నారు. సేవ కూడా గీత గీసినట్లు కల్పపూర్వం వలె రిపీట్ అవుతోంది. కాబట్టి బరువును మీ పై ఎందుకు పెట్టుకుంటున్నారు? బాబాపై పెట్టండి బాబాకి అయితే అన్నీ తెలుసు.

**శివపరమాత్మ మహావాక్యం:-** రాత్రి 12 లేదా ఒంటి గంట వరకు సేవ చేస్తే అమృతవేళ అలసట ఉంటుంది. నియమప్రమాణం కూర్చుంటారు కానీ శక్తి అనుభవం అవ్వదు. పిల్లల చేసే మరింత సేవకి బాబా బలిహారం అవుతున్నారు. ఎక్కువ ఆలోచించే అలవాటు ఉండకూడదు. రోజురోజుకి సేవ పెరిగే సమయం రాబోతుంది. అమృతవేళ ఎక్కువ ఆశీర్వాదాలు లభిస్తాయి. ఆ కారణంగా బుద్ధి తేలికగా ఉంటుంది. రాత్రి ఎక్కువ సమయం మేల్కొని వుంటే బుద్ధి అలసిపోయి చిన్నచిన్న విషయాలలో కూడా చిటపటలు వచ్చేస్తాయి. ప్రతీ గంటకు 2 నిమిషాలు శక్తిశాలి స్మృతి చెయ్యండి. స్మృతి సేవ రెండింటిలో సమానత ఉన్నపుడే ఆత్మ మరియు శరీరం ఆరోగ్యంగా ఉంటాయి.

**శివపరమాత్మ మహావాక్యం:- (21-5-77)** సేవాధారి యొక్క లక్షణాలు: సేవాధారి తన ప్రతీ సెకనూ, సంకల్పం, మాట మరియు కర్మ, సంబంధ సంపర్కాలు అన్నీ సేవలోనే ఉపయోగిస్తారు. నాలుగు లేదా ఆరు గంటలు సేవ చేస్తాను అని అనరు. సేవాధారులు సేవ కోసం సమయం నిశ్చితం చేయరు. ప్రతీ అడుగులో అలసిపోకుండా సేవ చేస్తూనే ఉంటారు. వారు చూడటంలో, నడవటంలో, తినటంలో త్రాగటంలో అన్నింటిలోనూ సేవ నిండి ఉంటుంది. ముఖ్యమైన సేవాసాధనాలు స్మృతి, వృత్తి, దృష్టి, మరియు కృతి ద్వారా ఇలా అన్ని రకాలుగా సేవలో తత్పరులై ఉంటారు. 1. స్మృతి ద్వారా సర్వులని సమర్థ స్వరూపంగా చేస్తారు. 2. వృత్తి ద్వారా వాయుమండలాన్ని కూడా పావనంగా, శక్తిశాలిగా చేస్తారు 3. దృష్టి ద్వారా ఆత్మలకి స్వయం మరియు బాబా యొక్క సాక్షాత్కారం చేయిస్తారు. 4. కృతి ద్వారా శ్రేష్టకర్మకి తమని తాము నిమిత్తంగా భావించి ధైర్యం ఇచ్చే ప్రేరణ ఇస్తారు. ఇటువంటి సేవాధారులు రాత్రి, పగలు విశ్రాంతిని కూడా త్యాగం చేసి సేవలోనే విశ్రాంతిని అనుభవం చేసుకుంటారు. అటువంటి సేవాధారుల యొక్క సంపర్కంలోకి కానీ, సంబంధలోకి కానీ వచ్చిన ఆత్మ ఎలా అనుభవం చేసుకుంటారంటే వారు శీతలత, శాంతి అనే జల్లెడ క్రింద కూర్చున్నట్లుగా అనుభవం చేసుకుంటారు. ఇటువంటి సేవాధారుల యొక్క సంకల్పం లేదా శుభభావన, శుభ కామన సూర్యకిరణాలుగా విశ్వం అంతా వ్యాపించి ఉంటాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** మొత్తం రోజంతటిలో రకరకాలుగా సేవ చేస్తున్నారు. దీనిలో 1. స్వ సేవ - అంటే స్వయంపై సంపన్నంగా మరియు సంపూర్ణంగా అయ్యే అటెన్షన్ ఉంచుకోవటం, చదువులో ఏవైతే ముఖ్య సబ్జక్ట్ ఉన్నాయో వాటన్నింటిలో పాస్‌విత్‌ఆనర్ అవ్వాలి. జ్ఞాన స్వరూపం, స్మృతి స్వరూపం, ధారణ స్వరూపం - అన్నింటిలో సంపన్నంగా అవ్వాలి. ఈ స్వ సేవ సదా బుద్ధిలో ఉండాలి. మీ సంపన్న స్వరూపం స్వతహాగానే సేవ చేయిస్తుంది. కానీ దీనికి విధి - అంటెక్షన్ (ధ్యాస) మరియు చెకింగ్ (పరిశీలన) స్వ పరిశీలన చేసుకోవాలి, ఇతరులని కాదు. 2. విశ్వ సేవ - భిన్న భిన్న సాధనాల ద్వారా, భిన్న భిన్న విధుల ద్వారా లేక సంబంధ, సంపర్కాల ద్వారా చేస్తున్నారు. 3. యజ్ఞ సేవ - తనువు మరియు ధనం ద్వారా చేస్తున్నారు.

4. మనసా సేవ - మీ శుభభావన, శ్రేష్ట వాయుమండలం ద్వారా ఏ స్థానంలో ఉంటున్నా అనేక ఆత్మలకి సేవ చేస్తున్నారు. దీనికి వీధి - లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్ అవ్వాలి. లైట్‌హౌస్ ఒకే స్థానంలో ఉండి ప్రకాశాన్నిస్తుంది. అదేవిధంగా సేవార్థం నిమిత్తం అవుతున్నారు. అంటే శక్తుల ఖజానా జమ చేసుకుంటే సహజంగా సేవ చేయగలరు. దీనిలో స్థూల సాధనాలు కావాలి, అవకాశం లభించాలి, సమయం లభించాలి అనే సమస్యలు ఉండవు. కేవలం లైట్-మైట్ (జ్ఞానం, శక్తి) ద్వారా సంపన్నంగా అవ్వటం అవసరం. సదా మనస్సు, బుద్ధి వ్యర్థం ఆలోచించటం నుంచి ముక్తిగా ఉండాలి. "మన్మనాభవ" యొక్క మంత్రంలో సహజంగా ఉండాలి. ఈ నాలుగు రకాల సేవ ద్వారా నిరంతర సేవాధారి అవ్వండి. ప్రతీ సమయం ఏదో ఒక సేవ చేస్తూ ఉంటే సదా సేవలో బిజీగా ఉన్న కారణంగా సహజంగా మాయజీత్ కాగలరు. 24 గం॥లు సేవాధారి అవ్వాలి. 8 గంటలు యోగి లేదా

సేవాధారిగా కాదు, ఏ సమయంలో ఏ అవకాశం లభిస్తే ఆ సేవ చేయండి. కొంతమంది పిల్లలు తమ శరీరం కారణంగా లేదా సమయం లభించని కారణంగా సేవ చేయలేకపోతున్నాం అని భావిస్తున్నారు. కానీ ఈ నాలుగు సేవలలో ఏదొక సేవలో విధి పూర్వకంగా బిజీ అయితే సేవ యొక్క సబ్జక్టులో మార్కులు జమ అవుతాయి. యజ్ఞసేవ, స్వసేవ, మానసాసేవ ప్రతీ సేవకి మార్కులు ఉన్నాయి. నాలుగు రకాలుగా చేసిన వారికి అంతగానే జమ అవుతుంది. నాలుగు రకాలుగా సేవ చేయలేకపోయినా రెండు రకాల సేవ చేసినా నిరంతర సేవాధారియే కనుక నిరంతరం కారణంగా నెంబర్ ముందుకి వెళ్తుంది. అందువలన బ్రాహ్మణ జీవితం అంటే నిరంతర సేవాధారి నిరంతరం సహజయోగి.

**శివపరమాత్మ మహావాక్యం:- (13-2-91)** వాణీ ద్వారా సేవ, ఫరిస్తా మూర్తి (సూక్ష్మదేవతరూపం) మరియు స్నేహమయి శక్తిశాలి దృష్టి ద్వారా సేవ. కొద్ది సమయం వారికి ఈ సేవ యొక్క పాత్ర లభించింది. ఆది నుండి వాణీ మరియు కర్మ ద్వారా సేవ చేస్తూనే వచ్చారు. ఇప్పుడు ఈ విధి ద్వారా సేవ అనేది కూడా డ్రామాలో ఉంది. అంతిమంలో ఇదే సేవ మిగిలింది. ఈ పాత్ర  కొద్ది సమయం కొరకు వీరికి లభించింది. అయినప్పటికీ సహాయకారి పిల్లలు కదా! వీరి కర్మల ఖాతా పూర్తి అవ్వటంలో కూడా సేవ ఉంది. ఖాతా నిమిత్తంగా ఉంది, రహస్యం సేవ కోసం ఉంది. బేహద్ ఆటలో ఇది కూడా ఒక అద్భుతమైన ఆట. ఇద్దరి పాత్ర కూడా కొత్తదనం. దీని ద్వారా తొందర తొందరగా కర్మ ఖాతా పూర్తి అయి సంపన్నత మరియు సంపూర్ణతకి సమీపంగా తీసుకువెళ్తుంది. ప్రతి ఒక్కరు కర్మల ఖాతాను పూర్తి చేసుకోవాలి కానీ కొందరు కేవలం పూర్తి చేసుకుంటారు మరి కొందరు పూర్తి చేసుకుంటూ కూడా సేవ చేస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:- (16-3-92)** ఇప్పుడు నలువైపులా సందేశం అందడానికి  ఒకరు అనేకులకి నిమిత్తం అయ్యే ఆత్మలని సమీపంగా తీసుకురండి. అప్పుడు సందేశం ఇవ్వడం తీవ్రం అవుతుంది. అందువలన బాబా ఇంతకు ముందు  కూడా సైగ చేసారు. అక్కడక్కడ ఎక్కువలో ఎక్కువ సంఖ్య గల సంస్థలు, పరిశ్రమలు చాలా ఉన్నాయి. కనుక అనేక ఆత్మలకి వారిని నిమిత్తంగా చేయండి. వాళ్ళు మీ సేవకి సహయోగి ఇతరులని సమీపంగా తీసుకువస్తారు. మీరు సందేశం ఇస్తూ ముందుకి వెళ్ళండి. వారిని సందేశం ఇవ్వడానికి నిమిత్తంగా చేయండి. ఇప్పుడు మీ ఆత్మ స్థితిని అనుసరించి మీకు తయారైన స్టేజ్ లభిస్తుంది. ఇతరులకి సేవలో తమ తనువు, మనస్సు, ధనం ఉపయోగించే అవకాశం ఇవ్వండి. తనువు, ఉపయోగించినా, మనస్సు ఉపయోగించినా కానీ వారు సత్యయుగీ ప్రజలలోకి వస్తారు. వారిని బీజం నాటనివ్వండి. మీరు బీజం నాటారు కదా, ఫలం పొందుతున్నారు. ఇప్పుడు ఈవిధమైన గ్రూప్ తయారుచేయండి.  ఒకే సమయంలో 7,8 గ్రూపులు తయారు చేయండి. మరియు మీ ప్రదేశంలో ఒక్కొక్క గ్రూప్ సేవ కొరకు రావాలి. చిన్న దేశంలో అయినా పెద్ద దేశంలో అయినా ఎవరు దేనికి సమీపంగా ఉంటారో అక్కడ నుండే గ్రూప్ తయారు చేసి పంపించండి. కానీ ఆ గ్రూప్ కూడా సేవ చేసే విధంగా ఉండాలి, ఇదే విధి బుద్ధిలో ఉంచుకోవాలి. సేవ పెరగాలంటే మొదట సహయోగులు ఎక్కడి నుంచి వస్తారు అనే ప్రశ్న వస్తుంది.  గ్రామ గ్రామంలో సహయోగి ఆత్మలను తయారు చేయండి మరియు తయారైన విశ్వసనీయ సహయోగులకి విశేష సమయం తీసి శిక్షణ ఇవ్వండి. తర్వాత వాళ్ళు నడుస్తూ ఉంటారు. నిమిత్తమైన వారు అన్ని చోట్ల తిరుగుతూ ఉండాలి. పాత సెంటర్స్ గట్టిగా అయిపోయాయి కనుక కొత్తవారిని పాతవారిగా చేయండి. యోగ్య సహయోగులుగా చేయడానికి సాధనం – సమయాన్ని అనుసరించి సహయోగులకి శిక్షణ ఇవ్వాలి. ఎక్కడైనా 8 మంది అయినా, 10 మంది అయినా కానీ ప్రతి సమయం శిక్షణ చాలా అవసరం. ఏవిధంగా అయితే మొదట భారతదేశంలో కూడా అప్పుడప్పుడు  యువకులు గ్రూప్, విద్యా గ్రూప్, వైద్యుల గ్రూప్ అని తయారుచేసారు. అదేవిధంగా గ్రూప్ తయారుచేసి ఇక్కడి నుండి నిమిత్తంగా చేయాలని లక్ష్యం పెట్టుకోండి. నిమిత్తంగా చేస్తూ ముందుకి వెళ్ళండి. లక్ష్యం పెట్టుకోవడం ద్వారా సహయోగి ఆత్మలు కూడా లభిస్తారు. యోగశిబిరం పెట్టడం, ఉపన్యాసం చెప్పి రావటం, కాన్ఫరెన్స్ పెట్టడం కాదు, సహయోగులుగా చేయాలనే లక్ష్యం పెట్టుకోండి. గీతాపాఠశాల వలె నడిపించండి. నెమ్మది నెమ్మదిగా గీతాపాఠశాల నుండి ఉప సేవాకేంద్రంగా,

ఉప సేవాకేంద్రం నుండి కేంద్రంగా తయారవుతుంది. కానీ ఏ గ్రూప్ ఎక్కడికి వెళ్ళినా కంబైండ్ సేవ లేకుండా సఫలత రావడం అసంభవం. సేవ చేయడం, తిరిగి మాయ వచ్చింది, మూడ్ పాడయిపోయింది, అలజడి అవ్వటం ఇలా కాకూడదు. దీనికారణంగా నిమిత్తాత్మలు వారిని సేవకి పంపడానికి భయపడతారు. ధైర్యం ఉండదు. ఇతరులకి సేవ చేస్తూ స్వయం బలహీనం అవ్వరు కదా అని ఆలోచిస్తారు. అందువలన ఈ విషయంపై ధ్యాస పెట్టండి. సేవలో సఫలత లేక సేవలో వృద్ధికి సాధనం - స్వ ఉన్నతి మరియు సేవ యొక్క కంబైండ్ రూపం.

**శివపరమాత్మ మహావాక్యం:- (8-4-92)** సేవ మరియు యోగం రెండింటిలో ఒకటి ఉంటే రెండవది బలహీనం అయిపోతుంది. రెండవది ఉంటే మొదటిది బలహీనమైపోతుంది. కారణం సేవ యొక్క పద్ధతులు చాలా మంచిగా చేస్తున్నారు. కానీ స్వచ్ఛమైన బుద్ధితో పద్ధతి తయారు చేయటం లేదు. స్వచ్ఛమైన బుద్ధి అంటే సేవ చేస్తూ ఏ విషయం బుద్ధిని టచ్ చేయకూడదు. నిమిత్త భావం మరియు నిర్మాణ భావం తప్ప ఇంకే భావన ఉండకూడదు. నిర్మాణం చేస్తూ నిర్మాణస్థితి యొక్క లోపం ఉంటుంది. అందువలన నిర్మాణం యొక్క కార్యం ఎంత సఫలత పొందాలో అంత సఫలత పొందటం లేదు. శుభభావన, శుభకామన యొక్క బీజమే నిమిత్తభావం మరియు నిర్మాణ భావన. హద్దు యొక్క గౌరవం కాదు కానీ నిర్మాణం. అందువలన సేవ యొక్క పద్ధతి తయారు చేయడానికి ముందు స్వచ్ఛబుద్ధి అవ్వటం చాలా అవసరం. లేకపోతే స్వచ్ఛబుద్ధి అవ్వడానికి బదులు ఒకవేళ బుద్ధిలో అయదార్ధ భావం యొక్క కల్తీ కలిస్తే సేవ యొక్క పద్ధతిలో రత్నాలతోపాటు రాళ్ళు కూడా కలిసినట్లు. రత్నాలు మరియు రాళ్ళు కలిసిపోతున్నాయి. అందువలన సేవ యొక్క పద్ధతితో పాటు వెనువెంట స్వచ్ఛ బుద్ధి గురించి ధ్యాస ఉంచుకోవాలి.

**శివపరమాత్మ మహావాక్యం:- (31-12-93)** సేవలో కూడా నవీనత తీసుకురావాలి. మేళాలు చేసారు, చాలా ప్రదర్శనిలు పెట్టారు, ప్రోగ్రామ్స్ కూడా చేసారు, కాన్ఫరెన్సులు కూడా చాలా పెట్టారు. అధికారులు, పెద్ద ఆఫీసర్లను అయినా కానీ సమీపంగా తీసుకురావడానికి సాధనం-ముందు వారి సెక్రటరీని సమీపంగా తీసుకురండి. మీరు పెద్దవాళ్ళ కొరకు సమయం ఉపయోగిస్తున్నారు. వారు మంచిది, మంచిది అంటూ మరలా నిద్రపోతున్నారు. మరలా వారిని మేల్కొల్పడానికి మీకు సమయం లభించడం లేదు. వారు సమయం కేటాయించటం లేదు, మీరు వెళ్ళడం లేదు. అందువలన సెక్రటరీలు అయితే మారరు. పెద్దవారయితే మారిపోతూ ఉంటారు. ఈరోజు ఒక మంత్రికి సేవ చేస్తున్నారు. రేపు ఆ మంత్రికి పదవి ఉండటం లేదు, ప్రజలుగా అయిపోతున్నారు. కానీ సెక్రటరీలు ఎక్కువ సహయోగీలుగా అవుతారు. ఈ సంవత్సరం ఏ వర్గం యొక్క సేవలో అయినా విశేషంగా సెక్రటరీలు, మేనేజర్స్, ప్రైవేట్ అసిస్టెంట్‌లు ఎవరైతే శక్తిశాలిగా పెద్దవాళ్ళకి సమీపంగా ఉంటారో ఆ ఆత్మల యొక్క సేవ చేయండి. రెండవ విషయము వర్తమాన సమయంలో "తక్కువ ఖర్చు ఎక్కువ పేరు". దీనికి విధి ఏమిటంటే చిన్న లేక పెద్ద సంస్థలు వారి సంబంధ సంపర్కంలో తయారైన స్టేజ్ పైన బాబా పేరు ప్రత్యక్షం చేయండి. తక్కువ ఖర్చు ఎక్కువ పేరు రావాలి. ఈ సేవ చేస్తున్నారు కానీ ఇంకా తీవ్రగతిని ప్రతి దేశంలో, ప్రతీ గ్రామంలో, ప్రతీ జిల్లాలో ఏవైతే రకరకాల సంస్థలు లేక చాలా వర్గాలలో పని చేసేవారు ఉన్నారో వారికి సేవ చేయండి. ఏ స్థానమైనా ఆ స్థానానికి నిమిత్తమైన ఏ సంస్థ వంచితం కాకూడదు. ఇది పరిశీలించుకోండి. ఎందుకంటే వర్తమాన సమయంలో వాయుమండలం పరివర్తన అయిపోయింది. ఇప్పుడు భయం తక్కువగా ఉంది, స్నేహం ఎక్కువగా ఉంది. మంచిగా అవ్వటంలేదు కానీ ఇది మంచిది అని అంగీకరిస్తున్నారు. కనుక సేవలో ఈ రెండు రకాల సేవని అండర్‌లైన్ చేసుకోండి. సహజంగా మైక్ తయారయిపోతుంది. ఏం చేయాలో విన్నారా కొత్త సంవత్సరం ప్రారంభించారు కనుక క్రొత్త విధి, విధానం ఉండాలి కదా!

**శివపరమాత్మ మహావాక్యం:- (8-1-86)** ఒకరోజు విశేషంగా అరగంట ఈ ప్రోగ్రామ్ పెట్టండి. బయటవారికి విశేషంగా ఉపన్యాసం చెప్తున్నారు. అది జరగనివ్వండి కానీ అరగంట ఒకరోజు భిన్న భిన్న ఆయుష్షు గల వారు అంటే చిన్నపిల్లవాడు, ఒక కుమారి, ఒక పవిత్ర జంట స్టేజ్‌పై ఉండాలి. ఒకరు కుటుంబంలో ఉండే జంట

మరియు వృద్ధ జంట కూడా ఉండాలి. వీరందరు స్టేజ్‌పై కూర్చోవాలి. స్టేజ్ లైట్ ఎక్కువ కాంతితో ఉండకూడదు మరియు ఒక్కొక్కరు మూడు నిమిషాలు తమ యొక్క విశేష స్వర్ణిమ మహావాక్యాలు వినిపించాలి. ఈ శ్రేష్ఠ జీవితం తయారు చేసుకోవడానికి బాబా నుండి స్వర్ణిమ మహావాక్యాలు ఏమి లభించాయో చెప్పాలి. చిన్న పిల్లలు పిల్లల కొరకు ఏమి స్వర్ణిమ మహావాక్యాలు లభించాయో చిన్న పిల్లవాడు వినిపించాలి. కుమారీ జీవితం కొరకు, బాల బ్రహ్మచారులు కొరకు ఏమి మహావాక్యాలు లభించాయో కుమారి వివరించాలి. ప్రవృత్తిలో ఉండే నిమిత్త ఆత్మలకి, ముసలివారికి ఏమి లభించాయో వారు చెప్పారు ఇలా ఒకొక్కరు మూడు నిమిషాలు చెప్పాలి. చివర్లో స్వర్ణిమ మహావాక్యం స్లోగన్ రూపంలో రెట్టించి చెప్పాలి. శాంతి యొక్క ప్రభావం ఉండాలి. డ్రామాలో దృశ్యం చూపించినట్లుగా ఉండాలి. మీరు ఉపన్యాసం చెప్తున్నా కానీ దృశ్యరూపంగా ఉండాలి. తక్కువ మాట్లాడండి, మూడు నిమిషాల కంటే ఎక్కువ మాట్లాడవద్దు. అలానే రెండవరోజు ఈ రూపురేఖతోనే రకరకాల వర్గాల వారిని కూర్చోబెట్టాలి. డాక్టర్, వ్యాపారస్తుడు, ఆఫీసర్ ఇలా వివిధ వర్గాలకు చెందిన వారై ఉండాలి. ఈవిధంగా రకరకాల వర్గాల వారు ఒకొక్కరు మూడు నిమిషాలలో వారి అనుభవం వివరించాలి. ఆఫీసర్‌గా బాధ్యత నిర్వహిస్తూ ఏవిధమైన స్వర్ణిమ మహావాక్యాల ద్వారా కార్యంలో సఫలత వస్తుంది? ఈ ఈశ్వరీయ కార్యం ఎంత విశాలమైనది? ప్రతీ వర్గం యొక్క విశేషత ఏమిటి? అలా 3 నిమిషాలలో అనుభవం చేయించాలి. ఎంత సమయం పోగ్రామ్ నడుస్తుందో అంత సమయం శాంతి వాతావరణం ఉండాలి అని ప్రతి ఒక్క బ్రాహ్మణ ఆత్మ లక్ష్యం పెట్టుకోవాలి. బ్రాహ్మణుల యొక్క వాతావరణం ఇతరులని కూడా ఆ అనుభూతిలోకి తీసుకువస్తుంది. ఎప్పటివరకు ప్రోగ్రామ్ ఉంటుందో అంత వరకు పనులు సమాప్తి చేసి వాతావరణం మంచిగా తయారుచేసే సహయోగం ఇవ్వాలి. ఏదైనా బాధ్యత ఉన్నవారు ముందు కూర్చోకూడదు. ముందు కూర్చుని అలజడి చేయకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:- (18-2-88)** స్వయం చిన్నచిన్న విషయాల వెనుక, తనువు వెనుక, మనస్సు వెనుక, సాధనాల వెనుక, సంబంధాలు నిలుపుకోవటంలో మీ సమయాన్ని, సంకల్పాన్ని ఉపయోగించకండి. సేవలో ఉపయోగించటం అంటే స్వ ఉన్నతి యొక్క బహుమతి స్వతహాగానే పొందటం, తనువు, మనస్సు, ధనం సమర్పితం చేయండి. మనసా, వాచా, కర్మణా ద్వారా సేవ తప్ప ఏ సమస్యలో ఉండకండి. దానమివ్వండి, వరదానమివ్వండి. అప్పుడు స్వయం యొక్క గ్రహణం సమాప్తి అయిపోతుంది. సమయం తక్కువగా ఉంది. ఆత్మలకి, వాతావరణానికి, ప్రకృతికి, భూత ప్రేత ఆత్మలకి అందరికీ సేవ చేయాలి. ఆ భ్రమించే ఆత్మలకి కూడా గమ్యం చూపించండి. ముక్తిధామానికి తీసుకువెళ్ళాలి కదా! ప్రతీ ఆత్మకి ముక్తి, జీవన్ముక్తి ఇవ్వాలి. అన్నింటినీ సేవలో ఉపయోగించి శ్రేష్ఠ ఫలితాన్ని పొందండి. మంచిస్థితిలో స్థితులయ్యి ఎంత సేవలో బిజీగా అవుతామో అంత ఆ సేవ యొక్క సంతోషం ద్వారా ఆ సమయం వరకు ఉన్నసమస్యలు స్వతహాగానే సమాప్తి అయిపోతాయి. సమస్యల గురించి ఆలోచించే ఖాళీయే ఉండదు. ప్రతి సెకను, ప్రతి సంకల్పం సేవలో బిజీగా ఉంటే సమస్యలకి లంగరు వేయబడుతుంది. మీరు ఇతరులకి మార్గం చూపించటానికి, బాబా యొక్క ఖజానా ఇవ్వటానికి నిమిత్తంగా అయితే బలహీనతలు స్వతహాగానే సమాప్తి అయిపోతాయి. అర్ధమయ్యిందా! ఇప్పుడేమి చేయాలో? ఇప్పుడు బేహద్‌గా ఆలోచించండి. దృష్టి ద్వారా, వృత్తి ద్వారా, వాణీ ద్వారా, సాంగత్యం ద్వారా, వైబ్రేషన్ ద్వారా అయినా అందరికి ఇవ్వండి. భక్తిలో కూడా ఏదైనా వస్తువు లోపంగా ఉంటే దానం చేయండి అంటారు. దానం చేయటం ద్వారా ఇవ్వటం అంటే తీసుకోవడం అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (9-1-93)** శుభ భావన మనసా సేవకి శ్రేష్ఠ సాధనం. శ్రేష్ఠభావన అనేది సంబంధ, సంపర్కాలలో అందరికీ ప్రియంగా అవ్వడానికి సహజ సాధనం. ఎవరైతే సదా ప్రతి ఒక్కరి పట్ల శ్రేష్ఠభావన ధారణ చేస్తారో వారే మాలలో సమీపమణులు అవుతారు. ఎందుకంటే మాల అనగా సంబంధ సంపంర్కంలో సమీపత మరియు శ్రేష్ఠతకి గుర్తు. సదా ప్రతి ఒక్కరి పట్ల శుభ భావన, శ్రేష్ఠభావన ధారణ చేయండి. ఎవరైతే దీనిలో విజయీ అవుతారో వారే విజయీమాలలో పూసగా అయ్యే అధికారులు. సేవా క్షేత్రంలో ఉపన్యాసం చెప్పకపోయినా కానీ ప్లాన్ తయారుచేయలేకపోయినా కానీ ప్రతీ ఒక్కరిపై శుభభావన

పెట్టుకుంటే ఆ శుభ భావన సూక్ష్మ సేవాభావంలో జమ అవుతుంది. ఆవిధమైన శుభ భావన గల ఆత్మలు సదా అందరికీ సుఖం ఇస్తారు, సుఖం తీసుకుంటారు. ఇది కూడా సేవ. ఈ సేవ కూడా ముందు నెంబర్ తీసుకోవడానికి అధికారిగా చేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (21-3-83) ఈనాటి మానవులు అనేక రకాల అగ్నిలో కాలిపోవుచున్నారు. మీరు శీతల సాగరం యొక్క ఒడ్డుపై ఉన్నారు. సాగరుని శీతల అలల్లో అతీంద్రియ సుఖం, శాంతి యొక్క ప్రాప్తిలో లీనమై ఉన్నారు. ఆటంబాంబులు, అనేక రకాల బాంబులు యొక్క అగ్ని జ్వాలలలో ప్రజలు ఎంత భయపడుతున్నారు అంటే కేవలం సెకనులు, నిమిషాల విషయం. ఈరోజుల్లో అనేక రకాల దుఃఖం, చింతలు, సమస్యలు అనేక రకాలుగా ఆత్మలను గాయపరుస్తున్నాయి. ఈ అగ్ని జీవిస్తుండగానే కాల్చేస్తున్నట్లు అనుభవం చేస్తున్నాయి. జీవించలేరు, చనిపోలేరు. వదల లేకపోతున్నారు, తయారు చేసుకోలేకపోతున్నారు. అటువంటి జీవితం నుండి శ్రేష్ట జీవితంలోకి వచ్చారు. అందువలనే ఇంటి ఇంటిలో సేవాకేంద్రం తయారు చేస్తున్నారు. ఇప్పుడు ప్రతి ఊరు మరియు ప్రతి పట్టణంలో ఉంది కానీ ఇప్పుడు సందు సందుకి జ్ఞానస్థానం ఉండాలి. భక్తిలో దేవస్థానాలు తయారు చేస్తారు. కానీ ఇక్కడ ఇంటింటిలో చైతన్య బ్రాహ్మణాత్మ ఉండాలి. సందుసందులో జ్ఞానస్థానం ఉండాలి. ఇప్పుడు ప్రతీ సందులో ప్రత్యక్షత జెండా ఎగురవేయబడుతుంది. హద్దులోని ఇంటిని బాబా సేవాస్థానంగా తయారు చేసుకునే వారు సుపుత్రులు. అందువలన శివబాబా అటువంటి సేవాధారి పిల్లల్ని చూసి సదా హర్షిస్తున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (20-6-77) మహాదానిగా అవ్వటం అంటే సహయోగిగా అవ్వటం, సహయోగిగా అవ్వటం అంటే సహజయోగిగా అవ్వటం. మహాదానిలు సర్వఖజానాలను స్వయంపట్ల తక్కువగా ఉపయోగిస్తారు. సేవ పట్ల ఎక్కువగా ఉపయోగిస్తారు. ఎందుకంటే మహాదానిగా అయ్యి ఇవ్వటమే తీసుకోవటం, సర్వుల కళ్యాణకారిగా అవ్వటమే స్వకళ్యాణకారిగా అవ్వటం. ధనం ఇవ్వటం అంటే ఒకటికి 100 రెట్లు తీసుకోవటం. బేహద్ సేవాధారిగా అవ్వండి. అప్పుడు స్వసేవ సహజం అయిపోతుంది. విఘ్నాలు తొలగించుకోవటంలో సమయం ఉపయోగించటానికి బదులు సేవలో ఉపయోగించండి. ఈవిధంగా మహాదానిగా అవ్వండి, ప్రతీ సంకల్పం మరియు శ్వాసలో కూడా మహాదాని అవ్వాలి. ఆ సేవ యొక్క ఫలితంగా విఘ్నాలు సహజంగానే సమాప్తి అయిపోతాయి. కానీ సత్యమైన మనస్సు యొక్క సేవ చేయాలి, సత్యమైన మనస్సుకే బాబా రాజీ అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** కొంతమంది పిల్లలు అంటున్నారు - సేవ అయితే చేస్తున్నాం కానీ ఫలం లభించటం లేదు అని. సేవ రెండు రకాలు 1. మనస్సుతో చేసే సేవ 2. పైకి చూపించటానికి చేసే సేవ అంటే పేరు కావాలనే అల్పకాలిక కోరికతో చేస్తారు. బీజమే అల్పకాలికం అయితే సఫలత ఎలా లభిస్తుంది? సర్వులు నోటి ద్వారా మహిమ చేస్తారు ఆ అల్పకాలిక ఫలం లభిస్తుంది. అల్పకాలిక ఫలం లభించింది అంటే పచ్చి ఫలం(కాయ) తినేసినట్లే దీని కారణంగా సదా శక్తిశాలిగా కాలేకపోతున్నారు. స్వయం సంతుష్టం అవ్వటం లేదు ఇతరులని సంతుష్టం చేయలేకపోతున్నారు. అందువలన మనస్సుతో సేవ చేసే సేవాధారిగా అవ్వండి. సత్యమైన మనస్సుతో సేవ చేసే సేవాధారుల విశేష లక్ష్యం - బలహీన ఆత్మలని శక్తిశాలిగా చేయటం, ఎటువంటి అవగుణాలు ఉన్న ఆత్మ అయినా, బీద ఆత్మ అయినా సదా బాబా ద్వారా లభించిన గుణాల యొక్క దానం ద్వారా గుణఖజానాను వారికిచ్చి బీదవారిని కూడా ధనవంతులుగా చేయాలనే శ్రేష్టభావన ఉంచుకుంటారు. ఇలా సత్యమైన మనస్సుతో సేవ చేసే సేవాధారులు సదా ప్రత్యక్ష ఫలం పొంది స్వయాన్ని సఫలతామూర్తులుగా అనుభవం చేసుకుంటారు. సదా సేవలో సహయోగిగా ఉండటం వలన సదా బిజీగా ఉంటారు. సంకల్పంలో కూడా బిజీగా ఉంటారు. బాబాతో, స్వయం కొరకు చేసే వ్యర్థ సంకల్పాల యొక్క ఫిర్యాదులు అన్నీ సమాప్తి అయిపోతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (1-4-78) సేవ ఇప్పుడు చేస్తున్నా కానీ సంపూర్ణ ఫలం అంతిమంలో ఎందుకు

లభిస్తుంది? ఇప్పుడు కూడా లభిస్తుంది కానీ తక్కువ దానికి కారణం ఏమిటో తెలుసా? ఇప్పుడు ఒక్కొక్కసారి బాబాని మరియు అప్పుడప్పుడు మిమ్మల్ని మీరు కలిపేస్తున్నారు. బాబా యొక్క గుణగానం చేస్తూ చేస్తూ మీ గుణగానం కూడా ప్రారంభిస్తున్నారు. నేను అనే భావన ఉంటోంది. ప్రతీ సెకనూ, సంకల్పంలో బాబా, బాబా అంటూ స్మృతి ఉండాలి నేను అనే భావన పోవాలి. దీనినే అశ్వమేధ యజ్ఞంలో నేను అనే భావనని అంటే అశ్వాన్ని స్వాహా చేయటం అంటారు. ఇదే అంతిమ ఆహుతి, ఇదే సూక్ష్మ త్యాగం. దీని ఆధారంగానే అంతిమ విజయీ నగధా మ్రోగుతుంది. అప్పుడు పంచతత్వాలు కూడా అధికారులైన మీకు సఫలతా వరమాల వేస్తాయి. ఇప్పటివరకు తత్వాలు కూడా అక్కడక్కడా విఘ్నరూపంగా అవుతున్నాయి. కానీ స్వాహా అంటే ఆహుతి అవ్వటంతో మీకు హారతి ఇస్తాయి. సంతోషం యొక్క భాజాలు మ్రోగుతాయి. సర్వాత్మలు తమ చాలా కాలం యొక్క కోరికలు పూర్తి అయిన కారణంగా మహిమ అనే గజ్జెలు కట్టుకుని నాట్యం చేస్తారు. అప్పుడే అంతిమ భక్తి సంస్కారం నిండుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** ఇంత మొత్తం ప్రకృతిని పరివర్తనచేసే కార్యం మిగిలి ఉంది. తమోగుణ సంస్కార ఆత్మలు ఏదో విధి ద్వారా వినాశనం అయిపోతారు. కానీ అకాల మృత్యువు, అకస్మాత్ మృత్యువు, సామూహిక రూపంలో మృత్యువు ద్వారా శరీరం వదిలిన ఆత్మల యొక్క తరంగాలు ఎంత తమోగుణీగా ఉన్నా వారిని పరివర్తన చేయాలి. మరియు స్వయాన్ని ఆ రక్తపు నదుల వాయుమండలం, వైబ్రేషన్ నుంచి రక్షణగా ఉంచుకోవాలి మరియు ఆ ఆత్మలకి సహయోగం ఇవ్వాలి. ఈ విశాల కార్యానికి తయారవుతున్నారా?

**శివపరమాత్మ మహావాక్యం:- (30-12-85)** సేవ ఎక్కడ జరుగుతున్నా మీ శుభ భావన, శుభ కామనను తరంగాల ద్వారా పంపితే ఆ కార్యం తప్పకుండా సఫలం అవుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:- (25-3-90)** శివబాబా ప్రతీ కార్యానికి ఆది నుండి ఇప్పటి వరకూ ఇదే విధి ఇచ్చారు. ఏమిటంటే కార్యనిర్వహణ చాలా పెద్దదిగా కాదు, చాలా సాధారణంగా కాదు, మధ్యరకంగా ఉండాలి. ఎందుకంటే రెండు రకాల ఆత్మలు ఉంటారు. ఒకవేళ చాలా గొప్పగా చేస్తే బయటవాళ్ళు అనుకుంటారు వీరి దగ్గర చాలా డబ్బులు ఉన్నాయి అని. చాలా సాధారణంగా చేస్తే విలువ ఉండదు. కాబట్టి సదా మధ్యస్థంగా తక్కువ ఖర్చు ఎక్కువ ఫలితం ఉండాలి. పుస్తకాలు కూడా ఇప్పటివరకు ఏమి తయారు చేసారో అవి బాగున్నాయి. కానీ ఎక్కువ విస్తారం చేయకూడదు. చిన్నదిగా ఉండాలి, మధురంగా ఉండాలి, సారం కూడా ఉండాలి. విస్తారంలో అక్కడక్కడ సారం తొలగిపోతుంది. దానిలో సారం ఉంటేనే బుద్ధికి అంటుతుంది. బుద్ధికి కూడా భారం కాకూడదు. సమయం మరియు బుద్ధి యొక్క శక్తిలో కూడా తక్కువ ఖర్చు ఫలితం ఎక్కువ ఉండాలి. ఇప్పుడు కార్యక్రమం గురించి శ్రమ పడేవారికి శుభాకాంక్షలు. ఈ కార్యం ఇంకో సంవత్సరంలో చేయండి కానీ సంపన్నం చేయాలి. ఇప్పటివరకూ ఏది జరిగిందో అది మంచిగా జరిగింది మరియు ఇక ముందు ఏం జరగనున్నదో అది కూడా మంచిదే. అలసిపోకూడదు. ఉత్సాహ ఉల్లాసాలను మరింత పెంచుకోండి. ఎంత ఆసక్తితో దీనిని మొదలుపెట్టారో దానికంటే అనేకరెట్లు తక్కువ ఖర్చు ఎక్కువ ఫలితం వచ్చేలా సంపన్నం చేయండి. అర్థమైందా? సమయం నిశ్చితం అయిపోయింది. నిర్మలంగా ఉండాలి. సదా నయనాలలో ఆత్మీయత, ఆత్మ మరియు ఆత్మిక బాబా యొక్క మెరుపు అనుభవం అవ్వాలి. ఈరోజు బాబా విశేషించి ఈ మెరుపును చూస్తున్నారు. మీకు మీరు కూడా ఆత్మిక పవిత్రత యొక్క రూపాన్ని జ్ఞానదర్పణంలో చూసుకోగల్గుతున్నారా? ఎందుకంటే విశేష ఆధారం పవిత్రత. పవిత్రత అంటే కేవలం బ్రహ్మచర్యమే కాదు కానీ తమ సాధన ఆధారంగా సాధనాలను సాధనా స్వరూపంతో ఉపయోగిస్తారు. ఇప్పటికీ కొంతమంది అంటూంటారు దీనిలో నాకు అవకాశం లేదు, ఈ విషయంలో సహాయం లేదు, ఇది కలిసి రాలేదు దీనివల్లనే సంతోషం తక్కువ అయిపోయింది. స్వయం యొక్క ఉత్సాహ, ఉల్లాసాలు తక్కువైపోయాయి. దానికి కారణం ఇదే- సాధనా స్థితిలో స్థితులై సాధనాలను ఉపయోగించటంలేదు. ఏదొక ఆధారం స్వఉన్నతికి ఆధారం అవుతుంది. కాబట్టి ఆ ఆధారం కదిలితే మొత్తం ఉత్సాహ ఉల్లాసాలు కూడా కదులుతాయి. ఆధారంగా చేసుకోవటం తప్పు కాదు. కానీ ఆ ఆధారాన్నే పునాదిగా

చేసేసుకుంటున్నారు. మధ్యలో బాబా తొలగిపోతున్నారు. ఆధారాన్ని పునాదిగా చేసేసుకుంటున్నారు. అందువలన అలజడి వచ్చేస్తుంది. ఇలా అయితే ఇలా అయ్యేది కాదు. ఇలా అయితే అలా అయ్యేది అని అనుకుంటున్నారు. ఇది చాలా అవసరం – ఇలా అనుభవం అవుతుంది. సాధన, సాధనాలు రెండింటి సమానత ఉంచుకోవటం లేదు. సాధనాల వైపు బుద్ధి ఎక్కువగా వెళ్ళిపోతుంది. సాధన వైపు తక్కువ అయిపోతుంది. అందువలన ఏ కార్యంలో అయినా, సేవలో అయినా బాబా వారసత్వం అనుభవం అవ్వటంలేదు. ఆశీర్వాదాలు అనుభవం అవ్వని కారణంగా సాధన ద్వారా సఫలత లభిస్తే ఉత్సాహ ఉల్లాసాలు కూడా ఎక్కువగా ఉంటున్నాయి, సఫలత తక్కువ వస్తే ఉత్సాహ ఉల్లాసాలు కూడా తక్కువైపోతున్నాయి. సాధన అంటే శక్తిశాలి స్మృతి. నిరంతరం బాబాతో మనసు యొక్క సంబంధం ఉంచుకోవాలి. కేవలం యోగంలో కూర్చోవటాన్ని సాధన అని అనరు. శరీరంతో ఎలా కూర్చుంటున్నారో అదేవిధంగా హృదయం, మనస్సు, బుద్ధి అన్నీ ఒకే బాబా వైపు ఉండాలి. శరీరం ఇక్కడ కూర్చుని హృదయం ఒకవైపు, బుద్ధి ఇంకొకవైపు, మనసు మరొకవైపు ఉంటే దానిని సాధన అని అనరు. మనసు, బుద్ధి, హృదయం మరియు శరీరం నాలుగూ వెనువెంట మరియు బాబా వెంట ఉండాలి. ఇదే యదార్ధసాధన. అర్ధమైందా? యదార్ధసాధన లేకపోతే ఆరాధన అయిపోతుంది. ఇంతకు ముందు చెప్పాను కదా – ఒకొక్కసారి స్మృతి చేస్తున్నారు, ఒకొక్కసారి ఫిర్యాదులు చేస్తున్నారు. స్మృతిలో ఫిర్యాదులు చేయాల్సిన పని లేదు. సాధన చేసేవారికి ఆధారం సదా బాబా ఉంటారు. ఎక్కడ బాబా ఉంటారో అక్కడ పిల్లలు ఎగిరేకళలోకి ఉంటారు. తక్కువ అవ్వరు మరింత వృద్ధి అవుతారు. అప్పుడప్పుడు పైకి, అప్పుడప్పుడు క్రిందకి దీనిలో అలసిపోతున్నారు. మీరు ఏదైనా అలజడి స్థలంలో కూర్చుంటే ఏమి అవుతుంది? రైలులో చాలా కుదుపు ఉంటుంది. దీనికారణంగా అలసిపోతారు కదా! ఒకొక్కసారి పైకి ఎగిరిపోతున్నారు. ఒకొక్కసారి మధ్యగా ఉంటున్నారు. ఒకొక్కసారి చాలా క్రిందకి వచ్చేస్తున్నారు. అంటే అలజడి అయిపోతున్నారు అందువలన అలసిపోతున్నారు లేక బోర్ అయిపోతున్నారు. మరలా ఆలోచిస్తున్నారు, ఇలా నడుస్తున్నాను ఏమిటి అని. కానీ ఎవరైతే సాధన ద్వారా సదా బాబాని తోడు ఉంచుకుంటారో వారి కోసం సంగమయుగంలో అంతా కొత్తదిగానే అనుభవం అవుతుంది. ప్రతి ఘడియ, ప్రతి సంకల్పం నవీనంగా ఉంటుంది. ఎందుకంటే ప్రతీ అడుగులో ఎగిరేకళ అంటే ప్రాప్తి ఉంటుంది. ప్రాప్తిలో సంతోషం ఉంటుంది, ఆ సంతోషంలో ఉత్సాహ ఉల్లాసాలు పెరుగుతాయి కానీ తక్కువ అవ్వవు. ఒకవేళ మాయ వచ్చినా కానీ విజయీ అవుతాం అనే సంతోషం ఉంటుంది. ఎందుకంటే మాయపై విజయం పొందటంలో కూడా జ్ఞానవంతులుగా అయ్యారు కదా! కాబట్టి **10** సం॥ల వారికి **10** రెట్లు, **20** సంవత్సరాల వారికి **20** రెట్లు ఉత్సాహ ఉల్లాసాలు పెరగాలి.

ఈ సంవత్సరం విశేషించి 4 రకాల సేవపై ధ్యాస పెట్టాలి. **1.** స్వ సేవ, **2.** విశ్వ సేవ, **3.** మనసాసేవ. వాచా ద్వారా సేవ ఒకటి, మనసా సేవ కూడా విశేషమైనది. **4.** యజ్ఞసేవ. ఎక్కడ ఉన్నా కానీ, ఏ సేవాస్థానంలో ఉన్న కానీ యజ్ఞకుండమే. కేవలం మధువనం లేదా మీ స్థానం ఒక్కటే యజ్ఞభూమి కాదు. యజ్ఞ సేవ అంటే కర్మణా ద్వారా ఏదొక సేవ తప్పక చేయాలి. శివబాబా దగ్గర అందరి యొక్క మూడు ఖాతాలు జమా అవుతాయి. మనసా, వాచా మరియు కర్మణా తనువు, మనస్సు మరియు ధనం కొంతమంది బ్రాహ్మణులు అనుకుంటున్నారు మేము ధనంతో సహయోగి అవ్వలేకపోతున్నాం, సేవ చేయలేకపోతున్నాం, ఎందుకంటే మేం సమర్పణ అయిపోయాం కదా అని. ధనమే సంపాదించకపోతే ధనంతో సేవ ఎలా చేస్తారు? సమర్పిత ఆత్మ యజ్ఞంలో ఎంత ధనం పొదుపు చేస్తే అంత ధనం వారి పేరు మీద జమా అయిపోతుంది. ఇది సూక్ష్మ ఖాతా, ఒకవేళ ఏదైనా నష్టం చేస్తే పాపం జమ అవుతుంది. పొదుపు చేస్తే వారి ఖాతాలో జమా అవుతుంది. యజ్ఞం యొక్క ఒక్కొక్క కణం బంగారు నాణెంతో సమానం. యజ్ఞంలో మనస్సుతో (చూపించటానికి కాదు) పొదుపు చేస్తే బంగారు నాణాలు జమా అవుతాయి. మరొక విషయం – సమర్పిత ఆత్మ, ఇతరుల ధనాన్ని సేవలో సఫలం చేయిస్తే దానిలో కూడా వారికి భాగం ఉంటుంది. అందువలన అందరికీ మూడు రకాల ఖాతా ఉంటుంది. మూడు రకాల ఖాతాలు యొక్క శాతం మంచిగా ఉండాలి. కొంతమంది అనుకుంటున్నారు మేం వాచా సేవలో చాలా బిజీగా ఉంటున్నాం, మా

విధియే వాచాసేవ అనుకుని మనసా మరియు కర్మణాలో శాతం తక్కువైపోతుంది. ఈ సాకు ఏమీ నడవదు. వాచా సమయంలో మనసా, వాచా రెండూ కలిపి చేస్తే ఏమౌతుంది? మనసా, వాచా రెండూ కలిపి సేవ అవుతుంది? వాచా అయితే సహజమే కానీ మనసాసేవపై కూడా ధ్యాస పెట్టాలి. వాచాలో అయితే బాబా కంటే తెలివైనవారు ఈరోజుల్లో పెద్దదాదీలు చెప్పే ఉపన్యాసం కంటే చిన్న చిన్నవారు బాగా చెప్తున్నారు. ఎందుకంటే కొత్త రక్తం కదా! మంచిదే, ముందుకు వెళ్ళండి బాబా కూడా సంతోషిస్తారు. కానీ మనసా ఖాతా ఖాళీగా ఉండిపోతుంది. ఎందుకంటే ప్రతీ ఒక్క ఖాతాకి **100** మార్కులు ఉంటాయి. కేవలం స్థూల సేవనే కర్మణా సేవ అని అనరు. కర్మణా అంటే సంఘటనలోకి సంబంధ సంపర్కంలోకి రావాలి. ఇది కర్మణాలో జమా అవుతుంది. కొంతమందికి మూడు ఖాతాలలో చాలా తేడా ఉంటుంది. మరలా సంతోష పడిపోతున్నారు. మేం చాలా సేవ చేస్తున్నాం, చాలా బావుంది అని. సంతోషంగా ఉండండి కానీ ఖాతాలను ఖాళీగా ఉంచుకోకూడదు. ఎందుకంటే శివబాబా పిల్లల స్నేహీ కదా! కొంతమంది అనుకుంటున్నారు రాత్రి మేల్కొని పని చేస్తే బావుంటుంది అని. కానీ బుద్ధి అలసిపోయి అమృతవేళ శక్తిశాలిగా లేని కారణంగా ఆ పని రెండురెట్లు జరగటానికి బదులు ఒక శాతమే జరుగుతుంది. అందువలన సమయానికి తాజా (ఫ్రెష్) బుద్ధితో చదువు చదువుకోవాలి. పనిచేయటానికి కూడా హద్దు ఉండాలి. శివబాబా అటువంటి పిల్లల యొక్క ఉత్సాహం చూసి సంతోషిస్తున్నారు కానీ హద్దు పెట్టుకోవాలి కదా! సదా బుద్ధి తాజాగా ఉండాలి. అప్పుడు ఆ తాజా బుద్ధితో ఏ పని చేసినా రెండు గంటలలో అవ్వవలసినది ఒక గంటలో అయిపోతుంది.

రెండవది – వర్తమాన సమయంలో ధనం మరియు సమయం ద్వారా దేశ విదేశాలవారు ఈశ్వరీయ కార్యంలో బిజీగా ఉన్నారు. కాబట్టి ఇప్పుడు సంబంధ.సంపర్కాలలోకి వచ్చేవారిని, క్రొత్త ఆత్మలని స్నేహంతో కలుపుకోవాలి. చిన్నచిన్న సెంటర్స్‌లో అయిదుగురు ఉన్నా స్నేహం ఉంటే పర్వాలేదు. అప్పుడు అయిదుగురు నుండి **50** మంది, **50** మంది నుండి **100** మంది అలా సమ్మేళనం అవుతుంది. పెద్ద కార్యక్రమాలు కాదు ఎటువంటి స్థానమో దానిని బట్టి తక్కువ ఖర్చు ఎక్కువ ఫలితం వచ్చేలా చేయాలి. ఎక్కువ దూరం పరిగెత్తకూడదు. డ్రామానుసారం **100** మంది ఆత్మలు వచ్చినా కానీ స్థానం స్వతహాగానే లభిస్తుంది. చిన్న సెంటర్స్ వారు అనుకుంటారు మేం **100** మందికి కార్యక్రమం చేయాలని ఎంత శక్తి ఉంటే అంత సహయోగిగా అవ్వాలి. ధనం యొక్క శక్తి ఎంత ఉంటే అంత **5** మందికి అయినా, **50** మంది లేక **25** మందికి అయినా చేయాలి, చేయటం మాత్రం తప్పక చేయాలి. బిజీగా తప్పక ఉండాలి. ప్రతీ మూడు మాసాల తర్వాత శక్తినసురించి ఒకటో, రెండో కార్యక్రమాలు చేయాలి. మొదట అయిదుమందికి చేస్తే ఆ ఒకొక్కరు ఇంకొక ఇద్దరు ముగ్గురుని తీసుకువస్తారు. రెండవసారి **10** మందికి చేస్తారు వారు మరికొంతమందిని తీసుకువస్తారు. ఎందుకంటే డబల్‌లైట్‌గా చేయాలి కానీ భారంతో కాదు. సేవ అయితే చాలా చేసాం అనే నిర్లక్ష్యం రాకూడదు. సేవ బిజీగా ఉంచే సాధనం కానీ భారంతో సేవ చేస్తే అలసిపోతారు, సేవ ద్వారా సంతోషం పెరగాలి, సేవ అనేక ఆత్మల ఆశీర్వాదాలను ఇస్తుంది. సేవ చేయకపోతే **9** లక్షలమంది ఎలా వస్తారు? సేవ చేయండి కానీ భారంతో చేయకూడదు. దీనిని ధ్యాస పెట్టుకోవాలి. బుద్ధికి మరియు ధనానికి కూడా భారంగా అవ్వకూడదు. సహజంగా చేస్తే సేవ కూడా సహజంగానే అవుతుంది. ఎవరైనా మీకు సహయోగి అయ్యి తయారుచేసిన వేదిక ఇస్తే పెద్దకార్యక్రమమే చేయండి. బుద్ధికి, ధనానికి బరువు ఉండకూడదు. ఇటువంటి సంస్థలు కూడా ఉంటాయి వాటిని మీ సహయోగిగా చేసుకోండి. దీనిని ప్రయత్నించండి. ఒకవేళ ధైర్యం ఉంటే పెద్ద కార్యక్రమం చేయండి. ధైర్యం లేకపోతే చేయవద్దు. పెద్ద కార్యక్రమం సంస్థని పైకి తీసుకువస్తుంది కానీ డబల్‌లైట్‌గా అయ్యి చేయండి.

వర్తమాన సమయంలో ఇటువంటి సంస్థలు కూడా ఉన్నాయి – వారి దగ్గర శక్తి ఉంటుంది కానీ ఉపయోగించే విధి తెలియదు. వారికి ఇటువంటి సహయోగం కావాలి. వారు చాలా ప్రేమతో మీకు సహయోగం ఇస్తారు, సమీపంగా వస్తారు. అప్పుడు మీ **9** లక్షల ప్రజలు కూడా వృద్ధిపొందుతారు. కొంతమంది వారసులు కూడా వస్తారు, కొంతమంది ప్రజలు కూడా వస్తారు. ఆదిలో కూడా మొదట సహయోగిగా వచ్చారు, తర్వాత

వారసులుగా అయ్యారు కదా. అతిథులుగా అయ్యి వచ్చారు. మహాన్‌గా అయిపోయారు. ఇటువంటి మంచి మంచి ఆత్మలు వచ్చారు, ఇక ముందు కూడా వస్తారు. కానీ శివబాబా మాటిమాటికి స్మృతి ఇప్పిస్తున్నారు - డబల్‌లైట్‌గా అయ్యి చేయండి అని. భారతదేశంలో కూడా ఈ విధి ద్వారానే స్నేహంతో కలుపుకుంటూ పెద్ద కార్యక్రమాలు చేయాలి. అప్పుడు మంచి ఫలితం వస్తుంది. చిన్నచిన్నగా స్నేహం ఇచ్చి సమీపంలోకి తీసుకురండి. పెద్ద కార్యక్రమాలలో వారిని వేదికపైకి ఆహ్వానించండి. అప్పుడు వారు అనుభవంతో చెప్తారు. మీరు చెప్పవలసిన అవసరం ఉండదు. మూడవ విషయం - స్వ ఉన్నతి కొరకు మూడు ఖాతాలు జమ చేసుకోండి. సేవ యొక్క వృద్ధితో పాటు ఎవరైతే నిమిత్త ఆత్మలున్నారో వారిని మీరు నిమిత్త సేవాధారి అని, బాప్‌దాదా టీచర్స్ అనే మాట ఎక్కువ ఉపయోగించరు ఎందుకంటే అప్పుడప్పుడు టీచర్స్ అనడం ద్వారా నషా ఎక్కేస్తుంది. అందువలన నిమిత్త సేవాధారి అని అంటారు. కనుక సేవతో పాటు నిమిత్త సేవాధారీల పురుషార్థం యొక్క విధిలో మంచి ఉన్నతి కావాలి. సమయాన్ని అనుసరించి సేవ వృద్ధి పొందుతుంది. దానికి బాబా మంచిది అంటున్నారు. కానీ సమయం యొక్క మరియు సేవ యొక్క సంపూర్ణ సమాప్తి స్థితిని చూస్తుంటే బాబా అనుకుంటున్నారు సేవాధారుల పురుషార్థం యొక్క విధిలో వృద్ధి వచ్చినట్లైతే సేవ ఇంకా నాలుగురెట్లు వృద్ధి అవుతుంది. కనుక ఈ సేవ చాలా చాలా అవసరం సేవకు సమయాన్ని వేరేగా కేటాయించండి. పురుషార్థం యొక్క వృద్ధికి కూడా సమయాన్ని కేటాయించండి. ఇప్పుడు సేవకు నిమిత్తమైన ఆత్మలలో ఆత్మికశక్తి కావాలి (విల్‌పవర్) ఆత్మికశక్తి పెంచుకోవడం ద్వారా ఇతరులను బాబాకు అర్పణ అయ్యే సహయోగులుగా చేయగలం. కొంతమంది ఆత్మలు ఇప్పుడు మీ సహయోగం కోసం ఛాత్రకుల్లా ఉన్నారు. కానీ వారికి శక్తి లేదు. మీరు మీ శక్తుల యొక్క సహయోగాన్ని విశేషంగా వారికి ఇవ్వాలి. కనుక నిమిత్తంగా అయిన సేవాధారులలో సర్వశక్తులు ఉన్నాయి కానీ ఎంతగా ఉండాలో అంతగా లేవు. వాటిని స్వయంపట్ల ఉపయోగిస్తున్న కారణంగా ఇతరులకు పూర్తి శక్తి ఇవ్వలేకపోతున్నారు. ఆదిలో ధనాన్ని అర్పణ చేయడం ద్వారా యజ్ఞం స్థాపన అయ్యింది. అంతిమంలో శక్తులను అర్పణ చేసిన కారణంగా సేవ వృద్ధి పొందుతుంది. అదేవిధంగా నిమిత్త సేవాధారులు కూడా ఆత్మల కోసం శక్తులను అర్పణ చేస్తే ఏమౌతుంది? ఇప్పుడు ఇది అవసరం. మీ పురుషార్థంలోనే శక్తిని వ్యర్థం చేసుకోకండి. స్వ ఉన్నతి చేసుకోండి కానీ సమయాన్ని వ్యర్థం చేయకండి. అందువలన సమయం యొక్క వేగం ప్రమాణంగా, సేవ యొక్క సమాప్తి ప్రమాణంగా సేవాధారుల యొక్క వేగం కూడా అధికంగా ఉండాలి. స్వ ఉన్నతికి ప్రతీ ఒక్కరూ నిమిత్తం అయ్యారు. ఇందులో ముందు మీరు అనకండి మిమ్మల్ని మీరే ముందు ఉంచుకోండి మనసులో ఇదే సంతోషం ఉండాలి నేను అర్జునుడను అవ్వాలి అని. అర్జునుడు అనగా మాస్టర్ బ్రహ్మ. కార్యక్రమం ప్రకారంగా స్వ ఉన్నతి యొక్క కార్యక్రమం పెట్టుకున్నారు. కానీ ఈ సంవత్సరం శివబాబా ప్రతీ ఒక్క స్నేహీ ఆత్మ ద్వారా స్నేహం యొక్క ప్రత్యక్ష ప్రమాణం చూడాలని అనుకుంటున్నారు. కానీ కార్యక్రమ ప్రమాణంగా కాదు. ఎక్కడ స్నేహముంటుందో అక్కడ బలిహారం అవుతారు. ప్రేమ ఉంటే కష్టమనిపించదు. అందరి మనసులో ఈ ఉత్సాహం ఉంటే సఫలత లభిస్తుంది. బాబాపై మనస్సులో ప్రేమ ఉంటే బలిహారమవ్వటం కష్టమా? సేవలో సఫలత పొందడానికి ఏమి బలిహారం చేయాలో మీకు తెలుసుకదా! దీనికోసం కూడా సమయం కావాలి. సేవ చేయాలి, స్వఉన్నతి చేసుకోవాలి. దీని ఫలితం చూసి శివబాబా కార్యక్రమం తయారుచేస్తారు. నాల్గవ విషయం - బాప్‌దాదా గుహ్యరహస్యం కూడా చెప్తున్నారు - ఎవరైతే విశేషంగా స్వయం పరివర్తన యొక్క భట్టీ పెట్టుకుంటారో వారికి శివబాబా నుండి మరింత ఆశీర్వాదాల యొక్క బహుమతి లభిస్తుంది. స్థూల బహుమతి గొప్ప విషయం కాదు కానీ విశేషంగా ఆ ఆత్మ పట్ల శివబాబా దగ్గర సెకను సెకను యొక్క టి.వి. ఉంటుంది. ఒకే సమయంలో అందరినీ చూడగలరు. అందువలన ఎవరైతే మనసుతో స్వ ఉన్నతి యొక్క సంకల్పం చేస్తారో, ఉన్నతి చేసుకుంటారో వారికి బాబా నుండి విశేష ఆశీర్వాదాలు లభిస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-81) సంకల్పంలో స్మృతి మరియు కర్మలో సేవ - ఇదే బ్రాహ్మణ జీవితం. స్మృతి మరియు సేవ లేకపోతే బ్రాహ్మణ జీవితమే లేదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (20-01-81) ఇప్పుడు అంతిమసమయం సమీపంగా వస్తుంది. కనుక వరదాని పాత్ర ప్రత్యక్షంలో అభినయించవలసి వస్తుంది. మహాదాని అంటే విశేషంగా వాణీ ద్వారా సేవ చేస్తారు కానీ మనస్సు యొక్క శాతం తక్కువగా ఉంటుంది. వాణీ శాతం ఎక్కువగా ఉంటుంది. వరదాని రూపంలో వాణీ తక్కువగా, మనసా శాతం ఎక్కువగా ఉంటుంది అంటే సంకల్పం ద్వారా శుభభావన మరియు కామన ద్వారా కొద్ది సమయంలో ఎక్కువ సేవ యొక్క ప్రత్యక్షఫలం చూస్తారు. వరదాని రూపం ద్వారా సేవ చేయడానికి మొదట స్వయంలో శుద్ధ సంకల్పం కావాలి మరియు ఇతర సంకల్పాలను సెకనులో కంట్రోల్ చేసే విశేష అభ్యాసం ఉండాలి. మొత్తం రోజంతా శుద్ధ సంకల్పాల యొక్క సాగరంలో తేలుతూ ఉండాలి. ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో శుద్ధ సంకల్పాల సాగరం యొక్క లోతులలోకి వెళ్ళి శాంతి స్వరూపం అయిపోవాలి. మనస్సు యొక్క బ్రేక్ శక్తిశాలిగా ఉండాలి దాంతో పాటు ఆత్మ యొక్క రెండు విశేష శక్తులైన బుద్ధి మరియు సంస్కారం మొత్తం మూడు మీ అధికారంలో ఉండాలి. మూడు శక్తులలో ఒకవేళ ఏ ఒక్క శక్తిపైనైనా అధికారం తక్కువైతే వరదాని స్వరూపం ద్వారా ఎంత సేవ చేయాలో అంత చేయలేరు. ఎంత సాధనాల ద్వారా సేవావేదికపైకి వస్తున్నారో అంతగానే సిద్ధి స్వరూపంగా అయ్యి, శాంతి స్వరూపం యొక్క అనుభూతి చేయించాలి. విశాల సంగఠితంగా జ్వాలారూపం యొక్క, శాంతికుండం యొక్క మహాయజ్ఞం రచించాలి. విశ్వాత్మల భూమిని దున్నటం - ఇది సేవ యొక్క యజ్ఞం. భూమిని దున్నటం ద్వారా అలజడి వస్తుంది. దాని తర్వాత జ్ఞాన బీజం వేసి, శీతలరూపం, శాంతి శక్తి అనే నీరు వేయటం ద్వారా ఫలం లభిస్తుంది. మహాయజ్ఞం చేసాము, ఇక సేవాపాత్ర సమాప్తి అయిపోయింది అని భావించకండి. ఇది భూమిని దున్నటం మాత్రమే, తర్వాత బీజం వేయాలి. దీనిలోనే ఎక్కువ శ్రమ ఉంటుంది. దీని తర్వాత ఫలం రావాలంటే, మహాదాని తర్వాత వరదాని స్వరూపం ద్వారా సేవ చేయాలి. కొంతమంది ప్రజలుగా అవుతారు, కొంతమంది భక్తులుగా, కొంతమంది లాస్ట్ నుండి ఫాస్ట్‌గా కూడా వెళ్ళిపోతారు. మహాయజ్ఞానికి క్రొత్త చిత్రాలు తయారు చేస్తున్నారు. ప్రదర్శనీలు తయారుచేస్తున్నారు. ఉపన్యాసం తయారుచేస్తున్నారు, స్టేజ్ తయారుచేస్తున్నారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరు బ్రహ్మాబాబా సమానంగా చైతన్య చిత్రంగా అయ్యి లైట్‌హౌస్, మైట్‌హౌస్ అయ్యి, సంకల్పశక్తి, శాంతి శక్తితో ఉపన్యాసం తయారుచేయాలి. కర్మాతీత స్టేజ్‌పై వరదాని మూర్తి యొక్క పాత్ర అభినయించాలి. అప్పుడు సంపూర్ణత సమీపంగా వస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-**(13-03-81) ఇక ముందు సమయం మరియు ఆత్మల యొక్క కోరికను అనుసరించి డబల్ రూపం యొక్క సేవ అవసరంగా ఉంటుంది - 1) బ్రహ్మాకుమారీ స్వరూపం అంటే సాకారీ స్వరూపం యొక్క సేవ 2) సూక్ష్మ ఆకారి ఫరిస్తా స్వరూపం యొక్క సేవ. బ్రహ్మాబాబాలో రెండు సేవలు చూసారు కదా! సాకారీ రూపం యొక్క సేవ కంటే అవ్యక్త రూపం యొక్క సేవ వేగంగా జరుగుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (03-04-81) సేవ నేను చేసాను అంటే సేవ సఫలం అవ్వదు. నేను చేయలేదు, నేను చేసేవాడిని, చేయించేవాడు బాబా అనే స్మృతి ఉండాలి. అప్పుడు బాబా యొక్క మహిమ వస్తుంది. ఎక్కడైతే నేను సేవాధారిని, నేను చేసాను, నేను చేస్తాను - ఇలా నేను అనే భావన ఎప్పుడైతే వచ్చిందో ఆ సేవ సఫలత పొందదు. ఎందుకంటే సేవలో నేను అనే భావన కలిసినప్పుడు స్వార్థంతో కూడిన సేవ అవుతుంది, త్యాగంతో కూడిన సేవ అవ్వదు. ప్రపంచంలో రెండు రకాలైన సేవాదారులు ఉంటారు. ఒకరు స్వార్థంతో సేవ చేసే సేవాదారులు, ఇంకొకరు స్నేహంతో త్యాగమూర్తిగా ఉండే సేవాదారులు. ఎప్పుడైతే నాది అనేది వస్తుందో అక్కడ ఏదో ఒక కోరిక కారణంగా తలవంచవలసి వస్తుంది. వ్యక్తి యొక్క కోరిక అవ్వనివ్వండి, పాత్ర యొక్క కోరిక అవ్వనివ్వండి, వస్తువుల యొక్క, వాయుమండలం యొక్క, ఏదొక కోరిక కలిగినవారిగా అవుతున్నారు. కోరిక అంటే పరవశం అయిపోతున్నారు. సేవాధారులలో ఈ సంస్కారమే ఉండకూడదు. పాత సంస్కారాలతో ప్రతిజ్ఞ చేసారు కదా - జనరల్‌గా వచ్చే విఘ్నాలకు ప్రతిజ్ఞ చేయాలి. విఘ్నాలు ఎప్పుడూ ఇటువంటి సేవాదారులను ఆపలేవు. ఎవరైనా

50, 60 సం॥లు సేవ చేశారనుకోండి, 5000 సం॥లలో 60 సం॥ తీసివేస్తే, మిగిలినది అంతా ప్రాప్తియే ప్రాప్తి. సేవ 60 సం॥లు మిగిలినదంతా ఫలమే కదా! పురుషార్థం యొక్క సమయం చాలా తక్కువ మరియు ప్రాప్తి యొక్క సమయం చాలా ఎక్కువ. టీచర్ అయిన వారిని దాదీ, దీదీ అంటారు అంటే ఇక్కడ కూడా ఉన్నత స్థితిలో చూస్తున్నారు, గౌరవం ఇస్తున్నారు కదా! ఒకవేళ సత్యమైన సేవాధారి అయితే ఇక్కడ కూడా గౌరవం పొందే యోగ్యులుగా అవుతారు. ఒకవేళ మిక్స్ అయితే, ఈరోజు దాదీ, దీదీ అంటారు, రేపు మరలా మీ స్థితి గురించి చెబుతారు కూడా. సేవ మిక్స్ అయ్యి చేస్తే గౌరవం కూడా మిక్స్ అయినదే లభిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-**(01-04-82) సేవాదారియై సేవాకేంద్రంలో ఉండటమే శ్రేష్ఠ త్యాగం లేక భాగ్యం అని చెప్పటం లేదు. కుటుంబంలో ఉంటూ నిమిత్తంగా ఉండే ఆత్మలు కూడా త్యాగ వృత్తి ద్వారా మాలలో మంచి నెంబర్ తీసుకోవచ్చు. కానీ సత్యమైన మరియు స్వచ్ఛమైన మనస్సు కలిగి ఉండాలి. ఇద్దరికీ భాగ్యం పొందే అధికారం ఉంది. కానీ శ్రేష్ఠ భాగ్యాన్ని తయారుచేసుకోవడానికి ఆధారం శ్రేష్ఠ సంకల్పం మరియు శ్రేష్ఠ కర్మ. నిమిత్త ఆత్మ అయినా, సేవాధారి అయినా దీని ఆధారంగా నెంబర్ తీసుకోవచ్చు. ఇద్దరికీ భాగ్యం తయారుచేసుకోవడానికి పూర్తి అధికారం ఉంది. ఎవరు అవ్వాలనుకుంటున్నారో, ఎంతగా అవ్వాలనుకుంటున్నారో అంతగా తయారవ్వవచ్చు. డ్రామానుసారం సంగమయుగానికి వరదాత ద్వారా వరదానం లభించింది. ఎవరు ఎంత కావాలనుకుంటే అంత శ్రేష్ఠ భాగ్యాన్ని తయారుచేసుకోవచ్చు. సేవ అయితే చేస్తున్నారు కానీ సత్యమైన మనస్సుతో, సంలగ్నతతో సేవ చేయటంలో సేవాదారియై సేవ చేయటంలో చాలా తేడా వస్తుంది. కొంతమంది పిల్లలు సత్యమైన మనస్సుతో సేవ చేస్తున్నారు మరికొంతమంది బుద్ధి ఆధారంగా సేవ చేస్తున్నారు. తేడా అయితే ఉంటుంది కదా! బుద్ధి తేజంగా ఉంటుంది, పాయింట్స్ చాలా ఉంటాయి, వాటి ఆధారంగా సేవ చేయటంలో మరియు సత్యమైన మనస్సుతో సేవ చేయడంలో రాత్రికి పగలుకు ఉన్నంత తేడా ఉంది. మనస్సుతో సేవ చేసేవారు ఆత్మలను మనోభిరాముని వద్దకు చేరుస్తారు మరియు బుద్ధి ద్వారా సేవ చేసేవారు కేవలం చెప్పటం మరియు పిలవడం వరకే ఉంటారు. వారు మననం చేస్తారు, వీరు వర్ణన చేస్తారు. ఒకరు సేవాదారియై సేవ చేసేవారు, రెండవవారు పేరు కోసం సేవ చేసేవారు. తేడా వచ్చేసింది కదా! సత్యమైన సేవాదారులు ఏ ఆత్మలకైతే సేవ చేస్తారో, వారికి ప్రత్యక్ష ఫలం యొక్క ప్రాప్తిని అనుభవం చేయిస్తారు. పేరు కోసం సేవ చేసేవారు ఆ సమయంలో పేరు పొందుతారు, చాలా బాగా చెప్పారు, చాలా బాగా మాట్లాడారు అని అందరూ అంటారు. కానీ వారికి ప్రాప్తి యొక్క ఫలాన్ని అనుభవం చేయించలేరు. ఒకరు సంలగ్నతతో సేవ చేసేవారు, ఇంకొకరు డ్యూటీగా భావించి సేవ చేసేవారు. సంలగ్నతతో సేవ చేసేవారు ఇతరుల యొక్క సంలగ్నత బాబాతో జోడింపచేయకుండా ఉండలేరు. విధిగా భావించి చేసేవారు తమ యొక్క పని పూర్తి చేస్తారు. ఏడురోజుల కోర్సు చెప్తారు, యోగ శిబిరాలు పెడతారు, ధారణా శిబిరాలు పెడతారు, మురళీ వినే వరకు కూడా చేరుస్తారు. కానీ ఆ ఆత్మ యొక్క సంలగ్నత బాబాతో జోడించే భాధ్యత తమది అని అనుకోరు. కోర్సులు చాలా చెబుతారు కానీ ఆత్మలో శక్తిని (ఫోర్స్) నింపలేరు. నేను చాలా శ్రమ చేసాను అని అనుకుంటారు కానీ నియమం ఏమిటంటే - సంలగ్నతతో సేవ చేసేవారే ఇతరుల యొక్క సంలగ్నతను బాబాతో జోడింపచేయగలరు. కనుక తేడా అర్థమైందా? లభించిన ఆస్తిని పెంచుకోవటం అంటే ఇదే. దీని ఆధారంగానే ఎంతగా సంబాళించుకుంటారో, ఎంతగా పెంచుకుంటారో, అంతగా ముందు నంబర్ తీసుకుంటారు. భాగ్యవిధాత బాబా అందరికీ ఒకే విధంగా భాగ్యాన్ని పంచిపెట్టారు కానీ కొంతమంది సంపాదించుకునే వారిగా, కొంతమంది పోగొట్టుకునేవారిగా అవుతున్నారు. కొంతమంది తినేసి, సమాప్తి చేసుకునేవారిగా కూడా ఉంటున్నారు. అందువలన రెండు రకాలమాలలు తయారైనాయి. మరియు మాలలో కూడా నంబర్ తయారైంది. కనుక నంబర్ ఎందుకు తయారయ్యిందో అర్థమైందా? బాప్‌దాదా త్యాగం యొక్క భాగ్యాన్ని చూస్తున్నారు. త్యాగం యొక్క లీల అపరం అపారం.

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-04-82) సేవా సాధనాలలో పడి సదా మీ అంతిమ స్థితి - అతీతంగా మరియు ప్రియంగా అయ్యే శ్రేష్ఠ సాధనను మర్చిపోకూడదు. ఏ ఆత్మను బేహద్ వారసత్వం నుండి వంచితం

చేయకూడదు లేకపోతే కనుక ఆ ఆత్మలే ముందుకు వెళ్ళేకొలది మమ్మల్ని ఎందుకు వంచితం చేసారు అని తయారు చేసిన వారిని నిందిస్తారు. వారి యొక్క ఆలాపన ఆ సమయంలో భరించలేరు. అంతగా దు:ఖమయ ఆలాపన ఉంటుంది. అందువలన ఈ విశేష విషయాన్ని విశేష ధ్యాసతో అర్ధం చేసుకోవాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (13-11-97) మీరు దాతగా అయితే దాత యొక్క భావన ద్వారా మీ రాయల్ ఫ్యామిలీ వారు మరియు రాయల్ ప్రజలు చాలా తొందరగా వస్తారు. వారు ఎదురు చూస్తున్నారు, మీరు కేవలం దాత అవ్వండి దీనిలోనే ఆలస్యం ఉంది. వాణి మరియు సంబంధ సంప్రదింపుల ద్వారా సేవలో బిజీ అయిపోతున్నారు, ఇప్పుడు మనోబలాన్ని పెంచుకోండి. ఇప్పుడు మీరు వాణి మరియు సంబంద సహయోగాల ద్వారా చేసే బేహద్ సేవ మనోబలం ద్వారా చేయండి. మీ బేహద్ వృత్తి ద్వారా, మనోబలం ద్వారా విశ్వం యొక్క గోళంపై ఉన్నత స్థితిలో స్థితులైతే బాబాతోపాటు పరంధామం యొక్క స్థితులై, ఈ సేవ కొద్ది సమయం చేసినా దీనికి ప్రారబ్దం అనేక రెట్లు లభిస్తుంది. ఈరోజుల్లో సమయం మరియు పరిస్థితులు అనుసరించి అంతిమ సేవ ఇదే -"మనోబలం యొక్క సేవ".

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-12-97) ఇప్పుడు ప్రతీ వర్గం యొక్క ఒక్కొక్క రత్నాన్ని తయారు చేయండి. ఒక వర్గం కూడా మిస్ అవ్వకూడదు ఎందుకు? ఇప్పుడు అంతిమ సమయం సమీపంగా వస్తుంది కనుక, మా వర్గం ఉండిపోయింది అని ఏ వర్గం వారు కూడా నిందించకూడదు. ఒక్కొక్క వర్గంలో విశేషాత్మలను తయారు చేయాలి, వారు మైక్‌గా పనిచేయాలి. ఎందుకంటే సమయం సమీపంగా వచ్చే కొలదీ అన్ని ధర్మాల వారు అన్నివర్గాల వారి నోటి నుండి ఒకే మాట వస్తుంది - "బాబా వచ్చారు!" ఎందుకంటే ఈ సంగమయుగంలోనే అన్ని ధర్మస్థాపక ఆత్మలకు, అన్ని వర్గాల వారికి బీజం వేయాలి. వారిలో ఇంత శక్తి వచ్చిన తర్వాత మరలా వారివారి సమయాలలో ఆయా వర్గం లేదా ధర్మం యొక్క స్థాపనకు నిమిత్తమవుతారు. అన్ని బీజాలు మీరే తయారు చేయాలి అప్పుడు వారు తమతమ సమయాలలో వారివారి డిపార్టుమెంట్‌కి నిమిత్తమవుతారు. ఎందుకంటే - బీజం "బాబా" మరియు బ్రాహ్మణ ఆత్మలు కాండము. సర్వ ఆత్మలు బీజం మరియు కాండం నుండే వస్తాయి. మీ క్రొత్త ప్రపంచంలోనైతే ఏ వర్గాలు ఉండవు. కనుక వారు ద్వాపరయుగంలో లేదా కలియుగంలో స్థాపనకు నిమిత్తమవుతారు, వారికి కూడా శక్తి మీ నుండే లభించాలి. ఎలాగైతే ధర్మపితలందరు బాబా ప్రత్యక్షతా జెండా ఎగురవేయడంలో సహయోగి అవుతారో అదేవిధంగా అన్ని వర్గాలవారు కూడా ప్రత్యక్షతా జెండా ఎగురవేయడంలో సహయోగి అవుతారు. అప్పుడే సర్వుల సహయోగంతో సుఖమయ ప్రపంచం వస్తుంది. సహయోగి అవుతున్నారు కానీ ఇప్పుడు విశేషాత్మలను సహయోగిగా చేయండి. నిమిత్తంగా చేయండి. ఏమి చేయాలో అర్ధమైందా?

**శివపరమాత్మ మహావాక్యం:-**(21-11-98) అంతిమ సంపూర్ణస్థితి - దేహంలో ఉంటూ విదేహీ స్థితి యొక్క అనుభవీగా ఉండాలి. ఎక్కువ మందిని పురుషార్ధి స్థితిలో చూసారు. పురుషార్ధానికి ప్రారబ్దం జీవన్ముక్తి. సెంటర్‌కి నిమిత్తంగా అవ్వటం లేదా మంచి స్పీకర్‌గా అవ్వటం లేదా డ్రామానుసారం వేరు వేరుగా విశేష సేవకి నిమిత్తంగా అవ్వటం, ఇది ప్రారబ్దం కాదు. ఇది ముందుకు వెళ్ళడానికి లిఫ్ట్ సర్వులద్వారా ఆశీర్వాదాలు పొందడానికి ఆధారం. కానీ ప్రారబ్దం అయితే జీవన్ముక్తి. ఏ బంధన ఉండకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (01-03-99) బాప్‌దాదా చూస్తున్నారు - పిల్లలు అప్పుడప్పుడు బయటి సాధనాలు లేదా సేవ ద్వారా వచ్చే సంతోషం ఆధారంగా మంచిగా, సంతోషంగా భావించి మోసపోతున్నారు, మోసం చేస్తున్నారు. ఇది కూడా ఒక గుహ్య రహస్యం. ఏమౌతుంది? బాబా దాత. దాత యొక్క పిల్లలు సేవ యుక్తీయుక్తంగా చేయటం లేదు, మిక్స్ చేస్తున్నారు. కొంచెం స్మృతి మరియు కొంచెం బయటి సాధనాలు, సంతోషం ఆధారంగా సేవ చేస్తున్నారు. మనస్సుతో చేయడం లేదు, బుద్ధితో చేస్తున్నారు. వీరికి కూడా సేవ యొక్క ప్రత్యక్షఫలం లభిస్తుంది. ఎందుకంటే బాబా దాత. వారు దానిలోనే సంతోష పడిపోతున్నారు. ఓహో! మాకు ఫలం లభించింది, మా సేవ మంచిది అని. కానీ వారికి మనస్సు యొక్క సంతుష్టత సదాకాలికంగా ఉండదు మరియు ఆత్మ యోగయుక్త శక్తిశాలి స్మృతి యొక్క అనుభవం చేసుకోలేరు. దాని నుండి వంచితం అయిపోతారు, ఏమీ లభించకుండా

ఉండదు. ఏదొకటి లభిస్తుంది. కానీ జమ అవ్వదు. సంపాదించుకున్నారు, తినేసారు మరియు సమాప్తి అయిపోయింది. అందువలన ఇది కూడా ధ్యాస ఉంచుకోవాలి. సేవ మంచిగా చేస్తున్నారు, ఫలం కూడా మంచిగా వస్తుంది. తినేసారు అంటే సమాప్తి అయిపోతుంది. జమ ఏమి అయ్యింది? మంచి సేవ చేసారు, మంచి ఫలితం వచ్చింది, ఆ సేవకు ఫలం లభించింది కానీ జమ అవ్వలేదు. అందువలన జమ చేసుకునే విధి - మనసా, వాచా, కర్మణా పవిత్రత! పునాది పవిత్రత. సేవలో కూడా పునాది పవిత్రత. స్వఛ్ఛంగా, సత్యంగా ఉండాలి మరియు ఏవిధమైన భావం కలపకూడదు. భావంలో కూడా పవిత్రత, భావనలో కూడా పవిత్రత ఉండాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-**(30-03-99) విశ్వంలో ఒకవైపు భ్రష్టాచారం, హత్యాచారం యొక్క అగ్ని ఉంటుంది. రెండవవైపు పిల్లలైన మీయొక్క శక్తిశాలి యోగం అంటే సంలగ్నత యొక్క అగ్ని జ్వాలారూపంలో ఉండటం చాలా అవసరం. జ్వాలారూపం, ఈ భ్రష్టాచారి, హత్యాచారం యొక్క అగ్నిని సమాప్తి చేస్తుంది మరియు సర్వ ఆత్మలకు సహయోగం చేస్తుంది. ఈ స్మృతి యొక్క అగ్ని ఆ అగ్నిని సమాప్తి చేస్తుంది. మరియు రెండవవైపు ఆత్మలకు పరమాత్మ సందేశాన్ని శీతల స్వరూపాన్ని అనుభవం చేయిస్తుంది. బేహద్ వైరాగ్య వృత్తి ప్రజ్వలితం చేస్తుంది. ఒకవైపు భస్మం చేస్తుంది, రెండవవైపు శీతలం కూడా చేస్తుంది. బేహద్ వైరాగ్య వృత్తి యొక్క అల వ్యాపింప చేస్తుంది. పిల్లలు అంటారు, నాకు యోగం అయితే ఉంది, బాబా తప్ప నాకెవరూ లేరు అని. ఇది చాలా మంచిది, కానీ సమయం అనుసరించి ఇప్పుడు జ్వాలారూపంగా అవ్వండి. మొదటి సేవ మహాదాత యొక్క సేవ చేయండి. మీరు దాత ద్వారా లభించింది ఇస్తున్నారు. బ్రాహ్మణులు ఎవ్వరూ బికారీ కాదు కానీ సహయోగి అవ్వాలి. బ్రాహ్మణాత్మలు ఒకరికొకరు దానం ఇవ్వకూడదు కానీ సహయోగం ఇవ్వాలి. ఇది మొదటి నంబర్ సేవ. బ్రాహ్మణాత్మలను సమీపంగా తీసుకురావడానికి ప్రతీ ఒక్క చోటు నుండి లేక మధువనంలో నలువైపుల జ్వాలరూపం యొక్క వాయుమండలం తయారుచేసేటందుకు భట్టి చేయండి. లేక పరస్పరం సంగఠనలో ఆత్మిక సంభాషణ చేసి జ్వాలారూపం యొక్క అనుభవం చేయించండి, ముందుకు తీసుకువెళ్ళండి. ఎప్పుడైతే ఈ సేవలో నిమగ్నమైపోతారో అప్పుడు చిన్నచిన్న విషయాలు ఏవైతే ఉన్నాయో వాటిలో సమయం ఉపయోగించటం, శ్రమచేయడం, బలహీనం అవ్వటం ఇవన్నీ జ్వాలాముఖీ ఉన్నతస్థితి ముందు బొమ్మలాటలా అనుభవం అవుతాయి. వాటి నుండి స్వతహాగానే, సహజంగానే రక్షించబడతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-**(31-12-2000) సేవ చేసే సమయంలో నిమిత్తభావం మరియు నిర్మాణభావం ఉండాలి మరియు ప్రతీ ఆత్మ పట్ల వారు సహయోగులైనా లేదా మీరు ఎవరి సేవకైతే నిమిత్తమయ్యారో వారిపట్లనైనా, ఇద్దరిపట్ల నిస్వార్ధ శుభ బావన మరియు శుభస్నేహం ఉండాలి. ఇలా బాప్‌దాదా జగదాంబ మాతకు చూపించారు. ఈ విధి ద్వారా సేవయొక్క ఖాతా ఎలా పెరుగుతుందంటే కేవలం ఒక్క సెకనులో అనేక గంటల జమాఖాతా తయారైపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (04-11-2001) సమయం అనుసరించి ప్రతీ ప్రాజెక్ట్, కాన్‌ఫ్రెన్స్ లేదా స్నేహం యొక్క కలయిక అనండి లేదా ఏ ప్రోగ్రాం జరుతున్నా సమయానుసారం ఆరూపంతోనే టాపిక్‌ను పెట్టవలసిన అవసరం ఉంది. ఎందుకంటే నీరు అవసరమైనవారికి ఆసమయంలో 36 రకాల బోజనం పెడితే వారు స్వీకరిస్తారా? ప్రాజెక్ట్, టాపిక్ ఏదైనా అవ్వనివ్వండి కానీ ఈ సమయంలో అందరికీ కావలసింది శాంతి మరియు స్నేహం. శాంతి యొక్క దాహంతో, స్నేహం యొక్క దాహంతో ఉన్నారు. మంచి సేవ చేస్తున్నారు. మంచి ప్లాన్స్ తయారుచేస్తున్నారు. ఏదైతే సేవ జరుగుతుందో, అది మంచిగా జరుగుతుంది. ఫలితం కూడా వస్తుంది మరియు ధైర్యం ఉంది. సమయాన్ని చూడండి, సేవని చూడండి. సమయం ముందుకు పరుగుపెడుతుంది. సేవ కూడా పెరుగుతుంది. కానీ స్వయం హద్దులో ఉన్నారా లేక బేహద్‌లో ఉన్నారా? హద్దు యొక్క విషయాల వెనుక మీరు పరుగుపెట్టకండి. అప్పుడు బేహద్ వృత్తి, స్వమానం యొక్క స్థితి మీ వెనుక పరుగుపెడుతుంది. అనుభూతి యొక్క కోర్సు ద్వారా పక్కా దీపపు పురుగులుగా అవుతారు. చాలా బాగుంది, స్వర్గంలా వుంది.... ఇంతవరకు అనుభవం అవుతుంది. ఇదే యథార్థ జ్ఞానం..... ఇంతవరకు సేవ యొక్క ఫలితం మంచిగా ఉంది. ఇప్పుడు అనుభూతి స్వరూపంగా అయ్యి, అనుభవం చేయించండి. అనుభవం చేసుకునేవారు, బాబాతో డైరెక్ట్ సంబంధం పెట్టుకోగలరు.

**శివపరమాత్మ మహావాక్యం:**-(31-12-2001) బ్రాహ్మణులైన మీ యొక్క ఒక శ్రేష్ఠ సంకల్పంలో లేదా శుభ సంకల్పంలో ఎంత శక్తి ఉంది అంటే, దానిద్వారా ఆత్మలకు చాలా సహయోగాన్ని ఇవ్వగలరు. సంకల్పశక్తి యొక్క గొప్పతనాన్ని ఇప్పుడు ఎంతకావాలంటే అంత పెంచుకోగలరు. విజ్ఞాన సాధనమైన రాకెట్ ద్వారా ఎక్కడి కావాలంటే అక్కడికి ఎప్పుడు కావాలంటే అప్పుడు ఏ స్థానానికి కావాలంటే ఆ స్థానానికి సెకనులో చేర్చగలుగుతున్నారు. కానీ మీ శుభసంకల్పం ముందు రాకెట్ యొక్క వేగం కూడా తక్కువే. పరిశుద్ధమైన విధి ద్వారా కార్యంలో ఉపయోగించి చూడండి. మీ విధి యొక్క విధి చాలా శ్రేష్ఠమైనది. కానీ ఇప్పుడు అంతర్ముఖత అనే బట్టీలో కూర్చోండి. దీనికొరకు రోజంతటిలో స్వయమే మీకొరకు సమయాన్ని నిర్ణయించుకోండి. మీకు మీరే చేసుకోగలరు. ఇతరులు చేయలేరు. ఈరోజుల్లో ఆత్మలందరు అనుభవీ ఆత్మలందరు అనుభూతి చేసుకోవాలనుకుంటున్నారు. వినడం తక్కువ అనుభూతి ఎక్కువ కావాలనుకుంటున్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:**- (03-02-2002) ఎప్పుడైనా ఏసేవ అనగా మనసాసేవ అయినా, వాచా సేవ అయినా లేక కర్మ ద్వారా అయినా సేవ చేస్తే దానికి ఫలంగా ఆత్మిక ఫలం లభిస్తుంది. కనుక సేవ ద్వారా ఎంతవరకు సంతోషం యొక్క అనుభూతి అయ్యింది అనేది పరిశీలన చేసుకోండి. ఒకవేళ సేవ చేసారు కానీ సంతోషం రాలేదు అంటే యధార్ధ సేవ కాదు. సేవలో ఏదైనా లోపం ఉంటే కనుక సంతోషం లభించదు. సేవ అంటే ఆత్మ తనని తాను సంతోషంగా వికసించిన ఆత్మిక గులాబీగా, సంతోషం యొక్క ఊయలలో ఊగుతున్నట్లు అనుభవం చేసుకుంటుంది. కనుక పరిశీలన చేసుకోండి మొత్తం రోజంతా సేవ చేసారు కానీ మొత్తం రోజంతటి సేవ యొక్క సంతోషం వచ్చిందా లేక ఆలోచనలోనే నడుస్తూ ఉన్నారా? ఇది కాదు, అది కాదు... అని. మరియు మీ సంతోషం యొక్క ప్రభావం 1. సేవాస్థానంపై 2. సేవా సహయోగులపై 3. ఏ ఆత్మలకేతే సేవ చేస్తున్నారో ఆ ఆత్మల యొక్క వాయుమండలం సంతోషం అవుతుంది. సేవకు ఫలం - సంతోష ఖజానా!

**శివపరమాత్మ మహావాక్యం:**- (24-02-2002) అన్నింటికంటే తీవ్ర వేగవంతమైన సేవ ఏమిటంటే వృత్తి ద్వారా తరంగాలు వ్యాపింపచేయాలి. వృత్తి ద్వారా వాయుమండలాన్ని పరివర్తన చేయగలరు. వృత్తి ద్వారా సృష్టి మరియు దృష్టిని పరివర్తన చేయగలరు. కానీ వృత్తి ద్వారా సేవ చేయటంలో ఒక విషయం విఘ్నం వేస్తుంది. ఇప్పుడు మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. నా వృత్తి లో ఏ ఆత్మ పట్లయినా ఏదైనా వ్యతిరేక తరంగాలు ఉన్నాయా? విశ్వంలోని వాయుమండలాన్ని పరివర్తన చేయాలి. కానీ మీ మనస్సులో ఏ ఆత్మపట్లయినా ఒకవేళ వ్యర్ధతరంగాలు ఉంటే వారు విశ్వ పరివర్తన చేయలేరు. విఘ్నాలు వచ్చేస్తుంటాయి, సమయం పట్టేస్తుంది. కొందరు బాబాకు కూడా జ్ఞానం ఇస్తున్నారు. బాబా నీకు తెలియదు ఆ ఆత్మ ఉన్నదే అలా అంటున్నారు. కానీ బాబా అడుగుతున్నారు, వారు చెడ్డవారు, వారిది తప్పు, అలా జరుగకూడదు కానీ ఆ చెడును మీ వృత్తిలో ఉంచుకోండి అని బాబా అనుమతి యిచ్చారా? ప్రతీ బ్రాహ్మణాత్మకు స్వయం యొక్క వృత్తిలో ఏ ఆత్మ పట్లయినా తరంగాలు నెగెటివ్‌గా ఉన్నట్లయితే విశ్వకళ్యాణం కొరకు వృత్తి ద్వారా వాయుమండలంలో తరంగాలను వ్యాపింపచేయలేరు. దీనిని పక్కాగా అర్ధం చేసుకోండి. ఎంత సేవ అయినా చేయండి, ఉపన్యాసాలు చెప్పండి, యోగ శిబిరాలు పెట్టండి, ఎన్నోరకాల కోర్సులు చెప్పండి. కానీ ఎవరిపట్లయినా వృత్తిలో పాత అశుద్ధ తరంగాలు ఉంచుకోకండి. వీరు ఇలాంటి వారు, అలాంటివారు అని బాబా కూడా చూస్తుంటారు. బ్రాహ్మబాబాను ప్రత్యక్షంగా చూసారు కదా... మాటిమాటికి పొరపాట్లు చేసే ఆత్మలు కూడా ఉండేవారు. కానీ బాప్‌దాదా విశేషంగా సాకార రూపంలో బ్రహ్మబాబా పిల్లలందరికీ ప్రియస్మృతులు ఇచ్చేవారు. అటువంటి ఆత్మలపట్ల సదా దయా హృదయులుగా, క్షమాసాగరులుగా అయ్యారు. ముఖ్యమైనది వృత్తి. త్వరత్వరగా బాబా ప్రత్యక్షం అవ్వాలి అని మీరు భావిస్తున్నట్లయితే దానికి తీవ్ర వేగవంతమైన పద్ధతి ఏమిటంటే మీ కొరకు మరియు ఇతరుల కొరకు మీ వృత్తిని శుద్ధంగా తయారుచేసుకోండి. జ్ఞానవంతంగా అయితే అవ్వండి కానీ మీ మనస్సులో నెగెటివ్‌ను ధారణ చేయకండి. దయా హృదయులై, శుభ భావన, శుభకామన ద్వారా వాయుమండలాన్ని పరివర్తన చేయండి, అది వారిని పరివర్తన చేస్తుంది. కనుక తరంగాల ద్వారా వాయుమండలం తయారుచేయటం ద్వారా తీవ్రగతితో మనస్సుపై ముద్ర పడుతుంది. విన్నటువంటి విషయాలు మర్చిపోగలరు కానీ వాయుమండలం అనేది మనస్సుపై ముద్ర పడిపోతుంది, దానిని మర్చిపోలేరు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (28-3-2002) సేవలో మార్పు తీసుకురండి. ఈవిధి ప్రకారంగా మీరు సేవ చేసినట్లయితే కొంచెం సమయంలో మీ దగ్గర క్వాలిటీ ఆత్మలు తయారవుతారని బాప్‌దాదా గ్యారంటీ యిస్తున్నారు. వారసుల క్వాలిటీ యొక్క వర్షం కురుస్తుంది. ఇంత శ్రమ చేయవలసిన అవసరం కూడా ఉండదు. మేము సహయోగం ఇస్తామని వాళ్ళే అంటారు. కానీ మీ సాధారణ పురుషార్థాన్ని, సాధారణ విధి ద్వారా చేసే సేవను పరివర్తన చేయండి. చిమ్‌చిమ్ అనే మెరుపు కావాలి. ఇదైతే జరగవలసిందే. మీరు కేవలం అనుభూతిని చేయించే విధిని ఆలోచించండి. కేవలం ఉపన్యాసం లేదా కోర్సు చెప్పటం కాదు, అవి చాలా చేసారు. వర్గీకరణ యొక్క సేవ కూడా చేసారు. ఎవరు వచ్చినా వారికి ముద్ర పడిపోవాలి. 9లక్షలలోని వారు అని ముద్రపడిపోవాలి. అర్థమైందా? మీరు చేసే సేవ యొక్క వేగం తక్కువ. నిర్మాణత నిరహంకారిగా స్వతహాగా తయారుచేస్తుంది. నిరహంకారీగా అయ్యే పురుషార్థం చేయవలసిన అవసరం ఉండదు. నిర్మాణత అనేది మీ కొరకు ప్రతీ ఒక్కరి మనస్సులో మంచి స్థానాన్ని తయారుచేస్తుంది. నిర్మాణత ప్రతీ ఒక్కరి మనస్సు నుండి ఆశీర్వాదాలను ఇప్పిస్తుంది. ఈ ఆశీర్వాదాలు పురుషార్థానికి లిఫ్ట్‌లా కాదు, రాకెట్‌లా అవుతాయి, నిర్మాణత అలాంటిది. ఎవరు ఎలా వున్నా కానీ బిజీగా ఉండేవారైనా కానీ, కఠినమైన మనస్సు కలిగినవారైనా కానీ, క్రోధియైనా కానీ సర్వుల నుండి సహయోగాన్ని ఇప్పించడానికి నిర్మాణత నిమిత్తమవుతుంది. నిర్మాణత అనేది ప్రతీ ఒక్కరి సంస్కారంతో మిమ్మల్ని కలుపుతుంది. సత్యమైన బంగారంలా ఉంటారు కనుక, స్వయాన్ని మలుచుకునే విశేషత ఉంటుంది. అయితే బాప్‌దాదా చూసారు - మాట మరియు నడవడికలోనైనా కానీ, సంబంధ సంప్రదింపులలో అయినా కానీ, సేవలో కూడా ఒకరిపట్ల మరొకరు నిర్మాణ స్వభావంతో ఉంటే అదే విజయాన్ని ప్రాప్తింపచేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (02-02-2008) నలువైపుల బ్రహ్మాకుమారీలు అంటే ఏమిటి? చాలా మంచి శక్తిశాలి కార్యక్రమం చేస్తున్నారు అనే ధ్వని బాగా వ్యాపించింది. కానీ ఇప్పుడు ఏ ధ్వని రావాలి? చెప్పనా? బ్రహ్మాకుమారీల బాబా ఎంతో మంచివాడు అని ఇప్పుడు వ్యాపించాలి. బ్రహ్మాకుమారీలు మంచిపని చేస్తున్నారు కానీ చేయించేవారు ఎవరు? ఇప్పుడు ఈ ప్రత్యక్షత రావాలి. బాబా వచ్చారు అనే సందేశం మనస్సు వరకు చేరుకోవాలి, దీనికి పరస్పరం ప్లాన్ తయారు చేయండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (20-10-2008) మధురమైన మాట, హర్షిత ముఖం, మధుర వృత్తి, మధుర దృష్టి, మధుర సంబంధ సంప్రదింపులు ఇవి కూడా సేవకి సాధనాలు.


**శివపరమాత్మ మహావాక్యం:-** (15-12-2008) ఆదిలో శివబాబా బ్రహ్మాబాబాలో ప్రవేశించగానే, ఇంట్లో ఉండే శక్తినిచ్చేవారు. కొంతమందికి సాక్షాత్కారాలు జరిగాయి, కొంతమందికి ఫలానా స్థానానికి వెళ్ళండి అనే మాట వినిపించేది. కొందరికి ప్రేరణ వచ్చి నేను వెళ్ళి వినాలి అనుకునేవారు. ఇలా పరుగు పెట్టుకుంటూ వచ్చారు కదా! ఇలా ఆదిలో వచ్చినవారు ఎంత పక్కాగా ఉన్నారు. ఆదిలో ఏదైతే జరిగిందో అది అంతిమంలో తిరిగి జరగనున్నది. అందువలన ఇప్పుడు మనసాశక్తిని పెంచుకోండి! ఆ సమయంలో మీ ఉపన్యాసం ఎవరూ వినరు, కోర్సు ఎవరూ వినరు, పరిస్థితులు చాలా గంబీరంగా ఉంటాయి. మనసాశక్తినిచ్చే సేవ చేయాల్సి ఉంది. అందువలన ఇప్పుడు అభ్యాసం చేయండి. కేవలం అమృతవేళలోనే కాదు, కర్మచేస్తున్నా కానీ మధ్యమధ్యలో మనస్సుని అదుపు చేసి అన్నివైపుల నుండి బుద్ధిని ఏకాగ్రం చేసి శక్తినిస్తున్నాను అని ప్రయత్నించండి. ఇది చాలా అవసరం అవుతుంది. చివరికి దు:ఖహర్త - సుఖకర్త అయిన మీ చిత్రాలు కూడా తయారవుతాయి. మరి చైతన్యంలో తయారవ్వరా? అంతర్ముఖియై మధ్యమధ్యలో ఐదు నిమిషాలు తీయండి. కేవలం అమృతవేళ మాత్రమే కాదు, రాత్రి పగలు ఈ అభ్యాసం చేయండి. రాత్రి మెలకువ వచ్చినప్పుడు ప్రయత్నించండి, మరలా వెళ్ళి పడుకోండి. కానీ కొద్ది సమయం అయితే ప్రయత్నం చేయండి. ఇతర పనుల కొరకు లేస్తూ ఉంటారు కదా, ఆ సమయంలో ఈ అభ్యాసం కూడా చేయండి. అప్పుడే మీ పూజ జరుగుతుంది. లేకపోతే మీకు పూజ నామ మాత్రంగా జరుగుతుంది. పెద్దపెద్ద మందిరాలు తయారవ్వవు, నామమాత్రంగా మందిరాలు తయారవుతాయి. విన్నారా? మంచిది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-11-2009) సమయ ప్రమాణంగా ముున్ముందు పరిస్థితులు మరింత ప్రమాదకరం అయిపోతాయి. అందువలన బాప్‌దాదాకి ఉన్న సంకల్పం ఏమిటంటే ఏ గ్రామం నుండి అయినా, ఏ మూల

నుండి అయినా నింద రాకూడదు. మన తండ్రి వచ్చేసారు కానీ మాకు సందేశం ఇవ్వలేదు అనే నింద రాకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:-**(31-12-2009) బాబా యొక్క ఆశ ఏమిటంటే నా యొక్క ఏ బిడ్డ సందేశం నుండి వంచితం కాకూడదు. మీకు స్వర్ణిమ ప్రపంచం యొక్క బహుమతి లభించింది, మాకు తెలియ లేదు. మా తండ్రి వచ్చేసారు కానీ మాకు సందేశం లభించలేదు అని వారు నిందించకూడదు. అందువలన ఈ క్రొత్త సం॥రంలో ఇదే ప్రయత్నించండి. పరస్పరంలో ప్లాన్ తయారుచేసుకోండి. ఏ మూల మిగిలిపోకూడదు, నింద రాకూడదు. మా తండ్రి వచ్చేసారు అని వారు తెలుసుకుని సంతోషమవ్వాలి, వంచితం కాకూడదు. బాప్‌దాదాకి అయితే ప్రతీ ఒక్కరిపై దయ వస్తుంది. అదేవిధంగా ఇప్పుడు మీరు కూడా దయాహృదయం మరియు కళ్యాణకారీ స్వరూపాన్ని ధారణ చేసి మీ సోదరీ సోదరులకు సందేశం ఇవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-01-2010) ఎక్కడ జ్ఞానం యోగం ఉంటాయో, యోగయుక్తంగా ఉంటారో అక్కడ గుణాల ధారణ స్వతహాగానే ఉంటుంది. ప్రతీ సమయం సేవ కూడా స్వతహాగానే జరుగుతుంది. సమయానుసారంగా మనసా సేవ, వాచా సేవ, కర్మణాసేవ అయినా, స్నేహ సంబంధం ద్వారానైనా ప్రతీ సమయం సేవ కూడా అఖండంగా జరుగుతూ ఉంటుంది. సంబంధ సంప్రదింపుల ద్వారా కూడా సేవ జరుగుతుంది. మీ బ్రాహ్మణ పరివారంలో ఎవరైనా అన్నయ్య లేదా అక్కయ్య కొద్దిగా అమాయకంగా ఉన్నారు, పురుషార్థంలో బలహీనంగా ఉన్నారనుకోండి లేదా ఏదైనా సంస్కారానికి వశమై ఉన్నారు, మీరు అటువంటి ఆత్మకు ఉత్సాహ ఉల్లాసాలు ఇచ్చారు, సహయోగం ఇచ్చారు, స్నేహం ఇచ్చారనుకోండి, ఆ సేవ యొక్క పుణ్యం మీకు జమ అవుతుంది. పడిపోయినవారిని లేవనెత్తడం పుణ్యం అని అంటారు. సంబంధ సంప్రదింపుల్లో కూడా సేవ చేయడం సత్యమైన సేవాదారి యొక్క కర్తవ్యం. సేవ లభిస్తే లేదా సేవ ఇస్తే సేవ చేయడం కాదు, స్వయం మనసా, వాచా, కర్మణా, సంబంధ సంప్రదింపుల ద్వారా సేవ స్వతహాగా జరుగుతూ ఉండాలి. కొన్నిసార్లు బాప్‌దాదా చూసారు, కొంతమంది పిల్లలు, స్వభావ సంస్కారం ఎలాగుండాలో అలా ఉండదు. కానీ వీరు ఇలాగే ఉంటారు. వీరు మారరు, వీరికి సేవచేయడం వలన సమయం వ్యర్థం.... ఇలాంటి సంకల్పాలు చేయటం యథార్థమా? మేము ప్రకృతిని కూడా సతో ప్రధానంగా చేసేవాళ్ళం అని మీరు అనుకుంటారు కానీ వీరు మనుష్య ఆత్మ, బ్రాహ్మణులుగా పిలువబడుతున్నారు కానీ సంస్కారానికి వశమై ఉన్నారు. ప్రకృతిని మార్చేస్తాం అని మీరు శపథం చేస్తున్నారు. అది ప్రకృతి అయితే, వీరు పురుషులు అంటే ఆత్మ. మీ సంబంధంలో ఉన్నారు. సత్యమైన సేవాధారులు తమ సేవ యొక్క పుణ్యఖాతాను జమా చేసుకునే శుభబావన తప్పక పెట్టుకుంటారు. వీరు ఇలాగే ఉంటారు, వీరు మారలేరు ఇది శుభభావన కాదు, సూక్ష్మ అసహ్య భావన. వారు ఎలాగున్నా కానీ మీ సోదరుడు మరియు సోదరి కదా! నా బాబా అని అంటున్నారు కదా! సత్యమైన సేవాదారులు శుభ భావన ద్వారా కూడా సేవలో పుణ్యాన్ని సంపాదించుకుంటారు. పడిపోయేవారిని పడిపోనివ్వకూడదు. లేవదీయాలి, సహయోగం ఇవ్వాలి. ఇటువంటి వారినే సత్యమైన సేవాధారి, పుణ్యాత్మ అని అంటారు. ఇంతగా సేవ యొక్క ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయా అని మీరు పరిశీలించుకోండి. అటువంటి వారినే అనుభవం యొక్క అధికారులు అని అంటారు. కనుక అనుభవీమూర్తులుగా అవ్వండి. అనుభవం యొక్క అధికారాన్ని కార్యంలో ఉపయోగించండి. బాప్‌దాదా ఇప్పుడు ఇదే కోరుకుంటున్నారు. ఎవరైతే నాలుగు సబ్జక్టులలో స్వయం అనుభవీమూర్తిగా అయ్యి, అనుభవం యొక్క అధికారాన్ని కార్యంలో ఉపయోగిస్తారో, ఏదైతే లోపం ఉందో దానిని తొలగించుకుంటారో, స్వయంపై ఇంత ధ్యాస పెట్టుకుంటారో అటువంటి వారు చేతులెత్తండి. ఎవరి ఏ లోపం యొక్క సంస్కారం కూడా మీ శుభభావనను తగ్గించకూడదు. వారి సంస్కారం బలహీనం అయినదే, కానీ వారి సంస్కారం ఎంత శక్తిశాలి అంటే మీ శుభ భావనను కూడా తగ్గించేస్తుంది. బ్రహ్మాబాబాకి బాధ్యత ఉన్నా కానీ అంతిమంలో శుభభావన, శుభకామన యొక్క మూడు మాటలను శిక్షణ యిచ్చి వెళ్ళిపోయారు కదా!



**శివపరమాత్మ మహావాక్యం:-** (28-11-81) మాస్టర్ రచయితగా అయ్యి స్థాపనా కార్యంలో సూక్ష్మశక్తి ద్వారా నిమిత్తంగా అయ్యి స్థూల సాధనాలను కార్యంలోకి తీసుకురండి. లేకపోతే స్థూలసాధనాల యొక్క విస్తారంలో సూక్ష్మశక్తి గుప్తం అయిపోతుంది. ఏవిధంగానైతే వృక్షం యొక్క విస్తారంలో బీజం దాగిపోతుందో అదేవిధంగా స్థూల సాధనాల యొక్క విస్తారం ద్వారా సూక్ష్మశక్తి యొక్క శాతం తక్కువైపోతుంది. పూర్వీకులైన మీ యొక్క అలౌకికత - సూక్ష్మశక్తి. పూర్వీకుల ద్వారా ఏదో విశేషశక్తి ఉత్పన్నం అవుతుంది అని దీని ద్వారా అందరూ అనుభూతి చేసుకోవాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (14-01-82) స్థూల సాధనాలు ఈ ప్రపంచంలోనే ఉంటాయి. బాప్‌దాదా యొక్క సూక్ష్మవతనంలో లేదా మూలవతనంలో ఏ సాధనాల అవసరం ఉండదు. సేవార్థం ధ్వనిలోనికి రావడానికి ఎన్ని సాధనాలు ఉపయోగిస్తున్నారు. కానీ ధ్వనికి అతీతమైన స్థితిలో స్థితులయ్యే అభ్యాసం ఉన్నవారు సెకనులో వీటన్నిటి నుండి అతీతం అయిపోతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-99) వర్తమాన వాయుమండలం ప్రమాణంగా మనస్సులో, హృదయంలో వైరాగ్యవృత్తిని ప్రత్యక్షం చేయండి. బాప్‌దాదా ప్రతీ పిల్లవాడికి కుటుంబంలో ఉంటున్నా, సేవాకేంద్రంలో ఉంటున్నా, ఎక్కడ ఉంటున్నా కానీ, ప్రతీ ఒక్కరికీ స్థూల సాధానాలు ఇచ్చారు. తినడానికి, త్రాగడానికి సాధనాలు లేకుండా ఏ పిల్లవాడు లేడు. బేహద్ వైరాగ్య వృత్తిలో ఉంటూ, అన్ని సాధనాలు కావాలి. ఇవి అందరి దగ్గర ఉన్నాయి. ఒకవేళ ఎవరిదగ్గరైనా లేకపోతే అది వారి సోమరితనం మరియు నిర్లక్ష్యం. బాప్‌దాదాకి తెలుసు డ్రామానుసారం అందరి దగ్గర సాదనాలున్నాయి. అవసరమైన సాధనాలు నడుస్తూనే ఉన్నాయి. కానీ అక్కడక్కడ అవసరం కంటే ఎక్కువ సాధనాలున్నాయి. అందువలన ఈరోజు విశేషంగా అండర్‌లైన్ చేయిస్తున్నారు. సాధనాల ప్రయోగం యొక్క అనుభవం ఇప్పుడు చాలా చేసుకున్నారు. ఏది చేసుకున్నారో అది మంచిది, ఇప్పుడు సాధనను పెంచండి అంటే బేహద్ వైరాగ్యవృత్తిలోకి రండి. బ్రహ్మాబాబాని చూసారు కదా! అంతిమ ఘడియ వరకు పిల్లలకు చాలా సాదనాలు యిచ్చారు, కానీ స్వయం సాధనాల యొక్క ప్రయోగానికి దూరంగా ఉండేవారు. సాధనాలు ఉంటూ కూడా దూరంగా ఉండటం దీనినే వైరాగ్యం అంటారు. ఏ సాధనాలు లేకుండా మాకు వైరాగ్యం ఉంది, మేము వైరాగులం అంటే ఎలా అవుతుంది? అది వేరేవిషయం.

**శివపరమాత్మ మహావాక్యం:-** (13-02-99) సమయం అనుసరించి ఉత్తరాలు, టెలిఫోన్, టి.వి.... ఇలా ఏవైతే సాధనాలున్నాయో వాటి ద్వారా కూడా బాబా సందేశం అందని సమయంలో మీ బుద్ధిలైన్ స్పష్టంగా ఉంటే బాప్‌దాదా యొక్క సలహా మీకు అందుతుంది. కనుక ఈ విజ్ఞాన సాధనాలను ఎప్పుడూ ఆధారంగా తీసుకోకండి, ఉపయోగించుకోండి కానీ వాటి ఆధారంగా మీ జీవితాన్ని తయారుచేసుకోకండి. అప్పుడప్పుడు పరిస్థితులనుసారం సైన్సు సాధనాలున్నప్పటికి ఉపయోగించుకోలేరు, అందువలన శాంతి సాధన ఉంటే ఎక్కడవున్నా ఎటువంటి పరిస్థితిలో వున్నా, ఈ శాంతిశక్తి చాలా త్వరగా, స్పష్టంగా పనిచేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (23-10-99) మీరు ఉత్తరం వ్రాస్తారు కానీ ఉత్తరం కంటే ముందు మీ సంకల్పం త్వరగా చేరుకుంటుంది. ఉత్తరం కంటే వేగంగా ఇ-మెయిల్ చేరుకుంటుంది. కానీ ఇ-మెయిల్ ఇవ్వడం ప్రారంభించక ముందే మీ సంకల్పం బాప్‌దాదా దగ్గరకు చేరుకుంటుంది. ఈ అన్నీ సాధనాలు, పిల్లలైన మీకు సేవకు సహయోగంగా లభించాయి. ఇన్ని సాధనాలు ఆదిలో లేవు, మరియు అంతిమంలో కూడా ఉండవు. ఇవి ఇప్పుడు సేవ పెరగడానికి లభించాయి. కావున మీరు సాధన చేసేవారు, సాధనాల వెనుకపడి సాధన తక్కువ చేసుకోరాదు. ఎలాగైతే ఒక్క సెకనులో సాధనాలను ఉపయోగిస్తున్నారో, అలాగే మధ్యమధ్య కొంచెం కొంచెం సాధన కోసం సమయం తీయండి, ఒక్క సెకను అయినా తీయండి, ఖాళీ లేదు అని చెప్పకండి. బాప్‌దాదా ఈ విషయం అంగీకరించరు. ఒక గంట సాధనాలను ఉపయోగించినప్పుడు, దాని మధ్యలో 5-6 సెకనులు తీయలేరా?

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-2000) అన్నీ లభిస్తున్నప్పటికీ త్యాగం చేయడాన్ని త్యాగం అంటారు. సమయం అనుసరించి, సమస్యలు అనుసరించి త్యాగం చేయడాన్ని శ్రేష్ఠ త్యాగం అనరు. ఆది నుండి చూడండి, తనువు, మనస్సు, ధనము, సంబంధాలు, సర్వప్రాప్తులు ఉన్నప్పటికీ త్యాగం చేశారు. శరీరం కూడా త్యాగం చేసారు. అన్ని సాధనాలు ఉన్నప్పటికీ స్వయం పాతవాటితోనే ఉన్నారు. సాధనాలన్నీ ఉన్నప్పటికీ సాధనలో స్థిరంగా ఉన్నారు. బ్రహ్మాబాబా యొక్క తపస్సు పిల్లలైన మీకు భాగ్యంగా తయారైంది. ఈవిధమైన త్యాగానికి డ్రామానుసారంగా బ్రహ్మాబాబాయే నిమిత్తమయ్యారు. ఈ త్యాగమే సంకల్పశక్తి యొక్క విశేష సేవకు పాత్రులుగా చేసింది. క్రొత్త క్రొత్త పిల్లలు సంకల్పశక్తి యొక్క సేవ ద్వారా తీవ్రవృద్ధి పొందుతున్నారు. కనుక బ్రహ్మాబాబా త్యాగం యొక్క కథ విన్నారా?

**శివపరమాత్మ మహావాక్యం:-**(03-03-2000) సైన్సు వారు చాలా శ్రమచేస్తున్నారు. కానీ సైన్స్ ద్వారా అందరికంటే ఎక్కువ లాభం బ్రాహ్మణులకు ఉంటుంది కదా! అందువలనే సంగమయుగం ప్రారంభం అయినప్పటి నుండి ఈ సైన్సు సాధనాలు పెరుగుతున్నాయి. సత్యయుగంలో సైన్సు మీకు దేవతా రూపంలో సేవ చేస్తుంది. కానీ సంగమయుగంలో కూడా సైన్సు సాధనాలు బ్రాహ్మణులకు లభించాయి. సేవలో మరియు బాబా ప్రత్యక్షతలో కూడా ఈ సైన్సు సాధనాలు చాలా విశాలరూపంతో సహయోగి అవుతాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-2002) సేవ యొక్క అవకాశం తీసుకోవడం అంటే పుణ్యాన్ని జమ చేసుకోవడం, ఆశీర్వాదాలను జమ చేసుకోవడం. సేవాదారులందరికి ఆ ఆశీర్వాదాలు మరియు పుణ్యం ఎగస్ట్రా లిఫ్ట్ వలె పనిచేస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (05-03-2004) సాధనాలు ఇంద్రియాలకు ఆధారం, అతీంద్రియ సుఖం సాధనాల ఆధారంగా లభించదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (28-03-2006) వినాశీ సాదనాల యొక్క మజా అల్పకాలికంగా ఉంటుంది. సదాకాలిక మజా వదిలి అల్పకాలిక మజాలో ఉండాలనుకుంటే, బాప్‌దాదా ఏమంటారు? సైగ చేస్తారు. ఇంకా ఏమి చేస్తారు? వజ్రాల గని దగ్గరకు వెళ్ళి రెండు వజ్రాలు తీసుకుని సంతోషం అయిపోతే వారిని ఏమంటారు? ఆవిధంగా అవ్వకండి. అతీంద్రియ సుఖం యొక్క ఊయలలో ఊగండి. డ్రామాలో చూడండి మాయ యొక్క పాత్ర కూడా విచిత్రమైంది! ఈ సమయంలోనే ఎటువంటి సాధనాలు వచ్చేసాయి అంటే, అవి ఆదిలో లేనే లేవు. సాధనాలు లేకుండా ఎవరైతే సేవ చేసారో, వారు కూడా ఉదాహరణగా మీ ఎదురుగా ఉన్నారు. అప్పుడు ఈ సాధనాలు ఉన్నాయా? కానీ సేవ ఎంతగా జరిగింది, క్వాలిటీ ఆత్మలు వచ్చారు కదా! ఆది రత్నాలు తయారైపోయారు కదా! సాధనాలను ఉపయోగించుకోవడం తప్పు అనడం లేదు, కానీ సాధనను మర్చిపోయి, సాధనాలలో నిమగ్నమైపోవడం తప్పు అని బాప్‌దాదా అంటారు. సాధనాలు జీవితం యొక్క వృద్ధి కళకు సాధనం కాదు. ఆధారము కాదు. ఆధారం "సాధన". సాధనకు బదులు సాధనాలను ఆధారం చేసుకుంటే ఫలితం ఎలావుంటుంది? సాధనాలు వినాశి, వాటిద్వారా ఫలితం కూడా వినాశిగానే ఉంటుంది. సాధన అవినాశి, దాని ఫలితం కూడా అవినాశిగా ఉంటుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-12-2004) ఆశీర్వాదాలు యిస్తూ, ఆశీర్వాదాలు తీసుకుంటూ ముందుకు వెళ్లిపోతే సంపన్నం అయిపోతారు. ఎవరైనా మీకు శాపం యిస్తే మీరు ఏం చేస్తారు? తీసుకుంటారా? వారు మీకు శాపం యిస్తే మీరు ఏం చేస్తారు? తీసుకుంటారా? ఒకవేళ ఆ శాపాన్ని మీరు తీసుకున్నారంటే, మీలో స్వచ్ఛత ఉన్నట్లా? శాపం అనేది చెడు వస్తువు కదా! శాపాన్ని మీరు తీసుకున్నారు లేదా స్వీకరించారంటే మీ లోపల స్వచ్ఛత లేనట్లే కదా! కొంచెమైనా లోపం ఉంటే పరిపక్వంగా కాలేరు. చెడు వస్తువు ఎవరైనా మీకు ఇస్తుంటే మీరు తీసుకుంటారా? చాలా సుందరమైన ఫలం, కానీ పాడైపోయినది దానిని మీకు ఇస్తే మీరు తీసుకుంటారా? తీసుకోరు కదా! ఎప్పుడైనా ఎవరైనా శాపం యిచ్చినా కానీ మీ మనస్సులో దానిని ధారణ చేయకండి. ఇది శాపం అని తెలుస్తుంది, కానీ మనస్సులో ధారణ చేయకండి, లేకపోతే లోపం వచ్చేస్తుంది. కనుక మీ మనస్సులో ధృఢ

సంకల్పం చేసుకోండి - ఇప్పుడు కూడా ఎవరి శాపమైనా మనస్సులో ఉంటే దానిని తొలగించేయండి. రేపటి నుండి "ఆశీర్వాదాలు ఇవ్వండి! ఆశీర్వాదాలు తీసుకోండి!"

**శివపరమాత్మ మహావాక్యం:-** (20-02-2005) మీ సోదరులకు సందేశం యివ్వడం అంటే వారిని ముక్తులుగా చేయడం. ఈ సేవ ద్వారా చాలా ఆశీర్వాదాలు లభిస్తాయి. ఆశీర్వాదాలు లభించడం ద్వారా అతీంద్రియ సుఖం, అంతరంగిక సంతోషం యొక్క అనుభవం అవుతుంది. ఎందువలన? ఎందుకంటే, సంతోషాన్ని పంచారు కదా! సంతోషం పంచడం ద్వారా సంతోషం పెరుగుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (07-03-2005) అన్నింటికంటే సహజ పురుషార్థం - "ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి" దీనిలో యోగం కూడా వచ్చేస్తుంది. ధారణ మరియు సేవ కూడా వచ్చేస్తాయి. ఆశీర్వాదాలు యివ్వడం మరియు తీసుకోవడం, నాలుగు సబ్జక్టులు వచ్చేస్తాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (04-09-2005) మీ ఎదురుగా ఎంతటి క్రోధీ ఆత్మ వచ్చినా కానీ మీరు ఆ ఆత్మకు కూడా ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు తీసుకోండి. ఎందుకంటే ఆశీర్వాదాలు తీవ్ర పురుషార్థానికి చాలా సహజయంత్రం. విజ్ఞాన సాధనం అయిన రాకెట్ ఎంత వేగవంతంగా పనిచేస్తుందో, అదేవిధంగా ఆశీర్వాదాలు యివ్వడం మరియు తీసుకోవడం కూడా ముందుకు వెళ్ళేటందుకు సహజ సాధనం. అమృతవేళ బాబా యొక్క సహజ స్మృతి ద్వారా ఆశీర్వాదాలు తీసుకోండి మరియు రోజంతటిలో సర్వులకు ఆ ఆశీర్వాదాలను ఇవ్వండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (28-03-2006) ఉపన్యాసం చెప్పలేరు, మనసా సేవ కూడా శక్తివంతంగా చేయలేరు, క్రొత్త క్రొత్త ప్లాన్స్ వేయలేరు అయినా పర్వాలేదు. అన్నింటికంటే సహజ పురుషార్థం యొక్క సాధనం - ఆశీర్వాదాలు ఇవ్వండి - ఆశీర్వాదాలు తీసుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-10-2006) ఇప్పటి నుండే ఈ సంకల్పం చేయండి - నా సమయం, సంకల్పం విశ్వం కోసం విశ్వసేవ కోసం ఉపయోగిస్తాను. దీనిలో స్వయం యొక్క కళ్యాణం స్వతహాగానే జరుగుతుంది, ఆగిపోదు. పెరుగుతుంది. ఎందుకు? మీరు ఎవరి ఆశలైనా పూర్తి చేస్తే, దు:ఖీలకు సుఖం ఇస్తే, నిర్బల ఆత్మలకు శక్తినిస్తే వారు మీకు ఎన్నో ఆశీర్వాదాలు యిస్తారు. ఆశీర్వాదాలు లిఫ్ట్‌వలె పనిచేస్తాయి.

## భోగ్

**శివపరమాత్మ మహావాక్యం:-** (28-04-82) మీరైతే ప్రతీ గురువారం భోగ్ (నైవేద్యం) చేస్తారు కానీ బాప్‌దాదా అయితే మహాభోగ్ చేస్తారు కదా! సందేశీలు పైన వతనానికి భోగ్ తీసుకువెళతారు కదా! అయితే బాప్‌దాదా కూడా ఎక్కడికి తీసుకువెళతారు. బాబా ఎదురుగానే భోగ్‌ని సమర్పిస్తారు కదా! ఇప్పుడు స్వయాన్ని ప్రత్యక్షఫల స్వరూపంగా తయారుచేసుకుని సమర్పించండి. అదే " మహాభోగ్ " అవుతుంది. మిమ్మల్ని మీరు సంపన్నంగా తయారుచేసుకుని ఆఫర్ చేయండి. కేవలం స్థూలభోగ్ ఆఫర్ చేయటం కాదు. సంపన్న ఆత్మగా అయ్యి స్వయాన్ని సమర్పణ చేయండి. అర్థమైందా? ఏ భోగ్ చేయాలో!

## సంతుష్టత

**శివపరమాత్మ మహావాక్యం:-** (06-11-81) బీజాన్ని సేవ యొక్క భూమిలో వేస్తున్నారు. కానీ ఫలం వచ్చే ముందు ఉండే వృక్షాన్ని చూసి దానిలోనే సంతోషం అయిపోతున్నారు. నేను బీజాన్ని కార్యంలో ఉపయోగించాను అని. దీని యొక్క ఫలితం ఏమౌతుంది. వృక్షం పెరిగిపోతుంది, కొమ్మలు, రెమ్మలు, శాఖలు, ఉపశాఖలు అన్నీ వస్తాయి కానీ ఫలం రాదు. చూడటానికి వృక్షం చాలా అందంగా ఉంటుంది, కానీ ఫలం రాదు. ఏదైతే జన్మసిద్ధ అధికార రూపంలో లభించిందో ఆ విశేషత ద్వారా సఫలత రూపీ ఫలాన్ని స్వయం పొందలేరు. ఆ విశేషత ద్వారా ఇతరులను కూడా సఫలతా స్వరూపులుగా చేయలేరు. విశేషత యొక్క బీజానికి అన్నింటికంటే శ్రేష్ఠ ఫలం - సంతుష్టత.

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-11-2009) సంతుష్ట ఆత్మపై పరిస్థితి ప్రభావం వేయలేదు; ఎందుకంటే ఎక్కడ సంతుష్టత ఉంటుందో అక్కడ సర్వశక్తులు, సర్వగుణాలు స్వతహాగానే వచ్చేస్తాయి. ఒక సంతుష్టత అనేక గుణాలను తీసుకువస్తుంది.

## క్రోధం

**శివపరమాత్మ మహావాక్యం:-** (22-1-82) క్రోధం అనేది అగ్ని వలె కాల్చేస్తుంది, అసహ్య భావన కూడా క్రోధాగ్నితో సమానం. ఏ ఆత్మ యొక్క ఏదైనా సంస్కారాన్ని చూసి స్వయం జ్ఞాన స్వరూప స్థితి నుండి క్రిందికి వచ్చేసి ఆ ఆత్మనుండి వేరుగా ఉండే ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకంటే వారిని చూసి లేదా వారి దగ్గర ఉండటం ద్వారా స్థితి అలజడి అవుతుంది. అందువలన స్వభావాన్ని చూసి వేరు చేస్తున్నారు, ఇది కూడా అసహ్యం అంటే క్రోధం యొక్క అంశమే! రాయల్‌గా ఏమంటారంటే మన స్థితిని పాడుచేసుకోవడం ఎందుకు, దీనికంటే వేరుగా ఉంటే మంచిది అంటారు. అతీతం అవ్వడం వేరే విషయం. వేరు చేయడం వేరే విషయం. ప్రియంగా ఉంటూ అతీతంగా ఉండటం అనేది సరైన విషయం. కానీ వీరు ఇంతే! వీరు మారేవారు కాదు అనటం సూక్ష్మ అసహ్య భావన. ఈ భావన ద్వారా వారిని సదాకాలికంగా సూక్ష్మంగా శాపితులను చేస్తున్నారు. మీరు రక్షణగా ఉండండి కానీ వారికి ఫైనల్ సర్టిఫికెట్ ఇవ్వకండి. విశేషతను చూస్తూ సదా సర్వులపట్ల శ్రేష్ఠ భావన మరియు శ్రేష్ఠ కామన ఉంచుకుంటూ ఈ అంశానికి వీడ్కోలు ఇచ్చేయండి. మీ శ్రేష్ఠభావనను మరియు శ్రేష్ఠ కామనను వదలకండి. మిమ్మల్ని మీరు రక్షించుకునేటందుకు ఇతరాత్మలను పడవేయకండి. వారిని అసహ్యపడటం అంటే పడవేయటం. ఇతరులను పడవేసి స్వయాన్ని రక్షించుకోవడం బ్రాహ్మణుల విశేషత కాదు. మిమ్మల్ని మీరు రక్షించుకోండి మరియు ఇతరులను కూడా రక్షించండి. దీనినే విశేషంగా అవ్వడం మరియు విశేషతను చూడటం అంటారు. ఇలాంటి చిన్నచిన్న విషయాలు నడుస్తూ నడుస్తూ రెండు రూపాలను దరిస్తాయి. 1) మనస్సుని బలహీనం చేస్తాయి 2) నిర్లక్ష్యాన్ని తీసుకువస్తాయి. ఇప్పుడు ఈ రావణుని అంశానికి సదాకాలికంగా వీడ్కోలు ఇచ్చేటందుకు ఈ రెండు రూపాలకు వీడ్కోలు ఇవ్వండి. బాబా ద్వారా లభించిన మీలో ఉన్న విశేషతను సదా చూడండి. నా విశేషత అని భావించకూడదు. బాబా ద్వారా లభించిన విశేషత అని భావించాలి. నా విశేషత అని అనుకున్నారంటే అహంకారం యొక్క అంశం వచ్చేస్తుంది. నా విశేషతను ఎందుకు ఉపయోగించుకోవడం లేదు, నా విశేషతను తెలుసుకోవటమే లేదు. ఇలా నాది అనే భావం ఎక్కడ నుండి వచ్చింది. విశేషత అనేది విశేష జన్మ యొక్క కానుక. ఆ విశేషతను జన్మ దాత కానుకగా యిచ్చారు. అయితే నాది అనేది ఎక్కడి నుండి వచ్చింది. నా విశేషత, నా స్వభావం, నా మనస్సు ఇలా చెబుతుంది లేదా నా హృదయం ఇలా అంటుంది - ఇలా నాది అనే భావన వస్తే అదే చింత.

**శివపరమాత్మ మహావాక్యం:-** (03-04-97) క్రోధం వికారం కాదు, శస్త్రం అని భావిస్తున్నారు. కానీ క్రోధం జ్ఞానీ ఆత్మలకు మహా శత్రువు. ఎందుకంటే క్రోధం అనేక ఆత్మల సంబంద సంప్రదింపులలోకి రావడం ద్వారా ప్రత్యక్షం అవుతుంది మరియు క్రోధం వలన బాబా పేరుకి చాలా గ్లాని (నింద) జరుగుతుంది. క్రోధం యొక్క సూక్ష్మరూపం - ఈర్ష్య, ద్వేషం, అసహ్యం. ఇవి లోపల వస్తాయి. ఈ స్వరూపంలో గట్టిగా మాట్లాడటం లేక పైకి కనిపించడం ఉండదు కానీ బయటకు కన్పించే క్రోధం ఎలాగైతే అగ్ని రూపమో, అలాగే లోపల స్వయం కాలిపోతూ ఉంటారు, ఇతరులను కూడా కాల్చేస్తారు. ఈ ఈర్ష్య, ద్వేషం, అసహ్యం - ఇవి లోపల లోపలే కాల్చేస్తూ ఉంటాయి. బయటకు ఎర్రగా, పచ్చగా అవ్వరు, అదైనా కానీ మంచిదే. వీరయితే నల్లగా అయిపోతారు. క్రోధానికి చతురమైన రూపం కూడా ఉంది. అది ఏమిటి? అక్కడక్కడ సీరియస్ అవ్వాలి కదా! అని చెబుతారు. క్రోధంలోకి రండి 'లా' చేతుల్లోకి తీసుకోండి అని బాబా ఏ మురళీలోనైనా చెప్పారా? క్రోధం యొక్క అంశం లోపలవున్న కారణంగానే 'లా' చేతుల్లోకి తీసుకుంటున్నారు. నిమిత్త ఆత్మలు కూడా 'లా' చేతుల్లోకి తీసుకోరు, కేవలం రివైజ్ చేస్తారు అంతే! 'లా' చేతుల్లోకి తీసుకోరు కానీ బాబా ద్వారా తయారైన 'లా' రివైజ్ చేయవలసి వస్తుంది. ఇది కూడా నిమిత్తమైనవారికే అవకాశం ఉంది, అందరికీ కాదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (03-03-2000) కొంతమందిలో క్రోధం మహారూపంలో ఉంటుంది, కొంతమందిలో ఆవేశం రూపంలో ఉంటుంది. కొంతమందిలో చిటపటల రూపంలో ఉంటుంది. చిటపటలు (విసుగు) కూడా క్రోధం యొక్క అంశం. మనస్సులోనైనా, ఎవరిపట్లనైనా అసూయభావన యొక్క అంశం ఉన్నా కూడా ఆ ఆత్మపట్ల ఆవేశం వస్తుంది. బాప్‌దాదాకి ఈ డిస్‌సర్వీస్ యొక్క కారణం మంచిగా అనిపించడం లేదు. క్రోధం అంశమాత్రంగా కూడా ఉత్పన్నం కాకూడదు. ఎలాగైతే కామం మహా శత్రువు అని బ్రహ్మచర్యవ్రతంపై ధ్యాస పెడుతున్నారో, అలాగే క్రోధం కూడా మహా శత్రువు. ప్రేమ భావన, శుభ భావనలను ఉత్పన్నం కానివ్వటం లేదు, మూడ్-ఆఫ్ అయిపోతున్నారు, ఆ ఆత్మనుండి దూరం అయిపోతున్నారు. ఎదురుగా రావడం లేదు, మాట్లాడటం లేదు, ముందుకు వెళ్ళనివ్వడం లేదు. ఇవన్నీ బయటి ఆత్మలకు తెలిసిపోతున్నాయి. మరలా ఈరోజు వారి ఆరోగ్యం బాగా లేదు, అందువలనే అలా వున్నారు అంటున్నారు. బాప్‌దాదా అందరికీ విశేషంగా వరదానం ఇస్తున్నారు - ఎప్పుడైనా పొరపాటుగానైనా, అవసరం లేనప్పటికీ కోపం వస్తే, కేవలం మనస్సుతో " మధురమైన బాబా! " అని అనండి. ధైర్యం ఉన్న పిల్లలకు ఎగ్స్ట్రా సహాయం తప్పకుండా లభిస్తుంది. మధురమైన బాబా అంటే సహాయం తప్పక లభిస్తుంది.

## వ్యర్థ సంకల్పాలు

**శివపరమాత్మ మహావాక్యం:-** (07-03-82) వ్యర్థసంకల్పాలు మఱ్ఱి అడవి వంటివి. ఇవి స్వతాహాగానే ఒకటి నుండి అనేకం వస్తేస్తాయి. ఒకదానికొకటి రాసుకుని అగ్నిని పుట్టిస్తాయి. ఆ అగ్నిలో అవే కాలిపోతాయి. అదేవిధంగా వ్యర్థ సంకల్పాలు కూడా ఒకదానికొకటి రాసుకుని ఏదోక వికారం యొక్క అగ్నిని పుట్టిస్తాయి మరియు స్వయాన్నే అలజడి చేసేస్తాయి, అందువలన సంకల్ప వేగాన్ని నిదానం చేసుకోండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (03-02-2006) బాబా మనస్సుకి ఇష్టమైన స్థితి ఏమిటో తెలుసా? సంపూర్ణ పవిత్రత. ఇదే బాబా మనస్సుకి ఇష్టమైన స్థితి. ఇదే బ్రాహ్మణ జీవితం యొక్క పునాది సంపూర్ణ పవిత్రత యొక్క గుహ్యత గురించి తెలుసా? సంకల్పం మరియు స్వప్నంలో కూడా స్వల్పంగా కూడా అపవిత్రత యొక్క నామరూపాలు ఉండకూడదు. ప్రస్తుత సమయం యొక్క సమీపత ప్రమాణంగా బాబా మాటిమాటికి ధ్యాస ఇప్పిస్తున్నారు. - సంపూర్ణ పవిత్రత యొక్క లెక్క ప్రకారం చూస్తే వ్యర్థసంకల్పాలు కూడా సంపూర్ణత కాదు. కనుక పరిశీలించుకోండి - వ్యర్థసంకల్పాలు నడుస్తున్నాయా? ఏ రకమైన వ్యర్థసంకల్పం సంపూర్ణత నుండి దూరం చేయటం లేదు కదా? ఎంతెంత పురుషార్థంలో ముందుకు వెళుతూ ఉంటారో అంత సూక్ష్మరూపంగా వ్యర్థసంకల్పాలు మరియు సమయం వ్యర్థంగా వెళ్లటం లేదు కదా! పరమాత్మ యిచ్చిన మీలోని విశేషతను మీదిగా భావిస్తే, ఆ విశేషత యొక్క అభిమానం క్రిందికి తీసుకువచ్చేస్తుంది, విఘ్నరూపం అయిపోతుంది. అభిమానం సూక్ష్మరూపంలో వస్తుంది. అది మీకు తెలుసు కదా! నాది, నా పేరు, గౌరవం, ప్రతిష్ఠ, ఇలా నాది అనేది అభిమానరూపాన్ని ధరిస్తుంది. ఈ వ్యర్థసంకల్పాలు కూడా సంపూర్ణత నుండి దూరం చేస్తాయి. ఎందుకంటే బాప్‌దాదా కోరుకుంటున్నారు - స్వమానంలో ఉండాలి కానీ అభిమానంలోకి, అవమానంలోకి రాకూడదు. అభిమానం, అవమానం ఈ రెండే వ్యర్థసంకల్పాలకు కారణం.

## శుద్ధ సంకల్పాలు

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-12-2004) ఎంతటి అశుభ భావనలో ఉన్నవారినైనా మీ శుభభావన శుభకామన ద్వారా వారిని కూడా శుభభావనలోకి మార్చగలరు. పరివర్తన చేయగలిగేటంత శక్తిశాలి శుభభావన ఉందా? ఒకవేళ వారిని మీరు మార్చలేకపోయినా కానీ మీ శుభభావన, శుభకామన అప్పుడప్పుడు కాకుండా, అవినాశిగా ఉంటే, మీపై వారి అశుభ భావన యొక్క ప్రభావం పడదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-12-2005) శుద్ధ భోజనం అంటే మనస్సు యొక్క శుద్ధ సంకల్పాలు, వ్యర్థ సంకల్పాలు, వ్యతిరేక సంకల్పాలు నడుస్తున్నాయంటే అది అశుద్ధ భోజనం. మనస్సులో సదా శుద్ధ సంకల్పాలు నడవాలి. ఈ రెండు చేయటం వస్తుంది కదా! ఎంత సమయం కావాలంటే అంత సమయం శుద్ధ సంకల్ప స్వరూపంగా అయిపోండి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-2006) ఎక్కువమంది పిల్లలకు సంకల్పం మరియు సమయం వ్యర్థంగా వెళుతున్నాయి. చెడుగా వెళ్ళటం లేదు కానీ వ్యర్థంగా వెళుతున్నాయి. చెడుపనులు చేయటం లేదు కానీ జమా కూడా చేసుకోవడం లేదు. కేవలం ఈరోజు చెడు జరగలేదు కదా అని చూసుకుంటున్నారు కానీ మంచి జమ చేసుకున్నారా? పోగొట్టుకోలేదు కానీ ఏమి సంపాదించుకున్నారు. దు:ఖం యివ్వలేదు కానీ సుఖం ఎంతమందికి ఇచ్చారు? ఎవరినీ అశాంతి చేయలేదు కానీ శాంతి తరంగాలను ఎంతవరకు వ్యాపింపచేసారు?

## శిక్షణ

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-11-2006) శిక్షణ ఇవ్వండి. కానీ శిక్షణ యిచ్చే సర్వోత్తమ విధి ఏమిటంటే, క్షమారూపమై శిక్షణ ఇవ్వండి. కేవలం శిక్షణ ఇవ్వకండి. దయ మరియు క్షమ చూపించండి. క్షమ చూపించండి మరియు శిక్షణ కూడా ఇవ్వండి. రెండు మాటలను గుర్తు పెట్టుకోండి - శిక్షణ మరియు క్షమ లేదా దయ. దయాహృదయులై శిక్షణ ఇవ్వటం ద్వారా మీ శిక్షణ పనిచేస్తుంది. దయాహృదయులై ఇవ్వకపోతే మీ శిక్షణను ఒక చెవితో వింటారు మరోచెవితో వదిలేస్తారు అంటే శిక్షణను ధారణ చేయరు. దయకు విధి, శుభభావన మరియు శుభకామన. సత్యమైన ప్రేమ రాతిని నీరుగా చేస్తుంది అని అంటారు కదా! అదేవిధంగా క్షమా స్వరూపంతో శిక్షణ ఇవ్వటం ద్వారా మీరు దేని గురించి అయితే ఇలా చేయకూడదు, ఇలా కాదు అని అనుకుంటున్నారో అది ప్రత్యక్షంగా కనిపిస్తుంది. మీరు దయాహృదయులై శిక్షణ ఇచ్చిన ప్రభావంతో వారి కఠిన హృదయం కూడా పరివర్తన అయిపోతుంది. మాటిమాటికి ఎవరినైనా మందలిస్తూ ఉంటే ఆ ఆత్మ మరింత శత్రువు అయిపోతుంది.

## మనసా సేవ

**శివపరమాత్మ మహావాక్యం:-**(15-12-2001) ఇప్పుడు మీ హద్దు విషయాలను వదిలేయండి, దయా హృదయులుగా అవ్వండి, మనసాసేవలో నిమగ్నం అవ్వండి. శక్తి ఇవ్వండి, శాంతి ఇవ్వండి, తోడు ఇవ్వండి. దయాహృదయులుగా అయ్యి ఇతరులకు సహాయం చేయడంలో బిజీ అయిపోతే ఇక ఈ హద్దు యొక్క ఆకర్షణల నుండి, హద్దు యొక్క విషయాల నుండి సహజంగానే దూరం అవుతారు. శ్రమ నుండి రక్షించబడతారు. వాచా సేవలో చాలా సమయం ఉపయోగించారు. ఇప్పుడు వాచా సేవతో పాటు మనసాసేవ యొక్క అవసరం చాలా ఉంది. మనసాసేవ అందరూ చేయవచ్చు, క్రొత్తవారు, పాతవారు, మహారథీలు, గుర్రపు సవారీవారు, కాల్బలంవారు అందరూ చేయగలరు. ఏ ఆత్మకైతే మీరు మనసాసేవ అంటే సంకల్పం ద్వారా శక్తినిస్తారో ఆ ఆత్మ మీకు ఆశీర్వాదాలను ఇస్తుంది. మరియు మీ ఖాతాలో స్వపురుషార్థం యొక్క ఖాతాతో పాటు, ఆశీర్వాదాల ఖాతా కూడా జమఅవుతుంది. ఇలా మీ జమాఖాతా రెండు రకాలుగా పెరిగిపోతూ ఉంటుంది. కావున ప్రతీరోజు, మొత్తం రోజంతటిలో ఎన్నిగంటలు యథార్థంగా మనసాసేవ చేసాను అని పరిశీలించుకోవాలి, ప్రతీ ఒక్కరూ ఈ చార్ట్ పెట్టుకోండి. మరలా బాప్‌దాదా ఆకస్మాత్తుగా చార్ట్ అడిగిస్తారు. తారీఖు చెప్పరు అకస్మాత్తుగా అడిగిస్తారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** రోజంతటిలో ఎవరి పట్ల వ్యర్థ లేదా వ్యతిరేక సంకల్పాలు లేకుండా సదా శుద్ధ సంకల్పాలతో ఉన్నప్పుడు మనసాసేవలో మనం చేసే సంకల్పాలు ఇతరుల వరకు చేరుకుంటాయి.

**శివపరమాత్మ మహావాక్యం:-**(28-03-2006) మనసాసేవ యొక్క తరంగాలు వాయుమండలంపై గొప్ప ప్రభావాన్ని వేస్తాయి. నలువైపుల మనసాసేవను వ్యాపింపచేయండి. అప్పుడు విశ్వకళ్యాణం జరుగుతుంది. ఎంత మనసా సేవలో బిజీగా ఉంటారో అంతగా సమస్యల నుండి ముక్తులవుతారు. కనుక మనసాసేవను పెంచండి!

## షావుకార్లు

**శివపరమాత్మ మహావాక్యం:-** (14-01-82) సత్యయుగంలో షావుకార్లు అయిన (ధనవంతులు) ప్రజలు కూడా ఉంటారు. ఇక్కడ కూడా కొందరు రాజులుగా కూడా అవ్వరు. కానీ షావుకార్లుగా అవుతారు. ఎందుకంటే జ్ఞానరత్నాల యొక్క ఖజానా చాలా ఉంటుంది. సేవ చేసి చాలా పుణ్యఖాతాను జమచేసుకుంటారు కానీ సమయానుసారంగా స్వయానికి అధికారిగా అయ్యి సఫలతా మూర్తులుగా అయ్యే కంట్రోలింగ్ పవర్ లేదా రూలింగ్ పవర్ ఉండదు. అంటే జ్ఞానసాగరులే కానీ శక్తిశాలీ కాదు. శస్త్రధారులే కానీ సమయానుసారంగా కార్యంలో ఉపయోగించలేరు. స్టాకు ఉంటుంది కానీ సమయానుసారం స్వయం కొరకు ఉపయోగించలేరు మరియు ఇతరుల ద్వారా కూడా చేయించలేరు. విధానం వస్తుంది కానీ విధిరాదు. ఇటువంటి సంస్కారాలు కలిగిన ఆత్మలు షావుకార్లు. వీరు రాజ్యాధికారులకు సమీప తోడుగా తప్పక ఉంటారు కానీ స్వయం అధికారిగా కాలేరు.

## ఫరిస్తా

**శివపరమాత్మ మహావాక్యం:-** (17-03-2003) ఆదిలో బ్రహ్మాబాబా ముందు వ్యతిరేకత రాలేదా? ఏమిటి? మాయ ద్వారా, ఆత్మల ద్వారా, ప్రకృతి ద్వారా కూడా వ్యతిరేకత వచ్చింది కానీ బ్రహ్మాబాబా తన స్థితిని వదిలారా? వదలలేదు కదా! అప్పుడే ఫరిస్తాగా అయ్యారు కదా! అలాగే ఇప్పుడు ఒకరికొకరు ఫరిస్తాగా భావించి నడవండి. నేను ఫరిస్తా మరియు అందరూ ఫరిస్తా. నాది అనేది లేదు, పాత ప్రపంచం యొక్క సంస్కారాలతో, బ్రాహ్మణాత్మలతో సంబంధం లేదు. అన్నీ సమాప్తి అయిపోయాయి అంతే. వీరు కూడా ఫరిస్తా! వారు కూడా ఫరిస్తా! ఈ దృష్టితో చూడండి. ఈ వాయుమండలాన్ని వ్యాపింపచేయండి. మంచిది.

## ప్రత్యక్షత

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-10-2002) ఏవిధంగా మా ఒక్కొక్కరి ద్వారా బాబా కనిపిస్తారు అని ప్లాన్ చేసుకోండి. ఇప్పుడు బ్రహ్మాకుమారీలు కనిపిస్తున్నారు. బ్రహ్మాకుమారీలు చాలా మంచివారు" అని. వీరి తండ్రి ఎంత మంచివారు అని చూడాలి అప్పుడే విశ్వపరివర్తన జరుగుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-12-2003) బాబాని ప్రత్యక్షం చేసేటందుకు ప్లాన్ ఏమిటంటే మీ ప్రాక్టికల్ జీవితం. ఇతర ప్రోగ్రామ్స్ ఏవైతే చేస్తున్నారో అవి మిమ్మల్ని మీరు బిజీగా ఉంచుకోవడానికి. అది అయితే మంచిదే కానీ బాబా ప్రత్యక్షం అయ్యేది మీ నడవడిక మరియు ముఖం ద్వారానే!

## అనుభవీ శక్తి

**శివపరమాత్మ మహావాక్యం:-** (11-03-81) జ్ఞానం యొక్క, ప్రతీ పాయింటు యొక్క అనుభవీమూర్తిగా అవ్వాలి. డ్రామా యొక్క పాయింటు ఉందనుకోండి. దానిని 1) జ్ఞానం ఆధారంగా పాయింటు చెప్పటం, 2) అనుభవీమూర్తి అయ్యి చెప్పటం. డ్రామా పాయింటు యొక్క అనుభవీగా ఎవరైతే అవుతారో వారు సదా సాక్షి స్థితి యొక్క సీటుపై కూర్చుంటారు. ఏకీరసంగా, అచంచలంగా, స్థిరంగా ఉంటారు. ఇటువంటి స్థితి కలిగిన వారినే అనుభవీమూర్తి అంటారు. విషయం యొక్క బాహ్యరూపం మంచిగా వున్నా, చెడుగా వున్నా కానీ డ్రామా అనే పాయింటుని అనుభవం చేసుకున్న ఆత్మ చెడులో కూడా చెడును చూడకుండా సదా మంచినే చూస్తుంది అంటే కళ్యాణం యొక్క మార్గమే కనిపిస్తుంది. అకళ్యాణం యొక్క ఖాతా సమాప్తి అయిపోతుంది. కళ్యాణకారీ బాబా యొక్క పిల్లలుగా అయిన కారణంగా, కళ్యాణకారి యుగం అయిన కారణంగా ఇప్పుడు కళ్యాణం యొక్క ఖాతా ప్రారంభం అయ్యింది. ఈ జ్ఞానం మరియు అనుభవం యొక్క అధారిటీతో అచంచలంగా ఉంటారు. ఒకవేళ లెక్కిస్తే మీ

ఒక్కొక్కరి దగ్గర ఎన్ని రకాలైన అధికారాలు ఉన్నాయి. ఇతర ఆత్మల దగ్గర అయితే 1, 2 అధికారాలు ఉంటాయి. కొందరికి సైన్సు యొక్క, కొందరికి శాస్త్రాల యొక్క, కొందరికి డాక్టరు యొక్క తెలివి, కొందరికి ఇంజనీరింగ్ తెలివి - ఇలా అధికారాలు ఉంటాయి. కానీ మీకు ఏ అధికారం ఉంది. లిస్ట్ తీస్తే చాలా పెద్ద లిస్ట్ అవుతుంది. అన్నింటికంటే ఉన్నతమైన అధికారం, సర్వశక్తివంతుడు మీవారిగా అయ్యారు. మీ దగ్గర సర్వశక్తివంతుని యొక్క అధికారం ఉంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-12-2003) భగవంతుడైన బాబా నుండి ఏదైతే విషయం విన్నారో, విన్నటువంటి ప్రతీ విషయం యొక్క అనుభవీమూర్తిగా అవ్వాలి. అనుభవం అయిన విషయం వేలమంది కలిసి తొలగించాలని చూసినా తొలగించలేరు. మాయ కూడా అనుభవాన్ని తొలగించలేదు. ఈ అభ్యాసం చేయండి, ఎందుకంటే అంతిమ పేపర్ ఒక సెకనే ఉంటుంది. ఒక నిమిషం కూడా ఉండదు, ఆలోచించేవారు దాటలేరు. అనుభవం ఉన్నవారు పాసైపోతారు.

## దుఃఖం

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-02-2006) ఒక నెలలో బాబా సమానంగా అవ్వాలంటే ఒక స్లోగన్ జ్ఞాపకం ఉంచుకోండి - "దు:ఖం తీసుకోకూడదు మరియు ఇవ్వకూడదు". కొంతమంది ఈరోజు ఎవరికీ దు:ఖం ఇవ్వలేదు కదా అని పరిశీలన చేసుకుంటున్నారు కానీ తీసుకోవడంలో చాలా సహజంగా దు:ఖాన్ని తీసుకుంటున్నారు. ఎందుకంటే ఇతరులు ఇచ్చారు అనుకుని స్వయం గురించి వదిలేస్తారు. నేను ఏమైనా చేసానా ఏమిటి? వారే ఇచ్చారు అనుకుంటారు. కానీ మీరు ఎందుకు తీసుకున్నారు? తీసుకునేవారు మీరా లేక ఇచ్చేవారా? ఇచ్చేవారు పొరపాటు చేశారు దానియొక్క లెక్కాచారం బాబాకి మరియు డ్రామాకి తెలుసు, కానీ అసలు మీరెందుకు తీసుకున్నారు. బాప్‌దాదా ఫలితంలో చూసిందేమిటంటే ఇవ్వటంలో ఆలోచిస్తున్నారు కానీ తీసుకోవడంలో చాలా త్వరగా తీసుకుంటున్నారు. అందువలన బాప్ సమానంగా అవ్వడంలేదు. ఎవరు ఎంత దు:ఖం ఇచ్చినా కానీ తీసుకోకూడదు. లేకపోతే "ఫీలింగ్" యొక్క జబ్బు పెరిగిపోతుంది. ఇలా చిన్న చిన్న విషయాలలో ఫీలింగ్ పెరిగిపోతే, వ్యర్థసంకల్పాలు సమాప్తి కావు.

## పరీక్ష

**శివపరమాత్మ మహావాక్యం:-** (25-10-2002) శారీరక రోగం వచ్చినా స్వ శక్తి ద్వారా దానిని దాటి విజయీ అవ్వాలి. శారీరక రోగం అనేది కూడా ఒక పరీక్ష. ఇతర పరీక్షలలో ఎలాగైతే పాస్ అవుతున్నామో, ఇది కూడా ఒక పరీక్ష. దీనిలో పాస్ అవుతూ ఉన్నారు మరియు సహజంగా పాస్ అవుతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-**(17-03-2003) ఇప్పుడు సమయ ప్రమాణంగా ప్రతీ బ్రాహ్మణాత్మకి దేహీ అభిమాని స్థితి సహజంగా ఉండాలి. కొందరి పిల్లలు ఆలోచించవలసిన అవసరం లేకుండానే స్మృతి స్వరూపులుగా ఉంటున్నారు. ఇప్పుడు నిరంతరం మరియు సహజ స్మృతి స్వరూపులుగా అవ్వవలసిందే! బ్రాహ్మణాత్మలందరికీ - "నష్టోమోహ స్మృతి స్వరూప". ఇదే అంతిమ పేపర్.

**శివపరమాత్మ మహావాక్యం:-** (20-02-2005) ఒక సెకనులో బిందువు కాగలుగుతున్నారా? ఒక సెకనులో బిందువు పెట్టగలుగుతున్నారా? ఈ అభ్యాసం మాటిమాటికీ చేసినప్పుడే రాబోయే అంతిమ సమయంలో పూర్తి మార్కులు పొందగలరు, పాస్-విత్-ఆనర్ అవ్వగలరు. ఇదే పరమాత్మ చదువు మరియు ఇదే పరమాత్మ పాలన.

**శివపరమాత్మ మహావాక్యం:-** (30-11-2005) అంతిమంలో నెంబర్‌వన్‌గా అయ్యేవారి యొక్క ప్రత్యక్ష రుజువు - మీ బుద్ధిని సెకనులో ఎక్కడ కావాలంటే అక్కడ, ఎలా కావాలంటే అలా స్థిరం చేయగలగాలి, అలజడిలోకి రాకూడదు. చాలాకాలం యొక్క ఈ అభ్యాసమే అంతిమ సమయంలో సహాయం చేస్తుంది. ఒకవేళ చాలాకాలం

నుండి ఈ అభ్యాసం లేకపోతే ఆ సమయంలో అశరీరీ అవ్వటంలో కష్టం అనిపిస్తుంది. అందువలన బాప్‌దాదా ఇదే సైగ చేస్తున్నారు. మొత్తం రోజంతటిలో కర్మ చేస్తూ కూడా ఈ అభ్యాసం చేయండి. దీని కొరకు మనస్సు యొక్క కంట్రోలింగ్ పవర్ (అదుపుచేసుకునే శక్తి) అవసరం. మనస్సు కంట్రోల్‌లో ఉంటే ఏ కర్మేంద్రియం తనకి వశీభూతం చేసుకోలేదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (28-03-2006) అంతిమంలో పాస్ మార్కులు ఎవరికి లభిస్తాయంటే ఎవరైతే సెకనులో ఏవిధంగా కావాలంటే, ఎలా కావాలంటే, ఏ ఆజ్ఞ ఇస్తే, అలా సెకనులో స్థితులవ్వటంలో సఫలీకృతులు అవ్వాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-12-2006) అంతిమ సమయంలో సెకను యొక్క పరీక్ష ఉంటుంది కానీ నిముషం యొక్క పరీక్ష కాదు. సెకను యొక్క అభ్యాసం చాలా సమయం నుండి ఉన్నప్పుడే, అంతిమ సమయంలో సెకనులో పాస్-విత్-ఆనర్ (శిక్షలు లేకుండా పాస్ అవ్వటం) అవుతారు.

## సత్యతా శక్తి

**శివపరమాత్మ మహావాక్యం:-** (11-04-81) సత్యానికి రెండు అర్థాలు ఉన్నాయి - సత్యం అంటే 1. నిజం 2. అవినాశి. కనుక బాబా సత్యం కూడా మరియు అవినాశి కూడా. సత్యతాశక్తి మొత్తం ప్రకృతినే సత్వప్రధానంగా చేసేస్తుంది, యుగాన్నే సత్యయుగంగా తయారు చేసేస్తుంది. సర్వ ఆత్మలకు సద్గతి యొక్క అదృష్టం తయారుచేస్తుంది. ప్రతి ఆత్మ సత్యతాశక్తి ద్వారా తమ యొక్క శక్తిననుసరించి తన ధర్మంలో, తన సమయంలో గతి తర్వాత సద్గతిలో అవతరిస్తారు. ఎందుకంటే ఈ సంగమయుగంలోనే విధి విధాతల ద్వారా అంతిమం వరకు బాబాను స్మృతి చేసే విధి యొక్క సందేశం తప్పకుండా లభిస్తుంది. కొంతమందికి వాణి ద్వారా, కొంతమందికి చిత్రాల ద్వారా, కొంతమందికి సమాచారాల ద్వారా, కొంతమందికి మీ శక్తిశాలి వైబ్రేషన్స్ ద్వారా, కొంతమందికి అంతిమ వినాశన లీల యొక్క అలజడి ద్వారా, కొంతమందికి వైరాగ్యబుద్ధి యొక్క వాయుమండలం ద్వారా లభిస్తుంది. ఇలా సైన్సు సాధనాలన్నీ ఈ సందేశం ఇచ్చే కార్యంలో మీకు సహయోగం యిస్తాయి.

## ప్రకృతి

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-12-2004) ఇప్పుడు ప్రకృతి కూడా విసిగిపోయింది. విసిగిపోయి ఏమి చేస్తుంది? ఆత్మలను విసిగిస్తుంది. ఎడ్వాన్స్‌పార్టీ వారు కూడా ఎదురు చూస్తున్నారు, ప్రకృతి కూడా ఎదురుచూస్తుంది. ప్రకృతి బాగా విసిగిపోయింది. మాయ కూడా తన రోజులు లెక్క పెట్టుకుంటుంది. కనుక ఓ మాస్టర్ సర్వశక్తివంతులూ! ఇప్పుడు మీరు ఏమి చేయాలి? బేహద్ వైరాగ్య వృత్తిని ధారణ చేయాలి.

**శివపరమాత్మ మహావాక్యం:-** (11-10-2005) మీటింగ్ మరియు సిటింగ్. చాలా మీటింగ్స్ చేస్తున్నారు కానీ ఎప్పటికి సంపన్నంగా అవుతారు అనే మీటింగ్ చేయండి. మరి దీనికి తేదీ లేదా? దీనికి ఎన్ని సం॥లు కావాలో చెప్పండి. బాప్‌దాదా అడుగుతున్నారు. ఎందుకంటే, బాబాని ప్రకృతి అడుగుతుంది, వినాశనం ఎప్పుడు చేయాలి? అని. సమయం వేగంగా వెళ్ళిపోతుంది. ఇప్పుడు ప్రకృతి కేవలం ఆజ్ఞ కోసం ఆగివుంది. డ్రామా యొక్క సమయమే ఆజ్ఞ యిస్తుంది కదా! స్థాపన చేసేవారు ఎవరెడీ కాకపోతే వినాశనం ఎలా జరుగుతుంది? కల్పం అంతం అవుతుంది కదా! అయిపోవాలా కల్పాంతం? వినాశనం తరువాత స్థాపన అవసరం.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-12-2005) ఇప్పుడు ప్రకృతి కూడా ఎంత విసిగిపోతుందో కనుక ప్రకృతిని కూడా శాంతి చేయండి. మీరు ప్రత్యక్షం అయిపోతే స్వతహాగానే విశ్వశాంతి కూడా వచ్చేస్తుంది.

## మధువనం

**శివపరమాత్మ మహావాక్యం:-** (14-11-2007) ప్రతీ బ్రాహ్మణాత్మ యొక్క స్థిరమైన అడ్రస్ "మధువనం". మీ స్థిరమైన అడ్రస్ ఏమిటి? బాంబే, ఢిల్లీ, పంజాబా? మధువనమే కదా! అవైతే సేవ కోసం సేవాకేంద్రాలకు పంపారు. అవి సేవాస్థానాలు మాత్రమే, మీ అందరి ఇల్లు మధువనం. చివరికి రక్షణ కూడా ఎక్కడ లభిస్తుంది? మధువనంలోనే లభిస్తుంది. అందువల్లనే పెద్దపెద్ద స్థానాలు తయారుచేస్తున్నారు కదా!

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-2003) మధువనం వారు అంటారు, మేము ఎక్కడ సందేశం యివ్వాలి అని. మధువనం చుట్టుప్రక్కల ఇప్పుడు చాలా గ్రామాలు ఉన్నాయి. పైన లేదా క్రింద కూడా చాలామంది ఉన్నారు. వారందరికి సందేశం ఇవ్వాలి, కానీ ఒక్క ఆత్మను అయినా తన యొక్క వారసత్వాన్ని తీసుకునే యోగ్యంగా తయారుచేయాలి.

## వినాశనం

**శివపరమాత్మ మహావాక్యం:-** (23-02-97) ఎప్పుడైతే ఇప్పటినుండి సింహాసనాధికారి అయ్యే సంస్కారం ఉంటుందో అప్పుడే విశ్వ సింహాసనంపై కూర్చోగలరు. ఇక్కడ సదాకాలిక సింహాసనాధికారి అవ్వకపోతే, ఇక్కడ ఎంత సమయం పూర్తిగా ఉండరో, అక్కడ కూడా అంతసమయం కూర్చోలేరు. అన్ని సంస్కారాలు ఇప్పుడే నింపుకోవాలి. ఇప్పుడు ఇంకా కొంచెం సమయం ఉంది. ఇంతలో ఇంకా వినాశనం అవ్వదు అని ఆలోచించకండి, వినాశనం అకస్మాత్తుగా అవుతుంది. తయారైపోయారా అని అడిగి ఏమీ రాదు, అన్ని అకస్మాత్తుగా జరుగుతాయి. మీరు కూడా బ్రాహ్మణులుగా ఎలా అయ్యారు? అకస్మాత్తుగా సందేశం లభించింది కదా! ప్రదర్శని చూసారు, సంబంధ సంప్రదింపుల్లోకి వచ్చారు, మారిపోయారు. ఈ తారీఖుకు బ్రాహ్మణులుగా అవుతాము అని ఆలోచించారా? అకస్మాత్తుగా అయిపోయారు కదా! కనుక పరివర్తన కూడా అకస్మాత్తుగా జరుగుతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-**(16-12-2000) బాప్‌దాదా సహజ పురుషార్థం చెప్తున్నారు - సమయం అకస్మాత్తుగా రానున్నది. బాప్‌దాదా వినాశనం యొక్క సూచన ఒక గంట ముందు కూడా చెప్పరు... చెప్పరు... చెప్పరు! చెబితే నెంబరు ఎలా తయారవుతుంది! ఒకవేళ అకస్మాత్తుగా జరగకపోతే అది పరీక్ష పేపర్ ఎలా అవుతుంది? పాస్-విత్-ఆనర్ యొక్క ఫైనల్ సర్టిఫికెట్ అయితే అకస్మాత్తుగానే లభిస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (20-02-2001) ఎప్పుడైతే మనుష్యాత్మలు ప్రకృతిని తమోప్రధానంగా చేశారో అది కూడా తన యొక్క పని చేస్తుంది కదా! కానీ ప్రతీది ఆట. ఆటలో కూడా ఆట. ఆటను చూస్తూ మీ స్థితిని అలజడి చేసుకోకూడదు. పరిస్థితి మాస్టర్ సర్వశక్తివాన్ ఆత్మల యొక్క స్వస్థితిపై ప్రభావం వేయకూడదు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (16-11-2006) సమయం యొక్క గొప్పతనం ధ్యాసలో ఉంచుకోండి. సమయం అనేది అడిగి రాదు. సమయం గురించి కొంచెం సుమారుగా తెలిస్తే బాగుంటుంది అని ఇప్పటికీ పిల్లలు అంటున్నారు లేదా ఆలోచిస్తున్నారు. 10 సం॥లు ఉందా? 20 సం॥లు ఉందా అనేది తెలియాలనుకుంటున్నారు. కానీ బాప్‌దాదా అంటున్నారు - సమయం యొక్క అంతిమ వినాశనం గురించి వదిలేయండి! మీ శరీరం యొక్క వినాశనం గురించి మీకు తెలుసా? నేను ఫలానా తారీఖున శరీరాన్ని వదిలేస్తాను అని తెలిసినవారు ఎవరైనా ఉన్నారా? ఎవరికైనా తెలుసా?

**శివపరమాత్మ మహావాక్యం:-** (18-01-2003) అంతిమ సమయం అనేది ఎవరికైనా (యువకులకైనా, వృద్ధులకైనా, ఆరోగ్యవంతులకైనా, రోగులకైనా) ఎప్పుడైనా రావచ్చు. అందువలన చాలాకాలం యొక్క సాక్షిస్థితి యొక్క అభ్యాసంపై ధ్యాస పెట్టండి. ఎన్ని ప్రకృతి ఆపదలు వచ్చినా కానీ అశరీరిస్థితి అనేది మిమ్మల్ని సహజంగా, అతీతంగా మరియు బాబాకి ప్రియంగా చేస్తుంది. అందువలనే చాలాకాలం అనే మాటను బాప్‌దాదా అండర్‌లైన్ చేయిస్తున్నారు. ఏది ఏమైనా మొత్తం రోజంతటిలో సాక్షిస్థితి, చేయించే స్థితి, అశరీరి స్థితి యొక్క అనుభవం మాటిమాటికి చేసుకోండి.

అప్పుడు అంతిమంలో ఫరిస్తా నుండి దేవతగా అయ్యే స్థితి నిశ్చితం అయిపోతుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-**(15-10-2003) ఎంత సమయం, ఎంత శక్తితో మీ కర్మేంద్రియాలపై మనస్సు, బుద్ధి, సంస్కారాలపై ఇప్పుడు అధికారిగా అవుతారో, అంతగానే భవిష్యత్తులో రాజ్యాధికారం లభిస్తుంది. ఒకవేళ ఇప్పుడు పరమాత్మ పాలన, పరమాత్మ చదువు, పరమాత్మ శ్రీమతం ఆధారంగా ఈ సంగమయుగం యొక్క ఒక జన్మలో సదా అధికారిగా కాకపోతే 21 జన్మలు ఏవిధంగా రాజ్యాధికారిగా అవుతారు? లెక్క వుంది కదా! ఈ సమయం యొక్క స్వరాజ్యం అంటే స్వయానికి రాజు అవ్వడం ద్వారానే 21 జన్మలు గ్యారంటీగా రాజుగా అవుతారు. నేనెవరు మరియు ఏవిధంగా అవుతాను? ఇలా వర్తమానం యొక్క అధికారం ద్వారా మీ యొక్క భవిష్యత్తు స్వయమే తెలుసుకోవచ్చు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (31-12-2003) ఇక్కడ చాలా సమయం యొక్క పురుషార్థానికి అక్కడ చాలా సమయం యొక్క ప్రారబ్ధానికి సంబంధం ఉంది. అందువలన ఇప్పుడు ఇంకా వినాశనం యొక్క తారీఖు నిర్ణయం అవ్వలేదు. ఎప్పుడు అవుతుందో తెలియదు అని సోమరిగా అవ్వకండి. విశ్వం యొక్క అంతిమ సమయం గురించి ఆలోచించేముందు, మీ జన్మ యొక్క అంతిమ సమయం గురించి ఆలోచించండి. ఈ సమయంలో నాకు మృత్యువు వస్తుంది అని ఎవరి దగ్గరనైనా తారీఖు ఉందా? కనుక విశ్వం యొక్క అంతిమం అనేది సమయానికి అయిపోతుంది కానీ మొదట మీ అంతిమ సమయం గురించి ఆలోచించండి. జగదాంబ సరస్వతి యొక్క స్లోగన్ గుర్తు ఉంచుకోండి - "ప్రతి ఘడియ అంతిమ ఘడియగా భావించండి". అకస్మాత్తుగా జరుగుతుంది. తారీఖు చెప్పరు. విశ్వం యొక్క వినాశనానికి, మీ యొక్క అంతిమ సమయానికి కూడా తారీఖు చెప్పరు. అన్నీ అకస్మాత్తుగా జరిగే ఆటలు. కనుక ఓ స్వరాజ్యాధికారి రాజులూ! మీ యొక్క రాజదర్బారు పెట్టుకోండి. ఆర్డరుతో నడిపించుకోండి.

## ఆశీర్వాదాలు

**శివపరమాత్మ మహావాక్యం:-** (19-03-2000) ఇప్పటివరకు సంబంధ సంప్రదింపులలో ఏవైతే ఆశీర్వాదాలు లభించాలో అవి లభించడం లేదు. పురుషార్థం ఎవరు ఎంత చేసినా మంచిదే! కానీ పురుషార్థంతో పాటు ఒకవేళ ఈ ఆశీర్వాదాలఖాతా జమ అవ్వకపోతే దాత యొక్క స్థితి, దయా హృదయులుగా అయ్యే స్థితి అనుభూతి అవ్వదు. స్వపురుషార్థంతో పాటు బాప్‌దాదా మరియు పరివారంలో చిన్నవారి, పెద్దవారి ఆశీర్వాదాలు తప్పకుండా ఉండాలి. ఈ ఆశీర్వాదాలు పుణ్యఖాతాను జమచేస్తాయి, ఇవి మార్కులలో కలుస్తాయి. ఎంత సర్వీసైనా చేయండి. సర్వీసు యొక్క ధ్యాసలో ఎంతైనా ముందుకు వెళ్ళండి, కానీ పిల్లలందరిలో ఈ విశేషత బాబా చూడాలనుకుంటున్నారు. సేవతో పాటు నిర్మాణత కూడా ఉండాలి. ఈ పుణ్యఖాతా జమ అవ్వటం చాలా చాలా అవసరం. మరలా ఇక ఇలా అనకండి. "నేను చాలా సర్వీస్ చేసాను, నేను ఇది చేసాను, నేను అది చేసాను, కానీ నెంబర్ వెనుక ఎందుకు వచ్చింది"? అని. అందువలన బాప్‌దాదా ముందుగానే సైగ చేస్తున్నారు. వర్తమాన సమయంలో ఈ పుణ్యఖాతా చాలా చాలా జమా చేసుకోండి. ఇది ఇలా జరుగుతూనే ఉంటుంది, వీరు మారరు అని ఆలోచించకండి. ప్రకృతిని మార్చగలుగుతున్నారు, ప్రకృతితో కలవగలుగుతున్నారు కదా! - బ్రాహ్మణాత్మలతో కలవలేరా? వ్యతిరేకమైనవారిని కూడా కలుపుకోండి. ఇదే నిర్మానం మరియు నిర్మాణత యొక్క సమానత.

**శివపరమాత్మ మహావాక్యం:-** (05-02-2009) కర్మలో యోగాన్ని కలిపి, కర్మ మరియు యోగం యొక్క సమానతను ఉంచుకోవాలి. సమానత ఉంచుకునేవారికి ఎగ్‌స్ట్రా (అదనపు) ఆశీర్వాదాలు లభిస్తాయి. బాగా ఆలస్యం అనే బోర్డు ఇకముందు పెడతారు. కానీ ఎవరైతే ఆలస్యంగా వచ్చారో వారు ఈ కొద్ది సమయంలో చాలా పురుషార్థం చేసుకోవచ్చు. ధైర్యం ఉన్న పిల్లలకు బాబా సహాయం చేస్తారు అనే వరదానాన్ని బాప్‌దాదా మీకు ఇచ్చారు.

## విదేహీ స్థితి

**శివపరమాత్మ మహావాక్యం:-** (12-12-98) మధ్యమధ్యలో ఒక సెకను అయినా తీసి విదేహీ స్థితిని అనుభవం చేయండి. ఎవరైనా కూర్చుని ఉన్నా, మాట్లాడుతున్నా కానీ వారిచే కూడా ఒక సెకను డ్రిల్ చేయించండి. దీనిలో కష్టమేమీ లేదు. 2, 4 ని॥లు అయినా తీయాలి. దీనిద్వారా చాలా సహాయం లభిస్తుంది. లేకపోతే ఏమౌతుంది? మొత్తం రోజంతా బుద్ధి నడుస్తూ ఉంటుంది కదా! విదేహీ అవ్వడంలో సమయం పడుతుంది. మధ్యమధ్యలో అభ్యాసం ఉంటే ఆ సమయంలో ఆ స్థితి వస్తుంది. ఎందుకంటే అంతిమంలో అన్నీ అకస్మాత్తుగా జరుగనున్నాయి. అకస్మాత్తుగా వచ్చే పేపర్‌లో ఈ విదేహీ స్థితి యొక్క అభ్యాసం చాలా అవసరం. విషయం అంతా పూర్తయిన తర్వాత విదేహీ స్థితి అభ్యాసం చేస్తాము అని అనకండి. ఇలాగైతే సూర్యవంశీయులు అవ్వలేరు. అందువలన ఎవరు ఎంత బిజీగా ఉన్నా మధ్యమధ్యలో ఈ అభ్యాసం చేయడం చాలా అవసరం. విదేహీ స్థితి ద్వారా సేవలో అప్పుడప్పుడు వచ్చే అలసట, పరస్పరం వచ్చేటటువంటి అలజడి, ఇవన్నీ సమాప్తి అయిపోతాయి. అభ్యాసిగా ఉంటారు కదా! ఒక సెకనులో అతీతం అయిపోతారు. ఏదైనా విషయం వచ్చినా ఒక సెకనులో అ అభ్యాసం ఆ విషయాల నుండి దూరం చేస్తుంది. ఆలోచించగానే అయిపోతుంది. యుద్ధం చేయవలసిన అవసరం ఉండదు. యుద్ధం యొక్క సంస్కారం, శ్రమ యొక్క సంస్కారం సూర్యవంశీగా అవ్వనివ్వదు. అంతిమ ఘడియ కూడా యుద్ధంలోనే గడిచిపోతుంది. విదేహీగా అయ్యే అభ్యాసం లేకపోతే యుద్ధంలోనే గడిచిపోతుంది. మరియు ఏ విషయంలో బలహీనంగా అంటే స్వభావంలో, సంబంధంలోకి రావటంలో, సంకల్పశక్తిలో, వృత్తిలో, వాయుమండలం యొక్క ప్రభావంలో, ఏ విషయంలో బలహీనంగా ఉంటే ఆ రూపంలో మాయ అంతిమ పేపర్ తీసుకుంటుంది. అందువలన విదేహీగా అయ్యే అభ్యాసం చాలా అవసరం. ఏ రూపంలో మాయ వచ్చినా తెలిసిపోతుంది. ఒక సెకనులో విదేహీగా అయితే మాయ యొక్క ప్రభావం పడదు. విదేహీ అంటే దేహానికి అతీతం. అయితే స్వభావాలు సంస్కారాలు, బలహీనతలు, ఇవన్నీ దేహంతో పాటు ఉంటాయి. ఎప్పుడైతే దేహానికి అతీతమవుతారో ఇక అన్నింటితో అతీతం అయిపోతారు. అందువలన ఈ డ్రిల్ చాలా సహయోగం చేస్తుంది. దీనిలో కంట్రోలింగ్ పవర్ కావాలి. మనస్సుని కంట్రోల్ చేసుకోవాలి, బుద్ధిని ఏకాగ్రం చేసుకోవాలి. లేకపోతే అలజడి అవ్వడం అలవాటు అయిపోతుంది. మొదట ఏకాగ్రం చేసినప్పుడు విదేహీగా అవ్వగలరు. మంచిది.

## త్యాగం

**శివపరమాత్మ మహావాక్యం:-**(16-12-2000) కొంతమంది పిల్లలు సఫలం చేసుకుంటాము కాని, రేపో, ఎల్లుండో వినాశనం అయిపోతే మాది పనికిరాకపోతే, సేవలో ఉపయోగించకపోతే సఫలం అవుతుందా? లేదా? అని ఆలోచిస్తున్నారు. కనుక చేయమా? ఆలోచించి చేయమా? లెక్కతో చేయమా? కొద్దికొద్దిగా చేయమా? ఇలాంటి సంకల్పాలు బాబా దగ్గరకు చేరుకుంటున్నాయి. ఈరోజు మీరు మీ తనువుని సేవలో సమర్పణ చేసారు. మనస్సుని నిరంతరం విశ్వ పరివర్తన యొక్క వైబ్రేషన్స్ వ్యాపింప చేయటంలో నిమగ్నం చేసివున్నారు. ధనము కూడా యజ్ఞసేవలో ఉపయోగిస్తున్నారు అయినా కానీ, ఇవన్నీ మీరు పొందే ప్రాప్తి ముందు ఏమీ కాదు. కానీ ఈరోజు మీరు అర్పణ చేసారు. రేపే వినాశనం అయిపోతే అవి సఫలం అయినట్లా లేక వ్యర్థం అయినట్లా? ఒకవేళ సేవలో ఉపయోగించలేదు, అది సఫలం అయినట్లు కాదా? మీరు ఎవరిపట్ల సఫలం చేసుకున్నారు. బాప్‌దాదా దగ్గర సఫలం చేసుకున్నారు కదా! బాప్‌దాదా అయితే అవినాశి. అవినాశి బాబా దగ్గర అవినాశి ఖాతాలో ఈరోజు మీరు జమా చేసుకున్నారు. ఒకగంట ముందు జమా చేసుకున్నా కానీ, అవినాశి బాబా దగ్గర మీ యొక్క ఖాతా ఒకటికి కోటిరెట్లు జమా అయిపోతుంది. ఒకటి కోటిరెట్లు యివ్వడానికి బాబా బంధించబడిఉన్నారు. బాబా అయితే వెళ్ళిపోరు కదా! పాత సృష్టి అయితే వినాశనం అయిపోతుంది. అందువలన వినాశన సమయంలో

మనస్సుతో చేసినా, బలహీనతతో చేసినా, చూపించడానికి చేసినా వారికి పూర్తిగా లభించదు. తప్పకుండా లభిస్తుంది. ఎందుకంటే బాబా దాత కనుక ఇస్తారు కానీ పూర్తిగా జమ అవ్వదు. ఇప్పుడు ప్రోగ్రాంలు తయారుచేస్తున్నారు, ఇళ్ళు తయారుచేస్తున్నారు అని ఆలోచించకండి. పెద్దపెద్ద ప్లాన్లు తయారు చేస్తున్నారు అని ఇలా ఎప్పుడూ ఈ విషయాల యొక్క ఆధారాన్ని తీసుకుని బలహీనంగా అవ్వకండి. అకస్మాత్తుగా జరుగుతుంది. ఈరోజు యిక్కడ కూర్చున్నారు. గంట తర్వాత అయినా జరగవచ్చు. అలాగని ఇప్పుడు జరిగిపోతుందేమో అని భయపడకండి. గంట తర్వాత ఏమౌతుందో అని భయపడకండి. అలా కూడా జరుగుతుంది అని చెప్తున్నాను. ఇంత ఎవరెడీగా ఉండాలి. శివరాత్రి వరకు చేస్తాము ఇలా ఆలోచించకండి. సమయం గురించి ఆలోచించకండి. సమయం మీ యొక్క రచన, మీరు మాస్టర్ రచయితలు. రచయిత రచనకు ఆధీనం అవ్వరు. సమయం మీ ఆజ్ఞ ప్రకారం నడుస్తుంది. మీరు సమయం కొరకు ఎదురుచూడకండి.

## శివబాబా సహయోగం

**శివపరమాత్మ మహావాక్యం:-** (17-10-2003) ఏదైనా విషయం వస్తే మీరు మనస్సుతో బాబా! నా బాబా! అనండి, బాబా హాజరైపోతారు. మీ సమస్యను పరిష్కరిస్తారు. మనస్సుతో చెప్పాలి., బాబా విషయం ఇది - బాబా! ఇది చేయండి. ఇలా మనస్సుతో చెబితే బాబా బందీ అయ్యి ఉంటారు. మనస్సుతో చెప్పండి, అంతేకానీ అవసర సమయంలో స్మృతి చేసి తర్వాత మర్చిపోకండి. బాప్‌దాదా అందరూ వచ్చేయండి, ఏదీ ఆలోచించకండి. సేవ గురించి, సెంటర్ గురించి, సహయోగుల గురించి ఏదీ ఆలోచించకండి వచ్చేయండి అంటే వచ్చేస్తారా? అలాగే వచ్చేస్తాం అని చెప్తారు. మంచిది! ఆరోజు కూడా వస్తుంది. వచ్చేయండి అని బాబా నుండి ఆర్డర్ వస్తుంది. ఎందుకంటే బాబాకు పిల్లలంటే ఇష్టం కదా! వదిలేయరు, వెంట తీసుకువెళతారు. ఎవరైతే పక్కాగా ఉంటారో వారే వెంట వెళతారు.

**శివపరమాత్మ మహావాక్యం:-** (15-12-2003) మనస్సుతో నా బాబా అనగానే ఖజానా హాజరైపోతుంది. ఇంత శ్రేష్ఠ భాగ్యం యొక్క ఖజానా స్మృతిలో ఉండాలి. దీనిలో నెంబర్‌వార్‌గా ఉన్నారు. యోగం ద్వారా అన్నీ జరుగుతాయి అని అందరి ధ్యాస యోగంవైపు తీసుకురండి, ఆధ్యాత్మికతవైపు తీసుకురండి. వైద్యవర్గం వారు కూడా మున్ముందు తగ్గించలేని వ్యాధులను యోగం ద్వారా తగ్గించవచ్చును. కొంచెం కొంచెం ట్రయల్ వేస్తూ ఉంటే ధ్వని వ్యాపిస్తూ ఉంటుంది. "పరమాత్ముని ఆశీర్వాదం" కూడా అన్ని చేయగలదు అనే మాటను ప్రత్యక్షం చేయండి.

**శివపరమాత్మ మహావాక్యం:-**(5-3-2004) బాబాకి అన్నింటికంటే ఇష్టమైనది- సత్యత. అందువల్లనే భక్తిలో కూడా గాడ్ ఈజ్ ట్రూత్ (సత్యమే భగవంతుడు) అంటారు. ఎవరిలో సత్యత ఉంటుందో వారిలో స్వచ్ఛత ఉంటుంది. వారు స్వచ్ఛంగా మరియు స్పష్టంగా ఉంటారు. అందువలనే బాప్‌దాదాని డబల్ విదేశీయుల సత్యమైన ప్రేమ అనే తాడు లాగుతూ ఉంటుంది. కొంతమంది కొంచెం కొంచె కల్తీ చేస్తున్నారు. కానీ డబల్ విదేశీయులు మీ సత్యతా యొక్క విశేషతను వదలకండి. సత్యతా శక్తి ఒక లిఫ్ట్ వలె పనిచేస్తుంది.

**శివపరమాత్మ మహావాక్యం:-**(04-09-2005) మధువన నివాసీయులతో బాబా చెప్తున్నారు - మీ మీ సహయోగులతో, మీ మీ కార్యకర్తలతో దు:ఖం ఇవ్వకూడదు, దు:ఖం తీసుకోకూడదు. ఆశీర్వాదాలు యివ్వాలి, ఆశీర్వాదాలు తీసుకోవాలి. ఒకవేళ అటువంటి సమయంలో కూడా మీరు అధికారంతో మనస్సుతో “నా బాబా! పరమాత్మ బాబా!” ఇలా ఎలాగన్నా బాబా హాజరైపోతారు. భగవంతుడు సదా హాజరై ఉంటారు అని మహిమ ఉంది కదా! కనుక మీరు మనస్సుతో అటువంటి సమయంలో అధికార రూపంలో నా బాబా! అనగానే బాబా హాజరైపోతారు. ఎందుకంటే తండ్రి ఉన్నదే ఎవరి కొరకు? పిల్లల కొరకే కదా! అధికారి పిల్లలకు బాబా సహయోగం లభించకపోవడం అనేది జరగదు, అసంభవం.

**శివపరమాత్మ మహావాక్యం:-** (28-03-2006) సద్గురువు యొక్క పాత్ర నడిస్తే డ్రామా సమాప్తి అయిపోతుంది. దీనికొరకు అందరినీ తయారుచేస్తున్నారు. బాప్‌దాదా అఫిషియల్ స్వరూపాన్ని ధరించవలసి ఉంటుంది.

ఉండటం అయితే సదా మూడు రూపాలలో ఉంటారు. ఇప్పుడు బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? ప్రతీ ఒక్కరు బిజీ అయ్యాం అని చెప్పాలి. అవ్వాలి, అవుతున్నాము అనకూడదు. అందరి మస్తకంలో మెరిసే సితార స్పష్టంగా అనుభవం అవ్వాలి. ఈ అనుభవం యొక్క నేత్రం ఇతరులకు కూడా అనుభవం చేయిస్తుంది. ఇప్పుడు అందరు అనుభవం కోరుకుంటున్నారు. స్వయం ప్రతి శక్తి మరియు గుణం యొక్క అనుభవీగా అయినప్పుడు అనుభవం చేయించగలరు. మీ అనుభవాన్ని పెంచుకుంటే ఇతరులకు అనుభవం అయిపోతుంది. మంచిది.

**శివపరమాత్మ మహావాక్యం:-** (03-03-2005) నిశ్చయబుద్ధి పిల్లలకు సహాయం అందించేందుకు బాబా బందింపబడి ఉన్నారు.

**శివపరమాత్మ మహావాక్యం:-**(17-03-2005) సముద్రం యొక్క లోతులలోకి వెళ్ళేవారు చాలా వస్తువులు తీసుకువస్తారు. పైపైన ఉన్నవారికి చేపలు దొరుకుతాయి. అదేవిధంగా ఇక్కడ కూడా విషయాలు వస్తాయి. విషయాలు అనేవి రావు అని బాప్‌దాదా చెప్పరు. ఎంత ముందుకు వెళుతూ ఉంటారో అంతగా సూక్ష్మ విషయాలు ఎదురుగా వస్తాయి. ఎందుకంటే పాస్-విత్-ఆనర్‌గా అవ్వాలి కదా. కనుక భయపడకండి. అ సమయంలో బాప్‌దాదాని మర్చిపోతున్నారు, ఒంటరిగా అయిపోతున్నారు. కనుక చిన్న విషయం కూడా పెద్దదిగా అనిపిస్తుంది. బాప్‌దాదాని కంబైండ్‌గా ఉంచుకుని అనుభవం చేసుకుంటే అప్పుడు చూడండి పర్వతం కూడా దూది వలె అయిపోతుంది, ఏదీ పెద్ద విషయంగా అయిపోతుంది.

## దివ్యబుద్ధి - ఆత్మిక దృష్టి

**శివపరమాత్మ మహావాక్యం:-** (1-3-90) దివ్యబుద్ధి మరియు ఆత్మికదృష్టిని ఎంతెంత ప్రతీ సంకల్పం, మాట, కర్మలో ఉపయోగిస్తారో అంతంతగా పురుషార్థంలో నెంబరు ముందుకి వెళ్తుంది. దివ్యబుద్ధి ద్వారా స్వయంపట్ల, సేవ పట్ల, బ్రాహ్మణ పరివారం యొక్క సంబంధ సంపర్కం పట్ల సదా మరియు స్వతహాగానే ప్రతీ విషయంలో నిర్ణయశక్తి యదార్ధంగా ఉంటుంది. దీని ద్వారా ఆత్మలు శక్తిశాలిగా తయారవుతారు. స్వయాన్ని, ఇతరులని ఎలా ఉన్నవారిని అలా అంటే యదార్థంగా తెలుసుకోవటం ఇదే దివ్యబుద్ధి యొక్క మొదటి పరిశీలన. దివ్యబుద్ధి అంటే పవిత్ర హంస యొక్క బుద్ధి అంటే స్వచ్ఛత. పాలు-నీరు, ముత్యాలు-రాళ్ళను వేరు చేసే శక్తి, హంస రాళ్ళని, నీటిని స్వీకరించదు. దివ్యబుద్ధి గల ఆత్మ ఎలా కావాలంటే అలా ఎప్పుడు కావాలంటే అప్పుడు అసంభవాన్ని సంభవం చేస్తుంది. దివ్యబుద్ధి ద్వారానే పరమాత్మ యొక్క పవిత్ర ప్రేరణను (టచ్చింగ్) అనుభవం చేసుకుని ప్రతీ కర్మలో సఫలత అనుభవం అవుతుంది. దివ్యబుద్ధి ఎటువంటి మాయని అయినా ఓడిస్తుంది. ఎక్కడ పరమాత్మ ప్రేరణ, పవిత్ర ప్రేరణ ఉంటుందో అక్కడ మాయ యొక్క ప్రేరణ లేదా యుద్ధం అసంభవం, మాయ రాలేదు. ఏవిధంగా అయితే ద్వాపరయుగం యొక్క రజోగుణి ఋషులు, మునులు తమ శక్తి ద్వారా పులిని కూడా శాంతపరిచేవారు. పులి కూడా తోడుగా అయిపోయేది మరి మీరు సతోప్రధాన మాస్టర్ సర్వశక్తివంతులు, దివ్యబుద్ధి యొక్క వరదాని ఆత్మలు అటువంటి వారి ముందు మాయ రాగలదా? మాయా శత్రువు కూడా పరివర్తన అయిపోతుంది. దివ్యబుద్ధి బలం అతి శ్రేష్టబలం. కేవలం దానిని ఉపయోగించండి. ఎటువంటి సమయమో అటువంటి విధితో ఉపయోగిస్తే సర్వసిద్ధులూ మన అరచేతిలోకి వస్తాయి. సిద్ది అనేది గొప్పేమీ కాదు. కేవలం దివ్యబుద్ధి యొక్క స్వచ్ఛత ఉండాలి. బ్రాహ్మణాత్మలైన మీరందరూ సర్వసిద్ధులనూ పొందారు కానీ దివ్యసిద్ధులు సాధారణమైనవి కావు. ఇప్పటికీ కూడా మీ విగ్రహాల దగ్గరకి సిద్ధిని పొందడానికి వెళ్తారు. మీరు సిద్ధి స్వరూపులు అయితేనే భక్తులు అలా అడగడానికి వెళ్తారు. దివ్యబుద్ధి యొక్క అద్భుతం ఏమిటో అర్థమైందా!